నవరత్న

# విద్యార్థి నిఘంటువు

(తెలుగు - తెలుగు)



సంపాదకుడు : డా॥ జయంతి చక్రవర్తి

# నవరత్న

# విద్యార్థి నిఘంటువు

## ( తెలుగు - తెలుగు )





జిల్లెళ్ళమూడి అమ్మ

**మాతృశ్రీ అనసూయాదేవి ఆశీస్సులతో...**

సంకలనం - సంపాదకుడు

**డా॥ జయంతి చక్రవర్తి**

ఎమ్.ఎ., తెలుగు, ఎమ్.ఎ. సంస్కృతం,

ఎమ్. ఫిల్, పి.హెచ్.డి.

## నవరత్న బుక్ హౌస్

**28-22-20, రహమాన్ వీధి, అరండల్‌పేట, విజయవాడ-2.**

**Navaratan**
**VIDYARTHI NIGHANTUVU**
Telugu - Telugu Dictionary

**Editor :**
Dr. jayanti Chakravarthi, M.A., M.Phil., Phd.D.,

**Cover Design**
Giridhar

Reserved by :
**B. Ravi Kumar**
Navaratna Book House
Ph : 2432813, Cell : 9848082432

**D.T.P. :** Smt. Vineela

**Pagemaking :** Sri Nandini Graphics

**Price : Rs. 300/-**

Printers :
**Sri Chaitanya Offset Printers**
Vijayawada - 2.

Published by : నవరత్న బుక్‌హౌస్, విజయవాడ.

We have made many efforts to present this book without errors. But some errors mighthave crept in. We do not take any legal responsibility for such errors and omissions. If you bring themto our notice we shall correct them in our next edition. All disputes are subject to Vijayawada Jurisidiction only.



అం. ఆ


వక్రతుండ మహాకాయ కోటిసూర్య సమప్రభా।
నిర్విఘ్నం కురుమే దేవ సర్వకార్యేషు సర్వదా॥

# నిఘంటువు

శబ్దాలకి అర్థాలని తెలిపే గ్రంథాలనే నిఘంటువులంటారు. వీటికి కోశము, అనుశాశనం, అభిధానం అనేవి పర్యాయపదాలు. వీటన్నిటిలోకీ నిఘంటువు అన్న పదమే ప్రాచీనమైనదిగా కనిపిస్తుంది. లౌకికంగా మనం నిత్యం ఉపయోగించే పదాలు, సాహిత్యంలో ఉపయోగించే పదాలు వాటి అర్థాలని ఈ నిఘంటువులు మనకి వివరిస్తాయి. పూర్వకాలంలో చాలావరకు నిఘంటువులన్నీ పద్యాలరూపంలో వుండేవి. 'కవిచౌడప్ప సీసాలు', 'శ్రీవెంకటేశ ఆంధ్రము' (గణపవరపు వేంకటకవి), పైడపాటి లక్ష్మణ కవి రచించిన 'ఆంధ్రనామసంగ్రహం' అడిదం సూరకవి రచన 'ఆంధ్రనామశేషం', కస్తూరి రంగకవి రాసిన 'సాంబనిఘంటువు,' తూము రామదాసకవి రచించిన 'ఆంధ్రపద నిధానము' లాంటివి తెలుగు పద్యనిఘంటువులుగా ప్రసిద్ధి చెందాయి. ఇక తెలుగు వచన నిఘంటువులగురించి చెప్పాలంటే, ఆంగ్లేయులు మొదటిసారిగా తెలుగు ఇంగ్లీషు నిఘంటువుల్ని రూపొందించారు. వాటిలో విలియం బ్రౌన్ క్రీ॥శ॥ 1818 రచించిన 'విలియంబ్రౌన్ జెంటూ నిఘంటువు' (తెలుగు - ఇంగ్లీషు) క్రీ॥శ॥ 1835 నాటి కాంబెల్ నిఘంటువు, క్రీ॥శ॥ 1835 నాటి మోరిస్ విలియం నిఘంటువు, సి.పి బ్రౌన్ (1798-1884) తెలుగు - ఇంగ్లీషు నిఘంటువు, వంటివి ప్రాముఖ్యాన్ని పొందగా, తెలుగువారైన శంకరనారాయణ (క్రీ॥శ॥ 1900) రూపొందించిన తెలుగు ఇంగ్లీషు నిఘంటువు. నాటినుంచి నేటివరకూ ఎన్నోసార్లు ప్రచురించబడి విశేషంగా ప్రజల ఆదరణ పొందింది.

ఇక అకారాదిక్రమంలో తెలుగులో రూపొందిన నిఘంటువులలో మొదటిది ఆంధ్రదీపిక. దీని రచయిత వేంకటార్యుడు. కీ.శ. 1816లో ఇది ప్రచురించబడింది. తరువాత బహుజనపల్లి సీతారామాచార్యులువారి 'శబ్ధరత్నాకరం' (1927-1892), ఓగిరాల జగన్నాధకవి, గురజాడ శ్రీరామమూర్తి రూపొందించి 'ఆంధ్రపారిజాతం' (1818), మహాంకాళి సుబ్బరాయుడి (1873) 'శబ్దార్ధచంద్రిక', జయంతి రామయ్య పంతులు గారి (1936) 'సూర్యరాయాంధ్ర నిఘంటువు', కొట్ర శ్యామలశాస్త్రిగారి (1940) 'ఆంధ్రవాచస్పత్యం', వావిళ్ళవారి నిఘంటువు (1944), ఆంధ్రశబ్దరత్నకరం (1962-70), తెలుగుఅకాడమి నిఘంటువు (1968) తదితరాలు తెలుగునాట విస్తృతంగా ప్రచారాన్ని పొందాయి. ఇలా నిఘంటువులకి ఎంతో ప్రాశస్త్యం వుందని పైవిషయాలు మనకి తెలియచేస్తాయి.

'దేశాన్నైనా చూడుకోశాన్నైనా చూడు' అని లోకొక్తి. నిఘంటువుల్నిగనుక రోజుకి ఒక్కసారన్నా చదివితే విద్యార్ధులకి ఎంతో విజ్ఞానం లభిస్తుంది. ఒక పదానికి వివిధరకాల అర్ధాల్ని వాటి విశేషాలతో సహా తెలియచేసే శబ్దరత్నాకరం, శబ్దార్ధచంద్రిక వంటి పెద్ద నిఘంటువులు ప్రస్తుతం మనకి విరివిగా లభిస్తున్నాయి. అయితే పాఠశాల, కళాశాల (డిగ్రి స్థాయి) విద్యార్ధులకి అనుగుణంగా సులభశైలిలో వుండే నిఘంటువులు తక్కువగా వున్నాయి. అందుకే మేము మా **నవరత్న బుక్ హౌస్** ద్వారా ఈ విద్యార్ధి నిఘంటువుని వ్యవహార భాషలో సరళంగా కేవలం పదం దానికి సంబంధించిన ముఖ్యమైన అర్ధాలతో రూపొందించాము. పదసంపద పెంపొందించుకోవాలనుకునే విద్యార్ధులకి ఈ నిఘంటువు కరదీపికలా ఉపయోగిస్తుందని భావిస్తూ, మా ఇతర నిఘంటువుల్ని ప్రోత్సహించినట్లే ఈ నిఘంటువుని కూడా ప్రోత్సహిస్తారని ఆశిస్తున్నాము...



నమస్కారాలతో

**ప్రచురణకర్త - సంపాదకుడు**

# విద్యార్థి నిఘంటువు

## అ

**అంక** : పార్శ్వం, దెస, యుద్ధం, పక్క

**అంకం** : తప్పులెన్నటం, ఆక్షేపం, నాటకంలో ఒక భాగం, దేహం, ఒడి

**అంకకాడు** : మొనగాడు, ముఖ్యుడు, శూరుడు

**అంకగణితం** : అంకెలతో చేసే లెక్క గణితశాస్త్రం

**అంకణం** : రెండుస్తంభాల మధ్యప్రదేశం, అధికారం 126 అడుగులు, ప్రాంగణం

**అంకతలం** : అంక ప్రదేశం

**అంకన** : భగవన్నామాంకితమైన స్తోత్రం

**అంకపాళి** : కౌగిలి, తిన్నె, విరోధం

**అంకపొంకాలు** : కోపం, విరోధం

**అంకమాలిక** : స్తోత్రం

**అంకమ్మ** : ఒక గ్రామదేవత

**అంకవన్నియ** : గుర్రం ఎక్కడానికి అమర్చే ఇనుపమెట్టు

**అంకవన్నె** : రికాబు, గుర్రాన్ని ఎక్కడానికి అమర్చే ఇనుపమెట్టు

**అంకశాస్త్రం** : గణితశాస్త్రం, అంకెలతో చేసే శాస్త్రం

**అంకించు** : పట్టుకొను, అపహరించు, పక్కకు తిప్పు

**అంకితం** : కృతి ఇవ్వడం, గుర్తించ బడినది, ఎంచబడినది

**అంకిలి** : మర్మం, కీలకం, కలత, ఆపద, అడ్డు, భంగం

**అంకుటం** : కుంచెకోల, గడియమాను తీయడానికి ఉపయోగించే వంకర కమ్మి

**అంకురం** : మొలక, నీళ్ళు, నెత్తురు, వెంట్రుక

**అంకూర్యం** : మొలక

**అంకురార్పణం** : ప్రారంభం, మొదలు, మొలకెత్తడానికి విత్తులు చల్లటం

**అంకురిల్లు** : మొలకెత్తు, పుట్టు, కలుగు

**అంకుశం** : ఏనుగు కుంభస్థలాన్ని పొడవడానికి ఉపయోగించే ఆయుధం

**అంకె** : సంఖ్యను తెలిపే రేఖ, సామీప్యం, చేరిక, వశం, అధీనత

**అంకెగొను** : ఆక్రమించు, కమ్ము, కప్పుకొను

**అంకోటం** : ఊడుగు, వృక్షవిశేషం

**అంకోలం** : ఊడుగు, వృక్షవిశేషం

**అంగ** : రెండడుగుల నడిమిప్రదేశం, శరీరం, శరీరావయవం

**అంగం** : రీతి, విధం, అందం, శరీరావయవం, అడగురి

**అంగజ** : కూతురు

**అంగజాల** : పొలాలకు నీళ్ళుపెట్టే కావలివాడు

**అంగజుడు** : కొడుకు, మన్మథుడు

**అంగడి** : దుకాణం, కొలువుకూటం, న్యాయసభ

**అంగణం** : ముంగిలి

**అంగద** : ఆకలి, ఆపద, ఉత్సాహం, కోపం, ఆశ

**అంగదం** : కేయూరం, భుజకీర్తి

**అంగన** : ఆడది, కన్యారాశి, ఉత్తరదిక్కున ఉండే ఆగ ఏనుగు

**అంగనం** : ముంగిలి, వాహనం, నడవటం, ప్రదేశం
**అంగప్రదక్షిణం** : దేవాలయాల్లో దొర్లుతూ చేసే ప్రదక్షిణం
**అంగబిల్ల** : ఆడపిల్లల మొలకు కట్టే వెండి బంగారాల బిళ్ళ
**అంగభవుడు** : కొడుకు, మన్మథుడు
**అంగమచ్చ** : ఒంటిమీద గుర్తు, జాడ, ఆనవాలు
**అంగమర్దకుడు** : ఒళ్ళుపట్టేవాడు
**అంగమర్దనం** : ఒళ్ళు పట్టటం
**అంగరకా** : పైన ధరించే చొక్కా
**అంగరక్షకుడు** : ప్రభువు ప్రాణాలు కాపాడటానికి తోడుగా ఉండేవాడు
**అంగరాగం** : శరీరానికి పూసే చందనాది ద్రవ్యం, శరీరం ఎరుపు
**అంగరుహం** : శరీరంమీద మొలిచేది, వెంట్రుక, పక్షుల ఈక
**అంగరేకు** : చొక్కా
**అంగలార్పు** : దు:ఖించటం, భయంచేత ఏడ్వటం
**అంగళం** : రెండు స్తంభాల మధ్యప్రదేశం
**అంగవస్త్రం** : కొల్లాయిగుడ్డ, చిన్నబట్ట, ఉత్తరీయం
**అంగవికలుడు** : అవయవాల్లో లోపం ఉన్నవాడు
**అంగహీనుడు** : అవయవలోపం ఉన్నవాడు
**అంగారం** : నిప్పు, బొగ్గు, ఎర్రనిది
**అంగారకమణి** : పగడం
**అంగారకవారం** : మంగళవారం
**అంగారకుడు** : కుజగ్రహం, నవగ్రహాలలో ఒకడు
**అంగారధానిక** : కుంపటి
**అంగారపుష్పం** : నిప్పులాగ ఎర్రగా ఉండే పువ్వులు కలిగింది
**అంగారిక** : కుంపటి, చెరకుగడ, మోదుగ మొగ్గ
**అంగారిణి** : కుంపటి, సూర్యుడు అప్పుడే విడిచి పెట్టిన దిక్కు
**అంగి** : మోకాళ్ళదాకా వేలాడే చొక్కా
**అంగిక** : చొక్కా, రవిక
**అంగిటిముల్లు** : ఉపజిహ్వక, కొండ నాలుక
**అంగిలి** : కొండనాలుక ఉండే చోటు
**అంగీ** : మోకాళ్ళదాకా వేలాడే చొక్కా
**అంగీకరించు** : ఒప్పుకొను, సమ్మతించు
**అంగీకారం** : సమ్మతి, ఒప్పుకోవటం, స్వీకారం
**అంగీకృతి** : సమ్మతి, ఒప్పుకోవటం
**అంగు** : విధం, రీతి
**అంగుటం** : అంగుష్ఠం, బొటనవేలు
**అంగులి** : వేలు
**అంగుళం** : వేలు, బొటనవేలు, అంగుళ ప్రమాణం
**అంగుళి** : వేలు, తొండం చివర, అంగుళ ప్రమాణం
**అంగుళిముద్ర** : ముద్దుటుంగరం
**అంగుళీయం** : ఉంగరం
**అంగుళీయకం** : ఊర్మిక, ఉంగరం
**అంగుష్ఠం** : బొటనవేలు, బొటనవేలి ప్రమాణం
**అంగూరు** : ద్రాక్ష
**అంగూషం** : ముంగి, బాణం
**అంఘస్సు** : పాపం, అంహస్సు

**అంఘ్రి** : కాలు, వేరు, పద్యచరణం
**అంఘ్రిపం** : చెట్టు
**అంఘ్రిస్కంధం** : చీలమండ
**అంచన** : ఊహ
**అంచనా** : ఊహ, ఉజ్జాయింపు
**అంచనావేయు** : విలువకట్టు
**అంచపదం** : హంసపాదు
**అంచయాన** : హంసలాగ నడిచేది, స్త్రీ
**అంచలం** : కొన, చివర, బట్టకొంగు
**అంచించు** : అంచనావేయు, ఊహించు
**అంచు** : రీతి, చీరచెరగు, సమీపం, క్రి.పంపించు, బాధించు, అడ్డు
**అంచుకమ్మలు** : అంచులో అందం కలిగిన చెవిపోగులు
**అంచె** : వరుస, మజిలీ, పెద్దచేపల్ని ఉంచేబుట్ట
**అంజ** : అడుగు, పాదం
**అంజనం** : ఒకజాతి బల్లి, మైపూత, తిందుకం, రసాంజనం
**అంజనిక** : ఒకజాతిబల్లి, చుంచు
**అంజలి** : దోసిలి, చేమోదువు
**అంజలిక** : స్త్రీ, చిట్టెలుక
**అంజలిపుటం** : దొప్పలాగ పట్టినదోసిలి
**అంజి** : బాలికాక్రీడావిశేషం, ఉచితం, పర్యాయం
**అంజిక** : భయం, సందేహం, జంకు
**అంజు** : భయపడు, జంకు, సందేహించు
**అంటగట్టు** : గట్టిగాకట్టు, కలిపికట్టు
**అంటగు** : మలినమగు, సమర్తాడు, ఎంగిలి అగు
**అంటరానితనం** : అస్పృశ్యత
**అంటరానివేల్పు** : అగ్నిదేవుడు
**అంటసిలబడు** : అంటు, తాకు
**అంటసిల్లు** : అంటు, తాకు
**అంటి** : కదళి, అరటి
**అంటు** : ముట్టుకొను, తాకు, అవలంబించు, పట్టుకొను
**అంటుకమ్మలు** : చెవులకు అంటుకొని ఉండే కమ్మలు
**అంటుకొను** : తాకు, పట్టుకొను, అతుక్కొను, నిప్పు ముట్టుకొను
**అంటుజోడు** : తమ్ముంట్లజత
**అంటుపోగులు** : చెవులకుపెట్టుకొనే ఒక రకమైన పోగులు
**అంటురాయి** : అయస్కాంతం, సూదంటురాయి
**అంటువ్యాధి** : సాంక్రమికవ్యాధి
**అంట్లు** : వండినతర్వాత కడగకుండా ఉన్నపాత్రలు
**అండ** : ఆశ్రయం, ఆధారం, పక్క, వెనుక
**అండకం** : వృషణం, ముష్కం
**అండకటాహం** : బ్రహ్మాండగోళం
**అండకోశం** : ముష్కం, వృషణం
**అండగొట్టు** : వెనుదీయు, ఆలస్యంచేయు
**అండజం** : గుడ్డునుంచి పుట్టింది, పక్షి, చేప, పాము
**అండవృద్ధి** : బుడ్డ
**అండా** : పెద్ద గుండిగ, గాబు, గంగాళం
**అండీ** : చిమ్మన గ్రోవి, నీళ్ళు మొదలైనవి చిమ్మే గొట్టం
**అండీయ** : అంకెం, ఎండు మిరపకాయలు పేని కట్టిన ఈతచాపబుట్ట

**అండె** : కొమ్ము, విషాణం

**అండోత్పత్తి** : అండం ఉత్పత్తి అవటం

**అంత** : సర్వం, అప్పుడు, ఆపాటిది, మడుగు

**అంతంతం** : అవ్య. అక్కడక్కడ, కాలక్రమాన, అంతకంతకు

**అంత:కరణం** : లోపలి ఇంద్రియం, మనస్సు

**అంత:పురం** : రాణివాసపు స్త్రీలు ఉండేచోటు

**అంత:పురికుడు** : అంతఃపురానికి కాపలా ఉండేవాడు, కంచుకి మొ.

**అంత:ప్రకృతి** : లోపలి స్వభావం

**అంతకక్షయం** : యమలోకం

**అంతకాంతకుడు** : శివుడు

**అంతకుడు** : నాశనం కలిగించేవాడు, యముడు

**అంతట** : క్రి.విణ. సర్వత్ర, అన్నిచోట్ల, అనంతరం, ఆలోపల

**అంతరం** : విణ. లోపలిది, వెలుపలిది, భేదం, మనస్సు

**అంతరంగం** : అంత:కరణం, అంతస్సు, హృదయం.విణ.హృదయంలో ఉండేది

**అంతరగ్ని** : లోపలి అగ్ని, జఠరాగ్ని

**అంతరగ్నుడు** : సంయమి

**అంతరదామర** : ఒకజాతినాచు, జలవల్లి

**అంతరాత్మ** : మనస్సు, హృదయం,జీవాత్మ, పరమాత్మ

**అంతరాయం** : అడ్డు, విఘ్నం

**అంతరాలం** : నడిమిభాగం, సంకీర్ణజాతి

**అంతరాళం** : నడిమిభాగం

**అంతరిక్షం** : ఆకాశం, అభ్రకం

**అంతరిక్షనౌక** : ఆకాశంలో వెళ్ళేఒకనౌక

**అంతరింద్రియం** : లోపలి ఇంద్రియం, మనస్సు

**అంతరీపం** : నీటి నడిమిదిబ్బ,ద్వీపం

**అంతరీయం** : పరిధానం, కట్టుబట్ట

**అంతరువు** : కొంచెందూరం, కొంతఎడం

**అంతర్గతం** : నడమ పొందబడినది, లోపల చేరినది, నశించినది

**అంతర్గర్భ** : కడుపుతోఉన్నది, చూలుకలది

**అంతర్జాతీయ ద్రవ్యనిధి** : ఐ.యం.ఎఫ్. దేశాలకు సహాయమందించే అంతర్జాతీయ ద్రవ్యసంస్థ

**అంతర్జాతీయ వాణిజ్యమండలి** : ప్రపంచ దేశాల వాణిజ్యాన్ని పెంపొందించటానికి ద్రవ్య సహాయం చేసే అంతర్జాతీయ మండలి

**అంతర్జ్వలనం** : లోపలమంట కలది, మనస్తాపం, జఠరాగ్ని

**అంతర్ధానం** : మరుగుపాటు, మాయమవటం

**అంతర్ధి** : మరుగు, అచ్ఛాదనం, అంతర్ధానం

**అంతర్భవించు** : చొచ్చు

**అంతర్భావం** : లోపల ఇమిడి ఉండటం, మరుగు పడటం

**అంతర్మనుడు** : దు:ఖాన్ని పొందిన మనసు గలవాడు, వ్యాకులచిత్తుడు

**అంతర్ముఖుడు** : భక్తులలో శ్రేష్ఠుడు, మితభాషి

**అంతర్భూతం** : లోపల ఉన్నది

**అంతర్వంశం** : అంత:పురం

**అంతర్వాణి** : లోపలవిద్య కలిగినవాడు, పండితుడు

**అంతర్వేగం** : మనస్తాపం

**అంతర్వేది** : గంగాయమునల నడిమి ప్రదేశం, తూర్పుగోదావరి జిల్లాలోని ఒక పుణ్యక్షేత్రం
**అంతర్వేశం** : అంత:పురం
**అంతర్హితం** : మరుగుపడినది, మాయమైనది
**అంతవాసి** : దగ్గర ఉండేవాడు, శిష్యుడు
**అంతశయ్య** : కడపటిపడక, పాడె, చితి
**అంతస్తాపం** : లోపలతాపం కలది
**అంతస్తు** : కక్ష్య,మేడపైభాగం, నిలువు
**అంతస్థం** : రహస్యంగా ఇచ్చే లంచం
**అంతావశాయి** : గ్రామాంతంలో ఉండే వాడు, చండాలుడు
**అంతిక** : అక్క, పొయ్యి, ఒకఔషధం
**అంతికం** : సమీపం, చివరి వరకు సాగేది
**అంతికలు** : గడ్డితడకలు
**అంతిపురం** : అంత:పురం, రాణివాసం
**అంతిపురి** : అంత:పురం
**అంతు** : చివర, తుద, పర్యవసానం, మొత్తం
**అంతేవాసి** : శిష్యుడు
**అంత్యరుణం** : పితృరుణం
**అంత్యం** : కడపటిది దగ్గరది
**అంత్యకర్మం** : అంత్యక్రియ, ఉత్తరక్రియ
**అంత్యకాలం** : ప్రళయం
**అంత్యక్రియ** : మరణించినవ్యక్తికిచేసే దహన సంస్కారం, ఉత్తరక్రియ
**అంత్యజాతివాడు** : క్షురకుడు, మాల
**అంత్యజుడు** : శూద్రుడు, చండాలుడు
**అంత్రం** : పేగు
**అందం** : సౌందర్యం, చక్కదనం, విధం, రీతి
**అందగత్తె** : సౌందర్యవతి, అందంగా ఉండే స్త్రీ
**అందగాడు** : సౌందర్యవంతుడు, అందం గలవాడు
**అందగించు** : రమ్యంగా ఉండు
**అందలం** : పల్లకీ, బాలక్రీడావిశేషం
**అందాజు** : అంచనా, ఊహ, ఉజ్జాయింపు
**అందించు** : అందేటట్లు ఇచ్చు
**అందిచ్చు** : అందజేయు
**అందు** : దానిలో, అక్కడ, సమీపంలో, పొందు, తాకు, గ్రహించు
**అందుకొను** : పుచ్చుకొను
**అందుకోలు** : సమీపం, అందుబాటులో ఉన్నది
**అందుగు** : నల్లకి, చిల్లచెట్టు
**అందుపాటు** : సమీపం, దగ్గర
**అందుబడి** : సమీపం, దగ్గర
**అందె** : నూపురం, స్త్రీలకాలినగ, గండపెండేరం
**అందెబందెలు** : నిర్బంధం, చిక్కు
**అందోళనం** : ఊగటం
**అంధం** : గుడ్డిది, అంధుణ్ణిచేసేది
**అంధకారం** : అంధునిగా చేసేది, చీకటి
**అంధకారాతి** : శివుడు
**అంధకుడు** : గుడ్డివాడు
**అంధత్వం** : గుడ్డితనం
**అంధస్సు** : అన్నం
**అంధాహి** : విషంలేనిపాము, కుచిక అనే ఒక జాతిచేప
**అంధిక** : రాత్రి, జూదం
**అంధుడు** : గుడ్డివాడు, వివేకంలేనివాడు
**అంధువు** : కూపం, నుయ్యి
**అంధ్రం** : దేశవిశేషం

**అంపకం** : పంపించడం

**అంపకాడు** : అంబులు కలిగినవాడు, విలుకాడు

**అంపకాలువ** : బాణప్రవాహం

**అంపకోల** : బాణం

**అంపదొన** : అంబులపొది

**అంపపాన్పు** : అంపశయ్య, బాణాలపక్క (శయ్య)

**అంపవాన** : బాణవృష్టి

**అంపశయ్య** : (భీష్ముని) బాణాలశయ్య

**అంపసెల** : సెల, బాణంవల్ల కలిగిన సెల, గాయం

**అంపించు** : పంపు

**అంపు** : పోయేటట్లుచేయు, పంపించు, ఆజ్ఞాపించు

**అంపెసక** : అంపసెల, బాణాలవల్ల కలిగిన సెల, గాయం

**అంబ** : అమ్మ, తల్లి,దుర్గ, కాశీరాజు కూతురు

**అంబకం** : కన్ను, బాణం

**అంబటిచేయి** : అంబలితాగే చేయి, కుడిచేయి

**అంబరం** : ఆకాశం, శూన్యం, వస్త్రం, కుంకుమ పువ్వు, దూది

**అంబరదం** : అంబరాల్ని ఇచ్చేది, దూది

**అంబరవాణి** : ఆకాశవాణి

**అంబరీషం** : వేపుడుచట్టి, మంగలం, యుద్ధం, పశ్చాత్తాపం

**అంబలి** : జావ, పులిజావ, గంజి

**అంబష్ఠుడు** : బ్రాహ్మణునికి వైశ్యస్త్రీకి పుట్టినవాడు

**అంబస్తు** : అజ్ఞుడు, తెలివిలేనివాడు

**అంబారి** : చౌడోలు

**అంబారీ** : ఏనుగుమీద కూర్చోటానికి కట్టేపీఠం, చౌడోలు

**అంబిక** : అమ్మ, అంబ, మేనత్త, పార్వతి

**అంబు** : బాణం

**అంబుకంటకం** : మొసలి

**అంబుకణిక** : నీటిబొట్టు

**అంబుకారాతం** : మత్స్యవిశేషం

**అంబుకీశం** : ఉలచచేప, మత్స్యవిశేషం

**అంబుకేశర** : భోలంగం, మాదీఫలం

**అంబుఘనం** : వడగల్లు, కరక

**అంబుజం** : తామర, శంఖం, వజ్రాయుధం

**అంబుజగర్భుడు** : బ్రహ్మ

**అంబుజనాభుడు** : విష్ణువు

**అంబుజాక్షి** : స్త్రీ

**అంబుజోదరుడు** : విష్ణువు

**అంబుతరణం** : ఓడ

**అంబుదం** : నీటిని ఇచ్చేది, మేఘం

**అంబుధి** : సముద్రం

**అంబుపుడు** : నీటికి రాజు వి. వరుణుడు

**అంబురాశి** : జలరాశి, సముద్రం

**అంబురుహం** : తామరపూవు

**అంబులపొది** : తూణీరం, బాణాలు ఉంచేపొది

**అంబువు** : ఉదకం, నీరు, ఒకానొక వృత్తం

**అంబుసర్పిణి** : జలగ

**అంబేద** : దిట్టతనంలేనివాడు, పిరికి, అసమర్థుడు

**అంభస్సారం** : ముత్యం, నీటిసారం

**అంభోజం** : తామర, పద్మం

**అంభోజుడు** : చంద్రుడు, అగ్ని
**అంభోదం** : మేఘం
**అంభోధరం** : మేఘం
**అంభోరాశి** : సముద్రం
**అంభోరుహం** : తామరపూవు
**అంశం** : భాగం, పాలు, వంతు
**అంశకం** : భాగం
**అంశకుడు** : దాయాదుడు, జ్ఞాతి
**అంశి** : భాగంకలవాడు
**అంశుకం** : వస్త్రం, మృదుకాంతి, ఆకుపత్రి
**అంశుధరుడు** : సూర్యుడు
**అంశుపతి** : సూర్యుడు, ఒకానొకరాజు
**అంశుమాలి** : సూర్యుడు
**అంశువు** : కిరణం, కాంతి, కొన, అనువు, దారం
**అంసం** : మూపు, భుజశిరస్సు
**అంసకూటం** : ఎద్దుమూపురం
**అంసభారం** : కావడి, మూపుమీదిబరువు, కాడి
**అంహతి** : దానం, ఈవి
**అంహస్సు** : పాపం
**అకం** : దు:ఖం, పాపం
**అకటవికటం** : తారుమారు, అడ్డుదిడ్డం
**అకటావికటం** : తారుమారు
**అకరణం** : స్వాభావికం, ఇంద్రియాలులేనిది
**అకరణీ** : అకరణం, చేయకపోవటం
**అకరువు** : కర్ణిక, దుద్దు
**అకర్ణం** : చెవులులేనిది
**అకర్మకం** : పనిలేనిది, కర్మపదంలేనిక్రియ, పాపకార్యం
**అకస్మాత్తు** : ఉన్నట్టుండి, తటాలున
**అకాయుడు** : శరీరం లేనివాడు.వి.రాహువు, మన్మథుడు
**అకారణం** : కారణంలేనిది, తనంతటతానే కలిగినది
**అకాలం** : కాలంకానిది, తెల్లనిది
**అకించనత** : దారిద్ర్యం, సర్వద్రవ్యాన్ని పరిత్యజించటం
**అకించనుడు** : కొంచెం కూడా లేనివాడు, నిరుపేద
**అకించిజ్ఞుడు** : జ్ఞానశూన్యుడు
**అకుప్యం** : బంగారం, వెండి
**అకృతాత్ముడు** : మూర్ఖుడు, బ్రహ్మాను సంధానం లేనివాడు
**అకృత్యం** : తగనిపని. చేయరానిది
**అకృపుడు** : నిర్దయుడు
**అక్క** : స్త్రీ, పూజ్యస్త్రీ, అప్ప, పెద్ద తోబుట్టువు
**అక్కజం** : అధికం, అశక్యం, ఆశ్చర్యం
**అక్కజపడు**: ఆశ్చర్యపడు, బలాధికుడు
**అక్కజుడు** : అధికుడు, బలాధికుడు
**అక్కటిక** : కనికరం, దయ
**అక్కటికం** : దయ, అక్కటిక
**అక్కర** : కొరత, లోటు, కష్టం, కోరిక
**అక్కరం** : అచ్చరం, అకారాదివర్ణం, అక్షరం
**అక్కరపడు** : ఆశపడు, కక్కుర్తిపడు
**అక్కలి** : తరంగం, అల
**అక్కలు** : ముడుగు
**అక్కసి** : అక్కసుకలిగి ఉన్నవాడు
**అక్కసు** : ఆగ్రహం, కోపం
**అక్కిలి** : కలత, విచారం

**అక్కిలిపడు** : కలతపడు, చెడు, పోవు

**అక్కు** : రొమ్ము, వృక్షం, గుండె

**అక్కుజేర్చు** : కౌగిలించు

**అక్కుళ్ళు** : ఒకవిధమైన వరిధాన్యం

**అక్రమం** : క్రమంలేనిది, గజిబిజి, మర్యాద మీరటం

**అక్షకంకాళం** : పాచిక అనే అస్థిపంజరం

**అక్షకారుడు** : పాచికలనువేసేవాడు, ద్యూతకారుడు

**అక్షకుడు** : జూదమాడేవాడు, జూదరి

**అక్షజం** : ప్రత్యక్షజ్ఞానం, వజ్రాయుధం, వజ్రం

**అక్షతలు** : అక్షింతలు

**అక్షతుడు** : శివుడు, నపుంసకుడు

**అక్షదృశుడు** : న్యాయాధిపతి

**అక్షద్యూతం** : వ్యవహారం, జూదం

**అక్షధరం** : శాఖోటమనే ముళ్ళచెట్టు, చక్రం

**అక్షపటలం** : న్యాయసభ, వ్యవహారపత్రాలు ఉంచుకునేచోటు

**అక్షమ** : ఓర్వలేమి, ఈర్ష్య, ఓర్పులేక పోవటం

**అక్షమాల** : జపమాల, రుద్రాక్షమాల

**అక్షయ** : అక్షయ పుణ్యాన్ని కలిగించే ఒక తిథి, వైశాఖశుద్ధ తదియ

**అక్షయం** : క్షయంలేనిది, తరగనిది, నశింపనిది

**అక్షరచణుడు** : అక్షరాలు రాయటంలో నేర్పరి

**అక్షరతూలిక** : లేఖిని, కలం

**అక్షరన్యాసం** : లిపిరాయటం, వర్ణ సముదాయం

**అక్షరమాల** : అకారం నుంచి క్ష వరకు ఉన్న వర్ణాలు

**అక్షరముఖుడు** : అక్షరాస్యుడు, శాస్త్రాలు వచ్చినవాడు

**అక్షరవిన్యాసం** : లిపిరాయటం, వర్ణ సముదాయం

**అక్షరాభ్యాసం** : పిల్లల్ని మొట్టమొదట బడిలో వేసే ఒక శుభకార్యం, సరస్వతీపూజ

**అక్షరి** : వర్షాకాలం

**అక్షరోపాసనం** : ప్రణవోపాసన

**అక్షరోపాస్తి** : ప్రణవోపాసన

**అక్షవతి** : జూదం, పాచికలాట

**అక్షవాటం** : జూదం ఆడేచోటు, నెత్తపలక, మల్లభూమి

**అక్షవిద్య** : ద్యూతకళ

**అక్షసరం** : జపమాల, అక్షసూత్రం, అక్షమాల

**అక్షాంశం** : భూమధ్యరేఖ నుంచి ఒక ప్రదేశానికి కొలిచిన దూరం

**అక్షాంశరేఖ** : భూమధ్యరేఖ నుంచి ధృవాల వరకు అడ్డంగా గీసిన ఊహారేఖ

**అక్షారం** : బూతులు తిట్టడం

**అక్షి** : కన్ను, రెండు అనే సంఖ్య

**అక్షిగోళం** : కనుగుడ్డు

**అక్షీణం** : క్షీణించినది, మందగించినది

**అక్షుడు** : గరుడుడు, ఆత్మ, ఆత్మజ్ఞాని

**అక్షోహిణి** : సేనావిశేషం

**అఖండం** : సంపూర్ణం, నిండైనది

**అఖర్వం** : పొట్టిదికానిది, అల్పంకానిది, అధికం

**అఖిలం** : సమస్తం, దున్నబడినది

**అఖేటకం** : వేట కుక్క

**అగ్రగండాస్థి** : కోతి
**అగచాటు** : ఆపద, కష్టం
**అగజ** : పర్వతంనుంచి పుట్టినది, చెట్టు నుంచి పుట్టినది, పార్వతి
**అగజాత** : పార్వతి, గిరిక
**అగడత** : కందకం, బురద గుంట
**అగడిత** : కందకం, బురదగుంట
**అగడు** : నింద, రవ్వ, హీనం, నీచం, నింద్యం
**అగడుచేయు** : నిందించు, అల్లరిచేయు, చిన్నబుచ్చు
**అగడుపడు** : నింద, క్షోభపడు, కలతచెందు
**అగడుపరచు**: నిందించు, అల్లరిచేయు, నీచం, నింద్య
**అగడ్త** : కందకం, బురదగుంట
**అగత్యం** : అనివార్యం, తప్పనిది, ఆవశ్యకత
**అగదం** : తెవులులేనిది, ఆరోగ్యంకలది, పలుకనిది, మందు, ఔషధం
**అగపడు** : వశమగు, లోబడు, చిక్కు
**అగమ్యం** : నడువతగనిది, చేరరానిది, తెలియరానిది
**అగరువత్తి** : అగరుబత్తి
**అగలం** : వైశాల్యం, వెడల్పు
**అగలించు** : భేదించు, పగలగొట్టు
**అగలు** : పగులు, భేదిల్లు, చెడు, దు:ఖించు, పరిమళద్రవ్యం
**అగవు** : కార్యం, పని
**అగవుతగవులు**: తగవులు, ఆడబిడ్డ మొ.వారికి ఇచ్చే బహుమానం
**అగసాలె** : స్వర్ణకారుడు, బంగారుపనివాడు
**అగసె** : సన్యాసి, అవిసె, అగస్త్యునివంశంలో పుట్టిన ఆడది
**అగస్తి** : అగస్త్యుడు
**అగాదు** : ధ్వని
**అగాధం** : మిక్కిలిలోతైనది, అతిగంభీరం, తెలియరానిది
**అగారం** : ఇల్లు
**అగావు** : తాకట్టు, ఆరోపితమైన నింద, అదనం
**అగిరం** : అగ్ని
**అగు** : కలుగు, సంభవించు, ఒనగూడు
**అగుదెంచు** : గతించు, కడచు
**అగుపించు** : కనిపించు
**అగులు** : ఊడు, పెల్లగిల్లు, పగులు, భేదిల్లు
**అగువు** : గోవులు లేనివాడు, రాహువు, చీకటి
**అగోచరం** : గోచరంకానిది
**అగోరించు** : మొరపెట్టు, ఆక్రోశించు
**అగౌరవం** : అపకీర్తి
**అగ్గం** : అధీనం, వశమైనది
**అగ్గడి** : ముందరి అగ్రభాగం
**అగ్గలిక** : ఆధిక్యం, పెంపు, అతిశయం, ఉత్సాహం
**అగ్గలికం** : ఆధిక్యం, పెంపు, అతిశయం, ఉత్సాహం
**అగ్గించు** : స్తుతించు, కొనియాడు, పొగడు
**అగ్గితత్తడి** : అగ్నిదేవుని గుర్రం, పొట్టేలు
**అగ్గిపెట్టు** : ఎండచెట్టు, నిప్పంటించు, నిర్లక్ష్యంగా పారవేయు
**అగ్గువ** : వెలతక్కువైనది, చౌక
**అగ్గువు** : మూల్యం, వెల

**అగ్నాయి** : స్వాహ, అగ్నిభార్య

**అగ్ని** : నిప్పు, గార్హపత్యం, బంగారు, నిమ్మ, నల్లజీడి

**అగ్నిక్రీడ** : బాణసంచు, దీపోత్సవం

**అగ్నిగర్భ** : జమ్మి, శమి, భూమి, మానేరు

**అగ్నిజం** : అగ్గి నుంచి పుట్టింది, అగ్ని జారవృక్షం

**అగ్నిజాతం** : అగ్నిజారవృక్షం

**అగ్నిజుడు** : కుమారస్వామి, విష్ణువు

**అగ్నిదేవుడు** : వేడివేల్పు, వైశ్వానరుడు

**అగ్నినిరోధం** : అగ్ని(నిప్పు)కి అడ్డు

**అగ్నినేత్రం** : ఫాలనేత్రం, శివుని మూడోనేత్రం

**అగ్నిపరీక్ష** : అగ్నిదివ్యం, అగ్నితో దోషాదోషాల్ని పరీక్షించటం

**అగ్నిపర్వతం** : నిప్పుకొండ

**అగ్నిబాహువు** : పొగ, ప్రథమ మనువు పుత్రుడు

**అగ్నిభం** : బంగారు, కృత్తికానక్షత్రం

**అగ్నిభువు** : కుమారస్వామి

**అగ్నిమాంద్యం** : ఆకలి తగ్గటం

**అగ్నిముఖుడు** : దేవత, వేల్పు, అగ్నిహొూత్రి, బ్రాహ్మణుడు

**అగ్నిరజం** : ఆరుద్రపురుగు, బంగారు

**అగ్నిరేతస్సు** : అగ్నివీర్యం, బంగారు

**అగ్నివక్త్రుడు** : శివుడు

**అగ్నివాహం** : మేక, గొర్రె, పొగ

**అగ్నివాహనం** : మేక, గొర్రె

**అగ్నిశిఖం** : దీపం, బాణం, కుంకుమపువ్వు, కుసుభ వృక్షం

**అగ్నిష్ఠం** : ఇనుప వేపుడుచట్టి, ఇనుపపెనం

**అగ్నిసంభవుడు** : కుమారస్వామి

**అగ్నిసంస్కారం** : అగ్గితో సంస్కరించటం, చితిమీద పెట్టి దహనం చేయటం

**అగ్నిహోత్రం** : హవిస్సు, అగ్ని

**అగ్రం** : ప్రథమం, ప్రధానం, ముఖ్యం, అధికం, సమూహం

**అగ్రగణ్యుడు** : మొదటివాడుగా ఎన్నదగిన వాడు, ముఖ్యుడు

**అగ్రగామి** : ముందునడిచేవాడు, మొనగాడు

**అగ్రజ** : అక్క, జ్యేష్ఠభగిని

**అగ్రజుడు** : మొదట పుట్టినవాడు, అన్న, బ్రహ్మణుడు

**అగ్రణి** : ముఖ్యుడు, శ్రేష్ఠుడు

**అగ్రగండాస్థి** : గండస్థలం ముందు భాగం లోని ఎముక

**అగ్రభాగం** : కొన

**అగ్రభుక్కు**: మొదటతినేవాడు, తిండిపోతు

**అగ్రభువు** : అన్న, బ్రాహ్మణుడు, అక్క

**అగ్రమహిషి** : పట్టపురాణి

**అగ్రహారం** : పోషణకోసం రాజు బ్రాహ్మణులకు ఇచ్చేభూమి

**అగ్రామ్యం**: గ్రామ్యంకానిది, శాస్త్ర సమ్మతం, వన్యం

**అగ్రాహ్యుడు** : పరమాత్మ

**అగ్రిముడు**: మొదటివాడు, శ్రేష్ఠుడు, ఉత్తముడు, పెద్దవాడు

**అగ్రియుడు** : మొదటివాడు

**అగ్రోదకం**: తీర్థం

**అగ్ర్యం** : శ్రేష్ఠం, మేలయినది

**అఘం** : పాపం, అశౌచం, దు:ఖం

**అఘనం** : ఒక రకం పెరుగు

**అఘమర్షణం** : పాపం నశించటానికి జపించే మంత్రం

**అఘాయిత్యం** : దారుణచర్య

**అఘోరం** : భయంకరంకానిది రుద్రుని మూర్తిభేదం

**అఘోరించు**: ఆక్రోశించు, మొరపెట్టు, దు:ఖించు, భయపడు

**అఘోరుడు** : రుద్రుడు, రుద్రుని దుర్గను ఇద్దరిని అర్చించేవాడు

**అఘ్న** : ఆవు

**అఘ్న్యుడు** : చంపనివాడు, సృష్టికర్త, బ్రహ్మ

**అచంచలం** : చలించనిది

**అచంచలుడు** : చలించనివాడు

**అచరం** : కదలనిది, స్థావరం

**అచలవ్యూహం** : పర్వతాకారవ్యూహం

**అచలాత్మజ** : పార్వతి

**అచలుడు** : శివుడు, స్థాణువు, ఆత్మ

**అచిత్తి** : తెలివిలేమి, అజ్ఞానం

**అచిరద్యుతి** : క్షణికకాంతి కలది, మెరుపు, విద్యుత్తు

**అచిరాంశువు** : చెరువు

**అచేతనం** : చైతన్యంలేనిది, జడం

**అచ్చం** : స్వచ్ఛం, నిర్మలం, కేవలం, శుద్ధం

**అచ్చగుండ్లపేరు** : ముత్యాలహారం, స్ఫటిక మాల

**అచ్ఛుతలు** : ముత్యాలహారం, స్పటికమాల

**అచ్చన** : పూజ, పాచికలకు సంబంధించినది

**అచ్చనగండ్లు** : బాలికాక్రీడావిశేషం

**అచ్చనగాయలు** : బాలికాక్రీడా విశేషం

**అచ్చనగుండ్లు** : ఆడపిల్లలు ఆడుకొనే ఒక ఆట

**అచ్చర** : అప్సరస్త్రీ, దేవవేశ్య

**అచ్చరువు** : ఆశ్చర్యం

**అచ్చారం** : సంచకరువు, అడ్వాన్సు, సంచిమొదలు

**అచ్చాళి** : జంజాటంలేనివాడు, సంసారపు పీకులాట లేనివాడు

**అచ్చికబుచ్చక** : కలుపుగోలుతనం, మైత్రి

**అచ్చివచ్చు** : క్షేమకారిఅగు

**అచ్చు** : ముద్ర, ఆదర్శం, విధం, చిహ్నం, ప్రతిరూపం, శుద్ధం, పాచికస్వరం ఉచితం

**అచ్చుకట్టు** : మడిమడిగాచేయు

**అచ్చుకుప్ప** : ధనవంతుడు

**అచ్చుటెద్దు** : అచ్చుపోసి వదిలిన ఎద్దు, ఆబోతు

**అచ్చుపాటు** : అచ్చుపడటం, స్పష్టత

**అచ్చెరుపడు** : ఆశ్చర్యపడు

**అచ్చెరువు** : ఆశ్చర్యం

**అచ్చెర్వు** : ఆశ్చర్యం

**అచ్చొత్తు** : చిహ్నితంచేయు, ముద్రించు

**అచ్ఛం** : స్వచ్ఛం, నిర్మలమైనది. ఎలుగుగొడ్డు, స్ఫటికం

**అచ్ఛభల్లం** : ఎలుగుగొడ్డు

**అచ్యుతం** : జారనిది, స్థిరమైనది, భ్రష్టం కానిది

**అచ్యుతుడు** : విష్ణువు

**అచ్చోసిన** : ముద్రవేసిన

**అజం** : పుట్టుకలేనిది. మేకపోతు, గొర్రెపోతు, ఒకదినుసుధాన్యం

**అజకర్ణకం** : మద్దిచెట్టు

**అజగరం** : మేకల్ని మింగేది, కొండచిలువ, పెద్దపాము

**అజగవం** : శివునివిల్లు, పినాకం

**అజగుడు** : విష్ణువు, అగ్ని

**అజథ్య** : అడవి మొల్ల, మేకలమంద

**అజపాదం** : పూర్వభాద్రా నక్షత్రం

**అజపుడు** : పాఠకుడు, అవైదిక గ్రంథాన్ని చదివేవాడు, మేకలకాపరి

**అజయం** : అపజయం, ఓటమి

**అజరం** : ముదిమిలేనిది, క్షీణింపనిది, పరమాత్మ

**అజాతశత్రువు** : ధర్మరాజు

**అజితుడు** : విష్ణువు, శివుడు, బుద్ధుడు

**అజినం** : లేడి మొదలైన వాటి చర్మం

**అజినయోని** : లేడి, హరిణం

**అజిరం** : ముంగిలి, విషయం, శరీరం, గాలి, కప్ప

**అజిహ్మగం** : తిన్నగాపోయేది, వక్రం కాకుండా పొయ్యేది, బాణం

**అజీర్ణం** : జీర్ణంకానిది, అరగనిది, అన్నాదికం అరగనివ్యాధి

**అజీర్తి** : తిన్నది అరక్కపోవటం

**అజుడు** : భగవంతుడు, బ్రహ్మ, విష్ణువు, శివుడు, చంద్రుడు

**అజెండా** : కార్యక్రమం

**అజ్జ** : అడుగు, పాదం, అడుగుజాడ, సమయం, అదను

**అజ్జవాలు** : పాదాలే ఆయుధంగా కలిగింది, కోడి

**అజ్ఝం** : కొన్నిపనసలు గలవేదభాగం

**అజ్ఝలం** : పలక, కేడెం, నిప్పున్నబొగ్గు

**అజ్ఞానం** : తెలివిలేనిది, బుద్ధిలేనిది, అవిద్యమానం

**అజ్ఞాని** : జ్ఞానంలేనివాడు

**అజ్ఞుడు** : తెలియనివాడు, ఎరుగనివాడు, మూర్ఖుడు, అల్పజ్ఞుడు

**అజ్మాయిషీ** : కరణాల లెక్కలు మొదలైనవి, శోధన, పరీక్ష

**అట** : అక్కడ, అచ్చోటు, అకాలం, ఆసమయం, ఆవల

**అటక** : ఇంట్లో గోడలమీద అడ్డంగా పలకలు వేసి అమర్చినది, మసెల

**అటకాయించు** : నిరోధించు, అడ్డుకొను

**అటమట** : వంచన, మోసం, మాయ, వ్యర్థం

**అటమటం** : వంచన

**అటమటకాడు** : వంచకుడు, మోసగాడు

**అటమటించు** : బాధపడు, వంచించు, అపహరించు

**అటమటీడు** : వంచకుడు

**అటవి** : అడవి, అరణ్యం

**అటిక** : మూతి వెడల్పుగలచిన్నకుండ, దాక, కుండ

**అటు** : ఆవైపుగా, ఆప్రకారంగా, అందుచేత, కాబట్టి

**అటుక** : వస్తువులు ఉంచుకోడానికి ఇంటి లోపల గోడలమీద ఏర్పరచిన మంచెం

**అటుకులు** : చిపిటాలు, పృధుకాలు, నానబోసి వేచిదంచిన వడ్లు

**అటువంటి** : అలాంటి, ఆవిధమైన

**అట్ట** : మొండెం, కబంధం, దళసరిగా ఉన్న కాగితపు పొరలు

**అట్టహాసం** : పెద్దనవ్వు

**అట్టాలకం** : ప్రాసాదం మొదలైనవాటి మీదిగది

**అట్టాలిక** : ప్రాసాదం, ఉన్నతమైన నగరు

**అట్టిడు** : సమానుడు, తాదృశుడు, అటువంటి వాడు, సదృశుడు

**అట్టియ** : గుంపు

**అట్టు** : ఆవైపుగా, ఆ ప్రకారంగా

**అట్టుక** : వస్తువులుంచడానికి ఇంటిలో గోడలమీద ఏర్పరచిన మంచె

**అడ** : అట్ట, ముద్ద, పోక

**అడంచు** : లొంగదీయు, దాచు

**అడకట్టు** : తీసుకొను, ముద్దకట్టు

**అడకత్తెర** : పోకలు కత్తిరించే కత్తెర

**అడకించు** : అపహసించు, పరియాచకం చేయు

**అడకు** : దిగబడు, కుంగు, లొంగు, నశించు, చెడు

**అడగు** : దిగబడు, కుంగు

**అడగోలుకొను** : దొంగలించు

**అడచు** : కుంగజేయు, లొంగదీయు, దాచు, నశింపజేయు

**అడజడి** : ఆపద, బాధ

**అడతెంచు** : వచ్చు

**అడదడి** : ప్రభుత్వం

**అడపం** : వక్కలు, ఆకులు ఉంచుకునే సంచి, బరిణ మొదలైనవి

**అడపతడప** : అప్పుడప్పుడు

**అడపర** : ముద్ద

**అడపు** : ఉపదర్శనం, కళ్ళుపెట్టి చూడటం, వరుస, వంతు

**అడబాల** : వంటవాడు

**అడయరి** : సేవకుడు

**అడరించు** : ప్రయోగించు, నడుపు, ఒప్పగించు, కలిగించు

**అడరిపడు** : విజృంభించు

**అడరు** : ప్రజ్వలించు, అతిశయించు, వ్యాపించు, తిరుగు

**అడరుపడు** : విజృంభించు

**అడలడి** : అలజడి, శోకం, దు:ఖం

**అడలు** : శోకించు, విలపించు, భయపడు, చలించు

**అడవి** : అరణ్యం, వనం

**అడవికుక్క** : అరణ్యశునకం

**అడవిచిచ్చు** : కార్చిచ్చు

**అడవిదున్న** : వనమహిషం

**అడవిపంది** : అడవిలో ఉండే పంది, వనసూకరం

**అడవిపిల్లి** : ఒకజాతి పిల్లి

**అడసాల** : మహాసనం, వంటిల్లు

**అడావడి** : సంభ్రమం, తొందర, గడబిడ

**అడావుడి** : తొందర, గడబిడ

**అడి** : కుదువ, తనఖా, వట్టిది, కేవలం, అల్పం

**అడిగఱ్ఱ** : పావ, పాదుక

**అడిచీరం** : డంబం

**అడితి** : కమీషను, కలపదుకాణం

**అడిదం** : ఖడ్గం, కత్తి

**అడిపెట్టు** : అదిపెట్టు, తనఖాపెట్టు

**అడిమె** : బానిసీడు, బానిసతనం

**అడిమేను** : సేవ

**అడియ** : పాదసేవకుడు, దాసుడు

**అడియాలం** : ఆనవాలు, గుర్తు, రుజువు, ప్రమాణం

**అడియాస** : వట్టిఆశ, వ్యర్థమైన ఆశ

**అడిసాటా** : తరుగుబేరం, డబ్బుతీసుకొని చేసే వ్యవహారం

**అడుగంటు** : అడుగుకుపోవు, క్షీణించు

**అడుగు** : పాదం, పద్యపాదం, అడుగు దూరం, కిందిది, తక్కువది

**అడుగుకొను** : ప్రశ్నించు, వాంఛించు, యాచించు, ఒప్పించు, బిచ్చమెత్తు, బతిమాలు, ప్రార్థించు

**అడుగుపట్టు** : కిందికిపోవు, క్షీణించు, కాళ్ళు పట్టుకొను

**అడుగుమట్టు** : కృశించు

**అడుగుమాలిపోవు** : మొదలంట నశించు

**అడుచు** : మోదు, కొట్టు, చంపు, పొడుచు

**అడుపు** : దెబ్బ,కొట్టు

**అడుసు** : పంకం, బురద

**అడ్డ** : కుంచంలో సగం, పల్లకీ బొంగు చివర తగిలించే అలంకారవిశేషం, నాలుగు అనేసంఖ్య, ఒకానొక తీగ

**అడ్డంకి** : ఆటంకం

**అడ్డకట్టు** : నిరోధించు, ఆపు, వారించు

**అడ్డకత** : పొడుపుకథ

**అడ్డకత్తి** : ఆయుధవిశేషం, పట్టిసం, మొహదా

**అడ్డకథ** : పొడుపుకత, ప్రహేళిక

**అడ్డకమ్మ** : ఒకవిధమైన నాసాభూషణం

**అడ్డగర్ర** : తలుపు మొ.వాటికి అడ్డుగావేసే కర్ర, విఘ్నం, అడ్డు, విఘ్నకరం, అడ్డుకలిగించేది

**అడ్డగించు** : నిరోధించు, అడ్డు, అడ్డుగా ఉంచు

**అడ్డగింత** : నిరోధం, అరికట్టడం

**అడ్డగొడ్డం** : వక్రోక్తి, అడ్డుమాట

**అడ్డనం** : వేత్రాది కృతమైన ఒకవిధమైన డాలు

**అడ్డనూలు** : పేక

**అడ్డపట్టె** : మడి చదునుపరిచే పలక

**అడ్డపాటు** : నిరోధం, ప్రతిబంధం, అడ్డు

**అడ్డపాప** : చేతుల్లో ఉంచుకోతగిన శిశువు

**అడ్డపేరు** : మారుపేరు

**అడ్డబాస** : స్త్రీలు ముక్కుకి పెట్టుకొనే అలంకార విశేషం

**అడ్డమాడు** : అడ్డంచెప్పు

**అడ్డమిడు** : అడ్డంగా పెట్టు, అడ్డుపెట్టు

**అడ్డవాటు** : ఆటంకం

**అడ్డసారె** : సారె, పాచిక

**అడ్డాదిడ్డం** : అక్రమం, అనర్థం

**అడ్డాదిడ్డి** : అక్రమం, అనర్థం

**అడ్డాయుధం** : చివర వంపుకలిగిన ఖడ్గం

**అడ్డిగర్ర** : ఆటంకం, అడ్డు

**అడ్డు** : అడ్డగించు, నిరోధించు, వి.ఆటంకం

**అడ్డుకొను** : అడ్డగించు, ఆగిపోవు, నిలుచు

**అడ్డుగర్ర** : ఆటంకం, అడ్డు, తలుపును అడ్డగించే గడియ, విష్కంభం

**అడ్డుచాళ్ళు** : ఆటంకాలు, చేతి మగ్గంమీద డిజైన్లు

**అడ్డుపాటు** : ఆటంకం

**అడ్డువాటు** : ఆటంకం

**అణకం** : పరిహాసం, నవ్వులాట, అల్పం, నీచం

**అణకుడు** : కుత్సితుడు, వ్యాధుడు

**అణువు** : అత్యల్పం, చాలా చిన్నది, నలుసు, అతిసూక్ష్మజాలం శివుడు

**అతకరించు** : మింటు

**అతకుడు** : త్రిమ్మరీడు, తెరువరి, పథికుడు

**అతగుడు** : హీనుడు, దుర్బలుడు, అల్పుడు

**అతఘుడు** : మన్మథుడు, అధికుడు, అల్పుడు

**అతర్కణం** : మట్టుమీరినకార్యం, వ్యాపారం

**అతలం** : సప్తపాతాళ లోకాల్లో మొదటిది

**అతసం** : దాసి, ఆచ్మ, జనపనారగడ్డ

**అతసి** : నూనెఅగిసె, జనపమొక్క

**అతికించు** : అతుకు, అమర్చు

**అతిక్రమణం** : ఉల్లంఘించటం, దాటటం, మీరటం

**అతిక్రమించు** : జరిగిపోవు, గతించు, దాటు

**అతిక్రాంతి** : అతిక్రమం

**అతిగంధం** : ఎక్కువవాసన గలది, గంధకం, సంపెంగ

**అతిచర** : తామరతీగ, చంచల, లక్ష్మి

**అతిథి** : భోజనసమయానికి వచ్చినవాడు, ఆగంతకుడు

**అతినీలలోహితం** : పరరుణం

**అతిపత్రం** : టేకు, హిస్తికందం

**అతిపథం** : మార్గాన్ని అతిక్రమించినది

**అతిభారగం** : కంచరగాడిద, వేసడం

**అతిమాత్రం** : కొంతకుమించింది, అధికం

**అతిమూత్రం** : ఎక్కువగా మూత్రవిసర్జన చేయటం

**అతిముక్తం** : పూర్తిగా మోక్షం పొందింది. మాధవీలత, నెమ్మి.

**అతిరథుడు** : అనేకరథికులతో ఒంటరిగా పోరాడగల యోధుడు

**అతిరసం** : భక్ష్యవిశేషం, అరిసె

**అతిరిక్తం** : అతిశయించినది, గొప్పది, శ్రేష్ఠం

**అతిరేకం** : హెచ్చు, అతిశయం, శ్రేష్ఠత, భేదం

**అతివ** : స్త్రీ, ఆడుది, భార్య

**అతివర్తించు** : దాటు, అతిక్రమించు

**అతివృష్టి** : ఎక్కువైన వాన

**అతిశయం** : ఎక్కువైనది, అధికం

**అతిసారం** : విరేచనాలు ఎక్కువగా అయ్యే రోగవిశేషం

**అతీంద్రియుడు** : పురుషుడు, ఆత్మ

**అతీతం** : అతిక్రమింపబడినది, చచ్చినది

**అతుకు** : అంటుకొను, కూడు, అత్తు, కలుపు

**అతేజం** : నీడ

**అత్త** : పెనిమిటి తల్లి, భార్యతల్లి, మేనత్త, మేనమామ భార్య, వేశ్యమాత

**అత్తిక** : అక్క, తల్లి, స్త్రీకి, అత్తగారు

**అత్తు** : కలియు, అనుకూలమగు, కూడు, పొందు

**అత్తుగడ** : చేరుగడ

**అత్తెసరు** : గంజివార్చకుండా అన్నంలో ఇగిరి పోవడానికి సరిపడేటట్టు బియ్యంతో పెట్టిన ఎసరు

**అత్యంతం** : అధికం, పూర్ణం, శాశ్వతం
**అత్యయం** : అతిక్రమించటం, ముగియటం, నాశనం, దోషం
**అత్యల్పం** : అతితక్కువ, స్వల్పం
**అత్యాకారం** : తిరస్కారం, నింద, స్థూల శరీరం
**అత్యాచారం** : వివాహిత ఆచారాల్ని విడిచి నది, ఎక్కువ ఆచారం, అతిక్రమణం, బలాత్కారం
**అదటు** : బలం, గర్వం, ఉద్రేకం, అతిశయం, అదరు
**అదత్త** : పెండ్లికాని పడుచు
**అదనం** : తినటం, పెద్దది, అధికం
**అదను** : యుక్త సమయం, తరి, సమయం, విధం, తగినది, అర్థం
**అదరించు** : గద్దించు, అదలించు
**అదరు** : చలించు, కదలు, వడకు, భయపడు
**అదరులు** : మిణుగురులు, నిప్పుకణాలు
**అదరువ్రేత** : అదిరేటట్టు కొట్టేదెబ్బ
**అదర్శనం** : కళ్ళులేనిది. చూడకుండటం, ఉపేక్ష
**అదలించు** : కదలించు, తొలగించు, బెదరించు, గద్దించు
**అదలిక** : అదలటం, భయం, ఆజ్ఞ
**అదలు** : కదలు, తొలగు
**అదవద** : కలత, క్షోభం, చింత, దు:ఖం
**అదవదపడు** : విచారపడు, కలతనొందు, వ్యాకులపడు
**అదాటు** : అకస్మాత్తుగా, ఉన్నట్టుండి
**అది** : పాదపూరకం, స్త్రీ వాచక సర్వనామం, దూరస్థ వస్తు నిర్దేశక సర్వనామం
**అదితి** : కశ్యపుని భార్య, పునర్వసు నక్షత్రం
**అదితినందనుడు** : సూర్యుడు, దేవత
**అదిరిపడు** : ఉలికిపడు
**అదుకు** : అంటుకొను, కూడు, కలుపు
**అదుము** : లొంగదీయు, నొక్కు, నశింప జేయు
**అదురుగడ** : అదిరిపాటు
**అదుర్చు** : చలించు, వణకు
**అదృశ్యం** : కనబడనిది, చూడతగినది
**అదృశ్యుడు** : కానరానివాడు
**అదృష్టం** : చూడబడనిది, అగ్ని జలాదుల వల్ల కలిగే కీడు, మంచి కలగటం.
**అద్ద** : సగం, అరసోల, మట్టు
**అద్దకం** : బట్టలు మొదలైన వాటికి రంగు వేయటం
**అద్దమరేయు** : నడిరేయి
**అద్దియ** : బాడుగ
**అద్దిరిపాటు** : ఏమరుపాటు, ఆకస్మికత్వం
**అద్దె** : బాడుగ
**అద్దెకాపు** : రైతు, కూలికి పనిచేసేకాపు, పాలికాపు, పాలేరు
**అద్భుతం** : వింతైనది
**అద్మరుడు** : ఎక్కువగా తినేవాడు, తిండిపోతు
**అద్రి** : కొండ, రాయి, చెట్టు, సూర్యుడు, మానవిశేషం
**అద్రిజ** : సింహపిప్పలి, పార్వతి
**అద్రిజాతం** : పర్వతంలో పుట్టినది. కార్చిచ్చు, హంస, పరమాత్మ
**అద్రిభిదుడు** : ఇంద్రుడు

**అద్రిభువు** : పర్వతంలో పుట్టినది, పర్వతంవల్ల పుట్టినది
**అద్రిసారం** : అశ్మసారం, ఇనుము
**అద్వితీయం** : రెండవదిలేనిది, సాటిలేనిది, ఒంటరి, ఏకం
**అద్వైతం** : రెండు విధాలుకానిది, భేదం లేనిది, ఏకత్వం, ఐక్యాన్ని బోధించేమతం
**అధమం** : తక్కువైనది, నీచం
**అధమాంగం** : పాదం
**అధరం** : పెదవి
**అధరమధువు** : అధరామృతం
**అధర్మం** : ధర్మంలేనిది, పాపం, ధర్మవిరుద్ధ మైన కార్యం
**అధర్వం** : అధర్వవేదం
**అధర్వవేదం** : వేదాలలో నాలుగో వేదం
**అధర్వుడు** : స్వస్తిముఖుడు, ఒకరుషి, సన్యాసి
**అధవ** : వితంతువు
**అధశ్చర్మం** : లోపలితోలు
**అధశ్చరుడు** : కిందతిరిగేవాడు, దొంగ
**అధస్పదం** : అరికాలు, కాలి కింది చోటు
**అధికం** : ఎక్కువ, పెద్దది, గొప్పది, అదనం
**అధికధర** : ఎక్కువధర
**అధికప్రసంగం** : సంబంధంలేని ప్రసంగం, అప్రస్తుతప్రసంగం
**అధికమాసం** : మలమాసం, సూర్య సంక్రమణంలేని చాంద్రమాసం
**అధికరణం** : అధికారంలో నియోగించటం, అధికారం, ఆధారం
**అధికరించు** : నేర్చు, అభ్యసించు
**అధికారం** : అధ్యక్షత, ఉపక్రమం, స్వామ్యం, గణనం, పరిపాలనం
**అధికారపక్షం** : ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే పార్టీ
**అధికారి** : అధికారం కలవాడు
**అధికుడు** : ఎక్కువైనవాడు, గొప్పవాడు
**అధిక్షేపం** : దూరటం, నిందించటం, తిరస్కరించటం, ప్రేరణం
**అధిగమించు** : పొందు, ధరించు, చదువు, తెలుసుకొను, ప్రవేశించు
**అధిజిహ్వ** : చిరునాలుక
**అధిదేవత** : అధిష్ఠించి ఉండే దేవత, అభిమాని దేవత, దేవుడు
**అధిదైవతం** : అభిమాని దేవత
**అధినేత** : నాయకుడు, అధిపతి
**అధిపతి** : అధిపుడు, ప్రభువు, తలలోని ఒక భాగం
**అధిపుడు** : ఏలిక, రాజు
**అధిభువు** : అధిపతి, నాయకుడు
**అధిభూతం** : భూతాల్లో వర్తిస్తూ ఉండేది, పరమాత్మ
**అధిమాంసం** : కంటి తెల్ల గుడ్డులో కండ పెరిగే నేత్రరోగ విశేషం
**అధిరాజు** : సమ్రాట్టు, చక్రవర్తి
**అధిరోహణం** : ఎక్కటం, ఎక్కించటం, ఎత్తటం
**అధిరోహిణి** : నిచ్చెన, మెట్లవరస
**అధివాసం** : ఉనికి పట్టు, నివాసం, పరిమళం
**అధిశ్రయణి** : పొయ్యి
**అధిష్ఠానం** : దగ్గర ఉండటం, ఉనికి పట్టు, వాసస్థానం, ఆధారం

**అధీనం** : లోబడినది, వశమైనది

**అధీర** : మెరుపుతీగ, శృంగారనాయికా భేదం

**అధీరుడు** : వ్యసనాదుల చేత వ్యాకుల పడినవాడు, వెరపరి

**అధీశుడు** : ప్రభువు

**అధీష్టదేవత** : ఇలవేల్పు

**అధైర్య** : ధైర్యంలేనిది, ధైర్యంలేమి, దిట్టతనంలేమి

**అధోక్షజుడు** : జితేంద్రియాలకు ప్రత్యక్షమయ్యే వాడు, విష్ణువు

**అధోగతి** : కిందపడటం, తక్కువస్థితి, నరకాన్ని పొందటం

**అధోగ్రీవం** : తలకిందు

**అధోముఖం** : తలకిందు

**అధోవాహి** : కిందకు ప్రవహించేది (నది మొ)

**అధోవృంతం** : పుష్పాదులకు కిందతొడిమ కలది

**అధ్యయం** : స్మరణం

**అధ్యయనం** : చదవటం, గురువుముందు వేదం చదవటం

**అధ్యయనించు** : అధ్యయనం చేయు

**అధ్యాత్మం** : ఆత్మస్వభావం

**అధ్యాధిపుడు** : బాటలపై అధికారి

**అధ్యాపకుడు** : చదువుచెప్పేవాడు

**అధ్యాయం** : అధ్యయనం, చదవటం, గ్రంథభాగం, వేదపాఠం

**అధ్యాయనం** : చదవటం, వేదంచదవటం, పయనం

**అధ్యాయి** : చదివేవాడు

**అధ్యారోపం** : అధ్యాసం, ఎక్కించటం

**అధ్యాసం** : ఆరోపం, మిధ్యాజ్ఞానం, పైన ఉంచటం

**అధ్యాహారం** : ఆకాంక్షితమైన పదాల్ని తెచ్చుకోవటం, ఊహ, తర్కం

**అధ్యూఢ** : అధివిన్న

**అధ్యూఢుడు** : శివుడు

**అధ్యేషణ** : అధిక ప్రార్థన

**అధ్రువం** : అస్థిరం, చంచలం, అనిశ్చితం, సందిగ్ధం

**అధ్వం** : తోవ, పథం, దూరం, పయనం, కాలం, ఆకాశం

**అధ్వగం** : ఒంటె, కంచరగాడిద

**అధ్వపతి** : మార్గపాలకుడు, సూర్యుడు

**అధ్వరం** : హింసారహితం, సావధానం, యజ్ఞం, సోమయాగం

**అధ్వాతి** : తెరువరి, బాటసారి

**అధ్వానం** : దారిలేమి

**అన** : అగ్రజుడు

**అనంగం** : అంగంలేనిది, ఆకాశం, మనస్సు

**అనంగీకారం** : అసమ్మతి, సమ్మతిలేనిది

**అనంత** : భూమి, అంతంలేనిది

**అనంతం** : తుదలేనిది, నాశంలేనిది, శాశ్వతం, నిత్యం

**అనంతరం** : లోపలిభాగంలేనిది, వ్యవధానం లేనిది, పిమ్మట, తర్వాత

**అనకట్ట** : అడ్డుకట్ట, ఏటి అడ్డుకట్ట

**అనగిపెనగు** : కలియు, కూడు

**అనఘం** : పాపంలేనిది, దోషంలేనిది, నిర్మలం

**అనన్యం** : వేరుకానిది, ఏకం, ఏకాగ్రమైనది

**అనన్వయం** : అన్వయంలేనిది అన్వయం లేమి, అసంగతి, సాటిలేనిది
**అనపకాయ** : అనుములకాయ
**అనపత్యం** : సంతానం లేకపోవటం
**అనపత్యుడు** : బిడ్డలు లేనివాడు
**అనపాయం** : ఎడబాటులేనిది, నాశంలేనిది, నాశంలేమి
**అనముడు** : నమస్కరించినపుడు ఆశీర్వదించే వాడు, బ్రాహ్మణుడు
**అనయం** : అత్యంతం, మిక్కిలి, కేవలం, మరిమరి
**అనరు** : సంకటం, కష్టం
**అనర్గళం** : అడ్డులేనిది
**అనర్ఘం** : అర్ఘ్యంకానిది, తగనిది
**అనలం** : అగ్ని, జఠరాగ్ని, పిత్తం, నల్లజీడి, కృత్తికానక్షత్రం
**అనలాంబకుడు** : శివుడు, అగ్నినేత్రుడు
**అనలుడు** : విభీషణుని మంత్రి, అగ్నిదేవుడు
**అనల్పం** : తక్కువకానిది, అధికం
**అనవద్యం** : నింద్యంకానిది
**అనవద్యుడు** : నిర్దోషి
**అనవరతం** : నిరంతరం, ఎడతెగనిది, ఎల్లప్పుడు
**అనవసరం** : సమయోచితం కానిది, ఆవశ్యకంకానిది
**అనస్సు** : బండి
**అనాకారం** : రూపంలేనిది, కురూపి
**అనాకారి** : ఆకారంలేనివాడు, కురూపి
**అనాచారం** : ఆచారంలేనిది, ఆచారంలేమి
**అనాదరించు** : భంగించు, ఉపేక్షించు
**అనాది** : ఆదిలేనిది, మొదలులేనిది
**అనాదీయం** : మరీ పురాతనమైనది
**అనాదృతం** : ఆదరం చేయబడనిది, అగౌరవం, తిరస్కారం
**అనాథ** : అశక్తుడు, దుర్బలుడు, దిక్కులేని వాడు, అల్పుడు
**అనాదినిధనుడు** : బ్రహ్మ, దేవత
**అనామకుడు** : అప్రసిద్ధుడు, పేరులేనివాడు
**అనామత్తు** : ఒకరి ఆధీనంలో ఉండటం, నమ్మకంతో కొద్దికాలంపాటు ఒక వస్తువును ఇవ్వడం
**అనామత్తుకాతా** : తాత్కాలికపు పద్దు
**అనామిక** : పేరులేనిది, ఉంగరపువేలు
**అనాయాసం** : ఆయాసంలేనిది, సులువైనది
**అనారతం** : ఎడతెగనిది, నిరంతరం
**అనారోగ్యం** : ఆరోగ్యంలేనిది, రోగం
**అనార్జవం** : కుటిలమైనది, కుటిలత, రోగం, కాపట్యం
**అనార్తవ** : రజస్వలకాని పడుచు
**అనాలంబి** : శివునివీణ
**అనావర్షం** : అనావృష్టి, వర్షాలు లేకపోవడం
**అనావృష్టి** : అనావర్షం, వర్షాలు లేకపోవడం
**అనాస** : మొగలిపనస, ఒకరకం పళ్ళమొక్క
**అనాస్థ** : అనాదరం, ఉపేక్ష
**అనాహతం** : కొట్టబడినది, గుణింపబడినది
**అని** : యుద్ధం, కలహం, సేన, చెప్పి, పలికి, అన్ని
**అనింద్యం** : నిందించ తగనిది, ఆక్షేపించ తగనిది
**అనితర** : ఇతరు వల్ల

**అనిత్యం** : శాశ్వతంకానిది, నిలకడలేనిది, తాత్కాలికం

**అనిమిషం** : రెప్పపాటులేనిది, చేప

**అనిమిషేంద్రుడు** : దేవేంద్రుడు

**అనిర్వేదం** : విరక్తిలేమి, ధైర్యం, ఖేదంలేమి

**అనిలం** : గాలి, వాతరోగం, స్వాతీనక్షత్రం

**అనిలసఖుడు** : అగ్ని

**అనిలాత్మజుడు** : వాయుపుత్రుడు, భీముడు, హనుమంతుడు

**అనిలుడు** : వాయుదేవుడు, అష్టవసువులలో ఒకడు

**అనివార్యం** : నివారింపరానిది

**అనివార్యుడు** : నివారించ శక్యం కానివాడు

**అనిశం** : ఎడతెగనిది, ఎల్లప్పుడూ

**అనిష్టం** : ఇష్టంకానిది, అప్రియం, కీడు, దు:ఖం, పాపం

**అనీకం** : సేన, సమూహం, గుంపు

**అనీకిని** : సైన్యం, అక్షౌహిణిలో పదవభాగం

**అనీమియా** : రక్తహీనత, రోగంచేత పాలిపోవటం

**అనీశుడు** : పై అధికారి లేనివాడు, స్వతంత్రుడు, అసమర్థుడు

**అను** : వచించు, ప్రతిపాదించు, పలుకు, చెప్పు, ప్రశంసించు

**అనుకంప** : కరుణ, కనికరం

**అనుకంపనం** : దయ

**అనుకరణం** : అనుకరించుట

**అనుకరించు** : ఒకరు చేసినట్టుచేయు, విడంబించు

**అనుకర్షం** : ఆకర్షణం

**అనుకల్పం** : గౌణ కల్పం, బదులు, ప్రతినిధి

**అనుకు** : కొంచెం పలచనిది, మృదువు, మెత్తనిది

**అనుకవల** : ఒకరకమయిన వల

**అనుకూలం** : అనుగుణమైనది, సరిపడేది, హితం, ఇష్టం

**అనుకూలుడు** : నాయికలలో ఒక నాయిక పట్ల విశేషానురక్తుడై ఉండే నాయకుడు

**అనుకూల్యం** : అనుకూలం కల, సహాయం, స్నేహం

**అనుకృతి** : అనుకరణం

**అనుకొను** : తలచు, భావించు

**అనుక్రమం** : క్రమాన్ని అనుసరించేది యుక్తక్రమం, పరిపాటి, విషయసూచిక

**అనుక్రమణి** : విషయసూచిక

**అనుక్రమణిక** : విషయసూచిక

**అనుక్రోశం** : కనికరం, జాలి

**అనుక్షణం** : ప్రతిక్షణం, ఎల్లప్పుడూ

**అనుగతి** : అనుసరించటం, వెంబడించటం

**అనుగమనం** : వెంబడించటం, ఆశ్రమణం, సేన

**అనుగమించు** : అనుసరించు, వెంబడించు

**అనుగలించు** : ప్రియపడు, ఇష్టపడు

**అనుగామి** : అనుగుడు

**అనుగు** : ప్రేమ, ప్రియుడు, ప్రియమైనది

**అనుగుడు** : వెంబడించేవాడు

**అనుగుణం** : సమానగుణం కలది, అనుకూలమైనది, తగినది

**అనుగుదనం** : స్నేహం

**అనుగ్రహం** : అనుగ్రహించటం, దయ చూపటం

**అనుఘటం** : కూర్పు
**అనుఘటనం** : సంఘటనం, కూర్చటం
**అనుచరుడు** : సహాయుడు, భృత్యుడు
**అనుచితం** : ఉచితంకానిది, తగనిది, అపరిచితం
**అనుచు** : పోయేటట్లు చేయు, పుచ్చు, సాగనంపు, వీడ్కొలుపు
**అనుజ** : చెల్లెలు
**అనుజన్ముడు** : తమ్ముడు
**అనుజాత** : చెల్లెలు
**అనుజుడు** : తమ్ముడు, తర్వాతపుట్టినవాడు
**అనుజ్ఞ** : అనుమతి, సెలవు, ఆజ్ఞ
**అనుతాపం** : తానుచేసింది తప్పని తెలిసిన దాన్ని గురించి తర్వాత దు:ఖించటం, పశ్చాత్తాపం, తాపం
**అనుత్తమం** : మిక్కిలి శ్రేష్ఠం, ఉత్తమంకానిది
**అనుదినం** : ప్రతిదినం
**అనునయం** : సాంత్వనం, ఊరడించటం, ప్రార్థన
**అనునాసికం** : ముక్కు ద్వారా గాలి బయటికి పోయేటపుడు ఉచ్చరించబడే ధ్వని
**అనుపమం** : ఉపమానంలేనిది, సాటిలేనిది, శ్రేష్ఠం
**అనుపల్లవి** : వెంబడి, చరణం
**అనువు** : పోయేటట్లు చేయు, సాగనంపు
**అనుప్రసృష్టి** : ప్రసృష్టిననుసరించి చేసినది
**అనుప్రాసం** : శబ్దాలంకార భేదం
**అనుప్లవుడు** : అనుచరుడు
**అనుభవం** : స్మృతి భిన్న జ్ఞానం, ప్రత్యక్షాది జ్ఞానం
**అనుభావం** : ప్రభావం, తేజస్సు, అధికారం
**అనుభూతి** : అనుభవం, ప్రత్యక్షాది ప్రమాణ జన్యజ్ఞానం
**అనుమతి** : అంగీకారం, సమ్మతి
**అనుమానం** : అనుమతికి సాధనం, సందేహం, సంశయం
**అనుమితి** : అనుమాన ప్రమాణంవల్ల కలిగిన జ్ఞానం,ఊహ
**అనుములు** : సస్యవిశేషం అనపగింజలు
**అనుమేయం** : అనుమతి చేయతగినది, ఊహింపతగినది
**అనుమోదం** : సంతోషం, సమ్మతి, అంగీకారం
**అనుయాయి** : వెంటపోయేవాడు, అనుసరించే వాడు, ఆశ్రితుడు
**అనురక్తి** : అనురాగం
**అనురాగం** : ప్రేమ
**అనులాపం** : ముహుర్భాషణం, మాటి మాటికి పలకటం
**అనులోమం** : క్రమాన్ని అనుసరించి ఉండేది, అనుకూలమైనది
**అనువంశికం** : వంశపారంపర్యం
**అనువర్తనం** : వెంబడించటం, అనుసరించి నడుచుకోవటం
**అనువాదం** : భాషాంతరీకరణం, తర్జుమా
**అనువు** : పద్ధతి, విధం, రీతి, ఉపాయం, నేర్పు
**అనుశాసనం** : ఆజ్ఞ, ఉపదేశం, నిరూపణం
**అనుషంగం** : సంబంధం, కలయిక, కూడిక
**అనుష్ఠానం** : చేయటం, ఆచరణం
**అనుష్ణం** : వేడిలేనిది, చల్లనిది

**అనుసంధానం** : చింతనం, అన్వేషణం, పరిశీలనం, కూర్చటం

**అనుసరణం** : వెంబడించటం, ఒకదాని ప్రకారం చేయటం,అడ్డు

**అనుసారి** : అనుసారకుడు, అనుసరించే వాడు

**అనుస్మృతి** : అనుసరణం, రంకుటాలు

**అనుస్వారం** : బిందువు, సున్న

**అనుహారం** : అనుకారం, పోలిక

**అనూకం** : వెన్నెముక, పూర్వజన్మం

**అనూచానం** : గురువు వల్ల శిక్షాది షడంగాలతో వేదాధ్యయనం చేయడం

**అనూఢ** : పెళ్ళికాని ఆడది

**అనూనం** : తక్కువకానిది, నిండైనది, పూరణం

**అనూనకం** : వెలితిలేనిది, సర్వం, మొత్తం

**అనూపం** : జలసమృద్ధికలది, చెమ్మనేల, కప్ప, ఏనుగు

**అనృతం** : అసత్యమైనది

**అనృతమాడు** : అసత్యమాడు

**అనేకం** : ఒక్కటికానిది, పెక్కు

**అనేడమూకుడు** : చెవుడు, మూగతనం కలవాడు

**అనోకహం** : బండినడకకు అడ్డువచ్చేది, వృక్షం, చిగురు, పల్లవం, అనగా, అంటే, ఆనకట్ట

**అన్న** : అగ్రజుడు, ప్రార్థనార్థంలో మధ్యమ పురుష వ్యతిరేక క్రియలకు అను ప్రయుక్తం

**అన్నం** : తినబడింది, వంటకం, కూడు, ఆహారపదార్థం

**అన్నకోశం** : అన్నాశయం, అన్నం జీర్ణమయ్యే చోటు

**అన్నగళ** : నపుంసకుడు

**అన్నగళు** : అన్నగారు, వేత్రహస్తుడు, కంచుకి

**అన్నప్రాశనం** : బిడ్డలకు మొట్టమొదట అన్నం తినిపించే సంస్కారం

**అన్నవత్తి** : హంసవాహనం

**అన్నవాహిక** : అన్ననాళం, అన్నాన్ని జీర్ణాశయం వరకు తీసుకుపోయే నాళం

**అన్నా** : ఆశ్చర్య సంతాపాదుల్ని తెలియజేసేది

**అన్ని** : అంత సంఖ్య కలవి, సర్వం, సమాప్తం

**అన్నువ** : అల్పం, సన్నం, మనోహరం, హీనుడు

**అన్నువు** : శోభ, మెరుగు

**అన్నెం** : పాపం, ఇతరం, వేరైనది

**అన్నెకాడు** : అన్యాయకారి

**అన్నెకారి** : అన్యాయకారిణి, పాపకారి

**అన్యం** : భిన్నం, ఇతరం, అసాధారణం, మరొకటి

**అన్యదేశస్థుడు** : ఇతరదేశస్థుడు

**అన్యవాపం** : తనగుడ్లను ఇతర పిట్ట గూటిలో పెట్టే, కోకిల

**అన్యాధేయం** : స్త్రీ ధనం

**అన్యాయం** : న్యాయంలేనిది, ద్వేషం, కళంకం, న్యాయంలేమి

**అన్యాయకారి** : అన్నెకాడు

**అన్యుడు** : పరాయివాడు, వేరయినవాడు

**అన్యోదరి** : సవతి తల్లి కూతురు

**అన్యోన్యం** : ఇతరేతరం, పరస్పరం, ఒక అర్థాలంకారం

**అన్వక్కు** : వెంబడించేవాడు

**అన్వయం** : వెంబడించటం, కూడిక, సంబంధం, కులం

**అన్వవేక్ష** : ఆలోచన

**అన్వాసనం** : కొలువు, సేన, అనుతాపం, పశ్చాత్తాపం

**అన్వీక్ష** : ప్రత్యక్షాగమాలచేత దృష్టమైన విషయాన్ని మళ్ళీ ఆలోచించటం, ఆలోచన, వెదకటం

**అన్వీపం** : అనుకూలం

**అన్వేషణం** : వెదకటం

**అన్వేషించు** : వెదకు

**అపకర్షం** : తగ్గటం, అవమానం, ఆకర్షణం, లాగటం

**అపకారం** : అపకృతి, కీడు, ద్రోహం, చెడ్డ పని

**అపకారి** : అపకారంచేసేవాడు

**అపకీర్తి** : కీర్తికి విపరీతమైనది, దుర్యశం

**అపకృతి** : అపకారం, కీడు, చెడ్డపని

**అపక్రమం** : క్రమంలేనిది, యుద్ధాదుల నుంచి వెనక్కిపోవటం

**అపఖ్యాతి** : అపకీర్తి

**అపచయించు** : కోయు

**అపచారం** : పోవటం, అపరాధం, అపకారం, అపథ్యం

**అపచిత** : హాని, క్షీణించటం, వ్యయం, ప్రాయశ్చిత్తం

**అపజయం** : పరాజయం

**అపనింద** : అపదూరు

**అపప్రథ** : అపకీర్తి

**అపభ్రంశం** : పడటం, జారటం, ఒకభాష

**అపమానం** : అవమానం

**అపయశం** : కీర్తిలేనిది

**అపర** : పశ్చిమదిశ, జరాయువు, మావి

**అపరంజి** : బంగారం, మేలిమి బంగారం

**అపరకర్మ** : అపరక్రియ, ఉత్తరక్రియ

**అపరపక్షం** : కృష్ణపక్షం, ప్రతివాది పక్షం

**అపరాగం** : అప్రీతి, ద్వేషం

**అపరాగఫలనం** : ద్వేషం వల్ల కలిగిన ప్రాప్తి లేక ఫలితం

**అపరాజిత** : దుర్గ, వృక్షవిశేషం, యోగినీ భేదం

**అపరాజితుడు** : గెలువబడనివాడు, విష్ణువు, శివుడు

**అపరాత్రం** : నడిరేయి, అర్ధరాత్రి

**అపరాధం** : తప్పు, నేరం

**అపరాధి** : అపరాధం కలవాడు

**అపరిమితం** : పరిమితంకానిది, మితిలేనిది

**అపలాషిక** : అధికతృష్ణ, అత్యాశ, పిపాస

**అపవరకం** : గర్భాగారం, లోపలిగది

**అపవర్గం** : సమాప్తి, సిద్ధించటం, మోక్షం, దానం

**అపవాదం** : నిందించటం, అపకీర్తి, చెడ్డవాదం

**అపవారకం** : కప్పు, ఆచ్ఛాదనం, తెర, పాషాణం,రాయి

**అపవారణం** : ఆచ్ఛాదించేది, కప్పేది, అంతర్ధానం

**అపవిత్రం** : పవిత్రంకానిది

**అపశకునం** : దుశ్శకునం

**అపశోకం** : అశోకం, వృక్షవిశేషం

**అపసవ్యం** : దక్షిణం, ప్రతికూలం, విపరీతం

**అపసారం** : తొలగించటం, బహిష్కరించటం

**అపస్మృతి** : స్మృతి తప్పినవాడు. అపస్మారం

**అపస్వరం** : తప్పు స్వరం

**అపహరణం** : బలవంతంగా తీసుకొని పోవటం, దొంగలించటం

**అపహసించు** : వికృతంగా నవ్వు, గేలిసేయు, పరిహసించు

**అపహసితం** : గేలిచేయబడినది, అకారణపు నవ్వు, ఎగతాళి

**అపహారం** : దొంగిలించటం, తొలగించటం, దాచటం

**అపహాస్యం** : అపహసితవ్యం, అపహసితం

**అపహ్నవం** : కప్పిపుచ్చటం, స్నేహం, ఒక అర్థాలంకారం

**అపాంగం** : అంగహీనం, కడకన్ను, ఉత్తరేను

**అపాకరణం** : తొలగించటం, నిరాకరించటం, తీర్చడం

**అపాత్రం** : దుష్పాత్రం, అనర్హుడు, అనర్హం

**అపానవాయువు** : పంచవాయువులలో ఒకటి, గుదం నుండి వెడలే గాలి

**అపామార్గం** : ఉత్తరేను

**అపాయం** : పోవటం, విశ్లేషణం, నాశం, కీడు

**అపారం** : ఆవలి దరి లేనిది, జయించటానికి శక్యం కానిది

**అపార్థం** : అర్థంలేనిది, వ్యర్థం వి.వాక్యదోష విశేషం

**అపాసనం** : తోసివేయటం, చంపటం

**అపిధానం** : కప్పటం, మరుగుపడటం, మూత

**అపుంస్క** : మగడులేని ఆడది

**అపుడు** : ఆ కాలం, ఆ సమయం

**అపురూపం** : అపూర్వం, వింతయైనది

**అపూపం** : పిష్టకృత భక్ష్యం, పిండివంట, అప్పం

**అపూర్వం** : పూర్వంకలగనిది, కొత్తది, అపురూపం, మొదటిదికానిది

**అపేక్ష** : కాంక్ష,కోరిక, అనుసరణం, దృష్టి, ఆలోచన

**అపేయం** : తాగకూడనిది, తాగటానికి వీలులేనిది

**అపోసానం** : ఆపోశనం, ఆవిధంగా పుచ్చుకునే జలం

**అపౌరుషం** : పౌరుషంలేనిది, పిరికిది, పిరికితనం, దివ్యశక్తి

**అప్కారి** : కల్లు, సారాయిల మీద వేసే పన్ను

**అప్చరం** : జలచరం, నీటితో తిరిగేది

**అప్ప** : తల్లి, అమ్మ, అక్క, తండ్రి అవ్వ. ఆశ్చర్య, ప్రశంసాదుల్ని తెలిపేది

**అప్పగించు** : వశంచేయు, అధీనపరచు, వశంలో ఉంచు

**అప్పచ్చి** : అప్ప, భక్ష్యం

**అప్పతి** : వరుణుడు, సముద్రుడు

**అప్పటి** : ఆ సమయంలోని, ఆనాటి

**అప్పడం** : అప్పళం, భక్ష్యవిశేషం

**అప్పన** : ఆజ్ఞ, అనుమతి

**అప్పనం** : అప్పగింత, కరం, పన్ను

**అప్పళం** : బిరాన, శీఘ్రంగా, అప్పడం

**అప్పళించు** : చరచు, తట్టు, కొట్టు, తాకు, రాచు
**అప్పనం** : అప్పగింత, కరం, పన్ను
**అప్పళం** : బిరాన, శీఘ్రంగా, అప్పడం
**అప్పళించు** : చరచు, తట్టు, కొట్టు, తాకు, రాచు
**అప్పసం** : నిచ్చలు, సతతం
**అప్పు** : ఋణం,జలం, నీరు
**అప్పుడప్పుడు** : మధ్యమధ్య, తరచుగా
**అప్పుడు** : ఆ సమయం
**అప్పుబుట్టువు** : అబ్జం, పద్మం
**అప్యయం** : లయం, నాశం
**అప్రజసుడు** : ప్రజలేనివాడు సంతానం లేనివాడు
**అప్రతిష్ఠ** : కుదురులేమి, స్థైర్యంలేమి, అగౌరవం
**అప్రదక్షిణం** : కుడిపక్కనుంచి ఎడమపక్కకు తిరగటం
**అప్రధానం** : అముఖ్యం, ప్రాధాన్యంలేనిది
**అప్రమత్తం** : జాగ్రత్త, చురుకు, అనిద్రాణం
**అప్రమేయం** : ఇంతని పరిమితి ఏర్పరచ టానికి వీలుకానిది
**అప్రయోజనం** : ప్రయోజనంలేనిది. వి. ప్రయోజనం లేమి
**అప్రసిద్ధం** : ప్రసిద్ధంకానిది
**అప్రామాణికం** : ప్రమాణంలేనిది, ప్రమాణం కానిది
**అప్రియం** : అనిష్టం. అనిష్టకార్యం, అనిష్ట వచనం
**అబందర** : తారుమారైనది, చెడినది
**అబక** : పెద్దతెడ్డు, కొయ్యగరిట
**అబద్దం** : అనర్థకం, నిజంకానిది.
**అబద్ధాలకోరు** : అబద్ధాలు చెప్పేవాడు
**అబల** : స్త్రీ, ఆడది
**అబాసు** : దౌష్ట్యం, అల్లరి
**అబాహ్యుడు** : లోపలివాడు, పరిచయం కలవాడు
**అబోధం** : తెలివిలేనిది, అజ్ఞానం, తెలివిలేమి
**అబ్కారి** : కల్లుసారాయిల మీద వేసే పన్ను
**అబ్జం** : నీటిలో పుట్టింది, హారతి కర్పూరం, పద్మం
**అబ్జజుడు** : తమ్మిచూలి, బ్రహ్మ
**అబ్జబాంధవుడు** : సూర్యుడు
**అబ్జభవుడు** : బ్రహ్మ
**అబ్జయోని** : బ్రహ్మ, పద్మభవుడు
**అబ్జహితుడు** : సూర్యుడు
**అబ్జారి** : చంద్రుడు
**అబ్జుడు** : చంద్రుడు, వైద్యుడు
**అబ్దం** : మేఘం, సంవత్సరం, అద్దం
**అబ్ధి** : సముద్రం, సరస్సు
**అబ్ధిజ** : సముద్రం నుంచి పుట్టినది, శంఖం
**అబ్ధిజుడు** : చంద్రుడు, ధన్వంతరి, అశ్వినీ సుతులు
**అబ్ధిద్వీప** : భూమి
**అబ్ధినేమి** : భూమి
**అబ్ధిమేఖల** : భూమి
**అబ్ధివస్త్ర** : భూమి
**అబ్ధిశయనుడు** : విష్ణువు
**అబ్బ** : జనకుడు, తండ్రి, పూజ్యతను తెలిపేది

**అబ్బకాడు** : అభాగ్యుడు, అదృష్టహీనుడు

**అబ్బడు** : తండ్రి

**అబ్బరం** : ఆశ్చర్యం, వింత, అపారం

**అబ్బాయి** : పిల్లవాడు

**అబ్బి** : బాలకుడు, అబ్బాయి

**అబ్బు** : దొరకు, లభించు, సిద్ధించు

**అబ్బురపడు** : ఆశ్చర్యపడు

**అబ్బురపాటు** : ఆశ్చర్యపడటం

**అబ్బురం** : దుష్కరం, ఆశ్చర్యం, వింత

**అభయం** : భయంలేనిది, పరమాత్మ, రక్షణం

**అఖాండం** : అపనింద

**అభావం** : అనురాగంలేనిది, లేమి, నాశం

**అభాషణం** : మాట్లాడకుండా ఉండటం, మౌనం

**అభి** : అవ్య. ఎదురు, సామీప్యం, అంతట, అత్యంతం

**అభికాంక్ష** : అభిలాషం

**అభిక్రమం** : ఆరంభం, యుద్ధం, ఎక్కు తలపడు

**అభిక్రాంతి** : అభిక్రమం, ఆరంభం, యుద్ధం

**అభిఖ్య** : ప్రకాశం, చెప్పటం, నామం, కీర్తి

**అభిగమనం** : సమీపించటం, పొందటం, సంభోగం

**అభిగమించు** : ఎదుర్కొను

**అభిగుప్తి** : రక్షణం

**అభిఘుతం** : కడుగునీళ్ళు

**అభిఘర్షణం** : రాపిడి, నూరటం

**అభిఘాతం** : దెబ్బ, కొట్టటం, సమూల నాశనం

**అభిఘాతి** : కొట్టేవాడు, బాధించేవాడు, శత్రువు

**అభిఘారం** : సంస్కారార్థం హవ్యాదులమీద నెయ్యి మొ.వాటిని కొద్దిగావేయటం

**అభిచరించు** : అంతాతిరుగు, పరిభ్రమించు

**అభిజనం** : కులం, వశం, జన్మభూమి, పరిజనం

**అభిజాతం** : మనోహరం, మధురం.వి.గొప్ప పుట్టుక

**అభిజాతుడు** : పుట్టినవాడు, పండితుడు, శ్రేష్ఠుడు

**అభిజిత్తు** : గెలిచేది, జయించేది. విష్ణువు, ఒకానొక నక్షత్రం

**అభిజ్ఞానం** : చిహ్నం, గుర్తు, జ్ఞానం

**అభిజ్ఞుడు** : తెలిసినవాడు, నిపుణుడు, పండితుడు

**అభిజ్ఞురాలు** : ప్రాజ్ఞ, నేర్పులాడి, నేర్పరి

**అభిదర్శుణుడు** : రాక్షసుడు

**అభిద్రవం** : పైనపడటం, ఆక్రమణం, పరుగెత్తటం

**అభిధ** : పేరు, సంకేతితార్థాన్ని స్ఫురింపజేసే శబ్దశక్తి

**అభిధానం** : కథనం, చెప్పటం, నామం, పేరు, కోశం

**అభిధావనం** : ఆక్రమణం, పైనపడటం

**అభినందం** : సంతోషపెట్టేది, ప్రోత్సాహ పరిచేది, సంతోషం

**అభినందన** : సంతోషపెట్టేది, ప్రోత్సాహ పరిచేది, సంతోషం

**అభినందించు** : సంతోషించు, ప్రశంసించు

**అభినయం** : సూచించదగిన అర్థాన్ని సూచించడం, వాచికం, అంగికం, సాత్వికం
**అభినవం** : నవీనం, కొత్త
**అభినివేశం** : వెంటనే చేయాలనే పట్టుదల, అభిలాష
**అభినుతి** : స్తుతి, పొగడ్త
**అభిన్నం** : వేరుకానిది, భిన్నంకానిది, పూర్ణం
**అభిప్రాయం** : పొందినది, చెందినది, తలపు, ఉద్దేశం, భావం
**అభిమంత్రం** : పిలుపు
**అభిమంత్రణం** : పిలుపు, మంత్రించటం
**అభిమతం** : సమ్మతం, ఆదరింపబడినది, మమకారం, కోరిక
**అభిమతుడు** : వల్లభుడు, ప్రియుడు
**అభిమానం** : ధనబలకులాదుల వల్ల కలిగే దర్పం, గర్వం, ఆత్మగౌరవం
**అభిముఖం** : అవ్యం, సమక్షం
**అభియోగం** : పూనిక, ఉత్సాహం, ఆసక్తి, పాండిత్యం, పట్టుదల
**అభిరుచి** : అత్యంతమైనరుచి
**అభిలాష** : కోరిక
**అభివందనం** : ప్రమాణం, వివరించటం
**అభివర్ణనం** : పొగడటం, వివరించటం
**అభివాదం** : తన గోత్రనామాలు చెప్పి పాదాలకు నమస్కరించటం
**అభివాదకుడు** : మొక్కేవాడు
**అభివాదనం** : తన గోత్రనామాలు చెప్పి పాదాలకు నమస్కరించటం
**అభివీక్షణం** : చూడటం, చూపు
**అభివృద్ధి** : పెంపు, పెరగటం
**అభివ్యక్తి** : బయటపడటం, ప్రతిబింబం
**అభిశంక** : సంశయం, భ్రమం, భయం
**అభిశంసనం** : దూషించటం, నేరం మోపటం
**అభిశపనం** : శాపం, తిట్టు, లేనినేరం మోపటం
**అభిశాపం** : తిట్టు, లేని నేరం మోపటం
**అభిషేకం** : తడపటం, స్నానం చేయించటం, పట్టాభిషేకం
**అభిషేచనం** : తడపటం, స్నానం చేయించటం, పట్టాభిషేకం
**అభిష్టవం** : స్తోత్రం
**అభిష్వంగం** : అభిరుచి, అత్యాసక్తి, మిక్కిలి కలయిక
**అభిసంధి** : ప్రతిజ్ఞ,ఉద్దేశం, అభిప్రాయం, వంచన
**అభిసర్గం** : సృష్టి
**అభిసాంత్వనం** : బతిమాలటం
**అభిసారి** : అభిసరించేవాడు, అనుచరుడు, ఎదుర్కొనేవాడు
**అభిసారుడు** : అనుచరుడు, సహచరుడు
**అభిహతి** : దెబ్బ, బాధించటం
**అభిహరణం** : దగ్గరకు తీసుకొని రావటం, దొంగిలించటం, అరణం
**అభిహారికం** : కానుక
**అభిహూతి** : పిలుపు
**అభీకుడు** : ఉత్సుకుడు, కాముకుడు, భయం లేనివాడు, ప్రియుడు, భర్త
**అభీష్టం** : కోరబడినది, ఇష్టమైనది, కోరిక, ఇష్టమైన వస్తువు

**అభేదం** : భేదంలేనిది, ఏకీభావం, భేదంలేమి

**అభేద్యం** : భేదింప శక్యంకానిది, వజ్రం

**అభ్యంగం** : తలంటు, శరీరానికి నూనె మొదలైనవి రాయటం, కంటికి కాటుక పెట్టటం

**అభ్యంజనం** : తలంటు, చమురు, కంటికి కాటుక పెట్టటం

**అభ్యంతరం** : లోపలది, తెలిసినది, అభిజ్ఞం

**అభ్యగ్రం** : దగ్గరిది, కొత్తది, సమీపదేశం, సమీపకాలం

**అభ్యమనం** : రోగం, అపథ్యసేవనం

**అభ్యర్చ** : పూజించటం, పూజ

**అభ్యర్చనం** : పూజించటం, పూజ

**అభ్యర్చితుడు** : పూజింపబడినవాడు

**అభ్యర్థన** : ప్రార్థనం

**అభ్యర్థి** : యాచించేవాడు,కోరేవాడు

**అభ్యవహార్యం** : భుజించటం, భోజనపదార్థం

**అభ్యసనం** : అభ్యసించటం

**అభ్యాగతుడు** : వచ్చినవాడు, ద్రవ్యాపేక్షతో వచ్చేవాడు

**అభ్యాగమం** : రావటం, ఎదురురావటం, సామీప్యం, విరోధం

**అభ్యాదానం** : పుచ్చుకోవడం, ప్రారంభం

**అభ్యాసం** : దాపైనది, అవృత్తి, అలవాటు, సాధన

**అభ్యుత్థానం** : లేవటం, పూనిక, ఉద్యమం, పెరుగు, గౌరవం

**అభ్యుదయం** : ఉదయం, సంభవం, శుభం, ఉత్సవం

**అభ్యున్నతి** : మిక్కిలి పొడుగు, అభివృద్ధి, ఉన్నత స్థితి

**అభ్రకం** : గిరిజం, బేగడ

**అమ** : తల్లి, పేర్ల చివరచేర్చేపదం

**అమంగలం** : అశుభమైనది

**అమంగళం** : మంగళంకానిది, అశు భమైనది, ఆముదపుచెట్టు

**అమడ** : జంట, అమడకాయ, జంటగా ఉ న్నకాయ

**అమడు** : అన్నం

**అమరం** : చావులేనిది, పాదరసం, ఎముకల పోగు, బంగారం

**అమరతరువు** : దేవతావృక్షం, కల్పవృక్షం, దేవదారువృక్షం

**అమరపురం** : స్వర్గం

**అమరలోకం** : స్వర్గం

**అమరాపగ** : గంగానది

**అమరాలయం** : స్వర్గం

**అమరావతి** : ఇంద్రనగరం, స్వర్గం, ఒకానొక పట్టణం

**అమరిక** : ఒప్పు, అందం,కుదిరిక

**అమరు** : ఒప్పు, కలుగు, లభించు, సిద్ధించు

**అమరుచు** : అమరజేయు, కూర్చు, ఏర్పరచు

**అమర్చు** : క్రమపద్ధతిలో ఏర్పాటుచేయు

**అమర్త్యుడు** : చావులేనివాడు, వేల్పు

**అమర్షం** : ఓర్వనిది, సహింపనిది, అసహనం, కోపం

**అమర్షణుడు** : ఓర్వనివాడు, సహనం లేనివాడు, క్రోధనుడు

**అమల** : లక్ష్మి, నేల ఉసిరి, సంబరేను, బొడ్డుకాడ

**అమలం** : నిర్మలం, దోషంలేనిది, తెల్లనిది, అభ్రకం, బేగడ

**అమలు** : ఆచరణ, పరిపాలన, విచారణ, స్థానం, పదవి.

**అమాంతం** : చిల్లర బేరం, అకస్మాత్తుగా, హఠాత్తుగా

**అమాంసుడు** : బలహీనుడు

**అమానుషం** : మనుష్య సంబంధంకానిది, మనుష్య ధర్మం లేనిది

**అమాయికత్వం** : తెలివి తక్కువతనం, భోళాతనం

**అమావసి** : బహుళ పక్షంలో చివరిరోజు

**అమావాసి** : బహుళ పక్షంలో చివరిరోజు

**అమావాస్య** : బహుళ పక్షంలో చివరిరోజు

**అమిజి** : వెట్టిపని, హీనవృత్తి

**అమితం** : మితంలేనిది, కొలదిలేనిది

**అమీరు** : భాగ్యవంతుడు, శూరుడు

**అమూల్యం** : వెలలేనిది, మిక్కిలి వెలగలది

**అమృతం** : మృతంకానిది, మృతిలేనిది, శాశ్వతం, అడవి పెసర, సుధ

**అమృతకరుడు** : చంద్రుడు

**అమృతతరంగిణి** : వెన్నెల

**అమృతపడి** : నిత్యం దేవునికి నివేదించే అన్నం, నైవేద్యం

**అమృతపాణి** : ఒకరకం అరటిపండు

**అమృతసాగరం** : క్షీరసముద్రం

**అమృతాంశుడు** : అమృతమయమైన కిరణాలు కలవాడు, చంద్రుడు

**అమృతాశుడు** : వేల్పు

**అమృతోద్భవం** : బిల్వం, మారేడు, మైల తుత్తం

**అమేయం** : అపరిచ్ఛేద్యం, మితిలేనిది

**అమేశ** : ఎల్లప్పుడు, ప్రత్యేకం, కాపలా

**అమోఘం** : పాటల, కలిగొట్టు, కరక, పొట్లతీగ

**అమ్మ** : జనని, పేర్లచివర చేర్చేపదం

**అమ్మకం** : విక్రయం, అమ్మటం

**అమ్మకచెల్ల** : ఆశ్చర్య సంతాపాదుల్ని తెలిపేది

**అమ్మతల్లి** : అమ్మవారు, గ్రామదేవత

**అమ్మమ్మ** : తల్లితల్లి, అవ్య. ప్రశంస, ఆశ్చర్యాదుల్ని తెలిపేది

**అమ్మవారు** : స్త్రీ దేవత, గ్రామదేవత, పూజ్యస్త్రీ

**అమ్మాయి** : బాలిక, చిన్నపిల్ల

**అమ్మి** : అమ్మాయి, నీచజాతి స్త్రీవాచకం

**అమ్ము** : బాణం, విక్రయించు

**అమ్ములపొది** : బాణాలపొది

**అమ్లం** : పుల్లనిది, షడ్రసాల్లో ఒకటైన పులుసు, పులి, చింత, దబ్బ

**అమ్లపత్రం** : పుల్లని ఆకులు కలది

**అయనం** : గతి, పోవటం, తోవ, ప్రదేశం, ఆశ్రయం, మోక్షం

**అయనులు** : శుభాలు

**అయస్కాంతం** : ఇనుముకి ఇష్టమైనది, ఇనుమును ఆకర్షించేది, సూదంటురాయి

**అయిదు** : నాలుగు ఒకటి కలిసిన సంఖ్య

**అయిదువరాలు** : అయిదువ, సౌభాగ్యవతి

**అయిపోవు** : సమగ్రంగా అగు

**అయిరేని** : వివాహవేదికలో ఉంచే బొమ్మలు వేసి నీటితో నింపిన కుండ

**అయిష్టం** : ఇష్టంలేనిది

**అయుక్తం** : కూర్పబడనిది, చేర్పబడనిది, అనుచితం, అనవహితం

**అయుగనేత్రుడు** : విషమనేత్రుడు, బేసికంటి, శివుడు

**అయుగశరుడు** : పంచబాణుడు, మన్మథుడు

**అయుగ్మనేత్రుడు** : విషమనేత్రుడు, బేసికంటి శివుడు

**అయుగ్మవాహుడు** : ఏడుగుర్రాలు కలవాడు, సూర్యుడు

**అయుతం** : సంబంధంలేనిది, పదివేల సంఖ్య కలది, పదివేలు

**అయోగం** : సంబంధంలేనిది, కూడిక, అసంభవం, సమ్మెట

**అయోనిజ** : సీత

**అయోమయం** : ఇనుముతో చేయబడినది, అయోవికారం

**అయోముఖం** : ఇనుపముఖంకలది, ఇనుప ముక్కుకలది. బాణం

**అయోముఖి** : రోకలి

**అయ్య** : తండ్రి, జనకుడు, పూజ్యపురుషుడు, పురుషవాచకం

**అయ్యగారు** : గురువు

**అయ్యవారు** : ఉపాధ్యాయుడు, ఆచార్యుడు, పూజ్యపురుషుడు

**అర** : సగం, కొంచెం, అర్ధం, కొరత, భేదం

**అరక** :ఏరు, దున్నటానికి ఎడ్లను కట్టి సిద్ధంచేసిన నాగలి

**అరకాలు** : పాదతలం

**అరఖు** : ద్రవరూపంలో ఉండే మందు, పేకలో ఒక ముక్క

**అరగలి** : జంకు, సందేహం

**అరగలిగొను** : వెనుదీయు, జంకు, సందేహించు

**అరగొడ్డెం** : దుండగం

**అరగొర** : న్యూనత, తక్కువ, భేదం

**అరచు** : రోదించు, కూయు, విలపించు, కేకలువేయు

**అరజాతి** : కృత్రిముడు, వ్యాధుడు

**అరటి** : కదళి

**అరటిబొంద** : కొట్టివేసిన అరటిచెట్టు బోదె

**అరణం** : వివాహకాలంలో వధూవరులకు ఇచ్చే ధనాదికం

**అరణసుతుడు** : శుకుడు, అగ్నిమంథం, నెల్లి

**అరణి** : త్రచ్చి నిప్పు పుట్టించేకొయ్య, అగ్నిమంథం

**అరణిసుతుడు** : అగ్నిదేవుడు

**అరణ్యరోదనం** : అడవిలో ఏడ్పు, దానిలాగ నిష్ఫలమైనది

**అరణ్యాటుడు** : వనేచరం, కోతి

**అరదం** : రథం, తేరు

**అరదండలు** : రెండుచేతులకు తగిలించే సంకెళ్ళు

**అరప** : మంచం

**అరపు** : పొలికేక, పెద్దగా అరవటం

**అరమర** : వ్యాజం, కాపట్యం, మర్మం, గుట్టు, శంక, సందేహం

**అరమరిక** : వ్యత్యాసం, సందేహం, శంక

**అరవ** : ద్రావిడుడు, అరవదేశంవాడు

**అరవాయి** : వెనుదీయటం, జంకు, శంక

**అరవిందం** : పద్మం

**అరవిందాక్షుడు** : తామరవంటి కన్నులు గలవాడు, విష్ణువు

**అరసు** : రాజు, ప్రభువు

**అరాతి** : శత్రువు, లగ్నానికి అరవస్థానం

**అరాళం** : కుటిలం, వంకరైనది, మదపు టేనుగు, మద్దిజిగురు

**అరి** : కప్పం, పన్ను, మర్యాద, నారి, అల్లెతాడు, శత్రువు

**అరికట్టు** : అడ్డగించు, నిరోధించు

**అరిగోలు** : నదిని దాటించే సాధనాల్లో ఒకటి

**అరితికాడు** : ప్రియుడు

**అరిదళం** : పసుపు పచ్చని ధాతువిశేషం

**అరిది** : శక్యంకానిది, ఆశ్చర్యం, దుర్లభం

**అరియ** : రాణి

**అరియుడు** : ఇంటిపెద్ద, యజమాని

**అరివాణం** : చిన్నపళ్ళెం, గిన్నె, పాత్ర

**అరిష్టం** : హింసింపబడినది, కాకి, వెల్లుల్లి, కీడు, అశుభం

**అరిషడ్వర్గం** : కామం, క్రోధం, లోభం, మోహం, మదం, మాత్సర్యం అనేవి

**అరిసె** : మూలవ్యాధి, భక్ష్యవిశేషం

**అరుకలి** : పందెకాడు

**అరుగు** : చను, పోవు, గతించు, నశించు

**అరుగుదెవులు** : క్షయవ్యాధి

**అరుగుపడు** : క్షీణించు, తగ్గు

**అరుచి** : ఇష్టంలేమి, రోత, నోటికి రుచిగా లేనిది, కాంతిలేమి

**అరుణం** : కొంచెం ఎర్రనిది, కపిలవర్ణం కలది, కొంచెం ఎరుపు

**అరుణగభస్తి** : ఎర్రని కిరణం

**అరుణిమ** : ఎరుపు

**అరుణోపలం** : పద్మరాగం, కెంపు

**అరుదు** : ఆశ్చర్యం, అపూర్వం, దుర్లభం

**అరుదుపడు** : ఆశ్చర్యపడు

**అరుము** : తరుము, ప్రతిఘటించు

**అరులు** : వాత్సల్యం, ప్రేమ

**అరువరి** : అప్పుపుచ్చుకొన్నవాడు, అధమర్ణుడు

**అరువు** : ఇచ్చు, విధిగా ఇచ్చు, రుణం

**అరువుదెవులు** : క్షయరోగం

**అరె** : ప్రశంసార్థకం, సెబాసు, అడ్డగించు

**అర్కం** : జిల్లేడు, స్ఫటికం, రాగి

**అర్కకాంతం** : సూర్యకాంతశిల

**అర్కట** : స్కంధం, మూపు

**అర్కతనయ** : యమున, తపతి

**అర్కపాదపం** : వేపచెట్టు

**అర్కబంధువు** : గౌతమముని, బుద్ధుడు

**అర్కాత్మజ** : యమునానది

**అర్కోపలం** : సూర్యకాంతశిల

**అర్గళం** : తలుపును అడ్డగించే గడియ

**అర్గళిక** : గడెమాను, అడ్డగడియ

**అర్ఘం** : వెల, పూజావిధి

**అర్ఘ్యం** : పూజ, పూజకు తగినది, ఎక్కువ వెల కలది

**అర్చ** : పూజ, పూజించటానికైన ప్రతిమ

**అర్చకుడు** : పూజించేవాడు

**అర్చన** : పూజించటం, పూజ

**అర్చనం** : పూజించటం, పూజ

**అర్చి** : అగ్నిజ్వాల, కిరణం, కాంతి, దీప్తి

**అర్చిష్మంతుడు** : కాంతిగలవాడు, అగ్ని, సూర్యుడు, విష్ణువు

**అర్చిస్సు** : అగ్నిజ్వాల,కిరణం, కాంతి

**అర్జనం** : సంపాదన

**అర్జీ** : రాతపూర్వకమైన వినతి

**అర్జునం** : తెల్లనిది, తెలుపు, నెమలి, ఒకవిధమైన చర్మవ్యాధి

**అర్ణం** : వర్ణం, అక్షరం

**అర్ణవం** : నీరుకలది, సముద్రం

**అర్ణోరాశి** : జలరాశి, సముద్రం

**అర్తనం** : నింద, రోత, జుగప్స

**అర్థం** : శబ్దార్థం, వస్తువు, కారణం, నిమిత్తం, ప్రయోజనం

**అర్థజుడు** : చదువరి

**అర్థపతి** : రాజు, కుబేరుడు

**అర్థవిద్య** : లోకవ్యవహార జ్ఞానాన్ని కలిగించే విద్య, నీతిశాస్త్రం

**అర్థి** : యాచకుడు, వాది, సేవకుడు, కోరిక, ప్రీతి

**అర్థించు** : అభిలషించు, కోరు

**అర్ధజాహ్నవి** : కావేరీనది

**అర్ధనిశ** : నడిరాత్రి

**అర్ధరాత్రం** : నడిరేయి

**అర్ధాంగి** : భార్య

**అర్ధోరుకం** : లాగు, బాలురు ధరించే వస్త్రం, విశేషం

**అర్పణం** : ఇవ్వటం, దానం, పొందించటం

**అర్బుదం** : కణితి, రోగవిశేషం, పదికోట్లు, కఠినం

**అర్భకుడు** : మూర్ఖుడు, చిక్కినవాడు, శిశువు, చిన్నవాడు

**అర్భుడు** : బాలకుడు

**అర్మిలి** : ప్రేమ, ప్రీతి, కోరిక, ఆపేక్ష, మిత్రం

**అర్యముడు** : ద్వాదశాదిత్యుల్లో ఒకడు, సూర్యుడు, పితృదేవతల్లో ఒకడు

**అఱ** : ప్రయాసం, కరట, సగం, కీడు, హాని

**అఱం** : ముళ్లమోపు

**అఱాకలి** : సగం ఆకలి

**అఱు** : కంఠం, చేరిక, ఉపకంఠం, సమీపం

**అర్వతి** : ఆడగుఱ్ఱం, కుంటెనకత్తె

**అర్వాచీనం** : ఇవతలిది, నవీనం, ఇటీవలిది

**అర్శోఘ్నం** : మూలవ్యాధిని పోగొట్టేది, కంద, నల్లజీడి

**అర్హం** : పూజార్హం, యోగ్యం, తగినది, వెల, విలువ

**అర్హణ** : స్త్రీ, పూజ

**అర్హణం** : పూజించటం, పూజ

**అల** : తరంగం, ప్రసిద్ధిని తెలిపేది, నిర్దేశాన్ని తెలిపేది

**అలంకరణం** : అలంకరించటం, భూషణం

**అలంకారం** : అలంకరించటం, భూషణం, కావ్యాలంకారం

**అలంకృతి** : అలంకారం

**అలంకృతుడు** : అలంకరింపబడినవాడు

**అలంజరం** : మట్టిపాత్ర, కాగు మొ.

**అలంజురం** : అలంజరం, మట్టిపాత్ర

**అలంబుష** : అత్తిపత్తి, లజ్జాలోలత, సోకుడు

**అలంబుషం** : అత్తపత్తి

**అలకన** : పలచదనం

**అలకనంద** : గంగానది

**అలకించు** : జళిపించు

**అలకువ** : కొరత, న్యూనత

**అలక్తం** : లత్తుక

**అలక్ష్యం** : చూడరానిది, గురిలేనిది, లక్ష్యార్థం కానిది

**అలగం** : కోటగోడ

**అలగు** : నలుగు, అలయు, శ్రమపడు, దు:ఖించు

**అలచందలు** : అలసందియలు, బొబ్బర్లు

**అలజం** : కుక్కుభం, గంపపులుగు

**అలజడి** : ఆపద, బాధ, శ్రమ, కలవరం

**అలతి** : స్వరసాధనార్థంగా ఆరంభంలోపాడే రాగం

**అలదు** : పూయు, రాయు

**అలదురు** : క్షోభపడు, కలతచెందు, ఏడ్చు

**అలబలం** : కలకలం, సందడి, జనులు, పక్షులు మొదలైన వాటి ధ్వని

**అలమటించు** : దు:ఖించు, ఏడ్చు, విచారించు

**అలము** : వ్యాపించు, ప్రసరించు

**అలయిక** : ఆయాసం, శ్రమ

**అలయు** : శ్రమపడు, ఆయాసపడు, విసుగు, వేసారు

**అలరచేయు** : సంతోషపెట్టు

**అలరారు** : పుష్పించు, శోభిల్లు, వికాసాన్ని పొందు, కలుగు

**అలరు** : విరియు, విచ్చు, పుష్పించు, ఆనందించు, కలుగు

**అలరుచు** : సంతోషపెట్టు, చేయు, నిర్మించు

**అలరుబోడి** : పుష్పంలాగా మనోజ్ఞురాలైన స్త్రీ

**అలరువిలుకాడు** : మన్మథుడు, పుష్పధన్వుడు

**అలవ** : కంచె, దడి, ఆవరణం

**అలవరచు** : అభ్యసించు, నేర్చు, వశపరచు, సంపాదించు

**అలవాటు** : అభ్యాస పడినది, సిద్ధం, అభ్యాసం

**అలవి** : కొద్ది, పరిమితి

**అలవోక** : మందం, అల్పం, సవిలాసం, దైవికంగా, అవలీలగా

**అలసందలు** : పెద్దబొబ్బరలు

**అలసట** : ఆయాసం, అలపు

**అలసు** : బాధించు, శ్రమపెట్టు

**అలికిడి** : మనుష్యసంచారం వల్ల కలిగే ధ్వని, చప్పుడు

**అలిఖితసంవాదం** : రాతపూర్వకంగా లేని న్యాయస్థానాదులలోని వాదం

**అలివేణి** : తుమ్మెదవంటి వెంట్రుకలుగల స్త్రీ, ఆడది

**అలుక** : కోపం, ద్వేషం, వైరం, అల్పుడు, గౌరవశూన్యుడు

**అలుగు** : కోపపడు, ద్వేషించు, హానిచేయు

**అల్క** : కోపం, క్రోధం

**అల్పం** : నీచం, క్షుద్రం, సూక్ష్మం, కొంచెమైనది

**అల్పాచమానం** : మూత్రవిసర్జన

**అల్లం** : అర్ద్రకం, కారంఉండే ఒకజాతిదుంప

**అల్లకల్లోలం** : తారుమారు, వ్యత్యస్తం, కలత చెందినది

**అల్లనేరెడు** : రాజ జంబువు

**అల్లరి** : సందడి, గొడవ,కలహం, జగడం, దుష్టం, చెడ్డది

**అల్లలాడు** : చలించు, వణకు, భయాదులచేత క్షోభపడు

**అల్లాడు** : చలించు, విలవిలలాడు

**అల్లారుముద్దు** : మిక్కిలిప్రియం, మిక్కిలి ఇంపైనది

**అల్లార్చు** : కదిలించు, చలింపజేయు, ఆడించు

**అల్లిక** : అల్లటం, కూర్పు

**అల్లిబిల్లి** : కలిసిమెలిసి ఉన్నది, సాంద్రం, పెనకువ, బాలక్రీడా విశేషం

**అల్లువ** : తీగలు పాకేందుకు వేసిన పందిరి, అల్లుడు

**అల్లుడు** : అల్లిక, ఉపఘ్నం, పాకు, కూతురి మగడు

**అల్లె** : మత్స్యవిశేషం, ఒకరకం చేప

**అల్లెం** : అల్లుడు, జామాతృత, అల్లుడవటం

**అల్లెత్రాడు** : బేడిసలతాడులో తాటాకులు కట్టినతాడు, తాటినారతాడు

**అల్లోనేరెడు** : పెద్దనేరేడు

**అల్వా** : కంచె,దడి, ఆవరణం

**అళదికాయ** : పట్టునూలిపురుగు గూడు, పసిడికాయ

**అళి** : ఒంటెద్దుబండి చక్రం ఇరుసుకు తగిలించిన చెక్కకు, రెండువైపులా ఉండే అర్ధచంద్రాకారపు చెక్కలు, వరుస

**అళికం** : ముంగురులు, వెంట్రుకలు, ప్రియంకానిది, నుదురు

**అళిని** : ఆడతుమ్మెద, ఆడతేలు

**అళియ** : అల్లుడు

**అళీకం** : ముంగురులు, నుదురు

**అళుకరి** : భయశీలుడు

**అవంతి** : ధాన్యామ్లం, పులియబెట్టిన కడుగు, కలి

**అవకటం** : వ్యత్యస్తమైనది, విరుద్ధమైనది, నీచకార్యం, చెడ్డపని

**అవకతవకలు** : అసంగతం, అసంబద్ధం

**అవకరం** : చీపురు మొదలైన వాటితో ఊడ్చినచెత్త, హీనకృత్యం

**అవకర్షం** : బలంతోలాగటం, తరమటం

**అవకర్షణం** : బలంతో లాగడం, తరమటం

**అవకాశం** : ఎడం, తెరపి

**అవక్రందనం** : ఏడ్వటం, అరవటం, ఏడ్చేది, అరచేది

**అవక్రోశం** : అపస్వరం, నింద, శాపం, తిట్టటం

**అవక్షేపణి** : తోసివేయటం, నిందించటం, ఎగతాళి చేయటం

**అవగండం** : ముఖంమీద బొటిమ, మొటిమ

**అవగతం** : తెలియబడినది, జ్ఞానం

**అవగమించు** : తెలుసుకొను

**అవగాహన** : మునగటం, స్నానం, ప్రవేశం, గ్రహించటం

**అవగుణం** : దోషం, తప్పు

**అవగ్రహం** : వర్షప్రతిబంధం, అనావృష్టి, స్వభావం, నిగ్రహం

**అవగ్రహణం** : అడ్డపాటు, అనాదరం

**అవఘట్టం** : నేలబొరియ, తిరగలి, కదల్చటం

**అవఘళం** : అతిశయం, పెంపు, సామర్థ్యం, శక్తి, అధికం, అసాధ్యం

**అవఘాతం** : కొట్టటం, దెబ్బ, దంచటం, చంపటం

**అవచూడం** : తలవెంట్రుకలు, టెక్కెం కింద కట్టిన గుడ్డ, జెండానుండి అధోముఖంగా వేలాడే కుచ్చు

**అవచూడకం** : వింజామర
**అవచూతకం** : దెబ్బ, అఘాతం
**అవజయం** : గెలుపు, విజయం
**అవజితి** : విజయం, గెలుపు
**అవజ్ఞ** : అవమానం
**అవటం** : రంధ్రం, గొయ్యి, నుయ్యి, పక్షిపిల్ల
**అవటువు** : నేలలోని బొరియ, నుయ్యి, ఒకానొక వృక్షం, పెడతల
**అవతంసం** : కర్ణభూషణం, శిరోభూషణం
**అవతమసం** : తక్కువచీకటి, కనుచీకటి, చీకటి
**అవతరణం** : దిగటం, అవతారం, వాలటం, దాటటం, రేవు
**అవతరణిక** : పీఠిక, ఉపోద్ఘాతం, పరిపాటి, అనుక్రమం
**అవతరించు** : దేవతలు మనుష్యాకారాలతో పుట్టటం, పుట్టు
**అవతల** : తదనంతర ప్రదేశం, అవతలి ఒడ్డు, తదనంతరకాలం
**అవతారం** : దిగటం, దేవతలు మనుష్యాకారాలతో పుట్టటం, ప్రాదుర్భవించటం
**అవతారిక** : గ్రంథాదిలో రచించబడే ప్రస్తావం, అవతరణిక
**అవదగాకి** : పలుగాకి, దుష్టుడు
**అవదాతం** : మనోజ్ఞం, ఇంపైనది, తెల్లనిది, దోషరహితం, తెల్లన, పసుపుపచ్చన
**అవదోహం** : పాలుపితకటం, పాలు, క్షీరం
**అవద్యం** : నిందింపదగినది, అధమం
**అవధానం** : మనస్సు ఇతర విషయాల నుంచి మరలి ఒక విషయంపై నిల్చి ఉండటం, ఏకాగ్రత
**అవధారణం** : నిర్ణయం, నిశ్చయించటం
**అవధి** : అవధానం, మేర, హద్దు, కాలం, బిలం, కష్టం
**అవధిపెట్టు** : శ్రమపెట్టు, చిక్కుపెట్టు, ఆయాసపెట్టు
**అవధూత** : కదల్పబడినది, ఎగరగొట్ట బడినది, నశింపజేయబడినది
**అవనతం** : అధోముఖమైనది, వంగినది, అణగినది, ప్రణతం
**అవని** : భూమి, నేల
**అవనిజాని** : భూపతి, రాజు
**అవనీధరం** : పర్వతం
**అవనీపతి** : రాజు
**అవపాతం** : కిందపడటం, పడతోయటం, దిగటం, పైనపడటం
**అవభాసం** : జ్ఞానం, తెలివి, ప్రకాశం, వెలుగు, సాక్షాత్కారం
**అవభృథం** : ఒకరకం కర్మ, యజ్ఞం తర్వాత చేసే స్నానం
**అవమతి** : అవమానం, తిరస్కారం, అనాదరం
**అవమర్దం** : నలగగొట్టటం, ఒత్తిడి కలిగించటం, రాపిడి, చంపటం
**అవమానం** : అగౌరవం, అనాదరం
**అవమానపడు** : అవమానం పొందు
**అవమార్జనం** : ప్రక్షాళనం, కడగటం
**అవయవం** : అనువైనది, ఉచితం
**అవయవి** : అవయవాలు కలది
**అవర** : పశ్చిమదిస, మావి
**అవరజ** : చెల్లెలు, శూద్రస్త్రీ

**అవరవర్ణం** : శూద్రకులం
**అవరోధం** : నిరోధం, అడ్డగింత, అంత:పురం, ముట్టడి, చెర
**అవరోధకం** : కంచె
**అవరోధనం** : అడ్డుపెట్టటం, నిరోధం, విఘ్నం, ముట్టడించటం
**అవరోధాయనం** : అంత:పురం
**అవరోధిక** : అంత:పుర స్త్రీ
**అవరోహం** : దిగటం, మర్రి మొ॥వాటి ఊడ, స్వర్గం
**అవరోహణం** : దిగటం, అవతరణం
**అవల** : వేరేచోటు, ఇతరస్థలం, అవతలిది, ఇతర
**అవలగ్నం** : తగులుకొన్నది, నడుము
**అవలంబం** : ఆశ్రయం, ప్రాపు, పట్టు, ఊత, సహాయం
**అవలంబనం** : చేపట్టటం, ఊత, పట్టు, ఆశ్రయం
**అవలాంచ్** : హిమపాతం
**అవలేపనం** : పూయటం, కలయిక, గర్వం, చందనాది లేపన ద్రవ్యం
**అవలోకనం** : చూడటం, కన్ను, అనుసంధానం, చూపు, విచారణ
**అవలోడనం** : కలియబెట్టటం, విమర్శ, చక్కగా విచారించటం
**అవలోపం** : ఛేదనం, ఖండనం, నాశనం, కొరకటం
**అవలోభనం** : భోగాలపట్ల కోరిక, విజయ వాంఛ
**అవశిష్టం** : మిగిలింది, పరిశిష్టం, మిగులు శేషం
**అవశ్యం** : అడపరానిది, లోబడనిది, అవధీనం
**అవశ్యాయం** : మంచు, గర్వం, అభిమానం
**అవష్టంభం** : ఆలంబనం, ఊత, సామీప్యం, గర్వం, ప్రారంభం
**అవసరం** : సమయం, ప్రస్తావం, కురియటం, అక్కర
**అవసర్గం** : విడిచిపెట్టటం, విసర్జనం, స్వాతంత్ర్యం
**అవసాదం** : కృశించటం, నాశం, ముగియటం, విషాదం
**అవసాధం** : నాశం, కడ
**అవసానం** : చివర, సమాప్తి, హద్దు, చావు, విరామం
**అవసాయం** : మిగులు, శేషం, నిశ్చయం, నాశం, సమాప్తి
**అవస్కంధం** : ఆక్రమణం, పైనపడటం, విడిచేచోటు, శిబిరం
**అవస్థ** : స్థితి, ఉనికి, దురవస్థ, బాధ
**అవస్థపెట్టు** : దురవస్థనొందించు, బాధించు
**అవస్థానం** : ఉండటం, నివసించటం, ఆగటం,స్థితి, అవస్థ
**అవస్థితి** : నివాసం, ఉండటం
**అవహారుడు** : దొంగ
**అవహాలిక** : ప్రాచీనం, కంచె, ఆవరణ
**అవహేల** : అనాదరం
**అవహేళనం** : తిరస్కారం, అనాదరం
**అవాంతరం** : నడిమిది, లోపలిది
**అవాక్కు** : కిందికి వాలింది, వంగింది, కిందిది, వాక్కులేనిది

**అవాచ్యం** : చెప్పశక్యంకానిది, నిందింపతగనిది, నిందావచనం

**అవాచ్యుడు** : చండాలుడు

**అవాప్తం** : పొందబడినది

**అవారణం** : అడ్డులేనిది, అడ్డులేమి

**అవారి** : అడ్డులేనిది, అధికం, బహుళం

**అవి** : గొర్రె, సూర్యుడు, కొండ,గాలి, ప్రభువు, కాంతి

**అవిచ్ఛిన్నం** : ఎడతెగనిది, ఛేదింపబడినది

**అవిటివాడు** : వికలాంగుడు

**అవిద్య** : విద్యకు విరోధి, అజ్ఞానం

**అవినీతి** : అన్యాయం, నీతి బాహ్యత

**అవియబారు** : పగులు

**అవియు** : పగులు, బద్దలగు, తెగు, విరియు, ఉబుకు

**అవితరం** : విరామంలేనిది, ఎడతెగనిది, ఎల్లప్పుడు

**అవిరామం** : ఎడతెగనిది, ఎడతెగమి, తెంపులేమి

**అవివాహి** : కన్య, పెళ్ళికాని స్త్రీ

**అవివాహితుడు** : వివాహం కానివాడు

**అవివేకం** : వివేకంలేనిది, వివేకంలేమి

**అవివేకి** : వివేకంలేనిది, వివేకంలేమి

**అవిశ్వాసం** : విశ్వాసంలేనిది, నమ్మకంలేమి, విశ్వాసంలేమి

**అవిసె** : ఒకరకం చెట్టు

**అవిసోడం** : అవిదుగ్ధం, గొర్రెపాలు

**అవుదు** : నీటికాలువ

**అవుసు** : సొగసు, ఒయ్యారం

**అవేలం**: హద్దులేనిది, మితిలేనిది, సమయం లేనిది, అపలాపం

**అవోషం**: తడవటం, ఆర్ద్రత, వేడి అన్నం

**అవ్యక్తం** : స్పష్టంకానిది, మూలప్రకృతి, అజ్ఞానం, పరబ్రహ్మం

**అవ్యథం** : బాధలేనిది, బాధకలిగించనిది, కాళ్ళతోనడవనిది, పాము

**అవ్యథిషి** : భూమి, రాత్రి

**అవ్యయం** : నాశనరహితం, శాశ్వతం, వికారశూన్యం, పరబ్రహ్మం

**అవ్యయుడు** : విష్ణువు, శివుడు

**అవ్యాజం** : నెపంలేనిది, కపటంలేనిది, కపటంలేమి, స్వభావం

**అవ్వ** : తల్లి, జనని, తండ్రి తల్లి, తల్లితల్లి, పూజ్యస్త్రీ, వృద్ధస్త్రీ

**అవ్వల** : అనంతరం, అవతల,ఆవైపు

**అవ్వారి** : అడ్డులేనిది, నిరంకుశం, అధికం, బహుళం

**అశక్తి** : సామర్థ్యంలేమి, శక్తిలేమి

**అశక్యం** : సాధ్యంకానిది, తరంకానిది

**అశనం** : వ్యాప్తి, భుజించటం, అన్నం

**అశరీరవాణి** : ఆకాశవాణి

**అశాశ్వతం** : శాశ్వతంకానిది

**అశిరుడు** : అగ్ని, రాక్షసుడు, వాయువు

**అశేషం** : మిగులులేనిది, సర్వం, శేషంలేమి

**అశుచి** : పరిశుద్ధిలేనిది, అపవిత్రమైనది, నల్లనిది, నలుపు

**అశుద్ధం** : శుద్ధంకానిది

**అశుభం** : శుభంకానిది, అమంగళం, కీడు, పాపం

**అశోకం** : విణ. దు:ఖంలేనిది, కంకేళి, పొగడ, శోకంలేమి

**అశౌచం** : శుచిత్వంలేమి, మాలిన్యం, పురుడు, మైల
**అశ్మంతం** : పొయ్యి, కోవిదారకం, ఒక జాతి తృణం
**అశ్మగర్భం** : మరకతమణి, పచ్చ
**అశ్మగుడ** : బాణా కత్తి, ఒకరకం ఆయుధం
**అశ్మజం** : రాతి నుంచి పుట్టింది, సిలాజిత్తు, ఇనుము
**అశ్మయోని** : అశ్మగర్భజం
**అశ్మరి** : మూత్ర, కృచ్ఛ, రోగం, నీరుకట్టు రోగం
**అశ్రం** : కన్నీరు, నెత్తురు, కోణం, మూల
**అశ్రద్ధ** : ఆసక్తిలేమి, విశ్వాసంలేమి
**అశ్రవం** : సమ్మతి
**అశ్రాంతం** : అలసిపోనిది, ఎడతెగనిది, అవిరతం, ఎల్లప్పుడు
**అశ్రువు** : కన్నీరు
**అశ్లిష్టం** : కూడి ఉండనిది, కలిసి ఉండనిది
**అశ్లీలం** : ఒకానొక అర్థదోషం, ఒకానొక శబ్దదోషం, అసభ్యవచనం
**అశ్వం** : గుర్రం, ఏడు అనే సంఖ్య
**అశ్వకం** : చెడ్డగుర్రం, గుర్రపుబొమ్మ, గుర్రం
**అశ్వకర్ణం** : గుర్రంచెవి, ఇనుమద్ది, నల్లమద్ది
**అశ్వకుటి** : లాయం, గుర్రపుసాల
**అశ్వగర్భం** : చవి, బాగాబలం
**అశ్వగోష్ఠం** : గుర్రాలసాల
**అశ్వతరి** : ఆడ కంచర గాడిద
**అశ్వత్థం** : రావి, అశ్వినీ నక్షత్రం, ఆశ్వయుజ మాసపూర్ణిమ
**అశ్వద్విషత్తు** : గన్నేరుచెట్టు
**అశ్వపాలుడు** : గుర్రపువాడు, గుర్రానికి ఆలనాపాలనా చూసేవాడు
**అశ్వముఖుడు** : గుర్రపు ముఖంకలవాడు, కిన్నరుడు
**అశ్వవారుడు** : గుర్రపురౌతు
**అశ్వశాల** : ముందర, గుర్రపుసాల
**అశ్విని** : నక్షత్ర విశేషం, దేవవైద్యుల తల్లి, సంజ్ఞాదేవి
**అష్టకం** : ఎనిమిది పరిమితిగలది,రుగ్వేదంలో ఒక భాగం, ఎనిమిది
**అష్టపదిక** : జయదేవకృత గీతగోవిందంలోని గీత విశేషం
**అష్టపాత్తు** : శరభమృగం, సాలెపురుగు
**అష్టమం** : ఎనిమిదవది
**అష్టమి** : పక్షంలో ఎనిమిదో తిథి
**అష్టాదశం** : పద్దెనిమిదవది
**అష్టావధానం** : ఎనిమిది భిన్నాభిప్రాయాల్ని ఒక్కసారిగా చెప్పేమేధాశక్తి
**అష్ఠీవత్తు** : మోకాలు
**అసంపూర్ణం** : సంపూర్ణంకానిది, పూర్తికానిది
**అసంకల్పితప్రతీకారం** : అనుకోకుండాచేసే ప్రతిచర్య
**అసడ్డ** : అశ్రద్ధ, ఉపేక్ష, తిరస్కారం, తృణీకారం
**అసత్యం** : సత్యంకానిది, బొంకుమాట
**అసపుడు** : రాక్షసుడు
**అసభ్యం** : సభకు తగనిది, అశ్లీలం
**అసమంజసం** : సమంజసం కానిది
**అసమగ్రం** : సమగ్రం కానిది, సంపూర్ణం కానిది

**అసమర్థుడు** : అశక్తుడు, దుర్బలుడు, చేతకాని వాడు

**అసమాదక్షుడు** : శివుడు

**అసమానత** : సమానత్వం లేకపోవటం

**అసమానుడు** : సాటిలేనివాడు

**అసమ్మతి** : అనుమతింపమి, ఇష్టంలేమి

**అసరు** : పసరు, పసరుగలది, లేతది, అల్పం

**అసలు** : పంకం, బురద, నికరం, సారం

**అసహజం** : సహజంకాని,కృత్రిమం

**అసహనం** : ఓర్పులేనిది, క్షమలేనిది, అసూయగలది, ఓర్వలేమి, అసూయ

**అసహిష్ణువు** : ఓర్వలేనివాడు

**అసహ్యం** : సహింపరానిది

**అసాధారణం** : సాధారణం కానిది, సామాన్యం కానిది, హేత్వాభాసాలలో ఒకటి

**అసాధ్యం** : సాధింపశక్యం కానిది, కారణాల చేత నిరూపింపరానిది, నెరవేర్చరానిది

**అసామాన్యం** : అనుపమం, సాటిలేనిది, సామాన్యంకానిది, సాటిలేమి

**అసి** : ఖడ్గం, కత్తి

**అసిదంష్ట్రం** : కత్తివంటి కోరలుగలది, మకరం, మొసలి

**అసితం** : తెల్లనిది కానిది, నల్లనిది, నలుపు, నీలవర్ణం

**అసితాంగం** : నల్లనిదేహం కలది, ఖడ్గం, కత్తి

**అసిధారావ్రతం** : కత్తి పదునుమీదనడిచే వ్రతం, దుష్కరమైన కార్యం

**అసిపత్రం** : కత్తివంటి ఆకులు గలది, చెరకు

**అసిమి** : ఒకవిధమైన చిన్న, గోనెసంచి

**అసిలేరు** : ఆశ్లేషా నక్షత్రం

**అసుర** : అసురుడు, రాత్రి, వేశ్య

**అసురం** : ఏనుగు

**అసురసంధ్య** : సాయంసంధ్య, మరుపంజ

**అసువులు** : ప్రాణాలు

**అసూయ** : గుణం లో దోషాన్ని ఆరోపించటం, కోపం

**అసూర్యంపశ్య** : సూర్యుని చూడనిది, ఎండ కన్నెరగనిది, రాజు భార్య

**అసృక్కు** : రక్తం, నెత్తురు

**అసౌకర్యం** : సౌకర్యంలేనిది, ఇబ్బంది

**అస్ఖలితం** : కారనిది, స్రవించనిది

**అస్తగమం** : అస్తమించటం, నాశంపొందటం

**అస్తగిరి** : అస్తాచలం, పడమటికొండ

**అస్తమయం** : అస్తమించటం, కుంకటం, నాశం, క్షీణదశ

**అస్తమానం** : పొద్దుకుంకటం, ఎల్లప్పుడు

**అస్తరు** : ఒక గుడ్డకి ఆశ్రయంగా లోపల చేర్చికుట్టే గుడ్డ, అతుకు

**అస్తవ్యస్తం** : తారుమారైనది, వ్యత్యస్తం

**అస్తాచలం** : అస్తమయ పర్వతం

**అస్తాద్రి** : అస్తమయ పర్వతం

**అస్తిత్వం** : ఉనికి, ఉండటం

**అస్తిభారం** : పునాది, అడుగుమట్టు

**అస్త్రం** : ఆయుధం, విల్లు

**అస్థి** : ఎముక, కీకసం, టెంక, గింజ

**అస్థిజం** : మజ్జ, మూలగ, వజ్రాయుధం

**అస్థిపంజరం** : ఎముకలగూడు, కంకాళం

**అస్థిరం** : నిలకడలేనిది, చంచలం, నిశ్చితం కానిది

**అస్పష్టం** : స్పష్టంకానిది, రహస్యం
**అస్పృశ్యుడు** : అంటరానివాడు
**అస్మిత** : అహంత, అహంభావం
**అస్వస్థత** : స్వస్థతలేకపోవటం, అనారోగ్యం
**అస్రం** : మూల, కోణం, తలవెంట్రుక
**అస్రజం** : మాంసం, కండ
**అస్రపం** : మూల నక్షత్రం
**అస్రుక్కు** : మాంసమలం, నెత్తురు
**అహం** : దినం, రేయింబగలు, ప్రతిదినం, దినదినం, అహంకారం
**అహంకారం** : నేను అనే అభిమానం, గర్వం
**అహంకృతి** : అహంకారం
**అహంభావం**: గర్వం, నేను అనే గర్వం
**అహమహమిక** : యుద్ధాదులలో నేనంటే నేను ముందు అని ఒకరితోనొకరు అహంకారంతో పలకటం
**అహమిక** : అహంకారం
**అహమ్మతి** : తెలివి లేనితనం, విస్మృతి
**అహర్దానం** : మృతులకోసంచేసే పిండజలాది దానం
**అహర్నిశం** : పగలురేయి, ఎల్లప్పుడు
**అహర్పతి** : సూర్యుడు, శివుడు, జిల్లేడు
**అహర్మణి** : సూర్యుడు
**అహస్కరుడు** : సూర్యుడు
**అహార్యం** : హరింపతగనిది, హరింప శక్యంగానిది
**అహి** : పాము, రాహుగ్రహం, సీసం, నాగం
**అహింస** : హింసలేమి
**అహితం** : అనిష్టం ప్రతికూలం, విరుద్ధమైనది
**అహిపతి** : పాపరేడు
**అహిభుక్కు** : గరుడుడు, నెమలి, ముంగిస
**అహిమాంశుడు** : వేడివెలుగు, సూర్యుడు
**అహిమాంశువు** : సూర్యుడు
**అహిమేదకం** : వెలితుమ్మ, నెమలి, ముంగిస
**అహిరిపువు** : గరుత్మంతుడు, ఇంద్రుడు, కృష్ణుడు, ముంగిస, నెమలి
**అహీరణి** : రెండుతలలపాము
**అహేపురుషిక** : గర్వంచేత కలిగే ఆత్మగౌరవం
**అహోరాత్రం** : రాత్రిపగలు, ముప్పయి ముహూర్తాల కాలం

## ఆ

**ఆంక్ష** : బహిష్కారం, శాసించటం
**ఆంక్షి** : చర్మవాద్యవిశేషం
**ఆంగికం** : అంగ నిర్వృత్తం, అవయవాలతో జరుపబడినది
**ఆంగికుడు** : మద్దెలవాయించేవాడు
**ఆంగిరసం**: పుష్యమీ నక్షత్రం
**ఆంగిరసుడు** :అంగిరసునికి సంబంధించినవాడు, బృహస్పతి
**ఆంజనేయుడు** : అంజనాదేవి కొడుకు, హనుమంతుడు
**అంతరిక్షం** : ఆకాశంలోపుట్టింది, అంతరిక్ష సంబంధమైనది
**ఆంతర్యం** : స్థానాదులచే అక్షరాలకుగల పరస్పర సాదృశ్యం, అంతర్వర్తిత్వం
**ఆంత్రం** : పేగులకు సంబంధించినది, అంత్రం, పేగు
**ఆందోళం**: ఊగటం, సంశయం, ఉయ్యాల, డోల, అందలం

**ఆందోళనం** : ఆందోళం, అందలం
**ఆందోళిక** : ఊగటం, ఉరియాట, చలింపజేయటం, ఉయ్యాల
**ఆంధ్రం** : ఆంధ్రదేశానికి సంబంధించినది, ఆంధ్రదేశం, తెలుగుదేశం
**ఆక** : నిరోధం, అడ్డ, అడ్డగింత, చెర, మర్యాద, చెలియలికట్ట
**ఆకట్టు** : అడ్డగించు, నిరోధించు
**ఆకతాయి** : దుష్టుడు, తుంటరి
**ఆకత్రాడు** : అడ్డగించేతాడు, కవ్వానికి తగిలించటానికి రాటకికట్టేతాడు
**ఆకపెట్టు** : ఆకిడు, అడ్డగించు
**ఆకయిల్లు** : చెరసాల, బందిఖానా, జైలు
**ఆకరం** : గని, ఖని, రత్నాలు మొ.పుట్టేచోటు, సమూహం, ఉత్పత్తి స్థానం
**ఆకరువు** : తామరదుద్దు మొ.వాటిచుట్టూ ఉండేది, ఆలిమకం
**ఆకర్ణనం** : శ్రవణం, వినికిడి
**ఆకర్షం** : ఆకర్షించటం, లాగటం, పాచిక, జూదం, కన్ను మొ. ఇంద్రియం
**ఆకర్షకం** : ఆకర్షించేది, అయస్కాంతం సూదంటురాయి
**ఆకర్షణం** : ఆకర్షించేది, ఆకర్షించటం
**ఆకలి** : అంగద, క్షుత్తు
**ఆకలింత** : అవగాహనం, జ్ఞప్తి
**ఆకలింపు** : జ్ఞప్తి, అవగాహన
**ఆకళించు** : అవగాహన చేసుకొను, తెలుసుకొను
**ఆకళింత** : అవగాహనం
**ఆకషం** : ఒరగల్లు, బంగారు మొ.వాటివన్నె పరిక్షించేరాయి
**ఆకసం** : ఆకాశం, మిన్ను
**ఆకస్మికం** : అకస్మాత్తుగా కలిగింది
**ఆకాంక్ష** : కోరిక, అన్వయంకోసం ఒక పదం మరొక పదాన్ని కోరటం
**ఆకారం** : రూపం, హృద్గతభావం, ఇంగితం, 'ఆ' అనే అక్షరం
**ఆకాశం** : ఆకసం, మిన్ను, అభ్రకం, సున్న, శూన్యం
**ఆకాశగంగ** : మందాకిని, మిన్నేరు
**ఆకాశయానం** : విమానం, ఆకాశంలో పోవటం, ఆకాశగమనం
**ఆకాశరామన్న** : ఊరు పేరు లేని వ్యక్తి
**ఆకాశవాణి** : ఆకాశం నుంచిపుట్టినట్లు వినపడే అదృశ్యదేవాదుల వాక్కు, అశరీరవాక్కు
**ఆకాశస్ఫటికం** : వడగళ్ళు, వర్షోపలం, కరక
**ఆకించన్యం** : దారిద్ర్యం, అకించనత్వం
**ఆకించు** : నిరోధించు
**ఆకు** : పర్ణం, పత్రం, తమలపాకు, జాబు, అధికార పత్రం
**ఆకుచెప్పులు** : ఆకులాగా పలుచని అట్టగల చెప్పులు
**ఆకుటిక్క** : పర్ణశాల, ఆకుటిల్లు
**ఆకుటిల్లు** : పర్ణశాల
**ఆకుతెగుళ్ళు** : ఆకులకు వచ్చే రోగాలు
**ఆకుతేలు** : ఆకులమీద నుంచి తోలులాగా కుట్టే ఒక పురుగు
**ఆకుతోట** : తమలపాకులతోట
**ఆకుదొప్ప** : దొన్నె, పత్రపుటం
**ఆకుపచ్చ** : ఆకుపచ్చనిది, హరితవర్ణం

**ఆకుపసర** : ఆకుల్నినలిపి పిండగా వచ్చిన రసం
**ఆకుపీకెలు** : ఊదటానికి బూరలకు ఆకుతో చేసిపెట్టే పీకలు, బాలక్రీడావిశేషం
**ఆకుమడి** : నారుపోసినమడి
**ఆకురాయి** : కత్తి మొ.వాటిని పదునుపెట్టే ఒక పని ముట్టు, పత్త్రపరశువు
**ఆకులపడు** : ఆకులమగు, కలుగు
**ఆకూతం** : ఆశయం, అభిప్రాయం, అభిప్రాయవ్యంజక చేష్ట
**ఆకూతి** : ఆశయం, అభిప్రాయం, అభిప్రాయ వ్యంజక చేష్ట
**ఆకృతి** : ఆకారం, రూపు, జాతి, సామాన్యం, దేహం, సాదృశ్యం
**ఆకృష్టి** : ఆకర్షణం
**ఆకొను** : ఆకలి కలిగిఉండు
**ఆకొన్నవాడు** : ఆకలితో ఉన్నవాడు
**ఆక్రందం** : పెద్దరోదనం, ఏడ్పు, మొర, పిలుపు, ధ్వని
**ఆక్రమణం** : ఆక్రమించటం, బలంతో వశపరచుకోవడం
**ఆక్రమించు** : అదుము, ఓడించు, జయించు, ఉల్లంఘించు
**ఆక్రీడం** : క్రీడించేది, విహరించేది, ఉద్యానవనం
**ఆక్రోశం** : తిట్టు, శాపం, నింద, అపవాదం, సడి
**ఆక్షారణం** : బూతులు తిట్టటం
**ఆక్షేపం** : తోసివేయటం, లాగటం, నింద, తిరస్కారం
**ఆక్షేపణం** : తోసివేటయం, లాగటం, నింద, తిరస్కారం
**ఆఖం** : గడ్డపార, గుద్దలి
**ఆఖండలుడు** : పర్వతాల్ని భేదించినవాడు, ఇంద్రుడు
**ఆఖనికుడు** : కన్నపుదొంగ
**ఆఖరం** : గడ్డపార, గుద్దలి
**ఆఖరు** : చివర, అంత్యం
**ఆఖానం** : గడ్డపార, గుద్దలి
**ఆఖువు** : ఎలుక, పందికొక్కు, దొంగ, పంది, దేవతావృక్షం
**ఆఖేటం** : వేట, మృగయ
**ఆఖేటకుడు** : వేటగాడు
**ఆఖ్య** : సంజ్ఞ, పేరు
**ఆఖ్యాత** : చెప్పేవాడు
**ఆఖ్యానం** : చెప్పటం, కథనం, ప్రతివచనం, కథ, ప్రత్యుత్తరం
**ఆగంతుకం** : ఆకస్మికంగా వచ్చేది, ఆకస్మికంగా సంభవించేది, ప్రక్షిప్తం
**ఆగంతుకుడు** : అతిథి
**ఆగంతువు** : ఆకస్మికంగా వచ్చేది వి. అతిథి
**ఆగడం** : అకార్యం, చెడ్డపని, కొంటెపని, దౌష్ట్యం, వంచన, మోసం
**ఆగడించు** : ఆగడంచేయు
**ఆగడీడు** : కొంటెవాడు
**ఆగమం** : రాక, రావటం, ఆదాయం, ప్రాప్తి, వేదం, శాస్త్రం
**ఆగమనం** : రాక, రావటం, ప్రాప్తి
**ఆగరం** : అమావాస్య
**ఆగస్సు** : అపరాధం, తప్పు, పాపం

**ఆగస్తి** : అగస్త్యుడు ఉండేది, దక్షిణదిక్కు, అగస్త్యుని స్త్రీ సంతతి

**ఆగు** : నిషేదించు, నిరోధించు, ఆటంక పరచు, నిగ్రహించు

**ఆగుబ్బు** : విజృంభణం, అతిశయం. విణ. అధికం, అసంఖ్యాకం

**ఆగవు** : అంగీకారం

**ఆగ్నేయం** : అగ్నికి సంబంధించినది. వి. అగ్నిపర్వతం, అస్త్రవిశేషం

**ఆగ్నేయాస్త్రం** : ఒకరకం అస్త్రం

**ఆగ్నేయి** : కృత్తికానక్షత్రం, మంగలికత్తి రూపురిక్క,ఆగ్నేయమూల

**ఆగ్రహం** : అభినివేశం,చలం, ఆక్రమణం, కోపం, ఆసక్తి

**ఆగ్రహాయణం** : మార్గశీర్షమాసం

**ఆగ్రహాయణి** : మార్గశీర్షపూర్ణిమ

**ఆగ్రాక్షి** : కడకన్ను

**ఆఘట్టన** : కదల్చడం, ఆడించటం, రాపు, ఒరయిక

**ఆఘర్షం** : ఒరయిక, రాపిడి

**ఆఘాతం** : కొట్టటం, దెబ్బ, చంపటం, చంపేచోటు

**ఆఘారం** : అగ్ని, సంస్కారార్థం నెయ్యిపోసే హోమవిశేషం, నేయి

**ఆఘ్రాణించు** : మూర్కొను, మూచూచు

**ఆచంద్రతారకం** : అవ్య. సూర్యచంద్రులు ఉన్నంత వరకు

**ఆచమనం** : ఉపస్పర్శం, ఆచమించటానికి వాడే జలం, ఆచమించటం

**ఆచరణం** : చేయటం, అనుష్ఠానం, నడవడి, ప్రవర్తనం

**ఆచారం** : అనుష్ఠానం, ఆచరణం, నడత, ప్రవర్తన

**ఆచార్యుడు** : శిక్షకుడు, ఉపాధ్యాయుడు, వేదాన్ని అధ్యయనం చేయించేవాడు

**ఆచూకి** : పోబడి, జాడ

**ఆచ్ఛాదం** : కప్పటం, వస్త్రం, బట్ట

**ఆచ్ఛాదనం** : కప్పటం, దోషాల్ని కప్పటం, వస్త్రం

**ఆచ్ఛురితం** : నక్షత్ర విశేషం, వికృతపు నవ్వు, నఖవాద్యం

**ఆచ్ఛోదనం** : అఖేటం, వేట

**ఆజన్మం** : పుట్టుక నుంచి, పుట్టుక పర్యంతం

**ఆజగవం** : శివధనుస్సు, బాణం

**ఆజవం** : సంసారం

**ఆజవంజనం** : సంసారం

**ఆజానుబాహుడు** : దీర్ఘశరీరం కలిగి బలమైనవాడు

**ఆజానేయం** : మేలుజాతి గుర్రం, ఉత్తమాశ్వం

**ఆజి** : యుద్ధం, సమరభూమి, క్షణకాలం

**ఆజీవం** : జీవనం, బతుకు, జీవనోపాయం, వృత్తి

**ఆజ్ఞ** : ఉత్తరువు, ఆదేశం,దండనం

**ఆజ్ఞప్తి** : ఆజ్ఞ, ఆనతి

**ఆజ్ఞాపనం** : ఆజ్ఞచేయటం

**ఆజ్ఞాపించు** : ఆజ్ఞవెట్టు, నియోగించు

**ఆజ్యం** : నెయ్యి, ఘృతం

**ఆట** : క్రీడ, నృత్యం, విహారం, పరిహాసం, గేలి

**ఆటంకం** : నిర్బంధం, అడ్డంకి, నిరోధం

**ఆటకత్తె** : నటి, నర్తకి

**ఆటకాడు** : ఆట ఆడేవాడు, నటుడు, నర్తకుడు

**ఆటతోట** : ఉద్యానవనం, ఆరామం, విహరించే తోట

**ఆటది** : నర్తకి, వేశ్య

**ఆటపట్టు** : క్రీడాస్థానం, నాట్యస్థానం

**ఆటవికం** : సైన్యభేదం, అటవికులసేన

**ఆటవికుడు** : అడవిలో ఉండేవాడు, అడవిలో పుట్టినవాడు

**ఆటవెలది** : నర్తకి, వేశ్య, పద్యభేదం

**ఆటాడు** : క్రీడించు, నర్తించు

**ఆటుపోటు** : దు:ఖం, ఆకలి, సముద్రపు కుంగుపొంగు

**ఆట్లాడు** : క్రీడించు

**ఆడ** : స్త్రీ సంబంధి, అక్కడ

**ఆడంగి** : ఆడ లక్షణాలు కలవాడు

**ఆడంబరం** : హర్షం, దర్పం,గరువం, డంబం, ఆరంభం, సరంభం

**ఆడది** : స్త్రీ సంబంధి

**ఆడపడుచు** : కూతురు, భర్తసోదరి

**ఆడబిడ్డ** : కూతురు, భర్తసోదరి

**ఆడి** : ఒక జాతి బాతు, ఆడేలు, శరారి, ఒక జాతి చేప

**ఆడిక** : బాస, ప్రతిజ్ఞ, నింద, అపవాదం

**ఆడికోలు** : నింద

**ఆడు** : చలించు, కదలు, ప్రవర్తించు, సంచరించు, తిరుగు, స్త్రీ సంబంధి

**ఆడుబుట్టువు** : సోదరి, ఆడజన్మ

**ఆఢకి** : కంది, సువాసన గల ఒకవిధమైన మట్టి

**ఆఢ్యుడు** : ధనవంతుడు, సంపన్నుడు, సమృద్ధుడు

**ఆణి** : ప్రశస్తం, శ్రేష్ఠం, ఒకజాతి ముత్యం, మౌక్తిక విశేషం

**ఆణిపూస** : మౌక్తికం, ముత్తెపుచిప్ప నుంచి వెలువడే అందమైన పూస

**ఆణిముత్యం** : మౌక్తికం, ముత్తెపుచిప్ప నుంచి వచ్చే అందమైన పూస

**ఆణియ** : దద్దురు రోగం, దద్దురు

**ఆణె** : దద్దురు, ఆణియ

**ఆతంకం** : రోగం, సంతాపం, సందేహం, భయం, మద్దెలమోత

**ఆతంచనం** : తోడుపెట్టటం, వడి, వేగం

**ఆతడు** : సర్వ. వాడు, అతడు

**ఆతతాయి** : చంపడానికి సిద్ధపడినవాడు

**ఆతపం** : ఎండ, వెలుతురు, ప్రకాశం

**ఆతపత్రం** : ఎండ నుంచి రక్షించేది, గొడుగు

**ఆతపాభావం** : ఎండలేమి

**ఆతర్పణం** : తడపటం, ప్రీణనం, గోడలకు వెల్లవేయటం

**ఆతిథేయం** : అతిథికి యోగ్యమైనది

**ఆతిథ్యం** : అతిథికోసం ఏర్పాటుచేసినది, అతిథిసత్కారం

**ఆతురత** : తొందరపాటు, సంభ్రమం

**ఆత్మ** : జీవుడు, జీవాత్మ, పరమాత్మ, స్వరూపం

**ఆత్మగౌరవం** : తన పట్ల తనకు కల అభిమానం

**ఆత్మఘోషం** : తనకూత చేత తన నామాన్ని తెలియజేసేది, ఆత్మస్తుతి

**ఆత్మజ్ఞానం** : తన్ను తాను తెలిసికోవటం
**ఆత్మబలి** : ఆత్మహత్య
**ఆత్మలాభం** : దేహప్రాప్తి, పుట్టుక, స్వలాభం
**ఆత్మవంచన** : తన్నుతాను మోసగించుకోవటం
**ఆత్మవిశ్వాసం** : తనపై తనకు కల విశ్వాసం
**ఆత్మస్తుతి** : తన్నుతాను పొగడుకోవడం
**ఆత్మహత్య** : తన్ను తాను చంపుకోవటం
**ఆత్మహుతి** : తన్ను తాను హతమార్చుకోవటం
**ఆత్మాభిమాని** : తనపై తనకు విశ్వాసం మెండుగా ఉన్నవాడు
**ఆత్మాశ** : తన ఆశ, తన కోరిక
**ఆత్మోత్కర్ష** : తన్ను గురించి తాను గొప్పగా చెప్పుకోవటం
**ఆత్రం** : తొందర, విపత్తు
**ఆదట** : ఆసక్తి, ఉపేక్ష
**ఆదమరచు** : స్మృతి తప్పు, వివశత్వం పొందు, ఉన్మత్తుడగు
**ఆదరం** : సమ్మానం, గౌరవం పాటించటం, అభిలాష
**ఆదరణం** : మన్నించటం, సమ్మానించటం, పాటించటం
**ఆదరబాదర** : తొందరగా, అతిత్వరితంగా
**ఆదరువు** : ఆధారం, ప్రాపు
**ఆదర్శం** : అద్దం
**ఆదర్శకం** : అద్దం, దర్పణం, దృష్టాంతం
**ఆదా** : లాభం, ఆదాయం,రాబడి
**ఆదానం** : గ్రహించటం, పుచ్చుకోవటం, రోగకారణం
**ఆదానప్రదానం** : ఇచ్చిపుచ్చుకోవటం
**ఆదాయం** : పుచ్చుకోవటం, గ్రహించటం, లాభం, రాబడి
**ఆదాయపు పన్ను** : ఆదాయం మీద వేసే పన్ను
**ఆది** : ప్రథమం, మొదటిది, సదృశ్యం, మూలం, ప్రమాణం
**ఆదితాళం** : తాళభేదం, ఏకోత్తర శతతాళాల్లో ఒకటి
**ఆదిత్య** : నలువ రాణి, సరస్వతి
**ఆదిత్యవారం** : ఆదివారం, భానువారం
**ఆదిభిక్షువు** : తొలి జంగమయ్య, శివుడు
**ఆదిమవాసులు** : దేశంలో మొట్టమొదట నివసించినవారు
**ఆదిమవేదం** : ఋగ్వేదం
**ఆదివారం** : ఏడువారాల్లో మొదటిది, భానువారం
**ఆదిశక్తి** : పరమేశ్వరుని మాయాశక్తి, దుర్గ, దేవీమూర్తి భేదం
**ఆదిశేషుడు** : సర్పరాజు
**ఆదిష్టం** : ఆజ్ఞాపించబడినది, ఉపదేశింపబడినది, ఆజ్ఞ, ఆనతి
**ఆదుకొను** : కమ్ము, ఆధారమగు, ప్రాపగు, రక్షించు
**ఆదుర్దా** : జడుపు, సాధ్వసం
**ఆదృతి** : ఆదరం
**ఆదేశం** : ఆజ్ఞ, ఉపదేశం, ఒకదాని స్థానంలో వచ్చిన మరొక వర్ణాదికం
**ఆద్యం** : మొదటిది, అవ్యవహిత పూర్వమైనది

**ఆద్యూనుడు** : తిండిమీద దృష్టిగలవాడు, తిండిపోతు

**ఆద్యోతం** : కాంతి, ప్రభ

**ఆధానం** : స్థాపించటం, ఉత్పాదనం, కలిగించటం, ఉంచటం

**ఆధారం** : ఆదరువు ఆశ్రయం, ప్రాపు, ఆలవాలం, పాత్ర, కారకవిశేషం

**ఆధారకం** : ఆధారం కలది

**ఆధారిక** : కోరింద, జెర్రి

**ఆధి** : మనోవ్యథ, కుదవ, తాకట్టు, ఆధారం

**ఆధిక్యం** : అతిశయం, హెచ్చు, గొప్పతనం

**ఆధిపత్యం** : ఆధిపతిత్వం, దొరతనం

**ఆధిభౌతికం** : వ్యాఘ్ర సర్పాది భూతాలవల్ల కలిగినది

**ఆధునికం** : ఇప్పటిది, అర్వాచీనం, నవీనం

**ఆన** : ఆజ్ఞ, ఉత్తర్వు, ఒట్టు, తోడు, ప్రయాణం

**ఆనం** : ఉచ్ఛ్వాసం, లోపలి ప్రాణవాయువును నాసికద్వారా వెలికితేవటం

**ఆనందం** : సంతోషం, సుఖం

**ఆనందబాష్పం** : సంతోషంవల్ల వచ్చే కన్నీరు

**ఆనందభైరవి** : సంగీతంలో ఒక రాగం

**ఆనకట్ట** : ఏటి అడ్డకట్ట

**ఆనతి** : ఆజ్ఞ, సెలవు

**ఆననం** : మొగం, నోరు

**ఆనపకాయ** : సొరకాయ, ఆనిగెంకాయ

**ఆనపత్యం** : అపత్యం లేమి, గొడ్డుతనం

**ఆనపెట్టు** : ఆజ్ఞచేయు, ఆజ్ఞాపించు

**ఆనయం** : తేవటం, ఉపనయన సంస్కారం

**ఆనలం** : అగ్ని

**ఆనవాయితి** : ఆచారం, సంప్రదాయం

**ఆనవాలు** : అడియాలం, గుర్తు

**ఆనాయం** : జాలం, చేపలవల

**ఆనిక** : ఆనుడు,ఆనుకోవటం, తగినంత, అధికం

**ఆనిలి** : హనుమంతుడు, భీముడు, స్వాతీ నక్షత్రం

**ఆను** : అంటు, తాకు, గ్రహించు, పట్టుకొను, పొందు, మోయు

**ఆనుకూల్యం** : అనుకూలంగా ఉండటం, తగిఉండటం, ఒద్దిక

**ఆనుకొను** : ఆధారంచేసికొను

**ఆనుడుబిల్ల** : ఒరగుదిండు, గుండ్రటి తలగడ

**ఆనుపూర్వి** : అనుక్రమం, మొదటి నుంచి వచ్చే క్రమం

**ఆనువంశికం** : వంశపారంపర్యం

**ఆన్వీక్షకి** : పర్యాలోచన ప్రయోజనంగా కలది, ఒకరకం తర్కవిద్య

**ఆపక్వం** : అర్ధపక్వం, కొంచెం ఉడికింది, గుగ్గిళ్ళు

**ఆపగ** : నది, ఏరు

**ఆపణం** : అంగడి, దుకాణం, హట్టం, బజారు

**ఆపత్తు** : ఆపద, ఇడుమ

**ఆపద** : ఆపత్తు, ఇడుమ

**ఆపన్నం** : విపత్తు పొందినది, ప్రాప్తం లభించినది, కలిగినది

**ఆపన్నుడు** : ఆపద పొందినవాడు, కడగండ్ల మారి

**ఆపరేషను** : కార్యం, శస్త్ర చికిత్స, ఫలం, గుణం

**ఆపస్సు** : నీరు, కర్మం

**ఆపాకం** : కుమ్మరి ఆవం, చక్కనిపాకం, పుటపాకం

**ఆపాదనం** : ఉత్పాదనం, కలిగించటం, సంపాదనం

**ఆపాదించు** : కలుగజేయు, కలిగించు, చేయు, తెలుపు

**ఆపానం** : చాలామంది కలిసి కల్లుతాగటం, కల్లుదుకాణం

**ఆపారం** : పారంలేనిది, హద్దులేనిది

**ఆపాతి** : పడేది, దిగేది, సంభవించేది

**ఆపీడం** : నలపటం, పిసకటం, బిగించటం, బాధించటం

**ఆపీడనం** : నొప్పించేది, నొక్కేది, నలుగుడు, శిరోభూషణం

**ఆపు** : అడ్డగించు, నిరోధించు

**ఆపూపం** : అప్పచ్చి, భక్ష్యవిశేషం

**ఆపూపికుడు** : పిండివంటలు చేసేవాడు, భక్ష్యకారుడు, పిండివంటలు అమ్మేవాడు

**ఆపైని** : తర్వాత

**ఆపోసనం** : భోజనానికి ముందు తర్వాత చేతిలో నీళ్ళు పోసుకొని మంత్ర పూర్వకంగా తీసుకోవటం

**ఆపోవు** : తృప్తిచెందు

**ఆపోశనం** : భోజనానికి ముందు, భోజనం తర్వాత చేతిలో నీళ్ళు పోసుకొని మంత్రపూర్వకంగా పుచ్చుకోవటం

**ఆప్తి** : పొందటం, సంయోగం, సంబంధం

**ఆప్తుడు** : బంధువు, హితుడు, స్నేహితుడు, విశ్వసనీయ పురుషుడు

**ఆప్యాయం** : విణ. బలియటం, వృద్ధి, తృప్తి, తనివి

**ఆప్రదీనం** : పాదాగ్రం కప్పిఉండే చీర, వస్త్రం

**ఆప్లవనం** : స్నానం, మునక, నీళ్లు అంతటా చల్లటం

**ఆబ** : కంటిపాప, అత్యాశ

**ఆబసి** : ఆవు

**ఆబాలగోపాలం** : చిన్నలు మొదలు పెద్దల వరకు

**ఆబుకారి** : కల్లు సారాయిల మీద వేసే పన్ను

**ఆబెయ్య** : ఆవుపడ్డ, ఆవు దూడ

**ఆబోతు** : అచుటెద్దు, ఆంబోతు

**ఆబ్కారి** : కల్లు సారాయిల మీద వేసే పన్ను

**ఆబ్దికం** : ప్రతి సంవత్సరం ఈయబడింది, శ్రాద్ధవిశేషం

**ఆభ** : దీప్తి, వెలుగు, శోభ, కాంతి

**ఆభరణం** : చక్కగా పోషించటం, భూషణం, తొడవు

**ఆభాణకం** : లోకోక్తి, జనప్రవాదం

**ఆభాతి** : ప్రతిబింబం

**ఆభాసం** : కాంతి, ప్రకాశం, ప్రతిబింబం

**ఆభిజాత్యం** : కులీనత, గొప్పవంశంలో పుట్టటం, పాండిత్యం, సౌందర్యం

**ఆభిముఖ్యం** : అభిముఖభావం, అనుకూల్యం

**ఆభీరుడు** : మిక్కిలిపిరికివాడు, గొల్లవాడు, అభీరదేశవాసి, అభీరదేశపు రాజు

**ఆభీలం** : భయంకరం, శరీరబాధ, దు:ఖం

**ఆభూతి** : ఆహారం

**ఆభోగం** : పరిపూర్ణత, వైశాల్యం, యత్నం, ప్రాంతదేశం

**ఆమం** : పక్వంకానిది, వండనిది, కాలనిది, రోగం, తెగులు, ఆమవ్యాధి

**ఆమండం** : ఆముదంచెట్టు

**ఆమంత్రణం** : సంబోధనం, ఆహ్వానం, అభినందనం, సంభాషణం

**ఆమడ** : యోజనం, నాలుగు కోసులదూరం, ఎనిమిది మైళ్ళదూరం

**ఆమతింపు** : విందు, చుట్టాలు మొ.వారికి పెట్టే భోజనం

**ఆమని** : వసంతరుతువు, వసంతుడు. విణ. అధికం, తృప్తికరం

**ఆమలకం** : ఉసిరిక, ఉసిరికాయ

**ఆమవడ** : పుల్లపెరుగులో నానవేసినవడ

**ఆమి** : మదం, గర్వం

**ఆమిక** : గర్వం, మదం

**ఆమిషం** : లంచం, సూడిద, ఒడుపు, లాభం

**ఆమీద** : మాంసం, భోగ్యమైనవస్తువు, లోభం, ఆశ, భోగం, లంచం

**ఆము** : మదం, గర్వం, అవ్య. అధికంగా, దట్టంగా

**ఆముక్తం** : విడిచిపెట్టబడినది, ధరింపబడినది, వేయబడినది

**ఆముఖం** : ప్రారంభం, ప్రస్తావన

**ఆముదం** : ఆముదపుచెట్టు, ఏరండం, ఏరండతైలం

**ఆముష్మికం** : పరలోక సంబంధమైనది

**ఆమూలం** : మొదలంట, మొదటినుంచి

**ఆమూలాగ్రం** : మొదటి నుంచి చివరి వరకు, మొత్తం

**ఆమెత** : విందు

**ఆమోదం** : దూరంగా వ్యాపించే పరిమళం, పరిమళం, సంతోషం

**ఆమ్నాయం** : చక్కగా అభ్యసించటం, వేదం, శాస్త్రం, సంప్రదాయం

**ఆమ్రం** : చూతం, మామిడి, మామిడిపండు

**ఆమ్రేడితం** : రెండు మూడు సార్లు చెప్పబడినది, అధికంగా చేయబడినది

**ఆమ్లం** : పుల్లనిది, షడ్రసాలలో ఒకటి, పులుసు

**ఆమ్లజనీకరణం** : ఆమ్లం కలిగేటట్లుగా చేయడం

**ఆమ్లపిత్తం** : ఆమ్లంతోకూడిన పిత్తం

**ఆమ్లి** : చింతచెట్టు

**ఆమ్లో** : చింతచెట్టు

**ఆయం** : రాక, ప్రాప్తి, లాభం, రాబడి, పన్ను

**ఆయతం** : దీర్ఘం, నిడుపైనది, విస్తృతం, దీర్ఘచతురస్రం

**ఆయతనం** : ఇల్లు, ఉనికిపట్టు, స్థానం, ఆశ్రయం, యజ్ఞస్థానం

**ఆయతి** : జ్యేష్ఠాదిమానచతుష్టయం, కందాయం, కారు, రాబడి

**ఆయత్తం** : ఆధీనం, వశమైనది, సిద్ధం, ప్రయత్నించేది

**ఆయమనం** : నడివి, సమయం, నియమించటం, లాగిసాగదీయటం

**ఆయల్లకం** : ఉత్కంఠ, తహతహ, విరహోత్కంఠ

**ఆయవసం** : శాద్వలం, పచ్చికబయలు

**ఆయవారం** : ఇంటింటికి తిరుగుతూ ధాన్యాన్నిగాని బియ్యాన్నిగాని యాచించటం

**ఆయసం** : లోహమయం, ఇనుము, ఆయుధం

**ఆయస్కాంతికక్షేత్రం** : అయస్కాంతశక్తి కల ప్రదేశం

**ఆయా** : దాది, దాసి, సేవకురాలు

**ఆయాసం** : శ్రమ, బడలిక, ఉత్సాహం, పూనిక

**ఆయి** : ఇది అమ్మ శబ్దం లాగ పేర్ల చివర ఉపయోగించేది, ఆదర సూచక ప్రత్యయం

**ఆయితం** : సిద్ధమైనది, సన్నాహం, సిద్ధమవటం

**ఆయుగం** : కత్తిపిడి

**ఆయుధం** : శస్త్రం, ఖడ్గాది యుద్ధసాధనం

**ఆయుధాగారం** : ఆయుధశాల

**ఆయుధికుడు** : ఆయుధంచేత బతికేవాడు, యోధుడు

**ఆయుర్దాయం** : జాతకునకు జన్మకాల మందలి గ్రహరాశి స్థితి వల్ల లబ్ధమైన ఆయువు

**ఆయుర్వేదం** : చికిత్సాశాస్త్రం, వైద్యశాస్త్రం

**ఆయువు** : జీవితకాలం

**ఆయువుపట్టు** : జీవనస్థానం

**ఆయుష్కర్మం** : ఆయుస్సును పెంచేది, క్షురకర్మ

**ఆయుష్యం** : ఆయుస్సాధనం, ఆయుర్వృద్ధికరం

**ఆయుస్సు** : వయస్సు, ఆయుస్థానం, ఆయువు

**ఆయోగం** : వ్యాపారం, గంధమాల్యాదుల కానుక, తీరం, ఒడ్డు, తెలివి

**ఆయోగవుడు** : వడ్రంగి

**ఆయోజించు** : కూర్చు, చేర్చు

**ఆరం** : ఆరామం

**ఆరంభం** : ఉపక్రమం, ప్రస్థావన, ఉపోద్ఘాతం, కార్యం

**ఆరకూటం** : పిత్తలం, ఇత్తడి

**ఆరక్షకుడు** : తలారివాడు, ఆరెకుడు, గ్రామదండనాధికారి

**ఆరగింత** : భోజనం, భుక్తి, విందు, నివేదనం

**ఆరఘట్టం** : నూతినుంచి నీళ్ళు బయటికి తేవటానికి ఏర్పరచిన యంత్రవిశేషం

**ఆరజం** : పక్షులు మొ.వాటి ధ్వని, అవ్యక్త మధురధ్వని

**ఆరట** : పరితాపం, సంతాపం, బాధ

**ఆరటం** : బాధ

**ఆరటపాటు** : సంతాపం, బాధ, దు:ఖం

**ఆరటి** : నటి

**ఆరడం** : పూనిక, ఉత్సాహం

**ఆరడి** : కష్టం, దుఃఖం, బోధ,హాని, నింద, వ్యర్థం

**ఆరడివెట్టు** : దు:ఖపెట్టు, కష్టపెట్టు

**ఆరణి** : ఆవర్తనం, నీటిసుడి

**ఆరణ్యకం** : అడవికి సంబంధించినది, అడవిలో పుట్టినది

**ఆరతి** : నీరాజనం, నివాళి

**ఆరబెట్టు** : ఎండబెట్టు

**ఆరభటి** : వృత్తులు నాలుగింటిలో ఒకటి, శూరత్వం, అతిశయం

**ఆరభి** : ఒకరాగం

**ఆరవం** : ధ్వని, అరువు

**ఆరవది** : ఆరోది

**ఆరవేయు** : ఎండబెట్టు, ఆరబెట్టు

**ఆరాటం** : పరితాపం, సంతాపం, బాధ

**ఆరాత్రికం** : పగలుకూడా వెలిగింపబడేది, నీరాజనం, ఆరతి, నివాళి

**ఆరాధనం** : ఆరాధించేది. వి.సంతోష పెట్టటం, గౌరవించటం, సేవనం

**ఆరాధయిత** : ఆరాధించేవాడు, పూజకుడు, సేవకుడు, పరిచారకుడు

**ఆరామం** : ఉపవనం, తోట, క్రీడనం

**ఆరావం** : ధ్వని, మోత, అరుపు

**ఆరికలు** : సస్యవిశేషం, ధాన్యవిశేషం, ఆరికెలు, ఆళ్ళు

**ఆరితి** : పీడ

**ఆరు** : కలుగు, విందు, ఒప్పు, అతిశయిల్లు, నిండు, నింద, రోమావళి

**ఆరుగ** : సస్యవిశేషం, ధాన్యవిశేషం

**ఆరుణి** : ఉద్దాలకుడు అనేరుషి, యముడు

**ఆరుద్ర** : ఆర్ద్రా నక్షత్రం

**ఆరుద్రపురుగు** : ఆరుద్ర కార్తెలో కనపడే పట్టు పురుగు వంటి ఒక పురుగు, ఇంద్రగోపం

**ఆరున్నొకటి** : ఏడు, ఆరుసంఖ్యతో ఒకటి కలపితే వచ్చే సంఖ్య

**ఆరుమూడగు** : గచ్చువిచ్చగు, వైకల్యమగు

**ఆరురుక్షువు** : ఉచ్చదశను పొందడానికి ఇష్టపడేవాడు

**ఆరువు** : పంది, పీత, వృక్ష విశేషం

**ఆరూఢం** : ఎక్కినది, ఎక్కబడినది, ఉత్పన్నం, కలిగింది

**ఆరె** : ధాతకి, ఏరుజాతి

**ఆరెగోల** : ఏనుగును బెదిరించటానికి వాడే వేణుదండం, బరిగోల

**ఆరెవడ్లు** : సూదులవంటి తోకలుగల ఒక రకం వడ్లు

**ఆరోగ్యం** : స్వాస్థ్యం, రోగంలేమి

**ఆరోచనం** : ప్రకాశించేది, ప్రకాశింపజేసేది, ప్రకాశించటం

**ఆరోపకం** : ఆరోపించేది, నాటేది, ఎక్కించేది

**ఆరోపణం** : ఆరోపించటం, లేనిది మోపటం, ఎక్కించటం, నాటటం

**ఆరోమేటిక్** : సువాసనగల, ఘాటైన వాసనగల

**ఆరోహం** : ఎక్కటం, ఉన్నతి, ఎత్తు, దీర్ఘత్వం, మొలకెత్తటం

**ఆరోహకం** : ఎక్కేది, ఎక్కించేది, వృక్షం

**ఆరోహణం** : ఎక్కటం, సోపాన మార్గం, ఆరోపణం, ఎత్తటం

**ఆర్కి** : సూర్యుని కొడుకు, యముడు, శని, కర్ణుడు, సుగ్రీవుడు

**ఆర్గళం** : తలుపుగడియ

**ఆర్గళి** : తలుపుగడియ

**ఆర్చు** : అరచు, బొబ్బరించు, ఘోషించు

**ఆర్జం** : పక్షులు మొ. వాటి ధ్వని, అవ్యక్త మధురధ్వని

**ఆర్జనం** : ఆర్జన, సంపాదన, గడన

**ఆర్జవం** : సరళత్వం, పరుల్ని మోసపుచ్చకుండా ఉండటం, చక్కని నడవడిక

**ఆర్తధ్వని** : దు:ఖం వల్ల కలిగిన శబ్దం

**ఆర్తవం** : రుతుసంబంధమైనది స్త్రీ రుతువు, పుష్పం, రజస్సు

**ఆర్తి** : పీడ, నొవ్వు, మనోవ్యథ, దు:ఖం, రోగం, ఆపద

**ఆర్ద్రం** : తడిసింది, పచ్చిది, నూతనం, ఆర్ద్రకం, అల్లం

**ఆర్ద్రత** : స్నిగ్ధత, తడి

**ఆర్థికస్వాతంత్ర్యం** : ధనస్వతంత్రత

**ఆర్పు** : ఏడుపు, ఆక్రందనం

**ఆర్భటం** : విజృంభణం, అతిశయం, చెలరేగటం

**ఆర్భటి** : ధ్వని, కూత, విజృంభణ

**ఆర్భాటం** : విజృంభణ, అతిశయం, చెలరేగటం

**ఆర్య** : పూజ్యురాలు, పార్వతి, అత్త, ఒకరకం సంబోధన

**ఆర్యకం** : గయలో పితృదేవతల్ని ఉద్దేశించి చేసే శ్రాద్ధవిశేషం

**ఆర్యాణి** : పార్వతి

**ఆర్యావర్తం** : పూర్వ పశ్చిమ సముద్రాలకి వింధ్య హిమాలయ పర్వతాలకి నడిమి భూమి

**ఆర్యుడు** : పూజ్యుడు, మంచివాడు, ఆర్యావర్త దేశంవాడు

**ఆర్షం** : రుషిసంబంధమైనది, వైదికం

**ఆర్షభ్యం** : కోడెదూడ

**ఆలం** : పర్యాప్తం, చాలినది, అధికం, హరితాళం, తేలుకొండి

**ఆలంకి** : బాలక్రీడావిశేషం, కుర్చీవంటి పల్లకి

**ఆలన** : వినటం, మొరవినటం

**ఆలపనం** : బంధు మిత్రాది సంభాషణ, సంభాషణ, రాగాదులను పాడటం

**ఆలపోతు** : వృషభం, ఆబోతు

**ఆలంబం** : వేలాడేది, ఆశ్రయించేది, ఆధారమైనది

**ఆలంబనం** : వేలాడటం, ఆశ్రయించటం, అవలంబం

**ఆలకించు** : విను

**ఆలయం** : ఇల్లు, ఆధారం, స్థానం, కలిసిపోవటం

**ఆలరి** : దుస్స్వభావుడు, దుష్టుడు, మూర్ఖుడు

**ఆలవాలం** : స్థానం, పాదు

**ఆలస్యం** : మాంద్యం, సోమరితనం, అజాగ్రత్త, విలంబం

**ఆలాతం** : కొరవి

**ఆలానం** : ఏనుగును కట్టే కంబం, తాడు, బంధం కట్టు

**ఆలాపం** : మాటలాడటం, సంభాషణం, మాట, కథనం

**ఆలాపన** : బంధుమిత్ర సంభాషణం, రాగాలాపన, సంభాషణ

**ఆలావర్తం** : గుడ్డతో చేయబడిన వీవన, ఆలవట్టం

**ఆలి** : హీనం, పరిహాసం, గేలి

**ఆలింగనం** : కౌగిలింత, ఉపగుహనం

**ఆలిందం** : బహిర్ద్వారప్రకోష్ఠం, తలవాకిలి గది, శయ్యావేదిక

**ఆలీఢం** : నాకబడినది, ఆస్వాదితం, గాయపడినది

**ఆలీనం** : సంశ్లిష్టం, తగరం, సీసం, సంశ్లేషం
**ఆలీనకం** : తగరం, సీసం, సంశ్లేషం, కలిసి పోవటం
**ఆలు** : స్త్రీ, ఆడది, భార్య
**ఆలుక** : ధారాపాత్ర
**ఆలుగడ్డ** : బంగాళాదుంప, ఉర్లగడ్డ
**ఆలుడి** : మంచినడత, శీలం
**ఆలుమగలు** : భార్యాభర్తలు
**ఆలువు** : గుడ్లగూబ, ధారాపాత్రం
**ఆలేఖకుడు** : చిత్తరువు రాసేవాడు, రాసేవాడు
**ఆలేఖనం** : రాసేది, రాయటం, చిత్తరువు రాయటం
**ఆలేఖ్యం** : రాయదగినది, చిత్రింపదగినది, చిత్తరువు
**ఆలేపనం** : పూయటం, రాయటం, అలకటం, ఆలింపనం
**ఆలోకనం** : చూపు, ఎండ, స్తోత్రం, లక్షణం
**ఆలోచన** : చూడటం, దర్శనం, ఆలోచించటం
**ఆలోచనం** : ఆలోచించటం, చూడటం
**ఆలోచయిత** : ఆలోచించేవాడు
**ఆలోచి** : ఆలోచించేవాడు
**ఆలోచిత** : ఆలోచించేవాడు
**ఆళవారు** : ద్రావిడ ప్రబంధకర్తయైన విష్ణుభక్తుడు
**ఆళి** : శ్రేణి, వరుస, తుమ్మెద
**ఆళ్ళకోస** : ఒక జాతి కాకి
**ఆళ్ళు** : సస్యవిశేషం, ధాన్యవిశేషం
**ఆళ్వారు** : ద్రావిడ ప్రబంధకర్తయైన విష్ణుభక్తుడు

**ఆవం** : కుండలు మొ.కాల్చే బట్టీ
**ఆవంత** : కొంచెమైన
**ఆవకాయ** : ఆవగుండ మొ.పదార్థాలతో ఊరబెట్టిన మామిడికాయ మొ.
**ఆవజం** : ఆరజం, వాద్యవిశేషం
**ఆవజీకుడు** : ఆవజం వాయించేవాడు
**ఆవడి** : ఉపద్రవం, బాధ
**ఆవతి** : బాధ
**ఆవరణం** : కప్పేది, మరుగుపరిచేది, కప్పటం, ప్రాకారం, ప్రహరి
**ఆవర్జనం** : ఆనమనం, వంచటం, వశీకరణం, దానం, విడవటం
**ఆవర్తం** : గిరగిర తిరగటం, తిప్పటం
**ఆవర్తకం** : మేఘాలకు కూటస్థమయ్యే ఒకలత, నీటిసుడి, ఒకవిషకీటకం
**ఆవర్తనం** : చుట్టూ తిరగటం, గిరగిర తిరగటం, చిలకటం, తిప్పటం
**ఆవర్తి** : చుట్టూ తిరిగేది, కరగించేది, మంచి సుడులు గల గుర్రం
**ఆవల** : అనంతరం, అవతల, ఆవైపు
**ఆవశ్యకం** : ముఖ్యమైనది, తప్పనిది
**ఆవశ్యకత** : ఆవశ్యకత్వం, అక్కర
**ఆవసతి** : రాత్రి, అర్ధరాత్రి, నడిరాత్రి
**ఆవహించు** : కలిగించు, ఆవహిల్లజేయు, రప్పించు, ధరించు, పూను
**ఆవాపకం** : కంకణం
**ఆవాయకం** : బంగారపుసూడిగం, భూషణం
**ఆవారి** : దుకాణం, అంగడి
**ఆవాలం** : ఆలవాలం, పాదు
**ఆవాలు** : అబల

**ఆవాసం** : ఇల్లు, ఉనికిపట్టు, ఉండటం

**ఆవాహనం** : ఆహ్వానం, పిలుపు

**ఆవి** : ఊష్మం, ఆవిరి, తాపం, శ్వాస, ఊపిరి

**ఆవిరి** : ఊష్మం, ఆలి, ఒకవిధమైన రోగం

**ఆవిర్భవించు** : ప్రభవించు, పుట్టు

**ఆవిర్భావం** : ప్రకాశం, బయలుపడటం, ఉత్పత్తి, పుట్టుక

**ఆవిర్భూతి** : ప్రకాశం బయలుపడటం, ఉత్పత్తి, పుట్టుక

**ఆవిలం** : కలగబారినది, నల్లనిది, కలుషం

**ఆవిష్కరణం** : ప్రకాశనం, ప్రకటించటం, వెల్లడించటం

**ఆవిష్కారం** : ఆవిష్కరణం, ప్రకటనం, వెల్లడించటం

**ఆవిష్కృతి** : ఆవిష్కరణ, వెల్లడించటం

**ఆవృతం** : ఆవరింప బడినది, మూయ బడింది, గుప్తం

**ఆవృత్తం** : గుండ్రంగా తిప్పబడింది, వల్లింప బడింది, మరలినది

**ఆవు** : గోవు, మొదవు

**ఆవుదూడ** : గోవత్సం, ఆపెయ్య

**ఆవులింత** : జృంభణం, ఆవలించటం

**ఆవృత్తి** : వల్లెవేయటం, మరలిరావటం, పారిపోవటం, తడవ

**ఆవృష్టి** : వాన

**ఆవేదకుడు** : విన్నవించుకునేవాడు, వ్యాజ్యం తెచ్చేవాడు, వాది

**ఆవేదన** : విన్నవించటం, తెలపటం, వ్యాజ్యం

**ఆవేది** : విజ్ఞాపకుడు, విన్నవించేవాడు

**ఆవేశం** : ప్రవేశం, భూతాదులు సోకటం, అభినివేశం, కోపం

**ఆవేశికుడు** : అతిథి

**ఆశ** : కోరిక, తృష్ణ, దిక్కుల

**ఆశంస** : కోరిక, చెప్పటం, తెలపటం

**ఆశంసనం** : కోరిక, కథనం, చెప్పటం, తెలపటం

**ఆశయం** : ఆధారం, ఆశ్రయం, స్థానం, పట్టు, శయనం

**ఆశరుడు** : అగ్ని, రాక్షసుడు

**ఆశాంతం** : దిగంతం, కోరికల తుది

**ఆశాబంధం** : ఆశ అనేబంధం, సమాశ్వాసం, ఈరట, దిగ్బంధం

**ఆశాసనం** : ఆశీర్వాదం, మంగళాశాసనం, ప్రార్థించటం, కోరటం

**ఆశి** : తినేవాడు, పాముకోర

**ఆశిత** : తనివితీర తినేవాడు, తిండిపోతు

**ఆశీర్వచనం** : దీవెన

**ఆశీర్వాదం** : దీవెన

**ఆశీస్సు** : మంగళాశాసనం, దీవెన, అభిలాష, కోరిక

**ఆశుకవిత్వం** : వేగంగా కవిత్వం చెప్పడం

**ఆశువు** : వేగం, త్వర

**ఆశుక్షణి** : త్వరగా, ఎండించేది, అగ్ని, సూర్యుడు

**ఆశౌచం** : మైల, అపరిశుభ్రత

**ఆశ్చర్యం** : అద్భుతం, వింతైనది, అద్భుతం, అచ్చెరువు

**ఆశ్రమం** : మునిపల్లి, మఠం, బ్రహ్మచర్యం మొ.

**ఆశ్రవం** : ప్రతిజ్ఞ, అంగీకారం, క్లేశం
**ఆశ్రితుడు** : ఆశ్రయించేవాడు, అవలంభించిన వాడు, ఆశ్రయింపబడిన వాడు
**ఆశ్లేష** : అశ్విని మొదలైన వాటిలో తొమ్మిదో నక్షత్రం
**ఆశ్లేషం** : ఆలింగనం, సంయోగం, కూడిక
**ఆశ్వయుజం** : అశ్వినీ నక్షత్రంతో కూడిన పున్నమి గల మాసం
**ఆశ్వాసం** : ఊపిరివిడవడం,ఊరట, నెమ్మది, సాంత్వనం
**ఆశ్వాసనం** : ఊరడించడం, ఓదార్చటం, సాంత్వనం
**ఆశ్వికుడు** : గుర్రపురౌతు
**ఆశ్వినేయుడు** : అశ్వినీపుత్రుడు, నకులుడు, సహదేవుడు
**ఆశ్వియుజమాసం** : అశ్వినీ నక్షత్రంతో కూడిన పున్నమి గల మాసం
**ఆషాఢభూతి** : ఒకవ్యక్తిపేరు, వంచకుడు, మోసగాడు
**ఆష్టం** : ఆకాశం
**ఆస** : ఆపేక్ష, కోరిక, అభిలాష
**ఆసంగం** : ఆసక్తి, అభినివేశం, పట్టుదల
**ఆసక్తం** : ఆసక్తికలది, ఇష్టంవున్న
**ఆసక్తి** : తాత్పరత్వం, ఆపేక్ష
**ఆసంజనం** : అసంగం, సంయోజనం, కూర్చటం
**ఆసత్తి** : సంగమం, ప్రాప్తి, లాభం, అతి సామీప్యం
**ఆసదనం** : సంగమం, ప్రాప్తి, ఆసనం, కూర్చుండటం
**ఆసనం** : కూర్చుండటం, కూర్చుండే పీట మొదలైనవి
**ఆసన్నుడు** : ఆపదను పొందినవాడు
**ఆసపాటు** : ఆపేక్షపడు, కోరిక
**ఆసరా** : ప్రాపు, ఆధారం, అండ
**ఆసవం** : పక్వం చేయని చెరకురసంతో చేసిన కల్లు
**ఆసవద్రువు** : తాడిచెట్టు, తాళవృక్షం
**ఆసాది** : గ్రామదేవతను పూజించే పూజారి, మాదిగ
**ఆసామి** : ఒకమనిషి, ముద్దాయి, రైతు, కౌలుదారు
**ఆసాస** : అధికాశ
**ఆసిక** : ఉపవేశనం, స్థితి, ఉండటం
**ఆసీనుడు** : కూర్చున్నవాడు
**ఆసుపత్రి** : వైద్యశాల, చికిత్సాలయం
**ఆసురం** : అసురులకు సంబంధించినది, ధనమిచ్చి కన్యను కొని పెళ్ళిచేసుకోవటం
**ఆసురుడు** : రాక్షసుడు, నిర్‌ృతి, అసుర
**ఆస్కందనం** : పైనపడటం, ఆక్రమించటం, నొక్కటం
**ఆస్కారం** : ఆధారం
**ఆస్తరం** : పరిచేచాప, కంబళి మొ.ఏనుగు మీద పరిచే కంబళి
**ఆస్తరణి** : పరిచే కంబళి, చాప మొ.
**ఆస్తి** : సర్వస్వం, భూ, గృహ వస్తు వాహనాది సర్వస్వం
**ఆస్తికత** : భగవంతుడున్నాడని పరలోకం ఉన్నదని నమ్మటం
**ఆస్తికత్వం** : ఆస్తికత

**ఆస్తికాడు** : ఆస్తి కలవాడు

**ఆస్తికుడు** : దేవుడున్నాడని, పరలోకం ఉన్నదని నమ్మేవాడు

**ఆస్థ** : శ్రద్ధ, కోరిక, స్థితి

**ఆస్థానం** : రాజసభ, రాజసభా గృహం

**ఆస్పదం** : స్థానం, ఉన్నత స్థితి, గొప్పపదవి

**ఆస్ఫాలనం** : కొట్టటం, చరచటం, కదిలించటం

**ఆస్ఫాలించు** : చరచు, పట్టుకొను, చలించు

**ఆస్ఫోటనం** : చరుపు, వికాసం, చేటతో చెరగటం, చీలిక

**ఆస్ఫోటించు** : చరచు, పగులగొట్టు, చీల్చు

**ఆస్యం** : ముఖం, నోరు, వర్ణోచ్చారణలో తాలువు మొ.స్థానం

**ఆస్రావం** : గంట, కారటం, చొంగ

**ఆస్వనితం** : ధ్వనించేది పెద్దధ్వని, మనస్సు

**ఆస్వాదం** : రుచి చూడటం, తినటం, తాగటం, రుచి, శృంగారాదిరసం

**ఆస్వాదించు** : రుచిచూచు, అనుభవించు

**ఆహకం** : కుదువు, తాకట్టు

**ఆహతం** : కొట్టబడినది, వాయింపబడినది

**ఆహతి** : దెబ్బ, కొట్టటం, చంపటం, గణించటం

**ఆహననం** : ఆహతి, దండం, కఱ్ఱ

**ఆహవం** : యజ్ఞం, యుద్ధం

**ఆహవనం** : యజ్ఞం, హోమం

**ఆహవనీయం** : హోమంచేయదగినది, హోత్రాగ్నులలో ఒక అగ్ని

**ఆహా** : ఆశ్చర్య సూచకం

**ఆహారం** : భోజనం, తీసుకురావడం

**ఆహార నాళిక** : నోటి తర్వాత జీర్ణాశయానికి ఉండే గొట్టం

**ఆహార్యం** : తినదగినది, తేదగినది, పాత్రకు తగిన వేషధారణ

**ఆహావం** : యుద్ధం, పిలుపు, పశువులు నీళ్లు తాగటానికి మూతి దగ్గర ఏర్పరచిన తొట్టి

**ఆహితాగ్ని** : ఇంటిలో ఎల్లప్పుడు అగ్ని హోత్రాన్ని ఆధాన విధి పూర్వకంగా స్థాపించుకొని వుండేవాడు

**ఆహుతి** : ఆహ్వానం, పిలుపు, హవిస్సును మంత్రసహితంగా వ్రేల్చడం

**ఆహూతి** : హవిస్సును మంత్ర పూర్వకంగా అగ్నిలో వ్రేల్చడం

**ఆహ్లాదం** : సంతోషం, ఆనందం

**ఆహ్లాదనం** : ఆనందం కలిగించేది, సంతోష పెట్టడం

**ఆహ్వానం** : పిలుపు, పిలవడానికి ఉపయోగించే పత్రం

**ఆహ్వానించు** : పిలుచు

**ఆహ్వారకుడు** : కుటిలుడు

## ఇ

**ఇంకను** : ఇకమీద

**ఇంకు** : నేల మొ.వాటిలో ఇగురు, ఎండు, నశించు

**ఇంకువ** : స్థానం, ఇక్కువ

**ఇంగం** : తిరిగేది వి.చలనం, అభిప్రాయం, ఆశ్చర్యం

**ఇంగలం** : నిప్పు, అగ్ని

**ఇంగాలం**: అంగారం, బొగ్గు

**ఇంగితం** : హృదయంలోని భావం, హృదయ భావాన్ని తెలిపే చేష్ట
**ఇంగితజ్ఞుడు** : ఇతరుల అభిప్రాయాన్ని గ్రహించేవాడు
**ఇంగిలం** : నిప్పు, అగ్ని
**ఇంగిలీకం** : ఒకానొక ఎర్ర ఖనిజం
**ఇంగువ** : రామఠం, కూరలు మొ.వాటిలో ఉపయోగించే ఒకనొక చెట్టు జిగురు
**ఇంచిమంచి** : చిరుతిండి
**ఇంచు** : చెరకు, ప్రేమ క్రి.ఇష్టమగు, సంతోషించు, మించు, కోరు
**ఇంచుక** : కొంచెం
**ఇంచుటలుక** : ప్రణయకోపం, పొలయలుక
**ఇంచుపడతి** : ప్రియురాలు, ప్రేయసి
**ఇంచుబోడి** : చెరకువలె మనోహరమైన స్త్రీ,
**ఇంచుమించు** : రమారమి
**ఇంచువింటిచెంచు** : మన్మథుడు
**ఇంటికాపు** : గృహస్థుడు, ఇంటి పెద్ద
**ఇంటిపట్టు** : ఇంటి ప్రదేశం
**ఇంటిపాప** : వెలకు కొన్న దాసి
**ఇంటిపెద్ద** : గృహయజమాని
**ఇంటిపేరు** : వంశనామం
**ఇంటిల్లిపాది** : ఇంటిలో ఉన్న వారందరు
**ఇంటివేల్పు** : కులదైవం, గృహ దేవత
**ఇంట్రపడు** : సంకటపడు, కదలే అవకాశం లేకుండా ఉండు
**ఇంతనాడు** : చిన్నవాడు
**ఇంతి** : స్త్రీ, భార్య
**ఇంది** : లక్ష్మి
**ఇందిర** : లక్ష్మి
**ఇందీవరం** : నల్లకలువ
**ఇందు** : తిన్న పదార్థాల లోపల ఇముడు, అణగివుండు
**ఇందుకం** : అశ్మంతకం, ఒకానొక చెట్టు
**ఇందుకళిక** : చంద్రకళ, మొగలి
**ఇందుకాంత** : రాత్రి, మొగలి
**ఇందుగుచెట్టు** : ఇండుప చెట్టు, చిల్లి చెట్టు
**ఇందుడు** : చంద్రుడు
**ఇందుప్పు** : సైంధవలవణం
**ఇందుభం** : కర్కాటకరాశి, మృగశిరా నక్షత్రం
**ఇందుమతి** : పున్నమి, అజమహారాజు భార్య
**ఇందువారం** : సోమవారం
**ఇందువు** : చిల్ల చెట్టు, ఇండుప చెట్టు
**ఇందుశేఖరుడు** : శివుడు
**ఇందూరం** : ఎలుక
**ఇంద్రకం** : సభాగృహం
**ఇంద్రగోపం** : ఆరుద్రపురుగు
**ఇంద్రచాపం** : ఇంద్ర ధనుస్సు
**ఇంద్రజాలం** : కనుకట్టు విద్య, గారడి
**ఇంద్రజాలికుడు** : ఇంద్రజాలం చేసే వాడు, గారడివాడు
**ఇంద్రజి** : ఇంద్రజిత్తు, రావణుని కొడుకైన మేఘనాథుడు
**ఇంద్రధనుస్సు** : హరివిల్లు, ఇంద్రచాపం, ఆకాశంలో ఏర్పడే ఏడు రంగుల విల్లు
**ఇంద్రధ్వజం** : భాద్రపద శుక్ల ద్వాదశి నాడు తన రాజ్యంలో పంటల్ని వృద్ధి చేయటానికి తగిన వాన కురవటానికి రాజులు ఎత్తే ధ్వజం
**ఇంద్రనీలం** : నీలమణి

**ఇంద్రలోహకం** : వెండి, రజతం

**ఇంద్రసభ** : దేవసభ, సుధర్మ

**ఇంద్రాణి** : శచీదేవి, పెద్దఏలకి, దుర్గాభేదం

**ఇంద్రాయుధం** : వజ్రాయుధం, ఇంద్ర ధనుస్సు

**ఇంద్రారి** : ఇంద్రుని శత్రువు, రాక్షసుడు

**ఇంద్రియం** : కర్మేంద్రియ జ్ఞానేంద్రియాలలో కన్ను మొ. రేతస్సు, అయిదు

**ఇంధనం** : వెలిగించేది, వెలిగించటం, వంటకట్టె, గ్యాస్ కిరసనాయిలు మొ.

**ఇంట్రం** : సమర్థం

**ఇంపు** : తీపి, సంతోషం, అందం

**ఇంపెసలారు** : శోభిల్లు, ప్రకాశించు

**ఇంపొదవు** : శోభిల్లు, ఇంపగు, అందం

**ఇక** : ఈపై, దీని తరువాత

**ఇకమీద** : దీని తరువాత

**ఇక్క** : స్థానం, సంకేతస్థలం, ఇల్లు, ఉనికి

**ఇక్కం** : ఇరుకు, సంకటం

**ఇక్కట్టు** : ఆపద, ఇబ్బంది, ఇరుకైనది

**ఇక్కపాటు** : ఆపద

**ఇక్కు** : నడుము, మధ్యం

**ఇక్కువ** : ఉనికి, ఉండటం

**ఇక్షుదండం** : చెరుకుగడ

**ఇక్షుధన్వుడు** : చెరుకు విల్లుగా గలవాడు, మన్మథుడు

**ఇక్షువు** : చెరకు

**ఇక్షుశరాసనడు** : చెరకువింటివాడు, మన్మథుడు

**ఇక్షూదం** : చెరకు పానకం గల సముద్రం

**ఇగం** : చల్లదనం

**ఇగిరించు** : పోగొట్టు, నశింపజేయు

**ఇగిరిపోవు** : ఇంకిపోవు, పొడారిపోవు

**ఇగిలించు** : పళ్లుబయట పెట్టు, నవ్వు

**ఇగిలింత** : ఇగిలించటం, పళ్లు బయటపెట్టి నవ్వటం

**ఇగురు** : చిగురు, లేతఆకు, పల్లవం, నీరు ఇగిరేటట్లు వండినకూర

**ఇగురుబోడి** : చిగురువంటి శరీరంగల స్త్రీ

**ఇగురొత్తు** : చిగురు తొడుగు, ప్రేమ మొలకెత్తు

**ఇగుర్చు** : ఇగిరిపోయేటట్లు చేయు, చిగురు తొడుగు

**ఇగ్గు** : వెనుకకు ఒరుగు, లాగు

**ఇచికిలం** : బురద

**ఇచ్ఛ** : కోరిక

**ఇచ్చకం** : ముఖ ప్రీతి

**ఇచ్చగింత** : ఇచ్చగోలు, అంగీకారం

**ఇచ్చగొండి** : ఇచ్చకాలాడే వాడు

**ఇచ్ఛమానికం** : చింతామణి, కోరికలు తీర్చే దేవమణి

**ఇచ్ఛించు** : ఇచ్చగించు, ఇష్టపడు

**ఇచ్చిపుచ్చుకోలు** : ఇచ్చిపుచ్చుకోవటం, సంబంధాలు చేసుకోవటం

**ఇచ్చు** : ఆధీనంచేయు, దానంచేయు, ధ్వని చేయు

**ఇచ్చుకథ** : విచ్చుకత, పొడుపు కథ

**ఇచ్ఛయించు** : కోరు

**ఇజారాదారు** : కౌలుదారు, భూమిని కౌలుకు తీసుకొని సాగుచేసే వాడు

**ఇజ్య** : యజ్ఞం, దానం, పూజ, తార్పుడుకత్తె

**ఇజ్యం** : పుష్యమీ నక్షత్రం

**ఇజ్యుడు** : పూజ్యుడు, బృహస్పతి, గురువు, పరమేశ్వరుడు
**ఇటిక** : మట్టితో దీర్ఘఘనాకారంగా చేసి కాల్చి గృహాది నిర్మాణాల్లోవాడే సాధనం
**ఇటు** : ఈవైపు
**ఇడు** : ఉంచు, పెట్టు, మూయు, తాల్చు, నాటు, విడుచు
**ఇడుగడ** : కష్టం, బాధ, అవమానం
**ఇడుమ** : కష్టం, క్లేశం
**ఇడ్డెన** : వాసెనకుడుం, మినపపిండి, వరినూక మొ.కలిపిచేసే ఒక భక్ష్యం
**ఇడ్లీ** : ఇడ్డెన
**ఇత**:పరం : ఇంతకంటె పైన
**ఇతరం** : అన్యం, వేరైనది, నీచమైనది
**ఇతరేతరం** : అన్యోన్యం, ఒకటికొకటి
**ఇతివృత్తం** : చరితం, కథ
**ఇతిహాసం** : పూర్వ చరిత్ర
**ఇత్కిల** : గోరోజనం
**ఇనాం** : బహుమతి
**ఇనుమడించు** : రెట్టింపగు
**ఇనుము** : ఒకలోహం
**ఇన్నూరు**: రెండు వందలు
**ఇబ్బడి** : రెండింతలు
**ఇబ్బడిముబ్బడి** : రెండు మూడింతలు
**ఇబ్బంది** : కష్టం, వారింపలేనిబాధ, మూర్ఖుడు
**ఇముడు** : అణగు, ఇందు,అంతర్భూతమగు
**ఇమ్మడి** : రెండింతలు
**ఇమ్ము** : ఇంపు, అందం, సుకం
**ఇయ్యకొను** : అంగీకరించు, సమ్మతించు
**ఇర** : భూమి, మద్యం, వాక్కు
**ఇరకటం** : ఇరుకటం
**ఇరవు** : స్థానం, ఇల్లు, స్థిరం
**ఇరుకు** : ఇముడ్చు, ఇముడు
**ఇరుకునపడు** : సంకటపడు, చిక్కుపడు
**ఇరుగడ** : రెండు పక్కలు
**ఇరుగుపొరుగు** : ఇంటి చుట్టుపక్కలవారు
**ఇరుప్రక్క** : రెండు పక్కల
**ఇరుము** : మూల, మరుగుచోట
**ఇరుసు** : రెండు కుంచాల పరిమితిగల కాలువ, అరడూము
**ఇర్రి** : మగజింక, హరిణం
**ఇర్రింకులు** : మిక్కిలి ఇంకడం
**ఇల** : భూమి
**ఇలకరచు** : ఈలకరచు, పైపళ్ళు కింద పళ్ళతో నొక్కు
**ఇలకోడి** : ఈలపురుగు, చిమ్మెలు
**ఇలటం** : ఇల్లరికం, అల్లుడు తన భార్యతో అత్తవారింట కాపురం ఉండటం
**ఇలవేల్పు** : వంశదేవత, ఇంటి దేవత
**ఇలాక** : అనుబంధం, సంబంధం
**ఇలాధరం** : పర్వతం
**ఇలాయి** : చుట్టు వత్తులు వేసే దివిటీ
**ఇలారం** : ఒకచోట నుండి మరో చోటికి తీసుకుపో దగిన గుడిసె
**ఇలి** : ఎంగిలి మెతుకు
**ఇలిక** : భూమి
**ఇలు** : గృహం, వాసస్థానం
**ఇలుగు** : చచ్చు
**ఇలువరుస** : ఇళ్ళవరస
**ఇలువిందు** : అతిథి

**ఇల్కరచు** : పైపళ్ళను కింది పళ్ళతో నొక్కు

**ఇల్లటం** : ఇల్లరికం, అల్లుడు భార్యతో అత్తింటికాపురం ఉండటం

**ఇల్లడ** : న్యాసం, అడిగినప్పుడు తిరిగి ఇచ్చేటట్లు దాచిన ధనం మొ.వి

**ఇల్లడపెట్టు** : న్యాసంగా ఉంచు, జాగ్రత్తగా కాపాడి తిరిగి ఇచ్చేటట్లు దాచు

**ఇల్లరి** : ఇంటిపన్ను

**ఇల్లరికం** : అల్లుడు తన భార్యతో అత్తింట కాపురం చేయటం

**ఇల్లరుకాడు** : ఇల్లరికపుటల్లుడు, అత్తవారింట కాపురం ఉండే అల్లుడు

**ఇల్లాపె** : గృహిణి

**ఇల్లాలు** : గృహిణి

**ఇల్లి** : ఉపవాసం

**ఇల్లు** : గృహం, చదరంగపుగడి, రాణి

**ఇల్లుటాలు** : ఇల్లాలు, గృహిణి

**ఇవం** : మంచు, చల్లదనం, విణ. చల్లనిది

**ఇవక** : చల్లదనం, శీతలం

**ఇవతల** : ఈవైపు

**ఇవతాళింపు** : చల్లదనం

**ఇవముగొను** : తడియు, శీతబాధ పొందు

**ఇవురు** : చిగురు, లేత ఆకు

**ఇషం** : అశ్వయుజమాసం, ఇనుము

**ఇషణం** : కోరిక, కౌతుకం

**ఇషుధి** : తూణీరం, అమ్ములపొది

**ఇషువు** : బాణం, అయిదు, వృత్తక్షేత్రంలో జీవమధ్యావధి, పరిధి వరకు గీచిన సరళరేఖ

**ఇష్టం** : కోరిక, ఉపనయనాది సంస్కారం, ఇటుక

**ఇష్టక** : ఇటిక

**ఇష్టదేవత** : ప్రియదేవత

**ఇష్టదైవం** : ప్రియదైవం

**ఇష్టపడు** : ఆసక్తి కలిగివుండు

**ఇష్టసఖుడు** : ప్రియమిత్రుడు, నెచ్చెలి

**ఇష్టాగోష్ఠి** : సరస సంభాషణ

**ఇష్టి** : కోరిక, యాగం, యజ్వ

**ఇష్టించు** : ఇష్టపడు

**ఇష్మం** : వసంతరుతువు

**ఇష్మడు** : మన్మథుడు

**ఇష్వుడు** : ఉపదేశం కోసం చేరదగినవాడు, ఆచార్యుడు

**ఇసడిలు** : విసుగుకొను

**ఇసిరింత** : చలనం

**ఇసుక** : సికత, నాలుక

**ఇసుకదొందు** : ఒకరకం దొందుచేప

**ఇసుమంత** : కొంచెం

**ఇసుము** : ఇసుక

**ఇసుళ్ళు** : రెక్కల పురుగులు

**ఇస్తువు** : సొత్తు, ఆస్తి

**ఇస్త్రీ** : ఉతికిన బట్టలను ఇస్త్రీ పెట్టెతో సాపుచేసి మడతపెట్టడం

**ఇహం** : ఈలోకం

## ఈ

**ఈంద్ర** : ఈడిగ

**ఈంద్రించు** : పీడించు, నలుగుడుపెట్టు

**ఈకు** : ఎండు, నశించు

**ఈక్షణం** : చూడటం, కన్ను

**ఈక్షణికుడు** : సాముద్రికుడు, హస్తరేఖలు చూచి శుభాశుభాలు చెప్పేవాడు

**ఈక్షించు** : చూచు

**ఈక్షిక** : కన్ను, చూపు

**ఈగ** : మక్షిక

**ఈగడ** : జాడ

**ఈగపులి** : సాలెపురుగు

**ఈగిమ్రాను** : కల్పవృక్షం

**ఈగు** : దాగు, లాగు, పోగొట్టు, తొలగించు

**ఈచ** : వ్యర్థపదం, ఊచ, నిష్ఫలం, వ్యర్థం

**ఈచబోవు** : ఎండిపోవు, నిస్సత్త్వమగు, నిష్ఫలమగు

**ఈచు** : ఎండు, వట్టిపోవు

**ఈటారు** : ఎండు, తడిలేనిదగు

**ఈటార్చు** : తడిపోజేయు, ఆరబెట్టు

**ఈటు** : వ్యర్థం, శూన్యం

**ఈటె** : కుంతం, ఒకానొక ఆయుధం

**ఈడ** : పావురం, ఎర్రకిత్తలి చెట్టు

**ఈడబడు** : వెనుకబడు, పాతబడు

**ఈడానుడు** : స్తుతించేవాడు

**ఈడిక** : గడ్డి మొ.వానిని తెచ్చే బండిపరం వంటి సాధనం

**ఈడిగ** : ఈండ్రజాతి, కల్లుతీసేజాతి

**ఈడిగి** : ఈండ్రజాతి

**ఈడు** : సామ్యం, ఉద్ది

**ఈడుచు** : లాగు

**ఈడుజోడు** : సమానం, సాటి

**ఈడుపడు** : సమానమగు, ఈడువచ్చు

**ఈడుపు** : లాగటం, ఈడ్చటం, ఆలస్యం

**ఈడువచ్చు** : సాటిఅగు, సమానమగు, వయసువచ్చు

**ఈడేరు** : నెరవేరు, యవ్వనం వచ్చు, పెరుగు, పూర్తిఅగు

**ఈడ్గి** : ఈండ్రజాతి, కల్లుతీసేజాతి

**ఈడ్చు** : లాగు

**ఈడ్పు** : లాగటం, ఆలస్యం

**ఈతకొట్టు** : ఈదు

**ఈతి** : అతివృష్టి మొ.దేశోపద్రవం, కొల్ల మొ.

**ఈదతూపు** : వాయువ్యాస్త్రం

**ఈదర** : చలిగాలి

**ఈదు** : ఈతకొట్టు, ఈదులాడు

**ఈన** : ఆకులసరం

**ఈనాడు** : ఈరోజు

**ఈనెగాజులు** : బాలికల ఒకఆట

**ఈప్రక్క** : ఈవైపు

**ఈప్రొద్దు** : ఈరోజు

**ఈప్స** : ఇచ్ఛ, కోరిక

**ఈబరి** : అప్రయోజకుడు

**ఈమిరి** : తడి, ఆర్ద్రత్వం

**ఈము** : మంచు, చల్లదనం, చల్లనిది

**ఈయకోలు** : అంగీకారం, అనుమతి

**ఈరం** : పొద, కుంజం

**ఈరస** : ఈర్ష్య, ఓర్వలేనితనం, పగ, కోపం

**ఈరసం** : ఈర్ష్య, ఓర్వలేనితనం, పగ, ద్వేషం, కోపం

**ఈరిక** : అంకురం, మొలక

**ఈరిణం** : చవుడునేల

**ఈరు** : పేనుపిల్ల

**ఈరుపెన** : ఈలదువ్వెన, ఒకరకం కర్ర దువ్వెన

**ఈరెండ** : లేత ఎండ, కొంచెం ఎండ

**ఈరేడు** : పద్నాలుగు

**ఈరోజు** : ఈదినం

**ఈర్పెన** : ఈళ్ళను దువ్వే దువ్వెన
**ఈర్ష్య** : అసూయ, పగ, ద్వేషం
**ఈల** : నోటితో చేసే ధ్వని, ఈలవేసే సాధనం
**ఈలకూతలు** : బాలక్రీడా విశేషం,ఒకరకం ఆట
**ఈలకోడి** : కీచురాయి, ఇలకోడి, చిమ్మట
**ఈలపురుగు** : ఇలకోడి, చిమ్మట, ఈలవలె ధ్వని చేసే పురుగు
**ఈలిక** : చిన్నకత్తి, దుడ్డుకర్ర
**ఈలువు** : కులాచారం, సత్ప్రవర్తన, పాతివ్రత్యం
**ఈవ** : మక్షిక
**ఈవల** : ఈవైపు
**ఈవిమ్రాను** : కల్పవృక్షం
**ఈవులమ్రాను** : కల్పవృక్షం
**ఈవైపు** : ఈపక్క
**ఈశానం** : పదకొండు, ఆర్ద్రానక్షత్రం, కాంతి, ఈశ్వరుని అయిదు ముఖాల్లో ఒకటి
**ఈశాన్యం** : తూర్పు ఉత్తరాల మధ్యమూల
**ఈశి** : పార్వతి
**ఈష** : నాగలికొర్రు, బండినొగ, నూట ఎనిమిది అంగుళాల ప్రమాణం
**ఈషిక** : ఏనుగుకనుగుడ్డు, బొమ్మవేసే కుంచె, ఒకరకం బాణం
**ఈషిరం** : అగ్ని, అంగారం
**ఈసడం** : నింద, తిట్టు
**ఈసడింపు** : నిరోధం, నిరసన
**ఈసు** : అసూయ, అసహనం, కోపం
**ఈసుళ్ళు** : రెక్కచెదలు
**ఈహాగృహం** : దశరూపకాల్లో ఒకటి, తోడేలు, కృత్రిమమైన లేడి

## ఉ

**ఉంకించు** : యత్నించు, పూను
**ఉంకువ** : కన్యాశుల్కం
**ఉంగరం** : అంగుళాయం
**ఉంగరపువ్రేలు** : అనామిక, చిటికిన వేలికి పక్కవేలు
**ఉంచు** : ఉండేట్లుచేయు, నివసింపజేయు, అమరుచు, పెట్టు
**ఉంఛవృత్తి** : రాలిన గింజలేరుకొని బతకటం
**ఉండ** : గుళిక, గుండ్రంగా చేయబడిన వస్తువు
**ఉండ్రం** : మోదకం, వరిపిండిని ఉడికించి చేసే భక్ష్యం
**ఉక్కళం** : కోపురం, సేనలు ఉంచబడిన కావలి
**ఉక్కస** : దగ్గు, శ్వాస పీల్చేటపుడు కలిగే ఇబ్బంది
**ఉక్కివం** : మోసం
**ఉక్కిస** : దగ్గు, శ్వాస పీల్చేటపుడు కలిగే ఇబ్బంది
**ఉక్కు** : ఉడుకు, గాలి లేక బాధపడు
**ఉక్కెర** : బెల్లం, పిండికలిపి చేసిన భక్ష్యం
**ఉక్థం** : సామవేదం, స్తోత్రం, ప్రాణం
**ఉక్షం** : ఎద్దు, ఒకరకం ఔషధి
**ఉక్షధ్వజుడు** : శంకరుడు, ఎద్దును జెండా గుర్తుగా గలవాడు
**ఉగాది** : చాంద్రమానంలో సంవత్సరాది, చైత్రమాసం మొదటిరోజు

**ఉగ్గడించు** : ప్రకటించు, తెలుపు, ఉచ్ఛరించు, ప్రశంసించు, మోగు
**ఉగ్గు గిన్నె** : పిల్లకు ఉగ్గు పెట్టే చిన్నగిన్నె
**ఉగ్మలి** : స్త్రీ
**ఉగ్రం** : క్రూరమైనది, భయంకరమైనది
**ఉగ్రాక్షుడు** : శివుడు, ఉగ్రమైన కళ్ళుగలవాడు
**ఉగ్రాణం** : సామానులు ఉంచేకొట్టు
**ఉచితం** : తగినది,అమూల్యం, వెలకట్టలేనిది
**ఉచ్చం** : ఉన్నతం, మిక్కుటం
**ఉచ్చబుడ్డ** : మూత్రకోశం, ప్రసవకాలంలో బిడ్డతో వచ్చే నీటితిత్తి
**ఉచ్చారణం** : పలకటం
**ఉచ్చు** : పైకివచ్చు, చీలు
**ఉచ్చైశ్శ్రవం** : ఇంద్రుడిగుర్రం
**ఉచ్చస్థితి** : ఉన్నతస్థితి
**ఉచ్ఛిష్టం** : తినగామిగిలినది, పాతబడ్డది
**ఉచ్ఛ్రాయం** : ఎత్తు, గొప్పతనం, అతిశయం
**ఉచ్ఛ్వాసం** : గాలి పీల్చడం
**ఉజ్జృంభం** : ఆవులింత
**ఉజ్జ** : ఊహ, ఉత్ప్రేక్ష
**ఉజ్జగించు** : విడుచు, పోగొట్టు, నిరసించు
**ఉజ్జగింపు** : విసర్జనం, విడుపు
**ఉజ్జనం** : విడవటం, విడుపు
**ఉజ్జాయించు** : ఊహించు
**ఉజ్జాయింపు** : ఊహ, అంచనా
**ఉజ్జీవనం** : బతకటం, బతికించటం
**ఉజ్జ్వలం** : ప్రకాశించేది, విరిసేది
**ఉటంకం** : సంగ్రహం
**ఉటంకి** : నీచుడు
**ఉటజం** : పర్ణశాల, ఆకుటిల్లు
**ఉట్టంకించు** : స్తుతించు, పొగడు
**ఉట్టి** : కుండలు మొ.వేలాడగట్టడానికి అల్లిన చిక్కం
**ఉట్లపండుగ** : శ్రీకృష్ణ జన్మాష్టమి, ఉట్లుకట్టి ఆడే పండగ
**ఉడకబెట్టు** : ఉడికేటట్లు చేయు
**ఉడాయించు** : పారిపోవు
**ఉడికించు** : ఉడకబెట్టు, ఉడికేటట్లుచేయు
**ఉడిగం** : సేవ, పరిచర్య, అణకువ, పరిచారకుడు, సేవకుడు
**ఉడిదలం** : నివాస స్థానం, కాణాచి
**ఉడుకు** : కాగు, పక్వమగు, తాపం పొందు, కోపించు, వేడి, విచారం
**ఉడుకుబోతు** : ఉడుక్కొనే స్వభావం కలవాడు
**ఉడుగర** : కానుక, బహుమానం
**ఉడుత** : వీపున మూడు చారలుండే జంతువు, చిక్రోడం
**ఉడుపం** : తెప్ప, పుట్టి
**ఉడుపతి** : చంద్రుడు, వరుణుడు
**ఉడుపు** : వస్త్రం, ఆపు, వదలు
**ఉడుమండలం** : నక్షత్ర మండలం
**ఉడుము** : బల్లి ఆకారంలో బల్లికంటె పెద్దదిగా ఉండే జంతువు
**ఉడువు** : నక్షత్రం
**ఉడ్డ** : నాలుగు, నాలుగు వస్తువులరాశి
**ఉడ్డగుడుచు** : బాధపడు
**ఉడ్డబుడగలు** : ఆభరణ విశేషం
**ఉడ్డాడించు** : కలిగించు, అటు ఇటు కదిలించు, బాధించు

**ఉడ్డాడు** : కలగు, చీకాకుపడు
**ఉడ్డీనం** : పైకెగరటం, పైకిఎగిరినది
**ఉతుకు** : బట్టల మురికి పోగొట్టు
**ఉత్కంఠ** : ఇష్టమైన వస్తువులకోసం వేగిరపాటు, చింత, విరహాదులవల్ల విచారం
**ఉత్కటం** : పెద్దది, ఉగ్రం, మదపుటేనుగు
**ఉత్కరం** : సమూహం, రాణి
**ఉత్కలిక** : ఉత్కంఠ, తహతహ, మొగ్గ, కామాదులవల్ల కలిగే స్మరణం
**ఉత్కళిక** : ఉత్కంఠ, తహతహ, మొగ్గ, కామాదులవల్ల కలిగే స్మరణం
**ఉత్కూటం** : గొడుగు
**ఉత్కోచం** : లంచం
**ఉత్కృష్టం** : పైకిలాగబడినది, శ్రేష్ఠం, అధికం
**ఉత్క్రోశం** : మొరపెట్టడం, చాటటం, ఒకరకం పిట్ట
**ఉత్త** : వట్టిది, రక్తం
**ఉత్తం** : ఉన్నది, తడిసినది
**ఉత్తండం** : స్త్రీల కంఠభూషణం
**ఉత్తంసం** : సిగబంతి, కర్ణాభరణం
**ఉత్తమం** : శ్రేష్ఠమైనది, ముఖ్యమైనది
**ఉత్తమాంగం** : శిరస్సు
**ఉత్తర** : ఉత్తరపుదిక్కు, ఉత్తరఫల్గునీ నక్షత్రం
**ఉత్తరం** : ఉత్తరపుదిక్కు, సమాధానం, తరువాతది, భవిష్యత్కాలం
**ఉత్తరకాలం** : తరువాతకాలం, భవిష్యత్కాలం
**ఉత్తరక్రియ** : అపరకర్మ, తరువాత చేయదగిన పని
**ఉత్తరంగం** : ద్వారంమీది కమ్మి
**ఉత్తరధ్రువం** : భూమికి ఉత్తరధ్రువం
**ఉత్తరపటం** : ఉత్తరీయం, పక్కవేసే వస్త్రం
**ఉత్తరపశ్చిమ** : వాయవ్య మూలనున్నది
**ఉత్తరపూర్వ** : ఈశాన్యమూల
**ఉత్తరఫల్గుని** : ఇరవై ఏడు నక్షత్రాల్లో పన్నెండోది
**ఉత్తరభద్రపద** : ఇరవై ఆరవనక్షత్రం, ఉత్తరాభాద్ర
**ఉత్తరవాసం** : ఉత్తరీయం, పైబట్ట
**ఉత్తరాపర** : వాయవ్యదిక్కు
**ఉత్తరాయణం** : మకర సంక్రాంతి మొదలు కర్కాటక సంక్రాంతి వరకుగల ఆరునెలలకాలం
**ఉత్తరాషాఢ** : ఇరవైయేడు నక్షత్రాల్లో ఇరవై ఒకటోనక్షత్రం
**ఉత్తరీయం** : పైబట్ట
**ఉత్తరువు** : అనుజ్ఞ, సెలవు
**ఉత్తరేను** : ఒకరకం మొక్క
**ఉత్తలం** : కలక, కాలుష్యం, సంక్షోభం, తత్తరపాటు, భయం
**ఉత్తాలం** : గొప్పది, భయంకరమైనది
**ఉత్తి** : ప్రతినిధి, ప్రతిహస్తకుడు
**ఉత్థనం** : సైన్యం, అనీకిని
**ఉత్థానం** : లేవటం, నిలబడటం, పుట్టుక
**ఉత్పతనం** : ఎగరటం, పుట్టుక, మీదికి పోవటం
**ఉత్పత్తి** : పుట్టుక, పైకిపోవటం, ఉత్పత్తి స్థానం
**ఉత్పాతం** : పైకిపోవటం, ఉపద్రవం
**ఉత్పాదం** : పుట్టుక, పైకెత్తిన పాదాలు కలది
**ఉత్పాదకం** : పుట్టించేది, శరభం

**ఉత్పిబం** : చాతకపక్షి, వాన నెచ్చెలి

**ఉత్ప్రాసం** : ఉపహాసం, ఎత్తిపొడుపుమాట

**ఉత్ప్రేక్ష** : ఊహ, అనవధానత, ఒక అర్థాలంకారం

**ఉత్సం** : ఊట, ఊటగలచోటు

**ఉత్సంగం** : ఒడి, తొడ, ఆలింగనం

**ఉత్సంగుడు** : సంగం వీడినవాడు, సన్యాసి

**ఉత్సర్గం** : విడవటం, ఈవి, గుదస్థానం

**ఉత్సవం** : ఆనందంకలిగించే కార్యం, కోరికలు పుట్టడం, గర్వం

**ఉత్సాదించు** : పైకెత్తు, పెల్లగించు, నశింపజేయు

**ఉత్సారకుడు** : తొలగించేవాడు, ద్వారపాలకుడు

**ఉత్సాహం** : ప్రయత్నం, పూనిక, అభిలాష, ఒకానొకవృత్తం

**ఉత్సుకం** : తహతహ, తమకం

**ఉత్సేకం** : చల్లటం, అతిశయం, కావరం

**ఉదంకం** : తోలుతిత్తి, సిద్దె

**ఉదంచనం** : ఎగజిమ్మేసాధనం, ఎగజిమ్మటం

**ఉదంచితం** : పూజింపబడినది, పైకి విసరబడినది

**ఉదంతుడు** : వర్తకుడు, సజ్జనుడు

**ఉదకం** : జలం, నీరు

**ఉదకదానం** : ఉదకక్రియ, పితరులకుచేసే తర్పణం

**ఉదక్య** : రజస్వల, ముట్టుత

**ఉదగయనం** : ఉత్తరాయణం

**ఉదజం** : తోలటం

**ఉదజని** : ఒకానొకవాయువు, హైడ్రోజన్

**ఉదధి** : సముద్రం, నాలుగు

**ఉదపానం** : నూలు

**ఉదయం** : ఉదయించటం, పుట్టటం, వడ్డి

**ఉదయరాగం** : ఉదయకాలంలోని ఎరుపు, ఒకరకం వస్త్రం

**ఉదయాచలం** : తూర్పుకొండ, పొడుపుకొండ

**ఉదయించు** : పుట్టు, పొడుచు

**ఉదరం** : పొట్ట, మధ్యభాగం, యుద్ధం

**ఉదరవ్యాధి** : ఆమశూలం, వాగడుపు, పొట్టలో కలిగేనొప్పి

**ఉదరి** : పెద్దపొట్టగలవాడు

**ఉదరిణి** : చూలాలు, గర్భిణి

**ఉదరిలుడు** : పెద్దపొట్టగలవాడు

**ఉదరు** : కంపించు

**ఉదర్కం** : రాగలఫలం, ఉత్తరకాలం

**ఉదలు** : విడుచు, వదలు

**ఉదవాహం** : నీటినిమోసేది, మబ్బు

**ఉదస్వంతం** : సముద్రం

**ఉదస్వంతుడు** : సముద్రుడు

**ఉదాత్తం** : స్వరభేదం, పెద్దమద్దెల, అర్థాలంకారభేదం

**ఉదాత్తుడు** : గొప్పవాడు, ఒప్పిదంగలవాడు

**ఉదానం** : కంఠవాయువు, బొడ్డు, సర్పవిశేషం

**ఉదారం** : ధాన్యవిశేషం, ఊదరలు

**ఉదావర్తం** : మలమూత్ర నిరోధంవల్ల కలిగే ఒక రోగం

**ఉదాసం** : ఎగజిమ్మటం, ఉపేక్షించటం

**ఉదాసీనం** : ఉపేక్ష

**ఉదాసీనత్వం** : ఉపేక్షాభావం

**ఉదాహరం** : కథనం, వృత్తాంతం, దృష్టాంతం
**ఉదాహరణం** : కథనం, వృత్తాంతం, దృష్టాంతం, తార్కాణ
**ఉదాహోరం** : కథనం, వృత్తాంతం, దృష్టాంతం
**ఉదాహృతి** : ఉదాహరణం
**ఉదిరిపడు** : తుళ్ళిపడు, ఉలికిపడు
**ఉదిలకొను** : చలించు, వణకు, త్వరపడు, కులుకు, మురియు, పరితపించు
**ఉదీచి** : ఉత్తరపుదిక్కు
**ఉదీరణం** : ఉచ్చారణం, విసరివేయటం
**ఉదీర్ణం** : గొప్పది, పుట్టినది, గర్వించినది
**ఉదుంబరం** : మేడి, గడప, రక్తంలో ఉండే కుష్ఠక్రిమి
**ఉదుకు** : మురికి పోగొట్టటానికి బట్టల్ని రాయిమీద కొట్టు
**ఉదుటు** : ఉద్ధతి, గర్వం, విలాసం, గర్వించినది
**ఉదురు** : ఉద్ధతి, విలాసం, గర్వించినది
**ఉదూఢ** : పెళ్ళి అయినది, స్థూలం, వహింపబడినది
**ఉద్గమం** : పైకిపోవటం, పుట్టుక, ఉన్నతి, నిక్కటం
**ఉద్గాత** : యజ్ఞంలో సామవేదతంత్రం నడిపేవాడు
**ఉద్గారం** : కక్కటం, కారటం
**ఉద్గాహం** : మోకు
**ఉద్గ్రాహం** : పైకెత్తి పట్టుకోవటం
**ఉద్గ్రీవుడు** : మెడపైకెత్తినవాడు, గర్వంకలవాడు
**ఉద్ఘట్టం** : ఒరపిడి
**ఉద్ఘసం** : మాంసం
**ఉద్ఘాటం** : సరుకులపై పన్ను వసూలు చేసేచోటు, ఘాటి
**ఉద్ఘాటనం** : తాళంచెవి
**ఉద్ఘాతం** : దెబ్బ, కొట్టడం, ఇనుపగుదియ, స్ఖలనం
**ఉద్ఘోషం** : గట్టిగా మాటలాడటం, చాటటం, పుకారు, మొర
**ఉద్దం** : పాదరక్ష, చెప్పు
**ఉద్దంశం** : నల్లి, పేను, దోమ
**ఉద్దర** : తాకట్టు
**ఉద్దరువు** : తాకట్టు
**ఉద్దవడి** : అత్యంతం, మిక్కిలి
**ఉద్దాలు** : చెప్పులు
**ఉద్ది** : సమానం, సాటి, జత, చెలిమి, బాలక్రీడా విశేషం
**ఉద్దికాడు** : జతకాడు
**ఉద్దించు** : ప్రకాశించు, యోగించు
**ఉద్దినం** : మధ్యాహ్నం, దినయౌవనం
**ఉద్దీపించు** : ప్రకాశించు, వెలిగించు
**ఉద్దులు** : మినువులు
**ఉద్దేశం** : అభిప్రాయం, లక్ష్యం, ఎత్తయిన ప్రదేశం
**ఉద్ధతి** : గర్వం, పైకెగరటం
**ఉద్ధతుడు** : రాజు వద్ద ఉండే మల్లుడు
**ఉద్ధరణం** : ముల్లు మొ.వెలికితీయటం, విప్పటం, రక్షించటం, మోక్షం
**ఉద్ధరించు** : పెల్లగించు, రక్షించు
**ఉద్ధర్షం** : సంతోషం, ప్రోత్సాహం
**ఉద్ధానం** : కక్కబడింది, లేచినది, పొయ్యి, పొంతి

**ఉద్ధారకుడు** : పైకెత్తేవాడు, రక్షకుడు, నాశకుడు

**ఉద్ధూషణం** : రోమాంచం, గగుర్పాటు

**ఉద్ధృతి** : ఎగజిమ్మటం, పెకెత్తటం, ఊడదీయటం, విముక్తి

**ఉద్బలుడు** : మిక్కిలిబలవంతుడు

**ఉద్భిజం** : భూమిని చీల్చుకొనిపుట్టేది, మొక్క మొ.

**ఉద్బోధనం** : సంస్కారోద్దీపనం, మేల్కొలపటం, హితబోధ

**ఉద్భటం** : చేట, తాంబేలు

**ఉద్భవించు** : పుట్టు

**ఉద్భాసం** : ప్రకాశం, కాంతి

**ఉద్యమం** : పైకెత్తటం, ప్రయత్నం, ప్రయాసం, సిద్ధం కావటం

**ఉద్యానకృషి** : తోటపని

**ఉద్యానవనం** : తోట

**ఉద్యాపనం** : వ్రతాదులముగింపు, వెడలించటం

**ఉద్యాపనచేయు** : వ్రతాదుల నుండి విరమించు

**ఉద్యోగం** : ప్రయత్నం, ఉపాధి

**ఉద్యోఢ** : భర్త, ఈశుడు, ఇంటిమగడు

**ఉద్యోతించు** : ప్రకాశించు

**ఉద్రేకం** : విజృంభణం, అతిశయం

**ఉద్వర్తనం** : నీతిమీరిన నడతగలది, ఎగిరిపడటం, అదిరిపడటం

**ఉద్వాసనం** : ఇంటి నుండి లేక ఊరి నుండి వెళ్ళగొట్టటం

**ఉద్వాహం** : వివాహం, పెళ్ళి

**ఉద్వీక్షించు** : చూచు

**ఉద్వేగం** : వేగంగావెళ్ళేది, స్థిమితం, మెల్లగా వెళ్ళేది

**ఉధ్మానం** : పొయ్యి

**ఉనికి** : ఉండటం, అవస్థ, బతుకు, స్థానం

**ఉనికిపట్టు** : నివాసస్థానం, ఆశ్రయం

**ఉనుచు** : ఉండేటట్లుచేయు, నెలకొల్పు, అమరుచు

**ఉనుపరి** : స్వతంత్రుడు, అనధీనుడు

**ఉన్నతం** : ఎత్తయినది, గొప్పది, ఎత్తబడినది, ఉన్నతి

**ఉన్నతి** : ఎత్తు, ఉచ్ఛస్థితి

**ఉన్నతుడు** : గొప్పవాడు, ఎత్తైనవాడు

**ఉన్నాహం** : కట్టటం, ముందరికినిక్కటం

**ఉన్నివస్త్రం** : ఉన్నితోవేసిన వస్త్రం

**ఉన్నదుడు** : ఉద్ధతుడు, గర్వి

**ఉన్మాదం** : వెర్రి, సంచారీ భావాల్లో ఒకటి

**ఉన్మాది** : వెర్రివాడు, మతిస్థిమితంలేనివాడు

**ఉన్మూలం** : వేళ్ళతోపెరకటం, మొత్తానికి చెరచటం

**ఉపకంఠం** : దాపైనది, కంఠసమీపంలో, పొలిమేర, సమీపకాలం, సమీపదేశం

**ఉపకరణం** : ఉపకరించడం, సాధనం, ఛత్రచామరాది రాజచిహ్నం

**ఉపకారం** : ఉపకృతి, మేలు

**ఉపకారిక** : రాజగృహం, గుడారం, చక్కెర, పిండితోచేసిన భక్ష్యం

**ఉపకుంచిక** : చిన్నఏలకితీగ, నల్లజీలకర్ర

**ఉపకూపం** : నూతిదగ్గర

**ఉపకూపజలాశయం** : నీటిదగ్గర పశువులు నీరు తాగటానికి కట్టినతొట్టె

**ఉపకృతి** : ఉపకారం
**ఉపక్రమం** : ఉపాయం, ప్రారంభం, చికిత్స
**ఉపక్రమణిక** : పీఠిక, అవతారిక
**ఉపక్రోశం** : నింద
**ఉపక్షయం** : క్షీణించినది, తరగటం, వ్యయం
**ఉపగతి** : సమీపించటం, పొందటం, ప్రాప్తి, పుచ్చుకోవటం
**ఉపగమం** : సమీపించటం, స్వీకారం, అంగీకారం
**ఉపగూహనం** : దాచటం, కౌగిలింత
**ఉపగ్రహం** : నిరోధం, అడ్డు, ఒక గ్రహానికి సమీపంలోని సంబంధిత గ్రహం
**ఉపగ్రాహ్యం** : దరిచేర్చదగినది, కానుకగా ఇవ్వతగినది
**ఉపఘాతం** : దెబ్బ, కొట్టటం, బాధ
**ఉపచయం** : రాశి, వృద్ధి, ఎత్తు
**ఉపచర్య** : సేవ, మేలుకొలుపు, చికిత్స
**ఉపచారం** : సేవ, సమ్మానం, చికిత్స, లంచం
**ఉపజనం** : ఉత్పత్తి, శరీరం, సమీపంలో
**ఉపజిహ్వక** : కొండనాలుక, నాలుక కిందపక్క కండపెరిగే రోగం
**ఉపజీవకుడు** : ఒకరిని ఆశ్రయించి జీవించేవాడు, అండతీసుకునేవాడు
**ఉపజీవి** : ఉపజీవికుడు, అండ తీసుకొనే వాడు, ఒకరిని ఆశ్రయించి జీవించేవాడు
**ఉపజీవిక** : జీవనం, బతుకు,జీవనాధారం
**ఉపతప్త** : మిక్కిలి తపింపజేసేది, రోగం, వేడి
**ఉపతాయి** : మల్లబంధవిశేషం
**ఉపద** : కానుక, లంచం
**ఉపదానం** : అరణం, కానుక, లంచం
**ఉపదిక్కు** : మూలదిక్కు, రెండు దిక్కుల మధ్యమూల
**ఉపదేశం** : బోధనం, దీక్షాపూర్వక మంత్రాదుల ఉపదేశం, విధివాక్యం
**ఉపదేశి** : ఉపదేశంచేసేవాడు
**ఉపదేహిక** : చెదపురుగు
**ఉపద్రవం** : విపత్తు, రోగోద్రేకాన్ని సూచించే వికారం
**ఉపధానం** : స్థాపనం, తలగడ, స్నేహం, విషం
**ఉపధి** : కపటం, నిజాన్ని కప్పిపుచ్చటం, అసత్యాన్ని సత్యంగా అనిపించేటట్లు చేయటం
**ఉపనయనం** : దగ్గరగాతేవటం, ఇవ్వటం, అర్పించటం, వడుగు
**ఉపనామం** : కులనామం, ఇంటిపేరు
**ఉపనిషత్తులు** : బ్రహ్మ విద్యాప్రతిపాదకమూ వేదశిరో భాగమూ అయిన వేదాంతం, బ్రహ్మజ్ఞానం
**ఉపనేత** : దగ్గరకు తెచ్చేవాడు, ఆచార్యుడు
**ఉపన్యాసం** : దగ్గరగా ఉంచటం, న్యాసం, విషయాన్ని విస్తరించి చెప్పటం, స్వకార్యం నెరవేర్చుకోడానికి చేసే సంధి
**ఉపపతి** : మారుమగడు, జారుడు, రంకు మగడు
**ఉపపన్నుడు** : ధనవంతుడు
**ఉపపాతకం** : చిన్నపాపం
**ఉపపాదించు** : తెలియజేయు, తెలుపు
**ఉపపుష్పిక** : ఆవులింత
**ఉపప్రదానం** : అప్పగించడం, లంచం, కప్పం

**ఉపప్రలోభం** : ఆకర్షణం, వశీకరణం, లంచం, ఆశకల్గించటం
**ఉపప్లవం** : ఉత్పాతం, ఉపద్రవం, సూర్యచంద్రుల గ్రహణం
**ఉపప్లవుడు** : రాహువు
**ఉపభోగం** : అనుభవం, తినటం, సంభోగం, వినియోగించడం
**ఉపమ** : ఉపాయం, పోలిక
**ఉపమంత్రణం** : పిలుపు, బుజ్జగింపు
**ఉపమరి** : ఉపాయశాలి
**ఉపమానం** : పోలిక, పోల్చదగినవస్తువు
**ఉపమితి** : పోలిక, పోల్చదగినవస్తువు
**ఉపయమం** : వివాహం, కట్టుబాటు
**ఉపయమనం** : వివాహం, బంధించే సాధనం
**ఉపయోగం** : ఆనుకూల్యం, వాడుక, ప్రయోజనం
**ఉపరతి** : విరమించటం, ఉదాసీనత, సన్న్యాసం, మరణం
**ఉపరాగం** : సూర్యచంద్రుల గ్రహణం, ఎరుపు, దు:ఖం, నింద
**ఉపరి** : పైని, అనంతరం
**ఉపరోధించు** : అడ్డగించు
**ఉపల** : తిరగలి పైన తిరిగేరాయి
**ఉపలంభం** : పొందటం, అనుభవం
**ఉపలబ్ధి** : పొందటం, తెలివి
**ఉపలాలించు** : బుజ్జగించు
**ఉపవనం** : ఆరామం, పెంచినతోట, తోటదగ్గర
**ఉపవాసం** : పస్తు, నిరాహారం
**ఉపవిష్టుడు** : కూర్చున్నవాడు
**ఉపవీతం** : జంధ్యం, మల్లయుద్ధక్రియాభేదం
**ఉపసంయమం** : చక్కగా నియమించడం, బంధనం, ఉపసంహారం
**ఉపసంహరణం** : మరలించడం, ముడవటం, సమాప్తి, సంగ్రహం, నాశనం
**ఉపసంహారం** : ఉపసంహరణం, మరలించటం, మడవటం, సమాప్తి, సంగ్రహం
**ఉపసత్తి** : సంబంధం, అనుసరించడం, సేవ
**ఉపసదనం** : సమీపించడం, గురువు దగ్గర శిష్యుడు కావటం
**ఉపసర్జనం** : ఉపద్రవనం, విడచిపెట్టడం
**ఉపసర్య** : ఎదకు వచ్చిన పశువులేదా స్త్రీ
**ఉపస్కరం** : మరొకదానికి రుచికలిగించే పదార్థం, మరొకదానిని అలంకరించే వస్తువు, వికారం, హింస
**ఉపస్కరణం** : మరొకదానికి రుచికలిగించే పదార్థం, రుచికలిగించడం
**ఉపస్కారం** : మరొకదానికి రుచికలిగించే పదార్థం, మరొకదానిని అలంకరించే వస్తువు, వికారం, హింస
**ఉపస్థాత** : సేవించేవాడు, పరిచారకుడు, చెప్పే సమయానికి సరిగా వచ్చేవాడు
**ఉపస్థితి** : దగ్గరలోవుండటం, సేవ
**ఉపస్పర్శం** : తాకటం, ఆచమనం, స్నానం
**ఉపహసించు** : నవ్వు
**ఉపహాసం** : సంస్కారపూర్వకమైన అధ్యయనారంభం, ఉపాకరణం, కథకుడు
**ఉపహారం** : కానుక ఇచ్చే ద్రవ్యం, సత్కారం, పూజ
**ఉపాంతం** : అంతానికి సమీపంలో ఉన్నది, సమీపంలో ఉన్నది, ప్రాంతం, కొన

**ఉపాకరణం** : ఉపాకర్మం, యజ్ఞ పశువును విధ్యుక్తంగా చంపటం

**ఉపాకర్మం** : సంస్కారపూర్వకమైన అధ్యయ నారంభం, ఉపాకరణం

**ఉపాఖ్యానం** : ప్రధానకథలో వచ్చే చిన్న కథ, కథకుడు చెప్పే ఇతరులు చెప్పినకథ

**ఉపాధి** : కుటుంబం మీద మిక్కిలి ఆసక్తి గలవాడు, కపటం, స్ఫటికాన్ని ఎర్రగా చేసే మోదుగపువ్వువలె తన సామీప్యంవల్ల మరొక దానికి తన ధర్మాన్ని ఆరోపించ డానికి సాధనమైన పదార్థం

**ఉపాధ్యాయ** : ఉపాధ్యాయురాలు, చదువు చెప్పే స్త్రీ

**ఉపాధ్యాయి** : అధ్యాపకురాలు, చదువు చెప్పే స్త్రీ

**ఉపాధ్యాయుడు** : చదువు చెప్పేవాడు, గురువు, వేదభాగాన్నిగాని, వేదాన్నిగాని జీతం తీసుకొని చెప్పేవాడు

**ఉపాయం** : సాధనం, పన్నుగడ, చతుర్విధ ఉపాయాల్లో ఒకటి

**ఉపారంభం** : ప్రారంభం

**ఉపార్జనం** : గడన, సంపాదన

**ఉపాలంభనం** : దెప్పటం, నిందించటం

**ఉపాశ్రయం** : ఆశ్రయం, ఊత, ఆస్పదం

**ఉపాసం** : పస్తు, నిరాహారం

**ఉపాసకుడు** : సేవించేవాడు, దేవతోపాసన చేసేవాడు, సేవకుడు

**ఉపాసన** : సేవ, పూజనం, చింతన

**ఉపాసనం** : సేవ, పూజనం, చింతన

**ఉపాస్తి** : సేవ, పూజనం, చింతన

**ఉపాహారం** : చిరుతిండి, చిల్లర తిండి

**ఉపేక్ష** : అశ్రద్ధ, ఉదాసీనత్వం, రాజుల సప్తవిధ ఉపాయాల్లో ఒకటి

**ఉపోద్ఘాతం** : పీఠిక, అవతారిక, ఒకానొక సంగతి

**ఉపోషితం** : ఉపవాసం, పస్తు

**ఉప్పతిల్లు** : పుట్టు, ఉప్పొంగు, నిండు

**ఉప్పెనబట్టెలు** : బాలక్రీడావిశేషం

**ఉప్పరం** : మీదు, ఊర్ధ్వభాగం, ఆకాశం, ఎత్తైనది

**ఉప్పరిగ** : మేడ

**ఉప్పరిగె** : మేడ

**ఉప్పలం** : ఉప్పు పండే పొలం

**ఉప్పళం** : ఉప్పు పండే పొలం

**ఉప్పు** : ఉడకబెట్టు, లవణం, షడ్రసాల్లో ఒకటి

**ఉప్పుగాయ** : ఊరగాయ

**ఉప్పుచేప** : ఉప్పులో ఊరవేసిన చేప

**ఉప్పుటుండలు** : భక్ష్య విశేషం

**ఉప్పునేల** : చౌడునేల

**ఉప్పుసంద్రం** : లవణసముద్రం

**ఉప్పెన** : సముద్రంయొక్క పొంగు

**ఉప్పొంగు** : పొంగు, మీదికుబుకు

**ఉబలాటం** : కుతూహలం, వేడుక

**ఉబుసు** : పనిలేని కాలం

**ఉబ్బ** : వేడి, తాపం

**ఉబ్బకం** : ఉబ్బటం

**ఉబ్బరం** : ఉబ్బటం, అతిశయం

**ఉబ్బలి** : బురద

**ఉబ్బసం** : శ్వాసరోగం

**ఉబ్బు** : పొంగు, పైకివచ్చు, బయలుపడు, పెద్దదగు, అతిశయించు
**ఉబ్బుకుడుము** : ఉబ్బేకుడుము, భక్ష్యవిశేషం
**ఉమాదం** : ఉన్మాదం, పిచ్చి
**ఉమాసుతుడు** : విఘ్నేశ్వరుడు, కుమారస్వామి
**ఉమియు** : ఉమ్మివేయు
**ఉముక** : ధాన్యంపొట్టు, వడ్లమీదిపొట్టు
**ఉముకనిప్పు** : పొట్టునిప్పు
**ఉమ్మడి** : అనేకులకు అధికారంగలది, ఉంబళిక, ఒక్కసారిగా
**ఉమ్మడివ్యాపారం** : ఒకరికంటె ఎక్కువమంది కలిసిచేసే వ్యాపారం
**ఉమ్మలం** : సంతాపం, దు:ఖం, శోకం
**ఉమ్మలించు** : తపించు, తాపంపొందు
**ఉమ్మాదం** : పిచ్చి
**ఉమ్మి** : వేడి, తాపం
**ఉమ్ము** : నిష్ఠీవనంచేయు, లాలాజలంఊయు
**ఉమ్మెత** : దుత్తూరం, ఒక రకం మొక్క
**ఉమ్మెత్త** : దుత్తూరం, ఒక రకం మొక్క
**ఉయాల** : తొట్టి లేక గుడ్డ మొ.తాళ్ళతో కట్టి పిల్లలను ఊపేసాధనం
**ఉయ్యల** : తొట్టిలేక గుడ్డ మొ.తాళ్ళతో కట్టి పిల్లలను ఊపేసాధనం
**ఉయ్యాల** : తొట్టి లేక గుడ్డ మొ.తాళ్ళు కట్టి పిల్లలను ఊపేసాధనం
**ఉర:పంజరం** : కంఠం కింద పొట్ట భాగంలో ఉండే ఎముకలగూడు
**ఉరగం** : రొమ్ముతో పాకేది, పాము, ఆశ్లేషా నక్షత్రం
**ఉరణం** : గొర్రెపోతు
**ఉరామరిక** : సగటు, సరాసరి
**ఉరి** : జంతువులు, పక్షులు మొ.వాటిని పట్టుకొనే తాడు, ప్రాణం తీయడానికి మెడకు కట్టే తాడు
**ఉరిడె** : కుమ్మరపురుగు, యమకీటం
**ఉరియడు** : బలవంతుడు
**ఉరియాడు** : ఊగు
**ఉరుకు** : దుముకు
**ఉరుక్రముడు** : పెద్ద అడుగులు వేసేవాడు, విష్ణువు, వామనమూర్తి
**ఉరుజు** : ఒకరకం చేప
**ఉరుజుడు** : వైశ్యుడు, కోమటి
**ఉరుత** : చిక్రోడం
**ఉరుతరం** : మిక్కిలి పెద్దది
**ఉరుతవన్నె** : ఉడుత వంటి రంగు చారలుగల వస్త్రం
**ఉరుము** : మేఘధ్వని, గర్జన, క్రి.గర్జించు
**ఉరులు** : రాలు, దొర్లు
**ఉరువడి** : మిక్కిలివేగం
**ఉరువణించు** : పరాక్రమించు
**ఉరువు** : స్వరూపం, వస్తువు, విధం, ప్రకారం, మాను, విడుచు
**ఉరోజం** : వక్షంలో పుట్టేది, కుచం
**ఉరోభువు** : ఉరోజం, కుచం
**ఉరోస్థి** : ఉర:పంజరంలోని ఎముక
**ఉర్రాడు** : మిక్కిలి చలించు
**ఉర్రూతలూగు** : మిక్కిలి ఊగు, కుతూహలపడు
**ఉర్లు** : రాలు, దొర్లు
**ఉర్లుపెంజర** : ఒకజాతి పెంజెర, సర్పవిశేషం

**ఉర్వటం** : సంవత్సరం
**ఉర్వి** : భూమి, నేల
**ఉర్వీధరం** : పర్వతం, కొండ
**ఉర్వీరసం** : నీళ్ళు, జలం
**ఉర్వీరుహం** : భూమి నుండి పుట్టేది, చెట్టు
**ఉలకన** : లాఘవం, లఘువు
**ఉలవలు** : గుఱ్ఱాలు, మొ.వాటికి ఆహారంగా ఉపయోగపడే ధాన్యవిశేషం
**ఉలి** : అల్పం
**ఉలిపి** : ఒకరకం చెట్టు
**ఉలిపికట్టె** : పొగరుబోతు, చెడ్డవాడు
**ఉలిమిరి** : వరుణం, వృక్షవిశేషం
**ఉలుకు** : భయపడు, అసూయపడు, భయం, సంతాపం
**ఉలుచ** : మిక్కిలి చంచలత్వం కల ఒకరకం చేప
**ఉలుపి** : ఒకరకం చేప, ఉలుచ
**ఉలూకం** : గుడ్లగూబ, ఒకరకం గడ్డి
**ఉలూకుడు** : ఇంద్రుడు, విశ్వామిత్రుని కొడుకు, శకుని కొడుకు
**ఉలూఖలం** : మేడికఱ్ఱ, గుగ్గిలపు చెట్టు
**ఉలూతం** : కొండచిలువ
**ఉల్కం** : దివిటీ, కాగడ, రేఖాకారంగా ఉండి ఆకాశం నుంచిపడే కాంతి సమూహం
**ఉల్బం** : మావి, గర్భపిండం
**ఉల్బణం** : అధికం, తరపి
**ఉల్లం** : హృదయం, కోరిక
**ఉల్లంఘనం** : దాటటం, అతిక్రమించటం
**ఉల్లి** : కూరల్లో ఉపయోగించే ఒకపాయ, నీరుల్లి, ఎఱ్రగడ్డ, వెల్లుల్లి, తెల్లగడ్డ
**ఉల్లేఖం** : గోకటం, రాయటం, చెప్పటం, ఒకానొక అర్థాలంకారం
**ఉల్లోచం** : మేలుకట్టు, వితానం
**ఉవిద** : స్త్రీ, ఆడది
**ఉవ్విళులూరు** : తహతహ పడు, త్వరపడు
**ఉశి** : కోరిక
**ఉషం** : కాల్చేది, గుగ్గిలపుచెట్టు
**ఉష:కాలం** : ప్రాత:కాలం, దినముఖం
**ఉషణం** : మిరియం, సొంటి, పిప్పలివేరు
**ఉషస్సు** : తెల్లవారటానికి ముందు నాలుగు గడియల కాలం
**ఉషితం** : కాల్చబడినది, ఉన్నది, పాసిపోయినది, నివాసం
**ఉష్ట్రం** : ఒంటెతొట్టె, ఎడారిఓడ
**ఉష్ణం** : వేడి
**ఉష్ణకం** : చురుకుగలది, వేడికలది, జ్వరం, వేసవి
**ఉష్ణతామాపకం** : వేడిని కొలిచేసాధనం, థర్మామీటరు
**ఉష్ణరశ్మి** : సూర్యుడు
**ఉష్ణవారణం** : ఆతపత్రం, గొడుగు
**ఉష్ణాగమం** : వేసవి, వేసవియొక్క రాక
**ఉష్ణిక** : చుర్కైన స్త్రీ, కాపుడు గంజి
**ఉష్ణీషం** : వేడిని తగలకుండా చేసేది, తలపాగ, కిరీటం
**ఉష్ణోగ్రత** : వాతావరణంలోని వేడి తీవ్రత
**ఉష్ణోపగమం** : ఎండాకాలం, గ్రీష్మం
**ఉసి** : ప్రేరణ
**ఉసిరిక** : అమలకవృక్షం, పుల్లని కాయలు కాసే ఒకరకం చెట్టు

**ఉసిగొల్పు** : కుక్కలు మొ.వాటిని ప్రేరేపించు

**ఉసుక** : ఇసుక

**ఉసుము** : ఉతుకు, తుడుచు, పులుము

**ఉసురు** : తాపంలో నిశ్శ్వాస ధ్వనికి అనుకణం, ప్రాణం, ప్రాణి, ఆయువు, దుష్ఫలం

**ఉసులు** : వీలు, అనుకూల్యం

**ఉసుళ్లు** : రెక్కచెదలు

**ఉస్తాదు** : మల్లుడు

**ఉస్రం** : కిరణం, ఎద్దు

## ఊ

**ఊక** : వరి ధాన్యంపై పొట్టు

**ఊకదంపు** : వ్యర్థ భాషణం, కంఠశోష

**ఊకర** : సంతోషాదులు కలిగినపుడు చేసే హుంకారం

**ఊక** : వరి ధాన్యంపై పొట్టు

**ఊకదంపు** : వ్యర్థ భాషణం, కంఠశోష

**ఊకర** : సంతోషాదులు కలిగినపుడు చేసే హుంకారం

**ఊకు** : ఉంకించు, పూను

**ఊగించు** : ఊగేటట్లుచేయు, ఊపు

**ఊగు** : తూగు, వెనుకకు ముందుకు కదలు

**ఊగులాట** : తూగటం, వెనుకకు ముందుకు కదలటం

**ఊచ** : ఒకరకం గడ్డి, తృణవిశేషం

**ఊచబోవు** : క్షీణించు, నశించు

**ఊచు** : ఊపు, ఊగజేయు

**ఊట** : ఊరినద్రవం

**ఊటనేల** : నీరు ఊరే నేల

**ఊటమెకం** : పంది, వరాహం

**ఊటాడు** : ఊగు, వణకు, త్వరపడు, సంచరించు

**ఊటించు** : ముఖస్తుతిచేయు, ఎదురుగా పొగడు

**ఊటునేల** : చెమ్మనేల

**ఊడ** : మర్రి మొ.చెట్లకొమ్మల నుండి కిందకి దిగే వేరు

**ఊడదీయు** : పెల్లగించు, ఊడేటట్లుతీయు

**ఊడబెరకు** : ఊడేటట్లు పెరకు

**ఊడిగం** : సేవ, సేవకుడు, సేవకురాలు

**ఊడిగెం** : సేవ, సేవకుడు, సేవకురాలు

**ఊడిపోవు** : తొలగిపోవు, సంబంధంలేకపోవు

**ఊడు** : కిందపడు, సడలు, తెగు, చెడిపోవు

**ఊడుగుచెట్టు** : అంకోలం, ఒకరకం చెట్టు

**ఊడుచు** : తొలగించు, విప్పు, విడుచు, తుడుచు, చేలో వరి మొ.నాటు

**ఊడుపు** : పాదరక్షలలో ఒకరకం, వరి మొ.నాటటం

**ఊడ్చు** : తొలగించు, విప్పు, తుడుచు, వరి మొ.నాటు

**ఊఢ** : పెళ్ళయిన స్త్రీ, భార్య

**ఊఢి** : మోయటం, పెళ్ళి

**ఊత** : ఆధారం

**ఊతకోల** : ఊతంగా పట్టుకొనే కర్ర

**ఊతప్పం** : ఒకరకం అట్టు

**ఊతి** : రక్షణ, ఊతం, కాపు

**ఊదర** : తృణవిశేషం, పక్వంకావటానికి పొగ పెట్టడం

**ఊదు** : మోగించు, వాయించు

**ఊదుకడ్డీ** : అగరువత్తి

**ఊదుగ్రోవి** : ఒకరకం ఆట

**ఊధం** : ఆవు మొ.వాటి పొదుగు

**ఊధస్యం** : పొదుగునపట్టేవి, పాలు

**ఊనం** : హీనం, కొరవడినది

**ఊనిక** : ఆనిక

**ఊపిరి** : ఊర్పు, శ్వాస

**ఊపిరికుట్టు** : ఊపిరి విడిచేటప్పుడు పుట్టే నొప్పి

**ఊపిరితిత్తులు** : ఉచ్ఛ్వాస నిశ్శ్వాసాలు సలిపే దేహభాగం

**ఊపు** : తూగు

**ఊబ** : గుల్లగా పెరిగినది, నపుంసకుడు

**ఊయల** : ఉయ్యాల

**ఊరట** : విరామం

**ఊరడించు** : ఓదార్చు, స్వస్థపరచు

**ఊరడిల్లు** : స్వస్థతచెందు, ఉపశాంతి పొందు

**ఊరపంది** : ఊళ్ళో తిరిగే పంది

**ఊరబిచ్చుక** : ఊళ్ళో తిరిగే ఒకజాతి పిచ్చుక

**ఊరార్చు** : ఊరడించు, ఓదార్చు, బతిమాలు

**ఊరించు** : కలిగించు, ఆసక్తి గలదిగా చేయు

**ఊరిబయలు** : ఊరు వెలుపలి ప్రదేశం

**ఊరు** : లోపలి నుండి ద్రవం పైకి వచ్చు, గ్రామం

**ఊరుకొను** : వాసనచూచు, విరమించు

**ఊరుగాయ** : ఉప్పుకారాలలో ఊరేకాయ

**ఊరుపు** : నిశ్శ్వాస

**ఊరేగింపు** : దేవతాదుల్ని వాహనంలో ఊరంతా తిప్పటం, గుంపుగా ఊరంతా తిరగటం

**ఊర్జం** : బలం గలది, కార్తీకమాసం, ఉత్సాహం, జీవనం

**ఊర్జస్వి** : మిక్కిలి బలంగలవాడు, ఒక అర్థాలంకారం

**ఊర్జితం** : బలంగలది, వృద్ధిగలది,గొప్పది, బలం, ఉత్సాహం

**ఊర్ణం** : ఉన్నిగుడ్డ

**ఊర్ణనాభం** : బొడ్డున బొచ్చువంటి దారం కలది, సాలెపురుగు, అభినయ విశేషం

**ఊర్ధ్వం** : ఎత్తయినది, మీదిది, నిట్టనిలువుగా ఉన్నది, తరువాతికాలం, తరువాతి దేశం

**ఊర్ధ్వపుండ్రం** : నిలువుబొట్టు

**ఊర్ధ్వలోకం** : స్వర్గం, పైలోకం

**ఊర్ధ్వలోచనం** : శరభం, దచ్చికాళ్ళమెకం

**ఊర్పు** : నిశ్శ్వాసంలో అయ్యేధ్వనికి అనుకరణం

**ఊర్మిమాలి** : సముద్రం

**ఊళ** : నక్కకూత, ఆర్తధ్వని, మొర

**ఊషణం** : చిత్రమూలం, సొంటి, మిరియం

**ఊష్ణం** : జ్వరం

**ఊష్మం** : వేడిమి, ఉమ్మ

**ఊసరవెల్లి** : మూడురంగులుగల తొండ

**ఊసివాసం** : ఈర్ష్య

**ఊహ** : వితర్కం, ఊహించడం

**ఊహం** : వితర్కం, ఊహించడం

**ఊహి** : ఊహగలవాడు, ఊహించేవాడు

**ఊహించు** : వితర్కించు, ఆలోచించు

## ఋ

**ఋగ్వేదం** : ఒకానొకవేదం

**ఋజుత్వం** : సూటితనం, వంకర లేకపోవటం

**ఋజువుచేయు** : నిరూపించు
**ఋణం** : అప్పు
**ఋణగ్రస్తుడు** : అప్పుపడ్డవాడు
**ఋణదాత** : అప్పిచ్చేవాడు
**ఋణి** : అప్పుతీసుకొన్నవాడు
**ఋతుమతి** : రజస్వల, పుష్పవతి
**ఋతువు** : రెండు మాసాలకాలం
**ఋతుస్నానం** : ముట్టయిన నాలుగోరోజున చేసే స్నానం
**ఋతుస్రావం** : ముట్టయినపుడు కారే మలినరక్తం
**ఋత్విక్కు** : యాజకుడు, యజ్ఞం చేయించే బ్రాహ్మణుడు
**ఋద్ధి** : వృద్ధి, సమృద్ధి, కుబేరుని భార్య, పార్వతి, లక్ష్మి
**ఋభుక్షం** : దేవతలనివాసం, స్వర్గం
**ఋషభం** : ఎద్దు, మదపుటేనుగు, ఒకానొక యజ్ఞం
**ఋషి** : ముని, ఆచార్యుడు వేదం, వెలుగు, కిరణం

## ఎ

**ఎంగిలి** : తినగా మిగిలింది, నోటికి తగిలి అపవిత్రమైనది, తినగా మిగిలిన పదార్థం
**ఎంచు** : ఎన్ను, లెక్కించు, ఉన్నదన్నట్లు నిరూపించు, పాటించు, పొగడు, ఆక్షేపించు, సంకల్పించు, స్మరించు
**ఎండ** : సూర్యప్రకాశం, ఆతపం
**ఎండ్ర** : తృణవిశేషం, వృక్షవిశేషం
**ఎండార్సుమెంటు** : ప్రతిపాదనకు అభిప్రాయాన్ని జతపరచటం
**ఎకకంటిరథం** : సూర్యరథం
**ఎకరా** : ఏనుగును కట్టే మొగసాల, మొగసాల
**ఎకసకియం** : విషమం, పొనగనిది, పరిహాసం, అవమానం, మోసం
**ఎకాయకి** : ఒక్కమారుగా
**ఎకిరింత** : వాహనం
**ఎక్కటికం** : దయం
**ఎక్కిరించు** : ఆక్షేపించు
**ఎక్కిరింత** : వాహనం, ఎగతాళి
**ఎక్కిళ్లు** : దప్పిక మొ.వాటిచే కలిగే రోగ విశేషం
**ఎక్కుడు** : ఆరోహణం, వాహనం, ఆధిక్యం, ఎక్కువ
**ఎక్కుడుమెకం** : మహామృగం, ఏనుగు
**ఎక్కుబావి** : ఎక్కడానికి మెట్లు గల బావి, నడబావి
**ఎగతాళి** : హేళన
**ఎగబడు** : పారు, పరుగెత్తు
**ఎగబోయు** : అధికంగా త్రాగు, పురికొల్పు, అతిశయింపజేయు
**ఎగుడు** : ఉన్నతం
**ఎగుడుదిగుడు** : సమంకానిది, విషమం
**ఎగుమతి** : ఓడ మొ.వాటి మీద సరుకులు ఎక్కించడం
**ఎగురు** : ఎగయు, పైకిలేచు, ఎగరటం, గర్వం, పొగరు
**ఎగువ** : మీదు, ఆవలిభాగం
**ఎగ్గు** : కీడు, అశుభం, అశుభచిహ్నం, అపరాధం, తప్పు, చెరుపు, నింద, అవమానం, చెడ్డమాట

**ఎగ్గుచేయు** : కీడుచేయు
**ఎచ్చరిక** : ప్రోత్సాహం, జాగ్రత్త
**ఎచ్చు** : అధికమగు, చెలరేగు, రెచ్చు, అధికం, గొప్ప, గౌరవకరం, ఆధిక్యం, గొప్పతనం
**ఎడతెరపి** : వ్యవధానం, విరామం
**ఎడపదడప** : అప్పుడప్పుడు
**ఎడపెట్టు** : విడుచు, విడిచిపెట్టు, అడ్డుగా పెట్టు
**ఎడబాటు** : వియోగం
**ఎడమ** : వామభాగం, దాపలిది
**ఎడవెట్టు** : విడుచు, అడ్డుగాపెట్టు
**ఎడారి** : చెట్టు చేమలులేని విశాలమైన నిర్జలభూమి
**ఎడ్డ** : ఎడద
**ఎత్తనగాయలు** : క్రీడా విశేషం
**ఎత్తికొను** : సిద్ధపడు, గ్రహించు, పట్టుకొను
**ఎత్తిపొడుచు** : తప్పులెన్ని మనసు బాధపడేటట్లు మాట్లాడు
**ఎత్తు** : కలుగు, పూను, దండెత్తు, అతిశయించు, లేవదీయు, అమర్చు
**ఎత్తుకొను** : కాపాడు, చంకన పెట్టుకొను, ధరించు
**ఎత్తుగడ** : యత్నం, ఉపాయం, కుటిలోపాయం
**ఎత్తుగున్న** : లేత ఏనుగు పిల్ల
**ఎత్తుపండ్లవాడు** : ఎత్తైన పళ్ళున్నవాడు
**ఎత్తువోవు** : తగ్గు, తీసిపోవు
**ఎత్తెల** : చేపలను పట్టుకొనే ఒకానొక సాధనం
**ఎద** : హృదయం, మనస్సు
**ఎదవడు** : భయపడు, అధైర్యపడు
**ఎదిరి** : ధన్యుడు, అన్యుడు, ఇతరుడు
**ఎదిరించు** : ప్రతిఘటించు
**ఎదురాడు** : వ్యతిరేకంగా చెప్పు
**ఎదురు** : ఎదురుపడు, మార్కొను, ఎదిరించు, మార్కొను
**ఎదురుకోలు** : ఎదురుగా పోవటం, ప్రత్యుద్గమనం
**ఎదురుచుక్క** : చుక్కఎదురు, ప్రతికూలం, హానికరం
**ఎదురుచెప్పు** : సమాధానమిచ్చు, వ్యతిరేకంగా మాట్లాడు
**ఎదురుపడు** : ఎదురుగావచ్చు
**ఎదురొడ్డు** : ఎదురుగా వ్యూహం పన్ను, ఎదిరింపు
**ఎదుర్చు** : ఎదిరించు, ప్రతిఘటించు
**ఎదుర్పడు** : ఎదురుగావచ్చు
**ఎద్దడి** : పేదరికం దారిద్ర్యం, దరిద్రం
**ఎద్దు** : వృషభం
**ఎద్దుతత్తడిజోడు** : ఎద్దు వాహనంగా గలవాడు, శివుడు
**ఎద్దుమొద్దు** : మూర్ఖుడు
**ఎద్రుచు** : ప్రతికూలమగు, వ్యతిరేకమగు
**ఎనబండ్రు** : ఎనిమిది మంది
**ఎనయించు** : కలుపు, అతుకు, చేయు, కలిగించు
**ఎనయు** : పోలు, పొందు, కూడు, తాకు, తీసుకొను, కలుగు, సంగమించు
**ఎనవచ్చు** : సమానమగు, సాటివచ్చు
**ఎనుపతేలు** : నల్లతేలు
**ఎనుమండ్రు** : ఎనిమిదిమంది

**ఎనుబోతు** : దున్నపోతు, మహిషం
**ఎనుము** : బర్రె, గేదె
**ఎన్నిక** : లెక్క, ప్రసిద్ధి, నింద, తలపు, సంకల్పం, ఎంపిక
**ఎన్ను** : లెక్కించు, సరకుచేయు, కొనియాడు, ఆక్షేపించు, చెప్పు, ఆలోచించు
**ఎన్మ** : బర్రె, గేదె
**ఎప్పుడు** : ఏ సమయం, ఎల్లప్పుడు,పూర్వం
**ఎబ్బెట్టు** : వికటం, విరసం
**ఎముక** : ఆస్థి
**ఎమ్ము** : ఆస్థి, ఎముక
**ఎమ్ముక** : ఎమ్ము, ఆస్థి
**ఎమ్మూట** : మూలగ, మజ్జ
**ఎమ్మె** : చక్కదనం, విలాసం, గర్వం, మనోజ్ఞం
**ఎయిర్‌ఫోర్స్** : వైమానికదళం
**ఎర** : పక్ష్యాదుల ఆహారం,బలి, వ్యసనం, ఆకలి
**ఎరగలి** : దావాగ్ని, కార్చిచ్చు, అగ్ని
**ఎరగు** : ఉరకు, దూకు, నమస్కరించు
**ఎరగుడు** : నమస్కారం
**ఎరగొను** : ఎదగాగొను, మింగు
**ఎరచి** : మాంసం
**ఎరబరం** : రోత
**ఎరబిల్లపురుగు** : క్షుద్రజల జంతు విశేషం
**ఎరవలి** : దావాగ్ని, కార్చిచ్చు
**ఎరవు** : కొంతకాలం వాడుకొని తిరిగి ఇచ్చే సొమ్ము మొ.
**ఎరియు** : దగ్ధమగు, మండు
**ఎరువు** : భూమికి బలంకోసంవేసే పేడ మొ. దోహదపదార్థం
**ఎరుసు** : అసూయ
**ఎరసంజ** : సాయంసంధ్య
**ఎరుక** : తెలివి, జ్ఞానం
**ఎరుకత** : సోదెకత్తె, సోదె చెప్పే స్త్రీ
**ఎరుకపడు** : తెలియు, అనుభవిస్తున్నట్లు తెలియబడు
**ఎరుకసాని** : విరుకత, సోదెకత్తె
**ఎర్ర** : వానపాము, ఎరుపురంగు, నెత్తురు, ఎర్రనిది
**ఎర్రకలువ** : ఎరుపురంగు కలువ
**ఎర్రగడ్డ** : ఉల్లిపాయ
**ఎర్రచందనం** : ఎరుపురంగు గంధం
**ఎర్రతామర** : ఎరుపురంగు పద్మం
**ఎర్రనేల** : ఎర్రగా ఉండే నేల
**ఎర్రపోతమ్మ** : ఒకానొక గ్రామదేవత
**ఎలము** : వికాసం పొందు, చూపట్టు
**ఎలక్కాయ** : పచ్చడి మొ.వాటికి ఉపయోగించే ఒకరకం కాయ
**ఎలదోట** : ఉద్యానం, ఉపవనం
**ఎలనవ్వు** : చిరునవ్వు, లేతనవ్వు
**ఎలనాగ** : యువతి, స్త్రీ
**ఎలపొర** : పల్లవం, చిగురు
**ఎలమి** : సంతోషం, ప్రేమ, దయ, వివేకం, వృద్ధి, ఉత్సాహం, ధైర్యం
**ఎలయు** : ఉన్ముఖమగు, వశమగు, వ్యాపించు, ప్రవేశించు, పుట్టు, ఉండు, చేరు
**ఎలరారు** : అతిశయించు, సంతోషించు, శోభించు
**ఎలరు** : అతిశయం, వికాసం, అతిశయించు, సంతోషించు, ప్రకాశించు

**ఎలర్చు** : అతిశయించు, సంతోషించు, శోభించు
**ఎలుక** : మూషికం
**ఎలుగిచ్చు** : పిలుచు, మోగు
**ఎలుగు** : కంఠధ్వని, మోత
**ఎలుగుబంటి** : భల్లూకం
**ఎల్ల** : పొలిమేర, అవధి, ఎల్లప్పుడు
**ఎల్లకాలం** : ఎల్లప్పుడు
**ఎల్లాపి** : సరిహద్దులో ఉండి దోచుకొనే దొంగ
**ఎల్లి** : గొడుగు, నేటికి తరువాతిరోజు, రేపు
**ఎల్లిదం** : తేలిక, చులకన, అగౌరవం, అవమానం
**ఎల్లిదుడు** : అసమర్థుడు
**ఎసకమెసగు** : అతిశయించు, పెంపొందు, ఒప్పు
**ఎసగు** : అతిశయించు, ఒప్పు, కలుగు
**ఎసపెట్టు** : ప్రోత్సహించు
**ఎసరు** : వంట కోసం కాగబెట్టిన నీరు మొ.
**ఎసలారు** : ఒప్పు, అతిశయించు

## ఏ

**ఏకం** : ఒకటి
**ఏకకణజీవులు** : ఒకేకణం శరీరంగా గల ప్రాణులు
**ఏకగురువు** : సమానగురువు గలవాడు, సతీర్థుడు
**ఏకచరం** : ఏకాకి, ఒక్క చారుడుగలది, ఒంటరిగా తిరిగేది, ఖడ్గమృగం, అడవిపంది
**ఏకజన్ముడు** : ముఖ్యమైన జన్మగలవాడు, రాజు, ఉపనయనరూప, జన్మలేనివాడు శూద్రుడు
**ఏకజాతి** : శూద్రుడు, కీటభేదం, ఒక్కజాతి
**ఏకతం** : ఒంటరిగా ఉన్నది, రహస్యంగా ఉన్నది, ఒంటరిగా, తోడులేకుండా
**ఏకదంష్ట్రుడు** : ఏకదంతుడు, విఘ్నేశ్వరుడు
**ఏకదృక్కు** : సర్వం బ్రహ్మగాచూచేవాడు, బ్రహ్మజ్ఞాని, శుక్రాచార్యుడు, కాకి
**ఏకదృష్టి** : ఏకదృక్కు
**ఏకదేవుడు** : పరమేశ్వరుడు
**ఏకదేహుడు** : బుధుడు
**ఏకధురం** : ఒక్క బరువు మోసేది, నాగలిగాని బండిగాని మోసేఎద్దు
**ఏకధురీణం** : ఏకధురం, నాగలిగాని బండిగాని మోసేఎద్దు
**ఏకపక్షం** : ఒకే పక్షం
**ఏకపది** : నడవ తగిన తోవ, మార్గం
**ఏకభుక్తం** : పగలు రెండు జాములు దాటిన తర్వాత ఒక్కపూట మాత్రమే తినటం
**ఏకమగు** : కలియు
**ఏకలం** : ఏకవీడు, అడవిపంది
**ఏకవస్త్ర** : ఒకే వస్త్రం గలది
**ఏకవాదం** : ఒకే చేతిలో వాయింపబడే వాద్యం, బ్రహ్మమొక్కటే అని ప్రతిపాదించే అద్వైతవాదం
**ఏకవీరుడు** : ఎక్కటివీరుడు, అసహాయ శూరుడు
**ఏకసర్గుడు** : ఏకాగ్రతకలవాడు
**ఏకసూత్రం** : ఒకే తాడు గలది, డమరుకం
**ఏకస్వరం** : మల్లబంధ విశేషం

**ఏకాంగి** : ఒంటరి, సన్యాసి, భగవద్భక్తుడు
**ఏకాంగిపోరు** : ఎక్కటిపోరు, ద్వంద్వయుద్ధం
**ఏకాంగులు** : దంపతులు
**ఏకాంతం** : రహస్య ప్రదేశం, రహస్యం, అతిశయం, అవయవం
**ఏకాంతప్రదేశం** : రహస్య ప్రదేశం
**ఏకాకి** : ఒక్కడు, ఒంటరి
**ఏకాక్షి** : ఒకే కన్ను గలది, శుక్రాచార్యుడు, ఒంటికంటివాడు
**ఏకాగ్రత** : ఒకే విషయం మీద మనసు నిల్పడం
**ఏకాదశి** : పక్షంలో పదకొండో రోజు
**ఏకాయనుడు** : ఒకే మార్గం గలవాడు
**ఏకావళి** : ఒక అర్ధాలంకారం, ఒంటిపేటహారం
**ఏకీభావం** : ఒక్కటిగా కావటం, ఐక్యంకావటం
**ఏకు** : దూది మొ. వాటిని విడిపోయేటట్లు పంబతో శుద్ధిచేయు, తిట్టు, ఏకిన దూదిచుట్ట
**ఏకులరాట్నం** : ఏకులువడికే రాట్నం
**ఏకోదరుడు** : ఒకతల్లి కడుపున పుట్టినవాడు, సోదరుడు
**ఏగాని** : కానిలో సగం విలువ కలిగిన రాగి నాణెం, రెండు దమ్మిడీలు
**ఏగు** : దాటు, అతిక్రమించు
**ఏగుదెంచు** : వచ్చు
**ఏగు పెండ్లి** : పెళ్లి ఊరేగింపు, హేలి
**ఏచు** : అధికమగు, పెరుగు, చెలరేగు, కలుగు
**ఏట** : గొర్రె, మేక
**ఏటవారు** : పక్షవాతం
**ఏటికోళ్లు** : నమస్కారాలు
**ఏటుకాడు** : విలుకాడు
**ఏట్రింత** : భారద్వాజపక్షి
**ఏడం** : గొర్రె
**ఏడక** : ఆడగొర్రె
**ఏడాటం** : ఇబ్బంది కష్టం
**ఏడాది** : సంవత్సరం
**ఏడిక** : ఆడగొర్రె
**ఏడిపించు** : ఏడిచేటట్లు చేయు, బాధపెట్టు
**ఏడు** : ఆరునొకటి
**ఏడుగడ** : రక్షకుడు, నియంత
**ఏడుచు** : రోదనంచేయు
**ఏడ్తెర** : అతిశయం, ఏపు, పూనిక, వేగం, పరాక్రమం, కాంతి
**ఏణం** : పెద్దకళ్ళు గల నల్లమేక
**ఏణమదం** : కస్తూరి, ఒకానొక సుగంధ ద్రవ్యం
**ఏణలాంఛనుడు** : లేడి గుర్తుగా గలవాడు, చంద్రుడు
**ఏణాంకశిల** : చంద్రకాంత శిల, చలువరాయి
**ఏతం** : నీళ్ళెత్తే యంత్ర విశేషం, ఘటి యంత్రం
**ఏతరి** : దుర్ణయుడు, ఉద్ధతుడు, నిరంకుశుడు, స్వేచ్ఛావిహారి, లోభి
**ఏతాం** : నీరు తోడే యంత్ర విశేషం
**ఏద** : అవధానం, ఏకాగ్రత
**ఏదుపంది** : ముళ్లపంది
**ఏదుముల్లు** : శలాక, ఏదుపంది వెంట్రుక

**ఏధం** : సమిధ, వంటచెరకు

**ఏనస్వంతుడు** : పాపం గలవాడు, అపరాధం గలవాడు

**ఏనస్వి** : ఏనస్వంతుడు, తప్పుగలవాడు

**ఏనిక** : ఏనుగు

**ఏనికదిండి** : సింహం

**ఏను** : అయిదు

**ఏనుగు** : గజం, దంతావళం

**ఏనుగుకాలు** : బోదకాలు

**ఏనుగుకోల** : అస్త్రవిశేషం

**ఏనుగుగున్న** : గున్న ఏనుగు

**ఏపరించు** : ఏడిపించు,దు:ఖపెట్టు

**ఏపు** : ఆధిక్యం, అతిశయం, అధికం

**ఏబ్రాసి** : రోతపుట్టించేవాడు

**ఏమరపాటు** : పరాకు, ప్రమాదం, అకస్మాత్తుగా

**ఏమరిపాటు** : పరాకు, ప్రమాదం

**ఏమరుపాటు** : పరాకు, ప్రమాదం

**ఏరండం** : ఆముదపుచెట్టు

**ఏరాలం** : అధికం, పెద్దది

**ఏరాలు** : తోడికోడలు

**ఏరాళం** : అధికం, పెద్దది

**ఏరు** : ఎద్దులను కట్టి దున్నటానికి సిద్ధ పరచిన నాగలి

**ఏరుపాటు** : ఏర్పడటం, నిర్ణీతం, స్పష్టం

**ఏరువాక** : ఏటేటచేసే దుక్కికి ప్రారంభం, తొలిసారి నాగలితో దున్నటం

**ఏరువాకపున్నమ** : జ్యేష్ఠ పూర్ణిమ, రైతులు ఏరువాక సాగించే పున్నమి

**ఏర్పరించు** : ఏర్పాటుచేయు

**ఏలం** : కల్లు అమ్మటంలో ఒక విధం, కల్లుగీసే వాడు తోటలో వేసుకొనే గుడిసె

**ఏలకులు** : సుగంధ ద్రవ్య విశేషం

**ఏలపాటలు** : ఒకరకం శ్రామికగేయాలు

**ఏలాం** : కల్లుగీసేవాని గుడిసె

**ఏలాటం** : పరిహాసం

**ఏలిక** : ప్రభువు, రాజు

**ఏలికసాని** : రాణి, యజమానురాలు

**ఏలిదం** : చులకన

**ఏలుబడి** : పాలన

**ఏవ** : అసహం, రోత, నీచవృత్తి, ఏకాగ్రత, రోషం, అసహ్యం

**ఏవగించు** : అసహ్యించు

**ఏషణం** : ఇనుపబాణం, కురుపుల్ని చీల్చే ప్రక్రియ

**ఏషిత** : కోరేవాడు, పొందేవాడు

**ఏళక** : ఆడగొర్రె

## ఐ

**ఐందవం** : చంద్రునికి సంబంధించినది, చాంద్రమానం, చాంద్రాయణవ్రతం

**ఐంద్రజాలికుడు** : ఇంద్రజాలం చేసేవాడు, మోసగాడు

**ఐంద్రి** : జయంతుడు, అర్జునుడు, వాలి, మాలకాకి, తూర్పుదిక్కు

**ఐకమత్యం** : ఒకే అభిప్రాయం కలిగి వుండటం, ఏకమతిత్వం

**ఐక్యం** : ఏకత్వం, లీనం, మైత్రి

**ఐణేయం** : ఆడలేడికి సంబంధించినది (చర్మం మొ.) నల్లలేడి

**ఐదునొకటి** : ఆరు
**ఐరావతం** : ఇంద్రుడిఏనుగు, ఒకానొక పాము, నారింజ
**ఐరావతి** : ఐరావతం యొక్క భార్య, మెరుపు
**ఐరేని** : వివాహవేదికలో బొమ్మలు వేసి నిండుగా నీరుపోసి పెట్టే కుండలు
**ఐరేనికుండలు** : వివాహవేదికలో బొమ్మలు వేసి నిండుగా నీరుపోసి పెట్టే కుండలు
**ఐశ్వర్యం** : విబూది, పాలకత్వం, ఈశ్వర సంబంధమైనది

## ఒ

**ఒంజలి** : దు:ఖం, దు:ఖితుడు
**ఒంటరి** : ఏకాకి, అసహాయుడు, అసహాయ శూరుడయిన బంటు, ఏకవీరుడు
**ఒంటరితనం** : ఏకాకిత్వం, అసహాయత్వం
**ఒంటికొమ్ముదేవర** : ఏకదంతుడు, విఘ్నేశ్వరుడు
**ఒంటికొమ్ము వేలుపు** : ఒంటికొమ్ముదేవర, విఘ్నేశ్వరుడు
**ఒంటితలనొప్పి** : పార్శ్వపు నొప్పి
**ఒంటియ** : ఉష్ట్రం,లొట్టిపిట్ట
**ఒంటు** :అనుకూలించు, అంటు. తాకు, గ్రామసమూహం
**ఒంటె** : ఉష్ట్రం, లొట్టిపిట్ట
**ఒంటెద్దుబండి** : ఒకే ఎద్దునుకట్టేబండి
**ఒంట్లు** : అంకెలు
**ఒండు** : ఒకడు
**ఒండొరుడు** : అన్యోన్యం, పరస్పరం
**ఒందిలి** : దు:ఖం, దు:ఖితుడు
**ఒకటి** : ఒక్కటి, ఏకం, ఒక సంగతి లేదా విషయం, వేరు, అన్యం, సమానం
**ఒగరు** : షడ్రసాలలో ఒకటి, కషాయరసం
**ఒగిదగ** : జడబిళ్ళ, రాగిడి
**ఒగ్గం** : ఓదం, అవపాతం
**ఒగ్గాళం** : ఉగ్రం, భయంకరం
**ఒజ్జబంతి** : మేలుబంతి, వరవడి, విద్యార్థులు చూచి రాయటానికి ఉపాధ్యాయుడు రాసే పంక్తి
**ఒట్టు** : జనించు, కలుగు, ప్రజ్వలించు, ఉంచు, కాల్చు, లాగు
**ఒడంబడిక** : ఒప్పందం, సమ్మతి, సమ్మతి పత్రం
**ఒడబడిక** : ఒప్పందం, సమ్మతి, అంగీకార సంబంధపత్రం
**ఒడబాటు** : అంగీకారం, సంధి
**ఒడయడు** : రాజు, పతి, స్వామి, యజమాని, శ్రేష్ఠుడు
**ఒడలిమరువు** : మైమరపు, పారవశ్యం
**ఒడలు** : శరీరం
**ఒడి** : పిల్లలను కూర్చోబెట్టుకోవడానికి అనుకూలంగా ఉంచిన తొడలపైభాగం
**ఒడికట్టు** : వచ్చినారానిమ్మని భరించడానికి సిద్ధపడి ఒడికి తట్టుకొనే కట్టు, ఒడ్డాణం
**ఒడిదారం** :వృక్ష విశేషం
**ఒడిబియ్యం** : ఒడికట్టు బియ్యం
**ఒడియు** : హఠాత్తుగా పట్టుకొను, నశింప జేయు, ఒడుపువేసికొనివుండు
**ఒడుచు** : ఓడించు, నశింపజేయు, తీసివేయు, బాధించు, చంపు, అపహరించు, గ్రహించు
**ఒడుదొడుకు** : విషమం, కష్టస్థితి
**ఒడుపరి** : టక్కరి

**ఒడుంపు** : పట్టుకోవటం మొ.వాటికి అనుకూల స్థితి, వీలు

**ఒడ్డణం** : స్త్రీలు, యోగులు మొ.వారు నడుముకు ధరించే బంగారు మొ.పట్ట

**ఒడ్డాణం** : స్త్రీలు యోగులు మొ.వారు నడుముకు ధరించే బంగారు మొ.పట్ట

**ఒడ్డారం** : పంతం, ప్రతిఘటనం, వంకర మాట

**ఒడ్డు** : పందెంగాపెట్టు, పడవేయు, చాచు, అడ్డగించు, ప్రయోగించు

**ఒత్తగిల్లు** : పక్కకు ఒరుగు, చేరబడు

**ఒత్తడి** : రాపిడి, సమ్మర్ధం, బాధ, తరచుదనం

**ఒత్తరించు** : అతిక్రమించు, మించు

**ఒత్తు** : అణచు, అదుము, గోరు మొ. వాటితో నొక్కునిర్బంధించు, పీడించు,అన్యాయంగా వశపరచుకొను

**ఒదరు** : వాగు, అదరు, నిందించు

**ఒదలు** : వర్ధిల్లు

**ఒదుగు** : ముణుచుకొనివుండు, వెనుదీయు, కలిసిపోవు, దాగివుండు

**ఒదుగుబడి** : ముణుచుకొని వుండటం

**ఒదుగుబారు** : తొలగిపోవు

**ఒద్దిక** : విధం, ఒకవస్తువుకు సమానమైన బరువుగలరాయి, పడి

**ఒకగూడు** : సిద్ధించు, ప్రాప్తించు, జనించు, కలియు

**ఒనరించు** : కావించు, కలగజేయు, రచించు, నిర్మించు, నియమించు, సమర్పించు, చేయించు

**ఒనరిక** : పొందిక, పొంకం

**ఒనరు** : కలుగు, ఒప్పు, రుచించు, సరిపడు, ఇంపైనది, ఆనుకూల్యం

**ఒప్పం** : ఒప్పు, మెరుగు, ఆజ్ఞ, ఆనతి, సాక్షులు మొ.వారు చేసే సంతకం

**ఒప్పందం** : ఒడంబడిక

**ఒప్పగించు** : అప్పగించు

**ఒప్పచెప్పు** : అప్పగించు

**ఒప్పనం** : అర్పణం, ఇవ్వటం, అర్పితం

**ఒప్పమి** : ఆపద, దోషం, పరాభవ, వైరం

**ఒప్పరం** : తూము

**ఒప్పిదం** : అందం, చక్కదనం

**ఒప్పు** : తగు, కూడు, ప్రకాశించు, ఉత్తమమగు, అంగీకరించు, చక్కదనం, విధం, గుణం, అందమైన వస్తువు, సమ్మతి, సమ్మతం, విశ్వాసపాత్రం, మంచిది

**ఒప్పుకోలు** : ఒప్పుకోవటం, సమ్మతించటం

**ఒప్పులకుప్ప** : అందాలరాశి, సుందరి

**ఒబ్బట్లు** : బొబ్బట్లు, పోళిగలు

**ఒమ్ము** : ఒవ్వు, సరిపడు, బలుపు

**ఒయారం** : విలాసం, సౌందర్యం

**ఒయారి** : సుందరుడు, నిపుణుడు, విలాసం గల స్త్రీ

**ఒయ్యారం** : విలాసం, సౌందర్యం

**ఒయ్యారి** : సుందరుడు, నిపుణుడు, విలాసం గల స్త్రీ

**ఒయ్యారిభామ** : అందగత్తె

**ఒరగల్లు** : గీటురాయి, బంగారం మొ.వాటికి స్థాయిని నిర్ణయించే రాయి

**ఒరగు** : దిండు, తలగడ

**ఒరగొడ్డం** : వంకరమాట, వక్రోక్తి

**ఒరపిడి** : రాపిడి

**ఒరపు** : సంఘర్షణం, రాపుడు

**ఒరుపులాడి** : వరపులాడి, అందగత్తె

**ఒరయు** : రాచు, ఘర్షణంచేయు, గోకు, డీకొను, గీటుపెట్టు, పరీక్షించు

**ఒరలు** : దొరలు, విలపించు, ధ్వనిచేయు

**ఒరసు** : పోలిక

**ఒరిగ** : మొక్కు, నమస్కారం

**ఒరిమి** : మైత్రి, స్నేహం, దయ, ఆసక్తి

**ఒరియ** : ఉత్కళ దేశపుభాష

**ఒర్ర** : కటువు, కారంగలది, పరీక్షకోసం గీట్లురాయి మీద గీసే గీటు

**ఒలపక్షం** :పక్షపాతం

**ఒలయు** : ప్రవేశించు, వ్యాపించు, విసరు, అతిశయించు, కలుగు, తిరుగు, కోరు

**ఒలవి** : ఎత్తు, ఉన్నతత్వం

**ఒలి** : అపహరణం

**ఒలికిలి** : శ్మశానం

**ఒలుకు** : స్రవించు, కారు, వెలువడు, చిందు, చెదరు, చల్లు

**ఒలుచు** : ఊడదీయు, అపహరించు, పెల్లగించు

**ఒలె** : వస్త్రం

**ఒల్కు** : చిందు, చెదరు

**ఒల్లబోక** : అనాదరం

**ఒల్లమి** : ఇష్టపడకపోవటం

**ఒళ్ళు** : శరీరం

**ఒవ్వు** : వరి మొ.వాటిపన.క్రి.చెడు, పాడగు

**ఒసంగు** : ఇచ్చు, కలిగించు, ఒప్పగించు, దానం, కానుక

**ఒసపరి** : సుందరి, సుందరుడు, మనోహరి

**ఒసుకు** : చేపలుపట్టే సాధనం

**ఒసులు** : సడలు

**ఒళవు** : వీణాదండం, ప్రవాళం

## ఓ

**ఓంద్ర** : గాడిదకూత

**ఓంద్రించు** : ఓంద్రపెట్టు

**ఓకచెట్టు** : పుల్లని కాయలు కాసే ఒక చెట్టు

**ఓకర** : వమనం, వాంతి

**ఓకరింత** : వాంతిచేసుకోవటం, రోత

**ఓకిలి** : వాంతి

**ఓకిలింత** : వమనం, వాంతిచేసుకోవటం

**ఓకుడు** : వృషలుడు, శూద్రుడు, ఓరెం

**ఓగిరం** : ఆహారం

**ఓగు** : కీడు, ఒట్టు, హానికరం, దుష్టుడు

**ఓఘం** : సమూహం, ప్రవాహం, పరంపర

**ఓచవాడు** : దుష్టుడు, దుష్టురాలు

**ఓజ** : కాంతి, వికాసం, మహిమ, పోలిక, క్రమం, ధర్మం, ఉపాధ్యాయుడు, గురువు

**ఓజబంతి** : ఒరవడి బంతి

**ఓజస్సు** : బలం, వీర్యపుష్టి, ఉత్సాహం, ఎండ

**ఓజు** : ఉపాధ్యాయుడు, గురువు

**ఓట** : ఓటమి, కొంకు, వినయం

**ఓటకుండ** : పగిలిపోయిన కుండ

**ఓటమి** : ఓడటం, అపజయం

**ఓటవడు** : భయపడు

**ఓటికుండ** : పగిలినకుండ

**ఓటు** : ఓటమి, అపజయం

**ఓటుచేయు** : సమ్మతి తెలుపు, ఓటువేయు

**ఓటుపడు** : ఓడించు, అపజయంపాలగు

**ఓటుపుచ్చు** : ఓడించు, జయించు
**ఓట్రించు** : మోసపుచ్చు
**ఓడ** : నావ, పడవ
**ఓడంగి** : ఓడవాడు, పడవవాడు
**ఓడకూలి** : కేవు, ఆతరం
**ఓడచేయు** : ఓడేటట్లు చేయు, ఓడించు
**ఓడబేహారి** : నౌకావ్యాపారి
**ఓడవర్తకుడు** : సముద్రవ్యాపారి
**ఓడించు** : జయించు, అపజయం పొందించు
**ఓడిక** : ప్రవాహం
**ఓడిగిల్లు** : అపజయం పొందు
**ఓడు** : పారిపోవు, అపజయం పొందు, భయపడు, వెనుదీయు, లొంగు, కారు
**ఓడుపడు** : పరాజయం పాలు
**ఓడుపరచు** : ఓడించు
**ఓణీ** : పైట, యుక్తవయస్సు వచ్చిన కన్యలు పైన ధరించే వస్త్రం, పైటకండువా
**ఓదనం** : అన్నం, ఆహారం
**ఓదార్చు** : ఆశ్వాసించు, ఊరడించు
**ఓపిక** : తాలిమి, సామర్థ్యం
**ఓమం** : అజీర్ణవ్యాధిని నివారించే ఒక దినుసు, వాము
**ఓమటి** : అన్నం
**ఓమనగుంటలు** : బాలికా క్రీడావిశేషం
**ఓయారం** : సొగసు, అందం
**ఓయారి** : అందం, సొగసుదనం
**ఓర** : అంచు, హద్దు, వైపు, కడగంటిచూపు, విణ. పక్కగా తిరిగినది పక్కకుతొలగినది, అడ్డమైనది, అడ్డంగా
**ఓరగచ్చు** : పక్కకు ఒదిగించిన గోచి
**ఓరగాలి** : పెనుగాలి
**ఓరచూపు** : క్రీగంటిచూపు
**ఓరడి** : స్పర్థ, సంఘర్షం
**ఓరణం** : ఒకజాతిడేగ
**ఓరపాక** : దూలాలు లేకుండా గోడమీద నుంచి పక్కకు దింపిన శాల
**ఓరవలి** : రంగుచీర
**ఓరసించు** : తప్పుకొను
**ఓరిమి** : ఓర్పు, తారిమి
**ఓరుగాలి** : పెనుగాలి, చలిగాలి
**ఓరుపు** : ఓరిమి, తాలిమి, సహనం
**ఓరెం** : ఆహారం
**ఓర్చు** : సహించు, సమకట్టు, సమర్థమగు
**ఓర్వమి** : సహనం లేకపోవడం, అసూయ
**ఓలం** : రహస్యస్థానం, మరుగుపాటు, దాపరికం
**ఓలగం** : కొలువుకూటం
**ఓలగించు** : కొలుచు, సేవించు
**ఓలలార్చు** : స్నానం చేయించు
**ఓలాడు** : విహరించు, జలకమాడు
**ఓలిమి** : రహస్యస్థానం
**ఓళిగ** : బొబ్బట్టు
**ఓవిరం** : ఆహారం
**ఓషది** : మందుకు ఉపయోగించే మొక్క తీగ మొ.
**ఓషధీశుడు** : చంద్రుడు
**ఓష్ఠం** : పై పెదవి
**ఓష్ణం** : జ్వరం
**ఓసరించు** : తొలగజేయు, విడుచు
**ఓసరు** : తొలగు

**ఓహాటిల్లు** : భయపడు, జంకు

## ఔ

**ఔచితి** : ఔచిత్యం

**ఔచిత్యం** : యుక్తత్వం, ఉచితత్వం, తగి వుండటం

**ఔజసం** : బంగారం

**ఔడు** : పెదవి

**ఔత్కంఠ్యం** : తమకం, తహతహ

**ఔదనికుడు** : వంటవాడు, సూపకారుడు

**ఔదరికుడు** : ఉదరపోషణే పరమార్థంగా గలవాడు

**ఔదల** : తల, ముందల

**ఔదార్యం** : ఉదారత్వం, దాతృత్వం

**ఔదాసీన్యం** : ఉదాసీనత్వం, ఉపేక్ష, వైరాగ్యం

**ఔదాస్యం** : ఉదాసీనత్వం, ఉపేక్ష, వైరాగ్యం

**ఔద్ధత్యం** : ఉద్ధతి

**ఔన్నత్యం** : ఎత్తు, ఉన్నతి, గొప్పతనం

**ఔపమ్యం** : ఉపమ, పోలిక

**ఔబలం** : మల్ల క్రియా విశేషం

**ఔరగం** : పాముకు సంబంధించినది, ఆశ్లేషా నక్షత్రం

**ఔరసుడు** : ధర్మపత్నికి పుట్టిన కొడుకు

**ఔర్వాగ్ని** : బడబాగ్ని

**ఔషధం** : ఓషధులవల్ల కలిగేది

**ఔషధీపతి** : చంద్రుడు

**ఔష్మ్యం** : తాపం, వేడి

**ఔసుకాడు** : సొగసుకాడు, విలాసవంతుడు

## క

**కంక** : గోశీర్షచందనం, తామర పువ్వుల అత్తరువు

**కంకం** : రాపులుగు, పెద్ద మామిడి

**కంకటం** : కవచం

**కంకణి** : కంకణం గలవాడు, గజ్జె

**కంకణీక** : గజ్జె, హస్త సూత్రం

**కంకతి** : దువ్వెన, ఆడదుండుభ సర్పం

**కంకపత్రం** : ఒకరకం బాణం, రాపులుగు రెక్కలు కట్టినది

**కంకముఖం** : కాచిన లోహం పట్టుకొనే సాధనం పట్టుకారు

**కంకర** : ఇళ్ళు మొ.వాటికి ఉపయోగించే రాతి ముక్కలు

**కంకరగాడిద** : కంచరగాడిద

**కంకాలం** : ఎముకల గూడు, అస్థి పంజరం

**కంకాళం** : ఎముకల గూడు, అస్థి పంజరం

**కంకి** : జొన్న మొ.వాటి వెన్ను

**కంకు** : గద్దె దించు

**కంకేరువు** : బకం, కొంగ

**కంకేళి** : అశోకం

**కంఖాణం** : గుర్రం, వాహనం, ఒకరకం గుర్రం

**కంఖాణి** : గోడిగ, ఆడగుర్రం

**కంగవ** : స్థానం, ఇరవు, చోటు

**కంగాణం** : కళ్ళంలోని కావలి

**కంగారు** : యుద్ధం, కలవరం, కలత, కలవరపడినది

**కంగిస** : యుద్ధం

**కంగు** : జరీ మొ.వాటితో వంకరరగా ఏర్పరచిన కన్ను, తప్తమగు,చలించు, కదలు
**కంగులం** : హస్తం, చేయి
**కంగువు** : ప్రియంగువు, కొర్రలు
**కంగేళి** : అశోకా
**కంగోరు** : నిడువు కాసె
**కంచం** : భోజనపుపాత్ర, పళ్ళెం
**కంచరం** : ఒకరకం రథం
**కంచరగాడిద** : ఒక రకం రథానికి పూన్చే గాడిద
**కంచల** : రవిక
**కంచు** : రవిక
**కంచుతాళములు** : కంచుతో చేసిన తాళాలు
**కంచులి** : రవిక
**కంచుళి** : రవిక
**కంచె** : దున్ననిబీడు, చెముడు, సస్య రక్షణకోసం ఏర్పరచినది
**కంజం** : తలమీద పుట్టేది, వెంట్రుక, నీటిలో పుట్టేది, పద్మం, అమృతం
**కంజజుడు** : బ్రహ్మ
**కంజనుడు** : సుఖాన్ని పుట్టించేవాడు, మన్మథుడు
**కంజరం** : ఏనుగు, కడుపు, జిల్లేడు
**కంజాతం** : నీటిలో పుట్టేది, పద్మం
**కంజారం** : అమంగళకరమైనది, అశుభకరమైనది
**కంజుడు** : బ్రహ్మ
**కంటక** : ఒకరకం కందిరీగ
**కంటకం** : ద్వేషం, విరుద్ధవచనం, పరుష వాక్యం
**కంటకశ్రేణి** : వాకుడు, ముళ్ళపంది
**కంటకుడు** : ముల్లులాగా బాధించేవాడు, నీచశత్రువు
**కంటగించు** : ద్వేషంచూపు, రోతపడు
**కంటగిల్లు** : నొచ్చు
**కంటతల** : మొగలి
**కంటఫలం** : పల్లేరుకాయ
**కంటసరం** : మెడలో ధరించే ఒకానొక నగ
**కంటసరి** : కంటసరం, మెడలో ధరించే ఒక రకం నగ
**కంటాలువు** : వెదురు, వాకుడు, తుమ్మ
**కంటికొలికి** : నేత్రమూలం
**కంటిపువ్వు** : నేత్రరోగ విశేషం, కంటిలో ఏర్పడే పువ్వు
**కంటిపుసి** : దూషిక, నేత్రమలం
**కంటిపొర** : అక్షిపటలం, పర, కంటిలో ఏర్పడే పొర
**కంటివాలు** : చక్రాయుధం
**కంటు** : పగ, ద్వేషం, వైరం, శత్రువు
**కంటె** : చక్రాకారం గల కంఠాభరణం
**కంఠం** : మెడ, కంఠస్వరం, సమీపం
**కంఠధ్వని** : కంఠస్వరం
**కంఠనాళం** : గొంతునాళం
**కంఠపాశం** : ఏనుగు మెడతాడు, పలుపు తాడు, ఉరితాడు
**కంఠరోగం** : గండమాల, రోగవిశేషం
**కంఠశోషం** : గొంతుఎండటం, వ్యర్థ సంభాషణ
**కంఠశోషణం** : కంఠశోషం, గొంతు ఎండటం
**కంఠసూత్రం** : కంఠానికి కట్టుకొనేతాడు, మంగళసూత్రం

**కంథాగ్ని** : పక్షి, పిట్ట
**కంఠీరవం** : కంఠంలో ధ్వనికలది, సింహం, మదపుటేనుగు
**కంఠేరుడు** : పేదవాడు, దరిద్రుడు
**కండకావరం** : కొవ్వు, గర్వం
**కండచక్కెర** : పటికబెల్లం
**కండతుండములు** : ముక్కముక్కలు
**కండని** : రోలు, రోకలి
**కండరం** : శరీరంలోని మాంసభాగం
**కండవడం** : యవనిక, తెర
**కండువ** : ఉత్తరీయం
**కండూతి** : దురద, తీటకురుపు, గజ్జి, గోకటం
**కండోలం** : గంప, ఒంటె
**కండోళి** : మాలలు వాయించే ఒకరకం వీణ
**కండ్రిక** : ముక్కు, తునియ
**కంత** : రంధ్రం
**కంతి** : గడ్డవంటి రోగవిశేషం
**కంతు** : గడువు, నిర్ణీతకాలం
**కంతుడు** : మన్మథుడు
**కంతువు** : సుఖంగలవాడు, హృదయం, గాదె
**కంతోత్తరీయం** : పైట
**కంథ** : చింపిగుడ్డలను కూర్చికట్టిన బొంత, మట్టిగోడ, గ్రామం
**కంథం** : మేఘం
**కందం** : పశువులమూపు, మూపురం
**కందకం** : అగడ్త, పరిఖ
**కందణం** : మల్లబంధ విశేషం
**కందనం** : మల్లబంధ విశేషం
**కందనకాయ** : గుండెకాయ
**కందబారు** : నల్లగాఅగు, బొగ్గుపడు
**కందర** : గుహ, గుహవంటి కనుమ
**కందరం** : గుహ, గుహాకారంగా ఉండే కొండలనడిమి ప్రదేశం, కునుమ, అంకుశం, అల్లం, మొలక
**కందరికం** : వర్తకులు కూర్చునే బొంత
**కందర్పుడు**: మన్మథుడు
**కందళం** : కొత్తమొలక, అవ్యక్తమధుర ధ్వని, సూర్యచంద్రుల గ్రహణం, ఒకరకం అప్పచి
**కందళించు** : అంకురించు, సంతోషించు
**కందళికం** : కందళం
**కందాచారం** : సైన్యం
**కందు** : తాపంపొందు, నాన్చు, వాడిపోవు, కోపించు, నల్లనిది, నల్లమచ్చ, కళంకం, నలుపు, దు:ఖం, తాపం
**కందుకం** : బంతి, తలగడ
**కందురీగ** : ఎర్రతుమ్మెద
**కందువ** : ప్రదేశం, స్థానం, నివాసస్థానం, రహస్యస్థలం, మర్మం, రుతువు
**కందువు** : పెనం, నూలుబంతి, వంటయిల్లు
**కందెర** : కంటితెర, రెప్ప
**కంధరం** : నీటిని ధరించేది, మేఘం, ముస్తెచెట్టు, నీటిచిర్రికూర, శిరస్సును ధరించేది, మెడ
**కంప** : ముళ్ళపొద
**కంపణం** : ఆయుధవిశేషం
**కంపరం** : పాడె, శవవాహనం
**కంపాకం** : చలించేది, గాలి
**కంపు** : వాసన, సువాసన, దుర్వాసన
**కంపె** : తాంబూలపాత్ర

**కంబం** : స్తంభం, మల్లపరికరవిశేషం
**కంబడి** : కంబళం,గొంగళి
**కంబమయ్య** : నరసింహస్వామి
**కంబలం** : కంబళి, ఉన్నివస్త్రం
**కంబళి** : కంబళం, గొంగళి
**కంబళిపురుగు** : గొంగళిపురుగు
**కంబాలాట** : బాలక్రీడావిశేషం
**కంబు** : శంఖం
**కంబుకం** : శంఖం, కంఠం, తవుడు
**కంబుకంఠ** : శంఖం వంటి కంఠం గల స్త్రీ, స్త్రీ
**కంబుధరుడు** : కృష్ణుడు, శంఖం ధరించే వాడు
**కంబువు** : శంఖం, కంఠం, గొట్టం వంటి ఎముక
**కంబోకం** : తవుడు
**కంసం** : కంచు, పానపాత్ర, ఒకరకం కొలపాత్ర
**కంసకారుడు** : కంచు పనిచేసే ఒకజాతి వాడు, కంచరి
**కంసారి** : కంసుని శత్రువు, కృష్ణుడు
**కంసాలి** : స్వర్ణకారుడు
**కకపాల** : బైరాగులు చంకకు ధరించే సంచి
**కకపిక** : చెల్లాచెదరు
**కకాపిక** : చెల్లాచెదురు
**కకావికలు** : చెల్లాచెదరు
**కకుత్తు** : ప్రధానం, ఎద్దుమూపురం, రాజచిహ్నం (చామరం మొ.)
**కకుదం** : ప్రధానం, ఎద్దుమూపురం, చామరాది రాజచిహ్నం
**కకుద్మంతం** : గొప్పమూపురం గలది, ఎద్దు
**కకుద్మి** : మూపురం గలది, మూపురం గల ఎద్దు, రైవతుడనే రాజు
**కకుప్పు** : దిక్కు,శోభ, చంపకమాల, శాస్త్రం
**కకుభ** : దిక్కు, శోభ, చంపకమాల, శాస్త్రం
**కక్కపాల** : బైరాగులు చంకన ధరించే సంచి
**కక్కరం** : కఠినం, మోటైనది
**కక్కసం** : వాడిఅయినది, మోటైనది, ఘోరమైనది, ఇరుకైనది, దుష్కరత్వం, నిర్బంధం, ఒకరకం కొరడా
**కక్కసపడు** : ఇతరులపట్ల కఠినంగా ప్రవర్తించు
**కక్కాయదగ్గు** : కోరింత దగ్గు
**కక్కాయిదగ్గు** : కోరింత దగ్గు
**కక్కు** : వాంతిచేయు, వాంతి, రంపం మొ. వాటి పల్లు
**కక్కురితి** : లోభం, ఆశ
**కక్కుర్తి** : లోభం, ఆశ
**కక్కెర** : పక్షి విశేషం
**కక్ష** : చంకలో పుళ్ళులేచే ఒక రోగం, ఏనుగుల నడుముకు కట్టేమోకు, ఒడ్డాణం
**కక్షం** : వెనుకకు దోపుకొనే దోవతి కొంగు, లత, ఎండిన అడవి, ఒడ్డాణం
**కక్షపాల** : బైరాగుల చంకకు కట్టే సంచి
**కగ్గం** : వివర్ణమగు
**కగ్గు** : వివర్ణమగు
**కచేరి** : కార్యాలయం, న్యాయస్థానం
**కచేలం** : రాతప్రతులకు కట్టే దారం మొ.
**కచ్చ** : వెనుకకు దోపుకొనే ధోవతి కొంగు

**కచ్చి** : నేత కార్మికుడు లాకలను పడుగలో దూర్చే సందు
**కచ్చితం** : ఎచ్చు తగ్గులు లేకుండ సరిగా ఉండేది
**కచ్చు** : గవ్వలాట మొ. ఆటల్లో కాయలు నడుపు, గర్వం, బింకం
**కచ్చె** : కలహం, విరోధోక్తి
**కచ్చెపోతు** : కలహశీలుడు
**కచ్చేరి** : కార్యాలయం, న్యాయస్థానం
**కచ్ఛ** : కౌపీనం, గోచి, ఈలపురుగు
**కచ్ఛం** : తటం, దరి, పడవలో ఒక భాగం, తాబేలు, బొచ్చె
**కచ్ఛపం** : తాబేలు, కుబేరుడి నవ నిధుల్లో ఒకటి, మల్లబంధ విశేషం
**కచ్ఛపి** : ఆడతాబేలు, సరస్వతి యొక్క వీణ, మొటిమ
**కచ్ఛిలాలు** : వస్త్రవిశేషం
**కచ్ఛువు** : విచర్చిక, గజ్జి
**కజాయం** : భక్ష్యవిశేషం, అపూపం
**కజ్జ** : భక్ష్యవిశేషం, అపూపం
**కజ్జలం** : కాటుక, సిరా, మేఘం, కలువ
**కజ్జాయం** : భక్ష్యవిశేషం, అపూపం
**కజ్జికాయ** : భక్ష్యవిశేషం
**కజ్జురం** : ఒకానొక ఫలవృక్షం
**కటంబం** : వాద్యం, బాణం
**కటంబకుడు** : కూరలు వండేవాడు
**కటంభర** : ఆడఏనుగు
**కటకట** : కొరకటంలో ధ్వనికి అనుకరణం, బాధాతప్తసంతాపసూచకం
**కటకటాలు** : ఇనుప ఊచలతో ఏర్పాటు చేసే అడ్డు
**కతం** : కారణం, హేతువు, చిల్లచెట్టు
**కతుకు** : తిను, కుక్క మొ. కొంచెంగా తిను
**కత్తరించు** : చలింపజేయు, ఖండించు
**కత్తి** : ఖడ్గం, ఆయుధ విశేషం
**కత్తిపిడి** : కత్తిని పట్టుకోడానికి వీలుగా కఱ్ఱతో చేసిన భాగం
**కత్తిరించు** : చలింపజేయు, ఖండించు
**కత్తెర** : కత్తిరించడానికి వాడే సాధనం
**కత్తెరకాలు** : పల్లకి కాళ్ళకు అడుగున పోటీగా అమర్చే మార్పు కాలు
**కత్రించు** : ఖండించు
**కథ** : కత, చరితం, చెప్పటం, ఒకరకం గద్యగ్రంథం
**కదంబం** : మిశ్రం, కలపం
**కదనం** : వధ, యుద్ధం, మర్దనం, విహ్వాంత్వం, పాపం
**కదరం** : రంపం
**కదలాడు** : చలించు
**కదలు** : చలించు, బయలుదేరు, దండెత్తు, నడచు, పారిపోవు, నశించు, చలనం, ప్రయాణం
**కదలుమొన** : మల్లబంధ విశేషం
**కదళి** : అరటిచెట్టు, ఒకజాతి లేడి
**కదించు** : కదియుజేయు, గ్రహించు, దగ్గరకుచేర్చు, కట్టు, కూర్చు, బిగించు
**కదియు** : కలియు, సమీపానికి వచ్చు, తగులు, కలుగు, ఎదిరించు, పొందు
**కదురు** : కలుగు, అతిశయించు, వ్యాపించు, విజృంభించు, నూలు వడికే సాధనం
**కద్దమి** : చైత్రపూర్ణిమ

**కద్రూజం** : పాము
**కనకం** : బంగారం, సంపెంగ, ఉమ్మెత్త, మోదుగు
**కనకదండెలు** : ఒకరకం వస్త్రాలు
**కనకముఖరి** : స్వర్ణముఖీనది
**కనకాంగి** : బంగారు వంటి మేను కలది, స్త్రీ
**కనకాంబరం** : బంగారువస్త్రం, ఒకరకం పువ్వు
**కనకాద్రి** : మేరుపర్వతం
**కనకాభిషేకం** : బంగారు నాణేలతో చేసే అభిషేకం
**కనరు** : కోపపడు, కోపం, వెగటు, వెగటైనది
**కనలు** : కోపం, వెగటైనది
**కనికరం** : కరుణ, దయ, శోకం
**కనిపించు** : కనపడు, ప్రసవింపజేయు, పొందజేయు, చూపించు
**కనిష్ఠం** : ఒకానొక లవణం, మిక్కిలి అల్పమైనది
**కనీనిక** : చిటికినవేలు, కంటినల్లగుడ్డు
**కనీయసం** : రాగి
**కనీయుడు** : మిక్కిలి అల్పుడు, తమ్ముడు
**కనుకట్టు** : కన్నుమూయు, మాయచేయు, కళ్ళకు కట్టే కట్టు, ఇంద్రజాలం
**కనుకలి** : చూపు, దృష్టి
**కనుగీటు** : కనుగొలుపు, కనుసైగచేయు
**కనుగ్రుడ్డు** : నేత్రగోళకం
**కనుచీకటి** : సంధ్యాకాలంలోని రేచీకటి
**కనుపట్టు** : చూపట్టు, కనపడు, గోచరమగు
**కనుపాప** : నేత్రావయవ విశేషం
**కనుపు** : వెదురు, చెరకు మొ.వాటిలోని గ్రంథి
**కనుబేటం** : వలపు, మోహం, చూడటంవల్ల కలిగే అనురాగం
**కనుమ** : రెండుకొండల మధ్య సందు తోవ, కాంతారం
**కనుమరి** : ఇనుపపనిచేసేవాడు, కమ్మరి
**కనుమారి** : పర్వతసానువు
**కన్నం** : రంధ్రం, బిలం, దొంగలు తవ్వే సొరంగం
**కన్నర** : దురవస్థ, దు:ఖం, కష్టం
**కన్నరి** : దు:ఖితుడు
**కన్నాగు** : నిద్రించు
**కన్నియ** : వివాహంకాని స్త్రీ, కూతురు, మొదటిది, లేతది, కొత్తది
**కన్నీరు** : అశ్రువు
**కన్ను** : నేత్రం, చూపు
**కన్నుకట్టు** : కనులకు కట్టే కట్టు, ఇంద్రజాలం
**కన్నులమ్రాను** : చెరకు, ఇక్షువు
**కన్నెబావి** : చిన్నబావి
**కన్పట్టు** : కనబడు
**కన్పాప** : నేత్రావయవ విశేషం
**కన్య** : వివాహంకాని స్త్రీ, కూతురు, మొదటిది, లేతది, కొత్తది
**కన్యాత్వం** : కన్నెతనం
**కన్యాశుల్కం** : కన్యకు వెలగా ఇచ్చేధనం, ఉంకువ
**కపటం** : కైతవం, మోసం
**కపటించు** : కపటమెంచు, మోసం చేయ దలచు

**కపర్దకం** : గవ్వ, శివుని జడముడి
**కపర్ధి** : శివుడు
**కపాలం** : తలపుర్రె, యతుల భిక్షాపాత్ర, రెండు పక్షాలవారు సమాన లాభనష్టాలతో చేసుకొనే సంధి
**కపాలి** : కపాలం గలవాడు, శివుడు, బ్రాహ్మణ కన్యకు తీవరునివల్ల పుట్టిన సంకరుడు
**కపి** : కోతి, పంది, సూర్యుడు, విష్ణువు, ఉసిరిక, ఏనుగు
**కపిత్థం** : వెలగచెట్టు, అభినయహస్తం
**కపిల** : కపిలగోవు, ఇరుగుడుచెట్టు, మెరుపు, ఒకరకం ఇత్తడి
**కపిలగోవు** : పుల్లావు, పింగళవర్ణం గల ఆవు
**కపుడు** : నీరు తాగేవాడు, వరుణుడు
**కపురం** : కర్పూరం
**కపురు** : సొగసు, శోభ
**కపోతం** : గువ్వ, పావురం, పక్షి, బూడిద రంగు
**కపోతి** : ఆడపావురం
**కపోలం** : గండం, చెక్కిలి
**కప్ప** : మండూకం, భేకం
**కప్పం** : పన్ను, కానుక
**కప్పతాళం** : ముద్దబీగం
**కప్పనం** : కప్పం, పన్ను
**కప్పరం** : సంభ్రమం, తొట్రుపాటు
**కప్పిపుచ్చు** : మరుగుపరచు, దాచు
**కప్పు** : ఆచ్ఛాదనం, నలుపు, దంతక్షతం, నీలం, నల్లనిది, ఆచ్ఛాదించు, మరుగుపరచు, బంధించు, వ్యాపించు
**కప్పురం** : కర్పూరం
**కప్పురపుటరటి** : కర్పూరపు అరటి, ఒకరకం అరటి
**కప్పురా** : నీలమణి, ఇంద్రనీలం
**కప్పెట** : పక్షివిశేషం
**కప్పెర** : కపాలం, భిక్షాపాత్ర, కుంపటి
**కప్రం** : కప్పురం
**కఫం** : శ్లేష్మం, తెమడ
**కఫణి** : కర్పూరం, మోచేయి
**కఫి** : కఫరోగం గలవాడు
**కబంధం** : తల లేకపోయినా ప్రాణ వాయువుతో ఆడే మొండెం, కడుపు, మబ్బు, సముద్రం
**కబరి** : కొప్పు
**కబళం** : అన్నం మొ.వాటి ముద్ద, ఒక రకం చేప
**కబళించు** : మింగు, పట్టుకొను
**కబుర్లు** : వృత్తాంతం, దంభం
**కబ్బం** : కావ్యం, ప్రబంధం
**కమండలువు** : సన్యాసులు గాని బ్రహ్మచారులు గాని ఉపయోగించే పాత్ర
**కమఠం** : తాబేలు, మునుల భిక్షాపాత్ర
**కమతం** : సాగుబడి, సేద్యం, కృషి
**కమనీయం** : కామింపదగినది, కోరదగినది, మనోహరం, ఇంపైనది
**కమరి** : ఒడ్డాణం
**కమరు** : ఒడ్డాణం, కాలు, ఉడుకు, జీర్ణమగు, కాలుపు
**కమలం** : తామర, క్లోమం, కత్తిఒర
**కమలధరుడు** : సూర్యుడు
**కమలమిత్రుడు** : సూర్యుడు

**కమలాలయ** : లక్ష్మి
**కమలిని** : తామరతీగ, పద్మసమూహం, తామరకొలను
**కమలు** : కాలు, దగ్ధమగు, వైవర్ణ్యం
**కమసాలవాడు** : లోహకారుడు
**కమాను** : విల్లు, ధనుస్సు
**కమికిలి** : పాణివిశేషం, పట్టిలి, పుడిసిలి
**కమిత** : కాముకుడు
**కముజు** : కపింజలపక్షి
**కమ్మ** : శాకనాళం, కాడ,తాటాకు, లేఖ, చెవి ఆభరణం, శూద్రులలో ఒక కులం
**కమ్మనీరు** : పన్నీరు
**కమ్మపంజులు** : ఆభరణ విశేషం, రత్నాలు
**కమ్మపూత** : పరిమళద్రవ్యలేపం, అంగరాగం
**కమ్మరి** : లోహకారుడు
**కమ్మరు** : ఒడ్డాణం
**కమ్మలు** : కర్ణాభరణ విశేషం, చెవికి పెట్టుకొనే నగలు
**కమ్మవిలుకాడు** : మన్మథుడు
**కమ్మి** : బట్ట యొక్క అంచు
**కమ్రం** : కాముకం, మైథునేచ్ఛ గలది, మనోహరమైనది, ఇంపైనది
**కయిమోడ్పు** : నమస్కారం
**కయివ్రాలు** : సంతకం
**కయ్య** : కాలువ, ఏరు, నది
**కయ్యం** : యుద్ధం, జగడం, కలహం
**కయ్యాలక్రచ్చ** : కలహశీలుడు, జగడాలమారి
**కర** : తరంగం, ఒకరకం వంతెన, తీరం
**కరం** : అత్యంతం, మిక్కిలి
**కరంకం** : కొబ్బరిబుర్ర, కమండలం, కపాలం, అస్థిపంజరం
**కరండం** : వెదురు మొ.వాటితో చేసిన పూలసజ్జ, తేనెతుట్టె, కత్తి, కారిజం
**కరండిక** : వెదురు మొ.వాటితో చేసిన పూలసజ్జ, బరణి
**కరంభం** : పెరుగుతో కలిపిన పేలపిండి, అనేక వస్తువులు కలిస్తే పుట్టే వాసన
**కరక** : హరీతకి, కరకచెట్టు
**కరకం** : కమండలం, కొబ్బరిబుర్ర, కపాలం, అస్థిపంజరం
**కరకర** : ఆధిక్యం
**కరకరి** : చలం, పట్టుదల
**కరకు** : కఠినం, క్రూరం, పదునైనది, బిరుసైనది, దట్టం, సాంద్రం, కాఠిన్యం, శౌర్యం, రంపం
**కరకుగిలు** : బిరుసగు
**కరకుగిల్లు** : బిరుసగు
**కరకుట్లు** : కాల్చి పక్వం చేయటానికి గసికకు గుచ్చిన మాంసం ముక్కలు
**కరుకుదనం** : కాఠిన్యం, పరుషత్వం
**కరకుదుమ్ము** : ఇసుక
**కరగసం** : రంపం
**కరుగు** : పోతపోసే అచ్చు, కరగేమూస, వరిపొట్ట కర్ర, గర్భం
**కరగోడ** : వెలుగు నాటడానికి పొడిమట్టితో ఏర్పరచిన గోడ
**కరగ్రహణం** : పాణిగ్రహణం, పెళ్ళి
**కరగ్రహం** : పన్ను పుచ్చుకోవటం, పాణి గ్రహణం, పెళ్ళి
**కరచు** : కొరకు, కాటువేయు
**కరటం** : ఏనుగు చెక్కిలి, వాద్య విశేషం, కుంకుమపువ్వు చెట్టు

**కరటి** : పెద్ద చెక్కిలి గలది, ఏనుగు

**కరణం** : గ్రామపు లెక్కలు రాసేవాడు, గణకుడు

**కరణి** : విధం, రీతి, చందం

**కరణికం** : కరణం యొక్క వృత్తి, గణక వృత్తి

**కరడు** : తరంగం, అల

**కరతాళం** : చప్పట, చేతులతో వాయించే తాళం

**కరతాళి** : కరతాళం

**కరతిత్తి** : తమలపాకులు మొ. ఉంచుకునే చేతి సంచి

**కరద** : ఆలాపం, చాషణం, మాట్లాడటం

**కరదం** : కానుక, అప్పనం

**కరదివియ** : కరదీపిక

**కరదివ్వె** : కరదీపిక

**కరదీపం** : దివిటీ

**కరదీపిక** : దివిటీ

**కరపత్రం** : రంపం, జలక్రీడ, చిన్న పత్రిక

**కరపాలిక** : చిన్నకత్తి, దుడ్డుకర్ర

**కరపించు** : బోధించు, నూరిపోయు

**కరపీడనం** : పాణిపీడనం, పెళ్ళి

**కరభం** : మణికట్టు మొదలు చిటికిన వేలు దాకా గల వెలుపలి భాగం

**కరమట్టం** : పోక చెట్టు

**కరవాక** : సముద్రపు గట్టున ఉండే చెమ్మనేల

**కరవాడి** : మిక్కిలి వాడి అయినది

**కరవాడు** : లోహకారుడు సుత్తితో పాత్రలను సాగగొట్టేటప్పుడు లోపల ఒత్తుగా పెట్టే ఇనుప కమ్మి

**కరవాలు** : కత్తి

**కరవీరం** : కత్తి, గన్నేరు చెట్టు, వల్లకాడు

**కరవీరి** : పుత్రవతి అయిన స్త్రీ, అదితి, మంచి ఆవు

**కరవు** : అనావృష్టి, కాటకం

**కరశూకం** : చేతిగోరు

**కరా** : తీక్షణమైన

**కరాంబుకం** : నీటి ఉసిరి

**కరాతు** : మల్లబంధ విశేషం

**కరామ్లం** : ఓకచెట్టు, కరాంబుకం

**కరాళం** : భయానకం, ఎత్తయినది, విశాలం. చమురులో వేసిన సంబారు

**కరాళి** : దుష్టం, చెడ్డది, భయంకరమైనది

**కరాళించు** : అరచు, బొబ్బరించు, సకిలించు, మొరుగు

**కరాళికం** : వృక్షం, కత్తి

**కరి** : నిదర్శనం, హద్దు, నియమం, లక్ష్యం, సాక్షి

**కరిక** : ఆడ ఏనుగు, గోటినొక్కు

**కరిణి** : ఆడ ఏనుగు

**కరిదారకం** : ఏనుగును చీల్చేది, సింహం

**కరినేస్తి** : శ్రీకృష్ణుడు

**కరిపక్కం** : కృష్ణపక్షం, చీకటి పక్షం

**కరిమాచలం** : సింహం

**కరిమానికం** : ఇంద్రనీలమణి

**కరివదనుడు** : విఘ్నేశ్వరుడు

**కరివేపచెట్టు** : కూరలలో సువాసన కోసం వాడే ఆకునిచ్చే చెట్టు

**కరివేము** : కూరలలో వాడే ఆకునిచ్చే చెట్టు

**కరివేలుపు** : విఘ్నేశ్వరుడు

**కరివేల్పురిక్క** : శ్రవణా నక్షత్రం

**కరిసనం** : కృషి, సేద్యం

**కరిసించు** : ఢీకొను, ఎదిరించు

**కరీరం** : వెదురు మొలక, కుండ, వెణుతురు వృక్షం

**కరీషం** : ఏరుపిడక, పేడ

**కరీషాగ్ని** : పిడకనిప్పు

**కరుకుట్లు** : కాల్చి పక్వం చేయటానికి గసికకు గుచ్చిన మాంసంముక్కలు

**కరుగు** : పోతపోసే అచ్చు, వరిపొట్టు కర్ర గర్భం

**కరుడు** : గట్టిపడిన ముద్ద

**కరుడు గట్టు** : ముద్దగుట్టు, పిండమగు

**కరుణ** : కనికరం, దయ

**కరుణామయుడు** : కరుణతో నిండిన హృదయం గలవాడు, దయామయుడు

**కరుణించు** : దయతో ఇచ్చు, కనికరించు

**కరుదులు** : నేర్పులు

**కరుము** : కర్మ, పని, పాపపుణ్యాల ఫలం

**కరమపుసాకిరి** : సూర్యుడు

**కరుమలి** : కమ్మరి

**కరువ** : కొండ, పర్వతం

**కరువటిల్లు** : కంపిల్లు, వణుకు

**కరువలికొడుకు** : వాయుపుత్రుడు, హనుమంతుడు, భీముడు

**కరువలిపట్టి** : వాయుపుత్రుడు, హనుమంతుడు, భీముడు

**కరువలివారువం** : జింక, వాయుదేవుని వాహనం

**కరువలివిందు** : అగ్ని దేవుడు

**కరువు** : పోతపోసే అచ్చు

**కరుసు** : పరుషవచనం

**కరేణువు** : పెద్దకొక్కెర

**కరోటకం** : పెట్టె

**కరోటి** : పుర్రె

**కరోటుడు** : భృత్యుడు, కొలువుకాడు

**కరోపం** : పిడక

**కర్కం** : కుళీరం, అద్దం, కుండ, తెల్లగుర్రం

**కర్కటం** : ఎండ్రి, కొక్కెర, తామరదుంప, త్రాసుదండం యొక్క వంపయిన కొన

**కర్కటకం** : ఎండ్రి, కొంగ, తామర దుంప, వృత్త రేఖను గీయటానికి ఉపయోగించే సాధనం (కంపసెస్)

**కర్కటి** : ఆడపీత

**కర్కరం** : దృఢం, కఠినం, ముద్గరం, అద్దం, కంకరరాయి

**కర్కశం** : కరకయినది, గట్టిది

**కర్కశపెట్టు** : బాధపెట్టు

**కర్కాటకం** : ద్వాదశరాశుల్లో నాలుగో రాశి

**కర్జం** : కార్యం, పని

**కర్జకాయ** : భక్ష్య విశేషం

**కర్జూరం** : ఖర్జూర వృక్షం

**కర్ణం** : చుక్కాను, చెవి, గంగాళం మొ.వాటికి చెవివలె అమర్చినడి పిడి

**కర్ణగ్రాహుడు** : కర్ణధారుడు, ఓడనడిపేవాడు

**కర్ణజలూక**: జలగవలె ఉండి చెవిలో దూరేది, జెర్రి

**కర్ణధారి** : ఓడనడిపేవాడు

**కర్ణ పత్రం** : కర్ణపాళి, చెవితమ్మె

**కర్ణపాళి** : చెవితమ్మి, కర్ణాలంకార విశేషం

**కర్ణభేరి** : చెవిలోని భాగం

**కర్ణమలం** : పింజూషం, గులిమి
**కర్ణవర్జితం** : కర్ణహీనం, చెవిలేనిది, సర్పం, పాము
**కర్ణవేష్టం** : కర్ణాభరణం, చెవినగ
**కర్ణవేష్టనం** : కర్ణాభరణం, చెవినగ
**కర్ణిక** : చెవికమ్మ, చేతినడిమివేలు
**కర్ణికాచలం** : మేరుపర్వతం
**కర్ణుడు** : కుంతి కన్యగా ఉన్నపుడు సూర్యుని వల్ల కలిగిన కొడుకు
**కర్త** : చేసేవాడు
**కర్తని** : కత్తెర
**కర్తరి** : కత్తెర, యోగభేదం
**కర్తారుడు** : మహమ్మదీయుల దేవుడు
**కర్త్రి** : చురకత్తి, కత్తెర
**కర్దమం** : బురద, పాపం, మాంసం
**కర్పటం** : చెమట మొ. తుడుచుకోవడానికి ఉపయోగించే రుమాలు
**కర్పరం** : కొప్పెర, పుర్రె, వెన్నెముక, నిప్పు
**కర్పూరం** : పచ్చకర్పూరం, ఘనసారం, హారతి కర్పూరం
**కర్పూరగంధులు** : వస్త్ర విశేషం
**కర్బురుడు** : రాక్షసుడు
**కర్మం** : పని, విధ్యుక్తధర్మం, కారక విశేషం
**కర్మంది** : కర్మందుడనే రుషిచే రచింపబడిన భిక్షుసూత్రాలను అధ్యయనం చేసేవాడు, మస్కరి
**కర్మకారుడు** : ఎప్పటిపనికి అప్పుడు కూలి తీసుకోకుండా వెనకటి ఫలానికిగాని రాబోయే ఫలానికిగాని పనిచేసేవాడు
**కర్మకీలకుడు** : రజకుడు
**కర్మక్షేత్రం** : కర్మభూమి, భరతవర్షం
**కర్మభూమి** : భరతభూమి
**కర్మయుగం** : కలియుగం
**కర్మసాక్షి** : పని చేస్తుండగా చూచేవాడు, సూర్యుడు
**కర్మాగారం** : పనిచేసేచోటు
**కర్మారుడు** : కమ్మరవాడు
**కర్మితుడు** : క్షీణింపజేయబడినవాడు, పీడింపబడినవాడు
**కర్మువు** : కర్మ, పని
**కర్ర** : కొయ్య, దండం, రేక
**కర్రతేనె** : ఒకరకం తేనె
**కర్రి** : నల్లనిది
**కర్రు** : నాగలి దుంపకు అమర్చిన ఇనపపాళం
**కర్వరి** : పార్వతి, ఇంగువ చెట్టు ఆకు, భూమి, ఆడపులి, రాక్షసి
**కర్వరుడు** : రాక్షసుడు
**కర్వు** : పోతపోసే అచ్చు
**కర్వుడు** : మన్మథుడు
**కర్షకుడు** : లాగేవాడు, దున్నుకొని బతికేవాడు
**కర్షఫల** : ఉసిరిక
**కర్షణి** : క్షీరిణీ వృక్షం
**కలం** : లేఖిని, రాతిసాధనం, నావ, ఓడ
**కలంకం** : గుర్తు, మరక, అపవాదు, తప్పు
**కలంచు** : కలతపెట్టు
**కలంజం** : విషంపూసిన బాణంతో చంపబడిన మృగాదికం, పొగాకు
**కలంబం** : బాణం, కడపచెట్టు,గుంపు
**కలక** : వ్యాకులత, కలత, సంక్షోభం

**కలకంఠం** : మధురమైన కంఠధ్వని కలది, కోకిల

**కలకంఠి** : కోకిల కంఠం వంటి కంఠ గలది స్త్రీ

**కలకండ** : పటికబెల్లం

**కలకలం** : గుంపులో పుట్టే పెద్ద ధ్వని, వీణాదుల ధ్వని

**కలకాలం** : ఉన్నంతకాలం, ఎల్లకాలం

**కలకు** : కళ్ళం, యుద్ధం, చోటు

**కలకూజిక** : కులట, రంకుటాలు

**కలక్వాణం** : కూకురు గుండె పిట్ట, తుమ్మెద

**కలగబడు** : కలతపడు

**కలగల్పు** : కలుపుగోలుతనం

**కలగు** : కలతపడు

**కలగండు** : క్షోభం

**కలగుండువడు** : కలతపడు

**కలగొను** : క్షోభించు, వ్యాకులపడు

**కలఘోషం** : అవ్యక్త మధురధ్వని కలది, కోకిల

**కలచియాడు** : కలచు, క్షోభపెట్టు

**కలచు** : వ్యాకులపెట్టు, క్షోభపెట్టు, కామవికారం కలిగించు

**కలటం** : కప్పు పటలం

**కలత** : క్షోభం, వ్యాకులితం

**కలతపడు** : కలగు, క్షోభించు

**కలతపరచు** : సంక్షోభింపజేయు

**కలతపెట్టు** : క్షోభింపజేయు

**కలతెరుగు** : ఉన్నరూపు, యథాతథం

**కలధ్వని** : అవ్యక్త మధురధ్వని కలది. అవ్యక్త మధుర ధ్వని, నెమలి, కోకిల

**కలనం** : చిహ్నం, దోషం, పట్టుకోవటం, గ్రాసం

**కలనితపసి** : కలహ ప్రియుడైన ముని, నారదుడు

**కలను** : స్థానం, ప్రదేశం, యుద్ధం

**కలప** : నాగలి

**కలపం** : కలపటం, లేపనద్రవ్య విశేషం

**కలపకట్టియ** : కలం, గంటం, లేఖిని

**కలపనగంప** : కలమవేలుడు

**కలబంద** : ఒకానొకమందు మొక్క, ఘృతకుమారి

**కలబడు** : ఢీకొను, కలియబడు, కలహానికి సిద్ధమగు

**కలబెట్టు** : కలిసేటట్లు చేయు

**కలమం** : ఒకజాతి వరిపైరు, లేఖిని, మొలక

**కలమగర్భం** : పొట్టకర్ర

**కలముదు** : చోరుడు, దొంగ

**కలయబడు** : కలియు, కూడు

**కలయంపి** : స్థలశుద్ధికోసం పేడతో కలిపి చల్లే నీరు, కస్తూరి మొ. కలిపి చల్లేనీరు

**కలయిక** : కూడిన సంబంధం, కూటమి

**కలయు** : చేరు, కూడు, పొందు, రమించు, ఏకమగు

**కలరవం** : అవ్యక్త మధురధ్వని, కోకిల, పావురం

**కలరా** : వాంతులు విరేచనాలు అయ్యే భయంకర అంటువ్యాధి

**కలలం** : గర్భపిండం, మావి, తామ్రకలశం, కిలం

**కలవంటకం** : అనేక పదార్థాలు కలిపి చేసిన వంటకం, మిశ్రాన్నం, పులిహోర మొ.

**కలవడం** : గోముఖం, అలకటం

**కలవబడు** : ఎదిరించు

**కలవరం** : కలత, క్షోభ, చింత

**కలవరపడు** : కలతపడు

**కలవరపాటు** : క్షోభపడటం, కలత, చాంచల్యం

**కలవరింత** : కలవరించటం, నిద్రలో గొణగటం

**కలవలం** : తడబాటు

**కలవలపాటు** : తడబాటు

**కలవాడు** : హితుడు, ధనవంతుడు

**కలశం** : ఘటం, గుడిమీద ఉండే కలశాకార శిఖరం

**కలశజన్ముడు** : కలశంలో పుట్టినవాడు, అగస్త్యుడు

**కలశపయోరాశి** : పాలసముద్రం

**కలశరత్నాకరం** : పాలసముద్రం

**కలశవారధి** : పాలసముద్రం

**కలశాబ్ధి** : పాలకడలి

**కలశి** : పెరుగు చిలికే కుండ, కలశం

**కలశోదధి** : పాలసముద్రం

**కలసి** : పెరుగు చిలికేకుండే కలశం

**కలసివచ్చు** : అబ్బివచ్చు, కూడివచ్చు

**కలవలం** : తడబాటు

**కలహం** : తగాదా, జగడం, యుద్ధం, కత్తిఒర

**కలహంస** : బూడిదరంగు గల హంస, రాజహంస

**కలహకారి** : జగడగొండి, కలహశీలుడు

**కలహప్రియుడు** : జగడాలు ఇష్టమైనవాడు, నారదుడు

**కలహశీలుడు** : జగడాలమారి

**కలహాశనుడు** : కలహాలు తిండిగా గలవాడు, నారదుడు

**కలహించు** : జగడమాడు

**కలాకురం** : సారసం, బెగ్గురపక్షి

**కలహప్రియుడు** : జగడాలు ఇష్టమైనవాడు, నారదుడు

**కలహశీలుడు** : జగడాలమారి

**కలహాశనుడు** : కలహాలు తిండిగా గలవాడు, నారదుడు

**కలహించు** : జగడమాడు

**కలాకురం** : సారసం, బెగ్గురపక్షి

**కలాకులం** : కొంచెం తాగినా వ్యాకులపెట్టేది, హాలాహలం

**కలాచి** : ముంజేయి మొదలు మోచేయి వరకు ఉండే ప్రదేశం, ప్రకోష్ఠ

**కలాదుడు** : స్వర్ణకారుడు, కంసాలి

**కలాధరుడు** : చంద్రకళను ధరించినవాడు, శివుడు

**కలానునాది** : చటకం, పిచ్చుక, తుమ్మెద, కముజు, చాతకం

**కలాపం** : సమూహం, నెమలిపురి, అలంకారం, అమ్ములపొది, ఒడ్డాణం

**కలాపి** : కలాపం కలది, నెమలి, శివుడు, జువ్విచెట్టు, నెమళ్ళు పురివిచ్చుకొనే కాలం

**కలాపిని** : కలాపంకలది

**కలాపుడు** : విదగ్ధుడు, ప్రోఢ, చంద్రుడు

**కలాయం** : గుండ్రని సెనగలు, బటానీలు

**కలాలాపం** : తుమ్మెద

**కలావంతుడు** : అరువై నాలుగు కళలు తెలిసినవాడు, చంద్రుడు

**కలి** : పులియబెట్టిన కడుగు

**కలింగలు** : అలుగు, పరీవాహం, చెరువు మొ.వాటిలో ఎక్కువైన నీరు బయటికి పోవడానికి ఏర్పరచిన దారి

**కలిక** : మొగ్గ, వీణామూలం, కళ

**కలికం** : శైత్య నివారణ కోసం కంటికి వేసే మందు

**కలికారం** : పూతికం, నెమలి అడుగు చెట్టు, కూకటి మూగపిట్ట

**కలికారకుడు** : కలహకారకుడు, కలహం కలిగించేవాడు, నారదుడు

**కలికాలం** : కలియుగం

**కలికి** : మనోజ్ఞరాలయిన స్త్రీ, స్త్రీ, మనోజ్ఞం, అందమైనది, నేర్పరి

**కలికితనం** : దిట్టతనం, నేర్పు

**కలిగించు** : కలుగజేయు, వ్యక్తపరచు, పుట్టించు, లభింపజేయు

**కలిగొట్టు** : కల్పవృక్షం

**కలితనం** : శౌర్యం, సామర్థ్యం, నేర్పు

**కలిమి** : కలగటం, ఉండటం, సంపద, పుట్టుక

**కలిమికొండ** : శ్రీశైలం

**కలిమిచెలి** : లక్ష్మి

**కలియం** : మాంసం

**కలియు** : ఏకమగు, చేరు

**కలియుగం** : నాలుగోయుగం

**కలిలం** : చొరరానిది, కలిసినది, కాలుష్యం, సమూహం, శరీరం, పాపం, గాంభీర్యం

**కలు** : మద్యం, సుర, శిల, బండి చక్రం

**కలుగు** : రంధ్రం,గుహ

**కలుచ** : కలత, దోషం, క్రోధం

**కలుచు** : మోహించు, వలచు

**కలుజు** : జలదారి, నీరుపోవటానికి ఏర్పరచిన దారి

**కలుపు** : మోహం, వలపు, చేర్చు, కలయిక, పైరు మొ.వానితో కలిసి మొలచిన గడ్డి మొ.

**కలుపుగోలుతనం** : ఐకమత్యం

**కలువ** : ఉత్పలం, కువలయం

**కలువం** : మందు నూరే రాయి

**కలువకంటి** : కలువల వంటి కన్నులు గలస్త్రీ, స్త్రీ

**కలువగొంగ** : సూర్యుడు

**కలువడం** : ఉత్సవాల్లో ధ్వజస్థంభానికి కట్టే కలువ

**కలువరేడు** : చంద్రుడు

**కలువలదాయ** : సూర్యుడు

**కలువలదొర** : చంద్రుడు

**కలువలరాయుడు** : చంద్రుడు

**కలుషం** : కలగబారినది, మలినం, నిందితం, అసమర్థం, దున్నపోతు, నలుపు, మురికి, పాపం

**కలుసుకూర** : అనుకుగా వండిన కూర

**కల్కం** : పాపి, దుష్టం, కపటం, పాపం, మురికి

**కల్కి** : మనోజ్ఞమైన స్త్రీ, స్త్రీ

**కల్పం** : సంకల్పం, ఉద్దేశం, ప్రళయం, బ్రహ్మకు ఒకరోజు, కల్పవృక్షం, మద్య విశేషం

**కల్పకం** : కల్పం, కర్పూరం, కల్పవృక్షం

**కల్పకుడు** : కల్పించేవాడు, ఆరోపించేవాడు, మంగ, నాపితుడు

**కల్పన** : నిర్ణయం, రచన, అలంకరించటం, ఆరోపణం,ఊహ, ఏనుగును ఎక్కడానికి సిద్ధం చేయటం

**కల్పనం** : ఏర్పాటు, రచన, కత్తిరించడం, లేనిది మోపటం, మగ్గం

**కల్పనుడు** : ప్రపౌత్రుని యొక్క ప్రపౌత్రుడు

**కల్పవృక్షం** : కోరిన వస్తువులిచ్చే దేవ వృక్షం, దేవవృక్ష విశేషం (మందారం, పారిజాతం, సంతానం, కల్పవృక్షం, హరిచందనం)

**కల్పాంతం** : ప్రళయం

**కల్పి** : రచించేవాడు, ఆరోపించేవాడు, మంగలివాడు

**కల్పించు** : సృష్టించు, రచించు

**కల్మషం** : పాపంగలది, మురికిగలది, పాపం, మాలిన్యం, మట్టి మొ.మలిన పదార్థం

**కల్మాషుడు** : రాక్షసుడు

**కల్యం** : రోగంలేనిది, సిద్ధమైనది, వేకువ, నిన్న, లగ్నం, కల్లు

**కల్యవర్తం** : ఉదయం తినే ఆహారం

**కల్యాణం** : అక్షయం, శుభకరం, ఉత్సవం, బంగారం, వివాహం

**కల్యాణి** : కల్యాణంగలది,కారుమినుము, గోవు, భూమి, పార్వతి, ఒకరాగం

**కల్ల** : అసత్యం, తప్పు, పరుషవచనం, హాని, కట్టువ, అసత్యం

**కల్లబొల్లిమాట** : అబద్ధపుమాట

**కల్లరి** : అసత్యమాడేది

**కల్లరీడు** : దొంగ

**కల్లవాటు** : కలత, కళవళం

**కల్లసేయు** : మోసపుచ్చు

**కల్లాపి** : నేలను శుద్ధి చేయటానికి చల్లే పేడ నీళ్ళు

**కల్లాపు** : నేలను శుద్ధి చేయటానికి చల్లే పేడ నీళ్ళు

**కల్లు** : మద్యం, సుర, మద్య విశేషం, రాళ్ళు

**కల్లుప్పు** : రాళ్ళుగా ఉండే ఉప్పు, రాతి ఉప్పు, సైంధవ లవణం

**కల్లుముంత** : మద్యం ఉన్నకుండ

**కల్లుసముద్రం** : సురోదం, మద్యం గల సముద్రం

**కల్లోలం** : పెద్దకెరటం, సంతోషం

**కల్లోలిని** : కల్లోలం కలది, నది

**కల్లోలుడు** : శత్రువు, పగవాడు

**కల్వాలసామి** : చంద్రుడు

**కళంకం** : మచ్చ, డాగు

**కళత్రం** : భార్య, ఆడుగురి

**కళవళపడు** : కలతపడు

**కళాంసి** : తమ్మపడిగ, ఉమ్మివేసే పాత్ర

**కళాదుడు** : నగలు చేయడానికిచ్చిన బంగారంలో కొంత అపహరించేవాడు, కంసాలి

**కళానిధి** : చంద్రుడు

**కళాయి** : నీలిమందు మొ. కాచే పాత్ర

**కళావంతుడు** : చంద్రుడు

**కళింగ** : స్త్రీ

**కళింగం** : ఒకదేశం (గోదావరి మహానదుల మధ్యప్రాంతం, నెమలి అడుగుచెట్టు

**కళింద** : యమునానది

**కళిందకన్య** : కళిందపర్వతానికి కన్యవంటిది, యమునానది

**కళేబరం** : దేహం, శవం

**కళ్యాణం** : అక్షయం, శుభకరం, ఉత్సవం, బంగారం, వివాహం

**కళ్యాణి** : కళ్యాణంగలది, గోవు, పార్వతి, భూమి

**కళ్ళం** : ధాన్యం నూర్చే చోటు

**కళ్ళజోడు** : సులోచనాలు

**కళ్ళాలు** : ఇల్లాలు

**కళ్ళియ** : శైత్యంచే గట్టిపడిన ఉమ్మి

**కళ్ళియం** : ఖలీనం

**కళ్యం** : ఖలీనం

**కళ్ళెం** : ఖలీనం

**కవ** : జోడు, యుగళం. జత, మిథునం, ఒకే తల్లికి ఇంచుమించు సమకాలంలో పుట్టిన శిశువుల జంట

**కవగొను** : కూడు, కలయు

**కవచం** : యుద్ధకాలంలో తొడుగుకొనే ఇనపచొక్కా, స్తోత్రవిశేషం

**కవచధారి** : కవచం ధరించినవాడు

**కవట** : పెద్దకొమ్మ, పశురోగ విశేషం

**కవణం** : గుర్రం మొ.వాటికి పెట్టే దాణా

**కవణకాడు** : మల్లయుద్ధనపు నడక తెలిసినవాడు

**కవనం** : కవిత్వం

**కవపిట్ట** : చక్రవాకం

**కవయిత** : కవి, కవిత్వం చెప్పేవాడు

**కవయు** : రమించు, కూడు

**కవర** : పాచిక

**కవలు** : వేదాది పఠనంలో కొంత సామ్యంచేత ఒకటి విడివడి మరొకటి వచ్చి కలవటం

**కవసం** : కవచం

**కవాటం** : తలుపు

**కవాతు** : కదను

**కవి** : కవిత్వం చెప్పేవాడు, పండితుడు, శుక్రుడు, నీటికాకి

**కవించు** : కలియజేయు

**కవిక** : కళ్ళెం, ఒకరకంచేప

**కవిత్వం** : కవిత

**కవియం** : కళ్ళెం

**కవియించు** : కవియజేయు, ప్రయోగించు, పైకొల్పు పడవైచు, ఘటిల్లజేయు, కలిగించు

**కవియు** : పర్వు, వ్యాపించు, పైబడు, కలుగు, ఎదుర్కొను, సమీపించు, కప్పు

**కవిరి** : పోకచెక్కలు కాచగా అడుగుకు దిగిన పదార్థం, కాచు

**కవిల** : కపిలవర్ణంగలది

**కవిలం** : గంభీరం, గాంభీర్యం

**కవిలియ** : తాటాకుల లెక్క పుస్తకం, కడితం

**కవిలె** : తాటాకుల లెక్క పుస్తకం, కడితం

**కవుగిలు** : కౌగిలించు

**కవుచు** : ఆవుమాంసం గంధం, మాగుడు పొలకంపు

**కవుడు** : కపటం, ప్రమాదం, తప్పు

**కవేరకన్య** : కావేరినది

**కవేరజ** : దక్షిణ హిందూ స్థానంలోని ఒక నది

**కవేలం** : కువలయం, కలువ

**కవోష్ణం** : కొంచెం వేడి గలది, నులి వెచ్చనిది, ఇంచుక వేడిమి

**కవ్యం** : పితృదేవతలకు ఇయ్యదగిన అన్నం

**కవ్యవాహనుడు** : అగ్నిదేవుడు

**కవ్యాహారులు** : దేవతలు

**కవ్వం** : పెరుగు చిలికే సాధనం, మంథానం

**కవ్వడి** : సవ్యసాచి, అర్జునుడు

**కవ్వపుకొండ** : మంథర పర్వతం

**కవ్వపుత్రాడు** : వాసుకి

**కశ** : కొరడా, గుర్రం మొ.వాటిని కొట్టే చబుకు

**కశ్మలం** : మలినం, నింద్యం, మూర్ఛ, మోహం, పాపం

**కశ్యం** : కశతో కొట్టదగినది, మద్యం, గుర్రం యొక్క నడుము

**కశ్యపం** : తాబేలు, ఒకరకంచేప, ఒకరకం లేడి

**కషాయం** : ఒగరుగలది, వాసనగలది, ఎర్రనిది, వగరు, ఎరుపు

**కషాయి** : బంకనిచ్చేది, ఒగరుగలది, ఎర్రరంగు గలది, మద్ది, ఖర్జూరం

**కష్టం** : దుష్టం, పీడగలది, కష్టసాధ్యం, కీడు, పీడ, పాపం, శ్రమ

**కష్టజీవి** : కష్టపడి జీవించేవాడు

**కష్టపడు** : దు:ఖపడు, శ్రమపడు

**కష్టుడు** : దు:ఖితుడు

**కసటు** : అపరిశుద్ధి, మలినపదార్థం, పాపం, పారుష్యం, అరుచి, దు:ఖం

**కసబు** : మలినం

**కసరు** : కోపపడు, విజృంభించు, చలించు, తిట్టు, కోపం, పొగరు, గాలివాన విజృంభణం,

**కసరుగాయ** : లేతకాయ

**కసవు** : గడ్డి, తృణం

**కసాయివాడు** : కటికవాడు

**కసి** : తీట, దురద, అపేక్ష, తరు, కోపం

**కసిగాటు** : చిన్నకాటులు గలది, అల్పం, కొంచెం

**కసిడి** : అల్పం

**కసిబిసి** : నలిగినది

**కసిమిరి** : తీట, దురద

**కసివెంద** : కాసమర్దం, వృక్షవిశేషం

**కసీసం** : అన్నభేది, నల్లబట్ట, నల్లనిది

**కసుగందు** : లేతబిడ్డ, పసికూన

**కసుగాయ** : లేతకాయ

**కసుమాలం** : మలినపదార్థం

**కసురు** : లేతకాయ, పిందె

**కస్తి** : కష్టం, శ్రమం, దు:ఖం, విపత్తు

**కస్తీరం** : తగరం

**కస్తూరి** : మృగమదం, ఒక విధమైన పరిమళ ద్రవ్యం, కస్తూరిమృగం, ఒకరకం చెట్టు

**కస్తూరికాపత్రం** : మకరికాపత్రం, తమాల పత్రం

**కస్తూరిమృగం** : బొడ్డున కస్తూరికాయ గల మృగం

**కహ్లారం** : కొంచెం ఎరుపు తెలుపు కలిగి మిక్కిలి వాసన గల కలువ, సౌగంధికం

**కహ్వం** : బకం, నక్కుకొంగ

## కా

**కా** : అగు ధాతువు యొక్క అన్నంత రూపం
**కాంక్ష** : ఇచ్ఛ, కోరిక
**కాంక్షించు** : కోరు
**కాంచనం** : సువర్ణమయం, బంగారంతో చేసినది
**కాంచనగిరి** : బంగారుకొండ, మేరుపర్వతం
**కాంచని** : పసుపు, గోరోజనం
**కాంచి** : ఒంటిపేట ఒడ్డాణం, కంచి పట్టణం
**కాంచికం** : ఆరనాళం, కవి
**కాంచు** : దర్శించు, ప్రసవించు, పొందు, ఆశ్రయించు, తలంచు
**కాంజి** : కడుగునీళ్ళు
**కాంజికం** : ఆరనాళం, కలి
**కాండం** : గ్రంథపరిచ్ఛేదం, తామర మొ.వాటి కాడ, చెట్టు బోదె
**కాండనీలం** : లొద్దుగచెట్టు
**కాండపటం** : తిరస్కరిణి, తెర
**కాండపృష్టం** : జలం, నీరు
**కాంత** : స్త్రీ, కోరదగినస్త్రీ, భార్య
**కాంతం** : అభీష్టం, మనోజ్ఞం, సూదంటు రాయి నుండి పుట్టిన ఇనుము
**కాంతపక్షి** : కుమార స్వామికి వాహనమైన పక్షి, నెమలి
**కాంతలకం** : తుమ్మ వృక్షం, నంది వృక్షం
**కాంతలోహం** : సూదంటురాయి
**కాంతారం** : మహారణ్యం, పోరానితోవ, ఒకజాతి చెరకు
**కాంతాళం** : కోపం, అధైర్యం, ఈర్ష్య
**కాంతి** : జిగి, ఒప్పిదం, కోరిక, చంద్రుని కలలో ఒకటి
**కాంతిమంతుడు** : కాంతిగలవాడు
**కాంతిల్లు** : ప్రకాశించు
**కాంతిహీనం** : కాంతిలేనిది
**కాంతుడు** : ప్రియుడు, మగడు, చంద్రుడు, కుమారస్వామి
**కాందవికుడు** : పిండివంటలు అమ్మేవాడు
**కాందశీకుడు** : పలాయితుడు, ఎటువెళ్ళాలి అనుకొనేవాడు
**కాంసీయం** : కంచు, కంచుతో చేసినది
**కాంస్యం** : కంచుది, కంచు, కంచుపాత్ర
**కాంస్యకారుడు** : కంచరవాడు
**కాక** : బాధ, కోపం, తపస్సు, జ్వరం, వేడిమి, ఉష్ణం
**కాకజాతం** : కోయిల, కాకులగుంపు
**కాకతాళీయం** : ఆకస్మికంగా జరిగేది, ఒకానొక న్యాయం
**కాకపుష్టం** : కోకిల, కాకులచేత పోషించబడినది
**కాకఫలం** : వేపచెట్టు, కాకులకు ఇష్టమైన పళ్ళుగలది
**కాకరా** : సూర్యుడు
**కాకరి** : వంటరివాడు, ఏకాకి
**కాకరూకుడు** : పిరికివాడు, దిగంబరుడు, దరిద్రుడు, భార్యకు వశుడయిన మగడు
**కాకలీరవం** : సన్నని అవ్యక్తమధుర ధ్వని కలది, కోయిల
**కాకవంధ్య** : కాకివలె ఒకసారే ప్రసవించి తర్వాత గొడ్రాలయిన స్త్రీ
**కాకవెలుగు** : సూర్యుడు
**కాకారి** : గుడ్లగూబ

**కాకి** : వాయసం, నీచం, అల్పం
**కాకిచావు** : దిక్కుమాలిన చావు, అగతిక మరణం
**కాకిచిప్ప** : నీటిగుల్ల, కప్పచిప్ప
**కాకిచెరకు** : ఒకరకం గడ్డి
**కాకితం** : రాయటానికి ఉపయోగించే పత్ర విశేషం
**కాకితీపు** : మూర్ఛవిశేషం, అపస్మారం
**కాకిబంగారు** : అభ్రకం
**కాకిరేనిగువ్వ** : పావురం
**కాకు** : వ్యర్థం, చిందరవందర, కలగినది, బాధ
**కాకుదం** : తాలువు దవడ
**కాకుదనం** : దుశ్చేష్ట, దుండగం
**కాకువు** : శోకభయాదులచే కలిగే ధ్వని, నాలుక
**కాకృత్యం** : పశ్చాత్తాపం
**కాకోదరం** : ఉదరంతో వంకరగా నడిచేది, పాము
**కాకోలం** : మాలకాకి, సర్పం, అడవిపంది, ఒకరకం నరకం, ఒకరకం విషం
**కాగడా** : కరదీపిక
**కాగితం** : రాయటానికి ఉపయోగించే పత్ర విశేషం
**కాగిదం** : రాయటానికి ఉపయోగించే పత్రవిశేషం
**కాగు** : కాలు, బాధపడు, కోపించు,పెద్దబాన
**కాచకం** : రాయి
**కాచువడియం** : కవిరి, పోకచెక్కలు కాచగా ఏర్పడిన మట్టి
**కాజా** : భక్ష్యవిశేషం, గుండీపెట్టుకోడానికి వీలుగా చొక్కాకు కుట్టిన రంధ్రం
**కాచూకం** : కోడి, చక్రవాళం
**కాజాకుట్టు** : కాజాకు కుట్టే కుట్టు
**కాజేయు** : దొంగలించు
**కాటకం** : కరువు, క్షామం
**కాటా** : పెద్ద త్రాసు
**కాటిక** : అడవి
**కాటికాపరి** : వల్లకాటి రక్షకుడు
**కాటిసుంకం** : శవానికి అంత్యక్రియలు చేయడానికి శ్మశానంలో కట్టే పన్ను
**కాటుక** : కజ్జలం, కంటికి ఉపయోగించే లేపన విశేషం
**కాటుకకొండ** : అంజనాద్రి
**కాటుకపిట్ట** : ఖంజన పక్షి
**కాటులాడు** : కలహించు
**కాట్లాట** : కలహం
**కాడ** : కూరాకు మొ.వాటి కాండం
**కాడి** : బండి లేక నాగలికి కట్టే ఎద్దు మెడ మీద ఉంచే కఱ్ఱ
**కాడు** : నాడు, గుచ్చు, అడవి, శ్మశానం, కీడు
**కాడుచేయు** : చీకాకుపరచు
**కాడుపడు** : చీకాకుపరచు
**కాద్పడు** : నశించు, వ్యాకులమగు, దుష్టమగు
**కాణం** : ఒంటికన్ను గలది, తూటుపడినది
**కాణాచి** : వంశ పరంపరాగతం, చిరకాలానుభూతం
**కాణుడు** : ఒంటికన్నువాడు, ఏకాక్షి
**కాణేయుడు** : ఒంటి కంటిదాని కొడుకు

**కాణేలి** : కన్య,కులట

**కాతరుడు** : పిరికివాడు

**కాతర్యం** : వ్యాకులత, పిరికితనం, భయం, చాంచల్యం

**కాతాళం** : కోపం

**కాతాళించు** : కోపించు

**కాత్యాయని** : పార్వతి, యాజ్ఞవల్క్యుని పత్ని, కాత్యాయనుని పత్ని

**కాదంబం** : గుంపుకు సంబంధించినది, కడిమి చెట్టుకు సంబంధించినది, కలహంస, బాణం, కడిమిచెట్టు

**కాదంబరం** : కదంబ పుష్పాలనుండి తీసిన మద్యం, మద్యం, ఏనుగు చెక్కిలి

**కాదంబరి** : కదంబ పుష్పాల నుండి తీసిన మద్యం, మద్యం, ఏనుగు చెక్కిలి మదం, సరస్వతి, బాణుని సంస్కృత వచనకావ్యం

**కాదంబిని** : మేఘపంక్తి

**కాన** : అడవి

**కాననం** : అడవి, బ్రహ్మముఖం, ఇల్లు

**కానబట్టు** : కనబడు

**కానరానిచుక్క** : అభిజిన్నక్షత్రం

**కానవచ్చు** : కనబడు

**కాని** : అగుధాతువు యొక్క వ్యతిరేకార్థక విశేషణరూపం

**కానిక** : దేవుడు రాజు మొ.వారికి గౌరవార్థం ఇచ్చే ధనాదికం, ఉపాయనం

**కానిపించు** : కనపడు

**కానివాడు** : పనికి మాలినవాడు, అసమర్థుడు

**కానీనుడు** : కన్యక కొడుకు, వ్యాసుడు, కర్ణుడు

**కానుక** : రాజు, గురువు మొ.వారికి గౌరవార్థం ఇచ్చే ధనాదికం, ఉపాయనం

**కానుగు** : వృక్షవిశేషం,కరంజవృక్షం

**కానుపు** : దర్శనం, దృష్టి, తలపు, అభిప్రాయం

**కాన్పు** : సంతానం, దర్శనం

**కాపరి** : రక్షకుడు, కాచేవాడు

**కాపాడు** : కాచు, రక్షించు

**కాపిలం** : పింగళవర్ణం, ఒకానొక శాస్త్రం, ఒక పురాణం, కపిలుడు చెప్పినది

**కాపు** : రక్షణం, రక్షకుడు

**కాపురం** : నివాసం, సంసారం

**కాపువాడు** : శూద్రులలో ఒక కులంవాడు

**కామ** : ఛత్రం, ధ్వజం మొ.వాటి దండం, తామర కలువు మొ.వాటికాడ కరకాడ, శాకనాళం, మగగురి

**కామం** : కోరిక, కోరబడిన వస్తువు, వలపు, ఒక పురుషార్థం, ఒక రకం మామిడి

**కామకూటుడు** : కామమే ప్రధానంగా గలవాడు, వేశ్యాప్రియుడు

**కామకేళి** : సురతం, మరుకేళి, సంభోగం

**కామగృహం**:యోని, ఆడుగురి

**కామధుఘ**: వేల్పుటావు, కామధేనువు

**కామదేవుడు** : మన్మథుడు

**కామధేనువు** : కోరిన కోర్కెలు తీర్చే ఆవు, వేల్పుటావు

**కామనుడు** : కాముకుడు, ఇచ్ఛగలవాడు

**కామయాత** : కాముకుడు, శృంగారి

**కామరూపి** : కోరిన రూపం గైకొనేవాడు, సుందరుడు

**కామరూపుడు** : కోరిన రూపం గైకొనేవాడు, సుందరుడు

**కామలం** : వసంతరుతువు, నిర్జల ప్రదేశం, కామెర్లరోగం

**కామవల్లభ** : చంద్రిక, వెన్నెల

**కామశరం** : మన్మథబాణం, మామిడి

**కామశాస్త్రం** : రతిశాస్త్రం

**కామాంగం** : మామిడిచెట్టు

**కామాక్షి** : దేవీ మూర్తిభేదం, వాద్యవిశేషం

**కామారి** : శివుడు

**కామి** : అగు ధాతువు యొక్క వ్యతిరేక భావార్థక రూపం, కాముకుడు, కోరిక గలవాడు

**కామించు** : మోహించు, కోరు

**కామిని** : స్త్రీ, సుందరి, ఆడ చక్రవాకపక్షి, మద్యం

**కాముకుడు** : ధనాదులపై ఇచ్ఛగలవాడు, సురతేచ్ఛగలవాడు

**కాముడు** : మన్మథుడు

**కామెర్లు** : కామలరోగం

**కామేశ్వరి** : దుర్గాభేదం

**కామోద్రేకం** : కామం యొక్క తీవ్రత

**కాయ** : చెట్టు మొ.కాచే కాయ, పచ్చికాయ, వీణకు అమర్చిన సొరకాయ, బిడ్డ, నేత్రరోగవిశేషం

**కాయం** : దేహం, ప్రాజాపత్యమనే వివాహ భేదం

**కాయకంటి** : కుబేరుడు

**కాయకం** : జీవనోపాయం, వ్యాపారం, వృత్తి

**కాయ ధాన్యాలు** : పెసలు, కందులు మొ. ధాన్యాలు

**కాయమానం** : దేహపరిమాణం, ఆకుటిల్లు, వేశ్యాగృహం, కేళీగృహం

**కాయసంభవుడు** : మన్మథుడు

**కాయస్థుడు** : పరమాత్ముడు, కరణం, లెక్కలు రాసేవాడు

**కాయిలా** : రోగం

**కాయు** : ప్రసరింపజేయు, రక్షించు, పుట్టు

**కార** : కాసమర్దం అనే చెట్టు

**కారం** : షడ్రసాల్లో ఒకటి, కటువు

**కారండవం** : కన్నెలేడిపిట్ట

**కారగృహం** : బందికానా, చెరసాల

**కారగ్గి** : కార్చిచ్చు, దవానలం

**కారణం** : హేతువు, సాధనం, ఇంద్రియం

**కారయిత** : చేయించేవాడు

**కారవి** : శతపుష్ప, నల్లజీలకర్ర, పొట్టికాకర

**కారాకు** : పండుటాకు

**కారాకూరం** : కలతనొందినది, నిర్బంధం, క్షోభ

**కారాగారం** : చెరసాల, బందికానా

**కారాగుప్తుడు** : చెరలో పెట్టబడినవాడు, బందీ

**కారించు** : బాధించు, పీడించు

**కారిక** : క్రియ, శిల్పం, శ్లోకరూపం గల సూత్రం, ఒక విధమైన వడ్డీ

**కారికం** : చలవచేయని వస్త్రం

**కారిజం** : కడుపులో కుడిపక్కన ఉండే మాంస ఖండ విశేషం, కాలఖండం

**కారియ** : బాధ, కష్టం

**కారు** : కాలం, వర్షాకాలం, సంవత్సరం, వగరు, కాడు, అడవి, నలుపు, వగరైనది, ఉప్పనైనది, దున్ననిది

**కారుకూత** : నింద, తిట్టు

**కారుకొను** : అతిశయించు

**కారుకొమ్మమెకం** : జింక

**కారుకొమ్మమెకం** : దుప్పి

**కారుకోడి** : వనకుక్కుటం, అడవికోడి

**కారుచిచ్చు** : దావానలం, అడవిలోచెట్లు ఒకదానితో ఒకటిరాచుకోవటంవల్ల కలిగిన నిప్పు

**కారుజం** : ఏనుగు, పుట్ట, శిల్పక్రియ

**కారుపోతు** : వనమహిషం, అడవిదున్న

**కారువు** : శిల్పి, ఇంద్రుడు, శిల్పం

**కారోత్తమం** : కల్లు

**కారోత్తరం** : కల్లు

**కార్ఖానా** : కర్మాగారం

**కార్చిచ్చు** : దావానలం

**కార్జం** : కాలఖండం, కడుపులో కుడిపక్కన ఉండే మాంసఖండ విశేషం

**కార్తవీర్యార్జునుడు** : పరశురాముడు చంపిన హైహయ వంశపురాజు

**కార్తస్వరం** : కృతస్వరమనే గనిలోపుట్టినది, బంగారం, ఉమ్మెత్త

**కార్తంతికుడు** : జ్యోతిషికుడు

**కార్తికం** : కృత్తికా నక్షత్రానికి సంబంధించినది, కార్తీకమాసానికి సంబంధించినది, ఒకమాసం

**కార్తికేయుడు** : కుమారస్వామి

**కార్తె** : కృత్తికానక్షత్రం, సూర్యుడు ఒక్కొక్క నక్షత్రంలో ఉండేకాలం

**కార్పటికుడు** : చంపి గుడ్డ కట్టుకుని తిరిగేవాడు, నీటిని మోసి తెచ్చి సరఫరా చేసి బతికేవాడు, నీటిని మోసుకొని పోయే బాటసారి, కోమటి

**కార్పణ్యం** : పేదరికం, పిసినిగొట్టుతనం, దీనత్వం

**కార్పాసం** : పత్తికి సంబంధించిన నూలు చీర మొ.పత్తికాయ,పత్తి, నూలు వస్త్రం, కాగితం

**కార్ముకం** : విల్లు, దూది ఏకే విల్లు, ధనూరాశి, వెదురు

**కార్యం** : కర్తవ్యం, వ్యాపారం, కథాపర్యవసానం

**కార్యకర్త** : పనిచేసేవాడు

**కార్యదక్షుడు** : పనిలో సమర్థుడు

**కార్యదర్శి** : పనిని నిర్వహించేవాడు

**కార్యవర్గం** : పనులు నిర్వహించే సభ్యుల సమూహం

**కార్యశీలుడు** : పనిచేసే స్వభావం కలవాడు

**కార్యసాధకుడు** : పనిని సాధించేవాడు

**కార్షం** : కృష్ణుడికి సంబంధించినది, వ్యాసుడికి సంబంధించినది

**కార్షకుడు** : దున్నుకొని బతికేవాడు, రైతు

**కార్షుడు** : దున్నుకొని బతికేవాడు, రైతు

**కార్ష్ణ్యం** : కృష్ణత్వం, నల్లదనం

**కాలం** : సమయం, నలుపు

**కాలంచేయు** : కాలధర్మం పొందు, చచ్చు

**కాలంజరుడు** : శివుడు, భైరవుడు

**కాలకంఠం** : నల్లని కంఠంగలది, నెమలి, పుచ్చుక, కాటుక పిట్ట

**కాలకంఠుడు** : నల్లని కంఠం గలవాడు, శివుడు

**కాలకాలుడు** : శివుడు
**కాలకూటం** : పాలసముద్రంలో పుట్టిన విషం
**కాలకూటకం** : కాలకూటం, శివుడు తాగిన విషం
**కాలక్షేపం** : ఉబుసుపోక, ఆలస్యం
**కాలఖండం** : కారిజం, కడుపులో కుడివైపున ఉండే మాంస ఖండ విశేషం
**కాలగోచరుడు** : మృతుడు, చనిపోయినవాడు
**కాలగోచిదారి** : సన్యాసి
**కాలచక్రుడు** : సూర్యుడు
**కాలచింతకుడు** : కాలాన్ని ఆలోచించేవాడు, దైవజ్ఞుడు
**కాలజ్ఞం** : కోడి, కోయిల
**కాలజ్ఞానం** : జ్యోతిశ్శాస్త్రం, తగిన సమయం తెలుసుకోవటం, మృత్యువును తెలిపే గుర్తు
**కాలజ్ఞుడు** : తగిన సమయం తెలిసినవాడు, జోస్యుడు
**కాలుత్రొక్కు** : కాలితో తొక్కు
**కాలధర్మం** : చావు, కాలం యొక్క స్వభావం
**కాలపృష్ఠం** : ఒకరకం విల్లు, ఇర్రిచెట్టు, రాపులుగు, కర్ణునివిల్లు, విల్లు
**కాలరి** : పదాతి, కాలిబంటు
**కాలలోహం** : ఇనుము ఉక్కు
**కాలసర్పం** : నల్లత్రాచు
**కాలస్కంధం** : చీకటిచెట్టు, పొగడచెట్టు మొ.
**కాలహరణం** : విలంబం, ఆలస్యం
**కాలాంతకుడు** : శివుడు
**కాలాగ్ని** : ప్రళయాగ్ని
**కాలాత్ముడు** : కాలరూపుడు, శివుడు

**కాలి** : పార్వతి, సత్యవతి (వ్యాసునితల్లి)
**కాలికంచం** : బాలక్రీడా విశేషం
**కాలిడు** : ప్రవేశించు
**కాలిబంటు** : పదాతి
**కాలిమడి** : మూత్రం, కాయజలం
**కాలిమూక** : కాల్బలం, పదాతిదళం
**కాలియ** : పిశాచం
**కాలు** : మండు, తప్తమగు, పాదం, పాతిక, మంచం మొ.వాటికోడు, పద్యపాదం
**కాలుచు** : దహించు, తగులబెట్టు
**కాలుడు** : యముడు
**కాలుబలం** : పదాతిదళం, కాలిమూక
**కాలుమడచు** : మూత్ర విసర్జనచేయు
**కాలువ** : నీరు ప్రవహించడానికి తవ్విన మార్గం, పరంపర
**కాలుష్యం** : కోపాదులవల్ల మనసుకు కలిగే కలక, బురద మొ.వాటివల్ల నీటికి కలిగే మాలిన్యం
**కాలుసాచు** : ప్రయాణమగు, సిద్ధపడు
**కాలూదు** : కాలుపెట్టు, కాలుమోపు, ఆగు, ప్రవేశించు
**కాలేయం** : కలియుగానికి సంబంధించినది, కారిజం
**కాల్చు** : దహించు, తగులబెట్టు
**కాల్బలం** : పదాతి దళం, కాలిమూక
**కాల్మడుచు** : కాలు మడచు, మూత్ర విసర్జన చేయు
**కాల్యం** : వేకువ, కాలంలో చేయదగింది
**కాళ** : కాహళి, వాద్యవిశేషం
**కాళి** : పార్వతి, బొగ్గు, రాత్రి

**కాళింగం** : ఏనుగు, పాము

**కాళింది** : యమునానది, కృష్ణుని అష్ట మహిషులలో ఒకరు

**కాళిక** : పార్వతి

**కాళె** : బూరకొమ్ము, వాద్యవిశేషం

**కావటి** : రెండు కొనలలో ఉన్నట్లు వెదురు బిడ్డ

**కావటివాడు** : కావడి మోసేవాడు

**కావడి** : రెండు కొనలలో ఉట్లున్న వెదురుబద్ద

**కావరం** : కొవ్వు, గర్వం

**కావరి** : ధూర్తుడు

**కావలం** : పాపం

**కావలి** : రక్షణం

**కావలివాడు** : కావలి ఉండేవాడు, రక్షకుడు

**కావి** : ఎరుపు, కాషాయ వస్త్రం

**కావించు** : చేయు, కల్పించు

**కావిగొను** : ఎర్రగా అగు

**కావిబట్ట** : కాషాయవస్త్రం

**కావిరి** : ముదురుకావిరంగు, నలుపు

**కావిరిబొట్టు** : బిడ్డలకురక్షగా పెట్టే నల్లటి తిలకం

**కావు** : పసిబిడ్డల ఏడుపు, బొట్టు

**కావేరి** : ఒక ఏటిపేరు, పసుపు,వెలయాలు

**కావేషం** : ద్వేషం, పగ

**కావ్యం** : పద్యరచన, క్షేమం

**కావ్యుడు** : శుక్రుడు

**కాశం** : రెల్లు, దగ్గు

**కాశి** : వారణాశి, సూర్యుడు

**కాశీనాథుడు** : విశ్వేశ్వరుడు

**కాశ్మీరం** : భారతదేశంలో ఉత్తర భాగాన ఒక ప్రదేశం, కుంకుమపువ్వు

**కాశ్యపి** : భూమి, గరుడుడు, అనూరుడు

**కాషాయవస్త్రం** : కావిబట్ట

**కాష్ఠ** : దిక్కు, మేర

**కాష్ఠం** : కర్ర

**కాష్ఠ దీపిక** : దిక్కులు చూపించేది

**కాస** : కాసె

**కాసం** : దగ్గు, గడ్డి

**కాసరం** : దున్నపోతు

**కాసా** : దాసీపుత్రుడు

**కాసారం** : సరస్సు, కొలను

**కాసీసం** : మైలుతుత్తం

**కాసు** : డబ్బు, దమ్మిడీలో సగం

**కాసులదండ** : చిన్ననాణేల రూపంలో ఉండే దండ

**కాసులపేరు** : చిన్ననాణేల రూపంలో ఉండే దండ

**కాసె** : దట్టి

**కాహళ** : ఒక వాద్యం

**కాహళం** : పిల్లి, కోడీ, బాకా

**కాహళి** : ఒక వాద్యం, బాకా, యువతి

**కాహళికుడు** : బాకా ఊదేవాడు

## కి

**కింక** : కోపం

**కింకరుడు** : బంటు, సేవకుడు

**కింకిణి** : గజ్జె, చిరుగంట

**కింకిర** : నెత్తురు

**కింకిరం** : ఎరుపు, గుర్రం, కోయిల

**కింకిరాతుడు** : మన్మథుడు

**కింకిరి** : కోపం, రోత

**కించిత్తు** : అవ్య. కొంచెం

**కించు** : అల్పుడు, నీచుడు
**కింజల్కం** : కేసరం, ఆకాశం
**కింద** : అడుగు భాగం, వశం
**కింపచానుడు** : లోభి, కొద్దిగానే వండుకునేవాడు
**కింపాకం** : ముసిడి, కాంజీర వృక్షం
**కింపురుషుడు** : అశ్వముఖం, నీచుడు, నరశరీరం ఉండేవాడు
**కికి** : పాలపిట్ట, కొబ్బెర
**కికురింత** : మోసం, వంచన
**కికురు** : మోసం
**కిక్కురు** : మోసం, నిశబ్దం, వంచన
**కికురువెట్టు** : మోసంచేయు
**కిక్కురువెట్టు** : మోసంచేయు
**కిఖి** : కోతి
**కిగ్గాడి** : అంబేద, అల్పుడు
**కిచ్చిలి** : ఒక విధమైన నారింజ చెట్టు
**కిటుకు** : కపటం, మర్మం
**కిట్టం** : సామాన్యం, దేహిమలం
**కిట్టు** : సమీపించు
**కిణం** : చేతిలో కాచే కాయ
**కితవుడు** : జూదరి
**కితాబు** : గౌరవం, బిరుదు
**కిత్తి** : అగ్ని
**కిత్తు** : అగ్ని
**కిత్తినార** : చాగనార
**కిత్తలి** : కిచ్చిలి చెట్టు
**కినుక** : కోపం
**కిన్నరకంఠి** : కిన్నెరలాంటి మధుర కంఠం గల యువతి
**కిన్నరుడు** : దేవవర్గంలోని వాడు
**కిన్నెర** : వీణలాంటి వాద్యం
**కిముడు** : అల్పం
**కిమ్మను** : మాట్లాడు, నోరెత్తు
**కిరం** : పంది
**కిరకం** : పందిపిల్ల
**కిరణం** : వెలుగు, మయూఖం
**కిరణమాలి** : సూర్యుడు
**కిరాటుడు** : వైశ్యుడు
**కిరాతుడు** : అడవిలో తిరిగే బోయ
**కిరాయి** : బాడుగ, అద్దె
**కిరీటం** : రాజుల శిరోభూషణం, మకుటం
**కిరీటి** : అర్జునుడు, కోడి
**కిరీటిపచ్చ** : మరకతం
**కిరుకుపొడుచు** : తిరుగు
**కిరుడు** : హీనం, తక్కువ
**కిర్రుగానుగత్రిప్పుళ్ళు** : చిన్నపిల్లల ఆట
**కిర్రుచెప్పులు** : కిర్రుమని శబ్దం చేసే చెప్పులు
**కిర్రుపావుకోళ్ళు** : కిర్రుమని శబ్దం చేసే కొయ్య పాదుకలు
**కిలారి** : యాదవుడు
**కిలారించు** : కిలకిలమని శబ్దంచేయు
**కిలారుచు** : కిలకిలమని శబ్దంచేయు
**కిలాసి** : దేహం మీద పొడ గలవాడు, సిబ్బెం కలవాడు
**కిలింజకం** : ధాన్యం పోయడానికి ఉపయోగించే చాప
**కిల్లా** : కోట
**కిల్లాకు** : చీటి, ఆజ్ఞాపత్రం
**కివ్వు** : చనిపోవు

**కిశోరం** : మృగాదుల పిల్ల, గుర్రపుపిల్ల
**కిశోరుడు** : సూర్యుడు
**కిష్కువు** : జేన, మూర
**కిసలం** : చిగురు
**కిసలియం** : చిగురు
**కిసిమిసి** : ఒకరకమైన ద్రాక్ష

## కీ

**కీచుబిళ్ళ** : పిల్లలు ఆడుకొనే తోలు వస్తువు
**కీచురాయి** : కీచుమని శబ్దంచేసే పురుగు
**కీచులాడు** : పోట్లాడు
**కీటం** : పురుగు
**కీటకం** : పురుగు
**కీటమణి** : మిణుగురు పురుగు
**కీడ్పాటు** : తక్కువపాటు, అవమానం
**కీత** : తక్కువ
**కీనాశుడు** : యముడు
**కీరం** : చిలుక
**కీరితి** : కీర్తి, యశం
**కీర్తనం** : స్తుతి
**కీర్తి** : యశం, ప్రకాశం, బురద
**కీర్తించు** : పొగడు
**కీర్తిశాలి** : కీర్తికలవాడు
**కీర్తిశేషం** : మరణం
**కీర్తిశేషుడగు** : మరణించు
**కీర్తిశేషుడు** : మరణించినవాడు
**కీల** : అగ్నిజ్వాల
**కీలం** : మేకు, మోచేయి, మంట
**కీలకం** : ముఖ్యమైనది, పశువుల్ని కట్టే గూటం
**కీలరం** : పసుల మంద
**కీలరి** : కీలెరిగిన వాడు
**కీలారం** : పసుల మంద
**కీలారి** : పసుల కాపరి, యాదవుడు
**కీలి** : అగ్ని, నిప్పు
**కీలించు** : తగుల్చు, పట్టుకొను
**కీలు** : మర, మర్మం, సీల
**కీలుకొను** : తగులు, నాటుకొను
**కీలుకొలుపు** : చేర్చు, నేయు, కూడుకొను
**కీలుబొమ్మ** : మరబొమ్మ
**కీలుముడి** : కొప్పు, జారుముడి
**కీల్కొను** : తగులు, నాటుకొను
**కీల్కొలుపు** : చేర్చు, నేయు, కూడుకొను
**కీల్జడ** : వాలుజడ
**కీశం** : కోతి
**కీస** : తక్కువ, అల్పం
**కీసర** : తక్కువ, అల్పం

## కు

**కుంక** : బాలవిధవ, అల్పార్థకం
**కుంకటి** : జుట్టు, పిల్లజుట్టు
**కుంకముండ** : అల్పార్థకం, ప్రేమగా తిట్టడం
**కుంకుడు** : ఒకానొక చెట్టు, ఫేనిలం
**కుంకుమ** : లేపనద్రవ్యం, ముఖంమీద బొట్టుకు ఉపయోగించే పదార్థం
**కుంకుమపువ్వు** : ఒకానొక పరిమళ ద్రవ్యం
**కుండ** : మట్టిపాత్ర
**కుండం** : వంటకుండ
**కుండకీటుడు** : దాసిని కామించిన వాడు, నాస్తికుడు
**కుండగోకరి** : వంటవాడు
**కుండగోళం** : పులియబెట్టిన కడుగునీరు
**కుండపోగులు** : కుండలవిశేషం
**కుండలాలు** : పోగులు, చెవి నగలు

**కుండలి** : తిప్పతీగ, పాము, నెమలి

**కుండమార్పు** : ఒకటి ఇచ్చి మరొకటి తీసుకోవడం

**కుండి** : కమండలం, పూలకుండి

**కుండుడు** : రంకుమగనికి పుట్టిన కొడుకు

**కుంతం** : ఈటె, బల్లెం

**కుంతలం** : వెండ్రుక, పానపాత్ర

**కుంతి** : పాండురాజు భార్య, ఒకరాజు, ఒకదేశం

**కుంద** : స్తంభం, గుంజ

**కుందం** : మొల్లచెట్టుకు సానపెట్టే యంత్రం

**కుందకం** : లోపం, అభ్యంతరం

**కుందనం** : మేలిమి బంగారు

**కుంది** : రాయి మొదలైన వాటితో చేసిన కుదురు

**కుందియన** : ఒకచెట్టు

**కుందు** : శోకించు, కుంగు, తగ్గు

**కుందుడు** : విష్ణువు

**కుందుపడు** : శోకించు, కుంగు, తగ్గు

**కుందెన** : కుంది, ఒకానొక చెట్టు

**కుందెలు** : చెవులపిల్లి

**కుందేలు** : చెవులపిల్లి

**కుంపటి** : నిప్పులుండే పాత్ర, అంగారధాని

**కుంభం** : కుండ, ఏనుగు కుంభస్థలం

**కుంభకం** : ప్రాణాయామంలో మొదటిది

**కుంభకర్ణుడు** :రావణుని సోదరుడు

**కుంభకారుడు** :కుండలు చేసేవాడు

**కుంభజన్ముడు** :ద్రోణుడు, అగస్త్యుడు

**కుంభజుడు** :ద్రోణుడు, అగస్త్యుడు

**కుంభసంభవుడు** :ద్రోణుడు, అగస్త్యుడు

**కుంభస్థలం** :ఏనుగు నుదురు

**కుంభాభిషేకం** : దేవతావిగ్రహానికి చేసే మంగళ స్నానం

**కుంభి** :వంటకుండ, ఏనుగు

**కుంభిక** :నాచు, వేశ్య

**కుంభిని** :భూమి, నేల, ఆడ ఏనుగు

**కుంభీరం** :మొసలి

**కుంభీరుడు** :దొంగ

**కుకుందరం** :పిరుదుమీద గుంట, కుక్క పొగాకు

**కుకూలం** :కుమ్ము, కవచం

**కుక్క** :శునకం

**కుక్కగొడుగు** : పుట్టగొడుగు

**కుక్కి** :గుంటపడిన మంచం, పల్లం

**కుక్కిమంచం** :గుంటపడిన మంచం

**కుక్కుటం** : కోడి, కపటం

**కుక్కుటి** :ఆడకోడి, బూరుగు

**కుక్కురం** :కుక్క

**కుక్కురి** :ఆడకుక్క

**కుక్షి** : జఠరం

**కుచం** : చన్ను, స్తనం

**కుచందనం** :ఎర్రగంధం,కుంకుమపువ్వు

**కుచరుడు** :పరుల దోషాలను చెప్పేవాడు

**కుచాననం** : కుచాగ్రం, చనుమొన

**కుచేలం** :చినిగిన బట్ట

**కుచోద్యం** :అపహాస్యం, మోసం

**కుచ్చితం** : కపటం

**కుచ్చిళ్ళు** : చీర మడతలు, బాలక్రీడ

**కుచ్చు** :పట్టు మొదలైన వాటి గుచ్ఛం

**కుచ్చులమెకం** :చమరీమృగం

**కుచ్చె** : కుప్ప, పింజెనెరి
**కుచ్చెల** :పింజె, ఎనిమిది గొర్రుల భూమి
**కుచ్చెళ్ళు** :చీరమడతలు
**కుజ** :సీత, పార్వతి
**కుజనుడు** : చెడ్డవాడు
**కుజం** :చెట్టు
**కుజవారం** :మంగళవారం
**కుజుడు** :అంగారకుడు, నరకుడు
**కుటం** :గుడిసె, చెట్టు
**కుటజం** :కుటిలంగా పుట్టింది, కొండమల్లె
**కుటపం** :ఇంటితోట, పద్మం
**కుటరం** :పెరుగు చిలికే కుండ
**కుటి** :గుడిసె, బుడిపి, వంకర
**కుటిక** :గుడిసె
**కుటిలం** :వంకర, మోసం
**కుటిలుడు** :దుర్మార్గుడు
**కుటీరం** :గుడిసె
**కుటుంబం** :ఒకే ఇంటిలో నివసిస్తున్న భార్యాభర్తలు వారి పిల్లలు
**కుటుంబనియంత్రణ** :కుటుంబంలో పిల్లల్ని తక్కువగా కనడం
**కుటుంబి** :కుటుంబ పోషకుడు, గృహస్థుడు
**కుటుంబిని** :కుటుంబ పోషకురాలైన స్త్రీ
**కుట్టనం** :ఛేదనం, నిందించడం, గుణించడం
**కుట్టిమం** :రాతి కట్టడపు నేల, తిన్నె, దానిమ్మ
**కుట్టుకాడలు** :చెవికుట్టే కమ్మలు, కుట్టుపోగులు
**కుట్టుడాకు** :విస్తరాకు
**కుట్టుతేలు** :ముల్లు, క్షుద్రుడు
**కుట్ర** :మోసం, కుత్సితం
**కుతరం** :కుటీరం, తుంగముస్తె
**కుఠాం** :గొడ్డలి, గండ గొడ్డలి
**కుడి** :అపసవ్యం
**కుడితి** :బియ్యం మొదలైన వాటిని కడిగిన నీళ్ళు
**కుడిపి** :కురూపి
**కుడిమివాడు** :పాములవాడు, విషవైద్యుడు
**కుడిముట్టు** : భోజన పాత్ర
**కుడుం** :భక్ష్యవిశేషం
**కుడుక** :తక్కెడతట్ట, సిబ్బి
**కుడుచు** :తిను,తాగు, అనుభవించు
**కుడుపరి** :భుజించేవాడు, అనుభవించేవాడు
**కుడుపు** :భుజింపజేయు, అనుభవింపజేయు
**కుడ్యం** :గోడ, పూత
**కుతపం** :దినంలో ఎనిమిదో భాగం, ఎద్దు, నవ్వులు
**కుతపుడు** :తోడబుట్టన దాని కొడుకు, సూర్యుడు, అగ్ని
**కుతులపతి** :రాజు
**కుతి** :శోకం, బాధ, కామాసక్తి
**కుతిలగొను** :బాధపడు, ఆసక్తిగొను
**కుతిలపడు** :బాధపడు
**కుతిలపరచు** :బాధపెట్టు
**కుతిలపాటు** :బాధపడుట
**కుతూహలం** :ఆసక్తి, సంతోషం
**కుత్స** :నింద
**కుత్సితుడు** :నీచుడు, దుర్మార్గుడు
**కుత్సనం** :నింద
**కుత్సితురాలు** :నీచురాలు, దుర్మార్గురాలు
**కుథం** :దర్భ, ఏనుగు మీద పరిచే కంబళి

**కుదించు** :కుదియించు, గట్టిగా కదిలించు
**కుదియించు** :కుదించు, గట్టిగా కదలించు
**కుదియు** :అడగు, కుంగు, తగ్గు, వెనుదీయు
**కుదిర** :గుర్రం
**కుదుప** :రక్తం, దుర్మాంస ఖండం, వంచన
**కుదురు** :అనుకూలమగు, నెలకొను,తగ్గు, అమరిక, నిలకడ
**కుదురుకొను** :నెలకొను
**కుదురుపడు** : నెలకొను, స్థిరపడు
**కుదులుకొను** :వడుకు, భయపడు
**కుదువ** :తాకట్టు
**కుదువపెట్టు** :తాకట్టుపెట్టు
**కుద్దాలం** :గొడ్డలి, గుద్దలి
**కునికిపడు** :తూగిపడు, నిద్రచే తూలిపడు
**కునికిపాటు** :తూగివడుట
**కునుకు** :తూగు, నిద్ర, నిద్రించు
**కున్న** : కూన,బిడ్డ
**కుపనం** :రవిక, పాము పైతోలు
**కుపితుడు** :కోపించినవాడు
**కుపూయం** :కుత్సితం
**కుప్ప** :ధాన్యం మొదలైన వాటి రాశి
**కుప్పం** :గ్రామం, బెస్తవారి పల్లె
**కుప్పకూలు** :పడిపోవు, స్తంభించు
**కుప్పగూల్చు** :పడిపోయేటట్లుచేయు, స్తంభింపజేయు
**కుప్పతిలు** :కుప్పవడు, బొక్కబోర్లాపడు
**కుప్పపెట్టు** :కుప్పగా పెట్టు
**కుప్పపోయు** :కుప్పలుగా పోయు
**కుప్పవడు** :కుప్పగా చేరు, పోగు అగు
**కుప్పవేయు** :రాశిగా చేయు
**కుప్పసం** :రవిక, పాము పైతోలు
**కుప్పించు** :ఎగురడానికి ముందు కాళ్ళూను, లంఘించు
**కుప్పిగంతులు** :దుమకటం, గెంతటం
**కుప్పె** :మెడనిడువుగా ఉండే పాత్ర, జాడి, శిరోభూషణం
**కుప్పెకోల** :బాణవిశేషం
**కుబుసం** :పాముపైతోలు, చర్మం, వస్త్రం
**కుబేరాక్షి** :కలిగొట్టు చెట్టు, పాటల వృక్షం
**కుబేరాద్రి** :కైలాసం
**కుబేరుడు** :ఉత్తర దిక్కుకు అధిపతి
**కుబ్జం** :మరుగుజ్జు, గూను
**కుబ్జుడు** :కుంటివాడు, గూని కలవాడు
**కుమతి** :చెడ్డమనసు కలవాడు
**కుమారం** :శుద్ధమైన బంగారం, గుర్రపు పిల్ల, చిలుక
**కుమారస్వామి** :పార్వతీ పరమేశ్వరుల కుమారుడు, షణ్ముఖుడు
**కుమారి** :కూతురు, పెళ్ళి కాని పిల్ల
**కుమారుడు** :కొడుకు, బాలుడు, కుమారస్వామి
**కుముదం** :కలువ, ఎర్రతామర, కర్పూరం
**కుముదప్రియుడు** :చంద్రుడు
**కుముదబాంధవుడు** :చంద్రుడు
**కుముదినీనాయకుడు** :చంద్రుడు
**కుముదుడు** :ఒక రాక్షసుడు, ఒక వారసుడు
**కుములు** :లోలోపల తపించు, రగులు
**కుసుంభం** :బంగారం

## కూ

**కూక** :అరుపు, కేక, తిట్టు, కూత
**కూకటి** :పిల్లజుట్టు

**కూకటిమువ్వ** :ఒకజాతి పక్షి, భరద్వాజ పక్షి
**కూకటివేరు** :పెద్దవేరు, తల్లివేరు
**కూకవేటు** :ఒకజాతిపాము
**కూకి** :పావురం
**కూకు** :అస్తమించు
**కూకుడు** :కుంకుడు
**కూచం** :కుచం, ఏనుగు
**కూచి** :వాడియైనది, శౌర్యం, దండయాత్ర
**కూచిక** :కుంచె, తాళపుచెవి
**కూటం** :కొలువుకూటం, చావడి, అమ్ము, దు:ఖం, ఇల్లు, కుట్ర
**కూటకం** :కొప్పు, మోసం
**కూటపాకలం** :ఏనుగులకు వచ్చే జ్వరం
**కూటపాశం** :అమ్ములపాశం
**కూటబంధం** :అమ్ములతో బంధించటం
**కూటమి** :కూడిక, చెలిమి, రతి
**కూటముత్తెం** :కృత్రిమ ముత్యం
**కూటస్థుడు** :వంశ మూలపురుషుడు
**కూటినీళ్ళు** :పుల్లనీళ్ళు
**కూటిపేద** :తిండి లేనివాడు
**కూటిముత్తెం** :కృత్రిమ ముత్యం
**కూటువ** :గుంపు, సమూహం
**కూటువసరులు** :కృత్రిమ హారాలు
**కూడబడు** :చేరు
**కూడబెట్టు** :చేర్చు, తార్చు
**కూడలి** :కూడిక
**కూడిక** :చేరిక
**కూడివచ్చు** :కలిసివచ్చు
**కూడు** :అన్నం, క్రి.పొందు
**కూడుకొను** :కలిసివచ్చు
**కూత** :కూయటం, ఆక్రోశం
**కూతకైదువు** :శంఖం
**కూతలిడు** :అరచు
**కూతవేయు** :అరచు
**కూతు** :కూతురు
**కూతురు** :కుమార్తె
**కూన** :పిల్ల, బిడ్డ
**కూనలమ్మ** : పిల్లలను ఇచ్చే దేవత
**కూనలమ్మపటం** :కూనలమ్మకు ఇష్టమైన చీర
**కూపం** :బావి, చెలమ
**కూబరి** :రథం, బండి, ఎద్దుబండి
**కూయి** :మొర, రక్షణం, వార్త
**కూయు** :అరచు
**కూర** :వ్యంజనం, తోటకూర మొదలైనవి
**కూరముక్కు** :ఒక జాతి చేప
**కూరాకు** :తోటకూర మొదలైనవి
**కూరాడు** :కాచిన కలి, ధాన్యామ్లం
**కూరిమి** :స్నేహం, ప్రేమ, వాత్సల్యం
**కూరిమికత్తె** :స్నేహితురాలు
**కూరిమికాడు** :స్నేహితుడు
**కూరు** :కలుగు, పడు, బాధపడు
**కూరుకు** :నిద్రించు, కునుకు
**కూర్చం** :నెమలి పింఛం, తల,దర్భ, పిడికిలి
**కూర్చు** :చేర్చు, కలుపు
**కూర్చుండు** :ఆసీనులగు
**కూర్పరం** :మోచేయి, మోకాలు
**కూర్పరి** :కూర్చువాడు, చేర్చువాడు
**కూర్పాసం** :రవిక, పొట్టిచొక్కా
**కూర్పు** :కూర్చు, చేర్చు
**కూర్మం** :తాబేలు

**కూర్మి** :స్నేహం
**కూలం** :దరి, గుంట, చెరువు
**కూలంకష** :ఏరు
**కూలంకషం** :సముద్రం, పూర్తియైనది
**కూలబడు** :కూలు, చదికిలబడు, చచ్చు
**కూలార్చు** :కూల్చు, చంపు
**కూలార్పు** :కూల్చుట, చంపుట
**కూలి** :జీతం, పనిచేసేందుకు ఇచ్చే ధనం
**కూలించు** : కూల్చు
**కూలియాలు** :వేశ్య
**కూలు** :పడు, చచ్చు
**కూల్చు** :పడజేయు, చంపు
**కూసం** :అరచొక్కా, రవికె, పాము పైతోలు
**కూళ** : క్రూరుడు, అవివేకి
**కూళమారి** :దుష్టుడు

## కృ

**కృకం** :కంఠనాళం
**కృకలాసం** :తొండ
**కృకవాకువు** :కోడి, నెమలి
**కృకాటిక** :పెడతల, ముచ్చలిగుంట
**కృచ్ఛ్రం** :పాపం, దు:ఖం, బాధ
**కృతం** :చేయబడినది, ఒకయుగం
**కృతకం** :కల్పితం, కపటం
**కృతకాద్రి** :క్రీడాపర్వతం
**కృతకృత్యుడు** :కృతార్థుడు
**కృతఘ్నుడు** :చేసిన మేలు మరచినవాడు
**కృతజ్ఞం** :మేలు మరవనిది
**కృతజ్ఞుడు** :చేసిన మేలు తెలిసినవాడు
**కృతబుద్ధి** :సుశిక్షితుడైనవాడు, పండితుడు
**కృతమతి** :విద్వాంసుడు
**కృతముఖుడు** :నేర్పరి
**కృతయుగం** :యుగాలలో మొదటిది
**కృతవేది** :కృతజ్ఞుడు
**కృతహస్తుడు** :నేర్పరి, గురి తప్పక బాణం వేసేవాడు
**కృతాంతుడు** :యముడు, శని
**కృతార్థుడు** :ధన్యుడు
**కృతి** :రచన, చేసినది
**కృతికర్త** :రచయిత
**కృత్తిక** :ఒక నక్షత్రం
**కృత్తికాభవుడు** :కృత్తిక కుమారుడు, కుమారస్వామి
**కృత్తివాసుడు** :శివుడు
**కృత్యం** :చేయదగినది, పని
**కృత్రిమం** :కల్పితం, మనుషులు చేసినది
**కృత్స్నం** :కడుపు
**కృప** :దయ
**కృపణం** :పురుగు, నీచం, నిరాధారం
**కృపణుడు** :బీదవాడు, లోభి
**కృపాణం** :కత్తి
**కృపాణి** :కత్తి, కత్తెర
**కృపాళుడు** :కనికరం కలవాడు
**కృపాళువు** :కనికరం కలవాడు
**కృపీటం** :కడుపు, నీళ్ళు, అడవి
**కృపీటజన్ముడు** :అగ్ని
**కృపీటభవుడు** :అగ్ని
**కృపీటయోని** :అగ్ని
**కృమి** :పురుగు
**కృమికం** :చిన్నపురుగు

**కృమికోశం** :పట్టుకాయ
**కృమిణం** :క్రిములుండేది
**కృశం** :సన్నం, బక్క, అల్పం
**కృశరం** :పులగం
**కృశానువు** :అగ్ని
**కృశించు** :సన్నగిల్లు, బాధపడు
**కృశుడు** :కృశించినవాడు
**కృష** :సేద్యం
**కృషాణుడు** :సేద్యగాడు
**కృషి** :సేద్యం
**కృషీవలుడు** :సేద్యగాడు, వ్యవసాయదారుడు
**కృష్ణ** :ఒకానొక నది, ద్రౌపది, ద్రాక్ష
**కృష్ణం** :నల్లనిది, భయపడింది, అశుభం, ఇనుము, సీసం
**కృష్ణకర్ముడు** : దురాచారుడు
**కృష్ణకాయం** :దున్న
**కృష్ణగతి** :అగ్ని, ధూమకేతువు
**కృష్ణజన్మస్థానం** :చెరసాల
**కృష్ణతారం** :ఇర్రి
**కృష్ణదేహం** :తుమ్మెద
**కృష్ణద్వైపాయనుడు** :వ్యాసుడు
**కృష్ణయజుర్వేదం** : వేదభాగం
**కృష్ణలోహం** :అయస్కాంతం, సూదంటురాయి
**కృష్ణవర్మ** :అగ్ని, రాహువు
**కృష్ణవేణి** :కృష్ణానది
**కృష్ణ సర్పం** :నల్లత్రాచు
**కృష్ణసారం** :నల్లఇర్రి
**కృష్ణస్కంధం** :చీకటిచెట్టు
**కృష్ణాజినం** :నల్ల ఇర్రి చెట్టు
**కృష్ణాతటిని** :కృష్ణానది
**కృష్ణావాసం** :రావిచెట్టు
**కృష్ణాష్టమి** :గోకులాష్టమి
**కృష్ణుడు** :నల్లనివాడు, విష్ణువు, అర్జునుడు

## కె

**కెంజాయ** :ఎర్రని రంగు
**కెందమ్మి** :ఎర్రతామర
**కెందామర** :ఎర్రతామర
**కెంపు** :ఎరుపు, పద్మరాగమణి, ఎర్రనిది
**కెంపుగాము** :అంగారకుడు, కుజుడు
**కెంపుసవతురిక్క** :స్వాతీనక్షత్రం
**కెడ** :పార్శ్వం, దిక్కు
**కెడయాడు** :తిరుగు, నడయాడు
**కెడయిక** :పడటం, చావు
**కెడయు** :పడు, చచ్చు
**కెడవు** :పడటం, పతనం
**కెరటం** :అల
**కెరలించు** :అతిశయింపజేయు, విసిగించు
**కెరలు** :అతిశయించు, విసుగుచెందు
**కెలకు** :కలబెట్టు, దిక్కు
**కెలను** :దిక్కు
**కెలయు** :విజృంభించు, గర్వించు
**కెలవు** :అనురాగం
**కెలసం** :పని, ఉత్సాహం
**కెల్లగించు** :పెల్లగించు
**కెళవు** :దూరం, పార్శ్వం
**కెళ్ళుకొను** :నోట్లో వేసుకొను

## కే

**కేంద్రించు** :ఉమిసేముందు చేయు శబ్దం
**కేక** :పెద్ద కూత, నెమలి కూత

**కేకరం** :మెల్లకన్ను

**కేకరాక్షి** :మెల్లకంటిది

**కేకరాక్షుడు** :మెల్లకన్ను కలవాడు

**కేకరించు** : ఉమిసే ముందు చేయు శబ్దం

**కేకరుడు** : మెల్ల కంటివాడు

**కేకసలు** : చప్పట్లు

**కేకి** : నెమలి

**కేకిసలు** :చప్పట్లు

**కేటాయించు** :వేరుపరుచు

**కేడ** :ధూర్తుడు

**కేడించుకొను** :తొలగు, తప్పుకొను

**కేడియం** :డాలు, పలక

**కేడెం** :డాలు, పలక

**కేతం** : ఇల్లు, ధ్వజం, కోరిక

**కేతకి** : మొగలి, కేదగి, జాజి

**కేతకినది** : సువర్ణముఖి నది

**కేతనం** : టెక్కెం, ఇల్లు

**కేతుతార** : కేతువు

**కేతువు** : ఒక గ్రహం

**కేదరం** :ఒక వృక్షం

**కేదారం** :ఒకరకం చెట్టు, పంటపొలం

**కేదారగౌళ** :ఒక రాగం

**కేదారుడు** : శివుడు

**కేనం** :మోసం, సమానం

**కేనిపాతకం** :చుక్కాని, తెడ్డు

**కేమం** :పులిపిరికాయ

**కేయూరం** :బాహుపురి, అంగదం

**కేరజం** :ఒకానొక పక్షి

**కేరడం** :ఉపేక్ష, తిరస్కారం

**కేరించు** : విజృంభించు, పరిహసించు

**కేరింత** :హాసం, నవ్వు

**కేరు** :విజృంభించు, కూయు

**కేరుపు** :విజృంభణం

**కేలు** :చేయి, తొండం

**కేలుమెకం** :ఏనుగు

**కేలుమొగ్గ** :చేమోడ్పు

**కేలుమోడుచు** :నమస్కరించు

**కేలుమోడ్పు** :నమస్కారం

**కేళి** :ఆట

**కేళిక** :నృత్యం

**కేళికిలుడు** :విదూషకుడు, పరిహసించేవాడు

**కేళినీరమణి** :ఇష్టురాలు

**కేళిశీలుడు** :నవ్వించేవాడు

**కేళీవనం** :ఆటలాడేచోటు, రతిగృహం

**కేవడం** :ఒకవిధమైన డాలు

**కేవు** :ఓడకిచ్చే కూలి, కెవ్వు

**కేశం** :తలవెంట్రుక, కిరణం

**కేశకుడు** :వెంట్రుకలు చక్కజేయటంలో నేర్పరి

**కేశగర్భం** :కొప్పు

**కేశబంధం** :పూలు ముడిచిన కొప్పు

**కేశవం** :సురపొన్న చెట్టు

**కేశవుడు** :విష్ణువు

**కేశి** :ఒక రాక్షసుడు, సింహం

**కేశికుడు** :మంచి వెంట్రుకలు కలవాడు

**కేశుడు** :వరుణుడు, విష్ణువు

**కేసరం** :ఇంగువ, బంగారం, నాగకేసరం

**కేసరి** :ఒకానొక మృగం, సస్య విశేషం

## కై

**కైకొను** :పూను, గ్రహించు

**కైంకర్యం** :సేవ, దేవునికి చేసే సేవ

**కైజా** :వాగె, గుర్రం పగ్గాన్ని వెనక్కు ఈడ్చి కట్టడం
**కైజారు** :ఒరుగు
**కైజు** :కౌజుపిట్ట
**కైటభాంతకుడు** :విష్ణువు
**కైటభారి** :విష్ణువు
**కైటర్యం** :కరివేప చెట్టు
**కైదర్యం** :కరివేప చెట్టు
**కైత** :కవిత్వం
**కైతగాడు** :కవి
**కైతవం** :కపటం, జూదం, పందెం
**కైదు** :కౌజుపిట్ట
**కైదువు** :ఆయుధం
**కైపు** :మత్తు,అందం
**కైమోడ్పు** :నమస్కారం
**కైరవం** :తెల్లకలువ
**కైరవుడు** :జూదరి
**కైలాటం** :మాయోపాయం
**కైలాసకి** :నాట్య విశేషం
**కైలాసగిరి** :కైలాస పర్వతం
**కైలు** :పండిన ధాన్యరాశి కొలత
**కైళం** :వేడుక, వినోదం
**కైవడి** :విధం, పోలిక
**కైవల్యం** :మోక్షం
**కైవసం** :అధీనం, వశం
**కైవారం** :స్తోత్రం, చుట్టుకొలత
**కైవారి** :వంది, స్తోత్రం చేసేవాడు
**కైవ్రాలు** :ఒరుగు, వంగు, పడు
**కైశికం** :వెంద్రుకల సమూహం
**కైశోరం** :వయో విశేషం
**కైసేత** :అలంకారం
**కైసేయు** :అలంకరించు

## కొ

**కొంకకాళ్లవాడు** :వంకరకాళ్ళవాడు
**కొంకనక్క** :చిన్ననక్క
**కొంకర** :వంకర
**కొంకు** :భయం, సంకోచం, క్రి.భయపడు, సంకోచపడు
**కొంకుపడు** :భయపడు
**కొంకుపాటు** :భయం
**కొంకువడు** :భయపడు
**కొంగ** :బకం
**కొంగు** :వస్త్రం, చెరగు
**కొంచ** :ఒక కండ, ఒక పక్షి
**కొంచగట్టు** :క్రౌంచాద్రి
**కొంచదీవి** :క్రౌంచద్వీపం
**కొంచపడు** :సంకోచించు
**కొంచపరచు** :సంకోచింపజేయు, భయపరచు
**కొంచియం** :అల్పం, మితం
**కొంచు** :సంకోచించు, తగ్గు, సంకోచం, న్యూనత, అల్పం
**కొంచుడు** :సామాన్యుడు
**కొంచెం** :కొంచెం, అల్పం
**కొంచెకత్తె** :అల్పురాలు, సామాన్యురాలు
**కొంచెకాడు** :అల్పుడు, సామాన్యుడు
**కొంచెగాడు** :అల్పుడు, సామాన్యుడు
**కొంచెమొగ్గరం** :క్రౌంచవ్యూహం
**కొంజు** :సంకోచించు
**కొంటె** :తుంటరివాడు, అకార్యశీలుడు
**కొంటెతనం** :అల్లరి, అకార్యం

**కొంటెవాడు** :అల్లరివాడు, తుంటరివాడు
**కొండ** :పర్వతం
**కొండంగి** :కొండముచ్చు
**కొండకోతి** :కొండముచ్చు
**కొండచిలువ** :కొండపాము, గోనసం
**కొండచూలి** :పార్వతి
**కొండదొర** :పర్వతరాజు, గిరిజనుల పేరు
**కొండనాలుక** :చిరునాలుక
**కొండనెత్తం** :కొండమీది విశాలప్రదేశం
**కొండమామిడి** :కోశామ్రవృక్షం
**కొండముచ్చు** :ఒకరకం కోతి
**కొండయల్లుడు** :శివుడు
**కొండరాయడు** :హిమవంతుడు
**కొండరేడు** :హిమవంతుడు
**కొండాట** :స్తుతి, వ్యాసంగం
**కొండాటం** :సంతోషం, కలహం
**కొండాడు** :స్తుతించు
**కొండిక** :చిన్నవాడు, బాలుడు
**కొండియుడు** :కొండెం చెప్పేవాడు
**కొండీడు** :కొంటెవాడు
**కొండుక** :చిన్న, చిన్నవాడు
**కొండె** :వెంట్రుకల ముడి, సిగ
**కొండెం** :చాడి
**కొండెకత్తె** :కొండేలు చెప్పే స్త్రీ
**కొండెకాడు** :కొండేలు చెప్పేవాడు
**కొండేలమారి** :చాడిగొట్టు
**కొండొక** :కొంచెం, చిన్నది, ఒకానొక
**కొంఢ్రకైదువు** :నాగలి
**కొంత** :సర్వ. ఇంచుక
**కొంతం** :ఆయుధం, ఈటె
**కొంతదూరం** :ఇంచుక దూరం
**కొందలం** :కలత, దుఃఖం
**కొందలపడు** :కలత చెందు
**కొందలపరచు** :కలత చెందు
**కొందలపెట్టు** :బాధపెట్టు, కలతపెట్టు
**కొంద్రిమ్మరి** :చిరునాలుక
**కొంప** :ఇల్లు, చిన్నఇల్లు
**కొంపమునుగు** :గొప్ప ప్రమాదం సంభవించు
**కొక్కరాయి** :కొక్కెర, కొంగ
**కొక్కరించు** :పక్షులు కాళ్ళతో కెల్లగించు, వెక్కిరించు
**కొక్కరింత** :వెక్కిరింత
**కొక్కిరిబిక్కిరి** :వంకరైనది
**కొక్కు** :పందికొక్కు
**కొక్కురవుతు** :వినాయకుడు
**కొక్కెర** :కొంగ
**కొజ్జా** :రాణివాసపు కావలివాడు, నపుంసకుడు
**కొటారం** :ధాన్యం ఉప్పు మొదలైనవి ఉంచే చోటు
**కొటారి** :కొటారం, స్థలం
**కొటారు** :కొటారం
**కొటిక** :చిన్నగ్రామం
**కొటికాడు** :పరిచారకుడు
**కొట్టం** :పశువుల్ని కట్టేచోటు, నృత్యవిశేషం
**కొట్టకత్తె** :పరిచారకుడు
**కొట్టం** :పశువుల్ని కట్టేచోటు, నృత్యవిశేషం
**కొట్టకత్తె** :పరిచారకురాలు
**కొట్టడి** :సరకులుంచే గది, కొట్టు
**కొట్టాం** :పశువుల్ని కట్టేచోటు, నృత్యవిశేషం
**కొట్టాడు** :జగడమాడు

**కొట్టికత్తె** :పరిచారకురాలు
**కొట్టికాడు** :పరిచారకుడు
**కొట్టు** :ప్రహరించు, వాయించు, సామాన్లు ఉంచేగది
**కొట్టుకొను** :జగడమాడు, బాధపడు
**కొట్టుమిట్టాడు** :అతిశయించు, స్వేచ్ఛగా తిరుగు
**కొట్టుమిట్టిపడు** :తుళ్ళిపడు
**కొట్టులాట** :పోట్లాట
**కొట్టె** :పొడక, కాగు, గాదె
**కొట్నం** :ధాన్యం, వడ్లు దంచడం
**కొట్ర** :పిండిని ఉడకబెట్టడానికి పెట్టే ఎసరు
**కొట్లాట** :జగడం
**కొట్లాడు** :జగడమాడు
**కొడవలి** :కోసే సాధనం
**కొడస** :కొండమల్లె
**కొడి** :దీపశిఖ, దీపశిఖ నుండి వచ్చే పొగ
**కొడిది** :ఒక చెట్టు
**కొడిదిలి** :పుడిసిలి, పెద్ద అరచేయి
**కొడిమె** :అపదూరు, పడవ
**కొడిమెలాడు** :అపదూరు చెప్పు
**కొడుం** :బిందె వంటి కుండ
**కొడుకు** :కుమారుడు
**కొడుగురు** :దీపం చిట్టెం, కొంకర
**కొణత** :కుక్కను కట్టే కొయ్య, మల్లవిద్యా సాధనం
**కొణిగ** :కుప్ప, దిబ్బ, నమస్కారం
**కొడిగె** :కుప్ప, దిబ్బ, నమస్కారం
**కొణిద** :జాతిభేదం, పుడిసిలి
**కొణుజు** :క్కుక్క పేను, పిడుజు
**కొతుకు** :సంకోచించు, తక్కువగు జంకు, సంకోచం
**కొతుకుపడు** :సంకుచితం కావడం
**కొత్తడం** :కోటబురుజు
**కొత్తళం** :కోటబురుజు
**కొత్తిమిరి** :ధనియాల మొక్క
**కొత్తెం** :విత్తులేని తాడిపండు కండ
**కొద** :కొదవ, కొరత
**కొదరు** :పశుపక్ష్యాదుల పిల్ల, గుర్రం, లేతది
**కొదమరి** :పిల్లలు కలది
**కొదలు** :తగ్గు, అవ్యక్తం
**కొదలుపడు** :అలసత్వం చెందు
**కొదవ** :కొరత, లోపం
**కొదవచేయు** :చిన్నబుచ్చు, సిగ్గుపరచు
**కొదవడు** :విఘ్నంపొందు, క్షీణించు
**కొదవపడు** :కొరతచెందు, పాడగు
**కొద్దికాడు** :అల్పుడు
**కొన** :చివర, చెట్టు చివర కొమ్మ
**కొనకొను** :పూనుకొను, యత్నించు
**కొనటి** :కురూపి, అంగహీనుడు
**కొనటివాడు** :కూరూపి, అంగహీనుడు
**కొనలుసాగు** :వ్యాపించు, ప్రసరించు
**కొనసాగించు** :పూర్తిచేయు, నిలపకుండు
**కొనసాగు** :వర్ధిల్లు, ప్రసరించు
**కొనియాట** :నుతించటం, కాపాడటం
**కొనియాడు** :నుతించు, పొగడు
**కొను** :వెలకు తీసికొను, లోగొను, స్వీకరించు
**కొనుగోలు** :వెలకుతీసికోవటం
**కొనుగోలుదారుడు** :వెలకు తీసికొనేవాడు
**కొప్పరం** :శిఖరం, మూపు, అతిశయం

**కొప్పరించు** :అతిశయించు
**కొప్పరింత** :అతిశయించటం
**కొప్పు** :సిగ, వింటికొన, ఇంటి నడికప్పు
**కొప్పెర** :కాగు, పెద్దపాత్ర
**కొబ్బరిచెట్టు** :టెంకాయ చెట్టు
**కొమరసామిరథం** :నెమలి
**కొమరాలు** :కుమార్తె
**కొమరిత** :కూతురు
**కొమరు** :సౌందర్యం
**కొమరుడు** :సౌందర్యం
**కొమరుబాయం** :యువప్రాయం
**కొమారుడు** :కొడుకు
**కొమార్త** :కూతురు
**కొమార్తె** :కూతురు
**కొమ్మ** :శాఖ, యువతి, భార్య
**కొమ్మత్రిమ్మరి** :కోతి
**కొమ్మమెకం** :కోతి
**కొమ్మలువోవు** :వృద్ధిపొందు
**కొమ్ము** :పసుపుకొమ్ము, పశుశృంగం, ఏనుగు దంతం, బలం
**కొమ్ముకాడు** :పంది, కొమ్ము ఊదేవాడు
**కొమ్ముతేజి** :ఎద్దు
**కొయ్య** :కర్ర, స్తంభం
**కొయ్యతనం** :మూర్ఖత్వం, కాఠిన్యం
**కొయ్యనగాడు** :మూర్ఖుడు
**కొర** :కొరత
**కొరకచ్చు** :కొరవి
**కొరకు** :చతుర్థీవిభక్తి ప్రత్యయం
**కొరకొరలాడు** :కోపగించు
**కొరగామి** :పనికిమాలినతనం, అకార్యం
**కొరడా** :జాటి, చబుకు
**కొరడు** :స్తంభం, ఆయుధం, వంకరగాలేని ఇంద్రధనస్సు
**కొరత** :శేషం, అందం, వికారం, అపరాధం
**కొరతవడు** :లోపంవచ్చు, తక్కువగు
**కొరద** :చేపల్లో రకం
**కొరపం** :గుర్రాన్ని తోమడానికి సాధనం
**కొరమీను** :చేపల్లో రకం
**కొరముట్టు** :పనిముట్టు
**కొరలు** :చేపలు
**కొరవ** :కొరత, లోటు
**కొరవి** :నిప్పు, ఎర్రగోరంట
**కొరవికోల** :కొరవికట్టె, అగ్నేయాస్త్రం
**కొరవిదయ్యం** :కొరవి రూపంలో ఉండే దయ్యం
**కొరవోవు** :మూర్ఛిల్లు
**కొరసంది** :జీవస్థానం, ఆయం
**కొరుకు** :కరచు
**కొరుతనురుకు** :తలకు మించిన పనిచేయు
**కొర్రమీను** :చేపల్లో ఒక రకం
**కొర్రు** :మేకు, శూలం, ముల్లు
**కొర్రలు** :ధాన్య విశేషం
**కొల** :పరిమాణం, పాపం, హింస
**కొలం** :కులం
**కొలకు** :కొలను
**కొలత** :పరిమాణం, కొలవడం
**కొలదివెట్టు** :గణించు, తక్కువచేయు
**కొలను** :గుంట, సరస్సు
**కొలపెట్టు** :కొలచు
**కొలమానం** :కొలవటం, పరిమాణం

**కొలముసామి** :కులంపెద్ద
**కొలసామి** :కులంపెద్ద
**కొలికి** :కంటిమూల, కొక్కెం, బంధం
**కొలిమి** :కమ్మరి నిప్పు నుంచే పల్లం
**కొలిమితిత్తి** :కొలిమి ఊదే తిత్తి
**కొలుచు** :సేవించు, ఉపాసించు
**కొలుపు** :ఇష్టపడు, ఇష్టమగు, గ్రామదేవత ఉత్సవం
**కొలువడి** :కొలత
**కొలువుకత్తె** :సేవకురాలు
**కొలువుకూటం** :సభ
**కొలువుసేయు** :సభచేయు
**కొల్కి** :కంటిమూలం, బంధం, కొక్కెం
**కొల్చు** :సేవించు, ఉపాసించు
**కొల్ది** :కొలది, విధం, పరిమితి, బలం
**కొల్ల** :దోపుడు, విశేషం, అధికం
**కొల్లకాడు** :కొల్లపెట్టువాడు
**కొల్లగొట్టు** :కొల్లపెట్టు, విశేషలాభం పొందు
**కొల్లగొను** :కొల్లపెట్టు, ఎక్కువగా సంపాదించు
**కొల్లపరచు** :దోచుకొను
**కొల్లపుచ్చు** :దోచుకొను
**కొల్లపెట్టు** :అపహరించు
**కొల్లరి** :కొల్లగొట్టువాడు
**కొల్లలాడు** :దోచుకొను, అపహరించు
**కొల్లాడు** :కొల్లలాడు, దోచుకొను
**కొల్లారం** :నాలుగువైపుల కట్టడముండి మధ్య బయలున్న ఇల్లు
**కొల్లారుబండి** :కొల్లాబండి, కంబళం కప్పిన బండి
**కొల్లు** :నీటిగుంట
**కొళ్ళు** :దగ్గేటప్పుడు ధ్వన్యనుకరణం
**కొస** :కొన, కొంగు
**కొసరు** :కూయు, సంకోచించు, ప్రార్థించు, ప్రార్థన

## కో

**కోక** :వస్త్రం, చీర
**కోకం** : జక్కవ, తోడేలు, కప్ప
**కోకకట్టు** :చీరకట్టు
**కోకనదం** :చెంగలువ, ఎర్రతామర
**కోకిల** :కోయిల, కొరవి
**కోకిలం** :కోయిల
**కోకిలావాసం** :కోకిల ఉండేచెట్టు, మామిడి చెట్టు
**కోగు** : గొరుగు
**కోగెల** :దేవాలయం
**కోచ** : పిరికివాడు
**కోచించు** :సంకోచించు
**కోట** :దుర్గం
**కోటం** : గుడ్లగూబ, కోట
**కోటకొమ్మ** :కోటమీది బురుజు
**కోటరం** :కోడంట్రం, చెట్టుతొర్ర
**కోటరించు** : కోరాడు
**కోటరికం** : కోడంట్రం
**కోటవి** :దిసమొలవనిత
**కోటి** :అంచు, వింటికొప్పు, చివర
**కోటికాడు** :వేగుకాడు
**కోటీరం** :కిరీటం,జటాజూటం
**కోట్రం** :కోడంట్రం
**కోఠం** :గుండ్రని ఎర్రని మచ్చలుండే కుష్ఠ రోగం

**కోడంగి** :హాస్యగాడు
**కోడలు** :కొడుకు భార్య
**కోడాడు** :కోరాడు, కుమ్ము
**కోడి** :కుక్కుటం
**కోడిగ** :హారం, పగడాలు మొదలైన వాటిలో ఇరవయ్యో సంఖ్య
**కోడిగం** :అపహాస్యం, మోసం
**కోడిగించు** :హాస్యంచేయు, పరిహసించు
**కోడిగీడు** :కోడిగంచేసేవాడు, మోసగాడు
**కోడిపుంజు** :మగకోడి
**కోడిపెట్ట** :ఆడకోడి
**కోడియ** :కోడెదూడ
**కోడె** :మగదూడ
**కోడెకాడు** : పిన్నవయసువాడు
**కోడెగాడ్పు** :మందమారుతం
**కోడెదూడ** :మగదూడ
**కోడెప్రాయం** :యువప్రాయం
**కోణం** :ఇల్లు మొదలైనవాటి మూల, అంచు
**కోణంగి** : హాస్యగాడు
**కోణుడు** : శనైశ్చరుడు
**కోణె** :అంత:పురం
**కోతి** :వానరం
**కోతికొమ్మంచి** :చిన్నపిల్లల ఆట
**కోదండం** :విల్లు, కనుబొమ
**కోన** :అడవి, తోట
**కోనత్రిమ్మరి** :కోతి
**కోనేరు** :గుడిగుంట, పుష్కరిణి
**కోపం** :కినుకు, క్రోధం
**కోపగత్తె** :కోపం కలది
**కోపగాడు** :కోపం కలవాడు
**కోపగించు** :కినుక వహించు
**కోపగిల్లు** :కోపపడు
**కోపన** :కోపం గల ఆడది
**కోపి** :కోపం కలవాడు
**కోపించు** :కినుకు వహించు
**కోపిష్ఠి** :కోపం కలవాడు
**కోపు** :బలపంకడ్డి, అందం, బలం, వింటి కొప్పు
**కోమ** :పుట్టచివర,ఆడది
**కోమటి** :వైశ్యుడు
**కోమలం** :పగడంలో దోషం, మృదువైనది
**కోమలాంగి** :కోమలమైన శరీరం కల స్త్రీ
**కోమలి** :కోమలమైన శరీరం కల స్త్రీ
**కోమలికం** :చక్కదనం
**కోయిల** :కోకిల, దేవాలయం
**కోయు** :గిల్లు, ఛేదించు
**కోర** :గిన్నె, తట్ట, పెద్దపన్ను, పెద్ద
**కోరచూపు** :వికారమైన చూపు
**కోరడి** :ఆవరణంగా వేసిన మట్టిగోడ
**కోరమీసం** :కొనలు వంగిన పెద్దమీసం
**కోరాడు** :ఏనుగు మొ.వి దుమ్మెత్తి పోయు
**కోరిక** :కోరటం, ఇచ్ఛ, వరం
**కోరికి** :కోరిక, కోరటం, వరం
**కోరిశ దగ్గు** :కోరింతదగ్గు
**కోరు** :ఇచ్ఛించు, వరించు, ఎదురుచూచు
**కోరుకొను**:కోరు
**కోర్టు** :న్యాయస్థానం
**కోల** :దండం, కర్ర, బాణం
**కోలం** :రేగుబండ, పంది, తెప్ప
**కోలకం** :మిరియం, తక్కోలపు చెట్టు

**కోలకాడు** :నేత్రహస్తుడు

**కోలదివియ** :కాగడా

**కోలాటం** :కోలలతో చేసే నృత్యం

**కోలాస** :పేరాస, చెడ్డ ఊహ

**కోలాహలం** :కలకలం

**కోలు** :పెద్ద, మిక్కిలి

**కోలుకాడు** :నియమించే అధికారి, మిక్కిలి

**కోలుకొను** :ఉత్సహించు, వర్ధిల్లు

**కోలుతల** :ఎదుట నిలిచి చేసే యుద్ధం

**కోలుపడు** :చెడు, నశించు, పోగొట్టుకొను

**కోలుపాటు** :పోగొట్టుకోవటం, చోటు

**కోలుపుచ్చు** :పోగొట్టు, చంపు

**కోలుపులి** :పెద్దపులి

**కోలుపోవు** :చెడు, పోగొట్టుకోవటం, చేటు

**కోలెమ్ము** :వెన్నెముక

**కోల్తల** :ఎదుట నిలిచి చేసే యుద్ధం

**కోల్పాటు** :పోగొట్టుకోవటం,చేటు

**కోల్పులి**:పెద్దపులి

**కోవ** :పిల్లలకు గొంతులో వచ్చే వ్యాధి, హారం, గాఢం, అధికం

**కోవరం** :గాఢం, అధికం

**కోవిదారం** :రక్తకాంచన వృక్షం

**కోవిదుడు** :విద్వాంసుడు

**కోవురం** :శత్రువుకోసం పొంచి వుండడం

**కోవెల** :దేవాలయం

**కోశం** :కత్తి ఒర, గుడ్డు, పట్టుకాయ, పుస్తకం, నిఘంటువు

**కోశకారుడు** : నిఘంటుకారుడు

**కోశాగారం** :బొక్కసం, ఖజానా

**కోశాధికారి** : ధనాగారానికి అధికారి

**కోశాధ్యక్షుడు** : కోశాధికారి

**కోశిక** :పానపాత్ర

**కోష్ఠం** :కొట్టు, గాదె, ఇంటి లోపలభాగం

**కోష్ణం** :ఇంచుక వేడి

**కోహళం** :కాహళ అనే వాద్యం, ఒక రకం మద్యం

**కోహళి** : ఆలవట్టం, గుడ్డగొడుగు

## కౌ

**కౌంజరం** :ఏనుగు

**కౌక్షేయకుడు** :కత్తిపట్టినవాడు

**కౌగిలి** :ఆలింగనం

**కౌగిలించు** :ఆలింగనం చేసికొను

**కౌజు** :కపింజలం, ఒక పిట్ట

**కౌటిల్యం** :వంకరతనం

**కౌడీలు** :నమస్కారం

**కౌదు** :కపటం

**కౌణపుడు** :నైరృతుడు, రాక్షసుడు

**కౌతుకం** :కోరిక, పండుగ, సంతోషం

**కౌతూహలం** :కుతూహలం

**కౌను** :నడుము, వింటినడుము

**కౌపీనం** :గోచి, అకార్యం

**కౌబేరి** :కుబేర సంబంధమైనది, చెంగల్వకోష్టు

**కౌముదం** :కౌముదం, కార్తీకమాసం

**కౌముది** :వెన్నెల, పూర్ణిమ

**కౌముదీపతి** :చంద్రుడు

**కౌరవుడు** :కురుసంతతివాడు

**కౌలికం** :కులసంబంధం గలది

**కౌలికుడు** :సాలెవాడు, మోసగాడు

**కౌలు** :ఒడంబడిక, ఇనాందారు రైతుకిచ్చే పత్రం

**కౌలేయకం** :కుక్క, మంచి కులంలో పుట్టినది
**కౌశలం** :నేర్పరితనం, క్షేమం
**కౌశలి** :కుశలప్రశ్న, కానుక
**కౌశల్యం** :కౌశలం
**కౌశికం** :గుడ్లగూబ, గుగ్గిలపు చెట్టు, ముంగిస
**కౌశికి** :ఒకపేరు, పార్వతి
**కౌసలేయుడు** :కోసలదేశంవాడు
**కౌసుమం** :పుష్ప సంబంధం, మకరందం, పుప్పొడి
**కౌస్తుభం** :సముద్రంలో పుట్టిన మణి

## క్ర

**క్రంత** :రచ్చ, రంధ్రం, తోవ
**క్రందనం** :ఆర్పు, ఏడ్పు
**క్రందు** :మోగు, విలపించు
**క్రందుకొను** :అతిశయించు, పూర్ణమగు
**క్రందుపాటు** :యుద్ధం, సంకులంకావడం
**క్రకచం** :రంపం
**క్రకచపత్రం** :టేకుచెట్టు, మొగలి
**క్రకరం** :రంపం, బీదవాడు
**క్రక్కసవడు** :క్రూరమగు
**క్రచ్చు** :చుట్టుకొను
**క్రచ్చుకొను** :చుట్టుకొను
**క్రతుధ్వంసి** :శివుడు
**క్రతువు** :యజ్ఞం, విష్ణువు, తెలివి
**క్రమం** :పద్ధతి, మార్గం, ఆచరణ
**క్రమణం** :అడుగిడటం,దాటటం
**క్రమించు** :అతిక్రమించు, ఆక్రమించు, చంపు
**క్రముకం** :పోకకాయ, తమ్మలం
**క్రమేలకం** :ఒంటె
**క్రమ్ము** :వ్యాపించు, ప్రవహించు, కలుగు
**క్రమ్ముకొను** :ఆవరించు
**క్రయం** :వెల ఇచ్చి కొనడం
**క్రయవిక్రయం** :సరకులను కొని అమ్మడం
**క్రయించు** :సరకులను వెలయిచ్చికొను
**క్రయ** :కాలువ, కయ్య
**క్రయ్యం** :అమ్మకానికి పెట్టిన సరకు, కొనదగినది
**క్రయ్యబడు** :కలియు, బలాత్కరించు
**క్రయ్యు** :కలియు
**క్రల్లవడు** :ఎండు, బూడిద అగు
**క్రవ్యం** :మాంసం
**క్రవ్యాదుడు** :రాక్షసుడు, అడుగిడటం, తిరుగటం

## క్రా

**క్రాంతం** :పోయినది, వ్యాప్తం, గుర్రం, అడుగు
**క్రాంతి** :ఆక్రమణం, అడుగిడటం, తిరగటం
**క్రాచు** :కాంఢ్రించు
**క్రాపు** :కాంఢ్రించు
**క్రామాణకం** :కాంఢ్రించటం
**క్రాయు** :కాంఢ్రించు, క్రక్కు, ఉమియు
**క్రాలు** :సంచరించు, గిరగిర తిరుగు
**క్రాలుకొను** :ప్రకాశించు
**క్రాలుగంటి** :చలించే కళ్ళుకలది, ఆడది

## క్రి

**క్రిక్కటిల్లు** :వణకు
**క్రిక్కిరియు** :ఇరుకగు, ఎడంలేక వ్యాపించు
**క్రిగ్గాలి** :తూర్పుగాలి

**క్రించు** :అల్పం, అల్పుడు
**క్రించుడు** :క్రించు, అల్పుడు
**క్రించుదనం** :అల్పత్వం
**క్రితం** :ఇంతకు పూర్వం
**క్రిందపడు** :నేలమీదపడు
**క్రిందపరచు** :హీనపరుచు
**క్రిందు** :కిందిభాగం, తక్కువది
**క్రిందుపడు** :అడుగునపడు, క్షీణించు
**క్రిందుసేయు** :తక్కువచేయు
**క్రిమి** :పురుగు
**క్రిమిజాతం** :లక్క
**క్రియ** :పని
**క్రియం** :మేషరాశి
**క్రియగొను** :ఏర్పడు, పూను
**క్రియాకారం** :ప్రతిజ్ఞ
**క్రియాకారుడు** :పనిచేసేవాడు, కొత్త శిష్యుడు

## క్రీ

**క్రీగడుపు** :పొత్తికడుపు
**క్రీగంటిచూపు** :కడగంటి చూపు
**క్రీడ** :ఆట, వినోదం
**క్రీడనం** :ఆడటం, ఆటబొమ్మ
**క్రీడకుడు** :ఆటగాడు
**క్రీడాకారుడు** :ఆటగాడు
**క్రీడాగృహం** :కేళీ మందిరం
**క్రీడావనం** :ఉద్యానవనం
**క్రీడాసరస్సు** :ఆటకొలను
**క్రీడి** :అర్జునుడు
**క్రీడించు** :ఆటలాడు
**క్రీతుడు** :దత్తత వచ్చినవాడు

## క్రు

**క్రుంకు** :అస్తమించు, తునుగు, స్నానంచేయు
**క్రుంకుగట్టు** :పడమటి కొండ
**క్రుంకుగొండ** :పడమటి కొండ
**క్రుంకుడు** :మునగటం, అస్తమయం
**క్రుంకుడుగట్టు** :పడమటి కొండ
**క్రుంకుమల** :పడమటి కొండ
**క్రుంకుమెట్ట** :పడమటి కొండ
**క్రుంకుమెట్టు** :పడమటి కొండ
**క్రుంకులిడు** :మునుగు, స్నానంచేయు
**క్రుంగు** :అడగు, తగ్గు, నశించు, చచ్చు
**క్రుంచం** :క్రౌంచపక్షి, హంస
**క్రుక్కు** :నొక్కు, చొప్పించు, అదుము
**క్రుచ్చు** :కూర్పు
**క్రుమ్మరు** :తిరుగు, సంచరించు
**క్రుమ్ము** :పొడుచు, మర్దించు, పొడుపు, పోటు
**క్రుమ్ములాడు** :కుమ్ముకొని పోట్లాడు, వాదించు
**క్రుయ్యు** :కృశించు, వెనుదీయు
**క్రుళ్ళగించు** :లోలోపల బాధపడు
**క్రుళ్ళు** :లోలోపల బాధపడు, కుములు
**క్రుష్టం** :ఏడుపు, సద్దు

## క్రూ

**క్రూరం** :భయంకరమైంది, నొప్పించేది
**క్రూరత్వం** :భయంకరం, నొప్పించడం
**క్రూరమృగం** :భయంకర మృగం
**క్రూరలోచనుడు** :క్రూరంగా చూచేవాడు, అంగారకుడు
**క్రూరుడు** :ఇతరులను పీడించేవాడు

## క్రే

**క్రేడించు** :తొలగు, అలక్ష్యం చేయు
**క్రేణి** :కొనటం, ఫలభోగానికి తీసికోవటం
**క్రేణించు** :పరిహసించు, తిరస్కరించు
**క్రేపు** :దూడ, శిఖరం, పాడిపశువు
**క్రేయం** :కొనదగింది
**క్రేళ్ళుదాటు** :ఎగిరిపడు, గంతులిడు
**క్రేళ్ళురుకు** :గంతులిడు
**క్రేవ** :పార్శ్వం
**క్రేవు** :సింహనాదాన్ని అనుకరించడం

## క్రొ

**క్రొంబని** :చక్కని శిల్పం
**క్రొక్కారు** :వర్షారంభకాలం
**క్రొత్త** :నూతనం, అపూర్వం, నవీనత
**క్రొత్తడి** :పతివ్రత
**క్రొత్తావి** :కొత్తపరిమళం
**క్రొన్నెల** :బాలచంద్రుడు
**క్రొమ్మి** :ఎర్రగోరంట మొక్క
**క్రొమ్ముడి** :కొత్తముడి
**క్రొవ్వారు** :బలియు, అందమగు
**క్రొవ్వు** :మదించు, వాడిఅగు, మదం
**క్రొవ్వుగొను** :మదించు
**క్రొవ్వెక్కు** :మదించు
**క్రొవ్వెద** :కొప్పు

## క్రో

**క్రోడం** :ఒడి,రొమ్ము,పంది
**క్రోతి** :కోతి
**క్రోధం** :కోపం
**క్రోధనం** :కోపంగా ఉండటం
**క్రోధనుడు** :కోపి
**క్రోధాళువు** :కోపస్వభావం కలవాడు
**క్రోధి** :కోపం కలవాడు, ఒక సంవత్సరం పేరు, కుక్క
**క్రోధించు** :కోపగించుకొను
**క్రోలు** :తిను, తాగు, అనుభవించు
**క్రోవి** :గొట్టం, తుపాకి
**క్రోష్టువు** :నక్క

## క్రౌ

**క్రౌంచపక్షి** :కొంగజాతిపక్షి
**క్రౌంచారి** :కార్తికేయుడు, పరశురాముడు
**క్రౌర్యం** :క్రూరస్వభావం

## క్లి

**క్లిష్టి** :దుఃఖం, బాధ, సేవ
**క్లుప్తం** :సంక్షిప్తం
**క్లుప్తంచేయు** :తగ్గించు, సంక్షిప్తంచేయు
**క్లుప్తీకరించు** :తగ్గించు
**క్లేదం** :తడి, బాధ
**క్లేశం** :దుఃఖం, కోపం
**క్లేశనం** :తడవడం, తడిపేది
**క్వణం** :క్వణనం, వీణలాంటి వాటి మోత
**క్వణనం** :క్వణనం, వీణలాంటి వాటి మోత

## క్ష

**క్షంత** :ఓర్పుకలవాడు, సహించేవాడు
**క్షణం** :అత్యల్పకాలం, ముహూర్తం, సమయం
**క్షణకాలం** :అత్యల్పకాలం
**క్షణదం** :నీళ్ళు
**క్షణదుడు** :జోస్యుడు
**క్షణనం** :గాయపరచడం

**క్షణప్రకాశం** :అల్పకాలం ప్రకాశించడం
**క్షణప్రభ** :క్షణమాత్రం కాంతి, మెరుపు
**క్షణిక** :మెరుపు
**క్షణియించు** :విందుకాహ్వానించు
**క్షతం** :శరీరం, ధనం, నీరు
**క్షతి** :గాయం, అపాయం, దు:ఖం
**క్షత్రం** :శరీరం, ధనం, నీరు
**క్షత్రియాణి** :రాచడి (రాచ స్త్రీ)
**క్షత్రియుడు** :రాచవాడు
**క్షప** :రాత్రి
**క్షపణం** :అశుచిభావం, సిగ్గులేనిది
**క్షపణకుడు** :బౌద్ధమతస్థుడు
**క్షపాకరుడు** :చంద్రుడు
**క్షమ** :ఓర్పు, సహనం, నేల
**క్షమి** :ఓర్పుకలవాడు
**క్షమించు** :ఓర్పు, మన్నించు
**క్షమియించు** :ఓర్పు, మన్నించు
**క్షయ** :ఒక సంవత్సరం పేరు, వ్యాధి
**క్షయం** :తగ్గుదల, ప్రళయం, నష్టం
**క్షయి** :చంద్రుడు, తగ్గేది, క్షయరోగం కలది
**క్షయించు** :క్షీణించు, నశించు
**క్షరం** :నీళ్లు, మబ్బు
**క్షరి** :వర్షాకాలం
**క్షవం** :తుమ్ము,దగ్గు, నల్ల ఆవాలు
**క్షవథువు** :దగ్గు, తుమ్ము
**క్షవరం** :గొరుగుకోవడం, క్షౌరం

## క్షా

**క్షాంతం** :ఓర్వబడినది, సహన స్వభావంకలది
**క్షాంతి** :క్షయ, ఓర్పు
**క్షామం** :కరవు, నాశం, కృశం, సన్నం
**క్షారం** :ఉప్పు,కారం, బూడిద
**క్షారకం** :కసుగాయ, చేపలబుట్ట
**క్షారాబ్ధి** :ఉప్పుసముద్రం
**క్షారితుడు** :పరస్త్రీ గమనాదులచే దూరబడే వాడు
**క్షాళనం** :కడగటం
**క్షితం** :క్షీణం, హింస
**క్షితి** :భూమి, నాశం, ఉనికి
**క్షితిజం** :చెట్టు, ఎర్రనిది, అంగారకగ్రహం
**క్షితిపతి** :రాజు
**క్షితిరుహం** :చెట్టు
**క్షితిసురుడు** :బ్రాహ్మణుడు
**క్షిప** :చిమ్మటం, రాత్రి
**క్షిపణం** :పంపటం, తోయటం
**క్షిపణి** :చిమ్ముతూ వెళ్ళే ఆయుధం

## క్షీ

**క్షీణం** :క్షయించింది, కృశించింది
**క్షీణించు** :కృశించు, నశించు
**క్షీరం** :పాలు, నీరు
**క్షీరగ్రాహి** :హంస, నీలరత్నం
**క్షీరపర్ణి** :జిల్లేడు
**క్షీరబల** :కలివె
**క్షీరసముద్రం** :పాలసముద్రం
**క్షీరసాగరం** :పాలసముద్రం
**క్షీరాన్నం** :పరమాన్నం
**క్షీరాబ్ధి** :పాలసముద్రం
**క్షీరాశం** :హం
**క్షీరి** :చిరుపాల, పాలుకలది
**క్షీరోదం** :పాలసముద్రం

## క్షు

**క్షుతం** :తుమ్ము

**క్షుతాభిజనం** :నల్లావాలు

**క్షుతి** :నల్లావాలు

**క్షుత్తు** :ఆకలి, తుమ్ము

**క్షుద్ర** :ఈగ, తేనెటీగ

**క్షుద్రం** :అల్పం, తుచ్ఛం, సూక్ష్మం

**క్షుద్రకం** :బాణావిశేషం

**క్షుద్రమూలకం** :పిన్నముల్లంగి

**క్షుద్రశంఖం** :నత్తగుల్ల

**క్షుద్రుడు** :అల్పుడు, అధముడు, లోభి

**క్షుధితుడు** :ఆకలిగొన్నవాడు

**క్షురం** :క్షౌరపు కత్తి, పల్లేరు మొక్క, బాణం

**క్షురకర్మం** :క్షౌరం

**క్షురక్రియ** :క్షురకర్మం

**క్షురభాండం** :క్షౌరపుగిన్నె

**క్షురమర్ది** :క్షౌరికుడు

**క్షురి** :క్షౌరికుడు, కత్తి

## క్షే

**క్షేత్రం** :వరిమడి, పొలం, భార్య, గృహం

**క్షేత్రకరుడు** :పొలంవల్ల జీవించేవాడు

**క్షేత్రజ** :భార్యకడుపున ఇతరులవల్ల పుట్టిన కూతురు

**క్షేత్రజుడు** :భార్యకు ఇతరులవల్ల పుట్టిన కొడుకు

**క్షేత్రజ్ఞుడు** :జీవుడు, పరమాత్మ

**క్షేత్రాజీవి** :దున్నుకొని బతికేవాడు

**క్షేత్రి** :వ్యవసాయదారుడు

**క్షేపం** :చిమ్మటం, నింద, ఆలస్యం

**క్షేపణి** :ఒడిసెల, ఓడనడిపే తెడ్డు

**క్షేపీయం** :ఎక్కువ వేగం కలది

**క్షేమ** :పార్వతి

**క్షేమం** :శుభం, కలిగినది చెడ కుండడం

**క్షేమకారి** :క్షేమాన్ని కలిగించేది, గరుత్మంతుడు

## క్షో

**క్షోణి** :నేల, సంఖ్యావిశేషం

**క్షోణిరథుడు** :శివుడు

**క్షోణీసురుడు** :బ్రాహ్మణుడు

**క్షోదం** :చూర్ణం, పొడి

**క్షోదితం** :పొడి, పిండి

**క్షోదిమ** :అల్పత్వం

**క్షోభం** :కలత, దుఃఖం

**క్షోభపెట్టు** :దుఃఖింపజేయు

**క్షోభించు** :కలతపడు

**క్షోభ్యం** :కలతపెట్టేది

## క్షౌ

**క్షౌద్రం** :తేనె, నీరు, తెల్లచీర

**క్షౌమం** :నారచీర, తెల్లచీర

**క్షౌరికుడు** :మంగలి

## క్ష్మా

**క్ష్మాజుడు** :భూపుత్రుడు, నరకాసురుడు

**క్ష్మాపుడు** :రాజు

## క్ష్వే

**క్ష్వేడం** :విషం

**క్ష్వేళం** :విషం

**క్ష్వేళగళుడు** :శివుడు

## ఖ

**ఖం** :ఆకాశం

**ఖంజనం** :కాటుకపిట్ట
**ఖంజపాదం** : పిల్లల ఆట, గుంజనగాలు
**ఖంజరి** :వాద్యవిశేషం
**ఖండం** :తునుక, పులకండం
**ఖండనం** :నరకటం
**ఖండపరుశువు** :శివుడు, పరశురాముడు
**ఖండశర్కర** :కలకండ, పులకండం
**ఖండించు** :తునుకలుచేయు
**ఖండిక** :భాగం, తునుక, చిన్నపల్లె
**ఖండిత** :నాయికాభేదం
**ఖండితం** :తుంచబడింది
**ఖండీరం** :పచ్చిపెసలు
**ఖండ్రిక** :ఖండిక
**ఖంబు** :ఆకాశం, ఇంద్రియం, తెలివి
**ఖగం** :పక్షి, బాణం
**ఖగమనం** :ఆకాశగమనం
**ఖగపతి** :గరుత్మంతుడు
**ఖగుడు** :సూర్యుడు
**ఖగోళం** :ఆకాశమండలం
**ఖచరం** :పక్షి, మేఘం, గాలి
**ఖచరుడు** :వేలుపు, సూర్యుడు
**ఖచించు** :చెక్కు, పొదుగు
**ఖచ్చితం** :కచ్చితం, స్థిరంగా తెలిసినది
**ఖజ** :కవ్వం, తెడ్డు, యుద్ధం
**ఖజం** :తెడ్డు
**ఖజకం** :కవ్వం
**ఖజపం** :నెయ్యి
**ఖజాక** :చిన్నగరిటె, కవ్వం
**ఖజానా** :ధనాగారం, బొక్కసం
**ఖటం** :పిడికిలి, గడ్డి
**ఖటకం** :ఒక లోహధాతువు
**ఖటిక** :బలపం, కడ్డీ
**ఖటికం** :ఒక లోహధాతువు
**ఖట్టిక** :గద్దియ, పాడె
**ఖట్టికుడు** :వేటకాడు, వ్యాధుడు
**ఖట్వాంగి** :శివుడు
**ఖట్వారూఢుడు** :మూఢుడు
**ఖట్వీక** :చిన్నమంచం
**ఖడ్గం** :కత్తి
**ఖడ్గధారి** :కత్తిని బూనినవాడు
**ఖడ్గమృగం** :ఒకమృగం
**ఖడ్గాయుధుడు** :ఖడ్గం ఆయుధంగా కలవాడు
**ఖడ్గి** :ఖడ్గమృగం
**ఖతమూలం** :పొగ, మబ్బు
**ఖతలం** :ఆకాశం
**ఖతలకం** :సూర్యుడు
**ఖదిరం** :తులు, చెండ్రచెట్టు
**ఖదిరసారం** :కవిరి, పోకచెక్కమడ్డి
**ఖదిరుడు** :ఇంద్రుడు
**ఖద్యోతం** :మిణుగురు పురుగు
**ఖనకం** :ఎలుక, పందికొక్కు
**ఖని** :గని
**ఖపురం** :పోకచెట్టు, బంక
**ఖమణి** :సూర్యుడు
**ఖరం** :గాడిద, కాకి, రాబందు
**ఖరకరుడు** :సూర్యుడు
**ఖరదండం** :పుష్పం
**ఖరపుష్పం** :మరువం
**ఖరాంశుడు** :సూర్యుడు
**ఖరా** :సరియైనది

**ఖరాబు** :చెడ్డవాడు,తుంటరి
**ఖరాబుచేయు** :పాడుచేయు
**ఖరారు** :ఏర్పాటు, నిర్ణయం
**ఖరాళికుడు** :క్షౌరికుడు
**ఖరీదు** :వెల, ధర
**ఖరుచు** :వ్యయం
**ఖరువు** :దర్పం, గుర్రం
**ఖర్చగు** :వ్యయమగు
**ఖర్చు** :వ్యయం
**ఖర్చుచేయు** :వ్యయం చేయు
**ఖర్చుపెట్టు** :వ్యయం చేయు
**ఖర్జురం** :ఒకరకం తియ్యని పండు
**ఖర్జువు** :దురద, ఒక పురుగు
**ఖర్జూరం** :ఒకరకం తియ్యని పండు
**ఖర్పరం** :బిచ్చమెత్తుకొనే చిప్పపుర్రె, కుండ పెంకు
**ఖర్పరుడు** :దొంగ, వంచకుడు
**ఖర్వం** :పొట్టిది, కుబేరుని నిధుల్లో ఒకటి
**ఖర్వటం** :ఒక పక్క గ్రామం, ఒక పక్కన నగరం కలదిగా వుండి నది కలిగిన గ్రామం
**ఖలం** :నేల, తెలికపిండి
**ఖలపువు** :కళ్ళం ఊడ్చేవాడు
**ఖలీకారం** :అపకారం, బాధించటం, అనాదరం
**ఖలీనం** :కళ్ళెం
**ఖలుడు** :నీచుడు
**ఖల్య** :నీచుల సమూహం, కళ్ళాల సమూహం
**ఖల్వటం** :బట్టతల
**ఖల్వాటుడు** :బట్టతలవాడు

## ఖా

**ఖాంకుడు** :సూర్యుడు
**ఖాటి** :పాడె, శవవాహనం
**ఖాటిక** :పాడె, శవవాహనం
**ఖాణా** :దాణా, పశువుల ఆహారం
**ఖాతం** :గోయి, తవ్వబడింది
**ఖాతకం** :అగడ్త
**ఖాతా** :ఇచ్చికోలు పుచ్చికోలు లెక్క
**ఖాత్రం** :గుద్దలి,అడవి
**ఖాదిరం** :కవిరి, కాచు
**ఖాని** :గని
**ఖాను** :తురుష్కప్రభువు
**ఖామందు** :యజమానుడు
**ఖాయం** :స్థిరం, శాశ్వతం
**ఖాళీ** :ఉత్తది, ఆక్రమింపబడినది

## ఖి

**ఖిలం** :చెడినది, దున్ననిది

## ఖు

**ఖుడకం** :చీలమండ
**ఖురుం** :గౌరిజ, క్షౌరపుకత్తి, మంచపుకోడు
**ఖురళిక** :సాము, గరిడీ
**ఖురాలకం** :ఇనుపబాణం
**ఖులాసా** :క్షేమం, సుఖం
**ఖుల్లకం** :అల్పం

## ఖే

**ఖేచరం** :పక్షి, మబ్బు,గాలి
**ఖేచరుడు** :వేలుపు, ఆకాశంలో సంచరించే వాడు
**ఖేటం** :కాపులుండే పల్లె, డాలు, గ్రహం

**ఖేటకం** :గ్రామవిశేషం, డాలువారు
**ఖేటి** :పౌరుడు, కాముకుడు
**ఖేదం** :శోకం, అలసట
**ఖేదపడు** :శోకించు, అలసటచెందు
**ఖేదించు** :శోకించు
**ఖేల** :ఆట, బాణం
**ఖేలి** :ఆట, బాణం
**ఖేసరం** :కంచర గాడిద
**ఖైది** :చెరలో ఉన్నవాడు
**ఖైదు** :కారగృహం, చెరసాల
**ఖోడుడు** :కుంటివాడు
**ఖోలకం** :కుల్లాయ, పుట్ట
**ఖోల్ముకం** :అంగారక గ్రహం
**ఖ్యాతి** :ప్రసిద్ధి
**ఖ్యాతికెక్కు** :ప్రసిద్ధిచెందు
**ఖ్యాతిగాంచు** :ప్రసిద్ధిచెందు
**ఖ్యాతుడు** :ప్రసిద్ధిచెందినవాడు

## గ

**గంగ** :ఒకనది, పూజ్యం, పెద్దది
**గంగడోలు** :ఆవులకు ఎద్లకు మెడకింద వేలాడే తోలు, డోలు
**గంగనమ్మ** :గంగమ్మ
**గంగమ్మ** :ఒకదేవత
**గంగాదేవి** :గంగానది
**గంగాధరుడు** :శివుడు
**గంగానది** :ఒకనది
**గంగానమ్మ** :ఒకదేవత
**గంగాళం** :లోహపాత్ర
**గంగాసుతుడు** :భీష్ముడు
**గంగి** :పూజ్యం, సాధువైనది
**గంగిగోవు** :శ్రేష్ఠమైనగోవు
**గంగెద్దులాట** :ఒక జానపద కళ
**గంజ** :కల్లు అమ్మెడి ఇల్లు
**గంజం** :బండారం, తిరస్కారం
**గంజాయి** :మత్తు పుట్టించు వస్తువు
**గంజాయిగొట్టం** :గంజాయిపొగ పీల్చేగొట్టం
**గంజి** :అన్నరసం
**గంజినీళ్ళు** :అన్నరసం
**గంట** :వాద్యవిశేషం, కాలవిశేషం
**గంటి** :గాయం, కన్నం
**గంటివడు** :రంధ్రం ఏర్పడు
**గంటీలు** :ఒకరకపు చెవిపోగులు
**గంటు** :గాయంచేయు, గనుపు, ముడి, క్రోధం, గాయం
**గంటె** :గరిటె
**గండ** :మొక్కుబడి, శూరుడు
**గండకం** :ఖడ్గమృగం, విఘ్నం, జోస్యం
**గండగొడ్డలి తాలుపు** :పరశురాముడు
**గండడు** :శూరుడు, మగడు
**గండపెండేరం** :శూరులు, కవులు బిరుదుగా ధరించే అందె
**గండబేరుండం** :శూరులలో శూరుడు
**గండమాల** :మెడచుట్టు గడ్డలు లేచే వ్రణవ్యాధి
**గండరగండుడు** :శూరులలో శూరుడు
**గండరించు** :పుట్టు, అతిశయించు
**గండశిల** :కొండ నుండి జారిపడిన శిల
**గండశైలం** :కొండ నుండి జారిపడిన శిల
**గండాడు** :రమించు
**గండారు** :చెరసాల

**గండి** :బిలం, రంధ్రం, పగులు
**గండిదొంగ** :కన్నపుదొంగ
**గండు** :పౌరుషం, శక్తి, బలం
**గండుకోయిల** :మగకోయిల
**గండుపిల్లి** :మగపిల్లి
**గండుమీరు** :సామర్థ్యంహెచ్చు
**గండూపదం** :ఎఱ్ఱ, వానపాము
**గండూషం** :పుక్కిలింత, పుడిసిలి
**గండె** :ఒకజాతి చేప
**గండోలి** :ఎఱ్ఱతుమ్మెద, కందిరీగ
**గండ్ర** :దిట్టతనం కలవాడు
**గండ్రగొడ్డలి** :పరశువు
**గండ్రిక** :ఖండం
**గంత** :బొంత, గుడ్డలను చేర్చి కుట్టినది
**గంతు** :దుముకు
**గంతుకొను** :దుముకు
**గంతులెయ్యు** :దుముకు, ఆనందంతో ఎగురు
**గందపట్టె** :తలుపు మీద అడ్డుకొయ్య
**గందపుకొండ** :మలయపర్వతం
**గందరగోళం** :సందడి, అల్లరి
**గంధం** :సువాసన
**గంధంపొడి** :గంధపుచెక్క పొడి
**గంధకం** :మందులలో, తుపాకీ మందులో వేసే ధాతువు
**గంధగజం** :మదపుటేనుగు
**గంధనాళి** :ముక్కు
**గంధపాషాణం** :గంధకం
**గంధపుపూత** :చల్లదనంకోసం, పూజాదుల కోసం, గంధం పూసుకోవటం
**గంధపుష్పం** :మొగలి, ప్రబ్బ
**గంధమదానం** :ఒకానొక కొండ, కుల పర్వతాలలో ఒకటి
**గంధమూషికం** :చుంచు
**గంధమృగం** :పునుగుపిల్లి, కస్తూరిమృగం
**గంధర్వం** :మృగవిశేషం, గుఱ్ఱం, మగకోయిల
**గంధవతి** :కల్లు, వాయుదేవుని నగరం, నేల, అడవిమల్లె
**గంధవహనందనుడు** :భీముడు, ఆంజనేయుడు
**గంధవహుడు** :వాయువు
**గంధవాహుడు** :వాయువు
**గంధవృక్షం** :గంధపుచెట్టు
**గంధసారం** :చందనం
**గంధాశ్మం** :గంధకం
**గంధి** :పరిమళం కలది
**గంధిలం** :పెద్ద జాతినక్క, వాసన కలది
**గంప** :వెదురు బద్దలతో అల్లిన బుట్ట
**గంపపలుకు** :కుక్కుభం, అడవికోడి
**గంబూర** :కర్పూరం
**గంబూరం** :కర్పూరం
**గంభీరం** :లోతుగలది, గుట్టుగలది
**గంభీరవేది** :అంకుశంతో పొడిచినా చలించని ఏనుగు
**గగనం** :ఆకాశం, శూన్యం, దుర్లభం
**గగనకుసుమం** :ఆకాశపుష్పం, దుర్లభం
**గగనచరం** :పక్షి
**గగనభారతి** :సూర్యుడు
**గగనమణి** :సూర్యుడు
**గగనరత్నం** :సూర్యుడు
**గగనవాణి** :ఆకాశవాణి
**గగురు** :రోమాంచం

**గగురుపాటు** :రోమాంచం కలగడం
**గగురుపొడుపు** :గగురుపాటు
**గగుర్పాటు** :రోమాంచం
**గగుర్పొడుచు** :రోమాంచం కలుగు
**గగ్గోలు** :కలత,గొడవ
**గగ్గోలుపడు** :కలత చెందు, క్షోభించు
**గచ్చకాయలు** :గచ్చచెట్టుకాయలు, ఒక ఆట
**గచ్చు** :కాంతి, పూత, గారపూత
**గచ్చులాడి** :మాయలాడి
**గచ్చువిచ్చుగు** :కార్యం పాడగు
**గజం** :ఏనుగు, ఎనిమిది, మూడడుగులు
**గజకర్ణం** :ఏనుగు చెవిలాంటి విసనకర్ర
**గజగామిని** :ఏనుగులా నడిచే యువతి
**గజగజలాడు** :వణకు
**గజదానం** :మదజలం
**గజభక్ష్య** :అందుగు చెట్టు
**గజయాన** :ఏనుగులా నడిచే యువతి
**గజరిపువు** :సింహం
**గజశాల** :ఏనుగులను ఉంచే చోటు
**గజాజీవుడు** :మావటీడు
**గజాననుడు** :వినాయకుడు
**గజావళి** :ఏనుగుల గుంపు
**గజిబిజి** :కలత, సందడి, గందరగోళం
**గజిబిజించు** : గడిబిడి చేయు
**గజిబిజిపడు** :కలతచెందు
**గజ్జ** :తొడసందు
**గజ్జి** :తీటకురుపు, చర్మరోగం
**గజ్జియ** :పాదాభరణం, కింకిణి
**గజ్జు** :మదం, ఆధిక్యం
**గజ్జూరం** :ఖర్జూరం
**గజ్జులాడు** :గర్వి
**గజ్జె** :పాదాభరణం
**గట్టి** :దృఢం, కఠినం
**గట్టిపడు** :దృఢం కావడం
**గట్టిపారు** :బలపడు
**గట్టివ** :మాటకారి, ధూర్తుడు
**గట్టివాడు** :సమర్థుడు
**గట్టు** :తీరం, కొండ
**గట్టుదిమ్మరి** :కోతి
**గట్టుపట్టి** :మైనాకుడు, పార్వతి
**గట్లరాయడు** :హిమవంతుడు
**గట్టులరేడు** :హిమవంతుడు
**గట్టువిలుకాడు** :శివుడు
**గడ** :నిడుపాటి కోల, కంచం
**గడం** :కుండ మొదలైన వాటి మూత
**గడగడలాడు** :వణకు
**గడన** :ఎన్నిక, స్తోత్రం
**గడనకత్తె** :వేశ్య
**గడప** :ద్వారం,ద్వారం కింది భాగం
**గడబిడ** :అల్లరి, బాధ
**గడసాదన** :సాము, వ్యాయామం
**గడసె** :మిద్దె
**గడి** :ఎల్ల, మేర, సమీపం
**గడించు** :సంపాదించు, కల్పించు
**గడిదల** :ఆయుధవిశేషం
**గడిపోతు** :ఆబోతు
**గడియ** :ఇరవైనాలుగు నిమిషాలు, అల్పకాలం, తలుపుకు వేసేది
**గడియారం** :కాలపరిమాణాన్ని తెలిపే యంత్రం

**గడుగాయ** :రాలుగాయి, తుంచరి
**గడువు** :నిర్ణయకాలం
**గడుసరి** :అసాధ్యుడు, కఠినుడు
**గడుసు** :కాఠిన్యం, ధైర్యం
**గడె** :తలుపుకు వేసేది
**గడెమాను** :గడియ
**గడేరం** :గడియారం
**గడ్డ** :దుంప, వ్రణం
**గడ్డం** :చిబుకం
**గడ్డకట్టు** :ఘనీభవించు
**గడ్డపార** :గడ్డపలుగు
**గడ్డమంచు** :గడ్డకట్టిన మంచు
**గడ్డి** :కసవు, తృణం
**గడ్డిగరచు** :లంచం తీసుకొను, దిగజారి ప్రవర్తించు
**గడ్డిబొద్దు** :చుట్టకుదురు, పెద్దగడ్డిమోపు
**గడ్డిబొమ్మ** :మనిషి ఆకారంలో చేసిన బొమ్మ, దిష్టిబొమ్మ
**గడ్డుకొను** :అతిశయించు
**గణం** :సమూహం
**గణకుడు** :జోస్యుడు, కరణం
**గణన** :ఎన్నిక, తలచుట
**గణనం** :లెక్కపెట్టటం, తలచటం
**గణనీయం** :ఎంచదగినది
**గణపతి** :వినాయకుడు
**గణాధిపుడు** :వినాయకుడు
**గణించు** :లెక్కించు, ఎంచు, పొగడు
**గణిక** :వేశ్య, ఆడ ఏనుగు
**గణితం** :గణితశాస్త్రం, లెక్కలు
**గణితశాస్త్రం** :లెక్కలశాస్త్రం
**గణిల్లు** :ఎద్దు రంకె
**గణుతి** :ఎన్నిక, లక్ష్యం
**గణుతించు** :ఎంచు, స్తోత్రంచేయు
**గణేశుడు** :వినాయకుడు
**గణేశ్వరుడు** :వినాయకుడు
**గతం** :గడిచిన కాలం
**గతకాలం** :గడిచిన కాలం
**గతదినం** :నిన్నటిరోజు, గడచిన దినం
**గతి** :పోక, ఉపాయం, చలనం
**గతించు** :కడచు, చచ్చు
**గతిపడు** :ప్రాప్తించు
**గతుకు** :ఎంగిలితిను, గౌర్యి, తినడం
**గదుపు** :ఎంగిలితిను, గౌర్యి, తినడం
**గత్త** :ఎరువు
**గత్తర** :ఉపద్రవం, క్రమం లేక కలిసిపోవటం
**గద** :గుదియ
**గదం** :తెవులు, పలకటం, మాట
**గదమాయించు** :గద్దించు
**గదాధరుడు** :విష్ణువు
**గదాయుద్ధం** :గదలతో చేసేయుద్ధం
**గది** :ఇంటిలోపల అర
**గదుము** :గద్దించు, తోయు
**గదుముకొను** :ఆక్రమించు, గదమాయించు
**గదురు** :చెడుకంపు
**గద్గదం** :డగ్గుత్తిక
**గద్గదస్వరం** :డగ్గుత్తిక అయిన స్వరం
**గద్దరికాడు** :గడుసువాడు
**గద్దించు** :అదలించు
**గద్దియ** :ఉన్నతపీఠం, సింహాసనం
**గద్దువ** :గడ్డం

**గద్దె** :ఉన్నతపీఠం, సింహాసనం
**గద్యం** :వచనం
**గనయం** :పోకముడి, వింటికొప్పు
**గని** :లోహాలు పుట్టే చోటు
**గనికట్టు** :గడ్డకట్టు
**గనిమ** :కట్ట, గట్టు
**గనియ** :ఖండం, ముక్క
**గనుపు** :పర్వం, కనుపు
**గనె** :ఖండం, ముక్క
**గన్నెరు** :కరవీరపుష్పం
**గన్నేరు** :కరవీరపుష్పం
**గప్పళించు** :పీల్చు, గ్రహించు
**గప్పాలు** :అతిశయపు మాటలు
**గబుసు** :కపటం, వంచన
**గబ్బాటు** :వెలతక్కువైనది, కలత
**గబ్బి** :కపటం
**గబ్బిదాయి** :గబ్బిలం
**గబ్బిలం** :గబ్బిలాయి
**గబ్బిలాయి** :గబ్బిలం
**గబ్బిలి** :పిడికిలి
**గబ్బిస** :ఒకానొక మూలిక
**గబ్బు** :దుర్గంధం, గంధం
**గబ్బుచీకటి** :గాఢాంధకారం
**గబ్బుదేరు** :అతిశయించు
**గబ్బెక్కు** :దట్టమగు
**గభస్తి** :అగ్నిభార్య, సూర్యకిరణం, సూర్యుడు
**గభీరం** :గంభీరం
**గభోళి** :తలగడ
**గమం** :పోక, ప్రయాణం
**గమకం** :సంగీతం, ప్రకారం, కావ్యపఠనం, యత్నం, ఉత్సాహం
**గమకముగొను** :యత్నించు
**గమగమించు** :గమగమ అని వాసనవచ్చు
**గమథం** :తోవ, బాట
**గమనం** :పోక, ప్రయాణం
**గమనించు** :పోవు, తలచు, గ్రహించు
**గమాయించు** :పరిమళించు
**గమి** :సమూహం
**గమికత్తె** :అంత:పురంలో కావలి ఉండే ఆడది
**గమికాడు** :అధిపతి, సేనాధిపతి
**గమ్మం** :చెమట
**గమ్మత్తు** :చమత్కారం, వేడుక
**గయ్యాళి** :జగడగొండి, ధూర్తురాలు
**గయ్యాళించు** :ధిక్కరించిమాట్లాడు
**గర** :గడ్డ, ముద్ద
**గరం** :కృత్రిమ విషం, వ్యాధి, తడపడం
**గరకట్టు** :గడ్డకట్టు
**గరకొను** :గడ్డకట్టు
**గరగ** :చిన్నకుండ, చిన్నపాత్ర
**గరగర** :నిర్దోషం, నిర్మలం
**గరగరిక** :నైర్మల్యం, అందం
**గరజి** :ఒకానొక కరణం
**గరదం** :విషం
**గరళం** :విషం
**గరళకంఠుడు** :శివుడు
**గరళారి** :గరుడపచ్చ
**గరాగరి** :డావరడంగి చెట్టు
**గరాసు** :దుష్టుడు, దుష్టురాలు
**గరి** :అతిశయం
**గరిక** :గడ్డిమొలక
**గరిగ** :కుండ, పావు

**గరిగట్టు** :మూర్తీకరించు, కనబడు
**గరిగొను** :గట్టిపడు, అతిశయించు
**గరిటె** :పదార్థాలను వడ్డించడానికి ఉపయోగించే సాధనం
**గరిడి** :పాము, సమీపం
**గరిత** :ఇల్లాలు, భార్య
**గరిమ** :గొప్పతనం, శ్రేష్ఠం
**గరివిచు** :గర్వపడు
**గరిష్ఠం** :మిక్కిలి, శ్రేష్ఠం
**గరిసె** :ధాన్యం ఉచేకొట్టు, గాదె
**గరీబు** :బీదవాడు, దీనుడు
**గరుకు** :నునుపులేని, నున్నగా లేకుండటం
**గరుగు** :ఒకానొక చెట్టు
**గరుటామంతుడు** :గరుత్మంతుడు
**గరుటాలమంతుడు** :గరుత్మంతుడు
**గరుడధ్వజుడు** :విష్ణువు
**గరుడపక్షి** :గద్దజాతికి చెందిన పక్షి
**గరుడపచ్చ** :మరకతం
**గరుడవాహనుడు** :విష్ణువు
**గరుడి** :గరుత్మంతుడు
**గరుడుడు** :గరుత్మంతుడు
**గరుత్తు** :రెక్క, పక్షం
**గరుత్మంతం** :పక్షి
**గరుత్మంతుడు** :గరుడుడు
**గరుపాటు** :గగుర్పాటు
**గరుపారు** :రోమాంచితమగు
**గరువం** :గర్వం,గౌరవం
**గరువు** :చెంప, గట్టినేల
**గరుసు** :మర్యాద, మేర
**గర్జనం** :మేఘాదుల ధ్వని, కోపం
**గర్జితం** :మేఘాదుల ధ్వని, మదపుటేనుగు
**గర్తం** :పల్లం, శ్మశానం
**గర్దభం** :గాడిద
**గర్భం** :కడుపు, ప్రసవకాలం
**గర్భకోశం** :పిండం పెరిగే చోటు
**గర్భచ్యుతి** :గర్భస్రావం
**గర్భదరిద్రుడు** :తిండికిలేనివాడు
**గర్భమగు** :కడుపు వచ్చు
**గర్భవతి** :గర్భిణి, చూలాలు
**గర్భస్రావం** :కడుపు పోవడం
**గర్భాగారం** :లోపలి గది,పురిటిల్లు
**గర్భాదానం** :నిషేకం, ఒక సంస్కారం
**గర్భాశయం** :గర్భకోశం
**గర్వం** :అహంకారం, మదం
**గర్వపడు** :అహకారం చూపు
**గర్వి** :గర్వం కలవాడు
**గర్వించు** :గర్వపడు
**గర్వితుడు** :గర్వం కలవాడు
**గర్విష్ఠి** :గర్వం కలవాడు
**గర్హ** :నింద
**గర్హణం** :నింద
**గర్హసేత** :నిందించడం
**గర్హితుడు** :నిందింపబడినవాడు
**గర్హ్యుడు** :అధముడు
**గలబ** :కలత, అల్లరి
**గలాసు** :గాజుపాత్ర
**గలిజేరు** :ఒకవిధమైన మొక్క
**గల్ల** :పొల్ల, తోలు నానవేసే చట్టి
**గల్లం** :చెక్కిలి, గండస్థలం
**గల్వర్కం** :స్ఫటికం, ఇంద్రనీలమణి

**గళం** :కుత్తుక
**గళకం** :కంఠం
**గళకత్తెర** :మల్లబంధ విశేషం
**గళగండం** :గండమాల
**గళగ్రాహి** :కంఠంచేత అంతటినీ హరించే వాడు
**గళనం** :జారడం, కారడం
**గళ్ళ** :గట్టిపడిన ఉమ్మి
**గళ్ళచీర** :గడులు ఉన్న చీర
**గవతం** :కసవు
**గవను** :పూర్వద్వారం, గోపురం
**గవయం** :గురుపోతు, ఒక దినుసు, ఎద్దు
**గవరన** :కొలది ఎరుపు
**గవలం** :ఎనుపకొమ్ము, దున్నపోతు
**గవాంపతి** :ఎద్దు, పసులకాపరి
**గవాక్షం** :కిటికీ
**గవాక్షి** :బుడమ, పిన్నపాపర చెట్టు
**గవి** :గృహం,పల్లం
**గవిలెం** :సోపువంటి పరిమళ పదార్థం
**గవేషకుడు** :అన్వేషకుడు, పరిశోధకుడు
**గవేషించు** :వెదకు
**గవ్వ** :శంఖం దినుసు, ఒక నాణెం
**గవ్వలాట** :గవ్వలతో ఆడే జానపదుల ఆట
**గస** :ఉబ్బసం
**గసగసాలు** :ఒక విధమైన విత్తులు
**గసాబు** :తుపాకివంటి ఆయుధం
**గసి** :నేతిమడ్డి, మేకు
**గసిక** :కొస చెక్కిన కొయ్య, బాణం
**గస్తాలు** :మల్లవిద్యావిశేషం
**గహనం** :అడవి, గుహ,దు:ఖం
**గహ్వరం** :అడవి, గుహ

## గా

**గాంగుడు** :భీష్ముడు, కుమారస్వామి
**గాంగేయం** :బంగారం, ఉమ్మెత్త, మత్స్యం
**గాంగేయుడు** :భీష్ముడు, కుమారస్వామి
**గాండీవం** :అర్జునుని విల్లు
**గాండీవి** : అర్జునుడు
**గాండ్రించు** :పులిలాగా అరచు
**గాండ్రింపు** :గాండ్రుమని అరవటం
**గాండ్రుపెట్టు** :గాండ్రుమని అరచు
**గాండ్ల** :నూనె అమ్మి జీవించే జాతి
**గాంత్రి** :ఎడ్లబండి
**గాంధర్వం** :పాట
**గాంధర్వి** :భాష, వాక్కు, దుర్గ
**గాంధర్వుడు** :గంధర్వుడు
**గాంధారి** :ధృతరాష్ట్రుని భార్య
**గాజర** :పచ్చముల్లంగి
**గాజియ** :గాజె, ధాన్యంపోసే స్థలం, గాదె
**గాజు** :ఒక రకం మట్టి, చేతి కడియం
**గాజుగిన్నె** :గాజుపాత్ర
**గాజుపడు** :గాజువారు, ఛిన్నాభిన్నమగు
**గాజువారు** :కాంతిహీనమగు
**గాటం** :అధికం, దట్టం
**గాడి** :రథవిశేషం, బండి
**గాడిద** :గార్దభం
**గాడిదకూత** :గాడిద ఓండ్రపెట్టడం, ఓండ్ర
**గాడి** :బండి
**గాడు** :గుచ్చుకొను, గుదము, పొగరు
**గాడుపుచూలి** :భీముడు, హనుమంతుడు
**గాడుపుపట్టి** :భీముడు, హనుమంతుడు

**గాడ్పు** :గాలి
**గాడ్పుకొడుకు** :భీముడు, హనుమంతుడు
**గాడ్పుచూలి** :భీముడు, హనుమంతుడు
**గాడ్పుతండ్రి** :ఆకాశం
**గాడ్పునెచ్చెలి** :అగ్ని
**గాడ్పుపట్టి** :భీముడు, హనుమంతుడు
**గాఢం** :అధికం, బిగువైంది
**గాణిక్యం** :గణికల సమూహం
**గాణు** :హాని
**గాత** :దెబ్బ, ద్రోహం
**గాతి** :గ్రాసం
**గాత్రం** :శరీరం, అవయవం
**గాథ** :చరిత్ర, పద్యం, పాట
**గాథకుడు** :పాటకుడు
**గాద** :చెమటకాయల తరచు, నొప్పి
**గాదియ** :గాదె
**గాదిలి** :ప్రేమగలది, చుట్టం, భర్త, భార్య
**గాదె** :ధాన్యంపోసే చోటు, గాజె
**గాధం** :మిట్ట, కోరిక
**గాధిపట్టి** :విశ్వామిత్రుడు
**గానం** :పాట, గీతం, పాడడం
**గానిగ** :కానుక
**గానుగ** :నూనె తీసే యంత్రం
**గానుగపిండి** :నూనెతీయగా వచ్చిన పిండి
**గానుగు** :నూనె తీసే యంత్రం
**గాబ** :తృణవిశేషం
**గాబరా** :భయం, కలవరం
**గాబు** :కొప్పెర, పెద్దపాత్ర
**గామ** :పిపీలికావిశేషం
**గామిడి** :శ్రేష్ఠుడు, శ్రేష్ఠం, గయ్యాళి
**గమిడికత్తె** :గయ్యాళి
**గాము** :సూర్యాదిగ్రహం
**గాములమేటి** :సూర్యుడు
**గాములరేడు** :సూర్యుడు
**గాయం** :కత్తిదెబ్బ, పుండు, పాడటం
**గాయకం** :మర్మం, గూఢం, గిరాకీ
**గాయకుడు** :పాటపాడేవాడు, చతురుడు
**గాయకురాలు** :పాటపాడేస్త్రీ, గ్రహణశక్తి కలది
**గాయత్రి** :సూత్రవిశేషం, యజ్ఞోపవీతం
**గాయనం** :పాట
**గాయని** :పాటపాడే స్త్రీ
**గాయనుడు** :పాటపాడేవాడు, గాయకుడు
**గార** :గచ్చు, వృక్షవిశేషం, దంతాలపై ఏర్పడేపొర
**గారడం** :విషమంత్రం, అసత్యం
**గారడి** :పాములవాడు, ఇంద్రజాలం
**గారడీడు** :గారడిచేసేవాడు
**గారవం** :గొప్పతనం, ప్రేమ
**గారవించు** :గౌరవించు, ఆదరించు
**గారాం** :ప్రేమాతిశయం, ప్రియం
**గారాబం** :గొప్పతనం,వాత్సల్యం
**గారాబు** :గారాబం
**గారు** :పూజ్యత్వం తెలిపేది
**గారుడం** :గరుడపచ్చ, విషమంత్రం
**గారుడికుడు** :పాములవాడు, గారడి చేసేవాడు
**గార్దభం** :గాడిద
**గాలం** :చేపల్ని పట్టే సాధనం, నూతిలో చేదతీసే సాధనం

**గాలగాడు** :చేపల్ని పట్టేవాడు

**గాలాం** :గాలం

**గాలి** :వాయువు

**గాలించు** :వెదకు

**గాలికబురు** :నలుగురాడే మాట

**గాలికొమ్ము** :వాద్య విశేషం

**గాలిచూలి** :అగ్ని, భీముడు, హనుమంతుడు

**గాలిచూలు** :అగ్ని, భీముడు, హనుమంతుడు

**గాలిదిండి** :సర్పం

**గాలిద్రిమ్మరి** :పిశాచం

**గాలినెచ్చెలి** :అగ్ని

**గాలి** :బాలక్రీడాసాధనం

**గాలిపడగ** :గాలిపటం

**గాలిబిళ్ళ** :గౌదలువాచే రోగం

**గాలిమాట** :లోకప్రవాదం

**గాలివాన** :గాలితోకూడిన వాన

**గాలివార్త** :అబద్ధపువార్త

**గావు** :బలి

**గావుపెట్టు** :చంపు, నాశంచేయు

**గాసం** :ఆహారం, గడ్డి

**గాసటబీసట** :అస్తవ్యస్తమైన చదువు, గందరగోళం

**గాసి** :శ్రమం, వ్యథ

**గాసుపెట్టు** :బాధపెట్టు

**గాసిల్లు** :బాధపడు

## గి

**గింజ** :విత్తు,బీజం

**గిండి** :సన్నపు మెడల చెంబు

**గింజిచెంబు** :కమండలువు

**గిచ్చు** :గీరు

**గిజిగాడు** :పచ్చపిట్ట, బంగారుపిచ్చుక

**గిజగిజ** :కలవరం, తన్నుకోవటంలో ధ్వన్యనుకరణం

**గిజ్జిగాడు** :పచ్చపిట్ట, బంగారుపిచ్చుక

**గిటగిట** :పండ్లు కొరకటంలో ధ్వన్యనుకరణం

**గిట్ట** :పశువుల కాలిగోరు

**గిట్టించు** :గిట్టుబడి అయ్యేటట్లు చేయు

**గిట్టింపు** :గిట్టుబడి, చావు

**గిట్టు** :అనుకూలించు,హితమగు

**గిట్టుబడి** :అమ్మకంలో లాభం

**గిట్టుబాటు** :గిట్టుబడి

**గిడస** :ఎదగక పొట్టికావడం

**గిడియ** :తప్పెట

**గిడుగు** :చిన్న గొడుగు

**గిడ్డ** :పొట్టి

**గిడ్డతనం** :పొట్టితనం

**గిడ్డి** :ఆవు, పొట్టిఆవు

**గిద్దు** :డేగ

**గిత్త** :కోడె, ఎద్దు

**గిద్దు** :డేగ

**గిన్నె** :తాగేపాత్ర

**గిబ్బ** :అచ్చుటెద్దు, వృషభం

**గిబ్బరౌతు** :శివుడు

**గిర** :వాక్కు

**గిరవు** :కుదువ, తాకట్టు

**గిరాకి** :అధికంగా కొనుబడి, అలభ్యత

**గిరి** :కొండ, మింగటం

**గిరిక** :చిట్టెలుక, పార్వతి, జలగ

**గిరికంటకం** :వజ్రాయుధం

**గిరికర్ణిక** :భూమి

**గిరిజ** :పార్వతి
**గిరిజం** :అభ్రకం, లోహం
**గిరిధరుడు** :విష్ణువు
**గిరిరాజు** :హిమవంతుడు
**గిరిసారం** :ఇనుము, తగరం
**గిరీశుడు** :శివుడు
**గిలక** :గిలగిల మోగే ఆటవస్తువు
**గిలకచెట్టు** :ఘంటార వృక్షం
**గిలకబండి** :చిన్న చక్రాలబండి
**గిలకరించు** :గిలకొట్టు, చిలుకు
**గిలకొట్టు** :వేళ్ళతో కదిలించు
**గిలగిలచెట్టు** :గిలగిచ్చ చెట్టు
**గిలగిలలాడు** :బాధపడు
**గిలి** :భయం
**గిలగిచ్చచెట్టు** :ఘంటార వృక్షం
**గిలిగింతపెట్టు** :చక్కిలిగింత పెట్టు
**గిలిగిలి** :గిలిగింత
**గిలిగింత** :గిలిగింత
**గిలుకు** :మెట్టెలు మొదలైనవానిలో ధ్వన్యనుకరణం
**గిలుబాడు** :అపహరించు
**గిల్లకన్ను** :మెల్లకన్ను
**గిల్లు** :గిచ్చు, నఖక్షతంచేయు, పూలుకోయు
**గిల్లుడు** :కోయడం, నఖక్షతం చేయడం

## గీ

**గీక** :ఏనుగుకూత
**గీకు** :కత్తి మొదలైన వాటితో గీచు
**గీచు** :గీకు, చిత్రం వేయు, గీతలు గీయు
**గీజు** :పీకులాట
**గీటు** :రేఖ, గర్వం
**గీటురాయి** :లక్ష్యం, ఆశయం
**గీత** :భగవద్గీత
**గీతం** :పాట
**గీతి** :పాట, పద్యభేదం
**గీపెట్టు** :ఏనుగుకూయు, మొరపెట్టు
**గీయు** :గీతగీయు, రాయు
**గీర** :రేఖ
**గీరు** :గీకు, నాటు, గుచ్చుకొను
**గీరునామం** :నోటిలో గీరి తీర్చేనామం
**గీర్వాణం** :సంస్కృతం,దేవభాష
**గీష్పతి** :ఇంద్రుడు

## గు

**గుంజ** :స్తంభం, తప్పెట
**గుంజం** :ఝుంకారం, పూగుత్తి
**గుంజులి** :చేతులు కట్టుకొని కాళ్ళుచేర్చి కూర్చుండి లేవడం
**గుంజు** :ఈడ్చు, ఉతుకు
**గుంజుకొను** :లాగు, బాధపడు
**గుంట** :కొలను, పల్లం
**గుంటగలగర** :భృంగరాజం, ఒకరకం మొక్క
**గుంటగలిజేరు** :భృంగరాజం,ఒక రకం మొక్క
**గుంటమారి** :దుష్టుడు
**గుంటుకాడు** :గుండు ఆయుధంగా కలవాడు
**గుండ** :గుడ్డ, పొడి, నీరుకోడి
**గుండకం** :దుమ్ము, నూనెపాత్ర
**గుండక్రియ** :ఒకరాగం
**గుండగొయ్య** :దుష్టుడు, మూర్ఖుడు
**గుండలం** :మద్దెలమోత
**గుండ** :ధీరుడు
**గుండియ** :గుండె

**గుండిలం** :మద్దెలమోత
**గుండి** :బొత్తాం, బరణి
**గుండు** :గుండ్రపురాయి, తూనికగుండు, తుపాకి గుండు
**గుండుకొను** :చుట్టుకొను
**గుండుసున్న** :గుండ్రని చుట్టుగీత
**గుండె** :హృదయం, మనసు
**గుండెకాయ** :హృదయం
**గుండెవగరు** :పశువుల శ్వాసరోగం
**గుండ్ర** :వృక్షవిశేషం, భ్రమణం
**గుండ్రం** :వర్తులం
**గుండ్రాయి** :గుండ్రటిరాయి
**గుండ్రించు** :కడుపులో తిప్పు, తిరుగబడు
**గుంట** :పల్లం, గుంట, పల్లమైనది
**గుందాలం** :చకోరపక్షి
**గుంపించు** :అతిక్రమించు
**గుంపు** :సమూహం
**గుంపుగూడు** :గుంపుగా చేరు
**గుంపెన** :ఒకానొక చెట్టు, విజృంభణం
**గుంబం** :గుమ్మం
**గుగ్గిలం** :గుగ్గులు వృక్షం
**గుగ్గిళ్ళు** :ఉడకవేసిన సెనగలు మొదలైనవి
**గుగ్గులం** :గుగ్గిలం
**గుగ్గులువు** :గుగ్గిలపు చెట్టు
**గుచ్ఛం** :పూలగుత్తి
**గుచ్ఛకం** :పూలగుత్తి
**గుజగుజ** :పీడితం, గుసగుసలు
**గుజరీ** :వాడిన వస్తువు
**గుజారి** :ధనవంతుడు
**గుజిరీ** :వాడిన వస్తువు
**గుజ్జరి** :ఘూర్జర దేశం, రాగభేదం
**గుజ్జు** :కుబ్జత్వం, కొవ్వు
**గుజ్జునోగిరం** :గుజ్జుగా చేసిన ఆహారం
**గుజ్జువేలుపు** :వినాయకుడు
**గుజ్జెనగూళ్ళు** :బాలికాక్రీడావిశేషం
**గుటగుట** :అన్నం ఉడకడం, తాగడం మొ. వాని ధ్వన్యనుకరణం
**గుటుక్కను** :చనిపోవు
**గుట్టుక్కుమను** :చనిపోవు
**గుట్ట** :చిన్నకొండ
**గుట్టు** :రహస్యం
**గుట్టుపట్టు** :గుండె
**గుడెం** :బెల్లం, బంతి, పొగడ
**గుడాకేశుడు** :శివుడు, అర్జునుడు
**గుడారం** :డేరా, వస్త్రంలో చేసిన నివాసం
**గుడారు** :గుడారం
**గుడి** :దేవాలయం, వలయాకారపు రేఖ
**గుడికట్టు** :గ్రామం నాలుగు దిక్కుల ఎల్లల ఏర్పాటు
**గుడికొను** :ఉబుకు, అధికమగు
**గుడిగుడి** :అల్పం, పొంగి వచ్చేది
**గుడిసాని** :దేవదాసి
**గుడిసె** :పూరిల్లు, కుటీరం
**గుడుగుడుగుంచాలు** :పిల్లల ఆట
**గుడుప** :గుదియ
**గుడుసు** :గుడిసె, గుండ్రం
**గుడుసుకొండ** :చక్రవాళ పర్వతం
**గుడూచి** :తిప్పతీగ
**గుడెరం** :గుళిక, కబళం
**గుడ్డ** :వస్త్రం, స్థానం

**గుడ్డం** :చేను
**గుడ్డి** :అంధత్వం
**గుడ్డికాసు** :అల్పమైనకాసు
**గుడ్డివాడు** :అంధుడు
**గుడ్లగూబ** :గుంబ
**గుణం** :స్వభావం, తాడు, అల్లెతాడు, అలవాటు
**గుణకారం** :గుణించడం
**గుణకారుడు** :గుణించేవాడు
**గుణనిక** :నృత్యం, శూన్యత
**గుణవతి** :సుగుణాలు కల స్త్రీ
**గుణవంతుడు** :సుగుణాలు కలవాడు
**గుణాలయం** :గుడారం
**గుణి** :గుణాలు కలవాడు, గుణించేది
**గుణించు** :లెక్కించు
**గుణుడు** :భీముడు, వంటవాడు
**గుత్త** :వస్తువును ధనమిచ్చి అనుభవించడం
**గుత్తి** :పూలు మొదలైనవాని గుచ్ఛం, సమూహం
**గుత్తిక** :పాదం
**గుదగుదలాడు** :డగ్గుత్తికతో ఏడ్చు
**గుదికాలు** :చీలమండకు దిగువ ఉండే వెనుకటి పాదం
**గుదికొను** :అతిశయించు
**గుది(త్రాడు** :దూడకాలికి కట్టేతాడు
**గుదియ** :నాలుగు మూరలు నిడివిగల దండం
**గుద్ద** :యోని, అపానం
**గుద్దలి** :వేర్లు పెల్లగించే సాధనం
**గుద్దలించు** :పెల్లగించు, వెదకు
**గుద్దలిగొను** :కీడుచేయడానికి ఊహించు
**గుద్దు** :దెబ్బ, (ప్రహారం
**గుద్దులాట** :పోట్లాట, దెబ్బలాట
**గుద్దులాడు** :పోట్లాడు, దెబ్బలాడు
**గునగున** :వేగంగా నడవడంలో ధ్వన్యనుకరణ
**గునపం** :గడ్డపార
**గునయు** :నర్తించు, కులుకు
**గునసాడు** :వర్తించు
**గునిసె** :పొట్టివాడు
**గునుపు** :విలాస విశేషం
**గున్నేనుగు** :పిల్ల ఏనుగు
**గుప్తం** :రహస్యం, దాచబడినది
**గుప్తకేళి** :రహస్యకేళి
**గుప్తచరుడు** :గూఢచారి
**గుప్తి** :కాపాడటం, దాచడం
**గుప్పలించు** :పుక్కిలించు, ఉమియు
**గుప్పళించు** :పుక్కిలించు, ఉమియు
**గుప్పించు** :బాణాదులను (ప్రయోగించు
**గుప్పు** :ఉంచు, చల్లు ,(ప్రయోగించు
**గుబాళించు** :వాసనకొట్టు
**గుబిలి** :గులిమి, శకున పక్షి
**గుబురు** :దట్టం, సమూహం
**గుబురుకొను** :గుంపుగూడు
**గుబ్బ** :కుచం, గొడుగుమీది గుబ్బ
**గుబ్బతిల్లు** :అతిశయించు, ఉప్పొంగు
**గుబ్బలాడి** :యువతి
**గుబ్బలి** :కొండ
**గుబ్బసరం** :పెక్కుమణులు గుచ్చిన సరం
**గుబ్బెత** :గుబ్బలాడి, భార్య
**గుమి** :సమూహం
**గుమికట్టు** :గుంపుగూడు
**గుమికాడు** :కాకి
**గుమురుకొను** :గుబురుచేయు, రాశిచేయు

**గుమురుగట్టు** :గుంపుగూడు
**గుమ్మ** :పాలుపిండేటప్పుడు వచ్చేధార
**గుమ్మం** :వాకిలి, ద్వారం
**గుమ్మడి** :కూష్మాండం
**గుమ్మెట** :వాద్య విశేషం
**గుమ్మెటకథ** :గుమ్మెట సహాయంతో చెప్పే కథ
**గుమ్మెతకథ** :గుమ్మెట కథ
**గుయ్యారం** :చెరసాల, కారాగృహం, గుహ్యాగారం
**గురకపెట్టు** :నిద్రపోతూ శబ్దం చేయు
**గురస్తు** :గృహస్థుడు
**గురి** :లక్ష్యం, ధ్యేయం
**గురికాడు** :లక్ష్యం, ధ్యేయం
**గురిగింజ** :గురిజపూస
**గురివెంద** :గుంజవృక్షం, గురిజ
**గురు** :గవయమృగం
**గురుకారం** :గౌరవించడం, పూజించడం
**గురుగు** :ఒక కూరాకు చెట్టు, భక్ష్య విశేషం
**గురుతు** :తెలుసుకొనేందుకు సంకేతం, జ్ఞాపకం
**గురుతుపడు** :జ్ఞాపకం తెచ్చుకొను
**గురుతుపెట్టు** :జ్ఞాపకం తెచ్చుకోవడానికి సంకేతం పెట్టు
**గురుదైవతం** :పుష్యమీనక్షత్రం
**గురుపత్త్రం** :తగరం
**గురుపోతు** :ఒకరకమైన ఎద్దు, పురుష గవయం, అడవి ఎద్దు
**గురురత్నం** :గోమేధికం, పుష్యరాగం, శ్రేష్ఠుడైన గురువు
**గురువారం** :బృహస్పతివారం, బేస్తవారం
**గురువు** :ఉపాధ్యాయుడు, బృహస్పతి, తండ్రి, పెద్దవాడు, అలఘువు
**గురుశంక** :బహిర్భూమికి వెళ్ళాలనే అనుమానం
**గురుసు** :జీవస్థానం, మేర, కుదురు
**గుర్తించు** :జ్ఞాపకం తెచ్చుకొను, ఆనవాలు తెలుసుకొను
**గుర్తు** :తెలుసుకోడానికి మార్గం
**గుర్తు** :జ్ఞాపకం తెచ్చుకొను, ఆనవాలు తెలుసుకొను
**గుర్తుపెట్టు** :జ్ఞాపకం తెచ్చుకోడానికి సంకేతం ఏర్పరచు
**గుర్విణి** :చూలాలు, గర్భిణి
**గుర్వు** :ఆధిక్యం, అధికం, పూర్ణం
**గుర్వెట్టు** :లక్ష్యం ఏర్పరచుకొను
**గుర్రం** :అశ్వం
**గుర్రపుచుక్క** :అశ్వనీ నక్షత్రం
**గుర్రపుజీను** :గుర్రంమీద వేసే అలంకరణ
**గుర్రపుదాణా** :గుర్రం ఆహారం
**గుర్రపులద్ది** :గుర్రం మలం
**గుల** :దురద, దూల
**గులకరాయి** :చిన్నరాయి, ఒక దినుసురాయి
**గులకరించు** :కుళ్ళగించు, కలుపు, శబ్దం చేయు
**గులగుల** :ఆశ, ఆసక్తి
**గులాం** :దాసుడు, దాసురాలు
**గులాబి** :రోజాపువ్వు
**గులిబి** :కర్ణమలం, పింజూషం
**గులిమి** :కర్ణమలం,మంజూషం
**గుల్భం** :చీలమండ

**గుల్మం** :బోదెలేని చెట్టు, ప్లీహం, వ్యాధివిశేషం, పొద
**గుల్మి** :ఉసిరిక, ఏలకి,డేరా
**గుల్మిని** :దట్టంగా అల్లుకొనే తీగ
**గుల్ల** :కప్పుచిప్ప, బొబ్బ,అల్పం, బోలు
**గుల్లకాడు** :ఏమీ లేనివాడు
**గుల్లపడు** :అవమానపడు
**గుల్లపరచు** :పాడుచేయు, నాశంచేయు
**గుల్లాం** :బానిస
**గువాకం** :పోకచెట్ట
**గువ్వ** :అడవిపావురం
**గువ్వకరి** :పావురాల గుంపు
**గుహ** :కొండబిలం, పల్లం, గొయ్యి, హృదయం
**గుహాశయం** :పులి, వ్యాఘ్రం
**గుహినం** :అడవి
**గుహుడు** :కుమారస్వామి
**గుహేరుడు** :కమ్మరి, రక్షించేవాడు
**గుహ్యం** :ఏకాంతం, మర్మస్థానం
**గుహ్యపుష్పం** :రావిచెట్టు
**గుళిక** :మాత్ర, రసమణి
**గుళుచ్ఛం** :గుత్తి
**గుళ్ళు** :కుందెనగుడి, బాల్యక్రీడ, దేవాలయాలు

## గూ

**గూటం** :పసువుల్ని కట్టడానికి వాడే పెద్దమేకు
**గూటి** :పంది
**గూటిపరచు** :దాచు, మరుగుపరచు
**గూద** :వెదురుబుట్ట
**గూడారం** :గుడారం
**గూడారు** :గుడారం
**గూడు** :పక్షుల నివాసం, ఇల్లు
**గూడుకానుపు** :పక్షి
**గూడెం** :బోయపల్లె
**గూఢం** :రహస్యం
**గూఢచారి** :వేగువాడు, గూఢచారుడు
**గూఢచారుడు** :వేగులవాడు
**గూఢపత్రం** :రహస్యపత్రం
**గూఢపాతుత** :పాము
**గూఢపాదం** :కానరాని కాళ్ళుండేది, పాము
**గూఢపురుషుడు** :వేగువాడు
**గూఢఫలం** :రేగు
**గూని** :కుబ్జత్వం, నడుము మీది వంపు
**గూనివాడు** :కుబ్జుడు
**గూను** :నడుంమీది వంపు, కుబ్జత్వం
**గూబ** :కర్ణమూలం
**గూబరి** :దళితుడు
**గూహనం** :దాచడం, గోపనం

## గృ

**గృంజనం** :విషం తిన్న పశువు మాంసం
**గృధువు** :ఇచ్ఛ కలవాడు
**గృధ్రం** :గద్ద, పిసినిగొట్టు
**గృహం** :ఇల్లు, భార్య
**గృహదేవత** :ఇంటిదేవత
**గృహనామం** :ఇంటిపేరు
**గృహపతి** :భర్త, యజమానుడు
**గృహమణి** :దీపం
**గృహమృగం** :కుక్క
**గృహస్థు** :కుటుంబీకుడు
**గృహస్థుడు** :కుటుంబీకుడు
**గృహి** :గృహస్థుడు

**గృహిణి** :ఇల్లాలు, కందిరీగ, ఎఱ్ఱతుమ్మెద, గడప

**గృహ్యకం** :పెంపుడు మృగం మొదలైనవి

## గె

**గెగ్గలు** :గేలి, పరిహాసం

**గెంటించు** :తొలగింపజేయు, పోయు

**గెంటు** :తోలు, తొలగించు

**గెంటెం** :జంటనేత వస్త్రం

**గెడ** :జత, సమీపం

**గెడకత్తియ** :చెలికత్తె, స్నేహితురాలు

**గెబ్బు** :అపహరించు, గ్రహించు

**గెల** :గొల, పూలు, కాయలు మొదలగువాని గుత్తి

**గెలుచు** :జయించు, పోవు, పుచ్చు

**గెలుపు** :జయం

**గెలుపుకాడు** :గెలిచేవాడు

**గెల్చు** :జయం పొందు

## గే

**గేదె** :బఱ్ఱె

**గేయం** :పాట పాడదగింది

**గేయకథ** :పాడేకథ, పాటరూపంలో కథ

**గేలి** :ఎగతాళి, పరిహాసం

**గేలికొట్టు** :పరిహసించు

**గేలికొను** :పరిహసించు

**గేలిపెట్టు** :ఎగతాళి చేయు, పరిహసించు

**గేలిసేయు** :ఎగతాళి చేయు, పరిహసించు

**గేస్తు** :కుటుంబీకుడు, సోమయాజి

**గేస్తుడు** :కుటుంబీకుడు, సోమయాజి

**గేస్తురాలు** :గృహస్థురాలు, ఇల్లాలు

**గేహం** :గృహం, ఇల్లు

**గేహి** :గృహస్థుడు

**గేహిని** :గృహస్థురాలు

## గై

**గైరికం** :ధాతువిశేషం, బంగారం

**గైరికుడు** :గిరిచరుడు, కిరాతుడు

## గొ

**గొంగ** :శత్రువు

**గొంగడి** :కంబళి

**గొంగళి** :కంబళి

**గొంటు** :దుష్టుడు, వంచకుడు, కఠినుడు, దిట్ట

**గొండిలి** :ఒక నృత్యం, నర్తకి

**గొండ్లి** :ఒక నృత్యం, నర్తకి

**గొండ్లికాడు** :నర్తకుడు

**గొంతి** :కుంతి, ఆడుది

**గొంతు** :కంఠం, కంఠధ్వని

**గొంతుక** :కంఠం, గొంతుక

**గొంతెమ్మకోరిక** :కోరరాని కోరిక

**గొంతెమ్మ** :ఒకానొక గ్రామదేవత

**గొజ్జగ** :గొజ్జగి, ఒక పూలచెట్టు

**గొజ్జగి** :గొజ్జగి, ఒక పూలచెట్టు

**గొట్టం** :క్రోవి

**గొట్టు** :కఠినం, దౌష్ట్యం

**గొడగరి** :గొణిగేవాడు, దళితుడు

**గొడుగు** :గొణుగు, కసరు, కూయు

**గొడవ** :అల్లరి, ఆపద, తప్పు, దు:ఖం

**గొడారి** :గొడగరి, దళితుడు

**గొడుగు** :ఆతపత్రం

**గొడ్డ** :బిరుసుమాట, బిరుసైనవాడు
**గొడ్డలి** :చెట్లునరికే సాధనం, కుఠారం
**గొడ్డుటావు** :చూడి నిలవని ఆవు
**గొడ్డుతనం** :సంతానలేమి
**గొడ్డుమాంసం** :పచ్చిమాంసం
**గొడ్డువోవు** :వ్యర్థమగు, గొడ్రాలగు
**గొడ్డేరు** :ఎండినఏరు, గుత్తకు తీసుకొను
**గొడ్రాలు** :బిడ్డలు కనని ఆడది
**గొణగు** :మాటబయటకి రాకుండా గొణగొణ అను, గొణుగు
**గొత్తు** :పాసిపోయిన కంపు
**గొద** :ఆకలి, కోపం, అతిశయం
**గొదగొను** :అతిశయించు, త్వరపడు
**గొనం** :గుణం, శౌర్యాది గుణం
**గొనకొను** :యత్నించు, త్వరపడు, విజృంభించు
**గొనబు** :మనోహరం, మధురం, శ్రావ్యం
**గొనబుకాడు** :అందగాడు, విలాసవంతుడు, సొగసుకాడు
**గొనయం** :వింటినారి, గుణం
**గొప్ప** :పెద్ద, అధికం, పెద్ద
**గొప్పతనం** :పెద్దతనం
**గొప్పది** :పెద్దది, శ్రేష్ఠమైంది
**గొప్పలు** :ఆత్మప్రశంస, ఎక్కువచేసి చెప్పుకోడం
**గొప్పవాడు** :శ్రేష్ఠుడు
**గొబ** :గుహ, గొంది
**గొబ్బునం** :గొబ్బున, శీఘ్రంగా, ఆకస్మికంగా
**గొబ్బురం** :ఎరువు
**గొయ్యి** :పల్లం
**గొరక** :ఇనుపబాణం, మృగవిశేషం
**గొరగ** :శైవమతస్థుడయిన జానపదుడు
**గొరగొర** :వేగం, పందిచేసే ధ్వని
**గొరజ** :కాలతోవ
**గొరమ** :మిట్ట
**గొర్రె** :మేషి
**గొర్రెచెదలు** :ఒకజాతి కీటకాలు
**గొర్రెలమంద** :గొర్రెల సమూహం, అనాలోచకంగా వ్యవహరించే వాళ్లు
**గొర్లమంద** :గొర్రెలమంద
**గొలక** :కలకలధ్వని, పూలగుత్తి
**గొలుసు** :సొమ్ము, సంకెల
**గొల్లడు** :గోపాలుడు, గోవుల కాపరి
**గొల్లపల్లె** :గోపాలుర పల్లె
**గొల్లభామ** :యాదవ స్త్రీ
**గొల్లవాడు** :యాదవుడు
**గొల్లుమను** :శోకించు, ఏడ్చు
**గొళ్ళెం** :తలుపు బంధించడానికి సాధనం, గొండెం
**గొహారు** :ఉపద్రవం, రంతు, శుష్కం

## గో

**గోండ్రించు** :పులిగర్జించు, ఎలుగుధ్వని చేయు
**గోకర్ణం** :కడితి మృగం, పాము, ఒక పుణ్య క్షేత్రం
**గోకు** :గీకు, గీరు, బరుకు
**గోకులం** :కృష్ణుడు నివసించిన ప్రదేశం, గోవులుండే చోటు
**గుగణం** :ఆవుల మంద
**గోగులమ్మ** :ఒకానొక గ్రామదేవత
**గోచరమగు** :కనిపించు, అగుపడు
**గోచరించు** :కనిపించు, అగుపడు
**గోచారకుడు** :జోస్యుడు

**గోచి** :కౌపీనం
**గోచికట్టు** :గోచిపోసి వస్త్రం ధరించడం
**గోటినాటు** :నఖక్షతం
**గోటినొక్కు** :నఖక్షతం
**గోడ** :కుడ్యం
**గోడా** :గుర్రం
**గోడాడు** :దు:ఖించు, ఏడ్చు
**గోడిపట్టెలు** :బాలక్రీడావిశేషం
**గోడివడు** :అనుగు, వంపగు
**గోడు** :దు:ఖం
**గోణ** :కౌపీనం,గోచి
**గోణం** :కౌపీనం, గోచి
**గోతం** :జనపనార సంచి
**గోతాం** :జనపనార సంచి
**గోతి** :గుంట, ఆడుది
**గోతుంబ** :బుడమచెట్టు,పుచ్చచెట్టు
**గోత్రం** :వంశం, పేరు, కొండ
**గోత్రప్రవరుడు** :మూలపురుషుడు
**గోత్రభిదుడు** :ఇంద్రుడు, కుపుత్రుడు
**గోత్రారి** :ఇంద్రుడు
**గోత్రుడు** :గోవులను కాచేవాడు, భూమిని రక్షించేవాడు
**గోద** :ఎద్దు, గోదావరి, గోదాదేవి
**గోదారి** :వెన్నకాచిన మడ్డి, గోదావరి
**గోదావరి** :ఒక నది
**గోధ** :గోధిక
**గోధుమపిండి** :గోధుమలతో తయారు చేసిన పిండి
**గోధుమలు** :గోధుమ ధాన్యం
**గోధూళి** :గోవులు పొలం నుండి ఇళ్లకు వచ్చేటప్పుడు దుమ్మురేగేవేళ, సాయంత్రం
**గోనె** :జనపనార సంచి, గోతం
**గోపకుడు** :గోవులను కాచేవాడు, రక్షించేవాడు
**గోపతి** :గోవులకు అధిపతి, ఆబోతు, స్వర్గాధిపతి
**గోపనం** :కాపాడటం, దాచటం
**గోపాలకం** :ఆవులను కాచేవాడు
**గోపాలకుడు** :గోవులను పాలించేవాడు, గోవులను కాచేవాడు
**గోపాలుడు** :గోవులను కాచేవాడు, గొల్లవాడు, కృష్ణుడు
**గోపిక** :గొల్లది, కాపాడే స్త్రీ
**గోపీరం** :ప్రభాతం, వేకువ
**గోపు** :మూర్ఖుడు, ఆకతాయి, గొల్లవాడు
**గోపుడు** :రక్షించేవాడు, దాచేవాడు
**గోపురం** :దేవాలయ ద్వారం పైభాగం
**గోమయం** :పేడ, పిడక
**గోమాయువు** :జంబుకం, నక్క
**గోమారి** :పశువులకు పట్టే సన్నని పురుగు
**గోమి** :గోవులు కలవాడు, గోవులకు అధిపతి, నక్క
**గోము** :సౌకుమార్యం, గారాబం, అందం, మెత్తనిది
**గోముఖం** :వాద్యవిశేషం, లోపలచెయ్యి పెట్టి జపం చేసుకొనే గోముఖాకారమైన ఒక సంచి
**గోమూత్రం** :ఆవు పంచితం
**గోమేదకం** :పీతమణి, పసుపు వన్నె గల రత్న విశేషం
**గోమేధికం** :పసుపువన్నెగల రత్నం

**గోరం** :దారుణమైన పని, కష్టం, భయంకరమైన
**గోరంట** :గోరింటచెట్టు
**గోరంత** :మిక్కిలి కొంచెం
**గోరతనం** :దౌష్ట్యం, దుశ్చేష్ట
**గోరసం** :పెరుగు, మజ్జిగ, పాలు, కుంకుమ పువ్వు
**గోరి** :మృతుని చిహ్నంగా కట్టిన సమాధి
**గోరింపుబంతులు** :బాలక్రీడా విశేషం, పిల్లలు ఆడుకొనే ఒక ఆట, బంతులు ఎగరేస్తూ ఆడే ఆట
**గోరు** :నఖం
**గోరువంక** :శారికపక్షి, గోరింకపిట్ట, గోటినొక్కు
**గోరువెచ్చ** :నులివెచ్చన, గోరు సహించే వెచ్చదనం గల
**గోరొత్తు** :నఖక్షతం, గోటినొక్కు, గోటితో నొక్కటం
**గోరోజనం** :హరితాళం, గోవు పిత్తరసం వల్ల ఏర్పడిన ఒక పసుపు పచ్చని పదార్థం
**గోల** :కలకలం, అల్లరి, అమాయకుడు, అమాయకురాలు
**గోలతనం** :ముద్దరాలితనం, బేలతనం
**గోలుమాలు** :మోసం, గందరగోళం
**గోలెం** :కాగు, బాన
**గోళకుడు** :భర్త గతించిన తర్వాత పరపురుషుని వల్ల పుట్టినవాడు
**గోళుడు** :విధవకు రంకుమగనివల్ల పుట్టినకొడుకు
**గోవతనం** :చెడ్డతనం, పొగరుబోతుతనం
**గోవాళ్ళు** :యౌవనవంతులు, విటులు
**గోవావు** :దుష్టమైన ఆవు, పొగరు బోతు అయిన ఆవు
**గోవికర్తుడు** :కసాయివాడు, సేద్యగాడు
**గోవిట్టు** :గోమయం, ఆవుపేడ
**గోవు** :ఆవు, వృషభం, కిరణం, భూమి
**గోవృషం** :గోవృషభం
**గోవృషభం** :ఆబోతు, కోడె
**గోశాల** :ఆవుకొట్టం
**గోశ్రేణి** :తంగేడు, ఆవులవరస, ఆవుల సమూహం
**గోష్ఠం** :గోవుల మంద వుండే చోటు, పశు వులశాల
**గోష్ఠి** :సభ, సంఘం, సల్లాపం
**గోసం** :వేకువ, బాలింతకిచ్చే ఒక మందు దినుసు
**గోసంగం** :వేకువ జాము
**గోసంగి** :చర్మకారుడు, ఆకతాయి, పరుల భార్యను అపహరించేవాడు
**గోసనం** :ప్రకటనం,చాటింపు, గోల
**గోసర్గం** :ప్రభాతం, ఆవులను మేతకు విడిచే వేళ
**గోసాయి** :బైరాగి, చైతన్యమతం అవలంబించిన సన్యాసి
**గోసు** :దు:ఖంతో కూడిన అరుపు, నింద
**గోసెక్కించు** :మెచ్చు, కీర్తించు, రచ్చకెక్కించు
**గోస్తని** :ద్రాక్ష చెట్టు, ఒక నది పేరు
**గోస్వామి** :గోరక్ష సంప్రదాయానికి చెందిన సన్యాసి

## గౌ

**గౌండ్ల** :కల్లుగీతవృత్తిగా ఉన్నవారి కులం
**గౌడపేరు** :స్త్రీలు మెడలో ధరించే ఒక నగ
**గౌడసరం** :భూషావిశేషం, చెంపసరం
**గౌతమబుద్ధుడు** :బౌద్ధమతస్థాపకుడు
**గౌతమి** :నదీవిశేషం, ద్రోణుని భార్య, గోదావరి
**గౌతముడు** :ఒక మహర్షి, బుద్ధుడు, కృపాచార్యుడు, గౌతమగోత్రంలో జన్మించినవాడు
**గౌద** :చుబుకం, గడ్డం, దౌడ కిందిభాగం
**గౌర** :వర్తకుడు, బేహారి
**గౌరం** :తెల్లనిది, ఎర్రనిది, పసుపు పచ్చనిది, కుంకుమపువ్వు
**గౌరమ్మ** :పసుపుతో నిర్మించిన గౌరీదేవి, గౌరీదేవి
**గౌరవం** :మర్యాద, గొప్పతనం, గురుత్వం
**గౌరవనీయుడు** :గౌరవింపదగినవాడు
**గౌరవహీనుడు** :గౌరవించటానికి తగనివాడు
**గౌరవార్హుడు** :గౌరవం పొందటానికి తగినవాడు
**గౌరవించు** :సన్మానించు
**గౌరి** :పార్వతి, సమర్తాడని కన్యక
**గౌరీజం** :అభ్రకం, తేజం
**గౌరీపట్టం** :పానవట్టం, లింగపీఠం
**గౌరు** :ఏనుగు, పెద్ద బాకా
**గౌరుడు** :గోలక్షణాలు తెలిసినవాడు, చంద్రుడు
**గౌలు** :వాసన, చెడువాసన
**గౌళి** :శకునాలు చెప్పే బల్లి

## గ్ర

**గ్రంథం** :పుస్తకం, ముప్పై రెండక్షరాల శ్లోకం
**గ్రంథకర్త** :రచయిత, గ్రంథాలు రచించే వ్యక్తి
**గ్రంథకారుడు** :గ్రంథాన్ని రచించేవాడు
**గ్రంథనం** :గడ్డకట్టడం, రచించడం, గుచ్చడం
**గ్రంథి** :ముడి, కంతి, గనుపు
**గ్రంథిహరుడు** :మంత్రి,బుద్ధి సహాయుడు
**గ్రక్కతిల్లు** :బెదరు, కంపించు, అదరు
**గ్రక్కున** :శీఘ్రంగా, వెంటనే
**గ్రచ్చకాయలు** :గచ్చతీగెకాయలు, బాలక్రీడా విశేషం
**గ్రద్ద** :గద్ద, గృధ్రం
**గ్రసించు** :మింగు, తిను
**గ్రహం** :సూర్యాది నవగ్రహాలలో ఒకటి గ్రహించటం, నిర్బంధం
**గ్రహణం** :రాహువు సూర్య చంద్రులను పట్టడం
**గ్రహణి** :అతిసార రోగం
**గ్రహపతి** :సూర్యుడు, జిల్లేడు
**గ్రహరాజు** :సూర్యుడు, చంద్రుడు
**గ్రహించు** :కైకొను, తీసికొను
**గ్రహీత** :స్వీకరించువాడు

## గ్రా

**గ్రామం** :ఊరు, పల్లె, సముదాయం
**గ్రామకూటుడు** :శూద్రుడు, అడుగుపుట్టువు
**గ్రామణి** :గ్రామాధిపతి, మంగలి, ముఖ్యుడు, గ్రామానికి నాయకుడైనవాడు
**గ్రామదేవతలు** :గ్రామాన్ని రక్షించే పోలేరమ్మ, ముత్యాలమ్మ మొదలైన దేవతలు

**గ్రామపాలుడు** :గ్రామాధిపతి, గ్రామరక్షకుడు
**గ్రామమృగం** :కుక్క
**గ్రామసింహం** :కుక్క
**గ్రామసుఖం** :రతి, మైథునం
**గ్రామహాసకుడు** :బావ
**గ్రామాధికారి** :గ్రామాన్ని పాలించే అధికారి
**గ్రామాధిపతి** :గ్రామానికి పెద్ద
**గ్రామి** :గ్రామం కలవాడు, గ్రామాధిపతి, గ్రామవాసి
**గ్రామికుడు** :పల్లెటూరివాడు, గ్రామాధికారి
**గ్రామీణుడు** :పల్లెటూరివాడు
**గ్రామ్యకర్మం** :మైథునం, రతి
**గ్రామ్యధర్మం** :సురతం, సంభోగం
**గ్రావం** :కొండ, రాయి, మేఘం
**గ్రాసం** :కబళం, గడ్డి, ఆహారం
**గ్రాహం** :గ్రహణం, గ్రహించటం, చెర, మొసలి
**గ్రాహకం** :డేగ,గ్రహించేది
**గ్రాహి** :వెలగచెట్టు, గ్రహించేది
**గ్రాహించు** :స్పృశించు, ముట్టు

## గ్రీ

**గ్రీష్మం** :వేడిమి, వేసంగి, ఎండకాలం
**గ్రీష్మఋతువు** :ఋతువులలో రెండవది, ఎండకాలం

## గ్రు

**గ్రుద్దు** :పిడికిటితో పొడుచు, పిడికిటిపోటు
**గ్రుద్దుకత్తి** :ఎరుకవాడు వేటకై ధరించే ఆయుధవిశేషం
**గ్రుద్దులాట** :యుద్ధం, పోట్లాట, జగడం
**గ్రుద్దులాడు** :ఒకరినొకరు గుద్దుతూపోట్లాడు, దెబ్బలాడు

## గ్లా

**గ్లాని** :శ్రమచేత కల్గిన దౌర్బల్యం, సత్తువ తగ్గటం

## ఘ

**ఘంట** :గంట, వాద్యవిశేషం, అరవై నిమిషాల కాలం
**ఘంటాపథం** :రాజమార్గం, బాట, పదిబారలు వెడల్పుగల బాట
**ఘంటాఫలకం** :చిరుగంటలు కట్టిన డాలు
**ఘంటారవ** :గిలగిచ్చ, గిలకచెట్టు
**ఘంటిక** :చిన్నగుంట, కొండనాలుక
**ఘండ** :తుమ్మెద, భ్రమరం
**ఘంటజుడు** :గంట అంశంతో పుట్టినవాడు
**ఘటం** :కుండ, ఏనుగు కుంభస్థలం
**ఘటన** :కూర్పు, ప్రయత్నం, కదలిక
**ఘటనం** :కూర్చడం, పూనిక, యత్నం
**ఘటయోని** :ద్రోణుడు, అగస్త్యుడు
**ఘటవాద్యం** :కుండవాద్యం
**ఘటసంభవుడు** :ఘటం నుండి పుట్టినవాడు, ద్రోణుడు, అగస్త్యుడు
**ఘటి** :చిన్నజాడి, గడియ, దుత్త
**ఘటించు** :ఘటిల్లు, కలుగు, పనిచేయు, ఫలితం కలుగు
**ఘటిక** :ఇరవై నాలుగు నిమిషాలకాలం, గడెమాను, కుండ
**ఘటికుడు** :నీళ్ళు తెచ్చేవాడు
**ఘటిల్లు** :కలుగు

**ఘటీకారం** :గడియారం

**ఘటీకారుడు** :కుమ్మరవాడు

**ఘటోత్కచుడు** :భీముని వల్ల హిడింబికి పుట్టిన రాక్షసుడు

**ఘట్టం** :సందర్భం, కావ్యాదులలోని అంశం

**ఘట్టించు** :పొడుచు, ఉడుచు

**ఘనం** :తుంగం, దిటవు, మబ్బు

**ఘనకాలం** :వర్షాకాలం

**ఘనత** :ప్రసిద్ధి, గొప్పదనం

**ఘనతకెక్కు** :ప్రసిద్ధికెక్కు

**ఘనపాఠి** :ఘనాంతం వేదం చదువుకొన్న పండితుడు

**ఘనరసం** :చిక్కని రసంగలది, అధికరసం కలవి

**ఘనసారం** :కర్పూరం, పాదరస భేదం

**ఘనాకరం** :వానకారు, వర్షాకాలం

**ఘనాఘనుడు** :ఇంద్రుడు,దానశీలుడు

**ఘనాశ్రయం** :ఆకాశం, నభం

**ఘనీభవించు** :ముద్దకట్టు

**ఘనుడు** :గొప్పవాడు

**ఘరట్టం** :తిరుగలి

**ఘర్ఘరం** :గుడ్లగూబ, కొండదారి, వాకిలి, ధ్వని

**ఘర్మం** :చెమట, ఎండ, వేడిమి

**ఘర్మజలం** :చెమట

**ఘర్షణం** :ఒరయిక, రాయిడి

**ఘర్షించు** :ఒరపెట్టు, బాధపెట్టు

**ఘలం** :మజ్జిగ, తక్రం, చల్ల

**ఘస్మరుడు** :తిండిపోతు, నాశకుడు

**ఘస్రమం** :హింసించేది

## ఘా

**ఘాంటికుడు** :ఉదయాన్నే రాజులని నిద్ర మేల్కొల్పేవాడు, గంట వాయించేవాడు

**ఘాకం** : గుడ్లగూబ

**ఘాటించు** :చెలరేగు, విజృంభించు

**ఘాటు** :కారం, తీవ్రమైన వాసన, గాటు, కారం ఉన్నది

**ఘాతం** :దెబ్బ, బాణం, హత్య

**ఘాతకుడు** :నాశంచేసే వాడు, హింసించే వాడు, చంపేవాడు, నొప్పించేవాడు

**ఘాతించు** :చంపు, హింసించు

**ఘాతిక** :చంపేది

**ఘాతుకం** :హానిచేసేది, క్రూరమైనది

**ఘాతుకుడు** :చంపేవాడు, నొప్పించేవాడు

**ఘూర్ణి** :తిరుగుడు, భ్రమణం

**ఘాసం** :లేతపచ్చిక, కబళం

## ఘీ

**ఘీంకరించు** :ఏనుగు కూయు, ఘీంకారం చేయు

**ఘీంకారం** :ఏనుగు చేసే ధ్వని

**ఘీపెట్టు** :ఘీంకరించు

## ఘృ

**ఘృణి** :కిరణం, వెలుగు

**ఘృతం** :నెయ్యి, నీరు, వెలిగినది

**ఘృతసముద్రం** :నేతిసముద్రం

**ఘృష్టి** :పంది, పాచితీగ, పోటి, రాయిడి

## ఘో

**ఘోటకం** :గుర్రం, తురగం

**ఘోటిక** :ఆడుగుర్రం, గోతిక

**ఘోటించు** :యథేచ్ఛగా సంచరించు, ఊచు, తిరుగు

**ఘోర** :రాత్రి, దేవతాళం

**ఘోరం** :నక్క, భయంకరం

**ఘోరరాసి** :ఘోరమైన ధ్వని గలది

**ఘోరవాళి** :ఘోరరాసి

**ఘోలం** :నీళ్ళు కలవని మజ్జిగ, మథితం

**ఘోషం** :ధ్వని, ఉరుము, గొల్లపల్లె, ఆవుల మంద

## ఘ్రా

**ఘ్రాణం** :ముక్కు, సంఘాటిక

**ఘ్రాణించు** :వాసనచూచు, మూచూచు, ఊరుకొను

**ఘ్రాతి** :ముక్కు, నకుటము, నాసిక

## చ

**చంక** :బాహుమూలం, చంకిలి, చక్కిలి

**చంకిలి** :చంక

**చంకురం** :తేరు, రథం, చెట్టు

**చంగం** :నేర్పరి, చక్కనిది

**చంగుడు** :నేర్పరి, సుందరుడు, ఆరోగ్య వంతుడు

**చంచ** :చాప, కసవుతో చేసిన బొమ్మ, పేము మొదలైనవాటితో అల్లిన చాప

**చంచలాక్షి** :నిలకడ లేని చూపు కలది

**చంచలించు** :చంచలించు, కదలు

**చంచలుడు** :కాముకుడు, చపలచిత్తుడు

**చంచువు** :పక్షిముక్కు, ఆముదపు చెట్టు, చెంచల అనే ఆకుకూర

**చంటిపాప** :చనుబాలుతాగే పసిబిడ్డ

**చంటిపాపడు** :చనుబాలు తాగే శిశువు

**చంటిబిడ్డ** :పసిబిడ్డ, పాలు తాగే బిడ్డ

**చండ** :నల్లకచోరం, బలురక్కెస, దుర్గ, కోపన

**చండం** :చింతచెట్టు, మిక్కిలి కోపంగలది, తీక్షణమైనది

**చండకం** :పులి

**చండకరుడు** :సూర్యుడు

**చండభుడు** :సూర్యుడు

**చండాలజాతి** :మాలజాతి

**చండాలిక** :మాలలు వాయించే వీణ, ఓషధీ విశేషం, పార్వతి

**చండాలుడు** :మాలవాడు, క్రూరకర్ముడు

**చండి** :పార్వతి, కోపం గల ఆడది

**చండించు** :మిక్కిలి కోపించు, కలహించు, ప్రతిఘటించు

**చండిక** :పార్వతి, ఏడేళ్ళ బాలిక

**చండిపోతు** :మూర్ఖపు పట్టుదలగల వాడు, సోమరి

**చండుడు** :ఒకానొక రాక్షసుడు, యమ కింకరుడు, శివుడు, కుమారస్వామి

**చందం** :రీతి, తెరగు,న్యాయం

**చందనం** :కుంకుమ పువ్వు, గంధం

**చందనగిరి** :మలయపర్వతం, గంధపు కొండ

**చందనచర్చ** :చందనం పూయబడిన శరీరం గలది, గంధంపూత

**చందనవృక్షం** :చందనపుచెట్టు

**చందనీయ** :గోరోజనం

**చందమామ** :చంద్రుడు, జాబిలి

**చందా** :విరాళం, ఒక మంచి కార్యం కోసం దానంగా ఇచ్చే ద్రవ్యం, దానంగా ఇచ్చే సొమ్ము

**చందిరం** :ఏనుగు, జలం
**చందిరుడు** :చంద్రుడు, సోముడు
**చందు** :చంద్రుడు, మాసం
**చందుడు** :చంద్రుడు, సోముడు, వెన్నెలరేడు
**చందమామ** :చంద్రుడు, తేగచీలిక, తేగచీలికి లోపల ఉన్న మెత్తనికాడ
**చందురుకూనలు** :నఖక్షతాలు, గోటినొక్కులు
**చందురుడు** :చంద్రుడు, సోముడు
**చందురురాయి** :చంద్రకాంతశిల
**చందువ** :తివాచీ, కంబళి, మేలు కట్టు, చాందినీ
**చందువా** :మేలుకట్టు, చాందినీ
**చంద్రం** :బంగారు, కర్పూరం, నీళ్లు
**చంద్రకం** :నెమలిపురి కన్ను
**చంద్రకళ** :చంద్రునిలో పదహారవ భాగం, తిథుల ననుసరించి స్థానభేదాలనున్న స్త్రీల కళ
**చంద్రకళాధరుడు** :శివుడు
**చంద్రకాంత** :వావిలిచెట్టు, రాత్రి
**చంద్రకాంతం** :మణిభేదం, చలువరాయి
చంద్రకాంతశాల :చంద్రకాంత శిలలతో కట్టబడిన పెద్దమందిరం
**చంద్రకాంతి** :నెమలి, కౌజు, పెద్దపులి
**చంద్రకావి** :సింధూరం వంటి ఎరుపు, సింధూర వర్ణంగల వస్త్రం
**చంద్రకి** :నెమలి, కౌజు, పెద్దపులి
**చంద్రగోళి** :వెన్నెల
**చంద్రధరుడు** :శివుడు
**చంద్రనామం** :చంద్రనామమే నామంగా కలది, కర్పూరం
**చంద్రబాల** :వెన్నెల, కౌముది
**చంద్రబీజం** :వెండి, రజతం
**చంద్రభస్మం** :కర్పూరం
**చంద్రభూతి** :వెండి, రాగి
**చంద్రమణి** :చంద్రకాంతమణి, చలువరాయి
**చంద్రమాత** :పున్నమ, పౌర్ణమి
**చంద్రముఖి** :చంద్రుని వంటి ముఖం కలది
**చంద్రరేఖ** :నెలవంక
**చంద్రలోహం** :వెండి, రజతం
**చంద్రవంక** :నెలవంక, ఒకనగ,ఒకరకం ధాన్యం
**చంద్రవదన** :చంద్రుని వంటి ముఖం కలది, ఒక వృత్తం
**చంద్రశాల** :పై మేడ, వెన్నెల
**చంద్రశేఖరుడు** :శివుడు
**చంద్రహాసం** :రావణుని కత్తిపేరు, వెండి
**చంద్రాలోకం** :కర్పూరం, వెన్నెల
**చంద్రిక** :వెన్నెల, పెద్దయేలకి, ఒకరకంచేప
**చంద్రికాద్రావం** :చంద్రకాంతమణి
**చంద్రుడు** :సుందరుడు, అందమైనవాడు
**చంద్రోదయం** :చంద్రుని ఉదయం, నెల పొడుపు
**చంప** :కర్ణుని పట్టణం
**చంపకం** :సంపెగ
**చంపకమాల** :స్త్రీల కంఠాభరణ విశేషం, సంపెంగ పూల దండ, వృత్త విశేషం
**చంపు** :చంపటం, హత్య
**చకోరం** :చకోరక, వెన్నెల పులుగు
**చకితం** :భయపడినది, భయం
**చకోరకం** :వెన్నెలపులుగు, చకోరం

**చక్కచేయు** :చక్కబరచు, కుదురుపరచు

**చక్కటి** :స్థానం, సమీపం, దిక్కు

**చక్కడుగు** :చచ్చు, అంతరించు

**చక్కదం** :అందం, చక్కన

**చక్కదనం** :సౌందర్యం

**చక్కన** :అందం, సుందరం, స్పష్టం, యుక్తం, సిద్ధం

**చక్కబడు** :సరిపడు

**చక్కబరచు** :దిద్దు

**చక్కబెట్టు** :సవరించు, సరిచేయు

**చక్కి** :చోటు, వైపు, ప్రక్క, దగ్గర, రీతి, తోవ

**చక్కిలం** :పిండితో మెలిపెట్టి చేసే గుండ్రని భక్ష్యవిశేషం

**చక్కిలి** :చంక

**చక్కిలిగింత** :చంక మొదలైన చోట్ల అన్యకర స్పర్శంచేత కలిగే చలనం, స్పందనం

**చక్కిలిగిలి** :చక్కలిగింత

**చక్కు** :ఆరు, ఖండం

**చక్కెర** :పంచదార, గుడసారం

**చక్కెరవిలుకాడు** :మన్మథుడు, ఇక్షు విలుతుడు

**చక్రం** :సుదర్శనం, రథాంగం

**చక్రకం** :గుండ్రనిది

**చక్రచరుడు** :గారడివాడు

**చక్రచారి** :రథం

**చక్రడోల** :రంకులరాట్నం

**చక్రధరం** :పాము

**చక్రధరుడు** :విష్ణువు, చక్రాయుధుడు

**చక్రపక్షం** :హంస, చక్రాంగం, చక్రవాకపక్షి

**చక్రపాణి** :విష్ణువు

**చక్రపాదం** :రథం, తేరు, ఏనుగు

**చక్రబంధుడు** :సూర్యుడు

**చక్రభమం** :సానపట్టేరాయి, తరిమెన దొడ్డి

**చక్రరథం** :పంది, సూకరం

**చక్రవంతుడు** :రాజు, విష్ణువు, చక్రవర్తి

**చక్రవడ్డీ** :వడ్డీకి వడ్డి

**చక్రవర్తి** :సార్వభౌముడు, రారాజు

**చక్రవాకం** :జక్కవ పక్షి, కోకం

**చక్రవాటం** :ఎల్ల, మేడ, సీమ

**చక్రవాళం** :గుంపు, మండలం, చుట్టు గొండ

**చక్రవాళపర్వతం** :గుండ్రని ఆకృతిగల పర్వతం (సూర్యుడు మొదలైన గ్రహాలు ఈ కొండచుట్టు తిరుగుతాయని పురాణ ప్రసిద్ధం)

**చక్రవృద్ధి** :వడ్డీకి వడ్డి,చక్రవడ్డి

**చక్రాంగం** :జక్కవపిట్ట, హంస, రథం

**చక్రాయుధం** :సుదర్శనాయుధం

**చక్రాయుధుడు** :విష్ణువు

**చక్రి** :విష్ణువు, జక్కన, కుమ్మరి, రారాజు

**చక్షువు** :నేత్రం, కన్ను

**చక్షుశ్శ్రవం** :పాము, కనువినికి

**చక్షుశ్శ్రోత్రం** :పాము, కన్నులే చెవులుగా గలది

**చగల** :మేకపోతు, వేట

**చగుడు** :ఉప్పుమన్ను, చౌటినేల

**చచ్చు** :మరణించు, గతించు

**చటక** :ఆడుపిచ్చుక, పిప్పలివేరు

**చటకం** :పిచ్చుక

**చట్రాయి** :బండరాయి, చాపరాయి

**చట్ట** :చిన్న గోనెసంచి, చర్మం, తొడకు వెలుపలి భాగం, తోలు

**చట్టం** :శాసనం, న్యాయశాస్త్రం, పట్టెలతో అమర్చిన మంచం మొదలైన వాటి భాగం
**చట్టలువాపు** :చంపు, వధించు, నాశంచేయు
**చట్టి** :వెడల్పు నోరు గల చిన్న మట్టి పాత్ర, అటిక, చిన్నగిన్నె
**చట్నీ** :పచ్చడి
**చడకం** :పిడుగు, మేఘభూతి
**చణం** :సమర్థమైనది, ప్రసిద్ధి
**చతికిలబడు** :పిర్రలునేలను ఆనేటట్లు కూర్చుండు, దెబ్బతిను
**చతుర** :నేర్పువున్న స్త్రీ, ఒక ఆడమృగం
**చతురం** :వంకరనడక, గుండ్రటిదిండు
**చతురంగం** :చదరంగం, రథాలు, ఏనుగులు, గుర్రాలు, బంట్లు అనే నాలుగు అంగాలున్న సేన
**చతురత్వం** :నేర్పు, చతురత
**చతురభాషి** :చమత్కారంగా మాట్లాడేవ్యక్తి
**చతురస్రం** :చదరం, చవుకం
**చతురాసనుడు** :బ్రహ్మ, చతుర్ముఖుడు, నలుమోముల వేల్పు
**చతురాస్యుడు** :బ్రహ్మ, నాలుగు ముఖాలు గలవాడు
**చతురుడు** :నేర్పరి, నిపుణుడు, చురుకయినవాడు
**చతుర్థం** :నాల్గవది
**చతుర్థి** :చవితి, నాల్గవ విభక్తి
**చతుర్దశం** :పదునాలుగవది
**చతుర్దశి** :పాడ్యమి మొ॥తిథుల్లో పధ్నాలుగో తిథి, పద్నాలుగు తీగలున్న వీణ
**చతుర్భుజుడు** :నాలుగుభుజాలు గలవాడు, విష్ణువు
**చతుర్ముఖుడు** :బ్రహ్మ, నలువ
**చతుర్వ్యూహుడు** :విష్ణువు
**చతుశ్శాలం** :నాలుగిండ్ల భవంతి
**చతుష్కం** :చలికె, నాలుగు స్తంభాల మండపం, నాలుగు పేటలున్న దండ
**చతుష్కి** :పెద్ద కోనేరు,దోమతెర, పుష్కరిణి
**చతుష్టయం** :నాలుగింటి సముదాయం, నాలుగు సంఖ్య
**చతుష్పథుడు** :బ్రాహ్మణుడు
**చతుష్పాదం** :నాలుగుకాళ్ళ జంతువు
**చతుష్షష్టి** :అరవైనాలుగు
**చత్వరం** :బాగుపరచినచోటు, పవిత్రస్థలం, ముంగిలి
**చదరం** :చదరమైంది, చదునైంది, సమానమైంది, చౌకం, గడి
**చదరంగం** :అరవైనాలుగు గళ్ళున్న బల్లపై ముప్పై రెండు పావులతో ఇద్దరు ఆడే ఆట చదరంగం
**చదలం** :సైన్యం, దండు, శిబిరం
**చదలు** :ఆకాశం, మిన్ను, స్వర్గం
**చదలుకాపు** :వేలుపు, దేవత
**చదలుకోడి** :హంస, మరాళం
**చదలువాక** :గంగానది, మిన్నేరు
**చదలుమ్రాను** :కల్పవృక్షం, వేల్పు చెట్టు
**చదలేరు** :ఆకాశగంగ, వియద్గంగ, మందాకిని
**చదియ** :నలుగుడు, ఉతకడం, చావడం
**చదియు** :నశించు, నలుగు, ఉతుకు
**చదిరం** :కర్పూరం,ఏనుగు, పాము
**చదిరుడు** :చంద్రుడు
**చదుకు** :బురద, అడుసు, పంకం

**చదుకుబడు** :చతికిలపడు, ఊడిపోవు
**చదును** :సమతల భూమి, మిట్ట పల్లాలులేని భూమి, చదరం
**చదుపు** :కొట్టు, చంపు, విరుగ గొట్టు, నలగ గొట్టు
**చదుర** :చాతుర్యం కలది, జాణ, చతుర
**చదురడచు** :పరిహాసమాడు, ఎకసక్కెమాడు
**చదురు** :ఆస్థానం, సభ, కొలువు
**చదురుదనం** :చతురత్వం, నేర్పు
**చదురువాడు** :నేర్పుగలవాడు
**చదువరి** :విద్యావంతుడు, రాజుల కొలువులో పొగడ్తలు చేసేవాడు
**చదువు** :విద్య, వేదపాఠం, పలుకు, పఠించు
**చదువులదేవర** :బ్రహ్మదేవుడు, నలువ
**చదువులపడతి** :సరస్వతి
**చదువులపులుగు** :చిలుక, శుకం, కీరం
**చదువులమ్మ** :సరస్వతి, ఉపాధ్యాయురాలు, పంతులమ్మ
**చనవు** :పరిచయం, ప్రేమ, అధికారం, అవకాశం
**చనిపోవు** :మరణించు
**చను** :వెళ్ళు, పోవు
**చనుకట్టు** :స్తనప్రదేశం, రవిక
**చనుకప్పు** :పైట, పయ్యెద
**చనుగప్పు** :పైట, పయ్యెద
**చనుగవ** :చనుదోయి, కుచద్వయం, పాలిండ్ల జంట
**చనుదెంచు** :వచ్చు, పోవు
**చనుదోయి** :పాలిండ్ల జంట
**చనుప** :మార్గం, త్రోవ, వర్తకుల సమూహం
**చనుబాలు** :స్త్రీ స్తన్యం, తల్లిపాలు
**చనుమానం** :చనువు, పరిచయం, అధికారం, పెత్తనం
**చనుముక్కు** :చనుమొన, చూచుకం
**చనుమొన** :చూచుకం
**చనుమోము** :చూచుకం
**చన్ను** :స్తనం, స్త్రీరొమ్ము, స్తనం, తల్లిబిడ్డకు పాలు ఇచ్చే శరీరావయవం
**చనుగప్పు** :పయ్యెద, పైట
**చపటం** :చాచినవేళ్లు గల అరచేయి, అరచేతితో చెంపమీద కొట్టిన దెబ్బ
**చపల** :మెరుపు, లక్ష్మి రంకుటాలు
**చపలం** :కదులునది, అస్థిరం
**చపలుడు** :నిలుకడలేనివాడు
**చపేటం** :చాచిన వేళ్ళుగల అరచేయి, అరచేతితో చెంపమీద కొట్టిన దెబ్బ
**చప్ప** :ముద్ర, చీల, మేకు, రథాన్ని సరైన తోవకు తిప్పడానికుపయోగించే పనిముట్టు
**చప్పట** :చెంపదెబ్బ, చెంపకాయ, వేళ్ళు చాచిన అరచేయి
**చప్పటించు** :చరుచు, చేత్తోకొట్టు, అణగ్గొట్టు
**చప్పట్లు** :తప్పట్లు, అరచేతులను ఒక దానితో ఒకటి కొట్టి చేసే ధ్వని
**చప్పరం** :చౌకం తీర్చి వేసిన పందిరి, మండపం, ఎత్తుగా కట్టిన మంచె
**చప్పరించు** :చవిచూచు, కొద్దికొద్దిగా తిను
**చప్పరింత** :చప్పరించడం, పంది
**చప్పలించు** :చప్పరించు,లొట్టలువేయు
**చప్పిడిముక్కు** :లోపలికి అణిగినట్లున్న ముక్కు

**చప్పుడు** :ధ్వని, సవ్వడి
**చప్పున** :అవ్య. త్వరగా, వడిగా, వెంటనే
**చప్రం** :ఒకరకం పందిరి, శ్రీమండపం
**చబుకు** :జాటీ, కొరడా
**చమకం** :చమే అనే అక్షరాలు పదేపదే వచ్చే వేదమంత్రం
**చమత్కారం** :ఆసక్తి కలిగించే మాట లేదా పని, వింత, నేర్పు
**చమత్కృతి** :ఆసక్తి కలిగించే మాట లేదా పని, వింత, నేర్పు
**చమర పుచ్ఛం** :ఉడుత, వింజామరం
**చమరీమృగం** :హిమాలయాల్లో వుండే పొడుగాటి వెంట్రుకలు గల జంతువు
**చమరు** :చరచు, రాచు, చంపు, కొట్టు, నలుచు, మర్దించు, పూయు
**చమసి** :మినపపిండి
**చమురు** :నూనె, నెయ్యి మొదలయినవి
**చమువు** :సేన
**చమూచరుడు** :సైనికుడు, పోటుబంటు
**చమూరువు** :పొట్టితోక గల ఒకజాతి లేడి
**చమ్మ** :పెద్ద చిక్కుడు జాతితీగె, పెసలపొట్టు
**చమ్మదనం** :సుఖం, హాయి
**చయం** :సమూహం, రాశి, గుంపు, కోట చుట్టూ పోసిన మట్టిదిబ్బ
**చరం** :కదిలేది, నడచేది
**చరకుడు** :తిరిగేవాడు, వేగులవాడు, చరక గ్రంథాన్ని రచించిన ఒక ముని
**చరటం** :కాటుకపిట్ట, ఖంజనం
**చరణం** :పాదం, కాలు, వేదంలోనిభాగం, పద్యంపాదం
**చరణాయుధం** :కోడి, కుక్కుటం
**చరుపు** :అరచేతిదెబ్బ, రేకు, వ్యవధానం
**చరమం** :కడపటిది, పడమటిది, చివరిది
**చరమక్రియ** :దహనాదికమైన అంత్యకర్మం, అంత్యక్రియ
**చరమధాతువు** :వీర్యం
**చరలాడు** :క్రీడించు
**చరాచరం** :స్థావర జంగమ జగత్తు, ప్రపంచం, ఆకాశం
**చరాశ** :నిలకడలేని కోరిక
**చరి** :లోయ, చరియ, కొండ దగ్గరి నేల, గంజి, పశువు
**చరించు** :తిరుగు,చేయు, కదలు, ఆచరించు, ప్రవర్తించు
**చరిత** :నడవడి, స్వభావం, జీవితం
**చరితం** :అనుష్ఠింపబడినది, ఆచరింపబడినది
**చరిత్ర** :నడవడి, స్వభావం, ఇతిహాసం, పూర్వవృత్తాంతం
**చరిత్రం** :నడవడిని ప్రతిపాదించే గ్రంథం
**చరియ** :లోయ, కొండదగ్గరి నేల
**చరుడు** :వేగువాడు,అంగారకుడు, చారుడు
**చరుము** :మెల్లగా రాచు, నిమురు, ఎన్ను, ఏరు
**చర్చ** :విచారం, ఏదైనావిషయం గురించి ఒకరితో ఒకరు కలిసి మాట్లాడుకోవడం
**చర్చరి** :గీతిభేదం, చేతిచప్పుడు, ఇచ్చునం
**చర్చించు** :విచారించు, విమర్శించు, పరికించు, ఆలోచించు
**చర్చిక్యం** :కుంకుమం లోనగువాని పూత
**చర్నకోల** :కొరడా

**చర్పటి** :బొబ్బట్లు, పోళి, భాద్రపదశుక్ల షష్ఠి
**చర్మం** :తోలు, డాలు
**చర్మకారుడు** :దళితుడు, చెప్పులు మొదలైనవి కుట్టేవాడు, తోలుపని చేసే వ్యక్తి
**చర్మచిత్రకం** :బొల్లిరోగం, చర్మంలో పుట్టేది
చర్మజం :రోమం, మేని వెంద్రుక, నెత్తురు
**చర్మదండం** :తోలుకఱ్ఱ, కొరడా, చర్మనాళిక
**చర్మదళం** :ఒకరకం కుష్ఠరోగం
**చర్మపత్త్ర** :తోలుకాగితం
**చర్మపాదుక** :చెప్పు, పాదరక్ష
**చరమప్రభేదిక** :చెప్పులు కుట్టే సూది, ఆరె
**చర్మభేదిక** :ఆరెసూది,
**చర్మయష్టి** :కొరడా, చబుకు
**చర్మళం** :చదర, కటానసం
**చర్మారుడు** :మాదిగవాడు, చెప్పులుకుట్టేవ్యక్తి
**చర్య** :ఆచారప్రవర్తనం, చేయతగినపని, ఆచారం
**చర్లాటమాడు** :సరసమాడు, క్రీడించు
**చర్లాడు** :అటు ఇటు కదలాడు
**చర్వణ** :నమలడం, అనుభవించడం
**చర్షణి** :రంకుటాలు
**చల** :లక్ష్మి, మెరపు, ఒక సుగంధద్రవ్యం
**చలకొట్టు** :బుసకొట్టు, ప్రతిజ్ఞచేయు
**చలదంగం** :చలించే అవయవాలు గలది, ఒక జాతి చేప
**చలనం** :కదలడం, వెళ్ళడం,తిరగడం
**చలని** :ఏనుగును కట్టే గొలుసు, నాట్యకత్తెలు కట్టుకొనే చల్లడం
**చలపకారం** :పట్టుదల, అభినివేశం, అసూయ
**చలపకారి** :పట్టుదల ఉన్నవాడు
**చలపత్రం** :రావిచెట్టు
**చలపాది** :పట్టుదల ఉన్నవాడు, దుష్టుడు, అసూయ ఉన్నవాడు
**చలమంచం** :ఊగే మంచం, ఊయల
**చలమరి** :పట్టుదల ఉన్నవాడు, దుష్టుడు
**చలాచలం** :కాకి, కదలునది
**చలాడం** :కురుచ లాగు, చెడ్డీ, నాట్యం చేసేటప్పుడు తొడుక్కునే లాగు
**చలామణి** :చెల్లుబాటు, వాడుక
**చలి** :చల్లదనం, చలిబాధ, చలికాలం, చల్లనైనది
**చలించు** :కదలు, ఊగియాడు
**చలింపజేయు** :కదిలింపజేయు
**చలికాపు** :కప్పు, నిప్పు
**చలికారు** :శిశిరఋతువు, చలికాలం, శీతాకాలం
**చలికాలం** :శీతకాలం
**చలికూడు** :చద్దిఅన్నం, చద్దిబువ్వ
**చలికొండ** :హిమవత్పర్వతం, మంచుకొండ
**చలిగట్టు** :హిమాలయం, మంచుకొండ
**చలిగాడ్పు** :శీతవాయువు, చల్లనిగాలి
**చలితం** :కదలడం, వణకడం, ఒకరకం నృత్యం
**చలిదాయ** :రవి, సూర్యుడు
**చలిది** :చల్లని అన్నం, జలోదనం
**చలినెల** :శిశిరఋతువులోని ఒకానొక నెల
**చలిపందిరి** :దప్పిగొన్న వారికి మంచినీళ్ళు మొ.పోసే పందిరి
**చలిమల** :మంచుకొండ, హిమవత్పర్వతం
**చలిమలచూలి** :పార్వతి, హిమవంతుని పుత్రిక

**చలిమిడి** :బియ్యం నానబెట్టి కొట్టిన పిండిని బెల్లం లేదా చక్కెరపాకంలో కలిపి తయారుచేసిన ముద్ద
**చలిమిరి** :శైత్యం, చలువ, చల్లదనం
**చలియిక్క** :గాలి గాడ్పు, రూ.చలినట్టు
**చలియిసుక** :కర్పూరం
**చలియెండ** :ఒక విధమైన ఎండ
**చలివిందల** :బాటసారులకు చల్లటిమజ్జిగ లేదా మంచినీళ్ల వసతి కల్పించే చోటు
**చలివిడి** :చలిపిండి
**చలివెలుగు** :చంద్రుడు, శీతకరుడు
**చలుపు** :చేయు, అనుసరించు, ప్రసిరంప జేయు, గడుపు
**చలువ** :చల్లదనం, ఉతికిన వస్త్రం, ఉదికినది
**చలువగట్టు** :హిమాలయం, చలికొండ
**చలువగుర్రం** :ఖరం, గాడిద
**చలువచేయు** :ఉతికి చలువచేయు
**చలువజోడు** :కళ్లకు చల్లదనంకోసం వాడే కళ్ళజోడు
**చలువజ్యోతి** :శీతకిరణుడు, చంద్రుడు
**చలువమందు** :శైత్యోపచారం
**చలువమిన్న** :చంద్రుడు, శీతకరుడు
**చలువరాయి** :చంద్రకాంతమణి, పాలరాయి
**చలువు** :పుక్కిలింత
**చల్ది** :శీతగ్రాసం
**చల్ల** :మజ్జిగ, తక్రం, చల్లనిది
**చల్లగడ్డ** :పిల్లపీచర, శతావరి, శతమూలిమొక్క
**చల్లగుబ్బలి** :హిమాలయం, చలిదిబ్బ, హిమవంతుడు
**చల్లజంపు** :తడిగుడ్డలతో గొంతు కోసేవాడు, క్రూరుడు
**చల్లజేయు** :శాంతింపజేయు, చల్లార్చు
**చల్లడం** :సగంతొడవరకు తొడుక్కునే లాగు, చెడ్డీ
**చల్లదనం** :చలువ, శైత్యం
**చల్లనగు** :చల్లబడు
**చల్లపందిలి** :చలివేంద్రం
**చల్లపిట్ట** :ఒకజాతి పిట్ట
**చల్లరాడు** :పెరుగు చిలికే కవ్వం, తరికంబం, కవ్వం తగిలించే స్తంభం
**చల్లాడం** :చిన్నగుడిగి,చెడ్డీ
**చల్లారు** :చల్లబడు, శమించ, తగ్గు
**చల్లార్చు** :వేడిమి తగ్గించు, ఉపశమింపజేయు
**చల్లు** :నలువైపులపోయు, చిలకరించు, చల్లడం
**చల్వ** :శైత్యం, ఉతికిన వస్త్రం
**చవకలించు** :విలసిల్లు, రాణించు
**చవలం** :అలసంద
**చవిగొను** :రుచిచూచు, అనుభవించు, తిను, తాగు
**చవిచూచు** :రుచిచూచు, అనుకోని అనుభవాన్ని పొందు
**చవితి** :నాల్గవతిథి, చతుర్థి
**చవిర** :నాలుగు మూలలుగల మండపం
**చవు** :నాలుగు, చతురశ్రం
**చవుకు** :కొరడా, చర్మదండం
**చవుడు** :చౌడు, ఉప్పుతో గలిసినమట్టి, చౌటినేల
**చవుతి** :నాలుగోతిథి

**చవురు** :రుచి, చవి, రసం

**చవువీధి** :శృంగాటకం, నాలుగు వీధుల కూడలి

**చవుసాల** :నడుమ బయలును నాల్గుప్రక్కల కట్టడాలు గల గృహం

**చవ్య** :వస, ఒకమందు దినుసు

**చవ్వంచ** :అయిదు

**చషకం** :కల్లు తాగే గిన్నె, తేనె, ఒకరకం కల్లు

## చా

**చాండాలిక** :పార్వతి, కండోలవీణ

**చాందిని** :మేలుకట్టు,వితానం

**చాంద్రం** :శుక్లపక్షం, చాంద్రమానం, చంద్ర కాంతమణి

**చాంద్రకం** :సొంటి, ఎండబెట్టిన అల్లం

**చాంద్రమాసం** :చంద్రుని గతిని బట్టి ఏర్పరచే కాలమానం

**చాంద్రి** :వెన్నెల, తెల్లవాకుడుచెట్టు, చంద్రుని భార్య

**చాంపిల** :చంపానది

**చాంపేయం** :సంపెగ, నాగకేసరం, ఉమ్మెత్త

**చాకల** :బట్టలు ఉదికి జీవించే జాతి

**చాకలపిట్ట** :భరద్వాజం, ఏట్రింత

**చాకలి** :రజకుడు, చాకలవాడు

**చాకిత** :చాకలిపని చేసే స్త్రీ

**చాకిబాన** :బట్టలు ఉడకబెట్టే కుండ, పిల్లలు ఆడుకునే ఒక ఆట

**చాకిరి** :ఊడిగం, పడిచర్య

**చాకిలి** :చంక, బాహుమూలం

**చాకివాడు** :చాకలవాడు, రజకుడు

**చాకి** :భోజన పాత్రం, కంచం, పళ్ళెం

**చాకు** :పేనాకత్తి, చిన్నకత్తి

**చాకోరం** :చకోర పక్షుల గుంపు

**చాక్రికుడు** :వేకువను రాజును మేల్కొలిపే వాడు, తెలికలవాడు, కుమ్మరవాడు, బండి నడిపేవాడు

**చాగపుచెట్టు** :ఈవిమాను, దేవతరువు, కల్పవృక్షం

**చాగర** :వినాశం

**చాగరగొను** :కొట్టు, ఖండించు, ముక్కలు చేయు

**చాగరతనం** :చింతామణి అనే రత్నం

**చాగరలాడు** :వధించు, చంపు, నాశనంచేయు

**చాగి** :త్యాగశీలుడు, వదాన్యుడు

**చాగిలింత** :జోహారు, జోత, సాష్టాంగ నమస్కారం

**చాగిల్లు** :సాష్టాంగ నమస్కారం చేయు

**చాగు** :సాష్టాంగ నమస్కృతి చేయు, నేలకు వాలు

**చాచి** :స్తనం, చన్ను

**చాచు** :చాగజేయు, ప్రయోగించు, ముందరికి పోనిచ్చు, చావు

**చాటగు** :మరుగగు

**చాటవ** :సామెత, పోలిక, సందర్భోచితంగా కవి అప్పుడప్పుడు చెప్పే పద్యం

**చాటించు** :ప్రకటన చేయు, వెల్లడి చేయు, దండోరా వేయు

**చాటు** :చాటడం, వెల్లడించడం

**చాటు** :మరగు, ప్రాపు

**చాటుకం** :సరససంభాషణం

**చాటుకారం** :బంగారు పూసలు కలిపి గుచ్చిన ఒంటిపేట ముత్యాల హారం
**చాటుకారుడు** :ప్రియమైన మాటలాడేవాడు
**చాటుచేయు** :గుప్తపరచు, మరుగుపరచు
**చాటుడు** :మోసగాడు, మొదట నమ్మించి పిదప ధనం అపహరించేవాడు,దొంగ
**చాటుదనం** :మరగు, రహస్యం
**చాటుపడు** :మరగుపడు, దాగు
**చాటుబల్ల** :సలుప
**చాటువ** :ప్రసిద్ధి, ఉదాహరణం, దృష్టాంతం
**చాటువు** :ప్రియమైనమాట, సందర్భోచితంగా కవి అప్పటికప్పుడు ఆశువుగా చెప్పేపద్యం
**చాటూకారుడు** :చాటువచనాలాడే వాడు, ప్రియవాక్యాలు పలికేవాడు
**చాడి** :చెప్పుడుమాట, కొండెం
**చాడికాడు** :కొండెకాడు, చాడీగొట్టు, పిశునుడు
**చాడీ**:కొండెం
**చాడీకత్తె** :కొండెం చెప్పే స్త్రీ
**చాడీకోరు** :చాడీలు చెప్పే వ్యక్తి
**చాడీగొట్టు** :చాడీలు చెప్పే స్వభావం గలవాడు
**చాతకం** :వానకోయిల, సారంగపక్షి
**చాతకానందం** :మేఘం, వానకారు, వర్షాకాలం
**చాతు** :ధరించు, సమర్పించు
**చాతుర్యం** :నేర్పు
**చాదర** :వస్త్ర విశేషం
**చాదు** :అరగదీయు, రాచు, బొట్టు పెట్టుకొనే ద్రవ్యం
**చాన** :స్త్రీ, పడుచుస్త్రీ, వయసుకత్తె
**చానపి** :పేడనీరు, కలాపి, కలయంపి
**చాప** :కిందపరచుకోవడానికి ఈత లేక తాటి ఆకులతో అల్లిన ఒక అల్లిక
**చాపకట్టు** :చాపవంటి పరుపు, నేలమట్టం, చదును
**చాపకూడు** :కులమత భేదాలు లేకుండ అందరికి ఒకే పంక్తిలో పెట్టే భోజనం
**చాపగద్ద** :కుందేళ్లను బట్టే ఒక జాతి డేగ
**చాపట్టు** :పల్చని పెద్ద అట్ట
**చాపబండి** :గూటిబండి, శకటం
**చాపరాయి** :చాపవలె చదునుగా ఉండే బండరాయి
**చాపలం** :అస్థిరత్వం, వణకు, ఆలోచించకుండా చేయటం, పొగరుబోతుతనం
**చాపల్యం** :కంపం, వడకు, నిలకడలేనిది
**చాపు** :కలనేసిన బట్టల జత, చాచడం
**చామ** :యౌవనవతి, భార్య, ఒకజాతి ధాన్యం
**చామన** :నలుపు, ఆకుపచ్చ, నల్లనిది
**చామనం** :నల్లనిది
**చామనచాయ** :నీలం, నలుపు, అంతనలుపు కాని రంగు
**చామరం** :చమరీ మృగపు వెంట్రుకలతో చేసింది, వింజామరం
**చామరపుష్పం** :మామిడి, మొగలి, పోక, రెల్లు
**చామరి** :తెల్లని విసనకర్ర, గుర్రం
**చాముండ** :సప్తమాతృకలలో ఒకతె
**చాయపట్టి** :శని, శనైశ్చరుడు, ఛాయాపుత్రుడు
**చాయమగడు** :సూర్యుడు, జముతండ్రి, జగముకన్ను

**చాయరి** :కాంతిగలవాడు

**చాయవారు** :పొడచూపు, లీలగాకనిపించు, సరిపడు

**చాయవెన్నెల** :పండు వెన్నెల

**చరకుడు** :ఒకవైద్యశాస్త్ర గ్రంథకర్త, వేగువాడు, చారుడు, భిక్షకుడు

**చారకుడు** :సేనానాయకుడు, వేగులవాడు, పశువులకాపరి

**చారచక్షువు** :రాజు

**చారటి** :మెట్టదామర, నేల ఉసిరిక

**చారణి** :గన్నేరు, మెట్టతామర

**చారణుడు** :బుట్టువాడు, నట్టువాడు, వేగులవాడు

**చారమీను** :ఒకజాతి చేప

**చారలమెకం** :పెద్దపులి

**చారిక** :గీత, రేఖ, బొట్టు, పులివన్నె

**చారిత్రం** :చరిత్ర, నడవడి, స్వభావం

**చారిత్రకగేయం** :గడచిన చరిత్రను వెల్లడించే పాట

**చారిమం** :అందం, ఒప్పిదం

**చారుడు** :వేగువాడు, దూత

**చారునేత్రం** :జింక, హరిణం

**చారులోచన** :అందమైన కన్నులు గలది

**చారువు** :బృహస్పతి, ఒప్పిదమైనది, మనోహరం

**చాలం** :కదలిక, కదల్చడం, ఇంటి పూరి కప్పు

**చాలకం** :అంకుశానికి లొంగని మొండి ఏనుగు

**చాలకాలం** :ఎక్కువకాలం

**చాలనం** :జల్లించడం, కదల్చడం

**చాలి** :చాలు(సామర్థ్యం) కలవాడు

**చలించు** :సరిపుచ్చు, ముగించు, నిలుపు

**చాలు** :సమృద్ధి, సమూహం, నాగటిచాలు

**చాలుబడి** :సమర్థత, శక్తి

**చాలుమానిసి** :ఉన్నతోద్యోగి, ముఖ్యుడు

**చాలుమాసి** :బానిస, సేవకుడు, పరాధీనుడు

**చాలువాడు** :సమర్థుడు, శక్తివంతుడు

**చాలువు** :రాశి, కుప్ప

**చాల్పడు** :వరుసకట్టు, ప్రోగుపడు, బారులు తీర్చు

**చాల్పు** :చాలు, పంక్తి, వరుస పరంపర

**చాళీ** :పోలిక, విధం,కొండెం, చాడీ

**చాళె** :గతి, లాఘవం, మల్లబంధవిశేషం

**చావడి** :నడవ, సభామందిరం, కొలువు కూటం, మండపం

**చావు** :మరణం, మృతి, దురవస్థ

**చాషం** :పాలపిట్ట

## చి

**చింక** :చిన్నకాలువ, బోదె

**చింకలిక్క** :ఎర్రమొగంవున్న కోతి

**చింకిలీకం** :ఎర్రమొగం వున్న కోతి

**చింగు** :కచ్చెవంటిమడత, పింజె, చుంగు

**చింగోటి** :ఆయుధ విశేషం

**చించ** :చింతచెట్టు, చింతకూర

**చించిలిక** :మందమారుతం

**చించు** :చినుగుజేయు

**చింత** :చింతచెట్టు, చింతపండు, దు:ఖం, తలపు

**చింతన** :గురువుగారి దగ్గర చదువుకొన్న పాఠాన్ని మననం చేయడం
**చింతపువ్వు** :చింతచెట్టుకు పూచే పూవు
**చింతాకు** :చింతచెట్టు ఆకు, స్త్రీ, భూషణ విశేషం, పిల్లల ఆట
**చింతాకుపతకం** :ఆభరణ విశేషం
**చింతామణి** :కోరిన కోరికలనిచ్చే దేవమణి, భగవంతుడు, ఒక బౌద్ధమతగ్రంథం
**చింతారత్నం** :చింతామణి
**చింతించు** :వగచు, దు:ఖించు, ఆలోచించు, తలపోయు
**చింతిల్లు** :విచారించు, దు:ఖించు
**చింద** :చీపరపిట్ట, పిన్నగద్ద
**చిందం** :శంఖం
**చిందర** :విజృంభణం, తూటు, ఖండం, కోపం
**చిందరగొను** :విజృంభించు, రెచ్చు, రేగు
**చిందరలాడు** :ఖండించు, నరకు, ముక్కలు చేయు
**చిందరవందర** :చెల్లా చెదరైనది
**చిందియ** :మల్లురు ధరించు టోపీ
**చింపాంజి** :కోతిజాతికి చెందిన ఒక జంతువు
**చింపు** :చించు, చినుగజేయు
**చికిలిసాన** :ఒరపిడిరాయి, సానరాయి
**చిక్కంటి** :తల చిక్కు దీసికొనే నిడుపు దువ్వెన
**చిక్కుడుపేను** :చిక్కుడు చెట్టుపై ఉండే ఒక రకమైన పురుగు
**చిక్కొట్టు** :చీచీ అను, చీకొట్టు
**చిగురింత** :తృణభేదం, వాడియైన ఆకులు గలిగి వడిగా పెరిగే గడ్డి
**చిచ్చరపిడుగు** :అగ్గిపిడుగు, మిక్కిలి బాధించేది
**చిటి** :చిన్న, సన్నం
**చిట్టచివర** :అన్నిటికి చివర
**చిట్టడవి** :తప్పు అడవి, చిన్న అడవి
**చిట్టాముదం** :చిన్న ఆముదపు విత్తుల చమురు
**చిట్టి** :సోలలో నాలుగోభాగం, చిన్న
**చిట్లించు** :పగిలేటట్లు చేయు, చెదరేటట్లు చేయు
**చిట్టితాళం** :చిటితాళం, కర్రచిడతలు, కంచు తాళం
**చిట్టియం** :ఇనుము కాచేటప్పుడు వచ్చే మురికి
**చిట్టుడుకునీళ్ళు** :బియ్యం ఉడకపెట్టగానే తీసిన ఎసటి నీళ్ళు
**చిట్టె** :నుదుట ఉంచుకొనే పట్టె, కావడి బద్ద, బరువులు మోసుకొనిపోయే కర్ర
**చిట్టెం** :ఇనుము కరిగించేడప్పుడు వచ్చే మురికి, తెట్టె
**చిట్టెలుక** :చిన్నజాతి ఎలుక
**చిట్లపొట్లకాయ** :బాలక్రీడావిశేషం
**చిట్లించు** :చిట్లజేయు
**చిట్లిపడు** :చెదరిపడు, చెదరు
**చిట్లు** :పగులు, బీటలువారు
**చిట్లుకట్టె** :శరుడు, మిక్కిలి కోపంగలవాడు, కుత్సితుడు
**చిడత** :చిటితాళం
**చిడిపి** :అల్పం, కఠినమైనది
**చిడిముడి** :తొందర, ఓర్వలేనితనం, కలత, క్షోభ

**చిడిముడిపడు** :తొట్రుపడు, కలతనొందు, కోపపడు

**చిడుం** :చిన్నకురుపు, గజ్జి

**చిడుగు** :అల్పం

**చిడుగుడు** :చెడుగుడు, బాలక్రీడావిశేషం

**చిడుగుడుపురుగులు** :బాలక్రీడా విశేషం

**చిత** :చితి, సొద, ప్రోగు

**చితం** :పోగుచేయబడినది, పొందబడినది, కూడబెట్టినది

**చితి** :శవాన్ని కాల్చడానికి పేర్చిన కట్టెలు, రాశి, పోగు

**చితిక** :రాశి, ప్రోగు, చితి, మొలతాడు

**చితుకు** :కురుపు, బద్దలగు

**చిత్తం** :మనస్సు, కోరిక, సమ్మతిని సూచించే మాట

**చిత్తగించు** :మనస్కరించు, తలచు, యోచించు, మనసుకు పట్టించు

**చిత్తజల్లు** :జడివాన, డబ్బాటు వాన

**చిత్తడి** :చెమ్మ, తేమ, బురద, కొద్దితడి, చిత్తకార్తె వాన

**చిత్తడివాన** :మిక్కిలి తడివాన

**చిత్తరు** :పటంలో రాసిన రూపం, బొమ్మ, ప్రతిమ, రూపు, చిత్రమైనది, అబ్బుర మైనది

**చిత్తరువు** :పటంలో రాసిన రూపం, ఆశ్చర్య కరమైనది

**చిత్తర్వు** :పటంలో రాసిన రూపం, చిత్రిత ప్రతిమ

**చిత్తి** :జ్ఞానం, స్వయంప్రకాశమైన చైతన్యం, ఆలోచన, ప్రజ్ఞ

**చిత్తు** :జ్ఞానం, ముసాయిదా, దిద్దని తొలిరాత, చితుకు

**చిత్యం** :సమాధి, గోరీ, సంస్కరించదగినది, పోగు చేయదగినది

**చిత్ర** :ఒక నక్షత్రం, మాయ, గుమ్మడితీగ, దంతి, బుడమ

**చిత్రం** :ఆశ్చర్యం, చిత్తరువు, బొట్టు

**చిత్రకం** :పులి, తిలకం, బొట్టు, ఆముదపు చెట్టు

**చిత్రకళలు** :చిత్రాలను వేసే కళలు, బొమ్మలు వేయడం

**చిత్రకారుడు** :బొమ్మలువేసేవాడు, చిత్ర కారుడు

**చిత్రకుడు** :శూరుడు, బోయవాడు, బొమ్మలు గీసేవాడు

**చిత్రకూటం** :ప్రయాగ క్షేత్ర సమీపంలోని ఒక పర్వతం

**చిత్రకృత్తు** :చిత్రకారుడు, గారడీవాడు

**చిత్రకోలం** :ఒకజాతిబల్లి

**చిత్రగంధం** :హరిదళం

**చిత్రపటం** :చిత్తరువు వున్న పటం

**చిత్రపేటిక** :ఒకవిధమైన పెట్టె

**చిత్రఫలకం** :బొమ్మగీసిన పలక

**చిత్రబింబం** :ఊసరవెల్లి, ముదిరిన తొండ

**చిత్రభానుడు** :చిత్రమైన కాంతిగలవాడు, అగ్ని, సూర్యుడు, భైరవుడు, జిల్లేడు

**చిత్రభానువు** :అగ్ని, సూర్యుడు, భైరవుడు

**చిత్రమృగం** :దుప్పి, పులి

**చిత్రరథుడు** :సూర్యుడు, ఇంద్రుడు, ఒకానొక గంధర్వుడు

**చిత్రతల** :మేక

**చిత్రలేఖ** :బొమ్మ, ఒకానొక అప్సరస, వృత్త విశేషం

**చిత్రలేఖిని** :చిత్రకారుని కుంచె, తూలిక

**చిత్రలోచన** :గోరువంక పిట్ట, శారిక

**చిత్రవాలం** :పాలపిట్ట

**చిత్రాంగం** :ఇంగిలీకం, ఎర్రని చిత్రమూలం, మంజిష్ట

**చిత్రాక్షి** :స్త్రీ, శారిక, గోరువంక

**చిత్రాన్నం** :పులగం, పులిహోర మొదలైన నానా వర్ణాలు గల అన్నం

**చిత్రాయనం** :ఉక్కు తీక్షణలోహం, అయస్సారం

**చిత్రించు** :బొమ్మగీయు, వర్ణించు, వాస్తవాన్ని కప్పిపుచ్చి మరో విధంగా చూపించు

**చిత్రోక్తి** :చమత్కారభాషణం, అశరీరవాణి

**చిదగొాద** :తారుమారు, వ్యత్యాసం, ఇంటిపోరు

**చిదియు** :నలుగు, ముక్కలగు

**చిదుము** :గిల్లు, తుంచు, వైచు, చిగురుటాకు, మొత్తం

**చిదురుప** :సూక్ష్మఖండం, చిన్నతునక, అత్యల్పమైన

చిదురులు :చిన్నముక్కలు

**చిన్ని** :పిన్ని, ఒకచెట్టు, మాగబెట్టిన మామిడి కాయ

**చినుకు** :కారు, కురియు, వర్షబిందువు

**చినుకుదారి** :మేఘం, మబ్బు

**చినుకుపూస** :ముత్యం

**చినుగు** :వస్త్రాదులు ముక్కలగు

**చిన్న** :అల్పం, కనిష్ఠం

**చిన్నం** :నాలుగు గురివింద గింజల ఎత్తు, ఒక బంగారు నాణెం, అల్పం

**చిన్నకత్తి** :అడ్డకత్తి

**చిన్నకాడ** :తక్కువ పొడుగు గల కాడ

**చిన్నచేట** :మొరిటె

**చిన్నతనం** :లేతవయసు, బాల్యం, అల్పత్వం, లాఘవం, అగౌరవం

**చిన్నది** :పిల్ల, బాలిక, చిన్న అయినది

**చిన్నబుచ్చు** :అవమానించు, తక్కువపరచు, చెరచు, విఫలం చేయు

**చిన్నబోవు** :అవమానపడు, కళావిహీనమగు, విఫలమగు, తక్కువ అగు

**చిన్నది** :చిన్నది, చక్కనిది

**చిన్నరికం** :చిన్నతనం, బాల్యం, లేతవయసు

**చిన్నవాడు** :బాలుడు, పిల్లవాడు

**చిన్నాన** :పినతండ్రి

**చిన్నాయన** :పినతండ్రి

**చిన్నారి** :అందమైనది, మనోజ్ఞం, ఇంపైనది

**చిన్నారిపొన్నారి** :అందమైనది, ముద్దొచ్చేది, అల్పమైనది, చిన్నదైనది

**చిన్ని** :పిన్ని, ఒక చెట్టు, చిన్నదైనది, చిట్టిదైనది, చక్కనిది, ముద్దుదైనది

**చిన్నిదం** :చిన్నపువ్వు, బంగారం

**చిన్నియ** :లాంచనం, గురుతు, విలాసం

**చిన్నివెన్నెల** :నమస్కారవిశేషం

**చిన్నె** :గుర్తు, విలాసచేష్ట

**చిన్నెలాడి** :వగలాడి, విలాసవతి, హొయలుకత్తె

**చిన్నెలాడు** :విలాసవంతుడు, సరసుడు

**చిప్ప** :పెంకు, టెంకాయచిప్ప, కప్పచిప్ప, మోకాలిచిప్ప

**చిప్పం** :పెద్దమూట,గుడ్డమూట
**చిప్పకసవు** :భూస్తృణం, ఒకరకంగడ్డి
**చిప్పకూకటి** :పిల్లజుట్టు
**చిప్పగడ్డి** :చిప్ప కసవు
**చిప్పగొడ్డలి** :చెట్లు నరికే గొడ్డలి
**చిప్పచిప్పగోళ్ళు** :బాల్య క్రీడావిశేషం
**చిప్పతిల్లు** :కారు, స్రవించు, కలుగు, పైకి చిమ్ము
**చిప్పముత్తెం** :చేతముత్తెం, నకిలీ ముత్యం
**చిప్పర** :చిప్పగడ్డి
**చిప్పిల్లు** :నీటిబొట్టు లోపలి నుండి పైకుబుకు
**చిబుకం** :గడ్డం
**చిబుకు** :చప్పరించు
**చిమి** :చిలుక
**చిమ్మచీకటి** :గాడాంధకారం
**చిమ్మట** :చిమట
**చిమ్మనగ్రోవి** :జలక్రీడలో నీళ్ళు చిమ్మే గొట్టం, పిచికారి
**చిమ్మనచీకటి** :కటిక చీకటి, చిమ్మచీకటి
**చిమ్మనబిళ్లలు** :పిల్లలు ఆడుకొనే ఒక ఆట
**చిమ్మిరి** :నువ్వులు బెల్లం కొట్టిచేసిన ముద్ద
**చిమ్మిలి** :నువ్వులు, బెల్లం కొట్టిచేసిన ముద్ద
**చియ్య** :కండ, మాంసం
**చిరం** :చాలాకాలం ఉండేది, బహుకాలం
**చిరంజీవి** :చాలాకాలం బతికేవాడు, మార్కండేయుడు, విష్ణుమూర్తి, కాకి, వేగిస
**చిరంటి** :ఐదువరాలు, జవరాలు
**చిరంతనం** :బహుదినాలది, పాతది
**చిరకాలం** :చాలాకాలం, దీర్ఘకాలం
**చిరచిరలాడు** :కోపపడు
**చిరత** :గూడతాటి చివర ఉండే అడ్డుపుల్ల, చిరతపుల్ల, చిర్ర
**చిరమర** :ఖేదం, వంత, దు:ఖం
**చిరాకు** :కోపం, విసుగు
**చిరాయువు** :దీర్ఘాయువు గలవాడు, చిరంజీవి, దేవత, దేవుడు
**చిరి** :చిలుక, నిప్పు, ఒక కూరాకు
**చిరు** :అల్పం, చిన్నదైనది, కొద్దిది, నీచమయినది, అల్పమయినది
**చిరుగాలి** :మందమారుతం, పిల్లగాలి
**చిరుగు** :చినుగు, కన్నాలు పడు, చీలిపోవు, కన్నం, రంధ్రం
**చిరుగుడు** :వ్యాధి విశేషం, తామర అనే చర్మరోగం, చిరిగినది
**చిరుత** :చిన్నపులి, చిన్న శిశువు
**చిరుతడు** :బాలుడు, బాలిక, చిరుతపులి, కఱ్ఱముక్క, కప్పతాళం
**చిరుతతనం** :చిన్నతనం, లేతవయసు
**చిరుతనగవు** :చిరునవ్వు, చిన్ననవ్వు, చిరుతనవ్వు
**చిరుతనవ్వు** :మందహాసం, చిరునవ్వు, చిన్ననవ్వు
**చిరుతపులి** :చిరుపులి, సివంగీ, మచ్చలుండే పులి
**చిరుతలుక్రమ్ము** :మిరుమిట్లుగొలుపు
**చిరుతిండి** :అల్పాహారం, నలితిండి, మాటి మాటికి అన్నంమినహా ఏదో ఒకటి తింటూ వుండటం
**చిరుతొడ** :పిక్క, జంఘ

**చిరునవ్వు** :స్మితం, చిన్ననవ్వు, మందహాసం
**చిరునాలుక** :కొండనాలుక, వ్యాధి విశేషం
**చిరువు** :చితికీలు
**చిర్నవ్వు** :చిరునవ్వు
**చి్రరు** :కోపం, కోపంలో చేసే ధ్వనికి అనుకరణం
**చి్రరుమను** :కోపించు, బుసకొట్టు, చిరాకు పడు
**చి్రరుబు్రరులు** :కోపవికారాలు, గొంతుకు శ్లేష్మం అడ్డుపడినప్పుడయ్యే ధ్వనికి అనుకరణం
**చిలకరించు** :నీళ్లు మొ. నవి కొద్దిగా చల్లు, చిమ్ము
**చిలమిలిక** :మెరుపు, మిణుగురు పురుగు, కంఠాభరణ విశేషం
**చిలమీలిక** :మెరుపు, మిణుగురు పురుగు, కంఠాభరణ విశేషం
**చిలాయి** :చాదు, పిల్లలకు బొట్టు పెట్టడానికి ఉపయోగించే నల్లని పదార్థం
**చిలికించు** :చల్లు, వ్యాపించేయు, చిలుక జేయు
**చిలిపి** :అల్పం, నికృష్టం,దుర్మార్గుడు, కొంటెదైన
**చిలుక** :ఆకుపచ్చని శరీరమూ ఎర్రని ముక్కూ వున్న ఒక పక్షి, తలుపుకువేసే ఒక రకం గడియ
**చిలుకకొయ్య** :వస్త్రాలు మొదలైనవి ఉంచడానికి గాను గోడకుకొట్టిన చిలుక వంటి ఆకారంగల కొయ్య
**చిలుకతాళి** :మీద రెండు పక్కల చిలుక రూప మేర్పరచిన పతకం
**చిలుకత్తు** :ఒకవిధమైన కవచం
**చిలుకరౌతు** :మన్మథుడు
**చిలకలకొలికి** :ముద్దుమాటలు మాట్లాడే స్త్రీ
**చిలుము** :లోహాదులలోని మురికి, విషం
**చిలుకు** :చిందు, ప్రసరించు, చల్లు, గొళ్ళెం, బాణాగ్రం, కొలికి, ములికి
**చిలుకుడుగుంజ** :పెరుగు మొదలైనవి మథించే గుంజ
**చిలుకుతాడు** :ఒకానొక చోరసాధనం, రెండు పగ్గాలకొనలు అతికించినతాడు
**చిలుకొత్తు** :కవచభేదం, రెండు పగ్గాల మొనలు ముడివేయకుండ ఒకటితో నొకటి అతికించినతాడు
**చిలుప** :కొంచెంగా చేరి నిలిచిన నీళ్లు, ఖండం, ముక్క
**చిలువ** :పెద్దపాము, పొట్టిబాతు, చిల్వ
**చిలువగట్టు** :తిరుమల, శేషాచలం
**చిలువటెంకి** :పాములపుట్ట
**చిలువతిండి** :గరుత్మంతుడు, నెమలి, గద్ద
**చిలువపట్టు** :పాములపుట్ట
**చిలువమేత** :గాలి, వాయువు
**చిలువరాయుడు** :శేషుడు, సర్పరాజు, వాసుకి
**చిలువరేడు** :సర్పరాజు, శేషుడు
**చిలువసొమ్ము** :సర్పభూషణుడు, శివుడు
**చిలువానం** :కూడబెట్టిన ధనం
**చిలువాయనం** :వ్రతంచివర ఇచ్చే ఉపాయనం, క్షుద్రమైనది
**చిల్కు** :ప్రసరించు, రాలు, వర్షించు, చల్లు
**చిల్ల** :చిల్లగింజ, కతకం, చీలిక, బాణం
**చిల్లం** :గంజాయి గొట్టం, తడిసినకన్ను

**చిల్లంగి** :జగడం, కొంటెతనం, భూత ప్రయోగం, బాణామతి

**చిల్లకట్టె** :కొంకికఱ్ఱ, పిల్లలాట

**చిల్లకోల** :మొనవంపు ఉన్నబాణం, ఒక ఆయుధం, కొరడా

**చిల్లజడ** :పాయలు తీసివేసిన జడ

**చిల్లర** :చెత్తపని, కొద్దిపాటి మిగులు, కొంచెం పాటి నాణేల మొత్తం

**చిల్లరకాడు** :సామాన్యుడు, చిల్లరవాడు, అప్రధానుడు

**చిల్లరడబ్బు** :కొంచెంపాటి నాణాలు

**చిల్లరవ్యాపారి** :చిన్నచిన్న వ్యాపారాలు చేసేవాడు

**చిల్లాడం** :చాకు, వంకరకత్తి

**చిల్లాణం** :చాకు, వంకరకత్తి

**చిల్లి** :తూటు, కన్నం, రంధ్రం, కనుబొమల మధ్యబాగం

**చిల్లిగవ్వ** :చాలాతక్కువ విలువగల నాణెం

**చిల్లులు** :తూట్లు

**చివర** :కొన, అగ్రం

**చివుకు** :మనస్సు బాధపడటాన్ని సూచించే అనుకరణం

**చివురు** :లేతాకు, చేవలేని ఒకచెట్టు, కడ, చివర

**చివ్వ** :కలహం సన్నంగా పొడుగ్గా ఉండేకొమ్మ, ఈటె, చువ్వ

**చివ్వని** :మొన, చెక్కబడినది

**చివ్వలాడి** :జగడాలమారి, కలహశీలురాలు

**చివ్వి** :చెక్కిన

**చివ్వు** :చెక్కు, గీకు, నరకు, రువ్వు

**చిహ్నం** :గురుడు, ముద్ర,టెక్కెం, పతాక, ముద్ర

## చీ

**చీకటి** :ఇరులు, అంధకారం, రాత్రి

**చీకటిగొను** :చీకటి కమ్ము

**చీకటితప్పు** :రంకు, వ్యభిచారం

**చీకటిపడు** :అంధకారమగు, రాత్రియగు, పొద్దుగూకు

**చీకటిరాత్రి** :వెలుగులేని రాత్రి

**చీకటివిరిచుక్క** :శుక్రుడు, తెల్లవారు జామున పొడిచే చుక్క, వేగుచుక్క

**చీకటీగ** :చిన్నదోమ, మశక

**చీకర** :అమ్ము, బాణం

**చీకాకు** :కలత, క్షోభ, చీకిపోయిన ఆకు, ఆయాసం, విసుగు

**చీకాకుపడు** :బలహీనమగు, శ్రమపడు, చెదరు, కలత చెందు

**చీకిలి** :చీపురుగట్ట, పొరక్కట్ట

**చీకిలిమాకిలి** :వంకరటింకర, కొక్కిర బిక్కిర

**చీకు** :చప్పరించు,చుంబించు, చీకటి, ఏమిచేయాలో తెలియకపోవడం, గుడ్డి

**చీకురాజు** :గుడ్డిరాజు

**చీకువా** :వస్త్రవిశేషం

**చీకువాయి** :ఒకజాతి గబ్బిలం, ఇలకోడి

**చీటం** :శృంగారచేష్ట, క్రీడ, ఆట

**చీటి** :ఉత్తరం, జాబు, పత్రిక, ఆజ్ఞాపత్రం

**చీదర** :రోత, అసహ్యం, అలుక, కోపం

**చీనం** :సీసం, ఇనుం, బంగారం, చీనాదేశం, చీనాదేశపు గుడ్డ, చీనాంబరం

**చీనజం** :ఉక్కు

**చీనాంబరం** :పట్టువస్త్రం, పట్టుచీర, చీనా దేశంలో నేసిన వస్త్రం
**చీపరపిట్ట** :ఒకజాతిపక్షి
**చీపి** :ఒకవిధమైన నేత్రరోగం, పశువులకు వచ్చేరోగం, దొమ్మ
**చీపు** :అరటిగెలలోని ఒక భాగం, దువ్వెన
**చీపురు** :పూచుకపుల్ల కట్ట, పొరక
**చీపురుకట్ట** :చెత్తాచెదారం ఊడ్చుడానికై పూచిక పుల్లలు మొ.వాటితో కట్టినకట్ట, పొరక్కట్ట
**చీబోతు** :మేకపోతు
**చీమ** :పీలకం, చిన్నశరీరం గల ఒక కీటకం
**చీమచిప్పర** :తృణవిశేషం
**చీమిడి** :ముక్కులోంచి కారే ద్రవం
**చీము** :చీము, పుండువల్ల ఏర్పడే ద్రవం, రసిక
**చీర** :కోన, వస్త్రం, స్త్రీలు ధరించే కోక
**చీరం** :గీత, రేఖ,పేలిక, నాలుగు పేటల హారం, నారబట్ట, చింపిరిగుడ్డ
**చీరకట్టు** :చీరను ధరించే రీతి
**చీరచిక్కు** :గర్భంవచ్చు, కడుపువచ్చు, నెలతప్పు, కోకతక్కువయగు
**చీరపోతు** :బట్టనంటుకొని వుండే తెల్లపేను
**చీరముడి** :కోకముడి
**చీరి** :లక్ష్యం, ఈలపురుగు, కొంచెం, లేశం
**చీరు** :చీల్చు, గోకు, ముక్కలుచేయు
**చీరుడు** :చీల్చుడం, పిలుపు, ఆహ్వానం, వదరడం
**చీల** :మేకు, బండి ఉరుసు, తుడిచీల
**చీలమండ** :కాలిమడమలకు ఇరుపక్కల ఉండే కీలు, గుల్ఫం
**చీలి**:పిల్లి, పిల్లిని పిలిచేటప్పుడు ఉచ్చరించే మాట
**చీలిగాడు** :పిల్లి
**చీలు** :పగులు, విడిపోవు, బద్దలగు, చెడు, నశించు
**చీల్చు** :నరుకు, ఖండించు, చీరు, ముక్కలు చేయు
**చీవరి** :సన్యాసి, బిచ్చగాడు, బౌద్ధభిక్షువు
**చీవాట్లు** :తిట్లు, నిందావాక్యాలు
**చీవుక** :ఒకజాతి గబ్బిలం, చీకురాయి, చీకురువాయి

## చు

**చుంగడు** :నిలువ ఉన్న చిల్లరనాణేలు, చిల్లర
**చుంచు** :చిన్నజుట్టు, సిగ, గుర్రం మొదలయిన వాని జూలు, చుంచెలుక, కంపెలుక
**చుంచుకుర్ర** :పసిబాలుడు, పసిబిడ్డ
**చుంచువు** :కంపెలుక, చుంచెలుక
**చుంచెలుక** :చుండెలుక, కంపెలుక
**చుంట** :బావి, కూపం, నూయి, నూయివద్ద కట్టిన నీటికుండ
**చుంటి** :కూపం, నిపానం, ఉపకూప జలాశయం
**చుండం** :చింత, తింత్రిణి
**చుండెలుక** :కంపెలుక
**చుంద్రాళ్ళు** :ఒకానొక బాలక్రీడ
**చుంబ** :ముద్దు, చుంబనం
**చుంబకం** :త్రాసుముల్లు, సూదంటురాయి, ముద్దు
**చుంబకుడు** :ముద్దుపెట్టుకొనేవాడు, మోసకాడు, పెక్కు గ్రంథాలను కొంచెం కొంచెం చదివినవాడు, తాకేవాడు

**చుంబనం** :ముద్దు
**చుంబించు** :ముద్దు పెట్టుకొను, తాకు
**చుక్క** :శుక్రుడు, నక్షత్రం
**చుక్కనుదుటిపిట్ట** :గరుడుడు, బొల్లిగద్ద, ఖగేశ్వరుడు
**చుక్కబట్టు** :చుక్కపడు
**చుక్కయెదురు** :ప్రతికూలం, ప్రాతికూల్యం
**చుక్కలచాలు** :పాపటబొట్టు
**చుక్కలత్రోవ** :ఆకాశం, ఉడుపథం
**చుక్కలరాజు** :తారాధిపతి, చంద్రుడు, నక్షత్రేశుడు, ఉడుపతి
**చుక్కలరేడు** :తారాధిపతి, చంద్రుడు
**చుక్కవాలు** :ఎదురుచుక్క, ప్రతికూలం
**చుక్కాని** :ఓడ నడపడానికి ఉపయోగించే పనిముట్టు, పడవను నడిపే సాధనం
**చుక్రిక** :పులిచింత
**చుచ్ఛా** :తోలు, చర్మం
**చుచ్చు** :మేకు, బాధను సూచించే ధ్వని
**చుచ్చువు** :మేక
**చుట్ట** :పొగచుట్ట, చుట్టం, మిత్రుడు, గుండ్రంగా చుట్టినది
**చుట్టం** :బంధువు, మిత్రుడు, విటుడు
**చుట్టబెట్టు** :చుట్టుకొను, పూర్తిచేయు, ప్రదక్షిణం చేయు, అక్రమంగా స్వాధీనం చేసుకొను
**చుట్టరికం** :బంధుత్వం, స్నేహం, అంటు
**చుట్టివచ్చు** :ఒకచోటు నుంచి బయలుదేరి మళ్ళీ అదే చోటుకు చేరుకొను
**చుట్టు** :చుట్టగాజుట్టు, ముట్టడించు, ఆవరించు, గిరగిర తిరుగు
**చుట్టుకుదురు** :కుండ మొదలైనవి సరిగా నిలవడానికి గడ్డి మొదలయిన వాటితో చేసిన చుట్ట
**చుట్టుకొను** :కమ్ము, ఆవరించు, అలముకొను, కింద ఉంచే చుట్ట, గిరగిరా తిరుగు
**చుట్టుకొల్లారం** :చతుశ్శాలం, నడుమ, బయటను నాలుగు పక్కల కట్టడం ఉన్న యిల్లు
**చుట్టుగట్టు** :మేరగట్టు, చక్రావళపర్వతం
**చుట్టుగుల్ల** :గుండ్రటి శంఖం గుల్ల
**చుట్టుగోడ** :ప్రాకారం
**చుట్టుడుగుల్ల** :శంఖజాతి గుండ్రని గుల్ల, ఒకజాతి జల జంతువు
**చుట్టుతిరుగు** :ప్రదక్షిణించు
**చుట్టుపర్వు** :అశ్వగతి విశేషాలు
**చుట్టుబట్టు** :సమీపప్రదేశం, పరిసర ప్రాంతం
**చుట్టుబల్లు** :జక్కవపిట్ట, చక్రవాకం
**చుట్టుముట్టు** :ముట్టడించు, ఒక్కసారిగ ఆవరించు, మూగు
**చుట్టువడు** :చుట్ట చుట్టలుగాబడు, పెనగొను, చిక్కువడు
**చుట్టువారు** :చుట్టుకొను, ముట్టడించు
**చుట్టువాలు** :చక్రాయుధం, సుదర్శనం
**చుట్టువేడెం** :అశ్వమండలగతి
**చుపం** :వేడి
**చుప్పనాక** :శూర్పణఖ, ఓర్వలేనితనం గల స్త్రీ
**చుప్పనాతి** :శూర్పణఖ, ఓర్వలేనితనం గల స్త్రీ

**చుప్పరం** :పొగరు, గర్వం, మదం

**చుబుకం** :గడ్డం, చిబుకం

**చుమ్మలుచుట్టు** :వేదనపడు, మిక్కిలి బాధపడు

**చుమ్మ** :బాధ

**చుయ్యంకి** :ఒకవిధమైన వాద్యం, సన్నాయి

**చుర** :కోపాన్నిగాని మంటనుగానీ సూచించే మాట

**చురకత్తి** :చిన్నకత్తి, చాకు, చురియ

**చురి** :బావిదగ్గర వున్న నీటిగుంట, కుడితి తొట్టి, చిన్నకత్తి, చురకత్తి, కత్తి

**చురిమ్రాను** :శుష్క వృక్షము, పాండుతరువు

**చురియ** :చిన్నకత్తి, చాకు

**చురుకు** :కరుకు, గుచ్చుకొన్నప్పుడూ కాలినప్పుడూ అయ్యే ధ్వనికి అనుకరణ, వేడిమి, గాయం

**చురుపుచ్చు** :కాల్చు, తగలబెట్టు

**చులకన** :తేలిక, అవమానం

**చులుకం** :పుడిసిలి, ముంత, దట్టపు బురద, మినపగింజ మునిగే నీళ్ళు

**చుల్ల** :మగగురి

**చుల్లరవెట్టు** :బాధపెట్టు, పీడించు, హింసించు

**చుల్లరం** :కోడెవయసులో వున్న పంది, బాధ, కఠినమైనది

**చుల్లి** :పొయ్యి, సొద, మూడు ముఖాలు గల భవంతి, మగగురి, శిశ్నం

**చువక** :చువ్వ, రివ్వ, ఉపశాఖ, రెమ్మ, బెత్తం

**చువ్వ** :చువక, మెత్తని సన్నని నిడుపైన రెమ్మ, ఊంచ

**చుళుకం** :పుడిసిలి, ముంత

## చూ

**చూకురు** :వంత, దు:ఖం, బాధ

**చూచాయ** :జాడ,తేలిక, అస్పష్టం

**చూచు** :కనుగొను, ఆలోచించు, తలచు, దర్శించు

**చూచుకం** :స్తనాగ్రం, అంచు, చన్నుమొన

**చూడ** :నెమలిజుట్టు, జుట్టు, చూరు, సిగ, బాలి, శిరస్సు

**చూడకం** :బావి, అవిసె

**చూడాకర్మం** :పుట్టు వెంట్రుకలు తీయడం

**చూడామణి** :అలంకారార్థం తలపై ధరించే ఒక రత్నం, గురిగింజ, శ్రేష్ఠం

**చూడాలం** :శిరము, తల, జుట్టు కలది

**చూడికి** :దృష్టి, చూపు, కన్ను, రీతి

**చూడికుడు** :ఒత్తయిన జుట్టు కలవాడు, చూడాలుడు

**చూడు** :కాల్చు, దహించు, పశుగర్భం

**చూడ్కి** :దృష్టి, చూపు, కన్ను, రీతి

**చూతం** :మామిడి, స్త్రీ పురుషుల మర్మావయవం, ముడ్డి

**చూతనం** :మామిడి, నుయ్యి

**చూపట్టు** :కనబడు, తోచు, ప్రత్యక్షమగు

**చూపరి** :సౌందర్యవంతుడు, అందకత్తె, సుందరి

**చూపరు** :చూచేవాడు, ద్రష్టలు

**చూపు** :కనబరచు, కనబడు, ప్రకటించు, దృష్టి, చూడటం, కన్ను

**చూపుడు** :చూపేది, చూడడానికి అందమైనది, మనోహరం

**చూపుడువ్రేలు** :బొటనవేలికి తరువాతి వేలు, తర్జని

**చూరకత్తి** :చురకత్తి, చిన్నకత్తి

**చూరాడు** :కొల్లగొట్టు, వ్యర్థంచేయు

**చూరి** :నూయి, ఒక విధమయిన చిన్నకత్తి, కత్తిమొన

**చూరు** :ఇంటికప్పు, అంచు, పొగచూరు, చూర్ణం

**చూర్ణం** :గంధపొడి, సున్నం, దుమ్ము,పొడి, తగులబెట్టబడింది

**చూర్ణి** :గవ్వ, గద్యభేదం, మహాభావ్యం, నూరు గవ్వలు

**చూల** :జుట్టు, చంద్రశాల

**చూలం** :వెంట్రుక,జుట్టు

**చూలాలు** :గర్భిణీస్త్రీ

**చూలి** :సంతు, సంతానం, వింటికొన, అప్పం, ఒక పిండివంట

**చూలిక** :పిల్లజుట్టు, ఏనుగు చెవి మొదలు, కోడిపుంజు నెత్తిపైజుట్టు

**చూలికం**:గోధుమపిండితో చేసిన వంటకం, నువ్వులు, కోడి

**చూలు** :గర్భం, కడుపు, పిండం, సంతాపం

**చూలుకొను** :గర్భంతాల్చు, కడుపుతో ఉండు

**చూళికాభరణం** :తలపై అలంకారంగా ధరించే నగ

## చె

**చెంక** :చెంప, చెక్కిలి, కపోలం

**చెంగగొట్టు** :ఓడించు, తొలగించు

**చెంగనలు** :పశువులు వేసే గంతులు లేదా దాట్లు, పరుగులు, ఒకవిధమైన నమస్కారం

**చెంగనాలు** :గంతులు, నమస్కృతి, పశువులు వేసే దాటులు, బాలక్రీడా విశేషం

**చెంగలి** :సమీప ప్రదేశం, దగ్గర, పక్కభాగం, ఒక రకం గడ్డి

**చెంగలించు** :అతిశయించు, ప్రకాశించు, విజృంభించు, ఉత్సాహపడు

**చెంగలువ** :ఎర్రకలువ, ఎర్రతామర

**చెంగల్వదొర** :చంద్రుడు, ఉత్పలమిత్రుడు

**చెంగావి** :మనోజ్ఞమైన ఎరుపు, కుంకుమ రంగుల బట్ట

**చెంగు** :గంతులువేయడం, ఎగరడం మొ.వాటి అనుకరణ శబ్దం

**చెంచు** :శబరుడు, కిరాతభేదం, గిరిజనులలో ఒక తెగ

**చెండాడు** :తీవ్రంగా విమర్శించు, చీల్చు, ఖండించు

**చెండు** :బంతి, పూబంతి, కందుకం

**చెండుబెండాడు** :ఖండించు, నరికి కుప్పలు వేయు, నరుకు

**చెండువెండాడు** :ఖండించు, నరుకు

**చెంత** :చేరువ, సమీపం, ప్రక్క, దగ్గర

**చెందమ్మి** :ఎర్ర తామర పువ్వు

**చెందామర** :అందమైన పద్మం, ఎర్రతామర

**చెందిరం** :సింధూరం, కుంకుమం

**చెందిరి** :కమ్మలు

**చెందిరిక** :కమ్మ పైదుద్దు, కుసుంభ పుష్పం

**చెందు** :కలుగు, సిద్ధించు, చేరు, సమీపించు

**చెందొగ** :ఎర్రకలువ

**చెందొవ** :ఎర్రకలువు

**చెంద్రం** :గంగసిందూరం

**చెంద్రిక** :కమ్మ పైదుద్దు, కుసుంభపుష్పం

**చెంద్రికపెట్టె** :కంసాలివారు పనిముట్లు పెట్టుకొనే చిన్నపెట్టె

**చెంద్రికవన్నె** :కుంకుమవన్నె, చెంగావి

**చెంప** :కపోలం, పార్శ్వం

**చెంపకాయ** :చెంపదెబ్బ, లెంపకాయ

**చెంపకొప్పు** :ప్రక్కకొరగించి వేసిన కొప్పు, ఓరకొప్పు

**చెంపదెబ్బ** :లెంపకాయ

**చెంపసరులు** :చెవుల నుంచి వెనక్కు జుట్టుకు తగిలించే గొలుసులు

**చెంబట్టు** :ఎర్రటిపట్టు

**చెంబడివాడు** :నావికుడు, ఓడవాడు, పల్లెవాడు

**చెంబుతల** :బట్టగట్టిన తల, బట్టతల

**చెకుముకిరాయి** :రాపిడివల్ల అగ్గి ముట్టించే రాయి

**చెక్కలుచేయు** :ఖండించు, నరకు, ముక్కలు చేయు

**చెక్కలువారు** :పగులగొట్టు, ముక్కలగు

**చెక్కిలి** :చెంప, గండస్థలం

**చెక్కు** :ఖండించు, సవరించు, దిద్దు, దోపు, దూర్చు

**చెక్కులొత్తు** :కలుగు, పుట్టు, మొలకెత్తు

**చెచ్చెర** :శీఘ్రంగా, సులభంగా

**చెట్ట** :ఆపద, విణ.దుష్టుడు

**చెట్టగొను** :చేయి పట్టుకొను, చేపట్టు, కైకొను,పెళ్ళాడు

**చెట్టపట్టు** :పెళ్ళి, పాణిగ్రహణం, క్రి. పెళ్ళాడు, ఆదరించు

**చెట్టవట్టు** :ఒకరి చేతులుఒకరు పట్టుకోవడం

**చెట్టు** :వృక్షం, మాను

**చెట్టుకట్టు** :మొదలు కట్టి చెట్టులాగ పెరుగు, వర్ధిల్లు

**చెట్టునట్టు** :వానరం

**చెట్టులాడు** :చెట్టపట్టా వేసుకొని విహరించు

**చెట్టువడు** :చెట్టువలె నిశ్చేష్టుడై ఉండు

**చెడగొట్టు** :పాడుచేయు

**చెడి** :పాటు, చేటు

**చెడిది** :అమంగళం, విపత్తు, అశుభం, ఆపద

**చెడిప** :రంకుటాలు, స్వేచ్ఛావిహారిణి

**చెడిపోవు** :చెడు, పాడగు,దివాలాతీయు

**చెడు** :ప్రతికూలమగు, వ్యర్థమగు, నశించు, పాడగు, తొలగు, వృథాఅగు

**చెడుగరం** :దుష్టత్వం, చెడ్డతనం

**చెడుగు** :అశుభకార్యం, అడ్డమాట, పొగరుబోతు

**చెడుపు** :చెడు

**చెడ్డ** :కీడు, దుష్టమైనది, కీడైనది

**చెడ్డి** :మోకాలి వరకు తొడుగుకొనే పొట్టిలాగు నిక్కరు

**చెత్త** :తృణం, పెంట, నిస్సారమయిన పదార్థం, కసువు, తుక్కు

**చెద** :తెల్లగాఉండే చీమలాంటి ఒకపురుగు

**చెదరజేయు** :చెదరగొట్టు

**చెదరించు** :చెడగొట్టు, అటూ ఇటూ ఎగరగొట్టు, చిందించు

**చెదరు** :నీళ్లబొట్టు మొదలయినవి ఎగిరిపడు, తప్పిపోవు, పాడగు, చలించు వి.కలత, చెదరడం

**చెదలు** :పుట్టలు పెట్టు, చీమల వంటి తెల్ల పురుగులు

**చెదారం** :తృణవేశం, చెత్త, పెంట, ఎరువు
**చెదురు** :పారిపోవు, తప్పించుకొనిపోవు
**చెనకు** :ఎదిరించు, తాకు
**ధాత** :బ్రహ్మ, ఒక సంవత్సరం పేరు, సృష్టించేవాడు, ఒకానొక ఆదిత్యుడు, తాగేవాడు,పోషించేవాడు

**ధాతుభృత్తు** :ధాతువుల్ని ధరించేది, ధాతువుల్ని పోషించేది, కొండ

**ధాతువల్లభం** :బంగారం మొ॥ధాతువులకు ప్రియమైనది, వెలిగారం

**ధాతువస్త్రం** :కాషాయ వస్త్రం

**ధాతువు** :ఆధారమైనది, పరమాత్మ, ఎముక, ధనం, రేతస్సు, స్వభావం, ఆకారం

**ధాతుశోధనం** :సీసం

**ధాతూపలం** :బలపం, పలక మీద రాసే సాధనం, గట్టి సుద్ద

**ధాతృసుతుడు** :బ్రహ్మపుత్రుడు, నారదుడు

**ధాత్రి** :భూమి, దాది, తల్లి, ఉసిరిక

**ధాత్రీధరం** :పర్వతం

**ధాత్రేయి** :దాది కూతురు, భూమి

**ధాన** :ఆధారం, స్థానం, వాసస్థానం

**ధానం** :ఉండటానికి ఆధారం, ధరించటం, పోషణం

**ధాని** :మొగ్గ, దనియం, యవాదులపిండి, కొత్త మొలక

**ధానుర్దండికుడు** :వింటిచే జీవించేవాడు

**ధానుష్కుడు** :విలుకాడు

**ధాన్యం** :పోషణకు అనుకూలమైనది, దనియాలు, నాలుగు నువ్వుగింజల కొలత

**ధాన్యరాశి** :వడ్లపోగు

**ధాన్యాకం** :దనియాలు

**ధాన్యామ్లం** :కలి, పులికడుగు

**ధామం** :ఇల్లు, స్థానం, చోటు, వెలుగు,ప్రభావం, అన్నం, ధనం, చిహ్నం

**ధామకేశి** :కిరణాలు జుట్టుగా గలవాడు, సూర్యుడు

**ధామనిధి** :పైనుండి పడే నీరు మొ.వాటి చాలు, కత్తి మొ.వాటి వాదర, పరంపర, జడివాన

**ధారం** :ధరించేది, వడగళ్ళు, అప్పు, ఒకరకం రాయి, లోతైనచోటు, వర్షపునీరు

**ధారణ** :ధరించటం, పోషించటం, జ్ఞాపకశక్తి, అప్పుపడటం, మర్యాద
**ధారణం** :ధరించేది, పోషించేది, ధరించే సాధనం
**ధారణి** :వరుస, నరం, నిలకడ, భూమి
**ధారపోయు** :దానంచేయు, ధారాపూర్వకంగా ఇచ్చు
**ధారయిత్రి** :ధరిత్రి, ధరించేది, భూమి
**ధారాంకురం** :తుంపర, వడగళ్ళు, ముందుగా పోయేసేన
**ధారాటం** :వర్షధారల కోసం తిరిగేది చాతకం, గుర్రం, వర్షధారలతో తిరిగేది, మేఘం, మదధారలతో తిరిగేది, మదపుటేనుగు
**ధారాధరం** :వర్షధారలను ధరించేది, మేఘం
**ధారాయంత్రం** :నీళ్ళు ధారలుగా పడటానికి గొట్టాలతో ఏర్పరచిన యంత్రం
**ధారాళం** :ధారగలది, అడ్డులేనిది
**ధారాసంపాతం** :జడివాన, ముసురు
**ధారిక** :ముహూర్తం, రెండు గడియల కాలం
**ధారిణి** :భూమి
**ధారుణి** :భూమి
**ధార్తరాష్ట్రం** :నల్లముక్కు తెల్లకాళ్ళు గలిగిన హంస
**ధార్తరాష్ట్రుడు** :ధృతరాష్ట్రుని కొడుకు, దుర్యోధనాదులు, ధార్తరాష్ట్రమనే సర్పం యొక్క సంతానం
**ధార్మికుడు** :ధర్మశాస్త్రవేత్త, ధర్మాచరణ గలవాడు, పుణ్యాత్ముడు, విలుకాడు
**ధావకుడు** :పరుగెత్తేవాడు, వేగంగా పోయే వాడు, చాకలి
**ధావళి** :వస్త్రవిశేషం
**ధావళ్యం** :ధవళత్వం, తెల్లదనం

## ధి

**ధిక్కరించు** :తిరస్కరించు
**ధిక్కారం** :తిరస్కారం, బెదిరింపు
**ధిషణ** :బుద్ధి, వాక్కు, స్తోత్రం, గౌరి, భూమి
**ధిషణాధిపుడు** :బృహస్పతి
**ధిషణుడు** :బుద్ధిగలవాడు, బృహస్పతి
**ధిష్ణ్యం** :గృహం, నక్షత్రం, శక్తి,బలం

## ధీ

**ధీంద్రియం** :జ్ఞానేంద్రియం
**ధీత** :కూతురు, మనస్సు, కన్య
**ధీతి** :పీల్చడం, తాగటం, అనాదరం, వేలు, ఆధారం, వ్యవస్థ
**ధీమకం** :ఇనుము
**ధీరత్వం** :ధైర్యం కలిగివుండటం
**ధీరలలితుడు** :ధీరుడూ కళాసక్తుడూ అయిన నాయకుడు, మృదుచిత్తమూ కళలమీద ఆసక్తి కలిగి భోగాలనుభవిస్తూ నిశ్చింతగా ఉండే నాయకుడు
**ధీరశాంతుడు** :ధీరుడూ శాంతుడూ అయిన నాయకుడు
**ధీరుడు** :ధైర్యం కలవాడు, చలించనివాడు, దృఢచిత్తంకలవాడు, నిర్వికారచిత్తుడు, పండితుడు, బలం కలవాడు, మూర్ఖుడు, సాహసికుడు
**ధీరోదాత్తుడు** :ధీరుడూ ఉదాత్తుడూ అయిన నాయకుడు
**ధీరోద్ధతుడు** :ధీరుడూ ఉద్ధతుడూ అయిన నాయకుడు

## ధు

**ధుందుమారం** : ఆరుద్ర పురుగు, పట్టు పురుగు, ఇంటిపొగ

**ధుత్తూరం** :ఉమ్మెత్త

**ధుని** :వాయువు వల్ల కదలేది

**ధుర** :భారం, బరువు

**ధురంధరం** :కాడిని మోసేది, ఎద్దు, బరువును మోసేది, గుర్రం, ధనవృక్షం

**ధురీణుడు** :బరువు మోసేవాడు, ముఖ్యుడు, శ్రేష్ఠుడు

## ధూ

**ధూంక్ష** :తెల్లకాకి

**ధూక** :రోగం, కామెర్లు

**ధూననం** :కదిలించేది, కదిలించడం, వాయువు

**ధూపం** :పొగవేసేది, సంతాపం కలిగించేది, ధూపం, పొగవేసే సుగంధ ద్రవ్యం

**ధూమం** :పొగ, ఆవిరి, తోకచుక్క, ఆగ్నేయ మూలలో ఉన్న ఇల్లు

**ధూమకేతనం** :అగ్ని

**ధూమకేతువు** :అగ్నిదేవుడు

**ధూమధ్వజుడు** :అగ్నిదేవుడు

**ధూమయోని** :ధూమం కారణంగా గలది, మేఘం, తుంగముస్తె

**ధూమవేది** :ఇనుము మొ.వాటిని బంగారంగా చేసే ఔషధం

**ధూమిక** :పొగమంచు

**ధూమ్రం** :నలుపు కలిసిన ఎరుపుగలది, వేడి అయినది, వేడి, పొగరంగు

**ధూమ్రపత్రిక** :పొగాకు

**ధూమ్రశూకం** :పొగ రంగు వెంట్రుకలు కలది, ఒంటె

**ధూర్జటి** :బరువైన జడలు గలవాడు, శివుడు

**ధూర్తుడు** :మోసగాడు, జూదరి, పీడించేవాడు, వంచకుడయిన నాయకుడు, శివుడు

**ధూలకం** :విషం

**ధూళి** :దుమ్ము, పరాగం

**ధూసరం** :బూడిద రంగు గలది, బూడిద రంగు, గాడిద, ఒంటె, పావురం

**ధూసరుడు** :గాండ్లవాడు, తెలికలవాడు

## ధృ

**ధృతరాష్ట్రం** :మంచిరాజు గల దేశం

**ధృతరాష్ట్రుడు** :దుర్యోధనాదుల తండ్రి, ఒకపాము పేరు, ఒకానొక గంధర్వుడు

**ధృతి** :ధరించడం, పట్టుకోవటం, ధైర్యం, స్థిరత, సంతోషం, సుఖం, ఒక ఛందస్సు

**ధృత్వం** :ధర్మం, ఆకాశం, సముద్రం, పర్వతం

**ధృత్వుడు** :బుద్ధిమంతుడు, ధరించేవాడు, విష్ణువు, బ్రాహ్మణుడు

**ధృష్టి** :కిరణం

**ధృష్టుడు** :దిట్ట, సమర్థుడు, నేర్పరి అహంకారి, సిగ్గులేనివాడు

**ధృష్ణువు** :దిట్ట, సిగ్గులేనివాడు, నిర్దయుడు, నేర్పరి

## ధే

**ధేనం** :సముద్రం

**ధేనుక** :లేగఆవు, కొత్తిమిరి, ఆడ ఏనుగు

**ధేనుకం** :ఈరు, రతివిశేషం

**ధేనువు** :దూడలను తాగించేది, లేగ ఆవు

## ధై

**ధైర్యం** :ధీరత్వం, గంభీరకత, నిర్వికారచిత్తం

**ధైర్యశాలి** :ధైర్యం కలవాడు

## ధో

**ధోఢం** :రెండు తలలపాము

**ధోతుడు** :వాయువు, సర్వసాక్షి

**ధోరణం** :ఏనుగు మొ॥ వాహనం, హంస

**ధోరణి** :పరంపర, పద్ధతి

## ధౌ

**ధౌతం** :కడగబడింది, తుడువబడినది, పరిశుద్ధం చేయబడినది, తెల్లగాచేయబడినది, ప్రక్షాళనం, శుద్ధిచేయటం, వెండి

**ధౌతశిలం** :స్ఫటికం

**ధౌరితకం** :అశ్వగతి భేదం

**ధౌరేయం** :ధురీణం, బరువుమోసేది, ఎద్దు, గుఱ్ఱం

**ధౌరేయుడు** :ధురీణుడు, బరువు మోసేవాడు, కార్యం వహించేవాడు, కార్యభారం వహించేవాడు, ముఖ్యుడు

**ధౌర్త్యం** :ధూర్తత్వం, వంచన

## ధ్మా

**ధ్మాకారుడు** :కొలిమిగొట్టం ఊదేవాడు, కమ్మరి

**ధ్మాతవ్యం** :ఊదదగింది, గాలితో ఉబ్బింప తగినది

**ధ్మానం** :చింతనం, అద్వితీయ వస్తువు

**ధ్మానించు** :ధ్మానంచేయు, చింతించు

## ధ్యే

**ధ్యేయం** : లక్ష్యం, ఆశయం

## ధ్రు

**ధ్రుట్టు** :ద్రోహి, ద్రోహం చేసేవాడు

**ధ్రువ** :ఒకరకం యజ్ఞపాత్ర, సాధ్వి, గీతవిశేషం, పాలు పితికేటప్పుడు సాధువుగా ఉండే ఆవు, గుఱ్ఱపుసుడి, భూమి

**ధ్రువం** :నిలకడ గలది, శాశ్వతమైనది, నిశ్చయింపబడినది, ధ్రువనక్షత్రం, మోడు శంకువు, బాతు, ముక్కుకొన, ఆకాశం, నిశ్చయం

**ధ్రువస్థితి** :నిలకడ

**ధ్రువుడు** :బ్రహ్మ, విష్ణువు, శివుడు ఉత్తాన పాదుని కొడుకు, అష్టవసువుల్లో ఒకడు

## ధ్వ

**ధ్వంసం** :నాశనం చేసేది, నాశం, కింద పడటం, జారటం

**ధ్వంసనం** :నాశనంచేసేది, నాశం, నాశం చేయటం, జారటం, కిందపడటం

**ధ్వజం** :జెండా, ధ్వజస్తంభం, గుర్తు, గర్వం, మంచంకోడు, మగగురి, తూర్పుదిక్కున ఉండే ఇల్లు, కల్లు అంగడి గుర్తు, తాడిచెట్టు, చెట్టు

**ధ్వజద్రుమం** :జెండా చెట్టు, తాడిచెట్టు

**ధ్వజి** :జెండా పట్టుకొని పోయేవాడు, గుర్తుగల వాడు, రథం, కొండపాము, నెమలి, బ్రాహ్మణుడు

**ధ్వజిని** :సేన, ఒకరకం సరిహద్దు

**ధ్వజుడు** :కల్లు అమ్మేవాడు, శ్రేష్ఠుడు

**ధ్వనం** :శబ్దం, తుమ్మెదల ఝుంకారధ్వని

**ధ్వని** :శబ్దం, చప్పుడు,వ్యంజనావృత్తి వల్ల తోచే అర్థం

**ధ్వస్తి** :ధ్వంసం, నాశనం

## ధ్వా

**ధ్వాంక్షుడు** :భిక్షకుడు, వడ్రంగి

**ధ్వాంతం** :చీకటి, అంధకారం

**ధ్వాంతమణి** :మిణుగురు పురుగు

**ధ్వానం** :ధ్వని, చప్పుడు

**ధ్వాంతారాతి** :సూర్యుడు, చంద్రుడు, అగ్ని, తెలుపు

## న

**నంకు** :పరిహాసం, నవ్వులాట

**నంగుడు** :జారుడు

**నంజ** :నంజుకొనే పదార్థం, మాగాణి భూమి

**నంజిలిపడు** :సంకోచపడు

**నంజు** :కూర మొ.వాటిని తిను వి. కూర, పచ్చడి మొ.వ్యంజనం, విషం, నీరు పట్టడం

**నంజుడు** :మాంసం, పచ్చడి లేక కూర

**నంజుడుదిండి** :మాంసాహారి, రాక్షసుడు

**నంజుడుమేపరి** :రాక్షసుడు

**నంటు** :స్నేహం, సంపర్కం, ఆసక్తి, బంధువు

**నండుడు** :నటుడు

**నంద్రకాయ** :ఎంద్రకాయ, పీత

**నంద** :మట్టిపాత్ర, సంపద, పాడ్యమి, షష్ఠి, ఏకాదశులలో ఒకటి, ఆడపడుచు, దుర్గాదేవి భేదం, ఆనందం

**నందం**:ఆనందం, తొమ్మిది, పదకొండు అంగుళాల వేణువు, కప్ప, కుబేరుని నవనిధుల్లో ఒకటి, ఒకానొక మృదంగం

**నందంతి** :కూతురు, సఖీజనం

**నందంతుడు** :సంతోషపెట్టేవాడు, కొడుకు, స్నేహితుడు, రాజు

**నందకం** :సంతోషపెట్టేది, సంతోషించేది, విష్ణువు యొక్క ఖడ్గం, ఖడ్గం, ఆనందం, కప్ప

**నందకి** :పిప్పలి, విష్ణువు

**నందనం** :ఆనందపెట్టేది, సంతోషించేది, ఇంద్రుని ఉద్యానవనం, ఉద్యానవనం, ఆనందించటం, ఆనందం, కప్ప, హవిస్సు కలిపే కత్తి, వంటి సాధనం

**నందనుడు** :సంతోషాన్ని కలిగించేవాడు, కొడుకు

**నందనబిళ్లలు** :వరిపిండితో చేసే ఒక పిండి వంట

**నందపాలుడు** :వరుణుడు

**నందావనం** :దేవుని పూలతోట

**నంది** :ఆనందింపజేసేది, ఆనందించేవాడు, కొడుకు , నాందీశ్లోకం చదివేవాడు, నందీశ్వరుడు, మద్రి, ఆనందం, మినుము, నందివృక్షం

**నందించు** :ఆనందించు, సంతోషించు

**నందికుడు** :శివుని పార్శ్వచరుడయిన సేవకుడు

**నందికేశ్వరుడు** :శివుని పార్శ్వచరుడయిన సేవకుడు

**నందిఘోషం** :ఆనందదాయకమైన ధ్వని గలది, అర్జునుని రథం

**నందిని** :కూతురు, ఆడపడుచు, కామ ధేనువు, రేణుక అనే సుగంధ ద్రవ్యం, గంగ, దుర్గ, కరక, ఏలకి, నివేశస్థలం
**నందివర్ధనం** :పక్షాంతం (అమావాస్య లేక పూర్ణిమ), స్వర్గం, ఒకపూలచెట్టు
**నందివర్ధనుడు** :సంతోషాన్ని వృద్ధిచేసేవాడు, శివుడు, మిత్రుడు, పుత్రుడు
**నందివృక్షం** :రావిచెట్టు ఆకారం కలిగి, పాలు కారే ఒకరకం చెట్టు, జుట్టుగు చెట్టు
**నందీశ్వరుడు** :శివుని పార్శ్వచరుడైన ఒక సేవకుడు
**నందుడు** :విష్ణువు, పరమేశ్వరుడు, కృష్ణుని పెంపుడు తండ్రి, పాటలీపుత్ర రాజులలో ఒకడు
**నంబి** :భగవంతుడు, విష్ణుపూజకుడు, భక్తుడు, శివార్చకుడు
**నకనక** :ఆకలితో ఉన్నపుడు కడుపులో కలిగే బాధకు అనుకరణం
**నకనకలుగుడుచు** :నలగు, అలయు
**నకరం** :వర్తకసంఘం
**నకలు** :ఒకదానిని చూసి రాసినది, అను కరణం
**నకిలీ** :అసలు కానిది
**నకిలీముత్యం** :కృత్రిమముత్యం
**నకీబు** :వేత్రధరుడు, చోపుదారుడు
**నకులం** :ముంగిస
**నకులి** :ముంగిస, కోడిపెట్ట,కుంకుమపువ్వు
**నక్క** :జంబుకం, చిన్నది
**నక్కచిక్కులమారి** :నక్కవలె చిక్కులు పెట్టే వాడు, దుష్టుడు, దుష్టురాలు
**నక్కజిత్తులు** : మోసాలు
**నక్కతోకపొన్న** :నేలపొన్న
**నక్కీ** :చేనేతలో ఉపయోగించే జరీ వంటి మెరుపు గల దారం
**నక్తం** :రాత్రి మాత్రం భోజనం చేసే ఒక వ్రతం
**నక్తంచరుడు** :రాక్షసుడు, దొంగ
**నక్తకం** :చిరిగిన గుడ్డ,తుండుగుడ్డ, నల్ల గుడ్డగూబ
**నక్రం** :భూమి మీద చరింపనిది, మొసలి, మకరరాశి, తేలుకొండిచెట్టు, ముక్కు ద్వారబంధంపై నుండే అడ్డకమ్మి
**నక్షత్రం** :నశింపనిది, అశ్వినీ మొ. నక్షత్రాలు, తార, ముత్యం, నక్షత్రమాల
**నక్షత్రదర్శుడు** :నక్షత్రాలు చూచేవాడు, నక్షత్ర ఫలాన్ని సూచించేవాడు
**నక్షత్రనేమి** :నక్షత్రాలకు నేమి వంటివాడు, చంద్రుడు
**నక్షత్రపాఠకుడు** :జ్యోతిషకుడు, జోస్యుడు
**నక్షత్రమార్గం** :ఆకాశంలో నక్షత్రాలు ఉండే మొత్తం ప్రదేశం
**నక్షత్రమార్గం** :ఆకాశం
**నక్షత్రమాల** :చుక్కలవరుస, అశ్వినీ మొదలైన ఇరవై యేడు నక్షత్రాల వరుస, ఇరవై యేడు పద్యాల సమూహం
**నక్షత్రేశుడు** :చంద్రుడు
**నఖం** :గోరు
**నఖక్షతం** :గోటినొక్కు
**నఖరం** :గోరు, ఆయుధవిశేషం
**నఖరాయుధం** :ఒక రకం ఆయుధం

**నఖరేఖ** :గోటిగీత, గోరుతో గీసిన గీత
**నఖవ్రణం** :నఖక్షతం, గోటినొక్కు
**నఖాంకం** :గోటి గుర్తు
**నఖానఖి** :ఒకరినొకరు, గోళ్ళతో రక్కుతూ చేసే యుద్ధం
**నఖోత్పాటని** :గోళ్ళు తీసే సాధనం,గోరుగల్లు
**నగ** :భూషణం, లోహపాత్ర, సిద్దెలజోడు, బంగారు వెండి మొ.వాటి పరిమితి
**నగం** :గమనంలేనిది, ఏడు అనే సంఖ్య, చెట్టు, కొండ
**నగచాపుడు** :శివుడు
**నగజ** :పార్వతి
**నగదు** :సొమ్ము, రొక్కం
**నగధరుడు** :విష్ణువు, గట్టు తాలుపు
**నగనందిని** :పార్వతి
**నగపతి** :పర్వతరాజు, హిమవంతుడు, ఓషధులకు రాజు, చంద్రుడు
**నగభిత్తు** :పర్వతాల్ని బద్దలు కొట్టేవాడు, ఇంద్రుడు పర్వతాన్ని పగలగొట్టే పనిముట్టు
**నగరం** :కొండలవలె పెద్దమేడలు కలది, పట్టణం,వర్తక సంఘం
**నగరకీర్తనం** :నగరసంకీర్తనం, నగరంలో తిరుగుతూ చేసే భగవన్నామ కీర్తనం
**నగరాలు** :పౌరులు, ఆంధ్రదేశంలోని ఒక కులంవారు
**నగరీబకం** :కాకి
**నగరు** :అంత:పురం, రాజభవనం, కొలువు కూటం, గుడి
**నగరౌకసుడు** :నగరవాసి, పౌరుడు
**నగళ్లు** :అంత:పురాలు
**నగవు** :నవ్వు, హాసం, నర్మవచనం, వింత, హాస్యాస్పదమైనది
**నగవులాడు** :నవ్వు
**నగవైరి** :ఇంద్రుడు
**నగాధార** :భూమి, పర్వతాలు మీద ఆధార పడినది
**నగాధిరాజం** :హిమాలయ పర్వతం
**నగార** :పెద్దఢంకా
**నగారా** :పెద్దఢంకా
**నగిషీ** :చెక్కడంపని చేయబడినది, చెక్కడం పని
**నగు** :నవ్వించు
**నగువు** :నవ్వు,హాసం
**నగ్నత్వం** :శరీరంపై బట్టలు లేకుండా ఉండటం, దిగంబరత్వం
**నగ్నిక** :దిగంబరస్త్రీ,సమర్తాడనిస్త్రీ
**నగ్నుడు** :వివస్త్రుడు
**నచకం** :రాత్రి మూడోజాములో వచ్చిన కల
**నచ్చిక** :నమ్మిక
**నచ్చు** :హితమగు, నమ్మకం కలుగు, లగ్నమగు, బాధించు
**నచ్చుకాడు** :బద్ధకస్తుడు
**నచ్చుగొట్టు** :బాధించే స్వభావం కలవాడు
**నజరానా** :కానుక
**నజరు** :కానుక, చూపు
**నజ్జు** :చిన్నముక్క, అల్పఖండం
**నటకుడు** :నటుడు, నర్తకుడు
**నటరాజు** :శివుడు
**నటవరుడు** :నటశ్రేష్ఠుడు, సూత్రధారుడు

**నటసూత్రం** :నాట్యశాస్త్రం
**నటి** :ఆటకత్తె, సూత్రధారుని భార్య, కాకిదొండ
**నటించు** :అభినయించు
**నటియించు** :అభినయించు
**నటుడు** :నాట్యంచేసేవాడు, నాటకాదుల్లో పాత్రధారి
**నట్టు** :పాచిక, సారె
**నట్టకనడుము** :అర్ధరాత్రం
**నట్టనడుము** :అర్ధరాత్రం
**నట్టు** :ఆలస్యం, అడ్డు, నివాసస్థానం, స్థానం, పొలం,దేశం, ఇంటిపట్టు, నర్తకుడు, గరికగడ్డి
**నట్టుకొట్టు** :ఆలస్యంచేయు, సందేహించు, అడ్డుకొను
**నట్టుకొను** :నెలకొను, నివసించు
**నట్టుపరుచు** :అడ్డుకొను, నిరోధించు
**నట్టువ** :నాట్యం నేర్పేవాడు, నాట్యోపాధ్యాయుడు
**నట్టువకాడు** :ఆటకాడు, నర్తకుడు
**నట్టువచావడి** :నాట్యశాల
**నట్టువపక్కి** :నాట్యం చేసే పక్షి, నెమలి
**నట్టువపిట్ట** :నాట్యం చేసే పక్షి, నెమలి
**నట్టువం** :నాట్యం
**నట్టువొజ్జ** :నాట్యోపాధ్యాయుడు, నృత్యం నేర్పేవాడు
**నట్టువాలు** :బాలక్రీడ
**నట్టువుడు** :నటుడు, నాట్యం చేసేవాడు
**నట్టె** :బిక్షాపాత్ర
**నడ** :నడక, గమనం
**నడం** :కిక్కసగడ్డి
**నడక** :నడత, గమనం, ప్రవర్తనం, జీవనోపాయం
**నడగడు** :ఒకజాతి గుర్రం,గుర్రం
**నడచు** :చరించు, పోవు, ప్రవర్తించు, జరుగు, చెల్లు, కడచు ఉండు, కవియు
**నడజోదు** :పదాతి, కాలిబంటు
**నడత** :నడవడి, ప్రవర్తనం
**నడతించు** :వచ్చు, పోవు
**నడపీనుగు** :నడిచే శవం
**నడపు** :గమనింపజేయు, ప్రవర్తింపజేయు, జరుపు, ఆచరించు పోషించు, సమకూర్చు, పొందు, ఇచ్చు, గమనం, నడక
**నడబావి** :దిగుడుబావి, నడచివెళ్ళడానికి మెట్లు ఏర్పరచిన బావి
**నడయాడు** :నడచు, సంచరించు
**నడవ** :నడువ, తలవాకిలికి నడిమి వాకిటికి మధ్యచోటు
**నడవిడి** :నడక, ప్రవర్తనం, న్యాయం, జీవిక
**నడిగండి** :యోని, అడుగురి
**నడితల** :తలమధ్యభాగం
**నడిప్రొద్దు** :మధ్యాహ్నం
**నడిమిలోకం** :భూలోకం
**నడిమివ్రేలు** :మధ్యవేలు
**నడిరాతిరి** :అర్ధరాత్రి
**నడిరేయి** :అర్ధరాత్రి
**నడివ్రేలు** :మధ్యవేలు
**నడుకు** :వణకు, ఒదుగు, వినమ్రమగు, జంకు, ఆపదపొందు, ఇక్కట్లుపడు
**నడుగడ్డ** :ద్వీపం, నలుదిక్కుల నీరుగల భూభాగం

**నడుగు** :జంకు
**నడుగుంట** :తలనడిమి పల్లం, బ్రహ్మరంధ్రం
**నడుజాము** : అర్థరాత్రి
**నడుదింపు** :ఒకరకం మాంసం
**నడునెత్తి** :తల మధ్యభాగం
**నడుమంతరం** :మధ్యకాలంలో కలిగినది, నడుము
**నడుమంత్రం** :నడుము, మధ్యకాలం, మధ్య కాలంలో కలిగినది
**నడుము** :మధ్యం, కౌను, మధ్యభాగం, మధ్యప్రదేశం, మధ్యనున్నవాడు
**నడుముకట్టు** :సిద్ధపడు, సంభోగాన్ని విడుచు
**నడుముకొను** :సన్నద్ధమగు, సిద్ధపడు
**నడురాతిరి** :రాత్రియొక్క నడిమి భాగం, అర్ధరాత్రం
**నడురేయి** :అర్ధరాత్రి
**నడువ** :తలవాకిలికి నడిమి వాకిలికి మధ్యభాగం
**నడ్మ**:కౌను, మధ్యభాగం, మధ్యనున్నవాడు
**నత్తగుల్ల** :మాంసంలేని నత్తశరీరం యొక్క పైభాగం
**నత్తు** :తడబడుతూ మాట్లాడు, ముక్కుపోగు, ముక్కుకు పెట్టుకొనే నగ
**నదం** :శబ్దంచేసేది, తూర్పు నుండి పడమరకు పారే ప్రవాహం, నీటిమడుగు, సముద్రం, ధ్వని
**నదపతి** :సముద్రుడు
**నదరు** :చూపు, కానుక
**నది** :నది, ఎనిమిది మైళ్ళు (సుమారు 12 కి.మీ.) మించిపారే ఏరు
**నదీకాంతుడు** :సముద్రుడు
**నదీజుడు** :భీష్ముడు, గాంగేయుడు
**నదీశుడు** :సముద్రుడు
**నదీష్ణుడు** :నదీస్నానంలో కుశలుడు, మునగటం, ఈదటంలో నేర్పరి
**నదీసర్జం** :ఏరుమద్ది, ఒకరకం చెట్టు
**నద్ధి** :గుర్రానికి కట్టే తోలు
**నన** :పువ్వు, మొగ్గ
**ననకారు** :పూలు పూసేకాలం, వసంతకాలం
**ననసీరు** :మధువు, పూతేనె
**ననదండ** :పుష్పమాల, పూలదండ
**ననబోడి** :పువ్వువలె మనోహరమైన స్త్రీ
**ననయు** :పూచు, చిగురించు
**ననలెత్తు** :మొలకలెత్తు
**ననవిలుకాడు** :మన్మథుడు
**ననుచు** :పూచు, చిగుర్చు, మొగ్గతొడుగు, ఇష్టపడు అతిశయించు, ఇంపగు, కలుగు
**ననుపు** :వికసింపజేయు
**ననుపుకాడు** :విటుడు, వలపుకాడు
**ననుబ్రాయి** :ఉడికీ ఉడకని బియ్యం, సరిగా ఉడకని బియ్యం
**ననువు** :అందం, ఇంపు, నర్మవచనం
**నన్నూరు** :నాలుగు వందలు
**నన్బ్రాయి** :సరిగా ఉడకని బియ్యం
**నపుంసకుడు** :షండుడు, పురుషుడు స్త్రీ కానివాడు
**నప్త** :పితృదేవతలు అధోగతిని పొందకుండ చేసేవాడు, మనవడు, మునిమనవడు
**నప్త్రి** :మనవరాలు
**నప్పు** :బాలుడు

**నభం** :కాంతిలేనిది, నక్షత్రాలు లేనిది, హింసించేది, ఆకాశం, మేఘం

**నభ:కేతనుడు** :ఆకాశానికి జెండా వంటి వాడు, సూర్యుడు

**నభ:క్రాంతి** :సింహం

**నభ:పాంథుడు** :ఆకాశంలో ప్రయాణం చేసేవాడు, సూర్యుడు

**నభ:ప్రాణం** :వాయువు, గాలి

**నభశ్చక్షువు** :ఆకాశానికి కన్నువంటివాడు, సూర్యుడు

**నభశ్చమసం** :ఆకాశంలోని దేవతా పానపాత్రం, చంద్రుడు, ఒకవిధమైన భక్ష్యం, ఇంద్రజాలం

**నభసంగమం** :ఆకాశంలో సంచరించేది, పిట్ట

**నభసం** :ఆకాశం, సముద్రం

**నభస్యం** :మేఘాలకు అనుకూలమైనది, భాద్రపద మాసం

**నభస్సదం** :ఆకాశంలో తిరిగేది, పక్షి, నక్షత్రం

**నభస్సు** :ఆకాశం, సముద్రం

**నభాకం** :కాంతిలేనిది, చీకటి, రాహుగ్రహం, కాకి

**నభోగజం** :మేఘం

**నభోజాతం** :మేఘం

**నభోదుహం** :ఆకాశం నుండి నీటిని ఇచ్చేది, మేఘం

**నభోనది** :ఆకాశగంగ, మందాకిని

**నభోమండలదీపం** :ఆకాశానికి దీపం వంటి వాడు, సూర్యుడు

**నభోమణి** :ఆకాశానికి మణివంటివాడు, సూర్యుడు

**నభోరజస్సు** :చీకటి

**నభోరేణువు** :దట్టమైన మంచు

**నభ్రాట్టు** :నల్లని మేఘం, కారుమబ్బు

**నమతుడు** :నటుడు, ప్రభువు, సూర్యుడు

**నములు** :తినే పదార్థాన్ని దంతాలతో పలుమార్లు ముక్కలుచేయు, తిను, అనుభవించు

**నమసం** :బెత్తం, నమస్కారం

**నయనారు** :శివుడు

**నయించు** :నడుపు, పొందించు

**నర** :ముసలితనం వల్ల వెంట్రుకలు తెల్ల బడటం, తెల్లబడిన వెంట్రుక

**నరం** :నాడి, గుర్రం

**నరకం** :పాపఫలం అనుభవించే లోకం

**నరకాంతకుడు** :నరకుని అంతం చేసినవాడు, కృష్ణుడు

**నరకాసురుడు** :నరకుడనే పేరుగల రాక్షసుడు

**నరకు** :ఖండించు, సంహరించు, కత్తిదెబ్బ, శస్త్రవిద్యావిశేషం

**నరకుడు** :నరకాసురుడు, ఒక రాక్షసుడు

**నరకేసరి** :నరసింహుడు, విష్ణువు యొక్క నాలుగో అవతారం

**నరగజం** :వాద్య విశేషం, నరగ

**నరద** :పగలు, బీట

**నరద్విషుడు** :రాక్షసుడు

**నరపాలుడు** :రాజు

**నరభోజనుడు** :మనుష్య భక్షకుడు, రాక్షసుడు

**నరయు** :ముసలితనంచేత వెంట్రుకలు తెలుపగు

**నరవ** :కొండతోవ
**నరవాహనుడు** :నరుడు వాహనంగా గలవాడు, కుబేరుడు
**నరవిష్వనుడు** :మనుష్య భక్షకుడు, రాక్షసుడు
**నరసింగం** :మల్లయుద్ధ విశేషం, నరసింహ అవతారం
**నరాజి** :కత్తి, ఖడ్గం
**నరాధిపుడు** :రాజు
**నరాశంస** :యజ్ఞం, అగ్ని
**నరాశుడు** :మనుషుల్నితినేవాడు, రాక్షసుడు
**నరి** :నరుని భార్య, స్త్రీ
**నరుకు** :ఖండించు, చంపు
**నరుకుబియ్యం** :ఉడికిఉడకని బియ్యం
**నరుజు** :చిన్నది, అణుమాత్రం
**నరుము** :పీడించు, బాధించు, పొడిచేయు
**నరుడు** :మనుష్యుడు, మగవాడు, అర్జునుడు, ఒకరుషి, బ్రహ్మ
**నరేంద్రుడు** :నరశ్రేష్ఠుడు, రాజు, పాముల వాడు, భూతవైద్యుడు
**నర్కుటకం** :ముక్కు
**నర్తకి** :ఆటకత్తె, ఆడ ఏనుగు, ఆడునెమలి
**నర్తకుడు** :నాట్యమాడేవాడు, నటుడు, శివుడు, రాజు
**నర్తనప్రియం** :నాట్యం ఇష్టమైనది, నెమలి
**నర్తనశాల** :నాట్యం చేసే శాల
**నర్తనుడు** :నర్తకుడు
**నర్తయిత** :నర్తింపజేసేవాడు, నాట్యం నేర్పే వాడు
**నర్తించు** :నాట్యంచేయు, ఎగురు
**నర్తిల్లు** :నాట్యంచేయు, ఎగురు
**నర్దనం** :ధ్వనిచేసేది, అరవటం, కూత
**నర్మం** :వినోదం, పరిహాసం
**నర్మఠుడు** :పరిహాసకుడు, కాముకుడు
**నర్మర** :గుహ, కొలిమితిత్తి, సరళ, ముట్లుడిగిన ఆడది
**నలక** :రేణువు, ముక్క
**నలకీలం** :మోకాలు
**నలకువ** :ఆపద, బాధ, కష్టం
**నలకూబరుడు** :కుబేరుని పుత్రుడు
**నలగగొట్టు** :నలిగేటట్లుచేయు, బాధపెట్టు
**నలగజేయు** :నలగగొట్టు
**నలగు** :నలిఅగు, ముక్కలగు, పీడపొందు, ముడతలుపడు, బాధపడు
**నలగుడుపెట్టు** :శ్రమపెట్టు, బాధపెట్టు
**నలత** :చాలాకాలంగా ఉన్నరోగం,అల్పరోగం
**నలదం** :వట్టివేరు, మకరందం, జటామాంసి
**నలభీమపాకం** :ప్రశస్తమైన వంట
**నలపు** :నలగించు, బాధించు
**నలము** :కిక్కసగడ్డి, తామరపువ్వు
**నలి** :బాధ, పొడి, ఎండుగడ్డి, చిరుతిండి, అందం
**నలిసిపోవు** :చనిపోవు
**నలుకంబాలాట** :నాలుగుస్తంభాలతో ఆడేఆట
**నలుగుపిండి** :శరీరానికి రాసి నలుచుకొనే పిండి
**నలుపు** :నల్లని రంగు, నల్లదనం, మర్దించు
**నలుపెక్కు** :నల్లబడు
**నలుమోమయ్య** :బ్రహ్మ, చతుర్ముఖుడు
**నలువ** :నాలుగుముఖాలు కలవాడు, బ్రహ్మ
**నలువచూలి** :నలువపుత్రుడు, నారదుడు

**నలువతమ్ముడు** :బ్రహ్మతమ్ముడు, మన్మథుడు
**నలువది** :నాలుగుపదులు కలవాడు
**నలువపట్టి** :నారదుడు
**నలువమరు** :నలుపొందు
**నలువరాణి** :సరస్వతి
**నలువు** :మర్దించు
**నలువైపు** :నాలుగు పక్కలు
**నలుసాల** :చతుశ్శాల, నాలుగిళ్ళ భవనం
**నలుసు** :ఎండుగడ్డి
**నల్ల** :నలుపు, కళంకం, తప్పు, బొగ్గు, కుళాయి, నల్లనిది
**నల్లకలువ** :నీలోత్పలం
**నల్లచ్చిగాడు** :పక్షి విశేషం, భరద్వాజం
**నల్లతేలు** :నల్లనితేలు
**నల్లతొగ** :నీలోత్పలం
**నల్లదట్టినబిల్ల** :దొంగవాని పనిముట్టు
**నల్లదాసరిగాడు** :నల్ల తాబేలు
**నల్లదేవర** :విష్ణువు, కరివేల్పు
**నల్లద్రావరి** :రక్తంతాగేవాడు, రాక్షసుడు
**నల్లద్రావుడు** :రక్తంతాగేవాడు, రాక్షసుడు
**నల్లనాగు** :కృష్ణసర్పం, నల్లత్రాచు
**నల్లపాము** :నల్లతాచు
**నల్లబారు** :నల్లబడు
**నల్లమందు** :మత్తు కలిగించే మందు
**నల్లమద్ది** :నల్లగా ఉండే మద్దిచెట్టు
**నల్లరేగడి** :నల్లని బంకమన్ను
**నల్లరాయి** :నాపరాయి, నల్లనిరాయి
**నల్లవేల్పు** :కృష్ణుడు
**నల్లి** :మత్కుణం, మంచానికి ఉండి రక్తం తాగే పురుగు
**నల్లిల్లు** :హోమధూమంచే పవిత్రమైన ఇళ్ళు గలది, అగ్రహారం
**నల్లుమెత్త** :నల్లని ఉమ్మెత్త
**నల్లేరు** :వజ్రవల్లి, ఒకరకం ఔషధపుమొక్క
**నళినలోచన** :పద్మాలవంటి కన్నులు గల స్త్రీ
**నళినాక్షి** :నళినలోచన, పద్మాలువంటి కళ్ళు గలది
**నవ** :పత్తిచెట్టు, తొమ్మిది
**నవకం** :తొమ్మిదింటి సమూహం
**నవకారిక** :కొత్త పెళ్ళికూతురు, కొత్తపని
**నవగోజు** :గొప్ప గుడారం
**నవత** :కొత్తదనం, తొంబయ్యోది
**నవతి** :తొంబైలో ఉండే సంఖ్య
**నవదీధితి** :కొత్త కాంతి గలవాడు, తొమ్మిది కిరణాలు గలవాడు, కొత్తకాంతి, కొత్త కిరణం
**నవద్వారం** :తొమ్మిది ద్వారాలు కలది, దేహం
**నవనీతకం** :నెయ్యి, వెన్న
**నవప్రసూత** :కొత్తగా ప్రసవించిన స్త్రీ
**నవమం** :తొమ్మిదవది
**నవమల్లిక** :విరజాజి
**నవమాలిక** :నవమల్లిక, విరజాజి
**నవయించు** :కష్టపెట్టు, బాధపెట్టు
**నవయు** :రోగాదులచే చిక్కిపోవు, క్షీణించు, కష్టపడు
**నవరసు** :ఒకవిధమైన బంగారు నాణెం, కాసు
**నవల** :స్త్రీ, వచనకావ్యవిశేషం
**నవలా** :స్త్రీ, వచన కావ్యవిశేషం
**నవాబు** :ప్రభువు

**నవారు** :మంచానికి నేసే పట్టెడ
**నవీనం** :కొత్తది
**నవీనకాలం** :ఆధునికకాలం
**నవుబత్తు** :చర్మవాద్య విశేషం
**నవ్వురు** :మృదువైనది, మెత్తనిది
**నవోఢ** :నూతన వివాహిత, కొత్తగా పెళ్ళయిన స్త్రీ
**నవోద్భిదం** :కొత్త మొలక
**నవ్వ** :బాలకుడు
**నవ్వు** :అపహసించు, పోలు, ఆనందించు, నవ్వు, పరిహాసం
**నవ్వుటాల** :నవ్వులాట, పరిహాసం, అలవోక
**నవ్వుపరచు** :నవ్వుబాటు కలుగజేయు
**నవ్వులపాలుచేయు** :పరిహాసపాత్రం చేయు
**నశించు** :నాశమొందు
**నశింపజేయు** :నాశనంపొందించు
**నష్టం** :నశించినది, మరుగుపడినది, చెడినది, నాశం, లోపించడం, చెడటం
**నష్టి** :నాశం, కనబడకపోవటం, చెడటం
**నస** :దురద, కండూతి, కామం, ఉపద్రవం
**నసగూటితనం** :కామోద్రేకం
**నసగూడు** :కామోద్రేకం
**నసగొట్టు** :కామోద్రేకం గలవాడు,విటుడు
**నసిమిరి** :దురద, కండూతి
**నసుకు** :అసత్యం, అస్పష్టంగా మాట్లాడు
**నసువు** :మొలక
**నస్తితం** :ముకుతాళ్ళు వేయటానికి ముక్కు కుట్టిన ఎద్దు
**నసీబు** :అదృష్ట, నుదుటిరాత
**నస్య** :ముక్కు, పశువుల ముకుతాడు
**నస్తోతం** :కుట్టబడిన ముక్కుగల ఎద్దు, ముక్కు తాళ్ళు పోసిన ఎద్దు
**నస్యోతం** :కుట్టబడిన ముక్కు గల ఎద్దు, ముకుతాళ్ళు పోసిన ఎద్దు
**నహుషుడు** :యయాతితండ్రి

## నా

**నాంచారి** :స్త్రీ, దేవత
**నాంచారు** :స్త్రీ, దేవత
**నాంత్రం** :స్తోత్రం
**నాంది** :ఆనందం, సమృద్ధి, నాటకంలో మొదటచేసే దేవతాస్తుతి, దేవతలు బ్రాహ్మణులు మొ॥ వారు చేసే ఆశీర్వాదం
**నాకం** :దు:ఖం లేనిది, స్వర్గం
**నాకధుని** :ఆకాశగంగ, మందాకిని
**నాకనది** :ఆకాశనది, మందాకిని
**నాకవనిత** :దేవతాస్త్రీ, అప్సరస
**నాకసదుడు** :స్వర్గవాసి, వేలుపు
**నాకస్వామి** :ఇంద్రుడు
**నాకి** :దేవత, స్వర్గం నివాసంగా గలవాడు
**నాకు** :నాలుకతో రాచి లోగొను, తాకు
**నాకుడు** :సూర్యుడు, కొడుకు
**నాకువు** :వల్మీకం, పుట్ట
**నాకౌకసుడు** :స్వర్గవాసి, వేలుపు
**నాగ** :పూజ్యమైనది, పెద్దది
**నాగం** :పాము,ఏనుగు
**నాగకన్య** :నాగజాతి కన్య, సర్పజాతి స్త్రీ
**నాగగర్భం** :సిందూరం, సీసం గర్భంలో కలది
**నాగచతుర్థి** :నాగులచవితి, కార్తీకశుక్లపక్ష చతుర్థి

**నాగజం** :సీసం నుండి పుట్టేది, సిందూరం, తగరం

**నాగటికర్ర** :నాగలిదండం

**నాగటిజోదు** :బలరాముడు

**నాగనక్షత్రం** :సర్పదేవతా నక్షత్రం, ఆశ్లేషా నక్షత్రం

**నాగపడగలదండ** :స్త్రీలు ధరించే ఒకనగ

**నాగపురం** :హస్తినాపురం, పాతాళం, భారతదేశంలోని ఒకపట్టణం

**నాగపెంజర** :ఒక జాతి పాము

**నాగబెత్తం** :నాగపడిగ కోల, పొన్నువేసి మంత్ర పూతమైన చిన్నపేము

**నాగమండలికుడు** :పాములవాడు

**నాగమసాని** :నాగబలి తంతునడిపే ముత్తైదువ, నాపసాని

**నాగరకం** :నగర సంబంధమైనది

**నాగరం** :నగరంలో పుట్టింది, నగరంలో ఉన్నది, నగరసంబంధమైనది

**నాగరాజు** :సర్పరాజు

**నాగరికుడు** :నగర రక్షణలో నియమింప బడినవాడు

**నాగరుడు** :నగరవాసి, మగని సోదరుడు

**నాగలి** :హలం, పొలం దున్నేసాధనం

**నాగలోకం** :పాతాళం

**నాగవల్లి** :పెళ్ళిలో చివరి రోజునచేసే సంస్కారం, తమలపాకు తీగ

**నాగవారికం** :పట్టపుటేనుగు, ఏనుగుల గుంపులో పెద్దఏనుగు, నెమలి

**నాగవాసం** :గంటలోని చీల, వేశ్యాసమూహం

**నాగసంభవం** :సీసంవల్ల కలిగినది, సింధూరం

**నాగస్వరం** :పాములవాడు ఊదే బూర

**నాగా** :పనిచేయని రోజు, శూన్యం

**నాగాస్త్రం** :ఒకానొక మంత్రసహితమైన బాణం

**నాగిని** :గొల్లజిడ్డు చెట్టు, లోకాంతరగత అయి దేవత అయిన ముత్తైదువ

**నాగు** :నాగువు, పాము

**నాగుపోగులు** :పాము ఆకారంగా చేసిన చెవి పోగులు

**నాగులచవితి** :నాగచతుర్థి, కార్తీకశుక్లపక్ష చతుర్థి

**నాగువు** :పాము

**నాగేలు** :పొలం దున్నేసాధనం

**నాగోదరి** :పొట్టకు రక్షణ కోసం తొడుగుకొనే కవచం

**నాచి** :స్త్రీ

**నాచికేతుడు** :ఒకానొక రుషి పుత్రుడు

**నాచు** :అపహరించు, నీటిలో పెరిగేపాచి

**నాచుడు** :నీటిలో ఉండే ఒక చిన్న జంతువు

**నాట** :ఒకానొక రాగం

**నాటకం** :దశరూపకాల్లో ఒకటి, నర్తనం, చరిత్రం, కపటోపాయం

**నాటకప్రదర్శనం** :రంగస్థలంపై నాటకాన్ని అభినయించడం

**నాటకరంగం** :నాటకప్రదర్శన వేదిక

**నాటకశాల** :నాటకాలు ప్రదర్శించే భవనం

**నాటకసాల** :నాటకాలు ప్రదర్శించే భవనం

**నాటకుడు** :నటుడు, ఆటకాడు

**నాటించు** :పాతిపెట్టించు

**నాటుకొను** :మొక్క వేరుపట్టి బతుకు

**నాట్యం** :మల్లవిద్యావిశేషం, నృత్తం, నాటకాది దశరూపకాభినయం

**నాట్యశాల** :నాటకశాల

**నాట్యశాస్త్రం** :నాట్యానికి సంబంధించిన శాస్త్రం

**నాడా** :నూలు మొ. వాటితో చేసినపట్టె, గుర్రం కాలికి వేసే ఇనుపపట్టె

**నాడి** :నాళం, ఆకుఈనె, శరీరంలోని నరం, నారికురుపు

**నాడింధముడు** :గొట్టం ఊదేవాడు, స్వర్ణ కారుడు

**నాడు** :గుచ్చుకొను, బాధించు, దేశం

**నాడెం** :ద్రవ్యం

**నాణం** :మాంసరసం

**నాణెం** :శుద్ధదీనారం, శ్రేష్ఠత్వం, మంచి చెడ్డలు, ద్రవ్యం, ఇచ్చిపుచ్చుకొనటంలో యోగ్యత

**నాణెకత్తె** :నాణెం కలది

**నాణ్యం** :శ్రేష్ఠత్వం, మంచిచెడ్డలు

**నాతి** :స్త్రీ

**నాతుక** :స్త్రీ

**నాథం** :ఎద్దు మొ.వాటి ముకుతాడు

**నాథహరి** :ముకుతాడు పోసిన పశువు

**నాథాతం** :ఆహారం

**నాథుడు** :స్వామి, భర్త, ప్రభువు, ఇంద్రుడు

**నాదనామక్రియ** :సంగీతంలోని రాగాల్లో ఒకటి

**నాదస్వరం** :వాద్యవిశేషం

**నాదారు** :బీద, దరిద్రుడు, కృశించినవాడు

**నాదు** :ధ్వని, చప్పుడు

**నాన** :సిగ్గు, సంకోచం, అవమానం

**నానగండ** :సిగ్గుమాలినది, సంకోచం లేనిది

**నానబియ్యం** :నానబ్రాలు, నానబెట్టి బెల్లం కలిపిన బియ్యం

**నానబ్రాలు** : నానబియ్యం, నానబెట్టి బెల్లం కలిపిన బియ్యం

**నానబెట్టు** :తడుపు

**నానా** :అనేకం, పెక్కువిధాలు

**నానాంద్రుడు** :ననాందకొడుకు, ఆడబిడ్డ కొడుకు

**నానాడు** :రోజురోజు, ప్రతిరోజు

**నాను** :తడియు, ఇంకు, చాలాకాలం తడియు, స్త్రీలు పెట్టుకొనే ఒకనగ

**నానుకోళ్ళు** :స్త్రీ కంఠాభరణ విశేషం

**నానుడి** :సామెత

**నానుడువాన** :విడువక కురిసేవాన, పొడి పొడి చినుకుల వర్షం

**నానుతాడు** :మంగళసూత్రం వేసుకోడానికి నులకతాడు లాగ బంగారంతో తయారు చేసిన హారం

**నానుపుగొండ** :హిమవత్పర్వతం

**నానుబోర** :మాంసం కల రొమ్ము

**నాన్న** :తండ్రి

**నాపసాని** :నాగవల్లి నడిపే ముత్తైదువ

**నాపకుడు** :మంగలి

**నాపితుడు** :మంగలివాడు

**నాభి** :బొడ్డు

**నాభిజన్ముడు** :బ్రహ్మ

**నాభిమూలం** :బొడ్డు కింది భాగం, పొత్తి కడుపు

**నామం** :పేరు, తిలకం, నుదుటిమీద పెట్టుకొనే బొట్టు

**నామకరణం** :పేరుపెట్టడం, బిడ్డలకు పేరు పెట్టే ఒక సంస్కారం

**నామకర్మం** :నామకరణం

**నామధేయం** :పేరు

**నామమడచు** :పేరుమాపు, చంపు

**నామముద్ర** :పేరు చెక్కిన ఉంగరం, ముద్దుటుంగరం

**నామరు** :పాచిక

**నామర్దా** :తక్కువతనం, న్యూనత్వం, అప్రతిష్ఠ, పిరికివాడు, మగతనం లేనివాడు

**నామోషి** :అవమానం

**నాయం** :ధర్మం, పాడి

**నాయంకరం** :దానవిక్రయాది అధికారం

**నాయకుడు** :ఉద్యోగి, అధిపతి, స్వల్పసేనకు అధిపతి

**నాయన** :జనకుడు, తండ్రి

**నాయనమ్మ** :తండ్రితల్లి

**నాయి** :కుక్క

**నాయిబ్రాహ్మణుడు** :మంగలి

**నారం** :నరసంబంధం, జలం, అప్పుడేపుట్టిన దూడ, నరసమూహం, జ్ఞానం

**నారంగం** :నారింజ

**నారకం** :నరక సంబంధమైనది, నరకం

**నారకీటుడు** :మోసగాడు, ఆశచూపించి మోసం చేసేవాడు

**నారజెల్ల** :ఒకరకం చేప

**నారదం** :నారింజ, సైంధవ హిమాలయాల మధ్య కొండ

**నారదుడు** :జ్ఞానం ఇచ్చేవాడు, ఒక దేవర్షి, తగవులు పెట్టేవాడు

**నారసం** :బాణం, శరం, బాణవిశేషం, ఇనుపఊచ

**నారాజి** :ఖడ్గం, కత్తి

**నారాయణగౌళ** :ముప్పైరెండు నపుంసక రాగాల్లో ఒకటి

**నారాయణి** :లక్ష్మి, దుర్గ, శక్తి, చల్లగడ్డ చెట్టు, ఒక స్త్రీరాగం

**నారాయణుడు** :విష్ణువు, జ్ఞానం అయనంగా గలవాడు, నీరు అయనంగా గలవాడు

**నారాశంసం** :పితృదేవతలు సోమపానం కోసం వాడే పాత్ర, మనుష్యుల్ని స్తుతించే మంత్రం, అగ్ని

**నారి** :స్త్రీ, భార్య

**నారింజ** :నారంగం, కిచ్చలి, ఒకజాతి నారింజ

**నారికేడం** :కొబ్బరిచెట్టు, కొబ్బరికాయ

**నారికేళం** :కొబ్బరిచెట్టు, కొబ్బరికాయ

**నార్యంగం** :నారింజ

**నాలం** :గొట్టం

**నాలవకులం** :శూద్రకులం

**నాలవజాతివాడు** :చతుర్థుడు, శూద్రుడు

**నాలి** :అల్పకృత్యం, నీచకృత్యం

**నాలిక** :నాలుక,జిహ్వ

**నాలిగ్రహం** :అల్పగ్రహం

**నాలిబూతం** :కుత్సితుడు, కుత్సితురాలు

**నాలుగు** :మూడునొకటి

**నాలుగుమూలలాట** :ఆడపిల్లలు ఆడుకొనే ఒక ఆట

**నాళం** :గడ్డి మొ.వాటి కాడ, గొట్టం, రక్తనాళం, రంధ్రం, మగగురి, తూము

**నాళీకం** :తామర, తామరపువ్వు,వేణువు, సంచరేను వృక్షం

**నాళీకజుడు** :బ్రహ్మ

**నావ** :ఓడ, కలం

**నావికుడు** :ఓడ నడిపేవాడు, నౌకాయాత్ర చేసేవాడు, పడవ నడిపేవాడు

**నాశం** :చేటు, మరణం, కనపడకపోవటం, పలాయనం

**నాశకుడు** :నాశనం చేసేవాడు, నశింప చేవాడు

**నాశనం** :నాశనంచేసేది, నశింజేయటం, కనపడకుండ చేయటం

నాశిల్లు :నాశనమగు

**నాస** :ముక్కు, ఏనుగుతొండం, శబ్దం, అడ్డరసం

**నాసత్యులు** :అసత్యం లేనివారు, అశ్వినీ కుమారులు

**నాసాగ్రం** :ముక్కుకొన

**నాసాపుటం** :ముకుపుటం, ముక్కుచెరమ

**నాసి** :పిల్లి, నికృష్టం

**నాసిక** :ముక్కు, ఒకానొక పట్టణం

**నాసీరం** :ముందుపోయేది, ముందుపోయే సేన, సేనాముఖం

**నాస్తా** :ఉపాహారం, అల్పాహారం

**నాహం** :బంధం, కట్టు, బోను, కూటం

## ని

**నింగి** :అంతరిక్షం, స్వర్గం

**నింగిసిగ** :వ్యోమకేశుడు, శివుడు

**నించు** :నిండజేయు, జలాదులచే నిండేటట్లు చేయు, పోయు చల్లు, కలుపు, చూచు, ఆవరించు, ముంచు

**నింట** :వెల్లువ, పొంగు, అతిశయం

**నిండారు** :పూర్ణమగు, అతిక్రమించు, వ్యాపించు,గంభీరమగు

**నిండించు** :నెరవేర్చు, వ్యాపింపజేయు

**నిండు** :నిండబడు, నెరవేరు, పూర్ణమగు, అధికమగు

**నిండుకొను** :అతిశయించు, వ్యాపించు, అయిపోవు,సంతోషించు

**నిండుమనిషి** :గర్భిణి

**నిండువన్నెలు** :వస్త్రవిశేషం

**నిండువెన్నెల** :పున్నమి వెన్నెల

**నింద** :గర్హణం, తిట్టు

**నింపాది** :సమృద్ధం, సుఖంగా ఉన్నది, నెమ్మదైనది

**నింపారు** :నిండు, అతిశయించు, వ్యాపించు

**నింపిరి** :మలం

**నింపు** :నించు, ప్రసరింపజేయు, నెరవేర్చు, కలిగించు, సమృద్ధం, మనోహరం

**నింబం** :వేపచెట్టు

**నికటం** :నిర్బంధం, ఎడతెగనిది

**నికరం** :రాశి, సారం, న్యాయంగా ఇచ్చిన ధనం

**నికషం** :గీటురాయి, బంగారం నాణ్యతను పరిశీలించే రాయి

**నికాయం** :సమూహం, సజాతీయ ప్రాణుల సంఘం, నివాసం, లక్ష్యం, పరమాత్మ

**నికారం** :దుష్టం, అవమానం, చంపటం, బెదిరించటం, అపకారం, ధాన్యాదుల ఎగురబోత, కోపంతో పళ్లు కొరకటం

**నికాశం** :సమానం

**నికుంజం** :పొద,గుహ,గుహలాగ ఉండే గది

**నికృంతనం** :కత్తిరించేది, కత్తిరించడం, కత్తెర

**నికృతి** :బెదిరింపు, నిరసన, వంచన, దీనత, భూమి, నిందించటం, అష్టవసువుల్లో ఎనిమిదోవాడు

**నికృష్టం** :నీచం, నిందింపబడినది

**నికేతనం** :రోగం పోగొట్టేది, నీరుల్లి, ఇల్లు

**నిక్క** :వివాహం

**నిక్కపుజగం** :సత్యలోకం

**నిక్కపుటాలు** :ధర్మపత్ని, భార్య

**నిక్కు** :పైకిలేచు, ఎత్తగు, హెచ్చు, ఉబ్బు, అధికమగు, దీర్ఘమగు, వ్యాపించు, ఉదయించు, సంతోషించు, గర్వించు, ఔన్నత్యం, విలాసం

**నిక్కుడు** :నిక్కు, ఉన్నతి

**నిక్వణం** :ధ్వని, వీణాధ్వని

**నిక్వాణం** :ధ్వని, వీణాధ్వని

**నిక్షేపించు** :పాతు, పూడ్చు, పెట్టు, మరుగు పరుచు

**నిఖిలం** :సర్వం,అంతా

**నిగడం** :ఏనుగు కాలి సంకెల, మింగటం

**నిగదం** :స్పష్టంగా చెప్పటం, చెప్పటం, శబ్దం అర్థం తెలియకుండా మంత్రాలు చదవటం

**నిగనిగ** :కాంతివిశేషం, నిగనిగలాడేది

**నిగమం** :వేదం, న్యాయశాస్త్రం, తర్కశాస్త్రం, వాణిజ్యం, వర్తకవిశేషం

**నిగమగోచరులు** :వస్త్రవిశేషం

**నిగముడు** :వణిజుడు, వ్యాపారి

**నిగరణం** :కంఠం

**నిగళం** :ఏనుగు కాలి సంకెల, మింగటం

**నిగారం** :మింగటం, తినటం, శరీరకాంతి

**నిగిడించు** :వ్యాపింపజేయు, వెలుపరచు, చాచు, బాణం మొ. ప్రయాణించు, కలిగించు

**నిగుడు** :కారు, కలుగు, ఒప్పు, పైకి ఉబుకు, అధికమగు, వ్యాపించు

**నిగుడ్చు** :వ్యాపింపజేయు, చాచు

**నిగురు** :బూడిద

**నిగ్గడి** :కఠినం, మూర్ఖుడు

**నిగ్గారు** :ఎక్కువ కాంతితో నిండు, సువాసన కలుగు

**నిగ్గు** :కాంతి, జిడ్డు, అధికవాసన, కిరణం, సారం, నిర్వహించు, చెత్తపోగా మిగిలినది

**నిగ్గులాడి** :నిగ్గులు కల ఆడది

**నిగ్రహం** :అడ్డగించటం, అణచడం, ఓడించటం, పట్టుకోవటం, చెర, బెదిరింపు, దండనం, నింద, పిడి, హద్దు, చంపటం

**నిగ్రహించు** :నిరసించు, తిరస్కరించు, నిరోధించు

**నిఘంటుకారుడు** :నిఘంటువును నిర్మించే వాడు, నైఘంటికుడు

**నిఘంటువు** :పదాలను, వాటి అర్థాలను తెలిపే గ్రంథం

**నిఘర్షం** :రుద్దటం, రాయటం, నూరటం, విసరటం
**నిఘాతిక** :చిన్న ఇనుపసుత్తి
**నిఘుష్టం** :ధ్వని, శబ్దం
**నిచయం** :సమూహం, రాగి, నిశ్చయం
**నిచులం** :ఎర్రగన్నేరు, వేతసవృక్షం, బురకా
**నిచోళం** :అచ్ఛాదనవస్త్రం, దుప్పటి, మేలిముసుగు
**నిచ్చ** :సదా, ఎల్లప్పుడు
**నిచ్ఛలం** :మాయలేనిది, యదార్థమైనది, నిర్మలమైనది, స్థిరమైనది, ఎడతెగనిది, ధైర్యం, స్థైర్యం
**నిచ్చెన** :అటుక మొ. ఎక్కడానికి ఉపయోగించే మెట్లు గల సాధనం
**నిజ** :మిత్రురాలు, నెచ్చెలి
**నిజం** :యదార్థం, సత్యం, సత్యవచనం, రీతి, యదార్థమైన, సత్యంగా,యదార్థంగా
**నిజమరి** :సత్యవంతుడు
**నిజాం** :గోల్కొండ సంస్థానాన్ని పాలించిన మహమ్మదీయ ప్రభువు
**నిజుడు** :స్నేహితుడు, చెలికాడు
**నిటలం** :ఫాలం, నుదురు
**నిటలాక్షుడు** :ఫాలనేత్రుడు, శివుడు
**నిట్ట** :ప్రవాహం, పోటు, స్తంభం, నిగడటం, స్థానం, నిడుపైనది, నిక్కినది, చలింపనిది
**నిట్టపొడుచు** :ఉప్పొంగు, వెల్లివిరియు
**నిట్టరాడు** :దూలం లేకుండ కట్టే ఇంటికి పాతే స్తంభం
**నిట్టలం** :అధికం, నిలుకడ
**నిట్టవొడుచు** :ఉప్పొంగు, వెల్లివిరియు
**నిట్టు** :ఉపవాసం, పస్తు
**నిట్టుపాసం** :శుష్కోపవాసం
**నిట్టూర్చు** :నిట్టూర్పు విడుచు
**నిట్టెం** :పొడుగైన ఎముక, వెన్నెముక
**నిట్రాడు** :దూలం లేకుండ కట్టే ఇంటికి పాతే స్తంభం
**నిట్రు** :ఉపవాసం, పస్తు
**నిట్రుపాసం** :శుష్కోపవాసం
**నిడివి** :పొడవు
**నిడుచను** :చాగు
**నిడుద** :నిడుపు, దీర్ఘం
**నిడుదనిద్ర** :దీర్ఘనిద్ర, మరణం
**నిడుదపయనం** :దీర్ఘప్రయాణం
**నిడుదవెన్ను** :పొడవైన వెన్ను
**నిడువెంట్రుక** :నిక్కపొడిచిన వెంట్రుక
**నిడుసు** :చదవటంలో దీర్ఘాలతో కూడిన పెద్ద ధ్వని
**నితంబం** :పిరుదు, మొల, మూపు,ఒడ్డు, కొండనడుము
**నితంబిని** :గొప్పపిరుదులు గల స్త్రీ, స్త్రీ
**నితాంతం** :అధికం, అత్యంతం
**నిత్తెం** :శాశ్వతం
**నిత్యం** :ఎడతెగనిది, ఉత్పత్తి వినాశాలు లేనిది, వ్యాకరణంలో తప్పక జరిగేది (మార్పు)
**నిత్యగతి** :సదా గమనం గలది, వాయువు
**నిత్యముక్తుడు** :మూడు కాలాల్లోను బంధాలు లేనివాడు, పరమాత్మ
**నిదద్రువు** :దద్దురులు లేనిది, మనుష్యుడు
**నిదర్శనం** :చూపించేది, బోధించేది, దృష్టి, చూపటం, నిరూపణ, ఉదాహరణ

**నిదాఘం** :వేడిమి, గ్రీష్మం, చెమట
**నిదాఘకరుడు** :వేడి వెలుగులవాడు, సూర్యుడు
**నిదానించు** :చక్కగా విచారించు
**నిదిరించు** :నిద్రపోవు
**నిదుర** :శయనించడం
**నిదురించు** :నిద్రపోవు
**నిదేశం** :శాసనం, ఆజ్ఞ, కథనం, నికటం
**నిదేష్ట** :ఆజ్ఞాపించేవాడు, విధించేవాడు, చూపించేవాడు
**నిద్దం** :నున్ననిది
**నిదుర** :శయనించటం
**నిద్దురపోతు** :అతినిద్రాపరుడు
**నిద్ర** :నిద్దుర
**నిద్రగన్నిక** :నిద్రగన్నేరు చెట్టు
**నిద్రపోతు** :అతినిద్రాపరుడు
**నిద్రపోవు** :నిద్రించు
**నిద్రలేచు** :మేల్కొను
**నిద్రించు** :నిద్రపోవు
**నిధనం** :మరణం, నాసనం, సమాప్తి, నైధనతార
**నిధానం** :పాతిపెట్టిన సొమ్ము, స్థాపనం, ఆధారం, ఆశ్రయం
**నిధి** :ఆధారం, ఆశ్రయం, పాతర, తొమ్మిది అనే సంఖ్య, కోశాగారం
**నిధినాథుడు** :కుబేరుడు
**నిధువనం** :స్త్రీ పురుషుల కలయిక, మైధునం, క్రీడ, మిక్కిలివణుకు
**నినదం** :ధ్వని, మోత, శబ్దం
**నినాదం** :ధ్వని, మోత, శబ్దం
**నినుచు** :ప్రసరింపజేయు, ఉంచు, నాటు, నిండించు, చూచు, అతిశయించు
**నినుపారు** :నిండు, అతిశయించు, వ్యాపించు పైకుబుకు
**నినుపు** :వెల్లువ, మనోహరం, సమృద్ధం
**నిన్న** :గతదినం, గడచిన రోజు
**నిపత్య** :జారునేల, యుద్ధభూమి
**నిపాతకం** :పాపం
**నిపానం** :నిశ్శేషంగా తాగటం, పశువులు నీళ్ళు తాగటంకోసం నూతి దగ్గర కట్టిన తొట్టి, జలాశం,పాలు పితికే కుండ
**నిపుణత** :నైపుణ్యం, నేర్పరితనం
**నిపుణుడు** :నేర్పు గలవాడు
**నిప్పచ్చ** :మిక్కిలి పచ్చనిది
**నిప్పటి** :ఆకులు కప్పి నిప్పులో వేసి కాల్చే అట్టు, చిట్టిగారె
**నిప్పట్టు** :ఆకులు కప్పి నిప్పులో వేసి కాల్చే అట్టు, చిట్టిగారె
**నిప్పస్తు** :సంపూర్ణమైన ఉపవాసం
**నిప్పు** :అగ్ని
**నిప్పురవ్వ** :అగ్నికణం
**నిబంథం** :గ్రంథం బంధించడం, ఇల్లు నూయి మొ. నిర్మించడం, కట్టు, అడ్డగించడం
**నిబంధనం** :బంధించడం, ఇల్లు, నూయి మొ. నిర్మించడం, కట్టు, అడ్డగించడం, సంకెల, స్థానం
**నిబంధించు** :బంధించు, అడ్డగించు
**నిబద్ధి** :సత్యం, నిజం
**నిబిడం** :దట్టం, గట్టిది
**నిబిరీసం** :దట్టం, గట్టిది, కఠినమైనది
**నిబోధనం** :గ్రహించడం, తెలపడం

**నిబ్బద్ధి** :సత్యం, నిజం
**నిబ్బరం** :అధికం,దృఢం, దట్టం, నిశ్చితం, రుజుత్వం, దయ, అతిశయం, ధైర్యం, ఏకాగ్రత, పారవశ్యం
**నిబ్బరించు** :అతిశయించు, నెమ్మదిగా ఉండు, నిదానించు
**నిబ్బరికం** :రుజుత్వం,దయ
**నిభం** :సాటి అయినది, మిక్కిలి ప్రకాశించేది, విప్రకాశం, నెపం
**నిభృతం** :నిశ్చలమైనది, పూర్ణమైనది, కనబడనిది, రహస్యమైనది, అణకువ గలది, వినయం, అనకువ
**నిమజ్జనం** :మునగటం, లీనమవటం
**నిమయం** :వినిమయం, వస్తుమార్పిడి, ఒక పదార్థాన్నిచ్చి వేరొక పదార్థాన్ని తీసుకోవటం
**నిమానం** :కొలత, వెల
**నిమిత్తం** :కారణం, గుర్తు, లక్ష్యం, శకునం, ఉద్దేశం, చెవిమీద పెట్టే ముద్దు
**నిమిషం** :రెప్పపాటు, రెప్పపాటు కాలం, పువ్వులు ముడుచుకుపోవటం, ఒకరోగం
**నిమీల** :కన్నుమూయటం, కన్నుగీటటం, కునికి పాటు, కపటం
**నిమీలనం** :కన్నుమూయటం,మరణం, పూర్ణగ్రహణం, పువ్వులు ముడుచుకు పోవటం, మరుగుపడటం
**నిమురు** :వాత్సల్యంతో చేతితోరాయు, సవరించుకొను,తాకు
**నిముసం** :రెప్పపాటు, రెప్పపాటు కాలం, స్వల్పకాలం
**నిమేషం** :రెప్పపాటు, రెప్పపాటుకాలం
**నిమేషకృత్తు** :రెప్పపాటు కలిగించేది, విద్యుత్తు, మెరుపు
**నిమ్నం** :లోతైనది, తక్కువ, పల్లం
**నిమ్నగ** :పల్లంవైపు ప్రవహించేది, నది
**నిమ్మళం** :తగ్గినది, మందగించినది, అల్పధ్వని కలది, నిష్కళంకత, స్వాస్థ్యం
**నిమ్మ** :పుల్లని పళ్ళుకాసే నారింజజాతి చెట్టు, జంభీరఫలం
**నిమ్లుక్తి** :అస్తమయం, కుంకటం
**నియంత** :నియమించే వాడు, శాసించేవాడు, దండించేవాడు, రక్షించేవాడు, సారథి, పరమేశ్వరుడు
**నియంత్రణ** :అడ్డగింత, నియమించడం, నిర్వచించడం
**నియంత్రణ** :అడ్డగింత, నియమించడం, నిర్వచించడం
**నియతం** :కట్టుబడినది, నియమంగలది, నియమింపబడినది, నిగ్రహింపబడినది, నిత్యమైనది
**నియతి** :నియమం, భాగ్యం, ఇంద్రియ నిగ్రహం, దుర్గాదేవి
**నియమం** :ఏర్పాటు, కట్టు, అణచివేత, ఆజ్ఞ, ప్రతిజ్ఞ, నియంత్రణ, నిశ్చయం
**నియమనం** :నియమం, నియమించడం, బంధించడం, అణచడం,శిక్షించడం
**నియమస్థితి** :శాస్త్రోక్త విధులలో తప్పక ప్రవర్తించడం, వ్రతం
**నియమించు** :ఆజ్ఞాపించు, నిరోధించు, నిర్ణయించు

**నియామకుడు** :నియమించేవాడు
**నియుతం** :లక్ష, పదిలక్షలు
**నియుద్ధం** :బాహుయుద్ధం, ఆయుధాలు పట్ట కూడదనే నియమంగల యుద్ధం
**నియోగం** :పనికోసం ఏర్పాటుచేయడం, ప్రేరణం, ఆజ్ఞ, ఏర్పరచినపని
**నియోగించు** :ఏర్పరచు, ఆజ్ఞాపించు
**నియోగిముష్టి** :అవసరం తనదైనా దర్పం చూపటం
**నియోజనం** :ఆజ్ఞాపించడం, ప్రేరేపించడం, పనిలో నియమించడం, కూర్చడం
**నియోజించు** :లగ్నంచేయు, కూర్చు
**నియోద్ధ** :బాహుయుద్ధం చేసేవాడు, కోడి
**నిరంజనం** :కాటుక లేని కన్ను, దాగులేని వస్త్రం, దోషం లేనిది
**నిరంజనుడు** :పరమాత్మ, శివుడు
**నిరంతరం** :అంతరం లేనిది, సందులు లేనిది, దట్టమైనది, అభిన్నమైనది
**నిరంబరుడు** :వస్త్రంలేని వాడు, దిగంబరుడు,
**నిరతం** :మిక్కిలి ఆసక్తి గలది, చంచలం కానిది, అవిచ్ఛిన్నమైనది,
**నిరనుక్రోశుడు** :జాలిలేనివాడు, కఠిన హృదయుడు
**నిరాపనింద** :అపవాదు
**నిరపాయం** :అపాయం లేనిది
**నిరయం** :నరకం
**నిరర్గళం** :గడియ లేనిది, అడ్డు లేనిది
**నిరర్థకం** :అర్థం లేనిది, ప్రయోజనం లేనిది
**నిరర్థకుడు** :అర్థంలేనివాడు, ప్రయోజనం లేనివాడు
**నిరవగ్రహుడు** :అడ్డు లేనివాడు, స్వతంత్రుడు
**నిర్వధికం** :అవధి లేనిది, ఎడతెగనిది
**నిరవశేషం** :నిశ్శేషమైనది, సమగ్రమైనది
**నిరవహాళిక** :ప్రాచీనం, వెలుగు, కంచె
**నిరశనం** :భోజనం, ఉపవాసం
**నిరసన** :తొలగించేది, వెళ్ళగొట్టేది, తోసి వేయటం, వెళ్ళగొట్టడం, ఖండించడం, తిరస్కారం,
**నిరసించు** :తొలగించు, తిరస్కరించు, విడుచు
**నిరాకరణం** :తొలగించటం, తిరస్కరించటం, నిర్లక్ష్యంచేయటం, ఖండించటం
**నిరాకరించు** :అనాదరంచేయు, నిర్లక్ష్యంచేయు
**నిరాకరిష్ణువు** :నిరాకరించే స్వభావం కలవాడు
**నిరాకారం** :రూపంలేనిది, వికృతరూపం గలది, ఆహ్వానంలేనిది, నిరాకరణం, తిరస్కారం
**నిరాకారుడు** :ఆకారం లేనివాడు, పరమాత్మ
**నిరాణ** :స్వచ్ఛమైనది, మాలిన్యం లేనిది
**నిరాదరించు** :తిరస్కరించు
**నిరాపనింద** :అపవాదు
**నిరాబందరం** :పనికిమాలినతనం
**నిరాబారి** :నిరాహారి, ముని
**నిరాశ** :ఆశలేమి
**నిరాసీలు** :వస్త్రవిశేషం
**నిరాహారం** :ఆహారంలేని, ఉపవాసం
**నిరీక్షణం** :ఎదురుచూపు, తలంపు, దృష్టి, కనుగొనటం
**నిరీషం** :నాగలి కఱ్ఱు లేనిది, ఏడికోల లేనిది, నాగటికఱ్ఱు

**నిరుకు** :నిర్ణయం, నిర్ణయించిన వెల

**నిరుక్తం** :అర్థ వివరణ చేయబడినది, నియోగింపబడినది, నిర్వచనం, వైదిక పదాల అర్థాల్ని చెప్పే నిఘంటువు

**నిరుడు** :గతసంవత్సరం, గడచిన సంవత్సరం

**నిరుతపాలు** :కొద్ది సెగమీద కాచిన పాలు

**నిరుద్యముడు** :ప్రయత్నం లేనివాడు, సోమరి

**నిరుద్వేగం** :ఉద్వేగంలేమి, శాంతం

**నిరుపయోగమగు** :ఉపయోగం లేకుండా పోవు

**నిరుపేద** :బొత్తిగా ఏమీ లేని పేద

**నిరూపణం** :నిర్ధారణ, విచారణ, నిదర్శనం, చూపు, యధార్థస్థితి తెలిసేటట్లు నిర్వచించడం

**నిరూపించు** :నిర్ణయించు, ఏర్పాటుచేయు, తెలిసికొను, నిర్వచించు, అభినయించు

**నిరృతి** :ఉపద్రవంలేనిది, దక్షిణ పశ్చిమాల మధ్యప్రాంత పాలకుడు, అధర్ముని భార్య అధర్ముని కూతురు,మృత్యువు భార్య, మూలా నక్షత్రం

**నిరోధం** :బంధించడం, రాకపోకలు లేకుండ అడ్డుపెట్టడం, అడ్డగింత, నాశం వశ పరచుకోవటం

**నిర్గం** :దేశం

**నిర్గతి** :వెలువడటం, నిష్క్రమణం

**నిర్గమం** :వెలువడటం, ద్వారం

**నిర్గమనం** :వెలువడటం, ద్వారం

**నిర్గమించు** :వెలువడు, నిష్క్రమించు

**నిర్గుండి** :వావిలి చెట్టు

**నిర్గుణుడు** :గుణాలు లేనివాడు

**నిర్గంధకుడు** :నిస్సహాయుడు,శరీరంపై బట్టలు లేనివాడు, వ్యర్థుడు, దిగంబర సన్యాసి

**నిర్ఘాతం** :నాశం,దెబ్బ, సుడిగాలి, వజ్రాయుధం

**నిర్ఘోషం** :ధ్వనిలేనిది, శబ్దం, మహాధ్వని

**నిర్ఝరిణి** :నది, సెలయేరు

**నిర్జనం** :జనంలేనిది, ఏకాంతం, జనం లేని చోటు

**నిర్జరం** :అమృతం

**నిర్జరగ్రామణి** :ఇంద్రుడు

**నిర్జరశైవలిని** :ఆకాశగంగ

**నిర్జరుడు** :ముసలితనం లేనివాడు, వేలుపు

**నిర్జించు** :జయించు, వశపరచుకొను

**నిర్జీవుడు** :జీవం లేనివాడు

**నిర్ఝరం** :సెలయేరు, ఊకనిప్పు, ఏనుగు, సూర్యుని గుర్రం

**నిర్ఝరి** :నది, సెలయేరు, సెలయేళ్ళు కలది (పర్వతం)

**నిర్ణయం** :నిశ్చయం

**నిర్ణీతి** :నిశ్చయం

**నిర్ణేకం** :మిక్కిలిశుద్ధి, కాళ్ళు మొ. కడుగుకోవటం, పాపపరిహారం, ప్రాయశ్చిత్తం

**నిర్ణేజకుడు** :శుద్ధిచేసేవాడు, చాకలి

**నిర్దయుడు** :దయలేనివాడు, ఇతరులపై నిందలు వేయటంలో ఆసక్తి గలవాడు పనికిమాలినవాడు, మత్తిల్లినవాడు

**నిర్దరం** :కఠినమైనది, సిగ్గులేనిది, భయం లేనిది, సెలయేరు, సారం

**నిర్దిగ్ధుడు** :పూయబడినవాడు, కండ బలిసిన వాడు

**నిర్దేశం** :చూపటం, ఆజ్ఞ, ఉపదేశం, కథనం ఏర్పాటు, ప్రతిపాదకశబ్దం

**నిర్దేశించు** :నిర్ణయపూర్వకంగా చెప్పు, చూపు, ఆజ్ఞాపించు

**నిర్దోషం** :దోషం లేనిది

**నిర్దోషి** :దోషం లేనివాడు

**నిర్ధనుడు** :ధనం లేనివాడు

**నిర్ధారణం** :నిశ్చయం, సముదాయం నుండి ఒకదానిని వేరు చేయటం

**నిర్బంధం** :బలాత్కారం, ఆగ్రహం, గట్టిగా బంధించడం

**నిర్భయం** :భయంలేనిది, అపాయంలేనిది, భయం లేకపోవటం

**నిర్భరం** :మిక్కిలిబరువైనది, అధికమైనది, తీవ్రమైనది, భారంలేనిది

**నిర్భర్త్సనం** :అధికంగా, బెదిరించడం, తిరస్కారం

**నిర్భాగ్యుడు** :భాగ్యంలేనివాడు, అదృష్ట హీనుడు

**నిర్మత్తుడు** :సోమరి

**నిర్మలం** :స్వచ్ఛమైనది, తెల్లనిది, పాపంలేనిది, అభ్రకం, నిర్మాల్యం

**నిర్మలోపలం** :స్వచ్ఛమైన రాయి

**నిర్మాణం** :సృష్టి, నిర్మించే సాధనం, కూర్పు, ఆకృతి, గ్రంథం, సారం

**నిర్మానుషం** :నిర్జనమైనది, మనుష్యులు లేనిది, మనుష్యులు లేకపోవటం

**నిర్మించు** :సృజించు, ఇల్లు మొ.కట్టు

**నిర్మిత్స** :నిర్మించే కోరిక

**నిర్మిమీష** :నిర్మిత్స, నిర్మించే కోరిక

**నిర్ముక్తుడు** :విడువబడినవాడు, సంసారాది బంధవిముక్తుడు, సన్యాసి

**నిర్మూలం**:వేరులేనిది, ఆధారంలేనిది, నశింప జేసేది

**నిర్యాణం** :చావు, మరణం, ముక్తి

**నిర్యాతం** :వెళ్ళినది, గతించినది, వెళ్ళటం, మరణం

**నిర్యాతి** :వెళ్ళటం, ప్రయాణం, మరణం

**నిర్యూహం** :వెలుపలి గోడలు మొ.వాటిమీద మదపుటేనుగు ఆకారంలో కట్టిన శిఖరం, వి.చిలుకకొయ్య ద్వారం, కషాయం, చెట్టుబంక

**నిర్లక్ష్యంచేయు** :లెక్కచేయకపోవు

**నిర్లజ్జుడు** :సిగ్గు లేనివాడు

**నిర్లుంఠనం** :అపహరణం, దొంగిలించడం

**నిర్లూత** :జల జంతు విశేషం

**నిర్వచనం** :మాటాడనిది, వచనంలేనిది, ఉచ్చరించటం, అర్థవివరణ చేసి చెప్పటం సామెత, ప్రసిద్ధి

**నిర్వర్ణనం** :చూపు, సూక్ష్మంగా పరిశీలించడం

**నిర్వర్ణించు** :చూచు

**నిర్వర్తకుడు** :నిర్వర్తించేవాడు, నెరవేర్చేవాడు

**నిర్వహణం** :నెరవేర్చటం, జరపటం, నాటక సంధి

**నిర్వహించు** :నెరవేర్చు, జరుపు, బతుకు

**నిర్వాణం** :ఆరిపోయినది, లేనిది, చచ్చి,ది, చలనం లేనిది, మునిగినది, అస్త మించినది, అస్తమించడం, వినాశం, మరణం, శూన్యత్వం, అపవర్గం

**నిర్వాపణం** :దానం, తర్పణం, దీపాదుల్ని ఆర్పటం, విత్తనాలు చల్లటం, అణచడం, నాశనం చేయటం

**నిర్వాసనం** :వాసన లేనిది, నిస్సారం, చంపటం, విసర్జనం

**నిర్వాహం** :నెరవేర్చటం, ఒనగూర్చటం

**నిర్వాహకుడు** :నిర్వహించేవాడు

**నిర్విరామం** :విరామం లేనివాడు

**నిర్వృతి** :సుఖంగా ఉండటం, సుఖం, మృత్యువు, మోక్షం

**నిర్వృత్తి** :వృత్తిలేనివాడు, జీవిక లేనివాడు, నెరవేర్చటం, మోక్షానందం

**నిర్వ్యాజం** :వంకలేకపోవటం

**నిర్వేదం** :రోత, తనను తాను నిందించు కోవటం, పరమవైరాగ్యం, దు:ఖం

**నిర్వేశం** :భోగం, సుఖ దు:ఖాదులను అనుభవించడం, కూలి, మూర్ఛపోవటం

**నిలయం** :ఉనికిపట్టు, ఇల్లు, సంపూర్ణ నాశనం, లీనమవటం, కనుమూసి గంతలుకట్టి ఆడుకొనే ఆట

**నిలింప** :ఆవు, ఆకాశం

**నిలింపనదీకిరీటుడు** :ఆకాశగంగ కిరీటంగా గలవాడు, శివుడు

**నిలింపవిభుడు** :దేవరాజు, దేవేంద్రుడు

**నిలింపుడు** :వేల్పు, దేవత

**నిలుకడ** :స్థిరత్వం, వాసస్థానం, నిలబడటం, ధైర్యం, పట్టుదల, స్థిరమైనది

**నిలుగు** :స్థిరమైన క్రి.ఒళ్ళు విరచుకొను, చచ్చు, గర్వించు

**నిలుచు** :నిలుచుండు, ప్రతిష్ఠితమగు, వర్తించు, నివసించు, మిగులు, మాను, పారిపోకుండా ఉండు

**నిలుపు** :నిలబెట్టు, స్థాపించు, పెట్టు, నివసింపజేయు, ధరించు, ఆపు, పోకుండ చేయు

**నిలువ** :ఆపుదల

**నిలువద్రొక్కుకొను** :నిలదొక్కుకొను, సమర్థ మగు

**నిలువబట్టు** :రహస్యంగా ఉంచు, ఉంచు

**నిలువరించు** :నిరోధించు, అడ్డగించు, ఉడిగించు, వహించు

**నిలువు** :నిలబడటం

**నిల్క** :స్థిరత్వం, వాసస్థానం, నిలబడటం, ధైర్యం, పట్టుదల, స్థిరమైన

**నిల్పు** :నిలబడటం

**నిల్వ** :ఆపుదల

**నిల్వరించు** :నిరోధించు, అడ్డగించు, ఉడిగించు, వహించు

**నివరి** :ధాన్యవిశేషం

**నివర్తించు** :నివర్తిల్లజేయు, తొలగించు

**నివసతి** :గృహం, నివసించటం

**నివసథం** :గ్రామం,ఊరు

**నివసించు** :వసించు, ఉండు

**నివహం** :సమూహం, సప్తవాయువుల్లో ఒకటి, అగ్నిహోత్రుని సప్తజిహ్వాలలో ఒకటి

**నివాతం** :గాలిలేనిది, సురక్షితమైనది, ఆయుధాలచే భేదించరానిది, ఆశ్రయం, కవచం, గాలిలో లేనిచోటు, సురక్షితమైన చోటు, గాలిలేమి

**నివారణం** :అడ్డగించడం, తొలగించడం, తొలగించడం
**నివాళి** :నీరాజనం, దీపం
**నివాళిసేయు** :నీరాజనమిచ్చు
**నివాసం** :గృహం, కాపురం, వస్త్రం
**నివాసస్థానం** :నివసించేచోటు
**నివాసి** :నివసించేవాడు
**నివుడు** :కారు, కలుగు, ఒప్పు, పైకి, ఉబుకు, అధికమగు, వ్యాపించు
**నివురు** :బూడిద
**నివృత్తి** :మరలటం, విరమించటం, నశించటం, పదం కాని సూత్రం కాని ముందటి సూత్రంలోకి రాకపోవటం
**నివేదించు** :విన్నవించు, సమర్పించు
**నివేదికుడు** :విన్నవించేవాడు, తెలిపేవాడు
**నివేశం** :ప్రవేశం, సైన్యం విడిదిచేయటం, సైన్యం విడిదిచేసే పాళెం, స్థానం
**నివేశనభూమి** :గ్రామనత్తం, ఇళ్ళ కట్టుకోవడానికి శిస్తులేకుండా ప్రభుత్వంవారు వదలిన భూమి
**నివ్వటిల్లు** :నెరవేరు, అధికమగు, పుట్టు, వ్యాపించు, వర్థిల్లు
**నివ్వరి** :ధాన్యవిశేషం
**నివ్వాళి** :హారతి, దీపం
**నివ్వెర** :మిక్కిలి ఆశ్చర్యపడటం, పారవశ్యం, మిక్కిలి భయం, విశ్చేష్టత, భ్రాంతి
**నివ్వెరపడు** :మిక్కిలి ఆశ్చర్యపడు, నిశ్చేష్టత పొందు, మిక్కిలి భయపడు, భ్రాంతిపడు
**నిశ** :రాత్రి, పసుపు, కల
**నిశాంకుశ** :ఒకరకం బీర
**నిశాంతం** :మిక్కిలి శాంతమైనది, ప్రభాతం, గృహం
**నిశాకరశిశువు** :కోడిపిల్ల
**నిశాకరుడు** :చంద్రుడు
**నిశాకేతుడు** :రాత్రి సమయంలో కాంతి గలవాడు, చంద్రుడు
**నిశాఖ్య** :పసుపు
**నిశాగృహం** :పడకటిల్లు
**నిశాచరుడు** :రాక్షసుడు
**నిశాటుడు** :రాక్షసుడు
**నిశాత్యయం** :వేకువ, ఉష:కాలం
**నిశాదర్శి** :రాత్రి మాత్రమే చూచేది, గుడ్లగూబ
**నిశాదుడు** :రాత్రి మాత్రవే భోజనం చేసేవాడు, బోయవాడు, మాలవాడు, బ్రాహ్మణుడికి శూద్ర స్త్రీకి పుట్టినవాడు
**నిశానాథం** :కర్పూరం
**నిశాని** :చిహ్నం
**నిశాపతి** :రేరాజు, చంద్రుడు
**నిశామణి** :చంద్రుడు, మిణుగురు పురుగు, కర్పూరం
**నిశాముఖం** :ప్రదోషం, సాయంసంధ్య
**నిశారం** :దుప్పటి
**నిశావిహారుడు** :రాక్షసుడు
**నిశావేది** :రాత్రి పరిమాణం తెలిసినది, కోడి
**నిశితం** :పదును పెట్టబడినది, సానపట్టబడింది, మెరుగుపెట్టబడినది
**నిశీదం** :నడిరాత్రి, రాత్రి
**నిశీథినీనాథుడు** :చంద్రుడు
**నిశుంభం** :వధ, హింస, వంచటం, మర్దించటం

**నిశ్చయం** :నిర్ణయం, సిద్ధాంతం, గట్టితలంపు
**నిశ్చల** :భూమి, మూడాకులపొన్న
**నిశ్చలం** :స్థిరమైనది, మారనిది
**నిశ్చితార్థం** :వివాహబంధం ఖరారు చేసుకోవటం
**నిశ్చేష్టం** :చేష్టలు లేనిది, కదలనిది
**నిశ్ఛందకవిత** :ఛందస్సులేని కవిత్వం
**నిశ్రేణి** :నిచ్చెన, పెద్ద ఈతచెట్టు
**నిశ్రేయసం** :శ్రేష్ఠమైనది, ముక్తి, మేలు
**నిశ్శబ్దం** :శబ్దంలేనిది, మాటలు లేనిది, శబ్దం లేకపోవటం
**నిశ్శలాకం** :శలాక లేనిది, నిర్జనమైనది, వి. ఏకాంతప్రదేశం
**నిశ్శేషం** :మిగులులేనిది,సర్వం, అంతా
**నిశ్వసనం** :నిట్టూర్చుటం
**నిషంగం** :విషయానురాగం, అమ్ములపొది, కత్తి
**నిషంగథి** :ఆలింగనం,విలుకాడు, సారథి, రథం, గడ్డి, మూరాపు
**నిషణ్ణుడు** :కూర్చున్నవాడు, ఉన్నవాడు
**నిషా** :మత్తు
**నిషాధి** :కూర్చున్న, ఉన్న, మావటివాడు, బోయస్త్రీ, చండాలస్త్రీ
**నిషాదుడు** :రాత్రి మాత్రమే భోజనం చేసేవాడు, బోయవాడు, మాలవాడు, బ్రాహ్మణునికి శూద్ర స్త్రీకి పుట్టినవాడు
**నిషేకం** :మిక్కిలి తడపటం, కారటం
**నిషేధం** :నివారణం, మరలింపు, నిరాకరణం
**నిషేవణం** :కొలువు, చేయటం, ఆహారం మొ. వాటిని సేవించటం
**నిష్కం** :బంగారు నాణెం, బంగారు పాత్ర, పతకం
**నిష్కపటం** :మోసంలేనిది, మోసం లేక పోవటం
**నిష్కర్షం** :బెరకటం, సారాంశం, నిశ్చయం
**నిష్కళ** :ముట్లుడిగిన స్త్రీ
**నిష్కళంకం** :మచ్చలేనిది
**నిష్కాపట్యం** :మాయ లేకపోవటం
**నిష్కారణం** :కారణం లేనిది
**నిష్కుటం** :అంత:పురం, ఇంటితోట, తలుపు, వరిమడి
**నిష్కుహం** :తొర్ర, కోటరం
**నిష్కృతి** :విముక్తి, ప్రాయశ్చిత్తం
**నిష్క్రమణం** :ఇంటి నుండి బయటకు వెళ్ళటం, శిశువుచేత సూర్య చంద్రాదులు దర్శనం చేయించడం
**నిష్క్రయం** :కూలి, వినిమయ ద్రవ్యం, వస్తు మార్పిడి, వెల
**నిష్టాపం** :కాల్చడం,వేడిచేయటం, దు:ఖం
**నిష్ఠ** :ఉనికి, ఆధారం, నిలకడ
**నిష్ఠించు** :శ్రద్ధవహించు, నిశ్చయించు
**నిష్ఠీవనం** :ఉమ్మివేయటం
**నిష్ఠురం** :కఠినమైనది, అశ్లీలమైనది, అమంగళకరమైనది, కఠినమైనమాట, అమంగళకరమైన మాట
**నిష్ఠురుడు** :కఠినుడు
**నిష్ఠురోక్తి** :కఠినపుమాటలు
**నిష్ఠేవనం** :ఉమ్మివేయటం
**నిష్ఠ్యూతం** :ఉమ్మబడినది, ఉమ్మినది
**నిష్ణాతుడు** :నేర్పరి, పూర్తిగా నేర్చినవాడు

**నిష్ణుడు** :నిష్ణాతుడు
**నిష్పత్తి** :పుట్టుక, పండటం, నెరవేరటం, రెండు సంఖ్యలలో చిన్నసంఖ్యవల్ల పెద్ద సంఖ్య నిశ్శేషంగా భాగింపబడగా వచ్చే సంఖ్య
**నిష్ఫలం** :ఫలితం లేనిది, ఫలం లేనిది
**నిష్పూచీ** :భాధ్యతలేనిది, బాధ్యతలేకుండా ఉండటం
**నిష్పాదనం** :కలిగించటం, నెరవేర్చటం
**నిష్ప్రయోజనం** :ప్రయోజనం లేనిది, ప్రయోజనం లేకపోవటం
**నిసర్గం** :స్వభావం, స్వరూపం, సృష్టించడం, విడవటం, అప్పగింత
**నిసి** :రాత్రి, అర్ధరాత్రి
**నిసివెలుగు** :రాత్రికి వెలుగు, చంద్రుడు
**నిసుగు** :పక్షి మొ.వాటిపిల్ల, శిశువు, అంకురం
**నిసువు** :శిశువు
**నిస్తరణం** :వెలువడటం, సముద్రం మొ.దాటటం, తప్పించుకోవటం, సంపూర్ణంగా తెలిసికోవటం,ఉపాయం
**నిస్తారం** :దాటటం, తప్పించుకోవటం, రుణాదుల్ని పూర్తిగా చెల్లించటం, అవతలి ఒడ్డు చేరటం, ఉపాయం మోక్షం
**నిస్తుషరత్నం** :నిర్మలమణి, స్ఫటికం
**నిస్తేజం** :ప్రతాపం లేనిది, వీర్యం లేనిది, తేజం లేక పోవటం, ప్రతాపం లేక పోవటం
**నిస్త్రింశం** :(వయస్సు మొ.) ముప్పైకి మించనిది, క్రూరమైనది, ఖడ్గం
**నిస్పృహ** :ఆశలేనిది, నిరాశ
**నిస్సంతు** :సంతానంలేనిది, వి.సంతానం లేనివాడు
**నిస్సత్తువ** :శక్తిలేకపోవటం
**నిస్సారం** :సారం లేనిది, పైకిపోవటం
**నిస్సారణం** :బహిష్కరణం, ఇల్లు మొ.వాటి, ముందరి భాగం
**నిస్స్రావం** :వ్యయం, గంజి, వేగవంతమైన ప్రవాహం
**నిహంత** :చంపేవాడు
**నిహతం** :కొట్టబడినది, చంపబడినది, గుణింప బడినది, అనుదాత్తస్వరం గుణకారం
**నిహతి** :మరణం, కొట్టటం
**నిహారం** :మంచు
**నిహారిక** :మంచు
**నిహ్నవం** :ఉన్నదానిని దాచి చెప్పటం, రహస్యం, కపటం, అపనమ్మకం నిరాకరణం, నెపం
**నిహ్నుతి** :నిహ్నవం, ఉన్నదానిని దాచిచెప్పటం
**నీకాశం** :సమానం
**నీచం** :తక్కువ, పొట్టిది, కిందది, హీనం,చోరమనే సుగంధ ద్రవ్యం, సూర్యాది గ్రహాల నీచస్థాయి
**నీచు** :ధూర్తుడు, ఒక రకం చేప, చేప, మాంసం మొ.
**నీచుకంపు** :చేపలకంపు, దుర్వాసన
**నీచుడు** :మూర్ఖుడు, అధముడు
**నీచురాలు** :మూర్ఖురాలు, అధమురాలు

**నీటికుప్ప** :సముద్రం
**నీటిచుక్క**:నీటిబిందువు, పుర్వాషాఢా నక్షత్రం
**నీటితాత** :వాయువు
**నీటిపాప** :నిప్పు, నీటిలో ఉండే ఒక ప్రాణి, నీటిమనిషి
**నీటిపాము** :ఒక రకం పాము
**నీటిపుట్టుగు** :తామరపువ్వు
**నీటిపుట్టువు** :తామరపువ్వు
**నీటిబొట్టు** :నీటిబిందువు
**నీటిమానికం** :కౌస్తుభమణి
**నీటివామి** :సముద్రం
**నీటిరిక్క** :పూర్వాషాఢా నక్షత్రం
**నీటిరేడు** :వరుణుడు
**నీటు** :శృంగారగర్వం, విలాసం, లావణ్యం, విధం, సంపద, అలంకారం, అందం
**నీటుకాడు** :అందగాడు, విలాసవంతుడు
**నీటుగాడు** :అందగాడు, విలాసవంతుడు
**నీడ** :ప్రతిబింబం, ఛాయ,కాంతి, చాటు, ఆశ్రయం
**నీడం** :పక్షిగూడు, ఆశ్రయం
**నీడు** :నాయకుడు
**నీడోద్భవం** :పక్షి
**నీతం** :కొనిపోబడినది, పొందింపబడినది, నడిపింపబడినది జరుపబడినది, శిక్షింపబడినది, ధనం, ధాన్యం, నీతి
**నీతకం** :కొనిపోబడినది, పొందింపబడినది, నడిపింపబడినది జరుపబిడినది, శిక్షింపబడినది, ధనం, ధాన్యం, నీతి
**నీతి** :తీసుకొనిపోవటం, పొందించటం, న్యాయం, ఉపాయం,రాజనీతిశాస్త్రం
**నీతిశాస్త్రం** :నీతులు న్యాయం తెలిపే శాస్త్రం
**నీధ్రుడు** :చంద్రుడు
**నీపం** :కొండ అడుగుభాగం, కడిమిచెట్టు
**నీరం** :నీరు, ద్రవపదార్థం, కరిగిపోవు, బూడిద అగు
**నీరస** :కరిగిపోవు, బూడిద అగు
**నీరంధ్రం** :రంధ్రాలు లేనిది, సందులు లేనిది, సాంద్రం, దట్టం
**నీరజం** :నీటిలో పుట్టినది, దుమ్ములేనిది, పుప్పొడి లేనిది, ముట్లు పోయింది, నీటిపిల్ల, పద్మం, ముత్యం, చెంగల్వకోష్టు
**నీరజాక్షి** :పద్మాలవంటి కన్నులు గల స్త్రీ
**నీరదం** :దంతాలు లేనిది, నీటినిచ్చేది, మేఘం
**నీరధి** :నీటికిస్థానం, సముద్రం
**నీరసం** :రసం లేనిది, ద్రవం లేనిది, దానిమ్మ, రసాభాసం, బలం లేకపోవటం
**నీరసించు** :నీరసపెట్టు, కృశింపజేయు
**నీరా** :ఒకవిధమైన మద్యం
**నీరాకరం** :సముద్రం
**నీరాకు** :పాడి, వారిపర్ణి
**నీరాజనం** :దీపం మొ.వాటిచే ఇచ్చే హారతి, రాజులు యుద్ధానికి వెళ్ళేముందు చేసే ఒక శాంతి కర్మ
**నీరాట** :స్నానం
**నీరాటం** :స్నానం, జలక్రీడ, నీటిలో సంచరించేది, మొసలి మొ.
**నీరాపనిందలు** :వట్టి అపవాదులు
**నీరామణి** :వర్షర్తువు
**నీరారు** :తడిఆరు, ఎండు
**నీరాళం** :ఒకవిధమైన రంగు, స్వచ్ఛమైనది

**నీరు** :బూడిద, జలం
**నీరుకట్టు** :ఒకరకం నీటిపాము, మూత్రం కట్టు అయ్యే జబ్బు
**నీరుకాకి** :ఒకరకంకాకి
**నీరుకారిపోవు** :దిగాలుపడిపోవు
**నీరుకోడి** :ఒకరకంపక్షి
**నీరుచిచ్చు** :బడబాగ్ని, సముద్రంలోపల ఉండే అగ్ని
**నీరుటెంకి** :జలాశం
**నీరుతాలుపు** :మేఘం
**నీరుతాల్పు** :మేఘం
**నీరుతిత్తి** :నీటితిత్తు
**నీరుతుట్ర** :నీరుకట్టె
**నీరుపాప** :నిప్పు, నీటిలో ఉండే ఒకప్రాణి, నీటిమనిషి
**నీరుదాలుపు** :మేఘం
**నీరుదాల్పు** :మేఘం
**నీరుపిల్లి** :ఒక రకం పిల్లి
**నీరుపుట్టువు** :శంఖం
**నీరుపోత** :జలక్రీడ
**నీరుపోయు** :నీరుపట్టు, కొవ్వెక్కు
**నీరుమోపరి** :కలశం, మేఘం
**నీరుమోయు** :నీరుపట్టు, గర్భిణి అగు
**నీరుల్లి** :ఎర్రగడ్డ, ఉల్లిపాయ
**నీరువామి** :జలరాశి, సముద్రం
**నీరూపం** :రూపం లేనిది, గాలి, ఆకాశం
**నీరెండ** :లేత ఎండ, కొంచెం పాటి యెండ
**నీర్వామి** :జలరాశి, సముద్రం
**నీలం** :నల్లనిది, నలుపురంగు, నీలమణి, మచ్చ, మైలతుత్తం, నీలిమందు
**నీలకం** :నల్లనిది, మైలతుత్తం, తుమ్మెద
**నీలకంఠుడు** :శివుడు
**నీలకంధరుడు** :శివుడు
**నీలగ్రీవం** :నల్లని ముఖం
**నీలపంకం** :నల్లని బురద
**నీలపత్రం** :నల్లని ఆకులు గలది, దానిమ్మ, నల్లతామర, నల్లని ఆకు
**నీలపురాయి** :నీలమణి
**నీలపుష్పక** :అవిసె చెట్టు, నల్లదింటెన
**నీలఫల** :నేరేడు చెట్టు
**నీలమణి** :నీలం రాయి
**నీలలోహిత** :నేలనేరేడు, పార్వతి
**నీలలోహితుడు** :కంఠంలో నలుపు జుట్టులో ఎరుపు గలవాడు, శివుడు
**నీలవేణి** :నల్లని జడ గలది
**నీలాంజన** :మెరుపుతీగ
**నీలాంబరి** :ఒకానొక రాగం
**నీలాంబరుడు** :నల్లని వస్త్రాలు గలవాడు, బలరాముడు, శని, నిర్రృతి
**నీలాపనింద** :నిష్కారణంగా కలిగిన నింద
**నీలాబ్జం** :నల్లకలువ
**నీలి** :నల్లని వస్త్రం, నలుపు, నల్లనిది, దుష్టురాలు
**నీలిమ** :నలుపు
**నీలివార్త** :గాలివార్త
**నీలుగు** :చచ్చు, ఒళ్ళు విరుచుకొను, గర్వించు, ఒళ్ళుపెంచు
**నీలోత్పలం** :నల్లకలువ
**నీళ్ళదొర** :నీటికి అధిపతి, వరుణుడు
**నీళ్ళాడు** :స్నానం చేయు, ప్రసవించు

**నీవృత్తు** :దేశం, గ్రామం
**నీవ్రం** :ఇంటిచూరు, అడవి, చక్రం చుట్టు కమ్మి, రేవతీ నక్షత్రం
**నీహారం** :మంచుగడ్డ
**నీహారిక** :మంచు

## ను

**నుంకు** :పస్తు, ఉపవాసం
**నుంగు** :తాటిపండు
**నుక్కట** :కదలటం, బాధ
**నుగ్గాడు** :పొడిచేయు, పాడుచేయు, వధించు, ఖండించు
**నుగ్గు** :నలుగు, పొడి, ముక్క, గుంపు
**నుడి** :మాట, వాక్యం
**నుడికారం** :చమత్కారం, సరసమైనది
**నుడుగు** :చెప్పు, మాటలాడు, జపం చేయు, చదువు, మాట, నానుడి
**నుడుగురేడు** :బృహస్పతి
**నుడువరి** :మాటలమారి, వాచాలుడు
**నుడువు** :చెప్పు
**నుడువులరేడు** :బృహస్పతి
**నుతి** :స్తోత్రం, పొగడ్త
**నుతించు** :పొగడు
**నుతినాడు** :పొగడు
**నుతియించు** :పొగడు
**నుదురు** :నొసలు, ఫాలం
**నును** :నున్ననిది, మెత్తనిది, లేతది, అల్పమైనది, ఎక్కువైనది, చక్కనిది
**నున్న** :నునుపైనది, ఎచ్చుతగ్గులు లేనిది
**నుయ్యి** :బావి
**నురిపిడి** :నూర్పు, వరి మొ. గడ్డితో ఉన్న ధాన్యాన్ని వేరుచేయటం
**నురుగు** :నర్వు, ఫేనం
**నురుపు** :నురుచు, ధాన్యాదుల్ని కాళ్ళతో నలుపు
**నురుము** :పొడిచేయు
**నుర్గు** :నులుగు, పొడి, ముక్కగుంపు
**నులకమంచం** :నులకతో నేసిన మంచం
**నులికొమ్ముమెకం** :మగజింక
నులిజేయు :చిక్కులుపడచేయు, పొడిచేయు
**నులివు** :పొడిచేయటం, ఆభరణ విశేషం
**నులివెచ్చ** :కొంచెం వేడి
**నులివెట్టు** :మెలిపెట్టు
**నులివేడి** :కొంచెం వేడి, నులివెచ్చ
**నులుపు** :నలగగొట్టు
**నులుము** :మెలిపెట్టు, గట్టిగా నొక్కు, నలుపుకొను, బలవంతంగా కొను, పెల్లగించు, చంపు
**నుల్పు** :నలగ్గొట్టు
**నువ్వుపిండి** :తెలగపిండి, నూనె తీసిన నువ్వులపిండి
**నువ్వులు** :తిలలు
**నుసలు** :కదులు, పట్టుకొను, ప్రయత్నించు, ఆడితప్పు, ఏమరు
**నుసి** :పురుగులు తొలవగా రాలే చెట్టు పొడి
**నుసిపురుగు** :మానుతొల్చే ఒకరకం పురుగు, విరేచనంలో పడే చిన్న పురుగు
**నుసురు** :తొలగు, అపసరిల్లు
**నుసుమ** :ఎండాకాలంలో కంట్లో ముసిరే చిన్నదోమ

## నూ

**నూకలు** :బియ్యపుముక్కలు
**నూకు** :తోలు, గెంటు, పడదోయు, తోపుడు

**నూగారు** :బొడ్డుకింది భాగంలోని వెంట్రుకలు

**నూగులు** :తిలలు

**నూతనం** :కొత్తది

**నూతికప్ప** :మిడిమిడి జ్ఞానం గల వ్యక్తి, నూతిలోని కప్పవలె ఇతరవిషయాలు తెలియనివాడు

**నూనియ** :తైలం, చమురు

**నూనూగుమీసం** :వచ్చీరానిమీసం

**నూనె** :తైలం

**నూనెముడి** :జారుముడి

**నూపురం** :మంజీర, అందె

**నూయి** :బావి

**నూరిపోయు** :నాటేటట్లుచెప్పు, బాగా బోధించు

**నూరు** :సన్నెకల్లుపై మెత్తగాచేయు, వంద

**నూరురాయి** :సన్నికల్లు

**నూలు** :పత్తి వడికిన పోగు, దారం, తామర మొ.వాటి దారం

**నూలుకొను** :పురికొను, చక్కబడు, పూను కొను, ఒప్పుకొను, చిక్కబడు, స్థిరపడు, సమ్మతించు, వ్యాపించు

**నూలుచుట్ట** :నూలుదారపు కట్ట

**నూల్కొను** :పురికొను, చక్కబడు, పూనుకొను, ఒప్పుకొను, చిక్కబడు, స్థిరపడు, సమ్మతించు, వ్యాపించు

**నువ్వులు** :తిలలు

## నృ

**నృగుడు** :ఒకరాజు, వైవస్వత మనువు, పుత్రుడు

**నృతి** :నర్తనం, నాట్యం

**నృత్తం** :నాట్యం

**నృత్తశాల** :నృత్యశాల, నర్తనశాల

**నృత్యం** :నాట్యం

**నృత్యప్రియుడు** :తాండవనృత్య ప్రియుడు, శివుడు

**నృత్యశాల** :నాట్యగృహం

**నృధర్ముడు** :మనుష్య ధర్మం కలవాడు, కుబేరుడు

**నృపకుంజరం** :పట్టపుటేనుగు

**నృపతి** :రాజు

**నృపాలుడు** :రాజు

**నృపుడు** :రాజు

**నృశంసుడు** :మనుష్యుల్ని హింసించే వాడు, ఘాతకుడు

**నృసేనం** :మనుష్యసేన, పదాతి

## నె

**నెంజలి** :మనోవ్యథ

**నెక్కొను** :నెలవుకొను, నివసించు, స్థిరపడు, తగులు, ప్రసరించు, వ్యాపించు, పుట్టు సిద్ధించు

**నెక్కొల్పు** :పాదుకొలుపు, ఉంచు

**నెగడు** :బయటపడు, ప్రసిద్ధికెక్కు, వృద్ధి పొందు, యత్నించు

**నెగడ్త** :ప్రసిద్ధి, ప్రఖ్యాతి

**నెగయు** :ఎగురు, పైకిలేచు, బయల్వెడలు

**నెగుడు** :బయలుపడు, ప్రసిద్ధికెక్కు

**నెగులు** :బాధ, కష్టం, దు:ఖం, కీడు, ఆపద

**నెగ్గడం** :సమ్మర్దం, తొక్కటం

**నెగ్గు** :నెరవేరు, సిద్ధించు

**నెచ్చెలి** :ప్రాణస్నేహితురాలు, ప్రాణ స్నేహితుడు

**నెచ్చెలికత్తె** :ప్రాణస్నేహితురాలు

**నెట్టం** :శిరస్త్రాణం, గుండ్రపాగ

**నెట్టికసీల** :వేలిగనుపులోని సీల, బ్రహ్మచారిణి

**నెట్టు** :గెంటు తోయు, మిక్కుటమగు గెంటు, తోపు

**నెట్టె** :జట, ఉద్ది

**నెత్త** :ఒక రకం చిన్న చేప

**నెత్తం** :పాచికలాట, పందెం, కొండమీద చదును ప్రదేశం

**నెత్తపలక** :జూదపుబల్ల

**నెత్తరి** :చక్కనివళి, కడుపుమీది ముడత

**నెత్తి** :తల, శిరసు

**నెత్తురు** :రక్తం

**నెత్తురుగందు** :ఒంటిపై రక్తం తేరుతున్న లేతపిట్ట, జొత్తుపాప

**నెత్తురుపొత్తు** :ప్రాణస్నేహితుడు

**నెత్తురుప్రొద్దు** :మధ్యాహ్నం

**నెత్తురువారు** :రక్తం స్రవించు

**నెనడు** :ఎముకలలోని కొవ్వు

**నెనరు** :ప్రేమ, స్నేహం, మోహం, మచ్చిక, దయ, ప్రియమైనది, విశ్వాసం గలది

**నెప్పుకొను** :నెలకొను, పాదుకొను

**నెమరు** :పశువులు మింగిన ఆహారాన్ని నోటిలోకి తెచ్చుకొని చక్కగా నమలటం, స్మృతి

**నెమలి** :మయూరం

**నెమలిజుట్టు** :ఒకరకంచెట్టు

**నెమలిపురికన్ను** :నెమలి ఈక

**నెమలియడుగు** :నెమలి వృక్షం

**నెముక** :ఎముక

**నెమ్మది** :నిండుమనస్సు

**నెమ్మి** :నెమలి, ఒకరకంచెట్టు, ప్రేమ, అనురాగం, అనుగ్రహం, ఆసక్తి

**నెమ్మిరవుతు** :సంతోషం, కుమారస్వామి

**నెమ్మిరేడు** :నెమ్మిరవుతు, కుమారస్వామి

**నెమ్మిరౌతు** :కుమారస్వామి

**నెమ్ము** :తడి, బండి చక్రానికి చుట్టు ఉండే కమ్మి

**నెయి** :ఆజ్యం, చమురు

**నెయ్యం** :స్నేహం, అనురాగం, సంతోషం, ఆసక్తి, చుట్టరికం, ప్రియమైనది, అనుకూల మైనది

**నెయ్యపుగలను** :ప్రణయకలహం

**నెయ్యపుగినుక** :ప్రణయకలహం

**నెయ్యపుటలుక** :ప్రణయకలహం

**నెయ్యపురేడు** :మన్మథుడు

**నెయ్యమాడు** :చెలిమిచేయు, స్నేహంచేయు

**నెయ్యి** :చమురు, ఆజ్యం

**నెయ్యుడు** :మిత్రుడు, స్నేహితుడు, ఇష్టుడు

**నెరక** :వెంట్రుక

**నెరకులాడు** :ఆయువుపట్టున గుచ్చుకొను

**నెరజాణ** :మిక్కిలి నేర్పు గల స్త్రీ

**నెరడు** :విషమం, ఎచ్చుతగ్గులు కలది

**నెరయు** :నిండు, అతిశయించు, వ్యాపించు, బెదిరిపడు, చక్కగా జరుగు, ప్రకాశించు

**నెరవణి** :పరిపూర్ణత, యుక్తి, చమత్కారం

**నెరవాది** :జాణతనం, నేర్పరితనం

**నెరవు** :నిండుతనం, వ్యాపనం, సమృద్ధ మైనది, విశాలమైనది

**నెరవేరు** :సిద్ధించు, ముగియు

**నెరసంజ** :నిండుసంజ

**నెరసు** :అశ్వశిక్షాభేదం
**నెరా** :పూర్తిగా, ఏమాత్రం
**నెరి** :అందం,ఒప్పిదం, సుస్వభావం, క్రమం, పౌరుషం సాహసం, విధం, పక్షం, ధర్మం
**నెరిక** :వస్త్రపుకుచ్చె, పింజె, పైటపావడ
**నెరిపట్టు** :ఒకరకం పట్టువస్త్రం
**నెరిపడు** :యధాస్థితికి వచ్చు,కుదుటపడు
**నెరియ** :బీట, పగులు
**నెరె** :బీట, పగులు
**నెల** :చంద్రుడు, వెన్నెల, మాసం, పున్నమి, స్త్రీలు తలకు పెట్టుకొనే నగ
**నెలకువ** :స్థానం, ప్రదేశం
**నెలకూన** :బాలచంద్రుడు
**నెలకొను** :పాదుకొను, కుదురుపడు
**నెలగ** :ధనం
**నెలచూలి** :సముద్రం
**నెలత** :స్త్రీ
**నెలతప్పు** :గర్భిణి అగు
**నెలతాలుపు** :శివుడు
**నెలతాల్పు** :శివుడు
**నెలతుక** :స్త్రీ
**నెలత్రావడం** :చకోరపక్షి
**నెలదిండి** :చకోరపక్షి
**నెలపాలు** :చంద్రకళ
**నెలబాల** :రుతుమతి
**నెలమొలక** :బాలచంద్రుడు
**నెలమొల్క** :బాలచంద్రుడు
**నెలయల్లుడు** :మన్మథుడు
**నెలరేక** :చంద్రరేక
**నెలవంక** :నెలకూన, బాలచంద్రుడు
**నెలవంకకోల** :అర్ధచంద్రబాణం
**నెలవత్తి** :పోకపలుకు
**నెలవరి** :కాపురంఉండేవాడు, పరిచయం గలవాడు
**నెలవారం** :నిలిచే స్థలం
**నెలవీడు** :ఉనికి పట్టు అయిన పురం
**నెలవీసం** :చంద్రకళ
**నెలవుకొను** :పాదుకొను, స్థిరపడు
**నెలవెలుగు** :చంద్రకాంతి, వెన్నెల
**నెల్లూరిమొలకొలుకులు** :నెల్లూరుజిల్లాలో పండించే ఒకరకం వరిధాన్యం
**నెళవరి** :పరిచయంగలవాడు, గుట్టు తెలిసినవాడు
**నెళవు** :రహస్యం, మర్మస్థానం, అలవాటు, సమంజసం
**నెవ్వ** :లేమి, దారిద్ర్యం, ఆయాసం, దు:ఖం

## నే

**నేజం** :చిల్లకోల, తోమరం
**నేటించు** :సత్యం చెప్పు
**నేటు** :సత్యం, నిజం
**నేడు** :ఈనాడు, ఇప్పుడు
**నేత** :బట్టలు నేయటం
**నేతరి** :నేతకాడు
**నేతిసముద్రం** :మగ్గం
**నేత్రం** :కన్ను, వస్త్రం, కవ్వపుతాడు
**నేత్రజలం** :కన్నీరు
**నేత్రపర్యంతం** :కంటివరకు ఉండేది, కడ కన్ను
**నేత్రపిండం** :నేత్ర గోళకం, పిల్లి
**నేత్రమూలం** :కంటికొలకు

**నేత్రయోని** :ఇంద్రుడు, చంద్రుడు

**నేత్రరోగములు** :కంటి జబ్బులు

**నేత్రుడు** :కళ్ళు గలవాడు

**నేపథ్యం** :భూషణం, వేషం, తెరలోపలి భాగం

**నేమకం** :నేమం, నియమం

**నేమి** :బండిచక్రం చుట్టూ ఉన్న ఇనుపకమ్మి, గాడిద, వజ్రాయుధం

**నేయం** :స్నేహం

**నేరం** :తప్పు, అపరాధం

**నేరాజు** :సరిగతో నేసినది (వస్త్రం మొ.)

**నేరిమి** :సామర్థ్యం

**నేరుపుకాడు** :సమర్థుడు, చతురుడు

**నేరేడు** :జంబూవృక్షం

**నేర్చు** :అభ్యసించు

**నేర్పరి** :నేర్పు కలవాడు, చతురుడు

**నేర్పు** :సామర్థ్యం, అభ్యసింపజేయు

**నేర్పులాడి** :నైపుణ్యం కల స్త్రీ

**నేర్మి** :సామర్థ్యం

**నేల** :భూమి, భూలోకం, చోటు, దేశం, మన్ను

**నేలకుదెచ్చు** :నశింపజేయు

**నేలగలయు** :మట్టిపాలగు

**నేలచూలి** :భూజాత, సీత

**నేలచెట్టు** :ఒకరకంచెట్టు

**నేలతాలుపు** :పర్వతం

**నేలపట్టి** :సీత

**నేలపల్లటీ** :ఒక రకం పావురం

**నేలబొగ్గు** :గని నుండి తీసినబొగ్గు

**నేలమట్టం** :నేలతో సమానమైనది, నాశనం చేయబడింది

**నేలమాలిగ** :భూగృహం, భూమిలోపలి ఇల్లు

**నేలమాలె** :భూగృహం, భూమి లోపలి ఇల్లు

**నేలమాళియ** :భూగృహం, భూమిలోపలి ఇల్లు

**నేలమొలత్రాడు** :సముద్రం

**నేలరేడు** :రాజు

**నేలవేల్పు** :బ్రాహ్మణుడు

**నేస్తం** :మిత్రుడు

**నేస్తకత్తె** :స్నేహితురాలు

**నేస్తకాడు** :మిత్రుడు

**నేహరం** :మణులు గుచ్చిన హారం

## నై

**నైగనిగ్యం** :నిగనిగలాడటం

**నైచికి** :ఉత్తమమైన ఆవు

**నైజం** :తనది, స్వాభావికమైనది

**నైతలం** :నరకం

**నైదాఘం** :గ్రీష్మరుతువు, వేసవికాలం

**నైదేశికుడు** :నిదేశం చేసేవాడు, సేవకుడు

**నైపథ్యం** :నేపధ్యం, తెరలోపలి భాగం, వేషం, భూషణం

**నైపాళికం** :నేపాలదేశంలో పుట్టినది, రాగి

**నైపుణ్యం** :నేర్పరితనం

**నైమిత్తకుడు** :శకునశాస్త్రం తెలిసినవాడు

**నైయాయికుడు** :న్యాయశాస్త్రం తెలిసినవాడు

**నైరాశ్యం** :ఆశ లేనితనం, ఆశ వదులుకోవటం

**నైర్మల్యం** :నిర్మలత్వం, భోగ్యవస్తువులందలి వైరాగ్యం

నైల్యం:నీలత్వం, నల్లదనం

**నైవేద్యం** :దేవతలకు నివేదింపదగిన వస్తువు

**నైష్ఠికుడు** :మరణం వరకు బ్రహ్మచర్యం కలిగి గురుకులంలో ఉండేవాడు, నిష్ఠ కల వాడు

**నైసర్గికం** :స్వాభావికమైనది

**నైస్త్రింశికుడు** :కత్తి ఆయుధంగా గలవాడు

**నైస్స్వ్యం** :దారిద్ర్యం

## నొ

**నొంచు** :నొప్పించు

**నొక్కు** :నలుపు, నలుగజేయు

**నొగ** :బండికాడికి కట్టే కఱ్ఱ

**నొచ్చిళ్లు** :చొంగ

**నొచ్చు** :బాధపడు, కష్టపడు

**నొడికారం** :మాటలలోచమత్కారం

**నొడికారి** :మాటలలో చమత్కారం కలవాడు

**నొడుగు** :చెప్పు

**నొడువరి** :వాచాలుడు

**నొడువు** :చెప్పు, మాటలాడు, జపం చేయు, చదువు, మాట, నానుడి

**నొప్పి** :బాధ

**నొప్పించు** :బాధపెట్టు

**నొప్పిగుంటి** :వ్యాధిగ్రస్తుడు

**నొప్పులు** :ప్రసవ వేదన, పురిటి నొప్పులు, అవయవాల నొప్పులు

**నొల్లు** :చప్పరించు, పోగుచేయు

**నొవ్వి** :వేదన, బాధ

**నొవ్వు** :వేదన, బాధ

**నొసలు** :నుదురు, లలాటం

## నో

**నోదకుడు** :ప్రేరకుడు, తొలగించేవాడు

**నోము** :వ్రతం, యజ్ఞం, వ్రతఫలం. క్రి. ఆచరించు, పూజించు, పోగొట్టు

**నోయు** :నొచ్చు, బాధపడు

**నోరు** :ఆస్యం, వాయి

**నోరులేనివాడు** :పొందికగా మాటలాడలేని వాడు

**నోవరి** :వ్యాధిగ్రస్తుడు

## నౌ

**నౌక** :నావ, ఓడ

**నౌకరి** :సేవ

**నౌకరు** :సేవకుడు

**నౌకాదండం** :నావను నడిపే తెడ్డు

**నౌకు** :పల్లంగా ఉన్న, మొఱ్ఱి

**నౌజు** :భక్ష్యవిశేషం

**నౌబత్తు** :చర్మవాద్య విశేషం

**నౌరు** :మృదువైనది, మెత్తనైనది

## న్య

**న్యక్కరణం** :తిరస్కారం

**న్యక్కారం** :తిరస్కారం

**న్యక్షం** :నీచమైనది, సమస్తమైనది, సాకల్యం, మహిషతృణం

**న్యగ్భావం** :నీచత్వం, నీచంగాచేయటం

**న్యసించు** :ఉంచు, ఇల్లడపెట్టు, తాకు

## న్యా

**న్యాయం** :ధర్మం, పద్ధతి, తగవు, న్యాయ శాస్త్రం

**న్యాయసభ** :తీర్పులు చెప్పేసభ, న్యాయస్థానం

**న్యాయస్థానం** :న్యాయం చెప్పేచోటు

**న్యాయాధికారి** :న్యాయం చెప్పే అధికారి

**న్యాయాధిపతి** :న్యాయం చెప్పే అధిపతి

**న్యాసం** :ఉంచడం, ఒకరి దగ్గర దాచిన ద్రవ్యం, అర్పణం, సన్యాసం

## న్యూ

**న్యూనం** :తక్కువ, నింద్యం

## ప

**పంకం** :బురద

**పంకజం** :బురదలో పుట్టేది,పద్మం

**పంకరుహం** :బురదలో పుట్టేది, పంకజం

**పంకారం** :నాచు, సేతువు, మెట్టు, నీటిగొజ్జగ చెట్ట

**పంకించు** :బురద పట్టించు, అంకితంచేయు

**పంకేజం** :పద్మం

**పంక్తి** :వరుస, బువ్వపుబంతి, సజాతీయ సంఘం, పది

**పంక్తిభోజనం** :సజాతీయులు వరసగా కూర్చుని చేసే భోజనం

**పంక్తిరథుడు** :దశరథుడు

**పంగం** :పన్ను, నాలుగోవంతు పన్ను

**పంగటికాళ్లవాడు** :దొడ్డికాళ్ళవాడు

**పంగిడి** :ఏనుగులు పడటానికితవ్విన గొయ్యి

**పంగెన** :ఏనుగులు పడటానికి తవ్వినగొయ్యి

**పంచ** :వసారా, అండ, కొండపార్శ్వ ప్రదేశం

**పంచకం** :అయిదు, అయిదువెల, అయిదు అంశాలు వున్న, అయిదింటి సమూహం, యుద్ధభూమి

**పంచకళ్యాణి** :శుభలక్షణాలు గల ఒకరకం గుఱ్ఱం

**పంచగుప్తం** :రహస్యమైన అయిదు అవయవాలు (తల, నాలుగు కాళ్ళు) కలది, తాబేలు

**పంచజనుడు** :పంచభూతాలనుండి పుట్టిన వాడు, ఒక రాక్షసుడు, పురుషుడు

**పంచత్వం** :పంచభూతాల్లో కలవటం, చావు, అయిదింటి ధర్మం

**పంచదశి** :పదిహేనోతిథి (పున్నమి, అమావాస్య), పదిహేను ప్రకరణాలు గలగ్రంథం

**పంచదార** :చక్కెర

**పంచనఖం** :అయిదు గోళ్ళుగలది, అయిదు గోళ్ళు గల జంతువు, చెవులపిల్లి, ఏనుగు తాబేలు, సింహం, పులి మొ.

**పంచపాళి** :వసారా, కొండ పక్క ప్రదేశం, అండ

**పంచబంగాళం** :చెల్లాచెదరు, కంటికి కనపడనిది

**పంచబాణుడు** :మన్మథుడు

**పంచభద్రం** :అయిదు మంచిగుణాలు, అయిదు మంచి వస్తువులు (కూర మొ.) అయిదు శుభలక్షణాలు (గుఱ్ఱం మొ)

**పంచమం** :అయిదవది, పంచమస్వరం, రాగభేదం, అనునాసికం, మైథునం

**పంచమంగళం** :అయిదు మంచి సుడులు ఏనుగు, అయిదు మంచి సుడులు గల గుఱ్ఱం, సొంటి, నేలవేము మొ. అయిదు వస్తువులతో చేసిన కషాయం

**పంచముఖుడు** :అయిదు ముఖాలు గలవాడు, శివుడు

**పంచరస** :ఉసిరికాయ
**పంచలాంగలకం** :అయిదు నాగళ్ళతో సేద్యం చేయదగినంత భూమిని దానం చేయటం
**పంచవక్త్రుడు** :అయిదు ముఖాలు గలవాడు, శివుడు
**పంచవటం** :యజ్ఞోపవీతం, జందెం
**పంచవింశతి** :ఇరవై అయిదు
**పంచశరుడు** :మన్మథుడు
**పంచశాఖం** :అయిదు శాఖలుగలది, చేయి, ఏనుగు
**పంచాంగం** :అయిదు అంగాలు గలది, తాబేలు, ఒకరకం గుర్రం, తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలు తెలిపేగ్రంథం
**పంచాంగుళం** :ఐదు అంగుళాలు కలది
**పంచాననం** :సింహం
**పంచాననుడు** :శివుడు
**పంచారి** :వృక్షవిశేషం
**పంచాలి** :నెత్తపలక, సంగీతవిశేషం
**పంచాస్యం** :సింహం
**పంచితం** :గోమూత్రం, పశుమూత్రం
**పంచియ** :పురుషులు కట్టుకొనే పొడవైన వస్త్రం, తలగుడ్డ
**పంచు** :విభాగించు, విభజించు
**పంచె** :అధోవస్త్రం, ధోవతి, తలగుడ్డ
**పంజరం** :పక్షులు మొ. వాటిగూడు, ఎముకుల గూడు, కలియుగం, పశువుకు ఇచ్చే నీరాజనం
**పంజు** :కాగడా, స్తంభం, ఒక రకం దివిటీ
**పంజె** :నీచమైనది, పిరికితనంగలది, ధనహీనమైనది
**పంట** :సస్యాదులు ఫలించడం, కృషి, వ్యవసాయ సన్నాహం,పాపపుణ్యాలఫలం ఒక శూద్రజాతి, భూమి
**పంటకాపు** :కృషీవలుడు, రైతు
**పంటకారు** :పంటకాలం, శరదృతువు
**పంటనెలత** :పంటజాతి స్త్రీ
**పంటపూబోడి** :పంటజాతి స్త్రీ
**పంటవలతి** :పంటజాతి స్త్రీ
**పంటి** :కుండ, వేగంగా నీళ్ళు ముంచుకోదగిన కుండ
**పండ** :నిజాన్ని గ్రహించే బుద్ధి, జ్ఞానం
**పండం** :నిష్ఫలమైనది, వమ్మయినది
**పండగనెల** :ధనుర్మాసం, సంక్రాంతి పండుగ నెల
**పండితమం** :పాండిత్యం
**పండితుడు** :జ్ఞానవంతుడు, బుద్ధిమంతుడు
**పండు** :ఫలించు, ఫలవంతమగు, సిద్ధించు, ముదియు, కలుగు, నెగ్గు,సమాప్తమగు, ముదురు, ముసలిది, ముసలివాడు
**పండుగ** :పర్వదినం
**పండుకొను** :శయనించు
**పండువెన్నెల** :నిండువెన్నెల
**పండ్లపాచి** :పళ్ళపై పేరుకొనే తెల్లని పదార్థం
**పంతం** :పోటి, ప్రతిజ్ఞ, పౌరుషం, పద్ధతి, శపథం, పౌరుషవాక్యాలు, పట్టుదల, న్యాయం విణ. తగినది
**పంతగించు** :పట్టుపట్టు
**పంతములాడు** :పోటీపడు, పౌరుషం చూపించు
**పంతులమ్మ** :ఉపాధ్యాయిని

**పంతువరాళి** :ఒకరాగం
**పంద** :పిరికి
**పందతనం** :పిరికితనం
**పంది** :సూకరం
**పందికూత** :పంది అరుపు
**పందికొక్కు** :మూషిత
**పందిపోటు** :పందీటి, పందిని పొడిచే ఈటె
**పందియము** :పందెం
**పందిరి** :గుంజలు నాటి, పైన కొయ్యలు కట్టి కొబ్బరి ఆకులు మొ.కప్పినవి
**పందిరిపెట్టు** :ఆక్రమించు, ఆవరించు, వశపరచుకొను
**పందిరిమంచం** :పందిరి కల మంచం
**పందెం** :జూదం మొ. వాటిలో ఓడినవాడు గెలిచిన వానికిచ్చే విధంగా ఒడ్డిన డబ్బు, దస్కం
**పందెకాడు** :పందెం పెట్టి కోడి మొ. వాటిని జగడానికి విడిచేవాడు
**పంపకం** :పంచటం, పంపటం
**పంపిడు** :ఆజ్ఞాపించు
**పంపు** :పంపించు, పోవజేయు, ప్రయోగించు, ఆజ్ఞాపించు, విధించు, ఆజ్ఞ, నియోగం, భాగం, పొలం, ఆజ్ఞాపించబడిన పని
**పంపుచేయు** :ప్రయోగించు, కొట్టు, ఆజ్ఞను నిర్వర్తించు
**పంబు** :అతిశయించు, హెచ్చు, ఉత్కృష్టమగు, గొప్పదగు, విజృంభించు, వ్యాపించు, ఒప్పు, కలుగు, ఎద్దు మీద వేసే పెద్ద సిద్దె, డేరాతాడు
**పకీరు** :మహమ్మదీయ సన్యాసి
**పక్క** :పార్శ్వం, పక్షం, పడక
**పక్కం** :తోడు, నెలలో సగం
**పక్కణం** :బోయపల్లె
**పక్కి** :పులుగు, పక్షి
**పక్కిదొర** :గరుత్మంతుడు, ఖగేశ్వరుడు
**పక్కియ** :చేపలలో ఒకరకం, పిచులం
**పక్కు** :పుండుపై ఏర్పడ్డ చెక్కు, బీట, పగులు నవ్వటంలోని ధ్వని అనుకరణ
**పక్కె** :పిచులం (పక్కియ యొక్క రూపాంతరం). చేపలలో ఒక రకం
**పక్కెరాలు** :అంత:పురంలో వుండే కావలికత్తె
**పక్త** :వండేవాడు, అరిగించేది, జీర్ణంచేసేది, అగ్ని, జఠరాగ్ని
**పక్వం** :పరిపాకం పొందినది, వండినది, పూర్ణంగా ఎదిగినది, చేటు మూడినది, వండబడినది, జీర్ణించినది, పాకం
**పక్వరసం** :వండబడిన అన్నగూడాదుల రసం, మద్యం
**పక్షం** :నెలలో పదిహేనురోజులు, రెక్క, పక్క పగ, బలం, చెలికాడు, సహాయుడు
**పక్షకం** :పక్షవాకిలి, దొడ్డివాకిలి, పక్షం, పక్క పక్షశాల, పక్కటిల్లు
**పక్షచరుడు** :చంద్రుడు, పార్శ్వచరుడు, పక్కన తిరిగే సేవకుడు
**పక్షపాతం** :ఒక పక్కకు వంగటం, ఒక పక్షాన్ని సమర్థించటం
**పక్షపాతి** :పక్షపాతం కలవాడు
**పక్షపాతం** :శరీరాన్ని ఒక పక్కకు ఒరగజేసే రోగం
**పక్షాంగం** :అహోరాత్రం, వాసరం

**పక్షాంతం** :పున్నమి, అమావాస్య
**పక్షి** :పులుగు, చిలుక మొదలైనవి
**పక్షిఈక** :పక్షి రెక్కలోని ఈక
**పక్షిగూడు** :పక్షి యొక్క నివాసం
**పక్షిగ్రుడ్డు** :పక్షి యొక్క అండం
**పక్షిణి** :రెండు పగళ్లతో కూడిన రాత్రి, రాత్రి, పున్నమ, ఆడపక్షి
**పక్షిరాజు** :పక్షులకురాజు (గరుడుడు, జటాయువు, మొదలైనవి)
**పక్ష్మం** :రెప్ప వెంట్రుక
**పగ** :విరోధం, విరోధి
**పగటిరేడు** :సూర్యుడు
**పగటివేల్పు** :సూర్యుడు, అహస్కరుడు
**పగటు** :ప్రకటించు, ప్రకాశం, లావణ్యం
**పగడం** :మణివిశేషం, ప్రవాళం నవ రత్నాలలో ఒకటి, విద్రుమం
**పగడసాల** :స్నేహితులాడే జూదం, పాచికల ఆట, జూదపు పలక
**పగతుడు** :శత్రువు
**పగదాయ** :పగతుడు, శత్రువు
**పగదారి** :పగ ధరించేవాడు, శత్రువు
**పగపట్టు** :పగగొను, వైరంపూను, ద్వేషించు
**పగబట్టు** :పగగొను, వైరంపూను,ద్వేషించు
**పగలు** :దివాభాగం, మధ్యాహ్నం
**పగవాడు** :శత్రువు, విరోధి
**పగిడి** :అద్దెకు ఉండేవారు ముందుగా ఇచ్చే సొమ్ము
**పగిడీ** :ఉపద, కానుక, కప్పం, పన్ను, పగిడి
**పగిది** :రీతి, విధం, ప్రకారం
**పగులగొట్టు** :పగుల్చు, భేదించు
**పగులు** :బద్దలగు, భేదిల్లు, చినుగు, బెదురు, చీలిక, బీట
**పగ్గం** :పెద్దతాడు, రజ్జువు, కవ్వపుతాడు
**పచంపచ** :మాచిపసుపు, చంపకం
**పచరణ** :ముఖ ప్రీతి వచనం, ఇచ్చకం
**పచరించు** :ప్రవర్తించు, మెలుగు, విహరించు, ప్రసరింపజేయు
**పచారం** :అంగడి, నడవ
**పచారి** :చిల్లర దినుసులు అమ్మేవాడు, వర్తకుడు
**పచారించు** :ప్రసరింపజేయు, వ్యాపింప జేయు, పుట్టించు, కలిగించు
**పచేరం** :విహారం
**పచేలుకుడు** :వంటవాడు, పాకకర్త
**పచ్చ** :ఆకుపచ్చని వర్ణం, హరితవర్ణం, పసుపు, పచ్చవన్నె, మరకతమణి, ధనం
**పచ్చకప్పూరం** :చల్లదనం, ఒక సుగంధ ద్రవ్యం
**పచ్చకన్నులమెకం** :హర్యక్షం, సింహం
**పచ్చకర్పూరం** :చల్లదనం, పరిమళమున్న ఒక సుగంధ ద్రవ్యం
**పచ్చచందనం** :హరిచందనం, గంధం
**పచ్చడం** :వస్త్రం, పైబట్ట, కట్టుబట్ట
**పచ్చడి** :ఉపదంశం, పప్పుదినుసులను గాని, కూరగాయ దినుసులనుగాని ముద్దగా రుబ్బి చేసే వ్యంజన విశేషం
**పచ్చపిట్ట** :పసుపు రంగు రెక్కలు గల పిట్ట, చిలుక
**పచ్చపులుగు** :పచ్చని పిట్ట, హారీతం, పక్షి విశేషం
**పచ్చపెసలు** :ముద్గధాన్యవిశేషం, ఖండేరం

**పచ్చుబొట్టు** :పచ్చాకుబొట్టు, పచ్చాకు పసరుతో పొడిచేబొట్టు
**పచ్చుబ్రాలు** :శోభనాక్షతలు
**పచ్చురిటి** :పసరువన్నె పండ్లు గల కదళీ విశేషం
**పచ్చువలువదారి** :పీతాంబరధారి, విష్ణువు
**పచ్చువింటిదొర** :పచ్చ విలుతుడు, చెరకు వింటివాడు, మన్మథుడు
**పచ్చువిలుకాడు** :పచ్చని విలుతుడు, మన్మథుడు
**పచ్చువిలుతుడు** :ఇక్షుధన్వుడు, చెరకు విలుకాడు, మన్మథుడు
**పచ్చాకు** :హరితపత్రికా పత్రం, పచ్చాకు చెట్టు యొక్క ఆకు
**పచ్చి** :ఆర్ద్రం, తడిగలది, ఎండనిది, ఉడకనిది, కాగనిది, వేగనిది, కాలనిది, కొత్తది
**పచ్చిక** :పచ్చగడ్డి, పచ్చికసవు
**పచ్చికబైలు** :గడ్డిగాదం వుండేచోటు
**పచ్చీసు** :ఇరవైఅయిదు
**పచ్చెకాడు** :పశ్యతోహరుడు, చూస్తుండగానే దొంగిలించేవాడు
**పజదొర** :బ్రహ్మ, నలువ
**పజ్జ** :వెనక, సమీపం, చేరువ, తోవ
**పటం** :పాపపడగ, వస్త్రం, చిత్తరువు, తెర
**పటకం** :శిబిరం, దండు విడిసిన పట్టు, పటం, నూలుబట్ట
**పటకారు** :నిప్పులో కాచిన లోహాలను ఎత్తే పనిముట్టు
**పటకారుడు** :బట్టలునేసేవాడు, సాలెవాడు, చిత్తరువు రాసేవాడు
**పటచ్చరం** :పాతగుడ్డ, జీర్ణవస్త్రం
**పటలం** :ఇంటికప్పు, సమూహం, వృక్షం
**పటవణి** :విజృంభణం
**పటవాసం** :గుడారం, వస్త్రాలకు పరిమళం కలిగించే సుగంధద్రవ్యం
**పటాగ్రం** :కొంగు, వస్త్రం అంచు, వస్త్రం చివర
**పటాటోపం** :ఆడంబరం, దర్పం
**పటాణి** :యవనదేశపు గుర్రం,వాహనం
**పటాపంచలు** :బాగా చెడినది, చెల్లాచెదరు, చినిగినది
**పటారం** :డాబు
**పటుకారు** :నిప్పులో కాచిన లోహాదులను ఎత్తే పనిముట్టు
**పటువు** :శక్తుడు, సమర్థుడు, చతురుడు, నేర్పరి
**పటేలు** :గ్రామాధికారి
**పటోలి** :పటోలిక, పొట్ల
**పట్ట** :చెట్లు మొదలైనవాటి చర్మం, తొక్క, నార, గోగు మొదలైనవాటి నారతో వేసినగుడ్డ, నవారు
**పట్టం** :బిరుదు, ఉత్తరీయం, తలపాగ, పట్టణం, కన్ను, అధికారం, పీఠం, సింహాసనం
**పట్టకం** :రాజు దానశాసనం మొ.రాసే రాగి మొదలైన వాటి రేకు, పుండ్లు మొ. వాటికి కట్టే కట్టు పత్రం
**పట్టణం** :నగరం

**పట్టపగలు** :మధ్యాహ్నం
**పట్టపుటేనుగు** :భద్రగజం
**పట్టపుదేవి** :మహిషి, కృతాభిషేక అయిన రాజపత్ని, పట్టపురాణి
**పట్టపురాణి** :పట్టపుదేవి
**పట్టమహిషి** :పట్టపుదేవి
**పట్టాకత్తి** :ఒకరకం కత్తి
**పట్టి** :కొడుకు, కూతురు,సంతానం
**పట్టియ** :పలిక, మంచంపట్టీలు
**పట్టుకారు** :నిప్పులో కాచిన లోహాలను ఎత్తే ఒక ఇనుప పనిముట్టు, సదంశం
**పట్టుగూడు** :పట్టుపురుగు యొక్క లార్వాదశ
**పట్టుగొమ్మ** :ఆధారం, ఆశ్రయం, ఊతకోల, వాసస్థానం
**పట్టుచీర** :పట్టుతో నేయబడిన చీర
**పట్టుజీనువు** :పక్షివిశేషం, పిగిలిపిట్ట
**పట్టుదల** :వదలనిపట్టు, అభినివేశం
**పట్టుపురుగు** :ఇంద్రకోపం, పట్టునూలును కలిగించే పురుగు
**పట్టుబడి** :ఏదో ఒకదానికింద వ్యయమైన ధనం,పెట్టుబడి,మహిమ
**పట్టువస్త్రం** :పట్టుతో తయారు చేయబడిన వస్త్రం
**పట్టె** :పలక, పట్ట, మంచం మొ.వాటి పట్టె, మిద్దెయింటి మీది అడ్డదూలం
**పట్టెడ** :మంచం మొ. వాటికి అల్లే నవారు, ఎద్దు, కుక్క, గుర్రం మొ.వాటిని కట్టడానికి ఉపయోగించే నూలుతో నేసిన పట్టె
**పట్టెతిరుమణి** :పట్టివర్ధనం, తిరునామం
**పట్టెదాసరి** :వైష్ణవ మతస్థుడైన శూద్రుడు
**పట్టెనామం** :పట్టెవర్ధనం
**పట్నం** :నగరం, పట్టణం
**పఠి** :విద్వాంసుడు, వేదపాఠకుడు, చిన్న డాలు, పఠనం
**పడక** :పానుపు, మెత్త, శయ్య, మంచం, పండుకొనడం, సంభోగం
**పడకిల్లు** :శయనగృహం, పడకటిల్లు
**పడగ** :భోగం, ఫణం, ధ్వజం, టెక్కెం
**పడగపాన్పు** :విష్ణువు
**పడగపుజిట్ట** :ఒకరకం పక్షి
**పడతి** :ఆడది, స్త్రీ
**పడదన్ను** :పడేటట్టుగా తన్ను,పోగొట్టు
**పడద్రొక్కు** :చంపు, అణచు
**పడమటికడలి** :పశ్చిమ సముద్రం
**పడమటికొండ** :పశ్చిమ పర్వతం, చరమగిరి, అస్తమయపర్వతం
**పడమటిదొర** :వరుణుడు
**పడమటిసామి** :పడమటి దిక్కుకు అధిపతి, వరుణుడు
**పడమర** :పశ్చిమదిక్కు
**పడయు** :కలుగు, ఓపు, పొందు, సంపాదించు, గ్రహించు, స్వీకరించు, కను
**పడవ** :చిన్నదోనె, యుద్ధం, మిక్కిలి పలచనైనది
**పడవంజరం** :రాగవిశేషం
**పడసాల** :చావడి
**పడికట్టు** :పద్ధతి, ఏర్పాటు, క్రి.నూనె మొ. వాటిని తూచే పాత్రకు సరియెత్తు రాళ్ళు మొ.వాటిని వేసి తూచు.
**పడిగ** :పడగ

**పడిగం** :తమ్మ ఉమిసే పాత్ర, పళ్ళెం
**పడిగల్లు** :తుపాకి గుండు, ఫిరంగి గుండు
**పడిగాపు** :పంచదగ్గర కాచుకొని ఉండే సేవకుడు, వేచివుండేవాడు
**పడిగాపులుండు** :నిరీక్షించి యుండు
**పడితరము** :ఏర్పాటు, వార్షికం, ఏటేట వచ్చే మొత్తం
**పడిదియ** :చాకలి చలువలు అద్దెకివ్వటం
**పడిదియము** :ద్రవరూపంలోని వ్యంజన విశేషం
**పడియంచు** :ఒత్తి రూపమేర్పరచటానికి తొలిచిన అచ్చు
**పడవాగె** :ఎక్కటానికి సిద్ధంచేసేటపుడు చేసే గుర్రపు సవరణ
**పడిహారి** :పణిహారి,ద్వారపాలకుడు
**పడు** :శయనించు, పతనమగు, అనుభవించు, కష్టపడు
**పడుగు** :నేతలో నిడుపునూలు
**పడుచు** :కన్యక, కన్నెరికంగాని వేశ్య
**పడుచురాసి** :కన్యారాశి
**పడుపు** :వ్యభిచారం, పడుచుజేత
**పడ్డ** :తొలిచూలియావు
**పణము** :పందెం,విలువ, కూలి,ధనం, జూదం
**పణితము** :పొగడబడినది, పందెంగా చేయ బడినది
**పణిహారి** :పడిహారి
**పణ్యము** :అమ్మదగినది
**పణ్యవీథి** :విపణివీథి, అంగడివీథి
**పణ్యాంగన** :వేశ్య
**పణ్యాజీవుడు** :వర్తకుడు
**పతంగము** :మిడుత, పక్షి, బాణం, పాదరసం
**పతకము** :హారం మధ్య వుండే రాళ్ళబిళ్ళ
**పతత్రము** :రెక్క, పత్రం
**పతత్రి** :పక్షి, రెక్కలుగలది
**పతనము** :పడటం
**పతనశీలము** :కిందికి రాలిపోయేది
**పతాకదళము** :పతంగాకారం గల పుష్పంలో ఉన్న పెద్ద ఆకర్షణ పత్రం
**పతాకము** :పడగ, టెక్కం
**పతాకాధికారి** :సైన్యంలో జాతీయ జెండాను మోసే సైనికోద్యోగి
**పతి** :మగడు, ఏలిక, కాపాడేవాడు
**పతింవర** :తనంతట మగని వరించే ఆడది
**పతితుడు** :పడినవాడు, పదవి చెడినవాడు
**పతివ్రత** :సాధ్వి
**పత్తనము** :పట్టణం, చిన్నగ్రామం
**పత్తా** :జాడ
**పత్తి** :ప్రత్తి, గమనం, ఒకరథం, ఒక ఏనుగు, మూడుగుర్రాలు, ఐదుగురు కాల్బురుగల సైనిక దళం, కాలిబంటు
**పత్తిరి** :పూజకుపయోగించే ఆకులు
**పత్ని** :భార్య
**పత్రకంటకము** :ఆకుముల్లు
**పత్రకందము** :మధ్యాక్షం చుట్టూ ఆకులతో ఏర్పడిన ఒక ప్రత్యేకమైన మొగ్గ
**పత్రకము** :పలుచని రేకు వంటిపొర
**పత్రకిణము** :ఆకుమచ్చ
**పత్రన్యాసము** :శాఖపై ఉన్న కణుపుల దగ్గర ఆకులు అమర్చబడిన విధానం

**పత్రపరశువు** :ఆకురాయి
**పత్రపీఠం** :పత్రవృంతం యొక్క మొదలు
**పత్రభంగము** :మకరికాపత్రం, పత్రరేఖ
**పత్రము** :ఆకు, రెక్క,వ్యవహారం చెల్లుబడికై రాసుకొనే కాగితం, వాహనం, బాణం
**పత్రరథము** :రెక్కలే రథంగా గలది
**పత్రవృంతము** :ఆకు తొడిమ
**పత్రసూచి** :ముల్లు
**పత్రహరితం** :ఆకులలో ఉండే ఆకుపచ్చని పదార్థం, హరితం
**పత్రి** :డేగ, పక్షి, బాణం, కొండ, మ్రాను,
**పత్రిక** :కాగితం, పటపత్రం, వార్తాపత్రిక
**పత్రికావిలేకరి** :పత్రికలకు వార్తలు సేకరించే వాడు
**పథగుడు** :భటుడు
**పథికుడు** :పాంథుడు, బాటసారి
**పదచ్ఛేదము** :పదవిభజన
**పదటము** :సంభ్రమం
**పదడు** :బూడిద, భస్మం
**పదను** :సమయం, నైశిత్యం, వాడిమి, పరిపాకం
**పదపడి** :అనటానికి
**పదము** :కాలు, పద్య పాదం, రక్షణ, చిహ్నం, స్థానం, శబ్దం, అడుగు
**పదరము** :తమలపాకుల అడపం
**పదరు** :త్వరపడు, కోపించు, చలించు, ఆక్షేపించు, త్వరితపుమాట
**పదవి** :మార్గం,ఉన్నత స్థితి
**పదాతి** :భటుడు
**పదార్థము** :వస్తువు, శబ్దంయొక్క అర్థం, పద వివరణం
**పదింబదిగ** : చక్కగా, గట్టిగా, అదే పనిగా
**పదిలపడు** :స్థిరపడు
**పదిలము** :స్థైర్యం, జాగరూకం, దృఢం
**పదిలుడు** :మోల్కొనిఉండేవాడు, స్థిరుడు
**పదుగు** :సజాతీయ ప్రాణి సమూహం, కొలం, పంక్తి
**పదుసు** :తడి,ఉక్కును వేడిచేసి నెమ్మదిగా చల్లార్చిన వచ్చే కాఠిన్యం
**పదురు** :త్వరపడు, విధం, అధికారం
**పద్దియము** :ఛందోబద్ధమైన వాక్య సముదాయం గలది
**పద్దు** :అంకెల అడ్డువరుస, ప్రతిజ్ఞ, పంతం
**పద్ధతి** :మార్గం,వరుస
**పద్మ** :లక్ష్మి, మెట్టదామర
**పద్మము** :తామర, ఒక నిధి, ఒక వ్యూహం, ఏనుగు, ముఖంపై గల చుక్కలు
**పద్మరాగము** :మాణిక్యం
**పద్మవ్యూహము** :పద్మాకారంగా యుద్ధంలో పన్నే మొగ్గరం (వ్యూహం)
**పద్మకారము** :కొలను
**పద్మాలయ** :లక్ష్మి
**పద్మాసనము** :ఒకానొక ఆసనం
**పద్మి** :ఏనుగు, హస్తి
**పద్మిని** :తామరతీగ, సరస్సు, పద్మినీజాతి స్త్రీ
**పద్య** :త్రోవ
**పద్యము** :గణయతిప్రాస నియమాలు గల రచన
**పన** :చేనిలో కోసి వుంచిన ఓదె
**పనటి** :కుండ, తూము

**పనికత్తె** :పనిచేసే స్త్రీ, నేర్పరి అయినస్త్రీ
**పనికిమాలు** :ప్రయోజన శూన్యం అగు
**పనిగొను** :యత్నించు, పూను, అతిశయించు
**పనిచెరుపులదొర** :విఘ్నేశ్వరుడు
**పనిపించు** :నియోగించు, ఆజ్ఞాపించు
**పనిపాటలు** :సేవ, శుశ్రూష
**పనిముచ్చు** :పనిదొంగ
**పనిముట్టు** :ఉపకరణం, సాధనం
**పనివంచు** :నియోగించు, ఆజ్ఞాపించు
**పనివాడు** :భృత్యుడు, సేవకుడు, కర్మకారుడు, పనిచేసేవాడు
**పనుకు** :కోపించు, ఆగ్రహించు
**పనుగొను** :ఒప్పు, కలుగు, ప్రాప్తించు, లభించు, జనించు, పుట్టు
**పనుచు** :పంపు, అరగచేయు
**పనుపడు** :కలుగు, ఉండు, సంభవించు, తగు, ప్రకటమగు, లొంగు, సిద్ధపడు
**పనుపరుచు** :పనుపడజేయు, బంధించు
**పనుపు** :నియోగం, ఆజ్ఞ, ఆజ్ఞాపించిన పని
**పన్న** :దాసుడు, భృత్యుడు, నీచుడు, మూర్ఖుడు, దీనుడు, ముసలివాడు
**పన్నం** :జారిపడినది, గతం, పోయినది, దిగటం, నాలుక
**పన్నకం** :పన్నుగడ, పన్నిక, రచన
**పన్నగం** :సర్పం, పాము, సీసం
**పన్నగసార్వభౌమాచలం** :శేషాచలం
**పన్నగాశనుడు** :గరుడుడు, గరుత్మంతుడు
**పన్నద్ధ** :చెప్పు,పాదరక్ష
**పన్నద్ధి** :చెప్పు, పాదరక్ష
**పన్నస** :పొలం, క్షేత్రం
**పన్నా** :గుడ్డ మొ.వాటి వెడల్పు
**పన్నాగం** :అందలం మొ. మీదకట్టే కప్పు, చట్రం, ఎత్తుగడ, పన్నిక
**పన్ని** :పంక్తి, వరుస, దువ్వెన, మగ్గంలోని ఒక భాగం
**పన్నిక** :పన్నుగడ, పన్నిక, రచన, ఒప్పు, అందం
**పన్నిదం** :పందెం, పణం, పట్టుదల
**పన్నీరు** :ఒకవిధమైన సువాసన నీరు
**పన్ను** :యుద్ధానికి సిద్ధపడు, సిద్ధపడు, పూను, నిర్మించు చిత్రించు, కప్పం, దంతం
**పన్నుగడ** :పన్నిక, రచన, ఏర్పాటు
**పన్వు** :నియోగం, ఆజ్ఞ
పపువు:పోషించేది, రక్షించేది, పెంచేతల్లి, దాది
**పప్ప** :భక్ష్యం
**పప్పళి** :వర్ణవిశేషం, గడి, ఇల్లు
**పప్పు** :సూపం, పొట్టుపోయి బద్దలయిన కాయధాన్యం
**పబ్బం** :పండగ, ఉత్సవం, భోజనం, ఆతిథ్యం
**పమ్ము** :అతిశయించు, అధికమగు, విజృంభించు, కలుగు, నిర్మించు, విసురు
**పమ్ముకొను** :పూను, విజృంభించు
**పయఃపూరం** :జలసమూహం, కొలను, చెరువు
**పయట** :స్త్రీల ఎదమీది వస్త్రం
**పయనం** :బయలుదేరటం, గమనం
**పయర** :గాలి, మారుతం,దక్షిణపుగాలి
**పయస్య** :పాలవిరుగుడు

**పయస్యం** :నెయ్యి, వెన్న, పెరుగు
**పయస్యలం** :ఎక్కువపాలుకలది, జలంతో కూడినది, మేక
**పయస్విని** :ఆవు, నది, రాత్రి, ఆడమేక
**పయస్సు** :రాత్రి, అన్నం, నీరు,పాలు
**పయి** :ఉపరిభాగం
**పయిట** :పయ్యెద
**పయిడి** :బంగారం
**పయిద** :పిల్లకాయ
**పయిదలి** :స్త్రీ
**పయిపెచ్చు** :పైగా ఒకటి
**పయిర** :గాలి,మారుతం, దక్షిణపుగాలి
**పయిరం** :ఆవు, పసరం
**పయిసర** :మల్ల విద్యావిధాల్లో ఒకటి
**పయోండం** :పనస
**పయోగర్భం** :కొబ్బరి, నారికేళం
**పయోగళం** :పాలు కంఠమందు గలది, ద్వీపం, దీవి
**పయోఘనం** :కరక, వడగల్లు
**పయోజం** :తామరపూవు, పద్మం
**పయోధి** :జలధి, సముద్రం
**పయ్య** :పాటలవర్ణం
**పయ్యర** :గాలి, మారుతం, దక్షిణపుగాలి
**పయ్యరకుఱ్ఱడు** :హనుమంతుడు, భీముడు
**పయ్యరమేపరి** :సర్పం, పాము
**పయ్యరయనుంగు** :అగ్ని
**పయ్యెద** :పైట
**పర** :కంటిపొర
**పరం** :బండిమీద పరిచే గూడు, అన్యం, ఇతరం
**పరంజం** :గానుగ, నురుగు
**పరంజయుడు** :శత్రువులను జయించేవాడు, వరుణుడు
**పరంజ్యోతి** :అద్వితీయజ్యోతి, పరబ్రహ్మం
**పరంధాముడు** :పరమాత్ముడు
**పరంపర** :వరుస, పంక్తి, వంశం, ఎడతెగని వరుస
**పరంపరాకం** :యజ్ఞం కోసం చేసే పశుహింస
**పరక** :రెండువీసాలు, ఎనిమిదవ వంతు, విలువ తక్కువైనది, ఒకరకమైన చేప
**పరకతం** :వస్త్రభేదం
**పరగడ** :పరిసరం, బయలు, సమీప భూమి
**పరగించు** :బాణం మొ. ప్రయోగించు, కలగజేయు
**పరగు** :పడు, ప్రసరించు, ప్రవర్తిల్లు, ఉండు, ఒప్పు, విహరించు
**పరచి** :ఎరుపు, అరువు
**పరచు** :పరుగెత్తు, ఎగురు, పారు, ప్రవహించు, వ్యాపించు
**పరచుచేడియ** :వ్యభిచారిణి, కులట, దుష్ట వనిత
**పరజనుడు** :అన్యుడు, వేరేవాడు
**పరజాతుడు** :భృత్యుడు, ఇతరునికి పుట్టిన వాడు
**పరటి** :కుండ, తూము
**పరటిపుట్టువు** :కుంభ సంభవుడు, ద్రోణుడు
**పరత** :వరద, ప్రవాహం
**పరతంత్రుడు** :పరాధీనుడు
**పరతాపకుడు** :ఇతరుల్ని బాధపెట్టేవాడు
**పరతి** :వరద, ప్రవాహం

**పరతెంచు** :పారివచ్చు, పరుగునవచ్చు, వచ్చు, కలుగు
**పరద** :దుప్పటి, తెర, వరద, ప్రవాహం
**పరదా** :దుప్పటి, తెర
**పరదేసి** :విదేశీయుడు
**పరపర** :కోయటం, నరకటం మొ. వాటి ధ్వని అనుకరణ
**పరపిండరతుడు** :ఇతరుల ఇంటి కూడు తినేవాడు
**పరపు** :పటలం, పరుగెత్తించు, తోలు, నడుపు, వ్యాపింపజేయు బాణాదులు ప్రయోగించు, వి.పాతం, పడటం, బండి మొ.వాటి మీదికప్పు, విశాలత, వైశాల్యం, వెడల్పు, పొడవు, శయ్య, విధం, రీతి, చదును, సమం, ఎచ్చుతగ్గులు లేనిది, అసంఖ్యాకం
**పరపుష్ట** :ఆడుకోయిల, వేశ్య
**పరపుష్టం** :కోయిల
**పరప్రేష్యుడు** :దాసుడు, బానిస
**పరబ్రహ్మం** :పరమాత్మ
**పరభాగిల్లు** :అతిశయిల్లు
**పరభృతం** :కోకిల
**పరభృత్తు** :కోకిల
**పరమం** :అద్యం, ఉత్కృష్టం, ప్రధానం, ముఖ్యం
**పరమహంస** :ఉత్తమపదం పొందిన సన్యాసి
**పరమాణువు** :సూక్ష్మాలకంటే సూక్ష్మమైన అణువు
**పరమాత్మ** :పరబ్రహ్మం
**పరమానందుడు** :పరమాత్ముడు, దేవుడు
**పరమానా** :రాజాజ్ఞ
**పరమార్థం** :యధార్థం, సత్యం, పరమ ప్రయోజనం
**పరమేశ్వరుడు** :పరమాత్మ
**పరవ** :వరద, ప్రవాహం
**పరవంతుడు** :అస్వతంత్రుడు
**పరవళ్ళుదుముకు** :ఉద్ధృతంగా ప్రవహించు
**పరవశం** :పరాధీనం
**పరవాణి** :న్యాయవిచారణ కర్త, కుమార స్వామి, వాహనం, నెమలి, సంవత్సరం
**పరవాది** :ప్రతిపక్షి, ఆక్షేపకుడు
**పరశుధరుడు** :పరశురాముడు, వినాయకుడు
**పరశురాముడు** :జమదగ్ని కుమారుడు, విష్ణువు దశావతారాల్లో ఆరో అవతారం
**పరశువు** :గండ్రగొడ్డలి, ఆయుధం
**పరశ్వథం** :పరశువు, గండ్రగొడ్డలి
**పరస** :ఉత్సవానికి వచ్చే జనసమూహం, ఒకజాతి బిచ్చగాడు, బాటసారుల గుంపు, కఠినుడు
**పరసు** :విధం
**పరస్పరజ్ఞులు** :స్నేహితులు
**పరస్పరం** :అన్యోన్యం
**పరాంగవం** :సముద్రం
**పరాకం** :అల్పం,కుత్సితం, కత్తి
**పరాకు** :ఏకాగ్రత, మైమరపు
**పరాకుడు** :కుత్సితుడు
**పరాక్రమం** :శౌర్యం, దేహబలం
**పరాగం** :పుప్పొడి, చందనం
**పరాగమం** :వెనకకు పోవటం, చావు, మరలి రావటం

**పరాచకం** :పరిహాసం, ఎకసక్కెం
**పరాచలం** :పడమటి కొండ
**పరాచితుడు** :బానిసవాడు
**పరాజిష్ణువు** :జయశీలుడు, ఓడేవాడు
**పరాఙ్ముఖత్వం** :విముఖత్వం, పనిచేయని తనం, ఒల్లరితనం
**పరాత్పరుడు** :పరమేశ్వరుడు
**పరాధీనుడు** :అస్వతంత్రుడు
**పరాన్నభోజి** :ఇతరుల అన్నాన్ని భుజించేవాడు
**పరాభవం** :అవమానం
**పరామర్శ** :చక్కగా విచారించటం
**పరామృతం** :వర్షించటం,వాన
**పరాయణం** :ఉత్తమ స్థానం
**పరాయణుడు** :ఒకదానిలో అత్యంత ఆసక్తి కలవాడు
**పరాయి** :ఇతరం, ఇతరుడు
**పరారుకం** :రాయి
**పరార్థ్యం** :శ్రేష్ఠం
**పరావర్తం** :వెనుకకు మరలటం
**పరాశరుడు** :ఒకముని, వేదవ్యాసుని తండ్రి
**పరాసం** :తగరం
**పరాసనం** :చంపటం
**పరాసువు** :మృతుడు, చచ్చినవాడు
**పరాస్కంధి** :బందిపోటు దొంగ
**పరి** :సైన్యం, గుంపు, మారు, కాడిబరువు
**పరిక** :ఒకజాతి పిట్ట, ఒక విధమైన ముగ్గు, తృణవిశేషం, మత్స్యవిశేషం
**పరికంపం** :భయం, వణుకు
**పరికరం** :పనిముట్టు
**పరికరించు** :సిద్ధపడు
**పరికర్మం** :కుంకుమ పూత మొ.వాటితో దేహాన్ని అలంకరించుకోవడం
**పరికర్ముడు** :సేవకుడు, పరిచారకుడు
**పరికల్పించు** :కలిగించు, ఏర్పాటుచేయు
**పరికాంక్షితుడు** :తపస్వి, సన్యాసి
**పరికించు** :పరిశీలించు, పరీక్షించు, చూచు, వెతకు, చూచు, తెలియు
**పరికిణి** :స్త్రీలు కట్టుకనే పావడ, గాగర
**పరికె** :ఒక దినుసు గడ్డ, కందకం, అగడ్త
**పరిక్రమం** :ప్రదక్షిణం చేయడం, విహారం
**పరిక్లేదం** :తడి, చెమ్మ
**పరిఖ** :అగడ్త, సముద్రం, పర్వతం
**పరిఖాతం** :అగడ్త, నాగేటిచాలు, చుట్టూ తవ్వడం
**పరిఖేదం** :బడలిక, అలసట, ఖేదం, దు:ఖం
**పరిఖ్యాతి** :ప్రఖ్యాతి, ప్రసిద్ధి, చెప్పడం
**పరిగణం** :సేవకగణం, అనుచరవర్గం, మద్ధతు దారులు
**పరిగణనం** :పరిగణన, లెక్కించడం, తలంచడం, ఎంచడం
**పరిగబ్రతుకు** :గింజలు ఏరుకొని తిని బతికే బతుకు,ఉంఛవృత్తి
**పరిగృహ్య** :పెండ్లాడబడిన స్త్రీ
**పరిగొను** :బారుతీరు, చాలుకట్టు, పరివేష్టించు, అతిశయించు, చుట్టుమట్టు కొల్లగొట్టు, బద్దలుచేయు
**పరిగ్రహం** :పట్టుకొనడం, స్వీకారం, భార్య పరివారం, తెలుసుకోవడం
**పరిగ్రహించు** :పుచ్చుకోవడం, స్వీకరించడం, పట్టుకోవడం

**పరిఘం** :తలుపు గొళ్ళెం, ఇనుప గుదియ, ప్రతిబంధం,అడ్డు, అస్త్రం, కొట్టడం

**పరిఘోషం** :ధ్వని, పెద్ద ధ్వని, ఉరుము, నిందావచనం

**పరిచయం** :స్నేహం

**పరిచర్య** :కొలువు, సేవ, ఆరాధన

**పరిచారం** :కొలువు, సేవ

**పరిచారకుడు** :సేవకుడు

**పరిచారికుడు** :సేవకుడు

**పరిచితి** :పరిచయం

**పరిచ్ఛదం** :కప్పు, బట్ట, పరివారం, సాధన సామాగ్రి

**పరిచ్ఛిత్తి** :ఛేదించడం, వేరుపరచడం

**పరిచ్ఛేదకం** :పరిచ్ఛేదం చేసేది

**పరిచ్ఛేదం** :ఛేదించడం, వేరుపరచడం, గ్రంథభాగం

**పరిజనం** :పరివారం, బలగం,సేవకుడు

**పరిజ్ఞ** :పూర్ణజ్ఞానం, నిండుతెలివి

**పరిజ్ఞానం** :పూర్ణజ్ఞానం, నిండుతెలివి

**పరిఢవం** :అతిశయం, ఆధిక్యం, గొప్పదనం

**పరిఢవిల్లు** :ప్రవర్తిల్లు, అతిశయించు, శోభిల్లు, వ్యాపించు

**పరిణమించు** :మారు, వికారం పొందు

**పరిణయం** :వివాహం, పెండ్లి

**పరిణామం** :మారురూపు, ఫలితం, వార్ధకం

**పరిణాహం** :వైశాల్యం

**పరిణిష్ఠ** :పూర్ణ కౌశల్యం, నిండునేర్పు, పూర్ణసిద్ధి

**పరితం** :కోయిల, పికం

**పరితపించు** :దుఃఖించు, బాధనొందు

**పరితాపం** :అత్యుష్ణత, మిక్కిలి వేడిమి, బాధ, దుఃఖం, శోకం, భయం

**పరితాపించు** :దుఃఖించు, బాధనొందు

**పరితుష్టి** :మిక్కిలి తృప్తి, మిక్కిలి సంతోషం

**పరితోషం** :మిక్కిలి తృప్తి, మిక్కిలి సంతోషం

**పరిత్యజించు** :విడుచు

**పరిత్యాగం** :బొత్తిగా విడవటం, విమోచనం

**పరిత్రాణం** :రక్షించటం, రక్షించబడినది

**పరిదానం** :దానం ఇవ్వటం, వినిమయం

**పరిదాహం** :కాల్చటం, తాపం, బాధ

**పరిది** :ఆవరణం, చుట్టూవుండే గోడ, కంచె

**పరిదేవం** :విలాపం, ఏడ్పుతో కూడిన మాట

**పరిదేవనం** :ఆవరణం,చుట్టూవుండే గోడ, కంచె

**పరిధి** :ధోవతి, కట్టుబట్ట

**పరిధేయం** :పూర్ణసుఖం, మోక్షం

**పరినిర్వృతి** :పూర్ణకౌశల్యం, నిండునేర్పు, పూర్ణసిద్ధి

**పరినిష్ఠ** :అడ్డగించేవాడు, నిరోధించేవాడు వి.శత్రువు, దారికొట్టే దొంగ

**పరిపంథి** :పరిపాకం పొందినది

**పరిపక్వం** :మూలధనం

**పరిపణం** :పంకం, బురద

**పరిపత్తు** :భోజనం, తినటం

**పరిపత్రం** :చెల్లాచెదరు చేయు, నశింపజేయు, చంపు

**పరిపరియగు** :కలతనొందు

**పరిపాకం** :పూర్ణపాకం, పండడానికి సిద్ధంగా వుండడం

**పరిపాటి** :అనుక్రమం, ఆనుపూర్వి, పద్ధతి, విధం, సాధారణం

**పరిపాలనం** :చక్కగా రక్షించడం, చక్కగా కాపాడడం, పోషణం

**పిరిపిష్టకం** :సీసం

**పరిపుటనం** :వేరుచేయడం, సంపుటీకరణం, కూర్చడం, కలపడం

**పరిపూర్ణం** :పూర్తిగా నిండినది, సమృద్ధం, సమాప్తం

**పరిపూర్తి** :పూర్తిగా నిండటం, సమృద్ధి, సమాప్తి

**పరిపోషకుడు** :చక్కగా పోషించేవాడు

**పరిపోషణం** :చక్కగా పోషించటం

**పరిపోషించు** :చక్కగా పోషించు, పూర్తిగా పోషించు

**పరిప్లవం** :చంచలం, కదిలేది, తేలేది, పొంగి పారడం, విప్లవం, నీరు మొ.దానిమీద దాటడం

**పరిబర్హణం** :పరిజనం, వేషం, వృద్ధి, పూజనం

**పరిబృంహణం** :పెంపు, అభివృద్ధి

**పరిభజించు** :సేవించు

**పరిభవం** :అనాదరం, తిరస్కారం, ఓటమి, అపజయం

**పరిభాళించు** :కలహించు, జగడమాడు

**పరిభాషణం** :సంభాషణం, మాట్లాడడం, ఆలాపం, దూరుమాట

**పరిభాసిల్లు** :ప్రకాశించు

**పరిభూతం** :తిరస్కృతం, అనాదృతం, పాటించబడనిది

**పరిభూతుడు** :తిరస్కరించబడిన వాడు, అనాదరించిన వాడు

**పరిభోగం** :అనుభవం, సంభోగం

**పరిభ్రంశనం** :భ్రంశం, నష్టం

**పరిభ్రమణం** :అంతటా తిరగటం, చుట్టూ తిరగడం, పరిధి

**పరిమండలం** :అంతట గుండ్రనిది, వర్తులాకారం, వృత్తం, బంతి, చెండు, గోళం

**పరిమళం** :మంచి వాసన, మిక్కిలి సంబంధం

**పరిమాణం** :తూము మొ. వాటి కొలత, కొలది, ప్రమాణం

**పరిమార్చు** :ఖండించు, నరుకు, చంపు, వధించు

**పరిమితం** :మిక్కిలి మితమైనది, మతి పెట్టబడనిది, చేర్చబడినది

**పరిమిళనం** :అంటు, సంబంధం,కూడిక, కలుసుకొనడం

**పరియ** :ముక్క, బద్ద, ఖండం, నెయ్యి మొ. కొలిచే పాత్ర

**పరియంకం** :శయ్య, పడక

**పరియాచకం** :హేళనతోకూడినది, పరిహాసం ఎగతాళి

**పరియు** :విరుగు, తునియలగు, తప్పు, చెడు

**పరిరంభం** :కౌగిలింత, కౌగిలి, ఆలింగనం

**పరిరక్షణ** :రక్షించటం

**పరిలంఘించు** :దాటు, ఎగురు

**పరిలేటం** :చుట్టురేఖ, చిత్రపటం

**పరిలోపం** :హాని, లోపించడం, మరుగు పడడం, లేకపోవడం

**పరివర్జనం** :బొత్తిగా విడవటం, బిగవిడవటం, త్యాగం, చంపడం, వదులుకోవడం

**పరివర్తనం** :పొరలడం, తిరుగుడు, భ్రమణం, వినియమం, వస్తువుల మార్పు

**పరివర్మ్మడు** :కవచం ధరించిన వాడు

**పరివసథం** :గ్రామం

**పరివాదం** :నింద, సడి, వీణ వాయించే కొదుపు

**పరివాది** :అపవాదం చేసేవాడు, గట్టిగా అరిచేవాడు, వాది, వ్యాజ్యగాడు

**పరివాపం** :ముండనం, గొరగడం, ఛేదించడం, నీటిపట్టు

**పరివారం** :పరిజనం, సేన, ముసుగు, కత్తిఒర, చుట్టుకోవడం

**పరివాసం** :కాపు, వసించడం, మంచివాసన

**పరివాహం** :పొంగిపొర్లే వెల్లువ, చెరువుమీద కట్టిన రాతికట్టడం, కలుజు

**పరివిద్ధుడు** :కుబేరుడు

**పరివృత్తం** :చుట్టూ తిప్పబడినది, వెనకకు తిరిగినది, ముగిసినది

**పరివెడలు** :దండు వెడలు

**పరివేధించు** :బాధించు

**పరివేశం** :వడ్డించడం, పరిధి, చుట్టుకొనడం, గాలిగుడి

**పరివేషం** :వడ్డించడం, పరిధి,చుట్టుకొనడం, గాలిగుడి

**పరివేష్టించు** :చుట్టివచ్చు

**పరివోవు** :నశించు, పోవు, క్షీణించు, తగ్గు, వెనక్కి పోవు,మరలు

**పరివ్రాజకుడు** :పరివ్రాట్టు, యతి

**పరిశిష్టం** :కడపట, శేషించినది, మిగిలినది, అనుబంధం

**పరిశీలకుడు** :పర్యవేక్షకుడు, లోతుగా గమనించేవాడు

**పరిశీలన** :శోధనం, సంబంధం

**పరిశీలనం** :శోధనం, సంబంధం

**పరిశుద్ధం** :మిక్కిలి శుద్ధిపొందినది, చెల్లించబడినది

**పరిశోధకుడు** :మిక్కిలి శోధించేవాడు

**పరిశోధన** :మిక్కిలి శోధించడం

**పరిశోధించు** :వెదకు, లోతుగా అధ్యయనం చేయు

**పరిశ్రమం** :వ్యాయామం, మిక్కిలి శ్రమ

**పరిశ్రాంతి** :మిక్కిలి ఆయాసం, మిక్కిలి ప్రయత్నం, మిక్కిలి ఊరట, విశ్రాంతి

**పరిశ్రితం** :సమాశ్రితం, ఆశ్రయం

**పరిషత్తు** :సభ

**పరిషదుడు** :పరిషత్తులోని వాడు, సభ్యుడు

**పరిష్కణ్ణుడు** :పెంపుడు కొడుకు

**పరిష్కరం** :అలంకారం

**పరిష్కరించు** :చక్కబెట్టు, అలంకరించు, శుద్ధిచేయు

**పరిష్కారం** :చక్కబెట్టడం సంస్కారం, భూషణం, శుద్ధి

**పరిష్వంగం** :కౌగిలింత, కూడిక, సంబంధం, కలయిక

**పరిస** :నదీ గర్భంలో తవ్విన నుయ్యి

**పరిసమాప్తి** :ముగించటం

**పరిసరం** :సమీప ప్రదేశం, సమీపం, మృత్యువు

**పరిసిపోవు** :తప్పిపోవు, తొలగిపోవు, క్షీణించు, తరుగు, చెడు

**పరిసెనం** :పల్లటీ, మొగ్గ

**పరిస్తంభించు** :ఘనీభవించు, గడ్డకట్టు

**పరిస్తరణం** :చుట్టూ పరచడం

**పరిస్థితి** :స్థితి, గతి, అవస్థ

**పరిస్పందం** :పరివారం, పరిష్కారం, అలంకారం

**పరిస్ఫురించు** :తోచు

**పరిస్ఫోటించు** :చీల్చు

**పరిస్రుత** :కల్లు, మదిర

**పరిహారణం** :విడవటం, మానటం, వారించటం

**పరిహరించు** :విడిచిపెట్టు, మాను, వదలు

**పరిహాణి** :తగ్గడం, క్షీణించడం, విడిచిపెట్టడం

**పరిహారం** :విడవటం, విడుపు, పాపం మొ. వాటికి చేసే ప్రాయశ్చిత్తం

**పరిహాసం** :నవ్వులాట, వేడుక, నవ్వు, గేలి, వెక్కిరింత, పరియాచకం

**పరీరంభం** :కౌగిలింత, ఆశ్లేషం

**పరీవాదం** :నాదం, సడి, వీణ వాయించే కొదుపు

**పరీవారం** :పరిజనం, సేన

**పరీవాసం** :ముండనం, నీటిపట్టు

**పరీవాహం** :కలుజు

**పరీవేశం** :గాలిగుడి

**పరీవేషం** :గాలిగుడి, వడ్డించటం, పరిధి, చుట్టుకోవడం

**పరిగెత్తిపోవు** :పారిపోవు, పారు

**పరుజు** :పిడి

**పరుడు** :ఇతరుడు, ఆసక్తుడు, శత్రువు, పరమాత్ముడు

**పరుత్నం** :నిరుటిది, పోయిన సంవత్సరానిది

**పరుపు** :బాధించు, శ్రమపెట్టు, అవమానించు, శయ్య, మెత్త తల్పం

**పరుముచేయు** :చూర్ణంచేయు, పాడుచేయు

**పరులం** :గుర్రం, అశ్వం

**పరువం** :పక్వస్థితి, ప్రాయం, వయసు, మనోజ్ఞం

**పరువడి** :పర్యాయం, క్రమం, వరుస, మరల, విధం, వేగం, ఆధిక్యం, అర్హత, ఔచిత్యం, శ్రద్ధ, విలాసం, మల్ల విద్యావిశేషం

**పరువతం** :పర్వతం, కొండ

**పరువిడు** :పరుగెత్తు

**పరువు** :వ్యాపించు, పరుగెత్తు, కోసు దూరం, అశ్వగతి భేదం

**పరువెత్తు** :పరువిడు

**పరుషం** :కఠినం, గట్టి, అప్రియం, కరుకైనది, నిష్ఠురవాక్యం

**పరుషేతరం** :మృదువు

**పరుస** :బాటసారుల గుంపు, సమూహం, కఠినుడు

**పరుసం** :కాఠిన్యం, నిష్ఠురవాక్కు, నిష్ఠురోక్తి

**పరుసదనం** :కఠినత్వం

**పరుసవేది** :స్పర్శవేది, ఇనుమును బంగారంగా చేసే రసశిలావిశేషం

**పరుస్సు** :కీలు, కనుపు, ధర్మం

**పరేతభూమి** :శ్మశానం

**పరేతుడు** :మృతుడు, చచ్చినవాడు, నరకంలో వుండే ప్రాణి

**పరేశుడు** :బ్రహ్మ, విష్ణువు
**పరైధితుడు** :ఇతరునిచేత ఉదాసీనంగా పెంచబడినవాడు
**పరోక్షుడు** :తపస్వి
**పరోవంటం** :డాలు, కేడెం
**పరోష్టి** :గబ్బిలం
**పర్కటి** :జువ్వి, పోకమాను మొ.వాటి కొత్తపండు
**పర్చు** :శ్రమపెట్టు, కష్టపెట్టు
**పర్జన్యం** :ఉరుము, ఉరిమే మేఘం,వర్షం
**పర్ణం** :మోదుగు,పలాశం, ఆకు, పత్రం, పక్షం, రెక్క, తాంబూలం
**పర్ణకారుడు** :తమలపాకులు అమ్మేవాడు, తాంబూలజీవి
**పర్ణముచం** :శిశిరరుతువు, ఆకురాలేకాలం
**పర్ణరుహం** :వసంతరుతువు
**పర్ణశాల** :ఆకుటిల్లు
**పర్ణసి** :నీటి నడిమి ఇల్లు, తామర, సాకం, రోలు, నీరు
**పర్ణసిర** :నీటిమధ్యలో వుండే గృహం, నీటినడిమి ఇల్లు, తామర, శాకం, రోలు
**పర్ణోటజం** :పర్ణశాల, ఆకుటిల్లు
**పర్వం** :గృహం, లేతపచ్చిక, శంఖం, సముద్రం, వస్త్రం
**పర్పరీకం** :జలాశయం, అగ్ని,కుక్క, పక్షి విశేషం, భక్ష్య విశేషం
**పర్పరీణం** :ఆకుయొక్క ఈనె, పర్ణసిర, ఆకు తొడిమల రసం, కణుపు
**పర్యంకం** :మంచం, పల్లకి, యోగపట్టె, వీరాసనం
**పర్యటనం** :తిరగటం
**పర్యయణం** :ప్రదక్షిణం చేయడం, గుర్రపు జీను
**పర్యయాణం** :ప్రదక్షిణం చేయటం, గుర్రపుజీను
**పర్యవరోధం** :అడ్డపాటు
**పర్యవసానం** :ముగియిక, ముగింపు, ఫలితం
**పర్యాకులత్వం** :కలత
**పర్యాచకం** :పరిహాసం, పరిహాసంతో కూడినది
**పర్యాప్తం** :ప్రాప్తం, సమాప్తం, నిండినది, సమర్థం,తృప్తి
**పర్యాయం** :చుట్టిరావటం, వంతు, ప్రకారం, సమానార్థబోధకమైన శబ్దం, అవసరం
**పర్యాసం** :ముగియిక, సమాప్తి, చుట్టూ తిరగటం, తలకిందవటం, కొట్టడం, చంపటం, పడటం
**పర్యాహారం** :కావడి, బరువు, మోసుకొని పోవటం, ధాన్యం నిలువచేయటం
**పర్యుదంచనం** :రుణం, అప్పు
**పర్యుషణం** :కొలువు, సేవ,పూజ,ఆరాధనం
**పర్యుషితం** :ఉపయోగించవలసిన కాలం, గడచినది, పాతబడినది, పాసినది
**పర్యేష్టి** :అన్వేషణం, వెదకటం
**పర్వతం** :కొండ, ఒకజాతిచేప, చెట్టు, చాకభేదం, మేఘం
**పర్వతజ** :నది,ఏరు, పార్వతి
**పర్వతపతి** :హిమవంతుడు, హిమాలయం
**పర్వతాకారవ్యూహం** :కొండ ఆకారంగా పన్నిన వ్యూహం

**పర్వరీణం** :ఆకుతొడిమల రసం, గర్వం, గాలి, ఆకులఈనె, గనుపు, జూదమాడే కంబళి

**పర్వి** :కాకి

**పర్వు** :పరుగెత్తు, పడు, ప్రసరించు, వ్యాపించు, ప్రవహించు, కలుగు, పుట్టు, ప్రసిద్ధమగు, ఒప్పు, పరుగు

**పర్వేందుముఖి** :పూర్ణచంద్రముఖి

**పర్శవేది** :ఇనుమును బంగారంగా మార్చే రసశిలా విశేషం

**పర్శువాణి** :గణేశుడు, పరశురాముడు

**పఱ్ఱ** :ఉప్పు పండే బయలు, బయలు, సున్నం మొ.వాటిని కొలిచేమానం

**పలంకష** :గుగ్గిలపుచెట్టు, మోదుగు, లక్క ఏనుగు, పల్లేరు, ముల్లంగి, ఈగ

**పలంకషుడు** :రాక్షసుడు, నైరుతి

**పలంగు** :శయనం, మంచం

**పలక** :రాయడానికి ఉపయోగించే బల్ల, రాతి పలక, డాలు, పళ్లెరం

**పలకం** :చిన్న మంచం

**పలకబారు** :తెల్లబారు, వివర్ణమగు

**పలకసరి** :కంఠాభరణ విశేషం

**పలక్షారం** :నెత్తురు

**పలచం** :కప్పం, పన్ను

**పలపల** :వర్షం మొ.పడడానికి అనుకరణం, సూక్ష్మం, అల్పం, నశించినది, పోయినది

**పలలం** :మాంసం, బురద, నూవుపిండి, ఒకరకం పిండివంటకం

**పలవరించు** :విలపించు, నిద్రలో మాట్లాడు, అర్థంలేని మాటలాడు

**పలవరింత** :విలాపం, పరిదేవనం, నిద్రలో మాట్లాడటం

**పలవించు** :విలపించు, మొఱపెట్టు, దు:ఖించు, మాటిమాటికి అను

**పలాంగం** :మొసలి

**పలాండువు** :నీరుల్లి

**పలాపం** :ఏనుగుచెక్కిలి, పలుపు

**పలాములు** :నాశనం

**పలాయనం** :భయంతో పారిపోవటం

**పలార్చు** :పాడుచేయు, ధ్వంసంచేయు పీడించు, ఎక్కువగా విమర్శించు

**పలావు** :కూరగాయులు లేక మాంసం మసాలా చేర్చి వండిన అన్నం

**పలాశం** :ఆకుపచ్చనిది, ఆకుపచ్చ, మోదుగు, మోదుగుపువ్వు, ఆకు, మగధదేశం

**పలికించు** :పలికేటట్లుచేయు, మాటాడించు వాయించు, పాడించు

**పలిక్ని** :వెంట్రుకలు నెరిసిన స్త్రీ, ముసలిస్త్రీ

**పలితకేశం** :నెరిసిన వెంట్రుక

**పలు** :అనేకం

**పలుక** :రాయడానికి ఉపయోగించే బల్ల, రాతి పలక, డాలు, పళ్లెరం

**పలుకప్పు** :పెదవి

**పలుకబారు** :తెల్లనగు, రంగుమారు, వెలవెల బోవు

**పలుకరించు** :మాటాడు, మాటలాడజేయు, అడుగు, ప్రశ్నించు,పిలుచు

**పలుకు** :అను, వచించు, నిందించు, ఆక్షేపించు, ఉచ్చరించు, చెప్పు, రచించు ప్రతివచన మిచ్చు, కూయు, పాడు, భాషితం, మాట, పదం, నుడి

**పలుకుగలికి** :సరస్వతి

**పలుకుబడి** :వాక్యం, మాట, మాటతీరు, ఒడంబడిక, అంగీకారం, వాక్యం, మాట చెల్లుబడి

**పలుకెంపు** :దంతక్షతం

**పలుగర** :పండ్లపొడి

**పలుగాకి** :దుష్టుడు, తుంటరి, సంకరుడు

**పలుగాడి** :పశువులదొడ్డి మొ.వాటికి పెట్టే తలుపు

**పలుగు** :ఫాలం, నాగటికర్రు, ధూర్తుడు, మోసగాడు

**పలుగుట్టుకుడక** :పళ్ళు కుట్టుకునే వెండి మొ. వాటిపుల్ల

**పలుగుడుబాము** :సర్పవిశేషం

**పలుగుపిట్ట** :గుడ్లగూబ, ఘూకం

**పలుగురు** :అనేకులు, చాలమంది

**పలుగూతలు** :దుర్భాషలు

**పలుచ** :దళసరికానిది, స్థూలంకానిది, అల్పం, తక్కువైనది, గౌరవశూన్యుడు, చిక్కనకానిది

**పలుచన** :లఘువు, బరువు లేనిది, గౌరవ శూన్యుడు, బరువులేమి, చులకదనం

**పలుదోముపుల్ల** :దంత ధావనానికి ఉపయోగించే వేప మొ. వాటి పుల్ల

**పలునొక్కు** :దంతక్షతం

**పలుపు** :పశువుల మెడకు కట్టే తాడు

**పలువరింత** :పక్షివిశేషం

**పలువరుస** :దంతపంక్తి, పంటివరస

**పలువిత్తు** :పలువురికి పుట్టినవాడు, సంకరుడు, దుష్టుడు

**పలువురు** :అనేకులు

**పల్కుతేజి** :సరస్వతి వాహనం, హంస

**పల్కెంపు** :దంతక్షతం

**పల్గాకి** :దుష్టుడు, తుంటరి

**పల్నొక్కు** :పానుపు

**పల్గొమ్ములమెకం** :ఏనుగు

**పల్యంకం** :మంచం

**పల్యయణం** :ఏనుగుమీది అంబారీ

**పల్యాణం** :ఏనుగు మీది అంబారి

**పల్యయనం** :ఏనుగుమీది అంబారి

**పల్లం** :గుంట, పల్లపునేల

**పల్లకికాలు** :పల్లకి నేలకు తగలకుండ కింది భాగంలో నాలుగు వైపుల అమర్చిన కొయ్య

**పల్లకిబొంగు** :పల్లకి మోయటానికి ముందు వెనుక అమర్చిన లావైన కొయ్యలు

**పల్లట** :వ్యత్యాసం, చలనం, కష్టం

**పల్లటం** :వ్యత్యాసం, చలనం, కష్టం

**పల్లటిలు** :పరితపించు, దు:ఖించు, చలించు, అదురు, తొలగు, చెడు, తగ్గు

**పల్లటీల్గొను** :ఎగురు, దుముకు, కవియు, కూడు

**పల్లనం** :గుర్రపుజీను, అంబారి

**పల్లరుపులు** :నీచపుమాటలు, దుర్భాషణలు

**పల్లవం** :చిగురు, కొమ్మ, విరివి, లత్తుక రంగు, శృంగారం,బలం,ఆకు

**పల్లవద్రువు** :అశోకవృక్షం

**పల్లవాధారం** :శాఖ, కొమ్మ

**పల్లవాస్త్రుడు** :మన్మథుడు

**పల్లవి** :వృక్షం, చెట్టు, పల్లవం

**పల్లవించు** :చిగురించు, విరివి అగు, అతిశయించు, రాగిల్లు, రక్తినిపొందు

**పల్లవికుడు** :విటుడు

**పల్లవుడు** :విటుడు

**పల్లాడు** :పాడుచేయు, ధ్వంసం చేయు, పీడించు, బాధించు, ఎక్కువగా విమర్శించు

**పల్లాయనం** :జీను, పల్లం

**పల్లాయనంబువాడు** :రౌతు, భృత్యుడు

**పల్లార్చు** :పాటుచేయు, పీడించు, ఎక్కువగా విమర్శించు

**పల్లి** :పల్లె, ఆశ్రమం,బల్లి

**పల్కు** :అను, వచించు, నిందించు, ఆక్షేపించు, ఉచ్చరించు, చెప్పు,రచించు ప్రతివచన మిచ్చు, కూయు, పాడు, భాషితం, మాట, పదం, నుడి

**పల్లు** :పల్లం, పన్ను, దంతం, రదనం

**పల్లుడు** :పల్లం, నిమ్నం

**పల్లెకూటం** :చదువులబడి

**పల్లెటూరు** :పల్లె, చిన్నవూరు, కుగ్రామం

**పల్లెత్తు** :చిన్న, అల్పం

**పల్లెపదాలు** :జానపదాలు

**పల్లేరు** :స్వాదుకంటకం, ఒకరకం ముళ్ళ కాయలు కాసే మొక్క

**పల్లేరుగాయ** :భుషణవిశేషం, ఒకరకం ముళ్ళకాయ

**పల్లేరుబూవులు** :పల్లేరు పువ్వు వంటిది, స్త్రీ కర్ణభూషా విశేషం

**పల్లొత్తు** :పంటితో కొరుకు, దంతక్షతం

**పల్వలం** :నీళ్ళున్న చిన్న పల్లం, అల్ప సరస్సు

**పళ్యం** :భోజన పాత్ర, తాంబూలం మొ. వుంచుకొనే పాత్ర

**పళ్లెం** :భోజన పాత్ర, తాంబూలం మొ. వుంచుకొనే పాత్ర

**పళ్ళెరం** :భోజనపాత్ర, తాంబూలం మొ. వుంచుకొనే పాత్ర

**పవం** :గాలి, చిత్తడినేల, బురద నేల, శోధనం, పేడ

**పవడం** :నవరత్నాల్లో ఒకటి, ప్రవాళం

**పవతుడు** :శత్రువు

**పవనం** :శుద్ధం, నిర్మలం, గాలి, కుమ్మరి, ఆపం

**పవనతనయుడు** :హనుమంతుడు, భీముడు

**పవనపారణం** :గాలి,తిండి, పవనాశం, పాము

**పవనపారణపతి** :నాగరాజు

**పవనసఖుడు** :అగ్ని

**పవనాశనం** :పాము

**పవమానుడు** :గాలి, వాయువు, సోముడు

**పవలు** :దినం

**పవళించు** :శయనించు, పరుండు, నిద్రించు, ఉండు

**పవాక** :సుడిగాలి, చక్రవాకం

**పవాడం** :బిరుదు

**పవి** :ఇంద్రుని వజ్రాయుధం, గాలి, ఆయుధం యొక్క వాడి అయిన అంచు

**పవిత్రం** :పరిశుద్ధం, అగ్ని కిరణం, బంగారం, ధనం, తెల్లతామర పువ్వు, కలశం, జంధ్యం, జలం, తులసి, పసుపు, రాగి, నెయ్యి, తేనె, ఆవుపేడ, మంత్రం, పెరుగు, పాలు

**పవిత్రకం** :జనపనారతో అల్లిన వలతాడు, మేడి,రావి, దమనం
**పవిత్రధాన్యం** :యవలు
**పవిత్రుడు** :శుచి అయినవాడు, శుద్ధుడు
**పవీరం** :హలం, నాగలి, రంగస్థానం
**పవుజు** :పంక్తి, వరుస, సమూహం, సేన, దండు
**పవులు** :బద్దలగు, భేదిల్లు, ఛిన్నమగు, తెగు
**పవ్వ** :బాన, వెడల్పుమూతిగల భాండవిశేషం
**పవ్వళించు** :శయనించు, పండుకొను
**పశుపతి** :శివుడు, పశులకాపరి, అగ్ని
**పశుపాలకుడు** :పశులకాపరి
**పశుపుడు** :పశులకాపరి, ఈశ్వరుడు
**పశుమక్షిక** :జోరీగ
**పశురాజం** :సింహం
**పశువు** :సింహం, ఆవు మొ.జంతువులు, ప్రాణి, మృగం, మేక
**పశ్చాత్తాపం** :అనుతాపం, తానుచేసినది తప్పని తెలుసుకొని దానిని గూర్చి తరువాత దు :ఖపడటం
**పశ్చాద్భాగం** :వెనుక
**పశ్చిమం** :వెనుకటిది, కడపటిది
**పశ్చిమాంబుధి** :పడమటి సముద్రం
**పశ్చిమాద్రి** :పడమటి కొండ
**పశ్చిమాధ్వరం** :ఉత్తరక్రియ
**పశ్యతోహరుడు** :చూస్తూవుండగానే దొంగిలించేవాడు
**పశ్యత్ఫాలుడు** :శివుడు
**పస** :సారం, చేప, సమృద్ధి, నేర్పు, స్ఫురణం, శక్తి ప్రేమ, పరిమళం, కాంతి, విధం, సామాగ్రి, చతురోక్తులు
**పసందు** :సొగసుదనం,అందం, చక్కనిది, మనోజ్ఞం
**పసగరగొను** :పీడించు, పాయజేయు
**పసగు** :విశదమగు
**పసచెడు** :రూపుమాయు, నశించు
**పసదనం** :పారితోషికం, అలంకరించటం, అన్నం
**పసదప్పు** :క్షీణమగు, చెడు
**పసను** :అందం, చక్కదనం, ఎరుపు మించిన పసుపువన్నె, వర్ణం, రంగు, సుందరం, అందమైనది, నిర్మలం, మృదువైనది, చక్కగా పండినది
**పసపడు** :అభిలాషపడు, వాంఛించు
**పసవు** :హరిద్ర, హరిద్రావర్ణం
**పసరం** :పశువు, గొడ్డు, గోవు, ఎనుము మొ.
**పసరించు** :చెప్పు, పలుకు, రచియించు, వ్యాపింపజేయు, వ్యాపించు
**పసరికలు** :పసరు వన్నెలు, పసరువన్నె కలది
**పసరు** :ఆకురసం, ఆకుపచ్చని రంగు, వీర్యం
**పసరుగాయ** :పసరువాసన గలకాయ, లేతకాయ
**పసరురెక్కలపక్కి** :చిలుక
**పసలం** :పశువు, గొడ్డు, గోవు ఎనుము మొ.
**పసాదం** :అన్నం, వంటకం
**పసాపడు** :భుజించు, తిను
**పసారం** :అంగడి, దుకాణం
**పసారు** :అంగడి, దుకాణం
**పసి** :ధేనువు, ఆలమంద, సింహం, ఆవు మొ.నాలుగుకాళ్ళజంతువు, వాసన, గాలి, ఆకలి, లేతది, పచ్చనిది

**పసిండిబొజ్జదొర** :బ్రహ్మదేవుడు, హిరణ్య గర్భుడు
**పసికందు** :లేతశిశువు
**పసిగ** :సమృద్ధి, ఉత్సాహం, సారం, చేవ
**పసిగాపు** :గొల్లజాతి, బాలిక
**పసిడి** :బంగారం, స్వర్ణం, ధనం
**పసిడికంటి** :పక్షి విశేషం
**పసిడికాయ** :మేడికాయ, పట్టుపురుగు గూడు
**పసిడికొండ** :మేరు పర్వతం
**పసిడిపురుగు** :పొట్టినూలు కాయ పురుగు
**పసిడియాకు** :బంగారు కమ్మ, స్త్రీ కర్ణాభరణం
**పసితిండి** :పులి, శార్దూలం
**పసిబిడ్డ** :లేత శిశువు
**పసిమి** :ఆకుపచ్చన, పసుపు వన్నె, ఒప్పు, అందం, నవకం
**పసిరిక** :పసరు వన్నె, ఆకుపచ్చ వన్నె, వృక్షవిశేషం, పచ్చ పిట్ట
**పసిరికపాము** :పసరు వన్నెగల పాము, సర్పవిశేషం
**పసిరికపిట్ట** :పచ్చపిట్ట, పసరు వన్నెకల పిట్ట
**పసిరికలు** :పసరు వన్నెలు, పసరు వన్నెకలది
**పసుపు** :హరిద్ర, హరిద్రావర్ణం
**పసుపుత్రాడు** :తాళి
**పసులకాపరి** :గోపాలకుడు, గొల్లడు
**పసులపోలిగాడు** :ఏట్రింత, భరద్వాజ పక్షి
**పసులమారి** :పులి, శార్దూలం
**పస్తు** :ఉపవాసం, నిట్రు
**పస్సె** :పాటలవర్ణం
**పహరా** :కావలి

## పా

**పాంచజన్యధరుడు** :కృష్ణుడు
**పాంచాలం** :ఒకదేశం, శాస్త్రం
**పాంచాలి** :ద్రౌపది, రీతిభేదం
**పాంచాలిక** :బొమ్మ
**పంజేబులు** :కాలికి ధరించే గొలుసులు
**పాండరం** :తెలుపు, తెల్లనిది
**పాండవబీడు** :చాలాకాలం నుంచి దున్నని బీడునేల
**పాండవాగ్రజుడు** :ధర్మరాజు
**పాండిత్యం** :పండితభావం
**పాండిమ** :తెలుపు
**పాండిమం** :తెలుపు
**పాండుతరువు** :ధవవృక్షం
**పాండురోగం** :ఒకరోగం
**పాంథుడు** :తెరువరి, పథికుడు
**పాంశసం** :తిరస్కారం
**పాంశుచామరం** :గుడారం, గరిక మొలచిన భూమి, ప్రశంస, రెక్కల ఝుంకారం
**పాంశుమర్దనం** :కేదారం, వరిమడి
**పాంశులుడు** :కాముకుడు, మిండడు
**పాంశువు** :దుమ్ము, ధూళి, రేణువు, పేడ,ఎరువు, ఒకదినుసు కర్పూరం, ఒకదినుసు, ఉప్పు
**పాంసచామరం** :గుడారం, గరిక మొలచిన భూమి, ప్రశంస, రెక్కల ఝుంకారం
**పాంసమర్దనం** :వరిమడి
**పాంససం** :తిరస్కారం
**పాంసుల** :రంకుటాలు, భూమి
**పాంసులుడు** :కాముకుడు

**పాంసువు** :దుమ్ము, ధూళి

**పాక** :దూలాలు పెట్టకుండా కట్టిన ఇల్లు, శాల

**పాకం** :పరిపాకం, వంట,పిల్ల

**పాకతుండి** :ఒకరకం ఇత్తడి

**పాకద్విట్టు** :ఇంద్రుడు, పాకారి

**పాకఫలం** :ఫలపాకం, నీటి ఉసిరిక, ఒకచెట్టు, కరమర్దం

**పాకలం** :గుర్రం, హయం, ఏనుగుకు వచ్చే పిత్త జ్వరం,రోగం

**పాకారి** :ఇంద్రుడు

**పాకుకుడు** :వంటవాడు, పాచకుడు

**పాకుడు** :బిడ్డ, శిశువు

**పాకెన** :పెండ్లిలో మూడవ నాటి బువ్వం

**పాకెన్న** :పెండ్లిలో మూడవ నాటి బువ్వం

**పాక్యం** :అట్టుప్పు, యవక్షారం, పాకం చేయదగింది

**పాక్షికుడు** :పిట్టల వేటగాడు

**పాగ** :తలకట్టు

**పాగడం** :స్త్రీ పాద భూషణ విశేషం

**పాగలు** :పావకోళ్ళు

**పాగలుడు** :ఉన్మత్తుడు

**పాగా** :తలకు చుట్టే గుడ్డ

**పాగు** :చక్కెర మొ.కాచినందువల్ల ఏర్పడిన ద్రవత్వం

**పాగెం** :విధం, రీతి, సంబంధం, సామ్యం, మైత్రి, స్నేహం

**పాచకం** :తిన్న అన్నాన్ని జీర్ణింపజేసేది, పిత్తం

**పాచకుడు** :పాకం చేసేవాడు, వంటలవాడు

**పాచనం** :ప్రాయశ్చిత్తం, పులుసు

**పాచనమగు** :ఖేదిఅగు

**పాచలం** :పాకం చేసేది, పాచనం, వంట

**పాచి** :నాచుతీగ, శైవలం, నీరు నిలువ వుండడం వల్ల కలిగే పచ్చని మురికి, దంతాల మలం

**పాచిక** :జూదమాడే అడ్డసాళ్లు

**పాచు** :తొలగజేయు, చిక్కడలించు

**పాచిపుచ్చు** :పోగొట్టు

**పాట** :సంగీతం, విధం

**పాటకం** :మశూచి, పట్టాకత్తి, వాద్యం, తీరం, సేనా విశేషం, ఊరిలో ఒకభాగం

**పాటచ్చరుడు** :దొంగ, తస్కరుడు

**పాటన** :అలంకారం, సంస్కారం, ఆదరణ

**పాటనసేయు** :చీల్చు, వ్రచ్చు

**పాటల** :కలిగొట్టు, కలిగొట్టు పువ్వు, ఎర్రవడ్లు, తెలుపు మించిన ఎరుపు, తెలుపు మించిన ఎరుపు కలది

**పాటలం** :కలిగొట్టు పువ్వు, ఎర్రధాన్యం, తెలుపు మించిన ఎరుపు, తెలుపు మించిన ఎరుపు కలది

**పాటలగంధి** :స్త్రీ

**పాటలికుడు** :పరమధర్మజ్ఞుడు, దేశకాలజ్ఞుడు, శిష్యుడు, విద్యార్థి

**పాటి** :సామ్యం, ప్రమాణం, కొలది, మాత్రం, రీతి, విధం, న్యాయం, తగవు, జగడం, ఆచారం, వాడుక, శక్తి, పెంపు, విధమయినది, పరిమాణం కలది

**పాటించు** :ఆదరించు, విచారించు, ప్రతీక్షించు, ధరించు, పొందు

**పాటిల్లు** :కలుగు

**పాటీరం** :చందనం, వెదురుచాప, జల్లెడ, వరిమడి, మబ్బు, ముల్లంగి
**పాటీరభూభృత్తు** :మలయపర్వతం
**పాటు** :శ్రమం, పడటం, ఆపద, సముద్ర జలోల్బణశమనం
**పాటుపడు** :శ్రమపడు
**పాటుమానిసి** :పాటుపడే మనిషి
**పాఠకుడు** :వేదపాఠం చదివేవాడు
**పాఠశాల** :బడి, బాలబాలికలు చదివే చోటు
**పాఠశాలి** :విద్యార్థి, చదివేవాడు
**పాడగం** :స్త్రీ పాద భూషణ విశేషం, పట్టాకత్తి వాద్యం, తీరం, సేనావిశేషం
**పాడగు** :నాశనమగు, చెడు
**పాడరు** :పాడుపడు
**పాడి** :ధర్మం, వ్యవహారం, న్యాయం, స్వభావం
**పాడియావు** :పాలిచ్చే ఆవు
**పాడు** :గానం చేయు, పాటినేల, పల్లె, శూన్యం
**పాడుపాతరమాళ్లు** :బాలక్రీడావిశేషం
**పాడువడు** :పాడరు, శూన్యమగు
**పాడె** :శవవాహనం, ఖట్టిక
**పాడ్యమి** :పక్షంలో మొదటి తిథి, ప్రథమ
**పాణం** :వ్యవహారం, వాణిజ్యం, పందెం, పందెపుసొమ్ము, జూదం, ఒడంబడిక, స్తోత్రం, చేయి
**పాణి** :ముత్తెపునీరు, మణికట్టు నుండి వేళ్లతో కూడిన చేయి
**పాణింధమం** :కొలిమితిత్తు, చీకటి, వాద్య విశేషం
**పాణికుడు** :వర్తకుడు
**పాణిగ్రహణం** :వివాహం, పెండ్లి
**పాణిజం** :నఖం, గోరు
**పాణిపీడనం** :వివాహం, పెండ్లి
**పాణిమర్దం** :కరమర్దం
**పాణిముఖులు** :పితృదేవతలు
**పాణిరుహం** :నఖం, గోరు
**పాణివడం** :అమ్ములపొది, తూణీరం
**పాణిసర్గ్య** :రజ్జువు, తాడు
**పాణౌకృతి** :వివాహం, పెండ్లి
**పాత** :కొత్తదికాని, కాచేవాడు, పాయి, తాగేవాడు,గ్రంథపత్రం, తృణభేదం
**పాతంగి** :శని, యముడు, కర్ణుడు, సుగ్రీవుడు, వైవస్వతముని
**పాతకం** :మహాపాపం
**పాతగిల్లు** :పాతది అగు
**పాతగుడ్డ** :పాతదైన వస్త్రం
**పాతర** :ఆటకత్తె, నర్తకి
**పాతరకత్తె** :నర్తకి, నటి
**పాతరలాడు** :నర్తించు, నాట్యంచేయు, గంతులు వేయు
**పాతరలు** :బాలక్రీడా విశేషం
**పాతాళం** :కింది లోకం, బడబాగ్ని
**పాతాళి** :స్థాలి, వల
**పాతాళించు** :గాఢమగు, అధికమగు
**పాతి** :పడేది, దిగేది, పడదోసేది, కూల్చేది, ప్రభువు, పెనిమిటి, పక్షి
**పాతిక** :ఒకటిలో నాల్గవభాగం
**పాతికుడు** :కాలిబంటి
**పాతిపెట్టు** :పూడ్చిపెట్టు
**పాతివ్రత్యం** :పతివ్రతాత్వం

**పాతు** :పూడుచు
**పాతుకుడు** :పడే స్వభావం కలవాడు
**పాత్తు** :జర, ముసలితనం
**పాత్ర** :ఆటకత్తె, నర్తకి
**పాత్రం** :రెండు గట్టుల నడుమ, మంత్రి, యోగ్యం, భాజనం నర్తకి, వేషధారి
**పాత్రి** :పాత్రం, చిన్నకొలిమి, రక్షించే స్త్రీ, తాగే స్త్రీ, ఎండించేది, దుర్గ, పాత్రం కలవాడు
**పాత్రేబహుళుడు** :తిండిపోతు, వంచకుడు, మోసగాడు
**పాథం** :అగ్ని, జలం, వెన్న, నవనీతం
**పాథస్సు** :జలం, అన్నం
**పాథి** :సూర్యుడు
**పాథిస్సు** :సముద్రం, కన్ను, చంద్రుడు, సూర్యుడు, స్వర్గం, నది, జ్యోతిస్సు
**పాథుడు** :సూర్యుడు
**పాథేయం** :అన్నం, బియ్యం మొ.దారి బత్తెం, కన్యారాశి, దేశభేదం
**పాథోజం** :తామర, శంఖం
**పాథోదం** :మేఘం, మబ్బు, తుంగముస్తె
**పాథోధి** :సముద్రం
**పాథోరాశి** :సముద్రం
**పాథోరుహం** :జలరుహం, తామర
**పాదం** :అడుగు, కిరణం, వేరు, పద్యంలోని చరణం, పాతిక, కొండతరితిప్ప
**పాదకటకం** :అందియ, అందె, నూపురం
**పాదచత్వరుడు** :ఇతరుల దోషాలనే చెప్పేవాడు, కొండీడు
**పాదజుడు** :శూద్రుడు
**పాదట్టుపురుగు** :సాలెపురుగు
**పాదతలం** :అరికాలు
**పాదత్ర** :పాదుక
**పాదత్రం** :పాదుక, పావుకోళ్లు
**పాదధూళి** :పాదాలకు అంటుకున్న దుమ్ము
**పాదనాలిక** :అందియ, అందె
**పాదనివారణం** :మల్లబంధవిశేషం
**పాదపం** :చెట్టు, కాళ్లు ఉంచుకొనేపీట
**పాదపట్టం** :కాలి అందె
**పాదపుటి** :అంకవన్నియ, రికాబు
**పాదప్రధారణం** :పాదుక, పావకోడు
**పాదఫలి** :రికాబు, పాదపుటి
**పాదరక్ష** :చెప్పు, పాదుక
**పాదరసం** :వైద్యానికి ఉపయోగించే ఖనిజ పదార్థం, రసం
**పాదరి** :ఓరపాక, అధముడు
**పాదరోహణం** :వటం, మర్రి
**పాదలి** :ఓరపాక, అధముడు
**పాదవికుడు** :పథికుడు, తెరువరి
**పాదాంగదం** :అందె
**పాదాగ్రం** :మీగాలు, ప్రపదం
**పాదాత్తు** :పదాతి, కాలిబంటు, కాలినడకతో పోయేవాడు
**పాదావర్తం** :ఏతం
**పాదిక** :చిన్నకంబం, నాలుగవది
**పాదివేట** :పెంపుడు పిట్టలను పైకెగరవేసి పట్టుకొనే ఒకానొక వేట
**పాదు** :చెట్టు మొ.వాటికి నీళ్లు పోయడానికై కింద కుదురుగా చేసిన పల్లం, ఆలవాలం, నిలకడ

**పాదుకలు** :పావుకోళ్లు, ముచ్చెలు
**పాదుకృత్తు** :మాదిగవాడు
**పాదుకొను** :నెలకొల్పు, నిలుచు
**పాదుకొలుపు** :నెలకొల్పు, నిలుపు
**పాదుషా** :రాజు, ప్రభువు
**పాదుసా** :రాజు, ప్రభువు
**పాదూకృత్తు** :మాదిగవాడు
**పాదొట్టు పురుగు** :సాలెపురుగు
**పానం** :తాగుడు, తాగుడుగిన్నె, నీరుతాగే గిన్నె
**పానకం** :పండ్లరసం, బెల్లం మొ.వాటిని కలిపి ఏలకులు మొ.చేర్చి చేసే పానీయం
**పానగోష్ఠిక** :చాలామంది చేరి మద్యపానం చేసే చోటు
**పానపాత్రం** :చషకం, కల్లుతాగే గిన్నె, నీరు తాగే గిన్నె
**పానలు** :సందేహం, మాటలు, పలుకులు, పాత్రం
**పానవట్టం** :లింగపీఠం, పానవట్టం
**పానశాల** :కల్లు, మొ.తాగే చోటు
**పానశౌండు** :తాగుబోతు, సురాది పాన దక్షుడు
**పానీయం** :జలం
**పానీయశాలిక** :చలిపందిరి, ప్రప
**పానుపు** :మంచం, పరుపు
**పాన్పు** :మంచం, పరుపు
**పాప** :శిశువు కంటినల్ల గుడ్డులోని ప్రతిఫలనం
**పాపం** :దుష్కృతం, దుష్కృతం కలది
**పాపజగం** :నాగలోకం
**పాపజన్నిగట్టు** :వినాయకుడు
**పాపట** :కేశవీథి
**పాపటబొట్టు** :పాపటకు సరిగా నుదుటిలో వేలాడే చేరుచుక్క, లలాటిక
**పాపడు** :బాలుడు, చిన్నవాడు
**పాపతూపు** :నాగాస్త్రం
**పాపపరిహారం** :పాపవిమోచనం
**పాపపాన్పు** :సర్పశయ్య
**పాపపుమొన** :మల్లబంధ విశేషం
**పాపర** :దివాలా తీయడం
**పాపరమ్ము** :నాగాస్త్రం
**పాపరాకన్నియ** :నాగరాజు కూతురు, నాగ కన్య
**పాపర్ధి** :వేట
**పాపశమని** :శమి, జమ్మి
**పాపి** :పాపం కలవాడు, పాపం చేసినవాడు
**పాపు** :పాయజేయు, దున్ను
**పాపోసు** :ముచ్చె, దౌరు
**పామరుడు** :అజ్ఞుడు, నీచుడు
**పాము** :సర్పం క్రి.రుద్దు, రాచు
**పాముకుబుసం** :పాము వదలిన చర్మపు పొర
**పాముకోర** :పాము నోటిలోని విషపు పన్ను
**పాముగ్రుడ్డు** :పాము యొక్క అండం
**పాముపడగ** :ఫణం
**పాముబుస** :పాము కోపంతో వదలే గాలి
**పాయ** :చీలిక, ఖండం, ఒక నదిలో నుంచి చీలి పారే శాఖ, మునుము
**పాయం** :వయసు
**పాయకుడు** :పదాతి, కాలిబంటు, తాగేవాడు
**పాయగిలు** :తొలగు

**పాయగిల్లు** :తొలగు

**పాయదట్టు** :తొలగజేయు

**పాయపోసు** :ముచ్చె, దౌరు

**పాయవట్టం** :కాలి అందె

**పాయవిచ్చు** :చీలు

**పాయసం** :పరమాన్నం, దేవదారుబంకలో చేసిన ధూపం

**పాయి** :పాలు,తాగుబోతు

**పాయిఖానా** :మరుగుదొడ్డి

**పాయు** :తొలగు, చిక్కదలు, పాచు, వండిన పదార్థం ఎక్కువ సమయం కావడంచేత మెత్తబడి చెడు, విడుచు

**పాయ్యం** :త్రాసు మూర తూము మొ. కొలబద్దలు, జలం

**పార** :అవదారణం, భూమిని తవ్వే సాధన విశేషం

**పారంగతుడు** :దరిజేరినవాడు

**పారంపర్యం** :కులక్రమం, గురుక్రమం, పరంపర భావం

**పారక్యం** :శత్రువు, విరోధి, ప్రతికూలుడు, పరలోకసాధనమైనది, విరుద్ధమైనది, పనికోసమైనది

**పారచూచు** :కలయజూచు, దృష్టిసారించు, తప్పక చూచు

**పారటీటం** :రాయి, శిల

**పారణం** :ఉపవాసముండి మర్నాడు చేసే భోజనం, మేఘం, తృప్తి, దాటించేది, ఆపద నుంచి తప్పించేది

**పారదం** :పాదరసం

**పారవశ్యం** :పరవశత్వం

**పారసి** :పారసీక దేశపు బాష, పారసీక దేశంలో కలిగినది

**పారస్త్రైణేయుడు** :పరస్త్రీ వలన పుట్టిన కొడుకు

**పారా** :కావలి

**పారాణి** :పసుపు సున్నం కలిపి పాదాలకు చేసే అలంకారం

**పారారుకం** :పావురం, కోతి, తుమికి

**పారావారం** :సముద్రం

**పారాశరి** :వ్యాసముని, సన్యాసి

**పారి** :తడవ, మన్ను, గిండి, ఏనుగు కాలి గొలుసు

**పారించు** :ప్రవహింపజేయు

**పారిందుడు** :గాయకుడు

**పారిక** :దాసురాలు, బానిస

**పారికాంక్షి** :ముని

**పారికాపు** :పరిచరుడు, ప్రహరి కాసేవాడు

**పారిగోడ** :ప్రహరీగోడ

**పారిజం** :కల్పవృక్షం

**పారిజాతం** :పారిభద్రం, కల్పవృక్షం, కొండబూరుగు

**పారితథ్య** :జడబిల్ల, సిగపువ్వు, పాపటలో పెట్టుకొనే బంగారు మొ. వాటి బిల్ల

**పారితోషికం** :పసదనం

**పారిప్లవము** :చలించునది, తేలునది

**పారిభద్రం** :వెనుదిరుగు, ఓటమిని అంగీకరించు, ఓడిపోవు

**పారిభాషికం** :వారిజం, పారిజాతం, దేవదారువు, సరళం

**పారిముఖ్యం** :పరిభాష వలన ప్రాప్తించినది, పరిభాషతో కూడిన శబ్దం, పరిభాష, సంజ్ఞ
**పారిరక్షకుడు**:ముఖ సమీపంలో వర్తించడం, సాన్నిధ్యం
**పారివాడు** :భిక్షకుడు
**పారివెలుగు** :పారికాపు, ప్రహరి కాసేవాడు, పరిచరుడు
**పారిహార్యం** :ప్రహరిగా ఏర్పరిచిన కంచె, చుట్టుకంచె
**పారిహార్యం** :సూడిగం
**పారీంద్రం** :సింహం
**పారు** :పరుగెత్తు, పాసనం చేయు
**పారుడు** :పాసనం
**పారుత** :బ్రాహ్మణుని భార్య, బ్రాహ్మణి
**పారుతం** :కపోతం, పావురం
**పారుపట్లు** :బాలక్రీడా విశేషం
**పారుపత్తెం** :అధికారం
**పారుబోతు** :పారిపోయే స్వభావం కలవాడు, పిరికి, భయశీలుడు, సమరభీరువు
**పారువ** :గురుతు, ఆనవాలు,జాడ
**పారువం** :పారావతం, పావురం
**పారువు** :సూర్యుడు, అగ్ని
**పారుషుడు** :బృహస్పతి, గురుడు
**పారుష్యం** :పరుసదనం, పరుసపుమాట
**పారుష్యుడు** :బృహస్పతి, గురుడు
**పార్ఘటం** :పరుసదనం, పరుసపుమాట
**పార్థసారథి** :కృష్ణుడు
**పార్థివం** :మట్టిది, భూసంబంధి, పృథివిలో విదితం, మట్టిపాత్ర, ఒక సంవత్సరం, తగరపుష్పం
**పార్థివి** :సీత, లక్ష్మి, తవక్షీరం
**పార్థివుడు** :రాజు, అర్జునుడు
**పార్థుడు** :అర్జునుడు, రాజు
**పార్పరం** :మెతుకు, క్షయరోగం, భస్మం, బూడిద, కదంబకేసరం
**పార్పరుడు** :యముడు,వృద్ధుడు
**పార్వతం** :పర్వతంలో పుట్టినది, పర్వతంలో ఉన్నది, వేము, నింబం
**పార్వతి** :గౌరి, ద్రౌపది, ఒక గోపిక, అందుగు, పాలకూర
**పార్వతీనందనుడు** : కుమారస్వామి
**పర్శ్వపునొప్పి** :పక్కనొప్పి
**పార్శ్వస్థుడు** :దగ్గరగావుండేవాడు, సహచరుడు, సంగడీడు
**పార్షతి** :ద్రౌపది, దుర్గ
**పార్షదుడు** :పారిషదుడు, సహచరుడు, దేవత యొక్క పరిజనం, సభాసదుడు, సభ్యుడు
**పార్షద్యుడు** :పారిషదుడు, సభ్యుడు
**పార్ష్ణి** :కుంతి,పిచ్చెక్కిన స్త్రీ, కాలిమడమ, వెను, దండువెనుక, జయించాలనే కోరిక
**పాలకం** :గుర్రం,చిత్రమూలం, గజజ్వరం, ఏనుగు శిరస్సు యొక్క పార్శ్వభాగం
**పాలకడలి** :క్షీరసముద్రం
**పాలకాయ** :భక్ష్యవిశేషం, పాలచెట్టుకాయ
**పాలకి** :పల్లకి
**పాలకీ** :పల్లకి
**పాలకీబొంగుచుక్క** :మఖానక్షత్రం
**పాలకుప్ప** :పయోరాశి
**పాలకూడు** :పరమాన్నం, క్షీరాన్నం, విందు
**పాలగరుగు** :తెల్లరాతి గులకనేల

**పాలగారె** :భక్ష్యవిశేషం
**పాలగుమ్మ** :పాలపిట్ట
**పాలన** :రక్షణం, పాలించడం
**పాలనం** :రక్షణ, పాలించడం
**పాలనురుగు** :పాలమీద నురుగు
**పాలపాప** :పాలు తాగే బిడ్డ, చిన్నవాడు, కుర్రవాడు, చంద్రుడు
**పాలపిట్ట** :పాల, పాలగుమ్మ
**పాలమున్నీటికూతురు** :లక్ష్మీదేవి, క్షీరసాగర కన్యక
**పాలమున్నీటియల్లుడు** :విష్ణువు
**పాలవిరుగుడు** :కాగినపాలు ఏదైనా ఒక దోషం చేత విరిగిపోయి నీళ్ళుగా ఏర్పడిన భాగం పోగా మిగిలిన చిన్న చిన్న ముద్దలు, ఆమిక్ష
**పాలవెల్లి** :క్షీరాబ్ధి
**పాలసుడు** :మూర్ఖుడు, దుర్జనుడు
**పాలాడు** :ఖండించు
**పాలారుచు** :ఉపేక్షించు
**పాలార్చు** :ఉపేక్షించు
**పాలావు** :ఎక్కువ పాలిచ్చే ఆవు, పయస్విని
**పాలాశం** :ఆకుపచ్చన, ఆకుపచ్చనిది
**పాలి** :చెవి తమ్మె, అంచు, కోణం, వరుస, అంకం, గుర్తు, ఎల్ల, హద్దు, ఒడి, అధ్యయన కాలంలో గురువు విద్యార్థిని పోషించడం, పేను, పొగడిక, వంతెన, పరిధి, ప్రదేశం
**పాలిక** :వివాహం మొ. వాటిలో నవ ధాన్యాలను మొలిపించే మట్టి మూకుడు
**పాలికాపు** :భాగస్థుడు, పాలేరువాడు
**పాలికుడు** :రక్షకుడు, ముఖ్యుడు, పూజ్యుడు, రాజు
**పాలిండులు** :స్త్రీ స్తనాలు
**పాలిండ్లు** :స్త్రీ స్తనాలు
**పాలిపోవు** :రోగం మొ.వాటితో ఒళ్ళు తెల్లబారు
**పాలియగాడు** :కొద్ది సైన్యానికి నాయకుడు, సేనా నాయకుడు
**పాలివాడు** :జ్ఞాతి, దాయాది, పాలేరువాడు, భాగస్థుడు, భాగం తీసుకునేవాడు, శత్రువు
**పాలు** :భాగం, వంతు, వశం, సమీపం, క్షీరం, తెల్లనగు
**పాలుగారు** :పాలు స్రవించు, మృదువగు
**పాలుపడు** :పూనుకొను, స్వాధీనమగు
**పాలుపిండు** :పాలు పితుకు
**పాలువెట్టు** :భాగించు, పంచు, నిర్ణయించు
**పాలుమాలిక** :సోమరితనం, పాల్మాలిక
**పాలుమాలు** :ఆసపడు, కక్కుర్తిపడు, బద్ధకించు, లొంగు, వశమగు
**పాలుషి** :ఆలు, భార్య
**పాలూకుడు** :కింకరుడు
**పాలూరుడు** :దూత
**పాలేరు** :మేడిపాలికి దున్నే మడక, మేడిపాలికి దున్నే మడకవాడు, పొలంపనిచేసేవాడు
**పాల్పడు** :పూనుకోను, స్వాధీనమగు
**పాల్పడు** :కక్కుర్తిపడు, లొంగు
**పాల్మాలు** :పల్లెలో పుట్టినవాడు, పల్లెటూరి వాడు, జానపదుడు
**పాల్లకుడు** :విధం, సమయం,బంగారు మొ. వాటి కడ్డి, కొలది

**పాళం** :జూదమాడే పలక, సారెలపోత, అంచు, గురుతు, పేను, చోటు, వరుస, చెవితమ్మె, కొండనెత్తం, మీసాలున్న స్త్రీ

**పాళి** :జూదమాడే పలక, సారెలపోత, అంచు, గురుతు, పేను, చోటు, వరుస, చెవితమ్మె, కొండనెత్తం, మీసాలున్న స్త్రీ

**పాళియ** :జూదమాడే పలక, సారెలపోత, అంచు, గురుతు, పేను, చోటు, వరుస, చెవితమ్మె, కొండనెత్తం, మీసాలున్న స్త్రీ

**పాళీ** :జూదమాడే పలక, సారెలపోత, అంచు, గురుతు, పేను, చోటు, వరుస,చెవితమ్మె, కొండనెత్తం, మీసాలున్న స్త్రీ

**పాళీజ్వరం** :కాలనియమాన్ని బట్టి వస్తూ విడుస్తూ వుండే జ్వరం

**పాళె** :జూదమాడే పలక, సారెలపోత, అంచు, గురుతు, పేను, చోటు, వరుస, చెవితమ్మె, కొండనెత్తం, మీసాలున్న స్త్రీ

**పాళెం** :కావలి, పాళెగాని పట్టణం, చిన్న పట్టణం, దండు, దండు విడిసే చోటు

**పాళెగాడు** :కొద్ది సైన్యానికి నాయకుడు, పాలెగాడు

**పావ** :తలకట్టు

**పావంచ** :మెట్టు,సోపానం

**పావకాత్మజుడు** :కుమారస్వామి, సుదర్శన ముని

**పావకి** :అగ్నిభార్య, సరస్వతి, కుమారస్వామి, సుదర్శనముని

**పావడ** :స్త్రీలు కట్టుకొనే వస్త్ర విశేషం, వస్త్రం, ధౌతవస్త్రం

**పావడం** :కానుక

**పావనం** :జలం, పేడ, రుద్రాక్ష, పవిత్రం

**పావనకం** :టంకణం, వెలిగారం

**పావని** :ఆవు, గంగ, తులసి, భీముడు, హనుమంతుడు, పవిత్రురాలు

**పావనుడు** :వేదవ్యాసుడు, విష్ణువు, సిద్ధుడు

**పావర** :అడుగు, పాదం

**పావలు** :పావుకోళ్ళు

**పావి** :పాపి

**పావు** :నాల్గవభాగం

**పావురపుకూత** :మణితం

**పావురం** :పావురాయి, పారావతం

**పావురాయి** :పావురాయి, పారావతం

**పావులా** :రూపాయిలో నాల్గవభాగం

**పాశం** :తాడు

**పాశకం** :పాచిక, అక్షం

**పాశనం** :ఉరి, వల, బంధనం

**పాశి** :వరుణుడు, యముడు, వ్యాధుడు, పాశధరుడు

**పాశికుడు** :పిట్టలవేటగాడు, వేటకాడు

**పాశుబంధకం** :యజ్ఞం

**పాశ్చాత్యుడు** :వరుణుడు, పడమటివాడు, వెనకటివాడు, పడమటి దేశీయుడు

**పాశ్య** :పాశాల, సమూహం

**పాషండుడు** :వేదబాహ్యుడు

**పాషాణం** :రాయి, శిల, గ్రావం

**పాషాణదారకుడు** :రాయి తొలిచే పనివాడు

**పాషాణదారకం** : కాసెఉలి, టంకం

**పాసం** :పాయసం

**పాసిక** :పాచిక

**పాసుబుక్కు** :బ్యాంకులో లావాదేవి నిల్వలను చూపే పుస్తకం

**పాసెం** :పాయసం

## పి

**పింగ** :పార్వతి, గోరోజనం, ఇంగువ, కాడ

**పింగటించు** :అతిశయపు మాటలాడు

**పింగలి** :వెనకటిది, వెనకటివాడు

**పింగళ** :దక్షిణపుదిక్కులోని ఆడ ఏనుగు, ఒకనాడి, పైడికంటి, ఒకానొక వేశ్య, ఒక సంవత్సరం పేరు

**పింగళం** :గోరోజనంవంటి వర్ణం, కోతి, ఒకపాము, ముంగిస, నిధి విశేషం

**పింగళకం** :గోరోజనంవంటి వర్ణం, కోతి, ఒకపాము, ముంగిస, నిధి విశేషం

**పింగాశం** :ఒక జాతిచేప, కుందనం, అపరంజి, పరిశుద్ధమైన బంగారం

**పింగాశుడు** :గ్రామాధికారి

**పింగు** :మగగురి, ధనం

**పించం** :మదం, నెమలిపురి

**పింఛం** :నెమలిపురి

**పింజ** :దూది, పసుపు

**పింజం** :బలం, హింస, కలతపారినది

**పింజటం** :కంటిపుసి, నేత్రమలం

**పింజనగ్రోలు** :పింజన గ్రోవి

**పింజనగ్రోవి** :దూదేకువిల్లు దూదిని చిమ్మే విధంగా జలం మొ. వాటిని చిమ్మే గొట్టం

**పింజనం** :దూదేకు విల్లు, దూది మొ.వాటిని ఏకడం, ఒకజాతి చందనం

**పింజరం** :బంగారు, హరిదళం, ఎరుపు మించిన పసుపు వర్ణం, తామ్రం, ఎరుపు మించిన పసుపు వర్ణం కలది, కలత పారినది

**పింజారి** :దూదేకువాడు, ఒకానొకజాతివాడు

**పింజించు** :పింజెపోయు, నీళ్ళు చిలకరిల జిమ్ము

**పింజిక** :నూలిచుట్ట, తూలనాళిక

**పింజూషం** :కర్ణమలం,గులిమి

**పింజె** :ముందు దోపుకొనే వస్త్రపుకుచ్చె, వెనుక దోపుకొనే దోవతికొంగు

**పిండం** :బతుకు తెరువు,ఇనుం, అన్నం పిడచ, పితృదేవతలకిచ్చే అన్నపుముద్ద, గర్భం, శరీరం, బలం సమూహం, దట్టం

**పిండకం** :పిండాలువు, చిల్లముడ్డి, చోళం, ఆలిందం, గుండ్రనివస్తువు పిక్కవాకిలి బయటవున్న నలుచదరపు చోటు

**పిండలం** :వంతెన

**పిండలి** :ముద్ద

**పిండాభ్రం** :కరక, వడగల్లు

**పిండాయసం** :ఉక్కు

**పిండారకం** :చిరుతపులి

**పిండారుడు** :క్షపనకుడు, గొల్లుడు, గోపకుడు

**పిండాశుడు** :బిచ్చగాడు, భిక్షకుడు

**పిండి** :బియ్యం జొన్నలు వాటి మొ.పొడి, పిష్టం, సమూహం

**పిండికూడు** :సంకటి

**పిండితం** :దట్టం, గుణించబడినది, ఎంచ బడినది, చేర్చబడినది

**పిండిపీచం** :నిస్సారం

**పిండిలం** :వంతెన

**పిండిలుడు** :మిక్కిలి పిక్క కండకలవాడు, గణకుడు, లెక్కించేవాడు

**పిండివంట** :అప్పం మొ.అపూపం, చక్కిలం, భక్ష్యం

**పిండు** :పాలుపితుకు, రసం పిడుచు, సమూహం, గుంపు, చెండు
**పిండురం** :సమూహం, గుంపు
**పిండ్రం** :అధికం, మిక్కుటం
**పిందియ** :లేతకాయ
**పిందె** :కాయకావడానికి ముందటిది
**పింపిల్లాడు** :నర్తించు
**పింపిళ్లాడు** :నర్తించు
**పింపిళ్లుగూయు** :బాలబాలికలు పెదవి మీదుగా ఒకవిధమైన ధ్వని కలిగిస్తూ వర్తించు, నర్తించు
**పికం** :కోకిల
**పికప్రియ** :మహాజంబువు, పెద్ద నేరేడు
**పికపికలు** :చెల్లాచెదురు
**పికబంధువు** :ఆమ్రం, మామిడి
**పికబాంధవం** :వసంతకాలం
**పికవర్ధనం** :కాకం,కాకి
**పికానందం** :వసంతకాలం
**పికిలిపిట్ట** :పక్షి విశేషం
**పిక్క** :జంఘ, ఒకానొక చెట్టు
**పిక్కటిలు** :నిండు, అతిశయించు, వ్యాపించు, పిగులు, వర్ధిల్లు
**పిక్కటిల్లు** :నిండు, అతిశయించు, వ్యాపించు, పిగులు, వర్ధిల్లు
**పిక్కారు** :దాళువా
**పికు్క** :వెనుదీయు, వంచించు, మర్మం, వంచన
**పిచండం** :కడుపు, పరుపు, మృగాలవీపు
**పిచండకుడు** :తిండిపోతు
**పిచండిక** :పిక్క, జంఘ
**పిచిండం** :కడుపు, మృగాలవీపు
**పిచులం** :నీరుకాకి, గన్నేరు, పక్కె
**పిచ్చ** :ఉన్మాదం, పిచ్చి
**పిచ్చటం** :తగరం, సత్తు, కంటితెగులు
**పిచ్చలించు** :అతిశయించు, భయపడు, ప్రశంసించు
**పిచ్చి** :ఉన్మాదం, పిచ్చి
**పిచ్చిక** :తగరం, సత్తు, కంటితెగులు
**పిచ్చిల** :అతిశయించు, భయపడు, ప్రశంసించు
**పిచ్చిల్లు** :ఉన్మాదం
**పిచ్చుక** :ఒకరకం చిన్నపిట్ట, చటకం
**పిచ్చుకకుంటు** :పూతిక, ఇరుగుడు, బూరుగు, ఒకానొకనది, అగిసె
**పిచ్చుకుంటు** :నీటిబొట్టు మొ.లోపలి నుంచి పైకి వచ్చు, ఎగజిమ్ము
**పిచ్చెకు్క** :ఊరబిచ్చుక, చటకం
**పిచ్ఛ** :అనూరుడు, కాళ్లులేనివాడు, తొడలు లేనివాడు
**పిచ్ఛం** :అనూరుడు, కాళ్ళులేనివాడు, తొడలు లేనివాడు
**పిచ్ఛిలం** :పిచ్చిపట్టు, వెర్రెత్తు
**పిచ్ఛ** :అరటి, ఒర, గుర్రపుకాలిపుండు, పోక సమూహం, పాము యొక్క జొల్లు బూరుగుబంక, వరుస, గంజి మీద మీగడ
**పిచ్ఛం** :నెమలిపురి, సిగ, తోక
**పిచ్ఛిలం** :జిడ్డు మొ. వాటితో జారుడు గలది (నేల), పేరినది, మీగడ కట్టినది, చిక్కనైన ముద్దపప్పు మొ.
**పిటం** :గంప

**పిటకం** :పుండు, చిన్నపెట్టె, చిన్నగంప
**పిటాకం** :పుండు, చిన్నగంప
**పిట్ట** :పులుగు, పక్షి, ఖగం, విహంగం
**పిట్టపిడుగు** :అనివార్యం, తప్పనిది, పెద్ద పిడుగు
**పిట్టలవేటగాడు** :పక్షుల్ని వేటాడేవాడు
**పిట్రాజు** :పిట్టలకు రాజు, గరుత్మంతుడు
**పిఠరం** :తవ్వపుకోల, ముస్తె, వంటకుండ
**పిడక** :పొక్కు, బొబ్బ, గోడ మొ.వాటికి చరిచి ఎండబెట్టిన పేడముద్ద
**పిడకం** :పొక్కు, బొబ్బ, గోడ మొ.వాటికి చరిచి ఎండబెట్టిన పేడముద్ద
**పిడత** :మిక్కిలి చిన్నకుండ
**పిడి** :కత్తి పరుజు మొ.పిడికిలి, ఆడమృగం
**పిడికట్టు** : వింటినడుము, లస్తకం
**పిడికిలి** :ముష్టి, ముడిచిన వేళ్లు గల అరచేయి
**పిడికోల** :నాగేలు మొ. వాటి మేడి
**పిడియం** :బాకు
**పిడియేనిక** :ఆడేనుగు
**పిడివాటు** :పనకట్టులను చేతికొద్ది ఎత్తి గింజలు రాలగొట్టటం, ఒడంబడిక
**పిడివాన** :వజ్రంగి కొయ్యలకు, రాళ్లపనివాడు రత్నాలకు బెజ్జం వేసే సాధనం
**పిడుక** :పిసికి పిడచగా చేసి చేతితో తట్టి ఎండబెట్టిన పేడ
**పిడుగు** :అశని, నిర్ఘాతం
**పిడుగుకైదువు** :వజ్రాయుధం
**పిడుచ** :అన్నం మొ.వాటి ముద్ద
**పిడుచగట్టు** :ముద్దగట్టు, దప్పికతో ద్రవహీనమై ముద్దలాగ అగు
**పిడుచగొను** :కబళించు,మ్రింగు
**పిడుజు** :పసులదేహంలో చేరి రక్తం పీల్చే జంతు విశేషం
**పిడుత** :మిక్కిలి చిన్నకుండ
**పిడువరించు** :(పిడుగువలె) అతిశయించు, మిక్కుటమగు
**పిడువు** :అశని
**పిడెం** :బాకు
**పిడ్గు** :అశని
**పిణ్యాకం** :తెలికపిండి,ఇంగువ, చిల్లమడ్డి, కుంకుమపువ్వు
**పిత** :తండ్రి
**పితర** :తండ్రి
**పితరులు** :తల్లిదండ్రులు
**పితలాటం** :మోసం
**పితలాటకం** :మోసం
**పితామహి** :తండ్రి తల్లి
**పితామహుడు** :తండ్రి తండ్రి, బ్రహ్మ
**పితాళ్లు** :తల్లిదండ్రులు
**పితావు** :బ్రహ్మదేవుడు, అన్నం, సూర్యుడు
**పితూరి** :రాజద్రోహం, కలహం, కుట్ర
**పితూరీ** :రాజద్రోహం,కుట్ర, కలహం
**పితృకర్మం** :శ్రాద్ధం
**పితృగృహం** :శ్మశానం, వల్లకాడు, తండ్రిఇల్లు
**పితృదినం** :అమావాస్య
**పితృదేవత** :పితరదొర, యముడు
**పితృపతి** :యముడు, పితరుల రేడు
**పితృదొర** :యముడు
**పితృవ్యుడు** :తండ్రి తోడబుట్టినవాడు
**పితృష్వ** :తండ్రితోడబుట్టినది, మేనత్త

**పితృహూవు** :కుడిచెవి, దక్షిణ కర్ణం
**పిత్తం** :ధాతువిశేషం
**పిత్తడి** :ఇత్తడి
**పిత్తళి** :ఇత్తడి
**పిత్తారి** :లాక్ష, లక్క, బర్బర చందనం
**పిత్తు** :అపానవాయువు విడుచు, అపాన వాయువు
**పిత్రన్నం** :పిండం, పితరులకు పెట్టే అన్నం
**పిత్సువు** :పడడానికి ఇష్టపడేది, వెళ్ళడానికి ఇచ్చగించేది
**పిదప** :వెనుక, వెనుకటి, తక్కువ, నీచం
**పిదపిదన** :అనుకుదనం, మృదుత్వం, అనుకు, మృదువు
**పిధానం** :మరుగు, తిరోధానం
**పిన** :చిన్న
**పినతండ్రి** :చిన్ననాయన
**పినతల్లి** :చిన్నమ్మ
**పినద్ధం** :వస్త్రం, కవచం
**పినాకం** :శివుని ఇల్లు, త్రిశూలం, మట్టివాన
**పినుగు** :లుబ్ధకుడు, లుబ్ధుడు
**పిన్న** :చిన
**పిన్నటనవ్వు** :మందహాసం, చిరునవ్వు
**పిన్నటనాడు** :బాల్య దశ, చిన్ననాడు
**పిన్నటినవ్వు** :మందహాసం,చిరునవ్వు
**పిన్ననవ్వు** :మందహాసం, చిరునవ్వు
**పిన్ననాడు** :చిన్ననాడు
**పిన్నమ్మ** :చిన్నమ్మ, పినతల్లి, తల్లి చెల్లెలు, తండ్రితమ్ముని భార్య
**పిన్నరికం** :పిన్నతనం,బాల్యం
**పిన్నవాడు** :చిన్నవాడు
**పిపాస** :నీరు తాగాలనే కోరిక
**పిపాసువు** :నీరు తాగాలనే కోరిక కలవాడు
**పిపీలిక** :ఆడుచీమ
**పిపీలకం** :చీమ, చీమలచేత కూర్చబడిన ఒక దినుసు బంగారు
**పిప్పలం** :జలం, రావి, బాతు
**పిప్పలకం** :చనుమొన, కుట్టునూలు
**పిప్పలాశనం** :ఏనుగు, గజం
**పిప్పలి** :ఊషణ, రావి
**పిప్లువు** :పుట్టుమచ్చ
**పిమ్మట** :మనోవ్యథ, అనంతరం, పరోక్షంలో
**పిమ్మటి** :వెనుకటి, మునుపటి
**పియి** :మలం
**పియ్యి** :మలం
**పిరం** :ప్రియం, ఇష్టం,ఎక్కువ వెలగలది
**పిరంగులవారు** :పిరంగులు కల యోధులు
**పిరి** :మెలి, వెంటి, గోనెలు మొ.కట్టే తాడు
**పిరిగొను** :పెనగొను, మెలిపెట్టు
**పిరువీకగు** :పీకులాడు, బాధనొందు
**పిరికి** :భీరువు, భయశీలుడు
**పిరికితనం** :భీరుత్వం
**పిరికివాడు** :భీరుత్వం కలవాడు
**పిరుదు** :మొలకు వెనకటి భాగం, నితంబం, వెనుక
**పిరుదుకొను** :వెంబడించు
**పిరువడు** :వెనుదీయు, భయపడు
**పిరువీకగు** :పీకులాడు, బాధనొందు
**పిరువెట్టు** :అనాదరించు, వెనుకబెట్టు
**పిర్ర** :పిరుదు, నితంబం, ముడ్డి, గుదం
**పిలక** :పశుపక్ష్యాదుల పిల్ల, చిన్నది

**పిలుక** :పశుపక్ష్యాదుల పిల్ల, చిన్నది
**పిలుకుమారు** :చచ్చు, నాశమొందు
**పిలుకుమార్పు** :హింస, చంపటం
**పిలుచు** :ఆహ్వానించు, పేర్కొను
**పిలుపిచ్చ** :మిక్కిలి హీనం
**పిలుపు** :పిలుచుట, ఆహ్వానం
**పిల్క** :పశుపక్ష్యాదుల పిల్ల, చిన్నది
**పిల్చు** :ఆహ్వానించు, పేర్కొను
**పిల్ల** :పక్షి మొ.వాటి సంతతి, ఆడపడుచు, బిడ్డ, చిన్న
**పిల్లం** :తడికన్ను, తడికన్ను కలది
**పిల్లకాయ** :బాలుడు
**పిల్లగాలి** :చిరుగాలి
**పిల్లిగోరు** :బాలక్రీడా విశేషం
**పిల్లజుట్టు** :బాలుర ముందరి సిగ
**పిల్లదీవి** :బాలక్రీడా విశేషం
**పిల్లనగ్రోలు** :పిల్లనగ్రోవి
**పిల్లనగ్రోవి** :ఊదడానికి అనువుగా బెజ్జాలు వేసిన వెదురు గొట్టం, మురళి
**పిల్లబావి** :బావి లోపలి చిన్నబావి
**పిల్లరీ** :ఒక విధమైన పాట
**పిల్లవ్రేలు** :చిటికెన వేలు
**పిల్లాడి** :స్త్రీ కాలి నాల్గవ వేలి ఆభరణం
**పిల్లాణి** :స్త్రీ కాలి నాల్గవ వేలి ఆభరణం
**పిల్లి** :మార్జాలం
**పిల్లికన్రత్నం** :వైడూర్యం
**పిళ్ళారి** :విఘ్నేశ్వరుడు, వినాయకుడు
**పిశంగం** :కపిల వర్ణం, కపిలవర్ణం కలది
**పిశాచం** :దేవయోని విశేషం, పిల్లి
**పిశునం** :కుంకుమపువ్వు, కాకి
**పిష్టం** :పిండి, సీసం, పొడిచేయబడినది
**పిష్టకం** :నువ్వులపొడి, పిండివంట, నేత్రరోగ విశేషం
**పిష్టచక్రం** :మురుకులు, జంతికలు
**పిష్టపూరం** :వడియం, నేతిలో పక్వమైన గోధుమ పిండి మొ.వాటితో చేసిన భక్ష్యం
**పిస** :అవివేకం
**పిసక** :తలవెంట్రుకలలో చెమట వల్ల కలిగే మురికి
**పిసాచి** :పిశాచి, పిసాచం
**పిసాసి** :పిశాచి, పిసాచం
**పిసాళం** :వికాసం, పరిహాసం, ప్రకాశం, వ్యాపనం, దొంగయెత్తు
**పిసాళించు** :ప్రకాశించు, పరిమళించు, వ్యాపించు, పరిహాసాలాడు, దొంగ యెత్తువేయు
**పిసినారి** :పిసినిగొట్టు, లోభి
**పిసినారితనం** :లుబ్ధత్వం, లోభిత్వం, పిసినిగొట్టుతనం
**పిసినిగొట్టు** :పిసినారి, లోభి, లుబ్ధుడు
**పిసుకు** :పిండి మొ.వాటిచేత మర్ధించు, పాదాలు మొ.వాటిని ఒత్తు

## పీ

**పీకం** :యోని, ఆడుగురి, జలాశయం, చెరువు
**పీకు** :పెరుకు, తీసివేయు
**పీకులాడు** :పెనుగులాడు
**పీకె** :నాగసరం మొ.వాద్య ముఖంలో చొప్పించే కోవిపుల్ల, కాళెలాగ చుట్టిన చిన్న ఆకుచుట్ట, కొంత కాల్చిన పొగచుట్ట

**పీచం** :పించం
**పీచమడచు** :చంపు, వధించు
**పీచమణచు** :చంపు
**పీట** :కూర్చునే పలక, ఆసనం
**పీఠం** :ఆసనం, పీట
**పీడ** :బాధ, కరుణ, సిగదండ, సరళవృక్షం
**పీడించు** :బాధించు
**పీత** :ఎండ్రకాయ, పసుపు
**పీతం** :ఎండ్రకాయ, పసుపు వర్ణం, పసుపు వర్ణంకలది, తాగబడినది
**పీతకం** :పసుపువన్నె గలది, అశోకవృక్షం, ఇత్తడి, కుంకుమం
**పీతదారువు** :దేవదారువు, సరళవృక్షం, హరిద్రావృక్షం
**పీతపుష్పం** :కాసమర్ధం, కూష్మాండం, గుమ్మడి
**పీతమణి** :పుష్యరాగం
**పీతముద్గం** :పచ్చపెసర
**పీతలం** :పీతవర్ణం, ఇత్తడి, పీతవర్ణం కలది
**పీతలోహం** :ఇత్తడి
**పీతసారం** :గోమేదక మణి, తుమ్మ, హరిచందనం
**పీతసాలం** :వేగిస
**పీతసాలకం** :వేగిస
**పీతస్ఫటికం** :పుష్యరాగమణి
**పీతాంబరం** :పచ్చవలువ
**పీతువు** :సూర్యుడు, అగ్ని, పక్షి, కన్ను, ఏనుగుల గమికాడు
**పీథం** :అగ్ని, కాలం, రక్షణం, పానం,జలం, నేయి, పాలు
**పీథి** :గుర్రం
**పీథుడు** :సూర్యుడు
**పీనుగు** :ప్రాణం పోయిన బొంది, శవం
**పీయువు** :కాకి, సూర్యుడు,అగ్ని, గుడ్లగూబ, కాలం, బంగారు, కిరణం
**పీయూషం** :అమృతం, జున్నుపాలు
**పీల** :బక్క, కృశం
**పీలి** :పక్షి విశేషం, ఓడకుదారిచూపే చుక్కాని
**పీలిక** :వస్త్రం మొ.వాటి ఖండం
**పీలుచు** :జుర్రు, ఊపిరిపట్టి పొడిని ముక్కులోనికీడ్చుకొను
**పీలువు** :ఏనుగు, గొలుగుచెట్టు, పరమాణువు, తాటిచెక్క, పుష్పం, బాణం
**పీల్చు** :జుర్రు
**పీవరం** :తాబేలు, బలిసినది, కొవ్వినది

## పు

**పుంఖం** :బాణపు కింది చివర, పింజ
**పుంఖానుపుంఖం**:ఒకటి వెంట ఒకటి, పరంపర
**పుంగం** :సమూహం
**పుంగవం** :ఎద్దు, ఓషధీ విశేషం
**పుంగవుడు** :శ్రేష్ఠుడు
**పుంజం** :రాశి, పోగు
**పుంజి** :సమృద్ధి, సమృద్ధం, నాలుగు
**పుంజిలు** :నాలుగు
**పుంజు** :మగకోడి, కుక్కుటం
**పుండరీకం** :తెల్లదామర, తెల్లగొడుగు, తీర్థవిశేషం, గంధద్రవ్యవిశేషం ఆగ్నేయపు దిక్కులోని ఏనుగు, బెబ్బులి, కప్ప, తియ్యమామిడి, తెల్లపొడల కుష్ఠం

**పుండు** :వ్రణం,పిటకం

**పుండ్రం** :నలుపు కలిసిన ఎర్ర చెరుకు, తెల్లతామర, నుదుటినామం, పురుగు, పువ్వుల గురివెంద, పుండ్రకం, వంగదేశం

**పుంత** :పసులు మొ.వాటి రాకపోకలతో ఏర్పడిన ఊరిముందరిదారి

**పుంశ్చలి** :రంకుటాలు, కులట

**పుంసవనం** :క్షీరం, గర్భచిహ్నం తెలిసిన వెంటనే మగబిడ్డ పుట్టాలని చేసే ఒకానొక శుభకర్మం

**పుంస్త్వం** :పురుషత్వం, మగతనం, రేతస్సు, పుంలింగం

**పుకారు** :కేకలు, అల్లరి, వదంతి

**పుక్కసుడు** :అధముడు, చండాలుడు, క్షత్రియ స్త్రీకి శూద్రునికి పుట్టినవాడు నిషాదునికి శూద్ర స్త్రీకి పుట్టినవాడు

**పుక్కటిపురాణం** :నిరాధారమైన కథ, అసత్య వార్త

**పుక్కిలింత** :పుక్కిలించడం, గండూషం

**పుచ్చు** :పుప్పిపట్టు, పోజేయు గ్రహించు, పెరుకు, ఆముదపు మడ్డి

**పుచ్చుకొను** :గ్రహించు

**పుచ్ఛం** :తోక, వెనుక పక్క

**పుటం** :అశ్వగతి విశేషం, పూలబుట్ట, దొప్ప, గుర్రపు కాలి గొరిజ

**పుటపాకం** :ఔషధపాకానికి పుటంపెట్టటం, అరుగుదల

**పుట్ట** :వల్మీకం, చిన్నపొద, జన్మస్థానం

**పుట్టం** :వస్త్రం

**పుట్టకొక్కు** :పుట్టలో తెల్లగా మొగ్గలాగా మొలిచేది, భూస్ఫోటం, ఛత్రాకం

**పుట్టగొడుగు** :పుట్టలో తెల్లగా మొగ్గలాగా మొలిచేది, భూస్ఫోటం, ఛత్రాకం

**పుట్టగోచి** :పెద్ద కౌపీనం

**పుట్టతేనె** :పుట్టలో పెట్టిన పెరతేనె

**పుట్టతేలు** :మండ్రగబ్బ

**పుట్టపుట్టువు** :వాల్మీకి ముని

**పుట్టపురుగు** :పాము

**పుట్టి** :మాన (కొలత) విశేషం, పేములతో పెద్ద గంప లాగా అల్లి పైనతోలు కప్పి కుట్టబడిన ఏరుదాటే సాధన విశేషం

**పుట్టించు** :కను, జనింపజేయు, సృజించు, నిర్మించు, కలిగించు, కల్పించు, ప్రసంగానికి తెచ్చు

**పుట్టినిల్లు** :మాతృగృహం, జన్మస్థానం

**పుట్టు** :జన్మించు, జన్మం

**పుట్టుక** :జన్మం

**పుట్టుగ్రుడ్డి** :పుట్టుకమొదలు గుడ్డవాడయిన వాడు, జనుషాంధుడు, గుడ్డి

**పుట్టుచీకు** :పుట్టుకమొదలు గుడ్డివాడయిన వాడు, జనుషాంధుడు, గుడ్డి

**పుట్టుబడి** :పుట్టుక, ఉత్పత్తి

**పుట్టుమచ్చ** :పుట్టుక మొదలు దేహంలో కలిగిన నల్లబొట్టు, తిలకాలకం

**పుట్టువడుగు** :పుట్టుక మొదలు బ్రహ్మచారి అయినవాడు

**పుడమి** :నేల, భూమి

**పుడమిపట్టి** :అంగారకుడు, నరకాసురుడు, సీత, భూమిజ

**పుడమిపుట్టు** :చెట్టు, భూజం
**పుడమిపుట్టువు** :చెట్టు, భూజం
**పుడమిమోపరి** :పుడమి దాల్పు, శేషుడు
**పుడమిరేడు** :రాజు, భూపతి
**పుడికిళ్ళు** :బాలక్రీడావిశేషం
**పుడిగ** :దానం, ఈవి
**పుడుకబావిలి** :స్త్రీ కర్ణభూషా విశేషం
**పుడుకు** :కొంచెంగా ఇచ్చు, దానం, గ్రహించు, ఈవి, కానుక
**పుడుకమ్రాను** :కల్పవృక్షం
**పుణికుళ్ళు** :బాలక్రీడా విశేషం
**పుణ్య** :గంగానది, అర్ఘ్యం
**పుణ్యం** :ధర్మం, సుకృతం, పవిత్రం, మనోజ్ఞం
**పుణ్యజీవి** :నైరుతి, సోకులరేడు, రాక్షసుడు, యక్షుడు
**పుణ్యపురుషుడు** :పుణ్యవంతుడయిన పురుషుడు, పుణ్యాత్ముడు
**పుణ్యవంతుడు** :ధార్మికుడు సుకృతి
**పుతపుతమను** :తహతహపడు, తమకించు, నొచ్చు, బాధనొందు
**పుతిక** :బిచ్చం
**పుత్తడి** :అపరంజి, బంగారు
**పుత్తలకం** :శవం మొ. వాటికి ప్రతిమూర్తిగా ఆకులు మొదలైన వాటితో రచించబడిన వస్తు విశేషం
**పుత్తులిక** :వస్త్రదంత కాష్ఠాదులచేత చేయబడిన బొమ్మ
**పుత్రి** :పుత్రులు కలవాడు, కూతురు
**పుత్రిక** :కూతురు, పుత్తళిక, లక్కదూది
**పుద్గలం** :సుందరాకారంకలది, పరమాణువు, జీవుడు, దేహం
**పునర్జన్మం** :మరల పుట్టటం, జన్మాంతర మెత్తటం
**పునర్నవం** :గోరు
**పునర్భవం** :గోరు, సంసారం, మరల పుట్టినది
**పునర్వసు** :ఒక నక్షత్రం, విష్ణువు, శివుడు, కాత్యాయనముని
**పునర్వహిత** :మరల పెళ్లాడిన స్త్రీ
**పునాది** :బలంగా గోడకు అడుగున లోతుగా తవ్వి కట్టె గోడ, మూలబంధం
**పునీతుడు** :పవిత్రుడు
**పున్న** :పిన్న
**పున్నమ** :శుక్లపక్షంలోని పదిహేనవ తిథి
**పున్నాగం** :సురపొన్న, ఇంద్రుని ఏనుగు, పురుష శ్రేష్ఠుడు, తెల్లకలువ, జాజికాయ
**పుష్పం** :పువ్వు, పుష్పం
**పుష్పిపురుగు** :మానుతొల్చే ఒకరకం పురుగు, విరేచనంలో పడే చిన్న పురుగు
**పుప్పుసం** :ఎడమ పక్కన వుండే ఊపిరితిత్తి, తామరదుద్దు
**పుప్పొడి** :పువ్వులోని ధూళి, పరాగం
**పుబ్బ** :ఒక నక్షత్రం
**పుమాంసుడు** :మనుష్యుడు, మనిషి
**పుయిలోట**:సంకోచం
**పుయిలోటం** :వెనుదీయటం, సంకోచం
**పురం** :పట్టణం, పాటలీపుత్రమనే పట్టణం, శరీరం, ఇల్లు, మేడ, మూడు, గుగ్గిలపు చెట్టు
**పురందర** :గంగ

**పురందరరం** :జ్యేష్ఠానక్షత్రం, ఓషధీ విశేషం

**పురందరనందనుడు** :జయంతుడు, విఘ్నేశ్వరుడు, కుమారస్వామి

**పురందరుడు** :ఇంద్రుడు, శివుడు, అగ్ని, విష్ణువు, చారుడు

**పురంధ్రి** :కుటుంబం గల స్త్రీ, స్త్రీ

**పురడి** :వృద్ధి, విజృంభణ

**పురడించు** :వర్ధిల్లు, విజృంభించు

**పురణి** :వృద్ధి, విజృంభణ

**పురణించు** :వర్ధిల్లు, విజృంభించు

**పురభిత్తు** :శివుడు

**పురరిపువు** :శివుడు

**పురస్కారం** :ముందు పెట్టడం, పూజనం, సన్మానం, పరిగ్రహించటం, తడపటం, శత్రువు, ఆక్రమించటం, అపనింద పడటం

**పురస్కృతి** :పురస్కారం

**పురహరుడు** :శివుడు, ముక్కంటి

**పురా** :గంగ, తూర్పు, కోట, దుర్గం, ఒకానొక గంధద్రవ్యం

**పురాతనం** :చాలాకాలం నాటిది, పాతది

**పురారాతి** :శివుడు

**పురారి** :శివుడు, ముక్కంటి

**పురావృత్తం** :తొల్లిటికథ

**పురి** :మెలి, నెమలిపింఛం, ఆక్రమణం, ధాన్యం కోసి ఉంచడానికి గడ్డితో కట్టిన కూడు, పట్టణం

**పురికొను** :కవియు, క్రమ్ము

**పురికొల్పు** :ప్రేరేచు, ప్రోత్సాహపరుచు, పంపు, పుత్తెంచు

**పురీతత్తు** :ప్రేగు, అంత్రం

**పురీషం** :మలం

**పురీషాధానం** :మలకోశం

**పురుగు** :క్రిమి, కీటకం

**పురుజిత్తు** :విష్ణువు, కుంతిభోజుడు

**పురుటిల్లు** :ప్రసవగృహం

**పురుడు** :జాతాశౌచం, జాతాశౌచసమయం, సమానం, సమానుడు

**పురుదంశకం** :హంస

**పురుభువు** :మిక్కుటం

**పురుభోజస్సు** :మేషం, పర్వతం

**పురురం** :బంగారం

**పురులు** :ధనం, పైకం, పరువు, గౌరవం, మానం, స్వభావం, సౌందర్యం

**పురువు** :క్రిమి, కీటకం

**పురుషం** :క్రియమీది విభక్తులసంజ్ఞ, శాస్త్రం, సురపొన్న

**పురుషత్వం** :మగవానితనం, మగతనం, పుంస్త్వం, పురుషధర్మం, పురుషస్వభావం

**పురుషాంతరం** :తరం, పురుషుని జీవితకాలం

**పురుషుడు** :మనుష్యుడు, సాంఖ్యజీవుడు, పరమాత్మ

**పురుషోత్తముడు** :విష్ణువు, శివుడు

**పురుహువు** :మిక్కుటం

**పురుహూతుడు** :ఇంద్రుడు

**పురూరవుడు** :ఒక చంద్ర వంశపురాజు

**పురోగతం** :ముందునడిచేవాడు, ప్రధానుడు

**పురోగమనం** :ముందు నడవడం

**పురోగామి** :ముందు నడిచేవాడు, ప్రధానుడు, కుక్క, శునకం

**పురోజన్ముడు** :ముందు జన్మించినవాడు, అగ్రజుడు, అన్న
**పురోణి** :చిన్న ఉత్తరం, చీటి
**పురోధ** :పురోహితుడు
**పురోధసుడు** :పురోహితుడు
**పురోభాగం** :ముందు భాగం
**పురోభివృద్ధి** :ముందు కాలంలో అభివృద్ధి
**పురోహితుడు** :శుభాశుభవైదిక కర్మలను చేయిస్తూ మేలు కీడులను తెలిపే ఆచార్యుడు
**పుర్రచెయ్యి** :ఎడమచెయ్యి
**పుర్రె** :తలచిప్ప, ఎముక, కపాలం
**పుర్వు** :క్రిమి, కీటకం
**పులకం** :పులగం, ఏనుగుకు ఇచ్చే అన్నపు కబలం,పురుగు, చెట్టుమీది నల్లపురుగు, మణిదోషవిశేషం, వజ్రమణి, హరిదళం, కడపవృక్షం
**పులకండం** :కండచక్కెర
**పులకరం** :గగుర్పాటు, జ్వరం
**పులకరించు** :గగుర్పొడుచు
**పులించు** :గగుర్పాటు కలది అగు
**పులగం** :పెసరపప్పుచేర్చి వండిన అన్నం
**పులపెంజర** :కాటుక రేకుపాము
**పులసరి** :గర్విష్ఠుడు
**పులాకం** :పొల్ల, మెతుకు, సంక్షేపం
**పులావు** :కూరగాయలు లేక మాంసంతో మసాల చేర్చి వండిన అన్నం
**పులి** :వ్యాఘ్రం, పులిసినది
**పులికడుగు** :పులిసిన కడుగునీళ్ళు, ధాన్యామ్లం
**పులికూడు** :పులిసిన అన్నం, భిక్షాన్నం
**పులిగంజి** :పుల్లనీళ్లు, ఆరనాళం
**పులిచించలం** :ఒకరకం చింతచెట్టు
**పులిచింత** :ఒకరకం చింతచెట్టు
**పులిచెంచలి** :ఒకరకం చింతచెట్టు
**పులినం** :ఇసుకతిన్నె, సైకతం
**పులిపెంజర** :కాటుక రేకు పాము
**పులిబొంగరం** :భక్ష్యవిశేషం
**పులిమజ్జిగ** :పుల్లని మజ్జిగ
**పులిమెట్టు** :పులియబెట్టిన కడుగు
**పులియమజ్జిగ** :పులిసిన మజ్జిగ
**పులియు** :పుల్లనగు, గర్వించు, బిగియు
**పులియోర** :పులుసు కలిపిన అన్నం
**పులిహోర** :పులుసు కలిపిన అన్నం
**పులుగాకు** :ఉపద్రవం
**పులుగు** :గురుతు, జాడ
**పులుగురాపచ్చ** :గరుడ పచ్చ
**పులుగురాయడు** :పక్షిరాజు, గరుత్మంతుడు
**పులుదిండిరాయి** :ఇంద్రనీలమణి
**పులుపు** :పులుసు, పుల్లన, ఒకరుచి
**పులుము** :రుద్దు, నలుపు, కొట్టు, కుష్ఠరోగం
**పులుసు** :ఒకరసం, ఆమ్లం,వ్యంజన విశేషం
**పులుసుకూర** :పులుసుపోసి వండిన కూర
**పులోమజ** :ఇంద్రుని భార్య, శచి
**పులోమజిత్తు** :ఇంద్రుడు
**పుల్కశుడు** :బోయవాడు, మాలవాడు
**పుల్కసుడు** :బోయువాడు, మాలవాడు, అధముడు
**పుల్లంటురాయి** :ఇంద్రనీలమణి
**పుల్లగూర** :పులుసుకూర
**పుల్లతీగ** :సోమలత

**పుల్లన** :పులుసు, పులుసు కలది
**పుల్లరి** :పసులు, కసువుమేపడానికి ఇచ్చే పన్ను, తృణభాగధేయం
**పుల్లవడు** :స్తంభించు
**పుల్లవిరుగు** :నిస్సారంకావడం వల్ల పుల్లలుగా విరిగిపోవు, నిస్సారమగు సత్వహీనమగు
**పుల్లసిల్లు** :వివర్ణమగు, కలగు
**పుల్లావు** :కపిలధేనువు
**పుల్లియ** :విస్తరాకు
**పుల్లె** :విస్తరాకు
**పుల్వం** :దర్వాకరమనే సర్పవిశేషం, క్రిమి, పురుగు
**పువు** :పుష్పం
**పువ్వు** :పుష్పం
**పువ్వులవిలుకాడు** :మన్మథుడు, పుష్పధన్వుడు
**పుష్కరం** :ఆకాశం, నీరు తామర, మెట్ట తామర దుంప, తొండంచివర, వాద్య ముఖం, కత్తి, వాదర, బాణం, ఒకద్వీపం, తీర్థవిశేషం, బెగ్గురు పక్షి, రోగవిశేషం
**పుష్కరప్రియం** :మైనం
**పుష్కరాహ్వం** :బెగ్గురుపక్షి
**పుష్కరిక** :రోగవిశేషం
**పుష్కరిణి** :కోనేరు, తామరకొలను, ఆడ యేనుగు
**పుష్కలం** :శ్రేష్ఠం, అధికం, సమృద్ధం
**పుష్టం** :పోషించబడినది, బలిసినది
**పుష్టి** :పోషణం, బలుపు, సమృద్ధి
**పుష్పం** :పూవు, స్త్రీ రజస్సు, గండివనం, మాచిపత్రి
**పుష్పంధయం** :తుమ్మెద
**పుష్పకం** :కుబేరుని విమానం, కుసుమాంజనం, రత్నకంకణం, కుంపటి, కృష్ణుని తేరు గుర్రాలలో ఒకటి
**పుష్పకీటం** :భ్రమరం, తుమ్మెద
**పుష్పకేతనుడు** :మన్మథుడు
**పుష్పదం** :చెట్టు
**పుష్పదంతం** :వాయుకోణంలోని దిగ్గజం, విష్ణుదేవుని నాలుగు గుర్రాలలో ఒకటి
**పుష్పద్రవం** :పూలరసం, పూదేనె, పూల నుంచి తీసినరసం
**పుష్పధన్వుడు** :మన్మథుడు, పూవిలుతుడు
**పుష్పబాణం** :పుష్పశరం
**పుష్పమాలిక** :పూదండ, పూవులచిన్న దండ
**పుష్పరాగం** :కొంచెం పసుపు వన్నె గల శ్వేతమణి, విశేషం
**పుష్పరేణువు** :పుప్పొడి
**పుష్పలావిక** :పూలబంతులు సరాలు మొ. గుచ్చి అమ్మే స్త్రీ
**పుష్పలావుడు** :మాలాకారుడు,పూలబంతులు, సరాలు గుచ్చిఅమ్మేవాడు
**పుష్పవంతులు** :సూర్యచంద్రులు
**పుష్పవతి** :రజస్వల, ముట్టుది
**పుష్పశకటి** :దివ్యవాక్కు, ఆకాశవాణి
**పుష్పశరుడు** :మన్మథుడు
**పుష్పశూన్యం** :మేడి, ఉదుంబరం
**పుష్పసమయం** :వసంతరుతువు
**పుష్పస్వేదం** :మకరందం, పూదేనె
**పుష్పాగమం** :వసంతరుతువు
**పుష్పించు** :వికసించు, పూచు
**పుష్పిక** :దంతమలం, లింగమలం

**పుష్పిణి** :పుష్పవతి, రజస్వల
**పుష్యం** :పుష్యమీ నక్షత్రం, పుష్యమాసం, పుష్యరాగం, కలియుగం
**పుష్యమి** :ఒక నక్షత్రం
**పుష్యరాగం** :శ్వేతమణి విశేషం
**పుస్తకం** :లిఖిత పత్ర సంపుటం
**పుస్తె** :మంగళసూత్రం

## పూ

**పూకు** :ఆడుగురి
**పూగం** :పోక, పోకమాను, పోగు, గంగరావి
**పూగుత్తి** :పుష్పగుచ్ఛం
**పూచి** :బాధ్యత
**పూచీ** :బాధ్యత
**పూచీదారుడు** :పూచీపడినవాడు, బాధ్యత తీసుకున్నవాడు
**పూచు** :పుష్పించు, తప్పు, మళ్ళు పొడము, నిస్సారమగు
**పూజ** :అర్చన, సపర్య, సమస్య
**పూజనీయుడు** :పూజించదగినవాడు
**పూజించు** :పూజచేయు, అర్చించు
**పూజితుడు** :వేలుపు, పూజింపబడినవాడు
**పూజెకుండలు** :ఐరేని కుండలు
**పూజేరు** :పువ్వులదండ, పుష్పమాల
**పూట** :బరువు, భారం, బరువుకలది, ముందు వెనకల సరైన బరువుకలది
**పూటం** :బరువు, బరువుగలది
**పూటకాపు** :పూచి వహించినవాడు
**పూటకూళ్ళమ్మ** :పూటకూళ్ళు పెట్టె వంటలక్క, వంట పూటమ్మ
**పూడ** :గుదం, ముడ్డి
**పూడి** :చిన్నగ్రామం, పల్లె
**పూడబాము** :మట్టిలో పూడివుండే రెండు తలల పాము
**పూడ్చు** :పూడజేయు, నింపు, పాతు, నిక్షేపించు
**పూత** :పూయటం, వికసనం, (నాలుక మొ. వాటిలో) చిన్న చిన్న పొక్కులు లేచు
**పూతం** :తూర్పెత్తినది, పరిశుద్ధమైనది, వడకట్టబడినది
**పూతక్రతాయి** :పూతక్రతుని భార్య, శచీదేవి
**పూతక్రతుడు** :ఇంద్రుడు
**పూతఫలం** :పనసచెట్టు
**పూతి** :పవిత్రత, చెడుకంపు, పునుగు పిల్ల కాయ, చీము
**పూతిమార్జాలం** :పునుగుపిల్లి
**పూదండ** :పుష్పమాల
**పూనకం** :సివమెత్తడం
**పూనిక** :కడక, ఉద్యమం, శపథం, దీక్ష, విధం, రీతి, ఒడంబడిక
**పూనికి** :ఉద్యమం, దీక్ష
**పూను** :కడగు, ఉద్యమించు, ధరించు, వహించు
**పూనుకొను** :చెందు, పొందు, గ్రహించు, పట్టుకొను, పక్షం వహించు
**పూన్కి** :పూనిక, పూనికి
**పూప** :పూవువిందె, శిశువు, కంటిపాప, లేత
**పూపచుక్కలరాజు** :బాలచంద్రుడు
**పూపు** :పూనిక, ఉద్యమం, సంకల్పం, మగటిమి, పౌరుషం తడవ, పారి
**పూబోడి** :పుష్పంలాగా మనోహరమయిన స్త్రీ
**పూబోణి** :పువ్వులాంటి మనోహరమైన స్త్రీ

**పూయం**:చీము, పీనుగు

**పూయు** :చందనం మొ.వాటిని అలదు, మట్టి మొ.వాటిని మెత్తు

**పూరగించు** :నెరవేర్చు, కడపు

**పూరణం** :నించటం, గుణించటం, కుడుము మొ. పిండి వంటలలో పెట్టే బెల్లంవేసి నూరిన పప్పు ముద్ద మొ. గలిజేరు విణ. నించేది

**పూరి** :గడ్డి, తృణం, మృగాల చనుబాలు

**పూరిక** :గోధుమపిండితో చేసే భక్ష్యవిశేషం

**పూరించు** :నిండించు, శంఖంఊదు

**పూరేకు** :పుష్పదళం

**పూరేడు** : పక్షివిశేషం

**పూర్ణం** :వింటినారిని చెవిదాకలాగటం, నిండినది, శక్తికలది, సమస్తం

**పూర్ణకుంభం** :నిండుకుండ

**పూర్ణకోశం** :అపూపం, అప్పం

**పూర్ణచంద్రిక** :పున్నమి నాటి చంద్రుడు

**పూర్ణజ్ఞానం** :పూర్తి జ్ఞానం

**పూర్ణాంకం** :నిండు అంకె

**పూర్ణి** :పూర్తి, పూర్ణిమ, సముద్రపుపోటు

**పూర్ణిమ** :పున్నమ, శుక్లపక్షంలోపదిహేనవ రోజు

**పూర్తి**:పూరణం, నింపు

**పూర్వం** :మొదటిది, మొదటి దిక్కుది, మొదటి చోటిది, ముందటికాలానిది

**పూర్వజన్మం** :ముందటి పుట్టుక

**పూర్వదక్షిణ** :ఆగ్నేయదిక్కు

**పూర్వదిక్కు** :తూర్పుదిక్కు

**పూర్వదేవతలు** :పితరులు

**పూర్వపక్షం** :వాదం, శుక్లపక్షం

**పూర్వపర్వతం** :తూర్పుకొండ, ఉదయాచలం

**పూర్వఫల్గుని** :ఒక నక్షత్రం, పుబ్బానక్షత్రం

**పూర్వఫల్గునీభవుడు** :బృహస్పతి

**పూర్వభద్రపదం** :ఒక నక్షత్రం

**పూర్వభాద్రపద** :ఒక నక్షత్రం

**పూర్వభావి** :ముందున్నట్టిది, కారణం

**పూర్వవృత్తం** :ఇతిహాసం, పూర్వపు నడవడి

**పూర్వసువాసిని** :మునుపటి ముత్తైదువ, విధవ

**పూర్వాషాఢ** :ఒక నక్షత్రం

**పూర్వాహ్ణం** :దిన పూర్వభాగం, లేపగలు

**పూర్వోత్తర** :ఈశాన్యదిక్కు

**పూరేకు** :పుష్పదళం

**పూలమాల** :పూవుల దండ,పుష్పమాల

**పూలముడుపు** :గర్భిణికి చేయించే పుష్ప ధారణం

**పూలి** :ఒకానొక చెట్టు

**పూవిలికాడు** :మన్మథుడు, పుష్పధన్వుడు

**పూవిలుతుడు** :మన్మథుడు, పుష్పధన్వుడు

**పూవు** :పుష్పం,కాకరవత్తి మొ.వాటిలోని పువ్వు, కంటిలో పడే పువ్వు

**పూవురా** :పుష్పాకారంగా వుండేరాయి, పానవట్టం, లింగపీఠం

**పూషుడు** :ద్వాదశాదిత్యులలో ఒకడు

**పూస** :పూదె, మణి, వేలు మొ.వాటి కీలు

**పూసకజ్జం** :భక్ష్యవిశేషం, మనోహరం

**పూసలవ్యాపారి** :పూసలవర్తకుడు

## పృ

**పృక్తి** :స్పర్శం, తాకుడు

**పృచ్ఛకుడు** :ప్రశ్నించేవాడు, అడిగేవాడు

**పృతన** :సేన, సేనా విశేషం

**పృథ** :కుంతి, పాండురాజు భార్య

**పృథివి** :భూమి, ఆకాశం

**పృథు** :పెద్దది

**పృథుకం** :పిల్ల, అడుకులు

**పృథులం** :విరివి అయినది

**పృథువు** :నల్ల జీలకర్ర, ఇంగువమాను, అగ్ని, ఒకరాజు, గొప్పది, విరివి అయినది

**పృథూరం** :మేషం, పొట్టేలు

**పృథ్వి** :భూమి, రాజు, భూపతి

**పృథ్వీశుడు** :రాజు, భూపతి

**పృదాకువు** :పాము, తేలు, పులి, చిరుపులి

**పృశ్ని** :కిరణం, బోయవాడు

**పృషతం** :దుప్పి, నీటిబొట్టు, బ్రహ్మ బిందువుతో కూడినది

**పృషత్తు** :నీటిబొట్టు, దుప్పి, బ్రహ్మ బిందువుతో కూడినది

**పృష్టి** :తాకుడు, కిరణం

**పృష్ఠం** :మూడి, వీపు వెనుక పక్క, యజ్ఞ సంబంధమైన స్తోత్రవిశేషం

## పె

**పెంకు** :ఇంటికి కప్పే ఓడుబిల్ల, కుండ మొదలైన వాటి పెంచిక

**పెంకె** :మొండికట్టె, మూర్ఖుడు

**పెంకెతనం** :మూర్ఖత్వం

**పెంచిక** :కుండ మొదలగువాటి పెంకు

**పెంచు** :పెంచిక

**పెంట** :చీపురుకట్టతో ఊడ్చి ఎత్తిన చెత్త మొ. ఎరుపుకుప్ప, ఆవులమంద, ముందున్న చోట

**పెంటి** :పశుపక్ష్యాది స్త్రీ జాతి

**పెంటికరడు** :చిన్న అల

**పెంటితనం** :ఆడతనం, స్త్రీత్వం, దైన్యం

**పెంటిపడు** :కవకూడు

**పెండ** :ఆవు మొదలైనవాటి మలం

**పెండికట్లు** :తడక అల్లకంలో రెండు వైపుల కలిపి కట్టే వెదురుబద్దలు

**పెండిలి** :వివాహం

**పెండ్లం** :భార్య

**పెండ్లాం** :భార్య

**పెండ్లాడు** :వివాహమగు, పెండ్లిచేసుకొను

**పెండ్లి** :వివాహం

**పెండ్లికానుక** :వివాహపు కానుక

**పెండ్లికుండలు** :వివాహ ఉపహారం, పెళ్ళిలో వధువుకుగాని, వరునికిగాని ఇచ్చేకానుక

**పెండ్లికూతురు** :పూజలు పెట్టి పెళ్ళిలో ఉపయోగించే కుండలు, ఐరేని

**పెండ్లికూతురు** :వివాహదీక్షితురాలు, వధువు, కోడలు

**పెండ్లికొడుకు** :వివాహదీక్షితుడు, వరుడు, అల్లుడు

**పెందలకడ** :పొద్దుపోక మునుపు

**పెంపగు** :వర్ధిల్లు

**పెంపు** :నాశనం చేయు సమృద్ధి, అతిశయం, గౌరవం, మహత్వం

**పెంపుడుకొడుకు** :పెంచబడిన సుతుడు

**పెంపెసలారు**:పెంపెసగు, అతిశయించు, ఘనతకెక్కు

**పెంపొందించు** :పెరిగేటట్లుచేయు

**పెంబోతు**:మిక్కిలి బలిసినవాడు, బలిష్ఠుడు

**పెకలు** :పెల్లగిల్లు, ప్రయాణమగు
**పెక్కు** :అనేకం
**పెక్కురు** :అనేకులు
**పెక్కువ** :వర్ధనం, ఆధిక్యం
**పెగడ** :మంత్రి
**పెగ్గురు** :బెగ్గురుపక్షి, సారసం
**పెచ్చుగిల్లు** :అతిశయించు, చెలరేగు
**పెచ్చు** :అక్కరనుబట్టి నాణేల మార్పు మొదలైనవాటిలో అధికంగా ఇచ్చే ధనం పండు మొదలైన వాటి మీది తోలు, అధికం
**పెచ్చుపెరుగు** :మిక్కిలి అతిశయించు, పెంపెక్కు, విజృంభించు, చెలరేగు
**పెచ్చురేగు** :చెలరేగు, విజృంభించు
**పెటులు** :పెట్లు, చిట్లు, పగులు, బద్దలగు, ధ్వనించు, ఉబుకు, ప్రేలు
**పెట్టకోడి** :ఆడుకోడి
**పెట్టిపోతలు** :అన్నపానాదులిచ్చి చేసే పోషణం, ఆదరణం
**పెట్టు** :కలుగు, ఉంచు, పక్షులు మొదలైనవి గర్భం నుంచి గుడ్లను వెలిబుచ్చు, గుడ్డుపొదిగి పిల్లను చేయు, ధరించు, ఇచ్చు, మోపు, గోడ మొదలైన వాటిని లేపు, నాటు, కొట్టు, దెబ్బ, ఈవి, మారు, ఆవృత్తి
**పెట్టుడు** :ఈవి, త్యాగం, దానం
**పెట్టుబడి** :దేనికైనా వెచ్చానికి మొదట పెట్టే ధనం
**పెట్టుమందు** :స్వవశం కావడానికి పెట్టే మందు, వశ్యౌషధం
**పెట్టె** :సొమ్ములు మొదలైనవి ఉంచే పేటిక, పల్లకి నడిమిపెట్టి, పాము చుట్టుకొనే చుట్ట
**పెట్రోలు** :వాహనాదులు నడవడానికి ఉపకరించే ఇంధనం
**పెట్లుప్పు** :సురేకారం
**పెడ** :పెద్ద, వెనుకటిది, విపరీతం
**పెడచెవినిపెట్టు** :శ్రద్ధతో వినకుండు, మాట వినకుండు, లెక్కచేయకుండు
**పెడతల** :తలవెనకటి భాగం
**పెడబాయు** :ఎడబాయు
**పెడమరు** :వెనకకు మరలు
**పెడలు** :పెరడు, దొడ్డి
**పెడసరం** :మౌర్ఖ్యం, మొరకుదనం
**పెడ్డ** :మట్టిపెల్ల
**పెత్తండ్రి** :పెద్దనాయన
**పెత్తనం** :అధికారం, వార్ధకం
**పెద** :వృద్ధుడు, పెద్దవాడు, జ్యేష్ఠుడు, గొప్పవాడు, అధికం, దీర్ఘం, అత్యంతం
**పెదవి** :మోవి, వాతెర,అధరం
**పెద్దకర్మ** :వ్యక్తి చనిపోయిన పదిరోజుల తర్వాత చేసే కర్మ దినం
**పెద్దనెల** :జ్యేష్ఠమాసం
**పెద్దపులి** :బెబ్బులి, వ్యాఘ్రం
**పెద్దపొల** :గోమాంసం, మనుష్యమాంసం
**పెద్దమ** :జ్యేష్ఠాదేవి, పెదతల్లి
**పెద్దమ్మ** :దరిద్రదేవత, పేదతల్లి
**పెద్దరికం** :పెద్దతనం, ఘనత, గొప్పదనం, గౌరవం, వివేకం
**పెద్దరోగం** :దేహాన్ని తెగతినే వ్యాధి విశేషం
**పెద్దవాకిలి** :గోపురద్వారం

**పెద్దవాడు** :ఘనుడు, గొప్పవాడు, పూజ్యుడు, పయోధికుడు, జ్యేష్ఠుడు, వృద్ధుడు ముసలివాడు
**పెద్దవారం** :బుధవారం
**పెద్దవిన్నపం** :చెవుడు, బధిరత్వం
**పెద్దవీథి** :రాజమార్గం
**పెద్దవేలుపు** :బ్రహ్మ, సురజ్యేష్ఠుడు
**పెద్దవ్రేలు** :బొటనవ్రేలు, అంగుష్ఠం
**పెద్దసేయు** :గౌరవించు, గొప్పచేయు, స్తుతించు, పొగడు, ఉన్నదానికన్న ఎక్కువచేయు
**పెద్దింటమ్మ** :ఒక గ్రామదేవత
**పెన** :మెలిక, బంధం, రెండు పశువులను చేర్చి బంధించే బంధం
**పెనం** :దోసెలు మొదలయినవి కాల్చే గుండ్రని ఇనుపరేకు, స్వేదని
**పెనకువ** :పెనుగులాట, చుట్టుకోవటం, మేళనం, యుద్ధం, వివాహం, కలయిక
**పెనుగాడు** :పెనుగొను
**పెనగు** :పెనుగొను, చుట్టుకొను, కలయు, యుద్ధంచేయు, మారాడు
**పెనగులాడు** :మల్లాడు, పెనుగొను
**పెనపరి** :వివాదశీలుడు, భేదశీలుడు
**పెనవేయు** :మెలిపెట్టు, పశువులను ఒకటితో ఒకటి చేర్చి ముడివేయు
**పెనిమిటి** :మగడు, భర్త
**పెనుగాలి** :పెద్దగాలి
**పెనుచు** :పెరుగజేయు, వర్ధిల్లజేయు, పెంచు
**పెనుపారు** :పెంపారు
**పెనుపు** :పెంచటం, వృద్ధి, ఆధిక్యం, మహత్వం
**పెనుబాము** :కొండచిలువ, అజగరం
**పెనుమానికం** :పెద్దరత్నం
**పెనుమానికులు** :వేదాలు
**పెన్నది** :ఒకానొకనది, పినాకిని, పెన్నానది
**పెన్నాటకం** :మహానాటకం, పెద్దనాటకం, గొప్ప వర్తనం, అతిశయం, ప్రాచుర్యం
**పెన్మిటి** :భర్త
**పెమ్మి** :పెద్దరికం
**పెమ్మె** :పెద్దరికం
**పెయ్య** :పాలువిడిచిన ఆవుదూడ, ఆడదూడ, ఆవు
**పెరగాతు** :కుత్సితుడు, పనికిమాలినవాడు, అప్రయోజకుడు
**పెరగాయసుద్దులు** :కుత్సితపుమాటలు, పనికిమాలిన మాటలు
**పెరడు** :ఇంటి వెనుకటి దొడ్డి
**పెరమగడు** :జారుడు
**పెరవాడు** :అన్యుడు, పరాయివాడు
**పెరసుద్ది** :అన్యవచనం, వేరుమాట, అపవాదం, నింద
**పెరిక** :రెండు పక్కల ధాన్యం మొదలయినవి పోసి గుర్రం మొదలయిన వాటిమీద వేసి మోయించే మూట
**పెరిమ** :ప్రేమ
**పెరిమె** :పెద్దరికం,గొప్పదనం, ఘనత, ప్రసిద్ధి, శ్రేష్ఠత్వం
**పెరుకు** :పీకు, పెల్లగించు, మోయు
**పెరుగు** :వర్ధిల్లు, ఎదుగు, తెగు, ఏండ్లు చెల్లినవాడు, ఏండ్లువృద్ధి పొందినది, దధి
**పెరుగుదల** :పెంపుదల

**పెరుగువడ** :పోపుపెట్టిన పెరుగుతోకూడిన వడ, ఆవడ, పెరుగులో వూరిన వడ

**పెరుగుసముద్రం** :దధి సముద్రం, పెరుగు కడలి

**పెరుమాళ్లు** :విష్ణువు

**పెర్కు** :వర్ధిల్లు, ఎదుగు,తెగు, ఏండ్లు చెల్లిన వాడు, ఏండ్లు, వృద్ధి పొందినది,దధి

**పెలుచ** :అతిశయం, ఆగ్రహం, ఆధిక్యం, కాఠిన్యం, అధికం, గట్టిది

**పెలుచన** :అతిశయం, ఆటోపం, ఆగ్రహం, ఆధిక్యం, కాఠిన్యం, పెద్దశబ్దం

**పెల్లగించు** :పెల్లగిలజేయు, ఉన్మూలించు

**పెల్లగిల్లు** :పాదు ఊడి లేచు, ఉన్మూలితమగు, పారు

**పెల్లు** :అతిశయం, ఆధిక్యం, అత్యంతం, అధికం

**పెల్లుకొను** :అతిశయిల్లు

**పెళుచు** :మూర్ఖుడు, విరసం

**పెళ్ళు** :విరగడం మొదలైన వాటిలో అయ్యే ధ్వన్యనుకరణం

**పెసరపప్పు** :పెసలు విసరడం వల్ల ఏర్పడిన బద్దలు

**పెసలు** :పెసరగింజలు

## పే

**పేక** :వస్త్రాలనేతలోని అడ్డనూలు

**పేగు** :ఆంత్రం

**పేచకం** :గుడ్లగూబ, మంచం, మేఘం, పేను

**పేచి** :తగాదా

**పేచీ** :చిక్కు, బాధ

**పేట** :హారంలో ఒక సరం, యష్టి, పెట్టె

**పేటం** :వేళ్లు చాచిన అరచేయి, పెద్దగంప, పేటిక, పెట్టె, సమూహం

**పేటిక** :పెట్టె, సమూహం

**పేటు** :సరిగ మొదలైన వాటితో నేసిన పెట్టె, పర్వత శిఖరం

**పేటెత్తు** :చిట్లు, బీటలువారు, తొలగు, తగ్గు, క్షీణించు, అతిశయించు

**పేట్రేగు** :చెలరేగు, విజృంభించు

**పేడి** :నపుంసకుడు

**పేత్వం** :అమృతం, ఘృతం, కాలినవేల, పొట్టేలు, మేషం

**పేద** :భటుడు, పిరికి, దరిద్రుడు, అనుద్ధతుడు, అశక్తుడు

**పేదరికం** :దారిద్ర్యం

**పేదరిమి** :దారిద్ర్యం, పిరికితనం

**పేదవడు** :దారిద్ర్యాన్ని పొందు, దైన్యాన్ని పొందు

**పేనా** :కలం

**పేను** :దారంపేడు, తలలో పట్టే జంతు విశేషం, యూకం

**పేయ** :ఆడదూడ

**పేయం** :నీళ్లు, పాలు, అచ్చమైనతేట, గంజి, జావ, తాగతగినది

**పేయూషం** :అమృతం, నవఘృతం, కొత్త నెయ్యి, ముర్రుపాలు, జున్నుపాలు

**పేర** :భూమి, వాద్యభేదం

**పేరం** :గుర్రపు పరుగు, పరుగు

**పేరంటాలు** :పేరంటానికి వచ్చిన ముత్తయిదువ

**పేరణం** :అంగీ, కుండపైన చేసే నృత్యం

**పేరణి** :నృత్యవిశేషం

**పేరాస** :మిక్కిలి ఆశ
**పేరిమి** :గౌరవం
**పేరిమికాడు** :గొప్పవాడు, ఘనుడు
**పేరీదు** :ఖర్జూరం
**పేరు** :నామం, కీర్తి, దండ, పెద్ద, అధికం, ఘనీభవించు, సాంద్రమగు, అతిశయించు
**పేరుకొను** :పేరుపెట్టి పిలుచు, పిలుచు, ఉచ్చరించు, వచించు, స్తుతించు నెయ్యి మొదలైనవి ఘనీభవించు
**పేరుగాంచు** :పేరుతాలుచు, నామం వహించు, ఖ్యాతికెక్కు, ప్రసిద్ధినొందు
**పేరుచు** :అతిశయించు, విజృంభించు, ఒకటి మీద ఒకటి పెట్టు
**పేరుపడు** :ఖ్యాతికెక్కు, ప్రసిద్ధినొందు, పేరుదాల్చి వుండు
**పేరువు** :ఆదిత్యుడు, సూర్యుడు, అగ్ని, సముద్రం, పర్వతం, గోరువంక
**పేరెం** :గుర్రపు పరుగు
**పేరొందు** :ప్రసిద్ధికెక్కు, ఖ్యాతిగాంచు
**పేర్కొను** :పేరుపెట్టి పిలుచు
**పేర్చు** :ఒకదానిమీద ఒకటి పెట్టు
**పేర్మి** :గౌరవం, అతిశయం
**పేలపిండి** :పేలాలు విసిరి చేసిన పిండి, సక్తువు
**పేలాలు** :లాజలు
**పేలిక** :చింపిగుడ్డ
**పేలు** :సెగతో వేగి ఉబుకు
**పేశలం** :కోయిల, రోకలి, నేర్పుగలది, చక్కనిది
**పేశస్సు** :రూపం, బంగారం, కోశం, అలంకరణం
**పేశీకోశం** :అండం, గుడ్డు
**పేషణి** :నూరేరాయి, సన్నెకల్లు
**పేషి** :వజ్రం

## పై

**పై** :మీద, ఉపరిభాగం, పైన
**పైంజూషం** :చెవి, కర్ణం
**పైకం** :రెండుకాసుల నాణెం, ధనం, సమూహం, కోకిలల సమూహం
**పైకెత్తు** :పైకితీయు
**పెకొను** :మీరు, కవియు, యత్నించు, కలుగు
**పైచెరగు** :పైటకొంగు
**పైట** :స్త్రీల ఎదమీది వస్త్రం
**పైఠ** :స్త్రీల ఎదమీది వస్త్రం
**పైడి** :ధనం,బంగారం, కన్యాశుల్కం, ఓలి
**పైడికంటి** :పక్షివిశేషం, కనకాక్షి, బంగారు చాయ కన్నులు కలది
**పైడిగోరు** :కిన్నెర వీణ మొదలైనవి మీటే టప్పుడు పెట్టుకొనే బంగారు గోరు
**పైడిచూలాలు** :భూమి, వసుగర్భ
**పైడిదామర** :మెట్టతామర, స్థలపద్మిని
**పైడిముడుపు** :నిశ్చితార్థం
**పైతృమృత్యుడు** :కన్యకొడుకు, కానీనుడు
**పైత్యం** :పిత్తంవల్ల కలిగినది, రోగం
**పైద** :పిల్లకాయ
**పైదలి** :స్త్రీ
**పైదేలు** :బహిర్గతమగు, వెలువడు
**పైనడుచు** :దండెత్తిపోవు, మీదికినడుచు, దండెత్తు
**పైనం** :ప్రయాణం, బయలుదేరటం
**పైపూత** :లేపనం

**పైపెచ్చు** :నిస్సారం, వేరొకటి, భిన్నం
**పైబడు** :మీరు, పైకొను, కవియు, పూను
**పైమెరుగు** :పైకి కనిపించే మెరుపు
**పైయెద** :పైట
**పైరు** :సస్యం
**పైరులయెకిమీడు** :చంద్రుడు, ఓషధీశుడు
**పైలమాను** :జెట్టివాడు
**పైల్మాను** :మల్లుడు
**పైవెట్టు** :బయలుపరుచు, ప్రకటించు
**పైశాచం** :ఒక విధమైన వివాహం, పిశాచ సంబంధమైనది
**పైశాచి** :ఒకానొక ప్రాకృత భాషాభేదం, రాత్రి
**పైసర** :మల్లవిద్యా సంబంధమైన విధాలలో ఒకటి
**పైసరం** :రతి

## పొ

**పొంకం** :పొందిక
**పొంకపరచు** :పొందు పరచు, అమర్చు, తాల్చు, ధరించు, సవరించు, ఏర్పరచు, స్పష్టపరుచు, చక్కగా తెల్పు
**పొంకించు** :పొంకపరుచు
**పొంగటినెల** :మార్గశిరమాసం
**పొంగటిపండుగ** :మకర సంక్రాంతి
**పొంగారు** :ఉబుకు, సంతోషించు, అతిశయించు, విజృంభించు, నిక్కు
**పొంగు** :ఉల్బణమగు, సంతోషించు, గర్వించు, ఉల్బణం, సంతోషం, గర్వం
**పొంగునీళ్లు** :చిట్టుడుకు నీళ్లు
**పొంగులెత్తు** :ఉడికి పొంగు, తాపంతో ఉబుకు
**పొంచియుండు** :దాగియుండు
**పొంత** :సమీపం, తీరం
**పొంతం** :పొందు, స్నేహం
**పొంతకత్తె** :కుంటెనకత్తె
**పొంతనం** :గ్రహమైత్రి
**పొందించు** :పొందజేయు, చేర్చు, ఉంచు, చొప్పించు, తూర్చు
**పొందిక** :పొంకం, చేరిక, కలయిక
**పొందు** :(కన్ను) వాలు, ప్రాప్తించు, కలయు, పొందిక, స్నేహం, సంధిప్రాప్తి, అభేదం, అనుకూల్యం, స్నేహితుడు
**పొందుకొను** :నెలకొను, నివసించు
**బంగి** :గంజాయి, నల్లమందు
**బంగు** :గంజాయి, నల్లమందు
**బంజరు** :చెలిక, బీడు, బీడునేల
**బంజారి** :లంబాడివాళ్లు, సుగాలివాళ్ళు
**బంటరి** :తెంపరి, పోటుగాడు, మొనగాడు
**బంటు** :భక్తుడు, శిష్యుడు, శూరుడు, సేవకుడు
**బంటుతనం** :పరాక్రమం, పౌరుషం, బంట్రౌతుతనం, మగతనం, వాడిమి
**బంట్రౌతు** :అనుచరుడు, తొత్తు, నౌకరు, భటుడు
**బంట్రౌతుతనం** :అనుచరత్వం
**బండ** :ఆకతాయి, అవివేకి, పొట్టిరోకలి, మకురు, మొరటు, వెడల్పురాయి
**బండం** :వస్తువులు, సంభారం, సరంజామ, సామాను
**బండడు** :అవివేకి, ఆకతాయి, మొరటోడు
**బండతనం** :అవివేకం, మకురుతనం, మొండితనం, మొరటుతనం
**బండతల** :చెంబుతల, బట్టతల
**బండరి** :కోశాధికారి, కోశాధ్యక్షుడు, బొక్కసానికి అధికారి
**బండరు** :రాతిమీద రాసి పూసుకునే పసుపు
**బండారం** :కోశం, బొక్కసం
**బండారి** :కోశాధికారి, కోశాధ్యక్షుడు, బొక్కసానికి అధికారి
**బండారు** :రాతిమీద రాసుకొనే పసుపు, శివభక్తుడు
**బండాలం** :గుట్టు, సామాగ్రి, సామర్థ్యం, అసలు, పెట్టుబడి, మూలధనం, మొదలు వస్తుసామాగ్రి
**బండి** :వాహనం, శకటం
**బండికల్లు** :బండిచక్రం, రథచక్రం
**బండిగూడ** :నీడగా వుండటానికి బండికి వేసే గూడు, పరం
**బండిచక్రం** :బండికల్లు
**బండినొగ** :బండి తోలేవాడు కూర్చునే కొయ్య
**బండిపులి** :పులి, పెద్దపులి
**బండిమొగ్గరం** :శకటవ్యూహం
**బండియెద్దు** :బండి ఈడ్చే ఎద్దు
**బండిరిక్క** :రోహిణీనక్షత్రం
**బండు** :ఆకతాయితనం, ఎగతాళి, నవ్వులాట, పరిహారం, వెక్కిరింత

**బంతి** :కందుకం, చెండు, పుట్టచెండు, పంక్తి, బారు, వరుస, పది

**బంతిఆట** :బంతితో ఆడేఆట

**బంతికూడు** :చాపకూడు, పంక్తిభోజనం, పొత్తుగుడుపు, బంతిభోజనం

**బంతిభోజనం** :బంతికూడు, వరుసగా కూర్చుని చేసే భోజనం

**బంద్** :షాపులూ ఆఫీసులూ మూసెయ్యడం

**బందడం** :దొంతికుండ

**బందలం** :దొంతికుండ

**బంది** :కట్టు, ఖైదీ, బందనం

**బందించు** :బందించు

**బందిఖానా** :కారాగారం, చెరసాల, జైలు

**బందిపోటు** :కొల్లకాడు, దోపిడీదొంగ

**బందు** :కట్టివేత, నిరోధం, ఆవరణం, గోపనం, బోరువపక్షి

**బందుకట్టు** :అనుపుచేయు, కులం లేదా జాతికట్టు బాటు, సిద్ధంచేయు

**బందుకా** :తుపాకీ, బందూకు

**బందుగు** :చుట్టం, బందుగుడు

**బందువు** :చుట్టం

**బందె** :పశువులచెర, బందెలదొడ్డిలోని పశువుల పైన వేసే పన్ను లేదా దండగ

**బందెదొడ్డి** :పశువులచెర

**బందెలదొడ్డి** :పశువులను బంధించే చోటు

**బందోబస్తు** :ఏర్పాటు, పరిష్కారం, భద్రం, రక్షణ

**బంధం** :కట్టు, కావ్య రచనా విశేషం, కుదువ, చెర, సంయోగ విశేషం

**బంధంత్రాడు** :కవ్వంతాడు, తిప్పుతాడు

**బంధకి** :ఆటకత్తె, గొడ్రాలు, నటి, రంకులాడి, వ్యభిచారిణి, ఆడఏనుగు

**బంధనం** :కట్టు, కోల, చెర, చెరసాల, తొడిమ, లంకె

**బంధించు** :అరెస్టుచేయు, కట్టివేయు, కట్టు, బిగించు

**బంధితుడు** :ఖైదీ, బందీ

**బంధుకం** :మంకెనచెట్టు

**బంధుకి** :కులట, జారిణి, రంకుటాలు

**బంధుజీవకం** :మంకెనచెట్టు

**బంధుత్వం** :చుట్టరికం, వియ్యం, సంబంధం

**బంధుర** :లంజ, వెలయాలు, వేశ్య

**బంధురం** :కిరీటం, పక్షి, మకుటం, మేలు, శ్రేష్ఠం, హంస

**బంధువర్గం** :చుట్టాలు, బంధుజనం

**బంధువు** :చుట్టం

**బంపు** :దంతమలం, పండ్లపాచి

**బంభరం** :తుమ్మెద,భ్రమరం

**బకం** :కొంగ, ఒక రాక్షసుడు, కుబేరుడు

**బకచరుడు** :కపటుడు, మాయగాడు

**బకవైరి** :కృష్ణుడు, భీమసేనుడు

**బకాంతకుడు** :భీముడు

**బకాయి** :అప్పు, అరువు, బాకీ,రుణం

**బకుళం** :పొగడ, వకుళం, శీధుగంధం

**బక్క** :పీల, బక్కవాడు, బెండుమానిసి, సన్న

**బక్కచిక్కు** :ఊసరిల్లు, కృశించు, బక్కటిల్లు, శుష్కించు, సన్నమగు

**బక్కటిల్లు** :బక్కచిక్కు

**బక్తరు** :కవచం, తొడుగు

**బగితి** :బత్తి, భక్తి, సేవ

**బగిసి** :అందం, కలిమి, గౌరవం, చక్కదనం
**బగ్గరి** :కోపగాడు, కోపి, బగ్గుమని మండిపడే వాడు, ముక్కోపి
**బచ్చు** :కోమటి, బొక్కసం అధికారి, వర్తకుడు, వైశ్యుడు, వ్యాపారి
**బచ్చెన** :పూత, వర్ణం, మాయ, మోసం
**బజంత్రి** :బాజాబజంత్రి, మేళం, మేళగాడు
**బజారం** :జారత్వం, మిండరికం, రంకు, వ్యభిచారం
**బజారించు** :రంకాడు, వ్యభిచరించు
**బజారు** :అంగడివీథి, పణ్యవీథి, పేట
**బజిగిడి** :నాశకురాలు, రంకులాడి
**బజిగేడి** :నాశకురాలు
**బజ్జి** :ఊరిబిండి, చట్నీ, తొక్కు, పచ్చడి, ఒకరకం భక్ష్యం
**బటాని** :దుష్టుడు, పొగరుబోతు
**బటానీలు** :ఒక కాయధాన్యం
**బటారం** :గొప్ప, ఘనం, దొడ్డ, బడా
**బటువు** :ఒరుగుదిండు, గుండ్రనిది, దిట్టతనం, పెచ్చు
**బటువుగువ్వ** :చక్రవాకం, జక్కువ
**బటువువాలు** :చక్రాయుధం, సుదర్శనం
**బట్ట** :గుడ్డ, వస్త్రం
**బట్టఅంచు** :కమ్మి, పట్టె
**బట్టతల** :వెంట్రుకలు రాలిపోయిన తల
**బట్టతలవాడు** :బట్టతలగలవాడు, ఖర్వాటుడు
**బట్టమేక** :ఒక పక్షి
**బట్టి** :ఆవం, కానుక, బహుమతి
**బట్టికాడు** :గోరువంక, చిలక
**బట్టువాడు** :భట్రాజు, వందిమాగధుడు
**బడ** :దొడ్డ, పెద్ద, మేటి
**బడప** :ఆపద, ఇడుము, కష్టం, బాధ
**బడలు** :ఆలయు, పొల్మారు, శ్రమపడు
**బడల్చు** :అవస్థపెట్టు, బాధపెట్టు, బాధించు
**బడా** :పెద్దమేటి
**బడాయి** :అతిశయం, గర్వం, డంబం,డాలు, ప్రగల్భం
**బడాయికోరు** :డంబాచారి, డాంబికుడు
**బడి** :పాఠశాల, పన్ను
**బడికొను** :దీటువచ్చు, పోలు, సాటివచ్చు, అనుసరించు, నటించు
**బడిత** :ఇనుపకట్ల గుదియ, గద, పరిఘ
**బడితి** :దండం, దుడ్డుకర్ర, లాటీ
**బడిశం** :కూటపాశం, గాలం
**బడుగు** :నిస్సత్తువ,బలహీనం, అల్పుడు, అసమర్థుడు, బలహీనుడు,సన్నగాడు
**బణ్ణసరం** :మణిహారం
**బతం** :నోము
**బతిమలాడు** :వేడుకొను, ఒప్పించడానికి ప్రయత్నించు
**బతిమాలు** :వేడుకొను, ప్రార్థించు
**బతుకు** :జీవనం, జీవించు
**బత్తళి** :అమ్ములపొది
**బత్తా** :దినబత్తెం, బత్తెం, భోజనానికి ఇచ్చే డబ్బు
**బత్తి** :భక్తి, సేవ
**బత్తుడు** :భక్తుడు, దాసుడు
**బత్తెం** :దినసరిఖర్చు
**బదనిక** :వదనిక, చెట్టుమీద మొలిచే మరొక చెట్టు కొమ్మ

**బదరి** :రేగుచెట్టు, రేనుచెట్టు
**బదరీఫలం** :రేగుపండు
**బదలాయించు** :దిద్దు, మార్పు
**బద్ద** :తుండు, తునక, దబ్బ, ముక్క, చీలిక, నెర్రె, పగలు
**బద్దర** :తునక, ముక్క
**బద్దలగు** :తుండగు, తునకలగు, పగులు, బద్దలగు, ముక్కలగు
**బద్దు** :అసత్యం, బొంకు, అబద్ధం, దబ్బర, బొంకు
**బద్దుర** :అసత్యం, బొంకు, అబద్ధం,దబ్బర
**బద్ర** :డజను, ద్వాదశకం, పన్నెండు
**బధిరత్వం** :చెవుడు, వినబడకపోవడం
**బధిరుడు** :చెవిటివాడు
**బనాతు** :ఒకరకమైన గుడ్డ, ఉన్నివస్త్రం, శాలువ
**బన్నం** :అవమానం, ఆపత్తు, ఆపద, చీవాట్లు, తలవంపు, నింద, భగ్నం, యాతన
**బన్నసరం** :మణిహారం
**బభ్రువు** :అగ్నిదేవుడు, ఆకుపచ్చ, కపిలవర్ణం, పసరు, పుల్లావు, బట్టతలవాడు ముంగిస, విష్ణువు
**బమ** :నివ్వెరపాటు, భ్రమ, భ్రాంతి
**బమయించు** : మభ్యపెట్టు, మాయచేయు, మోసగించు
**బమ్మ** :నలువ, బ్రహ్మ, బ్రహ్మం, బ్రాహ్మణుడు
**బమ్మచారి** :పెళ్ళికానివాడు
**బమ్మర** :నివ్వెర, భ్రాంతి
**బమ్మరించు** :అపోహపడు, నివ్వెరపడు, బమ్మరిల్లు, భ్రమించు
**బమ్మరిల్లు** :అపోహపడు
**బమ్మాచారి** :పెళ్ళికానివాడు
**బమ్మెర** :నివ్వెరపాటు, భ్రాంతి
**బమ్మెరగొల్పు** :బెల్లించు, మోసగించు, మోసపుచ్చు
**బమ్మెరపోవు** :అపోహపడు, భ్రమగొను, భ్రమపడు
**బయకం** :నాట్యంలో ఒకభేదం
**బయకలు** :చిట్టుములు, వేవిళ్ళు
**బయకాడు** :గాయకుడు, నాట్యోపాధ్యాయుడు
**బయకారి** :గాయకుడు, పాటగాడు
**బయలు** :ఖాళీ, బహిరంగప్రదేశం, వట్టి, శూన్యం
**బయలుదేరు** :తొలగు, నిష్క్రమించు, పారిపోవు, వెళ్ళు
**బయలుపడు** :బయటపడు, వెలువడు
**బయలుపరచు** :చాటించు, ప్రకటించు, బైటపెట్టు, వెల్లడించు
**బయలువెడలు** :నిష్క్రమించు, బయలుదేరు, వెలువడు
**బయలువోవు** :బయటపడు, వెళ్లు, సాగు
**బయానా** :పగిడీ, సంచకరువు, సంచకారం
**బయిలాట** :యక్షగానం, వీధినాటకం, వీధిభాగవతం
**బయిసి** :అందం, కలిమి, గౌరవం, చక్కదనం, దయ, పాతివ్రతం, భాగ్యం, మర్యాద, శోభ, సంపద
**బయ్యడు** :మెతకవాడు, మేదుగుడు
**బరకం** :గోతం, గోనె, జోలె, సంచి

**బరకు** :గీకు, గోకు, చీరు, రక్కు
**బరటు** :గీకు,గోకు
**బరణి** :కాటుక వంటివి పెట్టుకునే చిన్నడబ్బీ
**బరణిచుక్క** :భరణీ నక్షత్రం
**బరవసం** :తెగువ, ధైర్యం, నిర్భీతి, పట్టుదల
**బరాబరిక** :హెచ్చరిక
**బరి** :గీత, దొంగ, పక్క,శత్రువు, సీమ
**బరికట్టె** :బికారి, బీదవాడు
**బరికాయ** :ఆకతాయి, కొంటెవాడు, పొగరుబోతు
**బరిగోల** :అంకుశం, బాణం
**బరిజోగి** :పాములవాడు
**బరిడె** :డబ్బీ
**బరిడెగవ్వ** :ఒక తినుబండారం
**బరిణె** :డబ్బీ
**బరిణెపురుగు** :బొద్దింక
**బరిపోటు** :ఒక మల్లబంధ విశేషం
**బరియు** :విస్తరిల్లు, వ్యాపించు
**బరివిడుచు** :ఉసిగొల్పు, పురికొల్పు, ప్రేరేపించు
**బరిస** :గద, గుదియ, పరిఘ, బడిత
**బరిహి** :నెమలి, మయూరం
**బరజు** :అందె, గజ్జె, మువ్వ
**బరువు** :తూకం, మోత, భారం
**బర్బరుడు** :అధికం, అసాధ్యం, నీచుడు, మూర్ఖుడు, హీనుడు
**బఱ్ఱె** :ఇనుము, గేదె, మహిషి
**బర్హం** :నెమలిపురి, పింఛం, ఆకు, పత్రం
**బర్హి** :నెమలి
**బర్హిణం** :నెమలి
**బర్హిణవాహనుడు** :కుమారస్వామి, షణ్ముఖుడు, సుబ్రహ్మణ్యస్వామి
**బర్హిశ్శుష్మడు** :అగ్నిదేవుడు
**బర్హిస్సు** :అగ్ని
**బలం** :చేవ, సత్తువ, సైన్యం
**బలకరం** :కావలి, పహారా, రక్షణ
**బలకాయించు** :అతిశయించు, పరిఢవిల్లు, మిన్నందు
**బలగం** :దండు, పటాలం, మిలటరీ, సైన్యం
**బలజం** :దర్వాజా, వాకిలి, నేల, పొలం, పంట, పైరు, పోరు
**బలదం** :ఎద్దు, వృషభం
**బలదేవుడు** :బలభద్రుడు, బలరాముడు, వాయుదేవుడు
**బలపం** :పలకపైన రాసే మెత్తని రాయి, కణిక
**బలపడు** :అధికమగు, దృఢపడు
**బలపరచు** :గట్టిపరచు, దృఢపరచు, బలపరచు
**బలభద్రుడు** :బలరాముడు
**బలభిత్తు** :ఇంద్రుడు
**బలయు** :చుట్టుకొను, పూనుకొను, పెనుగు, ప్రయత్నించు
**బలరాముడు** :బలదేవుడు
**బలవంతం** :జబర్దస్తీ, నిర్బంధం, బలాత్కారం
**బలశాలి** :బలవంతుడు, బలాఢ్యుడు, బలుడు, శక్తిమంతుడు
**బలహీనం** :అశక్తి, నిస్సత్తువ, బలంలేకపోవడం
**బలహీనమగు** :నిస్సత్తువగు, నీరసించు, శక్తిహీనమగు
**బలహీనుడగు** :బలం తగ్గు, శక్తిహీనుడగు
**బలహీనుడు** :బలం లేనివాడు, శక్తిహీనుడు

**బలాఢ్యుడు** :బలశాలి
**బలాత్కారం** :బలవంతం
**బలాత్కారంచేయు** :బలవంతం చేయు, బలిమికొను, బలాత్కరించు
**బలారాతి** :ఇంద్రుడు, దేవేంద్రుడు, బలారి
**బలారి** :ఇంద్రుడు, దేవేంద్రుడు, బలారి
**బలాహకం** :మేఘం, విష్ణురథానికున్న గుర్రాల్లో ఒకటి
**బలి** :కప్పం, పన్నుగావు,పొలి, బలవంతుడు
**బలిగృహం** :నాగలోకం, పాతాళం
**బలితం** :బలిష్ఠం, శక్తివంతం, సౌష్ఠవం
**బలిపీఠం** :బలిఇచ్చేచోటు, వధ్యస్థానం
**బలిపుష్టం** :కాకి, కొంగ
**బలిబడు** :ఒక మల్లబంధ విశేషం
**బలిభుక్కు** :బలిపుష్టం, కాకి
**బలిమి** :దేహబలం, బలం, శక్తి
**బలిమికొను** :బలాత్కారంచేయు
**బలియించు** :పెంచు, వృద్ధిచేయు
**బలియు** :లావగు, స్థూలమగు
**బలియుడు** :బలవంతుడు, శక్తిమంతుడు
**బలిశం** :కూటపాశం, గాలం
**బలిష్ఠం** :ఎక్కువ బలం గలది, బలీయం, శక్తివంతం
**బలిష్ణువు** :అవమానితుడు, పరాభవితుడు
**బలీకం** :ముంజూరు, వలీకంస, వాచూరు
**బలీయం** :ఎక్కువ బలం గలది, బలీయం, శక్తిమంతం
**బలుడు** :బలశాలి
**బలుపు** :పుష్టి, బలం, లావు
**బలుపెక్కు** :పెంపు మీరు, శక్తి కలుగు
**బలువిడి** :విధం
**బలువు** :పరాక్రమం, బలం, బలిమి, శక్తి, భారం
**బలూలుడు** :బలవంతుడు, శక్తిమంతుడు
**బల్మి** :బలం, శక్తి
**బల్ల** :ఎత్తుకాళ్ళున్న పలక, కడుపు లోని గడ్డ, చెక్కతో చేసిన వస్తువు
**బల్లకోల** :ఈటె, బల్లెం, శూలం
**బల్లి** :గౌళి, గృహగోధిక
**బల్లిగట్టు** :ఒక ఆయుధవిశేషం
**బల్లిదుడు** :బలం గలవాడు, బలవంతుడు, శక్తుడు
**బల్లెం** :బల్లకోల
**బవంతి** :పెద్దఇల్లు, బంగళా, భవనం
**బవనిక** :చెట్లమీద పెరిగే వేరొక మొక్క
**బవర** :పోరు, యుద్ధం
**బవరి** :చుట్టుగోడ, ప్రహరీ, ప్రాకారం
**బవిరి** :చుట్టుగోడ
**బవిళి** :అపస్మారకం, మూర్ఛ, మైకం
**బస** :ఉండేచోటు, నివాసం
**బసవడు** :ఎద్దు, వృషభం, శివుని వాహనం
**బసవి** :శివాలయాల్లో సేవకురాలు, స్వైరిణి
**బసుమం** :బూడిద
**బస్తా** :కట్ట, మూట
**బస్తీ** :బట్టబయలు, వెలపల
**బహిరంగం** :అందరికీ తెలియజేయు, బయటపెట్టు, వెల్లడించు
**బహిర్గతంచేయు** :తలవాకిలి, బయటి వాకిలి
**బహిర్ద్వారం** :వెలివేయడం, దూరంగా పెట్టడం

**బహిష్కరణం** :దూరంగా పెట్టు, వెలివేయు
**బహిష్ఠ** :కొత్తముట్టు, పుష్పవతి, రజస్వల
**బహిష్ఠు** :అంటు, ఋతుస్రావం, ముట్టు
**బహుకరించు** :కానుకలిచ్చు, బహుమానం, ఇచ్చు
**బహుకాలం** :ఎల్లకాలం, చాలాకాలం, చిరకాలం
**బహుధరం** :వజ్రాయుధం
**బహుప్రజం** :పంది, సూకరం
**బహుభుజ** :గౌరి, పార్వతి
**బహుమతి** :కానుక, బహుమానం
**బహుమానం** :బహుమతి
**బహుమానించు** :గౌరవించు, సత్కరించు, సన్మానించు
**బహురూపం** :ఊసరవెల్లి
**బహుళం** :అధికం,అనేకం, ఎక్కువ, ఆకాశం
**బహుళపక్షం** :కృష్ణపక్షం, అమావాస్యకు ముందున్న పదైదురోజులు
**బహుశ** :అనేకంగా, ఒకవేళ

## బా

**బాండలి** :వేపుడుచట్టి, వేపుళ్ళకు వాడే పాత్ర
**బాందువ** :ఒక కుండ
**బాంధవం** :చుట్టరికం, చెలిమి, పొందు, స్నేహం
**బాంధవ్యం** :చుట్టరికం, బంధుత్వం
**బాంబు** :ప్రాణాలు తీసే పేలుడుగుండు
**బాకా** :కాహళి, నోటితో ఊదే ఒకవాద్యం
**బాకీ** :అప్పు, బకాయి, రుణం
**బాకు** :కటారి, మొలకత్తి
**బాగరి** :స్త్రీ, అందగత్తె, అందగాడు, మగవాడు
**బాగాలపెట్టె** :అడపం, వక్కాకు తిత్తి
**బాగు** :అందం, ఆరోగ్యం, క్షేమం,మేలు
**బాగులాడి** :స్త్రీ, అందగత్తె
**బాగెం** :భాగ్యం, పుణ్యం, సుకృతం
**బాగోగులు** :మంచి చెడ్డలు, మేలుకీళ్ళు
**బాజాబజంత్రీ** :మంగళవాద్యం, మేళం
**బాజారు** :బజారు
**బాజుబందు** :ఒక ఆభరణం
**బాట** :దారి, మార్గం, రస్తా, రహదారి
**బాటసారి** :దారిలో నడిచేవాడు, ప్రయాణికుడు, మార్గస్థుడు, యాత్రికుడు
**బాడబం** :నీర్చిచ్చు, బడబాగ్ని, బడబానలం
**బాడవం** :బడబాగ్ని
**బాడి** :రూపం, శరీరం
**బాడిగ** :అద్దె, కిరాయి
**బాడిస** :కొయ్యను చెక్కడానికి వడ్రంగి వాడే కొరమట్టు లేదా పనిముట్టు
**బాడుగ** :అద్దె
**బాడుగోలు** :గౌరవం లేనివాడు, మానహీనుడు
**బాధం** :ఒట్టు, ప్రతిజ్ఞ, ప్రమాణం, శపథం
**బాణం** :శరం
**బాణపరంపర** :అంపవాన, బాణప్రవాహం
**బాణలి** :వేపుళ్ళు, పిండివంటలు మొ. చేయటానికి వాడే పాత్ర
**బాణవారం** :కవచం, తొడుగు
**బాణాకత్తి** :ఒకరకం, ఆయుధం, కర్రతిప్పడం
**బాణాసనం** :ధనుస్సు, విల్లు
**బాణిని** :ఆటకత్తె, నటి, నర్తకి
**బాణీ** :తీరు, రీతి, విధం

**బాతాఖానీ** :ఇష్టాగోష్ఠి, కబుర్లు, కాలక్షేపం, పొద్దుపోక ముచ్చట్లు

**బాతి** :అక్కర, ఇంపు, ఇష్టం, శ్రద్ధ

**బాతు** :నీళ్లలో తిరుగులాడే పక్షి, హంస జాతుల్లో ఒకరకం పక్షి

**బాతువు** :నీళ్ళలో తిరగే ఒకరకం పక్షి

**బాదర** :తుపాకి చెవి

**బాదరాయణి** :శుకమహర్షి, శుకుడు

**బాదరాయణుడు** :కృష్ణద్వైపాయనుడు, వ్యాసుడు, పారాశర్యుడు

**బాదరించు** :దీటువచ్చు, పొత్తుకలియు, సరితూగు, సమానమగు

**బాదర** :తుపాకిచెవి

**బాదు** :కొట్టు, జవురు, తాటించు, మొత్తు

**బాధ** :దు:ఖం, నొప్పి, యాతన

**బాధం** :నొప్పి, కష్టం

**బాధపడు** :అవస్థపడు, క్షోభపడు, తల్లడిల్లు

**బాధపెట్టు** :అవస్థపెట్టు, కష్టపెట్టు, నొప్పించు, బాధించు, వేధించు

**బాధాకరం** :దు:ఖంతో కూడుకున్నది, బాధతో కూడుకున్నది

**బాధించు** :బాధపెట్టు

**బాధ్యత** :కర్తవ్యం, జవాబుదారి, ధర్మం, పూచిక, పూచీ, హామీ

**బాధ్యులు** :కారకులు, జవాబుదారులు

**బాన** :కాగు, పెద్ద కడవ, బుంగ

**బానసం** :వంట, వంటకం

**బానిస** :ఊడిగం చేసేవాడు, దాసీ, పరాధీనుడు, తొత్తు, సేవకుడు

**బాపడు** :బాపనయ్య, బ్రాహ్మణుడు

**బాపత** :బాపనమ్మ, బ్రాహ్మణస్త్రీ

**బాపన** :బ్రాహ్మణ

**బాపనుడు** :బ్రాహ్మణుడు

**బాబతు** :సంగతి, సంబంధించినది, సమాచారం, వార్త

**బాబా** :గుర్రం, తేరు, బండి, వాహనం

**బాబాయి** :చిన్నాన్న, చిన్నాయన, పినతండ్రి

**బాబీ** :వదిన

**బాబు** :అబ్బాయి, నాన్న, పూజ్యుడు

**బాము** :ఇక్కట్టు, కష్టం, బాధ, జన్మం, పుట్టుక

**బామ్మ** :తండ్రితల్లి, నాన్నకు అమ్మ

**బాయ్** :పిల్లవాడు, హోటల్లో సర్వర్

**బాయి** :నుయ్యి

**బార** :ఆరడుగుల పొడవు, రెండు చేతులూ రొమ్మూ కలిపిన కొలత

**బారంగి** :ఒకరకం మందు చెట్టు

**బారకం** :తూకం,బరువు, మోత

**బారసి** :ద్వాదసి, పన్నెండు

**బారా** :రెండు చేతులూ రొమ్మూ కలిపిన కొలత

**బారి** :ఏనుగు కాలికి వేసే గొలుసు, కపిలలో ఎద్దులు నడిచేదారి, నిర్బంధం, హింస

**బారినపడు** :చిక్కు, దొరకు, నిర్బంధానికి గురియగు

**బారిసం** :వేషం

**బారిసమరు** :చంపు, చెండాడు, నాశనం చేయు, బాధపెట్టు, హింసించు

**బారీ** :ఏనుగు కాలికి వేసే గొలుసు, అధికమైనది, ఎక్కువ, గొప్పది, పెద్దది

**బారు** :మద్యం తాగేచోటు

**బారులు** :వరుసలు, సమూహాలు
**బార్లీ** :ఒకరకం ధాన్యం, యవలు
**బార్హద్రథి** :జరాసంధుడు
**బార్హద్రథుడు** :జరాసంధుడు
**బార్హస్పత్యం** :గురువు, నీతిశాస్త్రం
**బార్హస్పత్యుడు** :అగ్నిదేవుడు
**బాల్** :ఉండ, గుండు, చెండు, బంతి
**బాల** :అమ్మాయి, పదహారేళ్ళలోపు వయసున్న ఆడపిల్ల, స్త్రీ
**బాలం** :చంటిపాప, బిడ్డ, మూర్ఖం, వేడి
**బాలకి** :అమ్మాయి
**బాలకుడు** :అబ్బాయి, పదహారేళ్లలోపు వయసున్న పిల్లవాడు, పిల్లగాడు, పోరడు, బాలుడు
**బాలతంత్రం** :మంత్రసానితనం
**బాలతనయం** :చంద్రచెట్టు
**బాలరాజం** :వైడూర్యం, బాలసూర్యం
**బాలవత్సం** :పావురం, బుర్రపిట్ట, బెళవాయి
**బాలవిధవ** :మల్లసాధన విశేషాల్లో ఒకటి
**బాలసంగడం** :పిల్లగాలి, మందమారుతం, చిరుగాలి
**బాలసారె** :నామకరణం
**బాలసూర్యం** :బాలరాజం
**బాలిక** :అమ్మాయి
**బాలిశం** :అనుదుబిల్ల, ఒరుగుదిండు, తలగడ
**బాలీసు** :అనుదుబిల్ల
**బాలుడు** :బాలకుడు
**బాలెంత** :బాలెంతరాలు, బిడ్డతల్లి
**బాలేయం** :గాడిద, మృదువు, సుకుమారం
**బాలోపవీతం** :గోచి, లంగోటి
**బాల్యం** :చిన్నతనం, మొలకప్రాయం
**బాల్యక్రీడలు** :చిన్నపిల్లల ఆటలు
**బాల్యమిత్రుడు** :చిన్ననాటి స్నేహితుడు
**బాళి** :కోరిక, తీరు, దు:ఖం, ప్రయత్నం, సంతోషం
**బాళితాకు** :మూర్ఛపోవు, స్మృతితప్పు, సొమ్మసిల్లు
**బాళివట్టు** :పూనుకొను, ప్రయత్నించు
**బావ** :తనకంటే పెద్దవాడైన మేనమామ మేనత్తల కొడుకు, భార్య సోదరుడు, మగని అన్న, సోదరి భర్త
**బావమరిది** :భార్యసోదరుడు
**బావి** :నుయ్యి
**బావిలీ** :స్త్రీలు చెవిచివర పెట్టుకునే ఒక ఆభరణం
**బావిలీగొలుసు** : మగవాళ్ళు చెవిచివర పెట్టుకునే ఆభరణం
**బావుటా** :కోడి, జండా, టెక్కెం, ధ్వజం, పతాకం
**బావురుపిల్లి** :అడవిపిల్లి, గండుపిల్లి, జంగుపిల్లి
**బావురుమను** :ఎక్కువగా ఏడ్చు, పెద్దగా ఏడ్చు
**బాశాలి** :ఇల్లాలు, పెళ్ళాం, భార్య
**బాష్పం** :ఆవిరి, కన్నీరు
**బాస** :ఒప్పందం, ప్రతిజ్ఞ, ప్రమాణం, భాష, వ్రతం, శపథం, సరస్వతి
**బాసట** :అండ, మద్దతు, సహాయం, స్నేహితుడు
**బాసనం** :వంటకుండ, వంటపాత్ర
**బాసికం** :పెళ్ళిలో వధూవరులకు నొసటకట్టే పట్టీ

**బాహోటము** :బయటపడినది, బహిరంగము
**బాహోంతరం** :రొమ్ము, వక్షస్సు
**బాహిరపోవు** :మూర్ఛపోవు, తేటపడు, వెలువడు
**బాహుజుడు** :క్షత్రియుడు, రాజు, బాహు సంభవుడు
**బాహుత్రాణం** :అగ్ని, కార్తీకం
**బాహుదం** :బాహుపురి, బాహుభూషణం
**బాహుపురి** :బాహుపురి, బాహుభూషణం
**బాహుభేది** :విష్ణువు, హరి
**బాహుమూలం** :కక్ష్యం, చంక, బాహుసంధి
**బాహుల** :అగ్ని, కృత్తిక
**బాహులేయుడు** :కుమారస్వామి, షణ్ముఖుడు
**బాహుళ్యం** :అధికం, పెచ్చు, మెండు
**బాహుసంధి** :బాహుమూలం
**బాహుసంభవుడు** :బాహుజుడు, రాజు
**బాహ్లికం** :ఇంగువ, కుంకుమపువ్వు

## బి

**బింకం** :గర్వం, టెక్కు, నిక్కు, బిగి, బిగుమానం, బిర్ర, బిర్రు
**బింగం** :నిబ్బరం, పట్టు, బెట్టు
**బిండిపాలం** :గద, గుదియ
**బిందం** :ఆపద, గుంపు, ప్రళయం
**బిందిపాలం** :గద, గుదియ
**బిందిఫలం** :ఆణిపూస, ముత్యం
**బిందువు** :నీటిబొట్టు, సున్న
**బిందె** :గొంతు సన్నగా ఉండే లోహపాత్ర
**బింబం** :నీడ, ప్రతిబింబం, సమానం, ఊసరవెల్లి, దొండ
**బింకారి** :దేబె, బికాసి, బిక్కి, బిక్షగాడు, బీద, బుక్కాపకీరం
**బికాసి** :బికారి
**బిక్క** :బికారి
**బిగి** :బిగువు,బిరుసు
**బిగించు** :బిగగట్టు
**బిగిచెడు** :ఊడు, జారు, వదలు, సడలు
**బిగియబట్టు** :బిగబట్టు
**బిగియారు** :గుబురుకొను, దట్టమగు, మెండుకొను
**బిగియు** :పదిలపడు, బలపడు, బిగిఎక్కు, బిగువుదన్ను
**బిగియెక్కు** :బిగుయు
**బిగుచు** :పురిఎక్కించు, బిగించు
**బిగుమానం** :బింకం
**బిగువు** :బింకం
**బిగువుకొను** :ధృఢపడు, బలపడు, బిగిఎక్కు, బిగుసుకొను
**బిగుసుకొను** :బిగువుకొను
**బిగ్గరగా** :ఎక్కువ శబ్దంతో గట్టిగా, పెద్దగా, బలంగా
**బిచాణం** :చాప, పడక, పరుపు, మెత్త, శయ్య
**బిచానా** :పడక, మెత్త
**బిచ్చం** :తిరిపెం, భిక్షం, ముష్టి
**బిచ్చగత్తె** :అడుక్కునే స్త్రీ, భిక్షమెత్తుకునే స్త్రీ
**బిచ్చగాడు** :అడుక్కునేవాడు, భిక్షమెత్తుకునే వాడు
**బిచ్చమెత్తు** :అడుక్కొను, తిరిపెమెత్తు, ముష్టెత్తు
**బిజుమాడు** :ఏతెంచు, చనుదెంచు, వచ్చు, విచ్చేయు, వేంచేయు
**బిట్టకర్ర** :ఎక్కువబిర్రు, గుత్తం, బిగి, బిగువు

**బిట్టు** :తొందర, పొగరు, బిగువు, బిరుసు, బెట్టు, శీఘ్రం
**బిడలవణం** :ఒకరకం ఉప్పు, చౌటుప్పు
**బిడారం** :గుడారం, గుడారు, డేరా, నివాస స్థానం, నెలవు, విడిది, శిబిరం
**బిడారు** :నివాసస్థానం, గుడారం
**బిడాలం** :పిల్లి
**బిడియం** :లజ్జ, సిగ్గు
**బిడుగు** :అవివేకి, బుద్ధిహీనుడు, మందమతి, బావిలోని గట్టు
**బిడువు** :తెరిపి, బయలు, వీలు, వ్యవధి, సందు
**బిడెం** :సిగ్గు
**బిడ్డ** :ఆడబిడ్డ, చిన్నబిడ్డ, పసిపాప, మగబిడ్డ, శిశువు, సంతానం
**బిడ్డకుట్టు** :నొప్పులు, పురిటినొప్పులు, ప్రసవవేదన
**బిడ్డడు** :కొడుకు, పోరడు, మగపిల్లవాడు, మగబిడ్డ
**బిడ్డపాపలు** :పిల్లలు, బిడ్డలు, సంతతి, సంతానం, సంతు
**బిడ్డబిడ్డతరం** :తరతరాలు, ప్రతితరం, రాబోయే తరాలు, వంశపారంపర్యం
**బిత్తరం** :ఒకరకం నాట్యభేదం, ఒయ్యారం, కాంతి, చపలం, ప్రకాశం, విలాసం
**బిత్తరపోవు** :అల్లలాడు, ఆశ్చర్యపోవు, చలించిపోవు, బెదిరిపోవు
**బిత్తరములాడు** :అల్లుకొను, ప్రకాశించు, విస్తరించు
**బిత్తరి** :ఏమీ తెలియనట్లు నటించే స్త్రీ, జిత్తులమారి, నంగనాచి, సరసకత్తె
**బిత్తరించు** :ఊగాడు, ప్రకాశించు, సరసమాడు, హెచ్చు
**బిత్తల** :దిగంబరం,దిసమొల, నగ్నత్వం, వస్త్రహీనం
**బిత్తరి** :నంగనాచి, జిత్తులమారి
**బిద్దె** :దుర్గతి, నరకం, యమలోకం
**బిద్దెం** :ఆట, కేళి, క్రీడ, సయ్యాట
**బిబ్బిలికాయ** :చిటిబొద్దులు, మట్టెలు
**బిబ్బోకం** :అనాదరత, ఒయ్యారం, విలాసం, సొగసు
**బిభీషిక** :గుబులు, జంకు, బెదురు, భయం
**బియ్యం** :తండులం, ప్రాలు
**బిరంజి** :ఒకరకం తినుబండారం
**బిరాన** :తొందరగా, త్వరగా, వెంటనే
**బిరికి** :మెడలో వేసుకునే ఆభరణం
**బిరిగాయలు** :పిల్లలు ఆడుకునే ఒకరకం ఆట
**బిరియాని** :కూరగాయలు లేదా మాంసం లేదా గుడ్డు లేదా చేపలు వేసి ఉడికించిన మసాలా అన్నం
**బిరీన** :తొందరగా, వెంటనే
**బిరుదు** :పట్టం, ప్రతిజ్ఞ, శౌర్యం, సమర్థత, సామర్థ్యచిహ్నం
**బిరుదుకెక్కు** :పేరుపడు, ప్రఖ్యాతికెక్కు, ప్రసిద్ధికెక్కు
**బిరుదుతనం** :గొప్పతనం, శక్తి, సామర్థ్యం
**బిరుదులాడు** :ప్రతిజ్ఞావంతుడు, వీరుడు, శూరుడు
**బిరుసగు** :కఠినమగు, గట్టిగా అగు
**బిరుసు** :కఠినం, గర్వం, పొగరు, సొగసు

**బిర్ర** :బింకం, టెక్కు, గర్వం
**బిర్రు** :బింకం, టెక్కు, నిక్కు
**బిలం** :కంత, కన్నం, కలుగు, గండి, గుహ,చిల్లి, తూటు, తూపరం, తొర్ర, దుంక, దొండి, బెజ్జం, బొంద, బొక్క, బొరక, బొరియ, రంధ్రం, సొరంగం
**బిలబిలాక్షి** :ఒకరకం పక్షి
**బిలువం** :మారేడు
**బిల్లం** :ఇంగువ, అలవాలం, పాదు
**బిల్లగోళ్లు** :పిల్లలు ఆడుకునే ఒక ఆట
**బిల్లచెప్పులు** :చెప్పుల్లో ఒకరకం
**బిల్లబటువు** :బటువుబిల్ల, ఆనుడుబిల్ల, ఒరుగుదిండు
**బిల్లి** :చంద్రబింబం, సూర్యబింబం
**బిల్లిక** :చంద్రబింబం, సూర్యబింబం
**బిల్లు** :ముసాయిదా బిల్లు, రసీదు
**బిల్వం** :మారేడు
**బిళ్ళ** :కర్రముక్క, గుండ్రంగా ఉండే వస్తువు, చంకల్లో లేచే గడ్డ
**బిసకంఠి** :కొంగ, కొక్కెర
**బిసకంఠిక** :కొంక
**బిసరుహం** :కమలం, తామర, పద్మం
**బిసాతు** :అలివి, పస, బలం, శక్తి, సత్తువ
**బిస్త** :దుర్గతి, నరకం, యమలోకం

## బీ

**బీగం** :తాళం, తాళంకప్ప
**బీగంచెవి** :తాళంచెవి, బీగంచేయు
**బీగంచేయి** :బీగంచెవి
**బీజం** :విత్తనం, వృషణం, అండకోశం, బీరిజం
**బీజి** :జనకుడు, తండ్రి, నాన్న, పిత
**బీజ్యుడు** :కులీనుడు, మంచికులంలో పుట్టినవాడు
**బీట** :నెర్రె, పగులు, బీటిక
**బీటలువారు** :పగులు, పగుళ్ళుబారు, బద్దలగు, బీటలువోవు, బీటలెగయు, బీటికలెగయు
**బీటలువోవు** :బీటలువారు
**బీటలెగయు** :బీడలువారు
**బీటిక** :పగులు
**బీటినేల** :చెలిక, దున్ననినేల, నెత్తం, పైరులేనిభూమి, పోరంబోకు నేల, బీడుభూమి
**బీడు** :పైరులేని నేల, బీడుభూమి
**బీతు** :గుబులు, బెదురు, భయం
**బీద** :గరీబు, పకీరు, పేద, బడుగు
**బీదతనం** :దారిద్ర్యం, పేదరికం,బీదరికం
**బీదరికం** :బీదతనం
**బీదవాడు** :గరీబు, దరిద్రుడు, పేదవాడు, బికారి, లేనివాడు
**బీభత్సం** :క్రూరత్వం, నాశనంచెయ్యడం, భయంకరం
**బీభత్సుడు** :అర్జునుడు
**బీర** :ఒకరకం కూరగాయ
**బీరం** :అహంకారం,గర్వం, డంబం, ధైర్యం, పరాక్రమం, పౌరుషం,బడాయి
**బీరవోవు** :జంకు, వెరచు, సంకోచించు
**బీరిజం** :విత్తనం, వృషణం, అండకోశం, బీరిజం
**బీరుపోవు** :పొల్లుపోవు, బీరువడు, బీరువారు, వ్యర్థమగు

**బీరువారు** :బీరుపోవు

## బు

**బుంగ** :కడవ, చిన్నమూతి గల కుండ, దుత్త

**బుక్కం** :మేకపోతు, వేట, నెత్తురు, మాంసం, రొమ్ము, సమయం

**బుక్కా** :గంధంపొడి, గంధవడి, సుగంధ చూర్ణం

**బుక్కాఫకీరు** :అనాథ, గరీబు, దిక్కులేనివాడు, నిరుపేద, పేదవాడు, బికారి

**బుగులు** :దిగులు

**బుగులుపుచ్చు** :బయలుపరచు, వెలువరించు, చూపు

**బుగ్గ** :చెంప, చెక్కిలి, లెంప, ఊట, నీటిబుడగ

**బుగ్గి** :బూడిద, బూది, భస్మం, దుమ్ము, ధూలి

**బుగ్గిలోకలుపు** :నాశనంచేయు, పాడుచేయు, మంటగలుపు

**బుచ్చి** :అల్పం, చిట్టి, చిన్న

**బుచ్చిగాడు** :చిన్నవాడు, పిల్లగాడు, పోరడు

**బుజ** :కుండలీకరణం, గుండుసున్న, సున్న

**బుజం** :బాహువు, భుజం

**బుజ్జగం** :ఊరడింపు, ఓదార్పు, పరామర్శ, బుజ్జగింత, సాంత్వనం

**బుజ్జగించు** :ఊరడించు, లాలించు, సముదాయించు

**బుజ్జగింత** :బుజ్జగం, ఊరడింపు

**బుట్ట** :గంప, పుటిక,బుట్టి, బుట్టిక, సజ్జ

**బుట్టి** :గంప

**బుడగ** :అండవృద్ధి, నీరుబుడ్డ, వరిబీజం

**బుడత** :పిల్లవాడు

**బుడప** :కణతి, గుదం, చెరుకు, గనుపు, బొప్పి

**బుడబుక్కలు** :బుడబుక్కల వాడు, బుడుబుడుక్క వాడు

**బుడిగ** :పిడత

**బుడిగి** :గిడ్డడు, పొట్టివాడు, బుడత, బుడతడు

**బుడిపి** :కణితి, గదుం, చెరుకు, గనుపు, బొప్పి

**బుడిబుళ్ళుపోవు** :తడబడు, తత్తరపడు, తబ్బిబ్బుపడు, తొట్రుపడు, తొణుకు

**బుడుగు** :గిడ్డ, గిడ్డడు, పొట్టివాడు, బుడిగి, బుడత

**బుడత** :పిల్లవాడు

**బుడుతబుడుక్కవాడు** :బుడబుక్కలవాడు

**బుడ్డ** :అండవృద్ధి, నీరుబుడ్డ, వరిబీజం

**బుడ్డి** :పిడత

**బుడ్డిగ** :పిడత

**బుడ్డీ** :కిరసనాయిలుబుడ్డీ, దీపం

**బుత్త** :యోని, భగం, బొక్క

**బుత్తి** :పొలి,బలి, భుక్తి, భోగం, భోజనం, సుఖం

**బుద్ధి** :తెలివి, ప్రజ్ఞ, ప్రతిభ, మతి

**బుద్ధిచెప్పు** :ఉపదేశించు, బోధించు

**బుద్ధిపుట్టు** :ఆలోచనకలుగు, బుద్ధికలుగు, మనసుకువచ్చు

**బుద్ధిమంతుడు** :బుద్ధికలవాడు, బుద్ధిశాలి, మతిమంతుడు

**బుద్ధిమెకం** :నక్క, సృగాలం

**బుద్ధిశాలి** :బుద్ధిమంతుడు

**బుద్ధుడు** :గౌతమబుద్ధుడు, పండితుడు, విద్వాంసుడు

**బుధరత్నం** :గరుడపచ్చ, మరకతం

**బుధవారం** :ఒకవారం, పెద్దవారం, సౌమ్య వారం

**బుధానుడు** :ఉపాధ్యాయుడు, కవి, గురువు, పండితుడు

**బుధుడు** :ఒకగ్రహం, పండితుడు, బుద్ధిమంతుడు, విద్వాంసుడు

**బుధ్నం** :మూలం, వేరు

**బుభుక్ష** :ఆకలి, తినాలనేకోరిక

**బుయ్య** :ఆడుగురి, పూకు, యోని

**బురకా** :గవిసెన, ముసుగు, ముసువు, ముస్లింలు ముఖంతోబాటు శరీరాన్ని కప్పుకునే ముసుగు

**బురద** :అడుసు, పంకం

**బురదపాము** :నీళ్ళపాము

**బురినీసు** :కంబళి, గొంగడి

**బురుకడు** :అబ్బాయి, బిడ్డ, చంటిపాప, పొట్టి

**బురుజు** :కోటకొమ్మ, కోటగోడపై ఉండే దిబ్బ, గడి

**బురుసా** :ఎర్రపట్టు, పట్టు, జరీ, సరిగ

**బుర్కా** :గవిసెన, ముసుగు

**బుర్ర** :కొబ్బరిగుల్ల, తలపుర్రె, పాములోడి నాగస్వరం, సొరకాయ గుల్ల, పెద్ద

**బుర్రకత్తి** :మచ్చుకత్తి, మడ్డుకత్తి, మొద్దుకత్తి, మోటకత్తి

**బుర్రకథ** :గుమ్మెటకథ, తందానకథ, తంబురకథ

**బుర్రకాయ** :కమండలువు, తల, తలకాయ, సొరకాయ కమండలువు

**బుర్రగాడు** :పిల్లవాడు, బుడతడు

**బుర్రతలం** :ఏతం

**బుర్రపిట్ట** :పావురం, పావురాయి, బెళవాయి

**బుర్రముక్కువాడు** :పెద్దముక్కు రంధ్రాలు గలవాడు

**బులాకి** :నత్త, ముంగర, ముక్కర, ముక్కుకింద పెట్టుకునే ఆభరణం

**బులాకు** :నత్తు, ముక్కుకుపెట్టుకొనే ఆభరణం

**బులుపు** :కోరిక, బింకం, బిగువు, సుఖం, సొగసు

**బుల్ల** :దడ్డు, బుల్లకాయు, బుళకాయు, మగగురి, మొడ్డ

**బుల్లకాయ**:మగగురి, మొడ్డ

**బుల్లి** :చిన్న, సన్న

బుళకాయ :మగగురి

**బువ్వ** :అన్నం, కూడు, తిండి, భోజనం, వంటకం

**బువ్వం** :పెండ్లివారి సహపంక్తి భోజనం, బంతికూడు, బంతిభోజనం

**బువ్వకుడుపు** :అన్నప్రాశం, తొలుకుడుపు

**బువ్వపుబంతి** :చాపకూడు, బంతికూడు, బంతిభోజనం, పిల్లల ఆటల్లో ఒకరకం వివాహాల్లో కలిసి భోంచెయ్యడానికి కూర్చున్న బంధువుల పంక్తి

**బుస** :గాలి గట్టిగా వదలడం, ఊపిరి, నిట్టూర్పు

**బుసం** :తరక, తాలు, పిడక,పొల్లు

**బుసకొట్టు** :గట్టిగా ఊపిరిపీల్చి వదలు, బుసపెట్టు, బుసబుసలాడు, (పాము) బుస్సుమను

**బుసపెట్టు** :బుసకొట్టు

**బుసబుసలాడు** :బుసకొట్టు

**బుసిపోవు** :చెడు, పాడగు, ముక్కిపోవు

## బూ

**బూచి** :పిశాచం, బూచివాడు, భూతం,బుస్సి అనే ఫ్రెంచి అధికారి

**బూచివాడు** :పిశాచం, భూతం, బుస్సీ అనే ఫ్రెంచి అధికారి

**బూచులరాయడు** :భూతాలరాజు, శివుడు

**బూటకం** :అబద్ధం, మాయ, మోసం, వంచన

**బూడిద** :బుగ్గి, భస్మం

**బూత్** :ఎలక్షన్‌బూత్, టెలిఫోన్‌బూత్, పాలమ్మేచోటు

**బూతం** :పిశాచి, భూతం

**బూతపిల్లి** :కస్తూరిమృగం, పునుగుపిల్లి

**బూతి** :భస్మం

**బూతు** :తిట్టు, బండమాట, భట్టువాడు, భట్రాజు

**బూద** :భస్మం

**బూది** :భస్మం

**బూదె** :భస్మం

**బూదె** :చతుర్దశిరోజు

**బూమయ** :టక్కుమాయ

**బూమి** :ధరణి, పుడమి, భూమి

**బూమె** :టక్కు

**బూమెచేయు** :మభ్యపెట్టు, మాయచేయు, మోసగించు

**బూమెలాడి** :టక్కులాడి, మోసకత్తె

**బూర** :ఒకరకం వాద్యం, కొమ్ము, బూర కొమ్ము, బూరగ, శృంగం, సింగినాదం

**బూరం** :ఆటోపం, ఆడంబరం, పటాటోపం

**బూరకాలు** :ఏనుగుకాలు, బోదకాలు

**బూరకొమ్ము** :కొమ్ము, బూర

**బూరగ** :పత్తిలాంటి దూది ఇచ్చే చెట్టు

**బూరటిల్లు** :ఉబ్బు, ఊదు, పొంగు,వాచు

**బూరియ** :భక్ష్యవిశేషం

**బూరుగు** :పత్తిలాంటి దూది ఇచ్చే చెట్టు

**బూరె** :ఒకరకం తిండిపదార్థం

**బూర్నీసు** :కంబళి, గొంగడి

**బూసి** :ఇండ్లవాసాలకు పట్టే సాలెపట్టు

## బృ

**బృందం** :గుంపు, సమూహం

**బృందారం** :ఒయ్యారం, మనోజ్ఞం, మనోహరం

**బృందారకధేనువు** :కామధేనువు, దేవతల ఆవు, సురభి

**బృందారకుడు** :దేవుడు, వేల్పు, మనోజ్ఞుడు, శ్రేష్ఠుడు

**బృంహితం** :ఏనుగు అరుపు, ఘీంకారం, ఘీంకృతి

**బృహతి** :ఉత్తరీయం, కండువా, పైగుడ్డ, శాలువా, గొప్ప, పెద్ద

**బృహత్కుక్షి**:పెద్దకడుపు కలవాడు, బొజ్జవాడు, లంబోదరుడు

**బృహత్తు** :గొప్ప, పెద్ద, పరమాత్మ, భగవంతుడు, విష్ణువు

**బృహద్బీజం** :అండవాయి, అండవృద్ధి, బుడ్డ, వరిబీజం

**బృహద్రథుడు** :ఇంద్రుడు

**బృహన్నల** :అర్జునుడు,విరాటపర్వంలో అర్జునుని పేరు

**బృహస్పతివారం** :గురువారం, బేస్తవారం

## బె

**బెంగ** :చింత, దిగులు, మనోవ్యధ

**బెంగాలీ** :బెంగాల్ దేశం, బెంగాలీ భాష, బెంగాలు జాతికి సంబంధించిన వ్యక్తి

**బెండ** :బెండకాయ, ఎద్దునాలుక చెట్టు

**బెండగిల్లు** :కటకటపడు, కుములు, బాధపడు

**బెండగు** :కృశించు, నీరసించు, బలహీనపడు

**బెండు** :డొల్ల, నిస్సారం, పిప్పి, లొటారం

**బెండుచేయు** :డొల్లచేయు, తేలికచేయు, నిస్సారం చేయు, పిప్పిచేయు

**బెండుమానిసి** :దుర్బలుడు, పిరికివాడు, బక్కవాడు,శక్తిహీనుడు

**బెండువడు** :ఎండు, డీలాపడు, పరితపించు, బలహీనమగు, వ్యర్థమగు

**బెంబేలు** :ఆందోళన, గాబరా

**బెగడించు**:అదరగొట్టు, జడిపించు, బెదిరించు, భయపెట్టు

**బెగడు** :వణకు, గడగడలాడు, భయపడు, అవస్థపడు, అడలు, భయం, బెదురు, జంకు

**బెగడుకుడుచు** :గజగజలాడు, బెగడుపడు, బెగడొందు, భయపడు, భీతిల్లు, హడలిపోవు

**బెగడువడు** :గజగజలాడు, బెగడువడు, బెగడొందు, భయపడు, భీతిల్లు, హడలి పోవు

**బెగడొందు** :గజగజలాడు, బెగడువడు, బెగడొందు, భయపడు, భీతిల్లు, హడలి పోవు

**బెగ్గడు** :భయం, భయపడు

**బెగ్గలం** :ఉలుకు, బెదురు, భయం, వెరపు

**బెగ్గలించు** :జంకు, బెదరు, భయపడు

**బెగ్గలికం** :జంకు, బెదరు, భయపడు

**బెగ్గరుపక్షి** :ఉయ్యాలపులుగు, సారసపక్షి

**బెజ్జం** :చిల్లి, తూటు, దుంక, దొండి, బొక్క, రంధ్రం

బెట్ట :ఉడుకు, తాపం, వడ, వేడి

**బెట్టగొను** :నిశ్చేష్టమగు, నివ్వెరపడు, వెరగుపడు

**బెట్టిదం** :కండకావరం, ఘోరం, పొగరు, భయంకరం, మిడిసిపాటు

**బెట్టు** :అతిశయం, గౌరవం, ధైర్యం, మర్యాద, అధికం, ఉద్ధతి, గట్టి, దృఢం

**బెడకు** :జారు, తొలగు, విడివడు

**బెడగు** :అందం, ఆధిక్యం, కాంతి, జాస్తి, రూపు, సొగసు

**బెడద** :కష్టం, బాధ, సమస్య

**బెడాబెడలు** :కకావికలు, చెల్లాచెదరు, పటాపంచలు

**బెడిదం** :అధికం, కఠినం, భయంకరం

**బెడియు** :తత్తరపడు, తప్పు, తొట్రుపడు, బెణకు, బెసుకు

**బెణకు** :జారు, తొలగు

**బెత్తం** :చువ్వ, దండం

**బెత్తు** :గౌరవం,బెట్టు, మట్టిగడ్డ, మట్టిపెళ్ళ

**బెదరు** :భయపడు, భయం, జంకు, వెరపు

**బెదరుగొడ్డు** :పంద, పిరికి, బెదరుపోతు, బేల

**బెదరుపోతు** :బెదరుగొడ్డు

**బెదిరించు** :అదిరించు, జంకించు, జడిపించు, భయపెట్టు

**బెబ్బులి** :చారలమెకం, పెద్దపులి
**బెరడు** :తాట, తొక్క, తోలు, పట్ట
**బెరయించు** :అనుకూలపరచు, ఒద్దికపరచు, కలుపు, చేర్చు, జతచేయు, జోడించు, మేళవించు
**బెరయు** :అంటుకొను, కలుగు, గుంపుకూడు, గుమికూడు, చేరు, జతకూడు, ప్రాప్తించు, హత్తుకను
**బెరికి** :అలకువ, తక్కువ,హీనం
**బెరుకు** :అధైర్యం, జంకు, పిరికి, భయం
**బెరుకువాడు** :బెదురుగొడ్డు, భయస్థుడు,సిగ్గరి
**బెలం** :కలుగు,గుహ
**బెలకు** :అదురు, చంచలం, చలనం
**బెల్లం** :గుడం, చెరుకుపాలు కాగబెట్టి తీసిన ముద్ద, బులకాయ, శిశ్నం
**బెల్లించు** :గోల్మాలుచేయు, మభ్యపెట్టు, మాయచేయు, మోసపుచ్చు, వంచించు
**బెల్లింపు** :గోల్మాలు, మాయ, మోసం, వంచన
**బెళగువ్వ** :కపోతం, పావురం, పావురాయి, బెళవాయి
**బెళవాయి** :బెలగువ్వ, పావురం
**బెళికించు** :ఊపు, కదిలించు, తిప్పు, మెదిలించు
**బెళుకు** :తళతళ మెరవటం లేదా ప్రకాశించటం
**బెసుకు** :బెణుకు
**బెస్త** :చేపలు పట్టే కులం, పట్టపుకులం
**బెస్తవాడు** :చేపలుపట్టే కులంవాడు, పట్టపు వాడు

## బే

**బేకారి** :నిరుద్యోగి, పనిలేనివాడు, బాధ్యత లేనివాడు
**బేగడ** :అభ్రకం, కాకిబంగారం, రాగాల్లో ఒకభేదం
**బేజారు** :అలసట, బడలిక, శ్రమ
**బేటం** :అనురాగం, కామం, ప్రేమ, మరులు, వలపు
**బేటి** :కసి, ద్వేషం, ఆడబిడ్డ, కూతురు, కలయిక, పగ, సమావేశం
**బేడ** :రెండు అణాలు
**బేడలు** :పప్పులు
**బేడిస** :చేపల్లో ఒకరకం, నమస్కారం, వందనం
**బేడీలు** :అరదండాలు, గొలుసు, సంకెళ్ళు
**బేతాళం** :పిశాచం, భూతం
**బేది** :అతిసారం, విరేచనం
**బేబి** :చంటిపాప, చిన్నబిడ్డ, పసివాడు, శిశువు
బేరం:వెలతగ్గించి అడగడం, వెల మాట్లాడు కోవడం, వ్యాపారం
**బేరగాడు** :దళారి, బేరమాడేవాడు, వ్యాపారస్థుడు
**బేరజం** :కారుకూత, నిదద, కుటిలం, కుత్సితం, దురుసుతనం,పరుషం
**బేరసారాలు** :వెల చెప్పడం, వెల మాట్లాడటం
**బేరి** :దుందుభి, నగారా
**బేరీజు** :అంచనా, లాభనష్టాలు లెక్కగట్టటం, లెక్క కట్టటం
**బేల** :అజ్ఞానం, అమాయకం, భయం
**బేలతనం** :అమాయకత్వం, తెలియనితనం, బెదురు
**బేలరి** :అవివేకి, మాయగాడు, వెర్రిబాగులోడు, మోసగాడు

**బేలు** :కపటం, దగా, మాయ, మోసం, బేలుతనం

**బేలుతనం** :కపటం, మాయ

**బేలుపోవు** :తేలు, మోసపోవు

**బేషరతు** :కండిషన్లు లేనిది, నియమాలు లేనిది, షరతులు లేనిది

**బేసరి** :ఒక రకం ముక్కర, ముక్కుకు వేసుకునే ఆభరణం

**బేసికంటి** :శంకరుడు, శివుడు

**బేస్తవారం** :గురువారం

**బేహరం** :వర్తకం, వ్యాపారం

**బేహరి** :వర్తకుడు

**బేహారం** :బేహరం, వర్తకం, వ్యాపారం

**బేహారకుడు** :బేహారి, వర్తకుడు

**బేహారి** :బేహారకుడు, వర్తకుడు, వ్యాపారస్థుడు

## బై

**బైజికం** :మొలక, మోసు, కారణం, మూలం, హేతువు, ఆత్మ, జీవాత్మ

**బైటపెట్టు** :చాటించు, ప్రకటించు, బయలు పరచు, వెల్లడించు

**బైఠాయించు** :కూర్చొను, నిరసన తెలియ జేయు

**బైడాలం** :అసూయ, కినుకు,కోపం

**బైరాగి** :ఫకీరు, యోగి, విరక్తుడైన తీర్థవాసి, సన్యాసి, సాధువు

**బైలు** :ఆరుబయట, బయటిప్రదేశం,బయలు

బైలుదేర్చు:కనబరచు, బయలుపరచు, బైట పెట్టు, వెలువరించు, వెల్లడించు

**బైలుపడు** :బయటపడు, బైటకువచ్చు, వెలువడు

**బైల్పడు** :కనబడు, వెలువడు

**బైసి** :అందం, గౌరవం

**బైసికొను** :కూల్చు, పొగరు అణచు, రూపుమాపు

**బైసిగాడు** :గౌరవంలేనివాడు, తుచ్ఛుడు, నీచుడు, భ్రష్టుడు

**బైసుక** :ప్రతిజ్ఞ, మాట, శపథం, ఉనికి, ప్రదేశం, బిడారు, విడిది, స్థానం

## బొ

**బొంకరి** :అబద్ధాలకోరు, అసత్యవాది, బొంకుకాడు

**బొంకించు** :బెల్లించు, మాయజేయు, మోసగించు, మోసపుచ్చు

**బొంకింపు** :మల్లబంధంలో ఒకరకం

**బొంకు** :అబద్ధం,అసత్యం, తప్పు, దబ్బర

**బొంకులాడి** :అబద్ధమాడే స్త్రీ, దబ్బరకత్తె

**బొంగరాలాట** :బొంగరాలతో ఆడుకునేఆట, మగపిల్లలు ఆడుకునే ఒక ఆట

**బొంగు** :వెదురు

**బొంగురు** :గద్గదస్వరం,డగ్గుత్తిక

**బొండం** :లేత కొబ్బరికాయ, లేత టెంకాయ

**బొంత** :కందళం, గంత, గుడ్డలతో కుట్టిన పరుపు, దూదిపరుపు

**బొంతకాకి** :కోకిలం,నల్లకాకి, మాలకాకి

**బొంతరటి** :పెద్దకాయలు కాసే ఒకరకం అరటి

**బొంద** :బిలం, బొక్క, రంధ్రం, తలపుచ్చె,పుర్రె

**బొందడి** :కవచం, తొడుగు

**బొంది** :దేహం, శరీరం, మేను

**బొందు** :తాడు, దారం, పావడా, నాడా, లంగా నాడా, మంగళసూత్రం

**బొక్క** :కంత, కన్నం, చిల్లి, తూటు, బిలం, రంధ్రం, చెరసాల, నష్టం

**బొక్కణం** :విబూదిసంచి

**బొక్కనియ** :చేద, బొక్కెన, విబూదిసంచి

**బొక్కలాడు** :పాము, కన్నపుదొంగ, గబగబాతిను, ఆవురావురని తిను

**బొక్కసం** :కోశం, ఖజానా, పెట్టె, బండాగారం, బోషాణం

**బొక్కసపుటిల్లు** :కోశాగారం, బండారపుటిల్లు, బ్యాంకు

**బొక్కినోరు** :తొస్సినోరు, బొక్కనోరు, బోసినోరు

**బొక్కెన** :చేద, దాణాసంచి, నీళ్ళసంచి, బక్కెట్టు

**బొగడ** :చనుమొన, స్తనాగ్రం, చెవులకు వేసుకునే ఆభరణం

**బొగ్గు** :కాలిన కట్టె లేక కొయ్య తునక

**బొచ్చు** :కేశాలు, రోమాలు, వెంట్రుకలు

**బొచ్చె** :అడుక్కునే పాత్ర, పెంకు, తలపుర్రె, చేపల్లో ఒకరకం

**బొజుగు** :మగలంజ, విటుడు, వేశ్యాలోలుడు, వ్యభిచారి

**బొజ్జ** :ఉదరం, కడుపు, కుక్షి, పొట్ట, బొర్రకడుపు

**బొజ్జదేవర** :గణపతి, విఘ్నేశ్వరుడు, వినాయకుడు

**బొటనవేలు** :అంగుష్ఠం, లావుగావుండేచేతి వేలు

**బొటనవ్రేలు** :అంగుష్ఠం, లావుగా వుండే చేతి వేలు

**బొట్టం** :తడుపుబోతగుడ్డ, బుడ్డగోచి, లంగోటి

**బొట్టవ్రేలు** :అంగుష్ఠం

**బొట్టు** :హైందవ స్త్రీలు నుదుటన పెట్టుకునే తిలకం, సాదు, లేదా స్టిక్కర్, మంగళసూత్రం లోని బిళ్ళ

**బొట్టుదారం** :బొట్టుతాడు, మంగళసూత్రం

**బొట్టె** :బాణపు ములికి,ముల్లు, కూతురు, కొడుకు

**బొట్టెడు** :అబ్బాయి, కొడుకు, పిల్లవాడు, బాలుడు

**బొడిపి** :చెరుకు కణుపు, కణితి, బొప్పి

**బొడ్డ** :అత్తి, ఉదుంబరం

**బొడ్డు** :తుండి, నాభి, నూతి, చుట్టూ ఎత్తుగా కట్టినగోడ

**బొత్తాం** :గుండీ

**బొత్తి** :గుత్తి, గొత్తు, దొంతర

**బొత్తిగా** :అమూలం, పూర్తిగా, మొదలంట

**బొద్దింక** :పరిట, బరిణెపురుగు

**బొద్దుగా** :కొద్దిలావుగా, గుండుగా

**బొప్పి** :గదుం, దెబ్బవల్ల లేచిన బుడిప, బొడిపి

**బొబ్బ** :గుల్ల, పొక్కు, కేక, పెద్దఅరుపు, బొబ్బరింత, సింహనాదం

**బొబ్బమెకం** :సింహం

**బొబ్బర** :చెట్టుపట్ట, చెట్టుబెరడు, అలసంద

**బొబ్బరించు** :పెద్దగా అరచు, సింహనాదం చేయు

**బొబ్బరింత** :పెద్దఅరుపు, సింహనాదం

**బొమముడి** :కనుబొమల ముడి, భృకుటి

**బొమిక** :ఎముక, దుమ్ము

**బొమిడికం** :కిరీటం

**బొమిడికి** :కిరీటం, మకుటం

**బొమ్మ** :కనుబొమ, చిత్తరువు, ప్రతిమ, బ్రహ్మ, బిరుదచిహ్నం

**బొమ్మకట్టు** :అవమానించు, నవ్వులపాలు చేయు

**బొమ్మగుడ్డు** :బ్రహ్మాండం

**బొమ్మచారి** :బ్రహ్మచారి, పెళ్ళికానివాడు, వటువు, వడుగు

**బొమ్మచుక్క** :అభిజిత్తు అనే నక్షత్రం, కానరాని చుక్క

**బొమ్మజెముడు** :గండీరి, బ్రహ్మజెముడు

**బొమ్మడాయి** :బురదలోఉండే ఒకరకం చేప

**బొమ్మడికం** :కిరీటం

**బొమ్మడీకం** :కిరీటం

**బొమ్మడు** :బ్రాహ్మణుడు, బాపనయ్య

**బొమ్మలపెండిండ్లు** :పిల్లలాడుకునే ఒక ఆట

**బొమ్మరిల్లు** :ఆడపిల్లలు బొమ్మల్నుంచి ఆడుకునే చిన్నయిల్లు

**బొమ్మిడికం** :కిరీటం

**బొమ్మిడీకం** :కిరీటం

**బొరక** :కంత, కన్నం, చిల్లి

**బొరియ** :బొక్క

**బొరుగులు** :పేలగింజలు, పేలాలు, మరమరాలు

**బొరుసు** :కణితి, వేపుడుచట్టి, నాణెంలో అంకె ఉన్నవైపు

**బొఱ్ఱ** :పొట్ట, బొజ్జ, బొజ్జకడుపు

**బొఱ్ఱె** :బొక్క, బొరియ

**బొల్లి** :తెలుపు, పాండువు, శుక్లం

**బొల్లిమొకంమెకం** :ఎలుగొడ్డు, ఎలుగుబంటి, భల్లూకం

**బొసుకు** :బంబోతు, స్థూలకాయుడు

## బో

**బోంచేయు** :అన్నంతిను, తిండితిను, భోజనం తిను

**బోండం** :లేతకొబ్బరికాయ

**బోండాం** :లేతకొబ్బరికాయ

**బోకె** :ఎముక, దుమ్ము, బొమిక

**బొగం** :వెల,అదును, కారు, కులాసా, తిండి, ధనం, దేశం, నేల, భోగం, పాముపడగ, రాజ్యం, సుఖం, సొత్తు

**బోగంచాన** :బోగంస్త్రీ, బోగముది, వెలయాలు, వేశ్య

**బోగముది** :వేశ్య

**బోగి** :బోగిపండుగ, సంక్రాంతి తొలిరోజు, భోగంకలవాడు, రతిలోలుడు, సంపదకల వాడు

**బోటి** :ఆడది,చెలికత్తె, తార్పుకత్తె, స్త్రీ

**బోటు** :దుష్టుడు, పొగరుబోతు, బజారి

**బోడడు** :బోడిగుండోడు, బోడితలవాడు, బోడివాడు

**బోడి** :గుండు, బోడితల, వెంట్రుకలు లేని తల

**బోడిక** :తొత్తు, బంటు, బాలకుడు, సేవకుడు

**బోడితల** :వెంట్రుకలు లేని తల

**బోణీ** :అమ్మకందారుని నుంచి రోజులో మొదటి సారిగా కొనడం

**బోద** :ఒకరకం పక్షి, కూన, పక్షిపిల్ల, పిల్ల, అడివిలో పెరిగే ఒకరకం గడ్డి

**బోదకాలు** :ఏనుగుకాలు, బూరకాలు

**బోదియ** :కాండం, చెట్టు మొదలుభాగం

**బోదెకాలువ** :దోని
**బోధకుడు** :గురువు, మత ప్రచారకుడు, అధ్యాపకుడు
**బోధన** :ఉపదేశం, నేర్పడం, తెలియజెప్పడం, బోధనం
**బోధనం** :ఉపదేశం, బోధన
**బోధపడు** :అర్థమగు, ఆకళింపుకు వచ్చు, తెలియు, బోధిల్లు
**బోధించు** :తెలియజేయు, నేర్పించు
**బోధిల్లు** :అర్థమగు, ఆకళింపుకు వచ్చు, తెలియు, బోధిల్లు
**బోనం** :అన్నం, భోజనం, దేవునికి పెట్టె అన్నం, బలి అన్నం
**బోనకత్తె** :పూటకూళ్ళమ్మ, బోనంకత్తె, వంటకత్తె
**బోనకాడు** : వంటవాడు
**బోనపుటిల్లు** :వంటయిల్లు
**బోయ** :కిరాతుడు, నిషాదుడు, వేటగాడు, షికారీ
**బోర** :అక్కు, ఎద, రొమ్ము, వక్షం
**బోరులు** :బొరుగులు, బొరువులు, మరమరాలు
**బోరెం** :బస్తా, ముడుపు, ముల్లె, మూట
**బోర్లా** :కడుపూ ముఖమూ నేలకు తగిలేట్టు
**బోలెం** :వేగం
**బోలెడు** :అనేకం, కావలసినన్ని, చాలా, దండిగా, మస్తుగా, విరివిగా
**బోళా** :కపటం లేని, కుత్సితం లేని, దాపరికం లేని
**బోసిగా** :అలంకరణ లేని, ఖాళీగా
**బోసినోరు** :పళ్ళు లేని నోరు, బొక్కనోరు

## బ్ర

**బ్రక్క** :బక్క, దీనుడు, దేబె, సన్న
**బ్రతిమలాడు** :ఒప్పించడానికి ప్రయత్నించు, బ్రతిమాలు, వేడుకొను
**బ్రతిమాలు** :వేడుకొను
**బ్రతుకు** :జీవించు, మనికి, మనుగడ, జీవనం
**బ్రతుకుతెరువు** :ఉపాధి, జరుగుబాటు, జీవనోపాయం, బతికేదారి, సాగుబాటు
**బ్రదిమి** :జీవనం
**బ్రదుకు** :జీవించు
**బ్రద్ద** :తుండు, తునుక, ముక్క, శకలం, దండం, బరికె, బెత్తం
**బ్రద్దర** :ముక్క, తునుక, చీలిక
**బ్రద్దలవాడు** :కటికవాడు, చోపుదారుడు, వేత్రహస్తుడు
**బ్రధ్నం** :గుర్రం, వేరు, దినం, పూట, పొద్దు, రోజు, వేళ
**బ్రమ** :భ్రమ, కామం, మరులు, మోహం, శృంగారం
**బ్రమయు** :కామించు, బమ్మెరపోవు, భ్రమించు, మరులుగొను, మోహించు, వలచు
**బ్రమరి** :తిరగడం, ప్రదక్షిణం, మూర్ఛ, మైకం
**బమ్మ** :నలువ, సృష్టికర్త
**బ్రమ్మచారి** :గోచిబాపడు, పెళ్ళికానివాడు, వటువు, వడుగు
**బ్రహ్మ** :నలువ, సృష్టికర్త
**బ్రహ్మం** :నిజం, సత్యం, చదువు, ఆదిదేవుడు, వేదం, పరమాత్మ
**బ్రహ్మగర్భుడు** :కుమారస్వామి, షణ్ముఖుడు, సుబ్రహ్మణ్యస్వామి

**బ్రహ్మచర్యం** :పెళ్ళి చేసుకోక పోవడం, బ్రహ్మచారిత్వం
**బ్రహ్మచారి** :వటుడు, పెళ్ళికానివాడు
**బ్రహ్మచారిణి** :నెటికసీల, పెళ్ళిచేసుకోని స్త్రీ
**బ్రహ్మజం** :పెళ్ళిచేసుకోక పోవడం, బ్రహ్మచారిత్వం
**బ్రహ్మజం** :మబ్బు, మేఘం
**బ్రహ్మజెముడు** :బొమ్మజెముడు
**బ్రహ్మదండం** :తిట్టు, దూషణం, శాపం
**బ్రహ్మధ్వజుడు** :భగవంతుడు
**బ్రహ్మయజ్ఞం** :వేదపాఠం, వేదాధ్యయనం
**బ్రహ్మరంధ్రం** :ఉచ్చి, నడితల, నడినెత్తి, బ్రహ్మగిరి, ఒక పుణ్య తీర్థం
**బ్రహ్మరసం** :అమృతం, సుధ
**బ్రహ్మరాక్షసుడు** :బొమ్మరాకాసి
**బ్రహ్మరీతి** :ఒకరకం ఇత్తడి
**బ్రహ్మవాది** :వేదాంతి
**బ్రహ్మవిద్య** :పార్వతి, దుర్గ
**బ్రహ్మవృక్షం** :అత్తి, మేడి, మోదుగచెట్టు, కింశుకం
**బ్రహ్మసతి** :సరస్వతి
**బ్రహ్మాండం** :బొమ్మగుడ్డు
**బ్రహ్మాక్షరం** :ఓంకారం, పంచాక్షరం, ప్రణవం
**బ్రహ్మిణి** :ఇత్తడిలో ఒక రకం, కదలిక, చైతన్యం
**బ్రహ్మోత్సవం** :దేవునికి జరిపే పెద్దతిరునాళ్ళు, పెద్దతిర్నాల

## బ్రా

**బ్రాతి** :ఇష్టం, కోరిక, గొప్పది, పెచ్చు, ప్రేమ, మిక్కిలి, ముచ్చట, వలపు
**బ్రామిక** :కోరిక, మోజు
**బ్రాహ్మణం** :వేదభాగాల్లో ఒకటి
**బ్రాహ్మణి** :బ్రాహ్మణస్త్రీ, బాపనమ్మ
**బ్రాహ్మి** :రోహిణి, సరస్వతి
**బ్రిందు** :ఇరకాటం, ఇరుకు, గొంది
**బ్రుంగుడుపడు** :అంతరించు, నేలకలియు, బుయ్యు, మునుకు, రూపడగు
**బ్రుయ్యు** :దాగుకొను, పొంచిఉండు, మరుగు పడు

## బ్లే

**బ్లేష్కం** :ఉరి, జాలం, పాశబంధం, వల

## భ

**భంగ** :గంజాయి, నల్లమందు, బంగి, భంగు
**భంగం** :అల, అవమానం, అడ్డగింత, తుండు, తునక, ముక్క
**భంగపడు** :అవమానపడు, ఒప్పించడానికి ప్రయత్నించు, తలవంచు
**భంగపరచు** :అవమానించు, చిన్నబుచ్చు, నవ్వుల పాలుచేయు, భంగపెట్టు
**భంగపాటు** :అవమానం, చులకనదనం, తలవంపు
**భంగపెట్టు** :భంగపరచు
**భంగి** :గంజాయి, భంగు
**భంగించు** :అవమానపరచు, ఎదిరించు, తలపడు
**భండనం** :జగడం,యుద్ధం
**భండారం** :కోశాగారం,ఖజానా, బొక్కసం
**భండిలం** :దిరిసెనచెట్టు, భండిలం, శిరీషం
**భండీరం** :భండిలం, దిరిసెన చెట్టు

**భండుడు** :ఆకతాయి, తుంటరి, దుష్టుడు
**భంభం** :ధూమం, పొగ
**భక్తం** :భోజనం, విందు, విభజింపబడినది
**భక్తి** :భయంతో కూడిన స్నేహం, సేన
**భక్తుడు** :దాసుడు, బంటు, భాగవతుడు
**భక్షకుడు** :తిండికాడు, తిండిపోతు, మేతకాడు
**భగం** :ఆకాశం, కాంతి, కీర్తి, కోరిక, గొప్పదనం, జ్ఞానం, తపస్సు, ధర్మం, పూకు, ప్రయత్నం, మోక్షం, వీర్యం, వైరాగ్యం, శ్రీ, సంపద
**భగణం** :రాశిచక్రం, బధ్నచక్రం
**భగభక్షకుడు** :కుంటెనకాడు, తార్పుకాడు
**భగవంతుడు** :దేవుడు, పూజ్యుడు, బుద్ధుడు, విష్ణువు, శివుడు
**భగవతి** :గంగ, పార్వతి, పూజ్యురాలు, సరస్వతి
**భగవానుడు** :దేవుడు, పూజ్యుడు, బుద్ధుడు, విష్ణువు, శివుడు
**భగిని** :అనుజ, చెల్లె, తోడబుట్టినది, సోదరి
**భగీరథసుత** :గంగానది, భాగీరథి
**భగ్గుమను** :అధికమైన కోపంవచ్చు, క్రుద్ధుడగు, మంటలు ఎగయు
**భగ్నం** :ఆటంకం, నిరోధం, నివారణం, భంగం, విఘాతం
**భజన** :సేన, విభజించడం
**భటుడు** :కింకరుడు, నౌకరు, భృత్యుడు, సేవకుడు, సైనికుడు
**భట్టారకుడు** :పూజ్యుడు, ముని,సూర్యుడు
**భట్టుడు** :బట్టువాడు, బట్రాజు, మాగధుడు, వంది, స్తుతిపాఠకుడు
**భట్టువాడు** :భట్టుడు
**భట్రాజు** :భట్టుడు
**భడిలుడు** :బాలుడు, భటుడు, యోధుడు
**భద్ర** :మేలు, శుభం, శ్రేష్ఠం
**భద్రం** :జాగ్రత్త, క్షేమం, శుభం, శ్రేష్ఠం,ఎద్దు, కాటుకపిట్ట, బంగారు
**భద్రకాళి** :చండి, దుర్గ, పార్వతి
**భద్రగజం** :పట్టపుఏనుగు, పట్టపుదంతి
**భద్రత** :కాపలా, రక్షణ
**భద్రపరచు** :జాగ్రత్తచేయు, దాచిపెట్టు, పదిలపరచు
**భద్రశ్రీ** :గంధం, చందనం
**భద్రాసనం** :ఉన్నతపీఠం, గద్దె, సింహాసనం
**భపతి** :చంద్రుడు
**భయం** :గిలి,జంకు, బెదురు, భీతి, వెరపు
**భయంకరం** :దారుణం, భయానకం, భయాన్ని కలిగించేది, భీకరం, భీషణం, రౌద్రం
**భయపడు** :అదలిపోవు, అదిరిపడు, జడుసుకొను, భీతిల్లు, వెరచు
**భయపెట్టు** :అదరగొట్టు, జడిపించు, బెదిరించు, వెరపించు
**భయానకం** :భయంకరం, భీకరం, చిరుతపులి, పులి, బెబ్బులి
**భరం** :అతిశయం, ఆసక్తి, పెంపు, బరువు, మోత
**భరండుడు** :పాలకుడు, భూపతి, రాజు
**భరణం** :ఆహారం, కూలి, జీతం, భృతి
**భరతపుత్రకుడు** :నటుడు, నర్తకుడు
**భరతవర్షం** :కర్మభూమి, భారతదేశం

**భరతశాస్త్రం** :నటసూత్రం, నాట్యశాస్త్రం
**భరతుడు** :దుష్యంతుని కొడుకు, రాముని తమ్ముడు, నేతవాడు,సాలె
**భరవసా** :తాకట్టు, నమ్మకం, విశ్వాసం
**భరించు** :పెంచు, పోషించు, సంతరించు, సాకు
**భరువు** :చక్రవర్తి, బంగారు, భర్త, మగడు, రాజు
**భర్గుడు** :ముక్కంటి, శివుడు
**భర్త** :పతి, పెనిమిటి, భరించేవాడు, మగడు
**భర్తృమతి** :అయిదువరాలు, పుణ్యస్త్రీ, సుమంగళి, సౌభాగ్యవతి
**భర్తృవ్రతి** :పతివ్రత, సాధ్వి
**భర్త్సించు** :అదరగొట్టు, బెదిరించు, భయపెట్టు
**భలే** :అద్భుతం, చాలాబాగుంది, భళా, ప్రశంసార్థకం
**భల్లాతకం** :జీడి
**భల్లుకం** :భల్లూకం, ఎలుగుబంటి
**భల్లూకం** :ఎలుగుబంటి
**భవంతి** :ఇల్లు, బంగళా, భవనం, మేడ
**భవకుడు** :జీవకుడు, జీవాత్మ, జీవుడు
**భవనం** :భవంతి, పెద్దఇల్లు
**భవనాసి** :అక్షయపాత్ర
**భవసం** :ఆవిర్భావం, జననం, పుట్టుక
**భవాని** :దుర్గ,పార్వతి
**భవానీపతి** :పరమేశ్వరుడు, శివుడు
**భవి** :ఇంటి యజమాని, గృహస్థుడు, సంసారి
**భవిష్యం** :భాగ్యం, మంగళం, శుభం
**భవిష్యత్కాలం** :ఉత్తరకాలం, భావికాలం, రాబోయేకాలం
**భవుడు** :ముక్కంటి, శివుడు
**భవ్యం** :ఎముక, క్షేమం, శుభం
**భసకం** :కుక్క, శునకం
**భస్త్ర** :కొలిమితిత్తి
**భస్త్రి** :కొలిమితిత్తి
**భస్మం** :బూడిద, బూతి, విబూది, విభూతి
**భస్మతూలం** :మంచు
**భస్మాంగుడు** :శివుడు
**భస్మాసురుడు** :ఒక రాక్షసుని పేరు

## భా

**భాండం** :కుండ, కుంభం, మట్టిపాత్ర, వస్తువు
**భాండపతి** :వర్తకుడు, వ్యాపారి
**భాండపుటుడు** :నాయీబ్రాహ్మణుడు, మంగలి
**భాగం** :అంశం, పాలు,వాటా, చోటు, స్థానం
**భాగవతుడు** :దాసుడు, భక్తుడు
**భాగస్వామి** :పాలికాపు, భాగస్థుడు
**భాగస్వామ్యం** :కలయిక, కలిసి పని చెయ్యడం, పాలు పంచుకోవడం, పొత్తులు, సమన్వయం, పొత్తు
**భాగించు** :పంచు, విభజించు, విభాగించు
**భాగీరథి** :గంగ, జాహ్నవి
**భాగ్యం** :కలిమి, సంపద, సొత్తు, అదృష్టం
**భాజి** :జీతగాడు, నౌకరు, పరిచారకుడు, సేవకుడు
**భాజితం** :పాలు, భాగం,వాటా
**భానుజుడు** :కర్ణుడు, యముడు, శని, సుగ్రీవుడు
**భానువు** :భానుడు, సూర్యుడు, సూర్యకిరణం
**భామ** :ఆడది, స్త్రీ, కోపకత్తె, సూర్యకిరణం, సూర్యుడు

**భామం** :కాంతి, కోపం, వెలుగు, సూర్య కిరణం
**భామి** :కోపంగల, ప్రకాశించే
**భామిని** :స్త్రీ, ఆడది
**భాముడు** :సూర్యుడు, బావ
**భారం** :తూకం, బరువు, మోత
**భారతదేశం** :ఇండియా, కర్మభూమి, భరత వర్షం
**భారతి** :వాణి, సరస్వతి
**భారతీయం** :భారతదేశానికి చెందింది
**భారద్వాజం** :ఒకరకం పక్షి, ఏట్రింత, పసుల పోలిగాడు
**భారీ** :అధికమైనది, ఎక్కువ, గొప్ప, పెద్ద, బలిసినది
**భార్గవప్రియం** :పోతుమానికం, వజ్రం
**భార్గవి** :పార్వతి, లక్ష్మి, గరిక
**భార్య** :ఆలు, ఇల్లాలు, పెండ్లాం, సతి
**భార్యాభర్తలు** :ఆలుమగలు, దంపతులు, మొగుడూ పెండ్లాం
**భాలచంద్రుడు** :పరమేశ్వరుడు, భాలాంకుడు, శివుడు
**భాలాంకం** :తాబేలు, రంపం
**భాలాంకుడు** :భాలచంద్రుడు
**భావం** :ఆలోచన, ఉద్దేశం, ఉపదేశం, ఊహ, ఏకాగ్రత, నిర్ణయం, పద్ధతి, పుట్టుక, ప్రవర్తన, మమత, స్వభావం
**భావజుడు** :కాముడు, మన్మథుడు
**భావన** :ఊహ, జ్ఞప్తి, నమ్మకం
**భావాటుడు** :కాముకుడు, నటుడు, నర్తకుడు, పవిత్రుడు
**భావి** :జరగబోయేది, భవిష్యత్తు
**భావించు** :తలచు, సంస్మరించు
**భావిని** :ఆడది, స్త్రీ
**భావుకం** :మంగళం, శుభం
**భావుకుడు** :బావ, బావమరది, కవి
**భావ్యం** :తగినది, సరైనది, భవిష్యత్కాలం
**భాష** :భాషితం, మాట, వాక్కు, సరస్వతి, ప్రతిజ్ఞ, ప్రమాణం
**భాషాంతరీకరణం** :అనువాదం, తర్జుమా, అనుసృజన
**భాషానుశాసనం** :వ్యాకరణం, శబ్దశాసనం
**భాషాయోష** :భాషాలక్ష్మి, సరస్వతి
**భాషాలక్ష్మి** :భాషాయోష
**భాషావిజ్ఞానం** :భాషాశాస్త్రం
**భాషాశాస్త్రం** :భాషావిజ్ఞానం
**భాషితం** :మాట్లాడబడినది
**భాసం** :కాంతి, కిరణం, కోడి, గోశాల
**భాసంతుడు** :చంద్రుడు, సూర్యుడు
**భాసుడు** :సూర్యుడు
**భాసురం** :పటిక, సూర్యకాంతం, స్ఫటిక
**భాసురుడు** :గండరగండడు, జోదు, వీరుడు
**భాస్కరం** :బంగారు, స్వర్ణం
**భాస్కరుడు** :పొద్దు, సూర్యుడు
**భాస్వరం** :అగ్ని, తేజస్సు, పగలు

## భి

**భిండివాలం** :గద, గుదియ
**భిక్ష** :బిచ్చం, బిక్షం, ముష్టి, ఊడిగం, సేవ
**భిక్షం** :ముష్టి
**భిక్షకుడు** :అడుక్కునేవాడు, పకీరు, బికారి, బిచ్చగాడు, ముష్టెత్తుకునే వాడు, యాచకుడు
**భిక్షకురాలు** :అడుక్కునే స్త్రీ, బిచ్చగత్తె

**భిక్షగాడు** :భిక్షకుడు
**భిక్షమెత్తు** :అడుక్కొను, బిచ్చమెత్తు, తిరిపమెత్తు, యాచించు
**భిక్షాన్నం** :పులికూడు, భిక్షగా తెచ్చిన అన్నం
**భిక్షాపాత్ర** :అన్నపూర్ణ చెంబు, ముష్టి చెంబు
**భిక్షావృత్తి** :తిరిపం, ముష్టెత్తుకోవడం,యాచన
**భిక్షించు** :భిక్షమెత్తు
**భిక్షకురాలు** :భిక్షకుడు, యాచకుడు
**భిక్షువు** :భిక్షకుడు, యాచకుడు
**భిత్తం** :తుండు, తునక, ముక్క
**భిత్తి** :గోడ, భిత్తిక
**భిది** :అశని, కులిశం, వజ్రాయుధం
**భిదురం** :భిదురం, వజ్రాయుధం
**భిదురధరుడు** :ఇంద్రుడు, దేవేంద్రుడు
**భిదువు** :భిది, వజ్రాయుధం
**భిన్నం** :ఇతరం, వేరైనది, చీలినది, పగిలినది, విరుద్ధం, వ్యతిరేకం
**భిషక్కు** :చికిత్సకుడు, భిషజుడు, వైద్యుడు
**భిషజుడు** :భిషక్కు, వైద్యుడు
**భిన్న** :భోజనం, విందు, వంటకం

## భీ

**భీకరం** :ఘోరం, భయంకరం, భీమం
**భీతి** :బెదరు, భయం, వెరపు
**భీతిల్లు** :అదలు,గజగజలాడు, బెదరు, భయపడు, వెరచు
**భీభత్సుడు** :క్రూరుడు, ఖలుడు
**భీమం** :భయంకరం
**భీమా** :హామీ
**భీరుడు** :పంద, పరికివాడు, బెదరుబోతు, భయస్థుడు
**భీరుత్వం** :అధైర్యం, పందతనం, పిరికితనం, బేలతనం
**భీరువు** :పిరికివాడు
**భీష** :గుబులు, భయం
**భీషణం** :ఉగ్రం, దారుణం, భీకరం, రౌద్రం
**భీషణుడు** :శివుడు
**భీష్ముడు** :గంగా శంతనుల కొడుకు

## భు

**భుక్తశేషం** :ఎంగిలికూడు, ఎంగిలి మెతుకులు
**భుక్తి** :ఆహారం, తిండి, మేత
**భుజం** :రెక్క,అగ్ని, గరుత్మంతుడు
**భుజగం** :రాహువు, పాము
**భుజంగం** :రాహువు, పాము
**భుజంగభం** :ఆశ్లేష, ఆశ్లేషకూటమి
**భుజంగభుక్కు** :నెమలి, మయూరం
**భుజంగమం** :రాహువు,పాము
**భుజంగుడు** :మిండడు, విటుడు
**భుజకవచం** :యుద్ధంలో రక్షణకోసం భుజాలకు వేసుకునే తొడుగు
**భుజకీర్తి** :బాహుభూషణం, సందెకడియం
**భుజకోటరం** :చంక, దోర్మూలం, బాహు మూలం
**భుజగదారణం** :గరుత్మంతుడు, నెమలి, భుజగభోజి, భుజగాంతకం, భుజగాశనం
**భుజగభోజి** :నెమలి, గరుత్మంతుడు
**భుజగసద్మం** :నాగలోకం, పాతాళం
**భుజగాశనం** :భుజగదారణం
**భుజబంధనం** :ఆలింగనం, కౌగిలింత
**భుజాంతరం** :ఎద, రొమ్ము, హృదయం
**భుజించు** :తిను, భోంచేయు, మేయు

**భుజి** :అగ్ని, నిప్పు
**భుజిష్య** :భోగంస్త్రీ, వెలయాలు, వేశ్య, పరిచారిక, సేవికురాలు
**భుజిష్యుడు** :స్వతంత్రుడు, సేవకుడు
**భుజ్యువు** :అగ్నిదేవుడు, భోజనం, హోమం
**భురిక్కు** :భూపాలుడు, రాజు, భుజం
**భువనం** :ఆకాశం, నీళ్ళు, భూమి, స్వర్గం
**భువనగోళం** :భూగోళం
**భువనేశ్వరుడు** :భువన్యుడు, రాజు, శివుడు
**భువన్యుడు** :భువనేశ్వరుడు
**భువస్సు** :ఆకాశం, దివి
**భువి** :భూమి

## భూ

**భూకబు** :బొక్క, రంధ్రం, సురంగం
**భూగోళం** :భూవనగోళం
**భూగృహం** : నేలమాలిగ
**భూచ్ఛాయ** :చీకటి, మబ్బు
**భూజం** :చెట్టు, మాను, వృక్షం
**భూజంతువు** :ఏనుగు,కుంజరం
**భూజాని** :రాజు, విష్ణువు
**భూతం** :దయ్యం, పిశాచం
**భూతకాలం** :గతకాలం,జరిగిపోయినకాలం
**భూతకేశం** :మరులుజడ, మరులుతీగ
**భూతదయ** :అహింస
**భూతద్దం** :చిన్నవస్తువును పెద్దదిగా చూపే అద్దం, దుర్భిణి
**భూతధారిణి** :పుడమి, భూమి
**భూతమాత** :పార్వతి
**భూతరాట్టు** :శివుడు
**భూతలోద్భవం** :ధాతుసంభవం, పాము, సత్తు
**భూతవిక్రియ** :అపస్మారం, చొక్కు, మైకం
**భూతాత్మ** :గాలి,వాయువు
**భూతార్థం** :నిజం, యథార్థం, సత్యం
**భూతావేశం** :దయ్యం పట్టడం, దయ్యం సోకడం
**భూతి** :బూడిద, బూది, ఐశ్వర్యం, సంపద, సొత్తు
**భూతికం** :కర్పూరం, కామంచి కసువు, చీపురు కసువు, లేదా పొరకకసువు
**భూత్తమం** :బంగారం, స్వర్ణం
**భూదేవి** :పంటనెలత, పంటపొలతి
**భూదేవుడు** :పుడమివేల్పు, బ్రాహ్మణుడు
**భూధరం** :కొండ, గుట్ట, పర్వతం
**భూధరుడు** :భూపతి, రాజు, సమ్రాట్టు
**భూపతి** :క్షత్రియుడు, పాలకుడు, భూపాలుడు, భూభుక్కు, భూమి యజమాని, భూవల్లభుడు
**భూపదం** :చెట్టు, తరువు, మాను
**భూపాలుడు** :రాజు
**భూపుత్రుడు** :అంగారకుడు, కుజుడు, భూమి పుత్రుడు, నరకాసురుడు
**భూభవం** :చెట్టు, మాను, వృక్షం
**భూభుక్కు** :రాజు
**భూభృత్తు** :కొండ, పర్వతం, రాజు
**భూమం** :భూమి, ఆస్తి, సంపద, పుష్కలం, మస్తు, సంపన్నం
**భూమి** :చోటు, ధరణి, ఇల, పుడమి, వసుధ
**భూమిక** :అవతారిక, ప్రస్తావన, మారువేషం, రచన
**భూమిజాని** :రాజు, సమ్రాట్టు

**భూమిజుడు** :క్షత్రియుడు, పాలకుడు, భూపాలుడు, భూభుక్కు, భూమి యజమాని, భూవల్లభుడు
**భూమిపుత్రుడు** :భూపుత్రుడు, కుజుడు, నరకాసురుడు
**భూమ్యాకాశాలు** :మన్నుమిన్నులు
**భూరి** :అధికం, ఇంద్రుడు, బంగారు, విష్ణువు
**భూరిక్కు** :భూపాలుడు, భుజం
**భూరిజం** :నేల, భూమి
**భూరిమాయువు** :జంబుకం, నక్క
**భూరిలోహం** :కంచు, కాంస్యం
**భూరిశ్రవుడు** :ఇంద్రుడు, దేవేంద్రుడు
**భూర్జం** :బూర్జపత్రం, వల్కతరువు
**భూర్జపత్రం** :వల్కతరువు యొక్క ఆకు
**భూలత** :ఎర్ర, వానపాము
**భూలోకం** :జీవలోకం, మర్త్యలోకం
**భూవల్లభుడు** :భూపతి, రాజు
**భూష** :ఆభరణం, తొడవు, నగ, భూషణం
**భూషణం** :భూష, ఆభరణం, నగ
**భూషణచేయు** :అభివర్ణించు, భూషించు, మెచ్చుకొను, స్తుతించు, స్తోత్రంచేయు
**భూషించు** :అభివర్ణించు, భూషించు, మెచ్చుకొను,స్తుతించు, స్తోత్రంచేయు
**భూసంభవుడు** :అంగారకుడు, కుజుడు
**భూసుత** :జానకి, సీత
**భూసుతుడు** :అంగారకుడు, నరకాసురుడు
**భూస్వర్గం** :బంగారుకొండ, మేరుపర్వతం

## భృ

**భృంగజం** :అభ్రకం, కాకిబంగారు, అగరు
**భృంగారం** :బంగారం, కుండ, గిండిచెంబు, జాడీ, లవంగం
**భృంగి** :మర్రిచెట్టు, భృంగీశ్వరుడు
**భృంగీశుడు** :శివుడు
**భృంగుడు** :విటుడు, వ్యభిచారి
**భృకుటి** :బొమముడి
**భృగుతనయుడు** :భార్గవుడు, భృగునందనుడు, భృగువు, శుక్రాచార్యుడు
**భృగుపతి** :పరశురాముడు
**భృగువాసరం** :శుక్రవారం
**భృగువు** :భృగుతనయుడు
**భృతి** :కూలి, జీతం, భరణం
**యుగంధరం** :కూబరం, పర్వతభేదం

**యుగళం** :జత, కవ

**యుగాంతం** :యుగం యొక్క అంతం (చివర) మహాప్రళయం, మధ్యాహ్నం

**యుగాంశకం** :ఏడాది, సంవత్సరం
**యుగ్మం** :జత, యుగళం, మిధునలగ్నం, కూడిక, కవలు
**యుజినుడు** : వాయువు, గాలి
**యుతకం** :కవ, జత, చెలిమి, అరణం, పాదాగ్రం
**యుధానుడు** :ఇంద్రుడు, సాత్యకి, యోధుడు
**యుధుడు** :యోధుడు
**యుధ్మడు** :యోధుడు
**యుయుధానుడు** :క్షత్రియుడు

## యూ

**యూక** :పేను
**యూథం** :సమూహం
**యూపద్రుమం** :ఖదిర వృక్షం, చంద్రచెట్టు
**యూషం** :హింస, పప్పుకట్టు

## యొ

**యొక్క** :షష్ఠీవిభక్తి ప్రత్యయం

## యో

**యోక్త్రం** :ఉగ్గం, తాడు, అంగుళి
**యోగం** :చిత్త నిరోధం, కలయిక, కవచం, ధ్యానం
**యోగక్షేమం** :మంచి(చెడ్డలు)
**యోగవాగములు** :ఆకాశంలో యోగసిద్ధులు మెట్టే పావు కోళ్ళు
**యోగి** :సన్యాసి, ధ్యాననిష్ఠుడు, యోగ మతావలంబి, మాంత్రికుడు
**యోగ్యం** :శ్రేష్ఠం, తగినది, అర్హం
**యోగ్యత** :ఒక పదార్థానికి మరోపదార్థం కలిసినపుడు బాధ లేకపోవటం అర్థశక్తి
**యోజన** :కలయిక, ప్రోజెక్టు
**యోధ** :యోధుడు, వీరుడు
**యోష** :స్త్రీ
**యౌవనం** :తారుణ్యం, పడుచుదనం
**యౌవరాజ్యం** :యువరాజు దొరతనం

## ర

**రంకు** :వ్యభిచారం
**రంకులరాట్నం** :చక్రడోల
**రంకె** :ఎద్దు చేసే ధ్వని, ధ్వని
**రంగం** :నాటకరంగం, ప్రదేశం, చోటు, యుద్ధరంగం, రంగు
**రంగజీవకుడు** :నటుడు, చిత్రకారుడు, శిల్పి
**రంగదం** :వెలిగారం, ఖదిరసారం
**రంగరించు** :ద్రవ్యంలో మరో వస్తువును చేర్చి వేలితో మెదుపు, కలగలుపు
**రంగస్థలం** :నాటకరంగం
**రంగవల్లి** :ముగ్గు
**రంగు** :కాంతి, శోభ, సొంపు, రంజనం, శుక్లాది వర్ణం
**రంజకం** :ఇంగలీకం
**రంజనం** :రంగువేసేది, అందమైనది, రంగువేయటం, రంగు, రక్తచందనం
**రంజిల్లు** :ప్రకాశించు, సంతోషించు, ఎర్రనగు
**రంతు** :క్రీడ, రతి, ఒప్పిదం, కలకలం, శబ్దం, కలహం
**రంధ్రం** :బెజ్జం, కన్నం, నింద, తప్పు
**రంధ్రకం** :దబ్బలం
**రంధ్రాన్వేషణం** :తప్పుల్ని లోపాల్ని వెదకటం
**రంపం** :క్రకటం, కొయ్యల్ని కోసే సాధన విశేషం

**రంపిల్లు** :అధికమగు, వ్యాపించు, వర్థిల్లు
**రంపు** :ఒరపిడి,రాయిడి
**రంభ** :అప్సర స్త్రీ, అరటిచెట్టు
**రకం** :విధం, సౌందర్యం, శ్రేష్ఠత, రంగు
**రక్కు** :గీరు, బరుకు, గీరు, బరుగు
**రక్కెస** :గయ్యాళి, దుష్టురాలు, రక్కసి
**రక్కొను** :కలుగు, జనించు, సిద్ధించు, నెరవేరు
**రక్తం** :నెత్తురు, ఎరుపురంగు, కుంకుమపువ్వు, పరాగం, రాగి
**రక్తకణం** :నెత్తుటికణం, రక్తంలోని కణం
**రక్తకంఠం** :కోకిల
**రక్తకమలం** :ఎర్రతామర
**రక్తచందనం** :ఎర్రచందనం
**రక్తతుండం** :చిలుక
**రక్తతుండకం** :ఎర
**రక్తదంతి** :దుర్గాదేవి
**రక్తనాళం** :దేవశాకం, వృక్షవిశేషం
**రక్తపాత** :జలగ
**రక్తపుష్పం** :మంకెనచెట్టు, పున్నాగం
**రక్తపెంజర** :పెంజరరకం, ఒక విధమయిన పాము
**రక్తఫలం** :మర్రిచెట్టు, దొండపాదు
**రక్తబీజం** :దానిమ్మ చెట్టు
**రక్తరేణువు** :పున్నాగవృక్షం, సింధూరచెట్టు, మోదుగమొగ్గ
**రక్తవమనం** :నెత్తుటి వాంతి
**రక్తస్రావం** :నెత్తురు కారటం
**రక్తాంగం** :నల్లి, పగడం, కుంకుమపువ్వు
**రక్తాక్షి** :అరవై(60) తెలుగు సంవత్సరాలలో ఒక సంవత్సరం పేరు
**రక్తి** :అనురాగం, మనోహరత్వం
**రక్తిమ** :ఎరుపురంగు
**రక్తోత్పలం** :ఎర్రకలువ
**రక్ష** :రక్షించటం, కావలి, తాయెత్తు, విభూతి
**రక్షణ** :కాపాడటం, రక్షించటం, కావలి
**రక్షణస్థానం** :రహస్యస్థానం
**రక్షోఘ్నం** :ఆవాలు
**రగులు** :మండు, రాజుకొను, కాలు
**రగ్గు** :దుప్పటి
**రచన** :కృతి, గ్రంథరచనం, ఏర్పాటు, నిర్మాణం, కల్పన
**రచయిత** :గ్రంథకర్త, నిర్మించేవాడు
**రచ్చ** :గ్రామాల్లో పెద్ద మనుషులు కూర్చునే చావడి, కొలువు, గోష్ఠి
**రచ్చకొట్టం** :చావడి
**రచ్చకొట్టు** :అజారం, ఆస్థానమండపం
**రచ్చపట్టు** :చావడి, ఆస్థానమండపం, చోటు, ప్రదేశం
**రచ్చబండ** :పదిమంది కూర్చుండే చోటు
**రచ్చయిల్లు** :చావడి
**రచ్చయొనర్చు** :కొలువుచేయు
**రచ్చసేయు** :బాధపడు, కలహించు, గుమికూడు, గోష్ఠి జరుపు
**రజక** :చాకిత
**రజతం** :వెండి, బంగారం,తెలుపు
**రజతాద్రి** :వెండికొండ, కైలాస పర్వతం
**రజని** :రాత్రి, నలుపు, దుర్గాదేవి
**రజనీచరుడు** :రాక్షసుడు
**రజస్వల** :ముట్టుత
**రజా** :అనుమతి

**రజాయి** :దుప్పటి

**రజ్జ** :వ్యర్థం, దుర్భాషణం, డంబం, అతిశయం, వదరు

**రజ్జువు** :తాడు, వేణి

**రటసం** :ధ్వని

**రట్టగుడి** :రెడ్డి

**రట్టడి** :గ్రామాధికారి, నింద, ఆగ్రహం, వ్యర్థం, కలహం

**రట్టు** :నింద, అపకీర్తి, ఆపద, అల్లరి, గోల

**రట్టోడి** :రెడ్డి

**రణం** :యుద్ధం, ధ్వని, గతి, కణం

**రణరంగం** :యుద్ధభూమి

**రతతాలి** :కాముకుడు, వేశ్య

**రతనం** :రత్నం

**రతి** :సంభోగం

**రతికేళి** :సంభోగక్రీడ

**రత్నం** :మణి

రత్నకేలితములు :వస్త్రవిశేషం

**రత్నగర్భ** :వసుంధర, భూమి

**రత్నగర్భుడు** :సముద్రం, కుబేరుడు

**రత్ననిధి** :సముద్రం, మేరువు

**రత్నసానువు** :సురాలయం, మేరుపర్వతం

**రత్నాకరం** :సముద్రం

**రథం** :తేరు, పాదం, శరీరం, ఇల్లు

**రథకారుడు** :వడ్రంగి

**రథచక్రం** :బండికల్లు

**రథద్రువు** :తినాసవృక్షం

**రథసప్తమి** :మాఘశుద్ధసప్తమి

**రథాంగం** :బండిచక్రం, సుదర్శనచక్రం, కుమ్మరి, సారె

**రథికుడు** :రథంపై వెళ్ళేవాడు, రథయజమాని, రథంపై ఉండి యుద్ధం చేసేవాడు

**రథ్య** :రథసమూహం, రాజమార్గం, దారి

**రథ్యం** : అశ్వం

**రదచ్ఛదం** :పెదవి

**రద్ది** :అల్లరి, గోల

**రద్దుచేయు** :తొలగించు

**రపం** :అధికారం, వ్యాప్తి

**రప్ప** :రాయివంటి గట్టి వస్తువు

**రభసం** :అల్లరి

**రభువు** :రాయబారి

**రమణ** :ఆసక్తి, ప్రీతి, సంతోషం, విధం

**రమణీయం** :మనోజ్ఞమయినది, మనోహరమైనది

**రముడు** :మగడు, ప్రియుడు

**రమ్యం** :మనోహరమయినది, మనోజ్ఞమైనది

**రయం** :వేగం

**రయి** :నీళ్లు, ధనవంతుడు

**రయిష్ఠుడు** :అగ్ని, కుబేరుడు, బ్రాహ్మణుడు

**రరాటం** :నాసలు, లలాటం

**రల్లకం** :ఉన్నిబట్ట, రెప్పవెంట్రుక, మృగభేదం

**రవ** :వజ్రం, సూక్ష్మాంశం, రేణువు, అశ్వగతి విశేషం

**రవంత** :అతిస్వల్పం

**రవణం** :భూషణం, కాంతి, ఒప్పిదం

**రవమంచం** :సకిలమంచం

**రవరవ** :జగడం, ధ్వన్యనుకరణం,కాంతి విశేషం

**రవళి** :ధ్వని

**రవాణా** :వస్తువుల్ని పంపటం

**రవివారం** :ఆదివారం
**రవీషువు** :మన్మథుడు
**రవుతు** :సాది, రౌతు
**రవులు** :మండు, రాజుకొను, కాలు
**రవ్వ** :వజ్రం, నింద, దౌష్ట్యం, సూక్ష్మాంగం, రేణువు, అశ్వగతి విశేషం
**రశన** :తాడు, దారం, ఒడ్డాణం, కళ్ళెపుపగ్గం
**రశ్మి** :తాడు, పగ్గం, సూర్యకిరణం, కాంచి
**రస** :పాతాళం, భూమి, నాలుక, ద్రాక్షపండు
**రసం** :ద్రవం, నీరు, మద్యం, శృంగారాది రసాలు, కట్వాది రసం
**రసజ్ఞుడు** : రసికుడు
**రసదాడి** :చెరకు, కదళీవిశేషం
**రసదాళిక** :పుండ్రేక్షువు, ఒక రకం చెరుకు
**రసన** :నాలుక
**రసనం** :నాలుక, రుచి, ధ్వని, జిడ్డు, జిగురు, పసిడి
**రసవాదం** :పాదరసాన్ని బంగారం చేసే విద్య
**రససింధూరం** :పాదరసం, మైలుతుత్తం, సురేకారం, ఇంగిలీకం
**రసాతలం** :అధోలోకాలలో ఒకటి
**రసాధరం** :కొండ, పర్వతం
**రసాయనం** :సంజీవిని, ఆనందదాయక పదార్థం
**రసాలం** :మామిడి, చెరకు
**రసి** :చీము
**రసిక** :చీము
**రస్తా** :దారి, బాట, మార్గం
**రస్టు** :తుప్పు
**రహాటు** :ఉపద్రవం
**రహదారి** :దారి, బాట, మార్గం
**రహస్య స్థానం** :రక్షణ స్థానం, ఓలం
**రహస్సు** :వర్ధిల్లు, పెరుగు, శోభిల్లు
**రహి** :విలాసం, అందం, బాగు, సంతోషం, రక్తి
**రహించు** :వర్ధిల్లు, పెరుగు, శోబిల్లు
**రహితం** :త్యక్తమైనది, విడువబడ్డది

## రా

**రాక** :పున్నమి, ఆగమనం
**రాకడ** :ఆగమనం
**రాకాసి** :రాక్షసుడు, రాక్షసస్త్రీ, పెద్ద
**రాక్షసం** :అష్టవిధ వివాహాలలో ఒకటి
**రాక్షసిబొగ్గు** :నేలబొగ్గు
**రాగం** :రంగు, ఎరుపు, వలపు, ప్రీతి
**రాగమ్రాయి** :తిరగలి
**రాగసూత్రం** :త్రాసు, తాడు
**రాగాశని** :బుద్ధుడు
**రాగి** :తామ్రం, ఎరుపు, రావి, అనురక్తుడు
**రాగిల్లు** :సంతోషించు, శోభిల్లు, అనురాగం, కలిగిఉండు
**రాచకురుపు** :రాపుండు, జంతికపుండు
**రాచపుండు** :రాచపుండు, రాపుండు
**రాచరికం** :రాజత్వం, రాజధర్మం, క్షత్రియత్వం
**రాచిల్కదొర** :మన్మథుడు
**రాచు** :అరగదీయు, రుద్దు, తోము, నలుపు, చెరచు
**రాజకీయపక్షం** :రాజ్య పరిపాలన విధానాలపై సొంత విధానాలు కల వర్గం
**రాజజంబువు** :పెద్దనేరేడు వృక్షం, పెద్దనేరేడు పండు

**రాజతంత్రం** :రాజ్య పరిపాలనోపాయబోధకమైన చాణక్యాదుల రచన

**రాజతాళం** :పోకచెట్టు

**రాజదంతములు** :ముందరపళ్ళు

**రాజధాని** :కటకం, రాచవీడు, దేశానికి లేదా రాష్ట్రానికి ముఖ్యనగరం

**రాజనీతిజ్ఞత** :రాజనీతిని సునిశితంగా తెలుసుకోవటం

**రాజన్యుడు** :రాజు కొడుకు, క్షత్రియుడు

**రాజబీజి** :క్షత్రియుడు

**రాజమార్గం** :పెద్దదారి, పెద్దబాట, పెద్దవీధి, రాస్తా

**రాజయక్ష్మం** :క్షయరోగం

**రాజరాజు** :చంద్రుడు, దుర్యోధనుడు, కుబేరుడు

**రాజర్షి** :రాజశ్రేష్ఠుడు, రాజైతపస్సుచే రుషిఐనవాడు

**రాజసం** :రజోగుణసంబంధమైనది, దర్పం

**రాజసూయం** :ఒక యజ్ఞం పేరు

**రాజహంస** :ఎర్రని ముక్కూ కాళ్ళూ కల హంస

**రాజాలయం** :ఆస్థానమండపం

**రాజి** :పంక్తి, వరస

**రాజిక** :పంక్తి, వరస, చేను, పొలం

**రాజీ** :సంధి

**రాజీవం** :కమలం, పద్మం, మృగవిశేషం, మత్స్యవిశేషం

**రాజు** :చంద్రుడు, భూపతి, క్షత్రియుడు, ధర్మరాజు

**రాజుకొను** :అంటుకొను, మండు

**రాజ్ఞి** :రాణి

**రాజ్యబారి** :రాయబారి

**రాజ్యాంగనిర్దేశ సూత్రాలు** :భారతీయ రాజ్యాంగంలోని నిర్దేశాలయిన సూత్రాలు

**రాజ్యాంగం** :ప్రజలహక్కులు, ప్రభుత్వ అధికారాలు నిర్దేశిస్తూ ఒకదేశం రూపొందించుకున్న లిఖిత నియమావళి

**రాటవం** :చెరకుగానుగ, నీళ్ళుతీసే యంత్రం, గానుగ

**రాట్టు** :రాజు, ప్రభువు

**రాట్నం** :చెరుకుగానుగ, ఏకులరాట్నం, నీళ్ళు తోడే జలయంత్రం

**రాత** :వెలుగు,ప్రకాశం

**రాణ** :ఒప్పిదం, రక్తి, ప్రేమ, ఆసక్తి,వేడుక

**రాణించు** :ఒప్పు, ఇష్టమగు, సంతోషించు

**రాణివాసం** :అంత:పురం, భార్య, అంత:పుర స్త్రీ, రాణి

**రాతబిసి** :రాజర్షి, విశ్వామిత్రుడు

**రాతికొడుకు** :కప్ప, మండూకం

**రాతిగుండె** :కఠినహృదయం

**రాతిగొరక** :మత్స్యవిశేషం

**రాతినార** :ఓషధీవిశేషం

**రాతిపువ్వు** :అశ్మ పుష్పం, ఒక గంధద్రవ్యం

**రాతియుప్పు** :కల్లుప్పు, సైంధవం

**రాతివాలు** :వజ్రాయుధం

**రాత్రించరుడు** :రాక్షసుడు

**రాత్రిందివం** :అహర్నిశం, రేయింబవళ్ళు

**రాత్రింబవళ్లు** :అహర్నిశం, రేయింబవళ్లు

**రాత్రింబవళ్ళు** :అహర్నిశం, రేయింబవళ్లు

**రాత్రిచరుడు** :రాక్షసుడు

**రాత్రిపుష్పం** :కలువ
**రాత్రిమణి** :చంద్రుడు, కర్పూరం
**రాద్ధాంతం** :సిద్ధాంతం, వివాదం
**రాపాడు** :రాయివలె అగు, గట్టిపడు
**రాపాడు** :రాయు, ఒరయు
**రాపిడి** :ఘర్షణం, ఒరయిక
**రాపు** :రాపిడి, నింద
**రాపులుగు** :రాజబందు, కంకం
**రాబడి** :వచ్చుబడి, ఆయం
**రామచాణం** :మల్లబంధ విశేషం, పుస్తకాల్ని కొరికే క్రిమి
**రామచిలుక** :కీరం, చిలు
**రామఠం** :ఊడుగుచెట్టు, అంకోటం
**రామతమ్ము** :రామచిలుక, కీరం
**రామరాజ్యం** :శ్రీరామచంద్రమూర్తి రాజ్యంలా సుఖసౌభాగ్యాలతోకూడిన శ్రేయోరాజ్యం
**రాయడు** :రాజు, ప్రభువు
**రాయబారం** :దౌత్యం
**రాయి** :కల్లు, పాషాణం
**రాయిడి** :ఉపద్రవం, రాపిడి
**రాయితి** :తగ్గింపు, మినహాయింపు
**రాయు** :ఒరయు, ప్రతిఘటించు,కలహించు
**రారాజు** :చక్రవర్తి, కుబేరుడు, దుర్యోధనుడు
**రాలు** :రాళ్ళు, కిందపడు, విరిగిపడు, నశించు, అతిశయించు
**రాలుగాయ** :తుంటరి, దుష్టుడు
**రావం** :ధ్వని, శబ్దం, బొబ్బరింత
**రావి** :అశ్వత్థవృక్షం
**రావుతు** :సాది, గుర్రం రౌతు
**రాశి** :పోగు, గుంపు, పరిమాణ విశేషం
**రాశిచక్రం** :మేషాదిరాసుల జ్యోతిశాస్త్ర సంబంధి చక్రం
**రాష్ట్రం** :దేశం, దేశభాగం
**రాష్ట్రపతి** :దేశాధిపతి, ప్రెసిడెంటు
**రాష్ట్రీయుడు** :దేశీయుడు, రాష్ట్రానికి సంబంధించినవాడు, రాజు, పాలకుడు
**రాసం** :అరపు, ధ్వని, రాసక్రీడ, రసం, పరిహాసం
**రాసక్రీడ** :కృష్ణుడు గోపికలు చేసిన మండలాకార నత్యకేళి
**రాసి** :పోగు, మొత్తం, మేషాదిరాశి
**రాహిత్యం** :లేకపోవటం, రహితత్వం
**రాహువు** :తమస్సు, ఒక రాక్షసుడు, ఒక గ్రహ విశేషం
**రాహుత్తు** :సాది, గుర్రంరౌతు

## రి

**రింఖణం** :పాకటం, స్ఖలనం, జారటం
**రింగణం** :పాకటం,జారటం
**రింఛోళి** :సమూహం
**రింబ** :ఉన్మాదం
**రికాబు** :సేవకుడు
**రిక్క** :నక్షత్రం
**రిక్కదారి** :ఆకాశం
**రిక్కలదొర** :చంద్రుడు
**రిక్తం** :ఏమీ లేనిది, శూన్యమయినది
**రిక్థం** :దాయం, ధనం
**రిచ్చ** :నిశ్చేష్టత
**రిచ్చపడు** :నిశ్చేష్టమగు, చేష్టలుడుగు
**రిత్త** :కల్ల, వ్యర్థత, వ్యర్థం, వట్టిది, కల్ల అయినది, ఇతరమైనది

**రిథమం** :కామం, వసంత ఋతువు

**రిప్రము** :దు:ఖం, పాపం

**రిమ్మ** :ఉన్మాదం, పిచ్చి

**రివట** :చెమ్మ

**రివాజు** :ఆనవాయితి, అలవాటు

**రిష్టం** :హాని, కీడు, దురదృష్టం, నాశం, పాపం, క్షేమం, కత్తి

**రిష్టి** :కత్తి, ఖడ్గం

**రిస్కు** :ప్రమాదం

## రీ

**రీతి** :ఇత్తడి, విధం

## రు

**రుంజ** :వీరణం, చర్మవాద్య విశేషం

**రుంజకాడు** :రుంజ వాయించేవాడు

**రుండం** :తెగినతల

**రుక్కు** :బాధ, తెగులు, ఆడగొర్రె, కుష్ఠురోగం, కిరణం

**రుక్మం** :బంగారం, ఇనుం, ఉమ్మెత్త

**రుగ్మం** :రోగం, తెగులు

**రుచి** :వెలుగు, సూర్యకిరణం, కాంతి, లక్ష్మి

**రుచ్యం** :సౌవర్చల లవణం, ఇందుగు చెట్టు, మనోహరం

**రుజువు** :నిరూపణ

**రుటం** :బలం, ప్రసిద్ధి, రూఢి, నిశ్చయం, ఒప్పిదం

**రుతం** :మృగం పక్ష్యాదుల అరుపు లేదా కూత, ధ్వని, అసత్యం, యజ్ఞం, జలం

**రుద్దు** :మర్దించు, నిర్మలం చేయు

**రుద్ధం** :అడ్డగించబడ్డది, ముట్టడించబడ్డది

**రుద్రభూవి** :శ్మశానం

**రుద్రాక్షం** :రుద్రాక్షపూస

**రుద్రాక్షమాల** :అక్షమాల

**రుద్రాణి** :పార్వతి

**రుధిరం** :రక్తం

**రుబ్బారూళ్ళు** :చెల్లాచెదరు

**రుబ్బుపాత్రం** :రుబ్బుగుండు

**రుమాలు** :చేతిగుడ్డ

**రువాణం** :కాంతి

**రువుకం** :ఆముదంచెట్టు

**రువ్వు** :విసురు, చిమ్ము, గుద్దు

**రుష** :కినుక, కోపం

**రుసుము** :చెల్లించవలసినసొమ్ము

## రూ

**రూక** :ఒకానొక నాణెం

**రూటు** :దారి, మార్గం, వేరు

**రూఢం** :ప్రసిద్ధి

**రూఢి** :ప్రసిద్ధి

**రూపం** :నాటకం, రూపు, సొగసు, స్వరూపం, స్వభావం

**రూపకం** :నాటకం, అర్థాలంకారభేదం

**రూపరి** :అందగాడు, అందకత్తె

**రూపసి** :అందగత్తె

**రూపాంతరం** :మారు రూపం

**రూపాయి** :100 పైసలు విలువ గల నాణెం లేదా కాగితం

**రూపు** :ఆకారం, సౌందర్యం, దేహం, విధం,బంగారునాణెం

**రూపుమాపు** :చంపు, నశించేటట్లు చేయు

**రూపుమాయు** :చచ్చు, నశించు

**రూపొందు** :ఏర్పడు

**రూప్యం** :వెండి, వెండినాణెం, బంగారం

## రె

**రెంటత్రాగుడుతిండి** :సింహం

**రెక్కకట్టెరపక్షి** :గరుత్మంతుడు

**రెక్కచెదలు** :ఉసుళ్ళు

**రెక్కతీరుపు** :మంచి శకునం

**రెక్కలతేజి** :గరుత్మంతుడు

**రెక్కలపోతు** :పక్షి విశేషం

**రెక్కలబొల్లడు** :గరుత్మంతుడు

**రెక్కసాహ్రాణిదంట** :మన్మథుడు

**రెక్కకొలుపు** :వృద్ధిచేయు

**రెచ్చు** :విజృంభించు

**రెట్ట** :దండచేయు, జబ్బ, మలం, పురీషం

**రెట్టింపు** :ద్విగుణితం

**రెట్టు** :వస్త్రం

**రెన్న** :కలత, సంక్షోభం

**రెప్పపాటుకాలం** :నిమేషసమయం, స్వల్ప కాలం

**రెమ్మ** :కొమ్మ, ఉపశాఖ

**రెల్ల** :వెన్నులోని భాగం, సిక్థకం, మెతుకు

**రెల్లుగడ్డి** :ఒక రకంగడ్డి

## రే

**రే** :రాత్రి, చంద్రుడు, కిరణం

**రేక** :గీత, నాటు, సౌందర్యం, వృక్షాదుల వరుస, లేఖ

**రేకు** :దళం, పక్షి ఈక

**రేకుమడుగు** :అణగు

**రేఖ** :గీత, వరుస, వైశాల్యం, మార్గం

**రేగడి** :బంకమన్ను

**రేగడినేల** :బంకమన్ను గల భూమి

**రేగు** :బదరీవృక్షం

**రేచకం** :పిచికారి, ఊపిరి

**రేచితం** :గుర్రందౌడు, అశ్వధారావిశేషం

**రేచీకు** :కేవలాంధుడు, రాత్ర్యంధుడు

**రేడు** :నృపతి, రాజు, ప్రభువు

**రేతస్సు** :పాదరసం, వీర్యం, నీరు

**రేనాడు** :దేశవిశేషం

**రేను** :రేగుచెట్టు, బదరీవృక్షం

**రేఫం** :చీము

**రేయి** :రాత్రి

**రేయెండ** :వెన్నెల

**రేరా** :చంద్రుడు

**రేరాచరాయి** :చంద్రకాంతమణి

**రేరిహాణుడు** :శివుడు, దొంగ, రాక్షసుడు

**రేవగలు** :రాత్రింబవళ్ళు, రాత్రి మరియు పగలు

**రేవు** :ఘట్టం, తీర్థం, అవతరణం

**రేవుబోయ** :ఓడనడిపేవాడు, కర్ణధారుడు

**రేవెలుగుతీవ** :సోమలత

**రేసుగుడ్డ** :చేతిగుడ్డ

## రై

**రైక** :చోలి, కంచుకం

**రైతు** :కృషీవలుడు, హాలికుడు

**రైత్యం** :ఇత్తడితో చేసిన

## రొ

**రొండి** :తుంటి, శ్రోణిఫలకం

**రొంప** :పడిసెం, జలుబు

**రొంపి** :బురద, పంకం
**రొక్కం** :ధనం, చేతివెల, వేశ్యాభృతి, సమూహం, నిర్బంధం
**రొచ్చు** :బురద, పంకం
**రొట్టియ** :పిండితో చేసే భక్ష్య విశేషం
**రొట్టె** :పిండితో చేసే భక్ష్యవిశేషం
**రొడ్డ** :ఎడమ, డాపల
**రొద్దు** :శ్వాసరోగం, విణ. అధికం
**రొద** :ధ్వని, కలకలం
**రొప్పు** :కూయు, అరచు, ఘుర్ఘురించు
**రొమ్ము** :ఉరస్సు
**రొమ్ముపడిసెం** :ఉరశ్శీతలం
**రొయ్య** :మత్స్యవిశేషం
**రొల్లు** :ప్రలాపించు
**రొష్టు** :భ్రష్టు

## రో

**రో** :తాకట్టు, వేశ్యకిచ్చేశుల్కం, ధనం
**రోకం** :పడవ, ఓడ, నావ
**రోకటిబండ** :శతపది, ఒక రకం పురుగు, పొన్నులేని రోకలి
**రోగం** :తెగులు, జబ్బు
**రోగఘ్నం** :మందు, వైద్యశాస్త్రం
**రోగనిరోధకశక్తి** :రోగాలను (తెగుళ్ళను) ఆపే బలం
**రోగరాజం** :క్షయవ్యాధి
**రోగితరువు** :అశోకవృక్షం
**రోచన** :అందగత్తె, కెందమ్మి
**రోచనం** :ఊడుగుచెట్టు, బూరుగుచెట్టు, శాల్మలీ వృక్షం, గోరోజనం
**రోచిస్సు** :కిరణం, కాంతి
**రోటువోవు** :ఈచబోవు
**రోజు** :దినం, పొద్దు
**రోజుడు** :ప్రలాపం
**రోత** :అసహ్యం
**రోదన** :ఏడుపు
**రోదసి** :ఆకాశం, భూమ్యాకాశాలు
**రోదస్సు** :భూమి, స్వర్గం
**రోధపతి** :నది
**రోమం** :వెంట్రుక
**రోమంథం** :నెమరు
**రోమహర్షం** :గగుర్పాటు
**రోమహర్షణం** :గగుర్పాటు
**రోమాంచం** :గగుర్పాటు
**రోయి** :తాకట్టు, చేబదులు, వేశ్యకు ఇచ్చే శుల్కం
**రోయు** :అసహ్యపడు, సంకోచించు, నిందించు, విడుచు, వెనుదీయు
**రోలు** :ఉలూఖలం
**రోషం** :కోపం, కినుక
**రోసం** :కోపం, కినుక
**రోహం** :మొలక, అంకురం
**రోహితం** :ఇంద్రధనుస్సు, రక్తం, ఎరుపు
**రోహిత్తు** :సూర్యుడు
**రౌతు** :సాది, గుర్రంసవారీ చేసేవాడు
**రౌద్రం** :క్రోధం, నవరసాలలో ఒకటి
**రౌను** :రేగుచెట్టు
**రౌప్యం** :వెండి, ఒకరకంనాణెం
**రౌలు** :మందు, కౌలు
**రౌహిషం** :కొండగొర్రె, కామంచి, తృణవిశేషం, మత్స్యవిశేషం

## ల

**లంక** :దీవి, లంజ, వేశ్య, రావణపట్టణం
**లంకణం** :జ్వరం మొ.వాటిచే చేసే ఉపవాసం
**లంకనం** :లంకణం జ్వరంతో ఉన్నపుడు చేసే ఉపవాసం
**లంకించు** :అపహరించు, లంకెవేయు, ధరించు, ఆసక్తి కలుగు
**లంకియ** :కూడిక, సంభోగం, బంధం, తగులం
**లంకె** :బంధం, తగులం, కూడిక, సంభోగం
**లంకెబిందెలు** :నిధి
**లంగ** :లంఘనం, దాటు
**లంగం** :కలయిక
**లంగరు** :నౌకాలాంగలం, నౌకలను నిలిపే ఇనుపసాధన విశేషం
**లంగిణి** :ఖలీనవిశేషం, ఒకవిధమయిన కళ్ళెం
**లంగోటి** : గోచి, కౌపీన విశేషం
**లంఘనం** :దాటటం, దూకటం, అతిక్రమించటం
**లంఘించు** :దాటు
**లంచగొండి** :లంచాల్ని తినటం మరిగినవాడు
**లంచంపంచు** :లంచం
**లంజ** :వ్యభిచారిణి, జారిణి, కులట
**లంద** :బొజ్జవాడు, లంబోదరుడు
**లంపట** :శ్రమ, ఆపద
**లంపటపడు** :శ్రమపడు, బాధపడు
**లంపు** :ఆహారం, మేత
**లంబ** :లక్ష్మి, పార్వతి
**లంబం** :నిలువుగీటు
**లంబకర్ణం** :గాడిద, మేక, ఏనుగు, వేలాడే చెవులు కలది
**లంబనం** :జాలరు, హారం
**లంబాడి** :సుగాలి
**లంబిక** :అంగడు, కొండనాలుక
**లంబు** :గొప్పతనం, స్థూలం, గొప్ప
**లంబోదరుడు** :వినాయకుడు
**లకుముకిపిట్ట** :టిట్టిభం, పక్షివిశేషం
**లకోరి** :బాణం, పారావతవిశేషం
**లకోరీ** :బాణం, పారావతవిశేషం
**లక్మనం** :గుర్తు, శాస్త్రం
**లక్కపిడత** :లక్కరంగు కల పిల్లలాడుకునే చిన్న చెక్కపాత్ర
**లక్కాకు** :చెవ్వాకు
**లక్కిమి** :లక్ష్మి
**లక్షణ** :ఆడ బెగ్గురుపక్షి
**లక్షణం** :గుర్తు, నైసర్గికస్వభావం, విశేష చిహ్నం
**లక్షించు** :గురిచేయు, చూచు
**లక్ష్మం** :గుర్తు
**లక్ష్మీవారం** :గురువారం
**లక్ష్యం** :గురి, ఉద్దేశం
**లగడ** :మాడన్నం
**లగనం** :ముహూర్తం, రాశి చక్రం
**లగాం** :కళ్ళెం
**లగాయతు** :మొదలుకొని
**లగువు** :గంతు
**లగ్గం** :ముహూర్తం
**లగ్గు** :మేలు, శ్రేష్ఠం, శ్రాద్ధం
**లగ్నం** :ముహూర్తం

**లఘిమ** :అష్టసిద్ధులలో ఒకటి, బరువు లేకపోవటం
**లఘుకోణం** :త్రిభుజంలో 90 లకు తక్కువగా ఉండే కోణం
**లఘుపరిశ్రమలు** :భారీపరిశ్రమలు కాని ఖండసారి చక్కెరపరిశ్రమల వంటివి
**లఘుశంక** :అల్పాచమానం, మూత్రవిసర్జన
**లటుడు** :మూర్ఖుడు, దొంగ
**లట్టం** :కపాలం, భిక్షాపాత్ర
**లట్టు** :పల్వాలం, పడియ
**లట్వం** :అశ్వం, గుర్రం, లడ్డు
**లడాయి** :యుద్ధం
**లడ్డు** :లడ్డుకం, తీపిభక్ష్య విశేషం
**లత** :తీగ, కొమ్మ, ముత్యాలహారం, పేట, స్త్రీ
**లతాంతం** :పువ్వు, పుష్పం, కుసుమం
**లతిక** :చిన్నతీగ, ముత్యాలహారం
**లత్తిచేప** :మత్స్యవిశేషం
**లత్తుక** :లాక్షారసం
**లద్ది** :గుర్రం మొ.వాటి మలం
**లపక** :ధనం
**లపనం** :ముఖం, మాట్లాడటం, నోరు
**లపితం** :మాట, వాక్కు మాట్లాడబడ్డది
**లప్ప** :రాశి, ముద్ద, పాత్ర విశేషం
**లప్పం** :రాశి, పోగు
**లబ్ధం** :పొందబడ్డది, గ్రహించబడ్డది, సంపాదించబడ్డ పదార్థం
**లబ్ధి** :లాభం, ఆదాయం, ప్రాప్తి, భాగహార లబ్ధం
**లభించు** :కలుగు, ప్రాప్తించు
**లభ్యం** :పొందతగ్గది, గ్రహించతగ్గది, తగ్గది
**లయ** :వేశ్య
లయం :కలయిక, నాశనం
**లయకారి** :మోసగాడు
**లయించు** :నాశమగు, నశించు, సక్తమగు
**లయ్య** :వేశ్య
**లలంతిక** :పొడవైన కంఠహారం, ఊసరవెల్లి
**లలన** :స్త్రీ, నాలుక
**లలాటం** :నుదురు, నొసలు
**లలాన** :శ్రేష్ఠార్థవాచకం
**లలామం** :నగ, అలంకారం, ఉత్తరపదమై నప్పుడు, శ్రేష్ఠతావాచకం, గుర్తు, జెండా, క్రమం, విలాసం
**లలామకం** :బాసికం
**లలి** :ప్రేమ, వికాసం, ఉత్సాహం, క్రమం, విలాసం
**లలిత** :దుర్గ, స్త్రీ
**లలితకళలు** :చిత్రకళలు, విలాసకళలు
**లలితం** :మనోహరం, ఉల్లాసమైనది, మృదువు
**లలితాంగి** :స్త్రీ
**లవం** :కోత, వరి మొ. వాటిని కోయటం
**లవంగం** :కరాపువ్వు, ఒక సుగంధద్రవ్యం
**లవణం** :ఉప్పు
**లవణాబ్ధి** :ఉప్పు, సముద్రం
**లవణి** :తాడు
**లవలేశం** :అత్యంతాల్పాంశం
**లసునం** :వెల్లుల్లి
**లసితం** :క్రీడాశీలమయినది, కన్పించినది
**లసుకు** :నశించేటట్లు చేయు

**లస్తకి** :ధనుస్సు
**లహరి** :అల,తరంగం

## లా

**లాంగడం** :విశాలం
**లాంగలం** :నాగలి
**లాంగలి** :కొబ్బరిచెట్టు, నీరు, బలరాముడు
**లాంచనం** :గుర్తు
**లాంగూలి** :కోతి
**లాక** :పక్షిఈక
**లాక్ష** :లక్క
**లాగ** :బొరియ, బొక్క
**లాగు** :విధం, ఇష్టం, మర్యాద, బలం, గౌరవం, ఆకర్షించు
**లాఘవం** :తేలిక, అమర్యాద, శీఘ్రత
**లాజాలు** :పేలాలు
లాడం :నాడెం
**లాడ** :నాడె
**లాడి** :కురుపు, బలి, పొలి
**లాండు** :భూమి
**లాతం** :బెత్తం, సన్యాసులు ధరించే దండం
**లాతాం** :బెత్తం, సన్యాసులు ధరించే దండం
**లాభం** :ప్రాప్తి, ఆదాయం
**లాయం** :అశ్వశాల
**లాయకు** :తగినది
**లాయఖు** :తగినది
**లాల** :జొల్లు, చొల్లు, స్యందిని
**లాలం** :నాడెం, లాడా
**లాలన** :ఓదార్పు, ఊరడింపు
**లాలనం** :ఓదార్పు, ఊరడింపు
**లాలస** :అత్యాశ
**లాలాజలం** :ష్ఠీవనం, ఉమ్మి
**లాలాటికం** :పాపటబొట్టు
**లాలి** :ఉయ్యాల, ఊయల
**లాలిత్యం** :మార్దనం, మనోజ్ఞత, సొగసు
**లాలు** :ఎఱ్ఱని, ఎరుపు
**లావణ్యం** :ముఖకాంతి విశేషం, ఉప్పదనం
**లావాదేవీలు** :ఇచ్చిపుచ్చుకోవటాలు
**లావిలం** :పక్షివిశేషం
**లావు** :బలం, విధం
**లాసం** :నాట్యం
**లాసకం** :నెమలి, మయూరం
**లాసిక** :నటి
**లాస్యం** :నాట్యం
**లాహిరి** :మత్తు, మైకం

## లి

**లింగపీఠం** :పానవట్టం
**లింపాకం** :దబ్బచెట్టు, దబ్బపండు
**లిక్కి** :కొడవలి
**లికుచం** :దహువు, గజనిమ్మపండు
**లిఖితం** :రాయబడ్డది, రాత
**లిపి** :అక్షరవిన్యాసం, రాత
**లిప్త** :క్షణం, మాత్ర, గడియలో 40వ భాగం
**లిప్తం** :పూయబడ్డది
**లిబ్బి** :నిధి

## లీ

**లీఢం** :రుచిచూచిన, నాకిన, తాకిన
**లీనం** :కలిసిపోయినది, ఐక్యమొందినది, దాగిఉన్నది
**లీల** :విలాసం, క్రీడ, వినోదం, సొగసు
**లీలాశుకం** :పెంపుడు చిలుక

## లు

**లుంగి** :స్త్రీలు లేదా పురుషులు ధరించే వస్త్రం

**లుంఠాకం** :కాకి, వాయసం

**లుకలుక** :తడబాటు

**లుక్కు** :అశ్వగతి విశేషం, లోటు, లోపం

**లుప్తం** :లోపించినది, ఉల్లంఘించబడ్డది, అగోచరమైనది

**లుబ్ధత్వం** :పిసినిగొట్టుతనం, లోభత్వం

**లుబ్ధుడు** :లోభి, పిసినిగొట్టు

**లులాయం** :మహిషం, దున్నపోతు

**లుల్లిగాడు** :అదముడు, నీచుడు

## లూ

**లూత** :సాలెపురుగు, చీమ

**లూవకం** :విభజనం, గాయం, విధం

**లూవం** :తో, కోయబడిన

**లూమవిషం** :తేలు

**లూలామాలం** :మోసం

## లె

**లెంక** :సేవకుడు, పరిచారకుడు, యోధుడు

**లెంప** :చెంప

**లెంపకాయ** :చెంపదెబ్బ

## లే

**లేఖ** :ఉత్తరం

**లేఖనం** :రాయటం

**లేఖని** :కలం, పేనా

**లేఖిని** :కలం

**లేఖ్యం** :రాయతగ్గది, జాబు, ఉత్తరం, చిత్తరువు

**లేగ** :దూడ

**లేచు** :వ్యాపించు, నిలబడు

**లేట** :చెట్టుకొమ్మ, శాఖ, వైరాగ్యం

**లేటి** :జింక

**లేడి** :జింక

**లేటు** :ఆలస్యం

**లేత** :పసి, తరుణం, మృదువు, చులకన

**లేపం** :పూయటం, అలకటం, తైలం, పూత, భోజనం, సున్నం మొదలయినవి, పుండుకు వేసే మందు, గచ్చు, మరక, పాపం, సున్నం

**లేపనం** :అలకటం, పూయటం, భోజనం

**లేపు** :పరుపు, దుప్పటి, చిత్రకంబళం, సెజ్జపూత, సమాలంబం

**లేప్యం** :పూత, పూయదగినది

**లేబగలు** :వేకుజాము, సంధ్యా సమయం, (సూర్యోదయం మొదలుకొని పది గడియల వరకు)

**లేబరం**:వర్థ్యం, దీనం, శూన్యం, కాళీ, దారిద్ర్యం

**లేబోక** :మందగమనం

**లేమ** :స్త్రీ, లేత

**లేమి** :అభావం, లేకపోవటం, దారిద్ర్యం, పేదరికం

**లేయం** :సింహరాశి మొ.

**లేయుండ** :లేతయెండ, సూర్యోదయ సమయంలోని ఎండ, బాలాతపం

**లేలిహాసం** :పాము, మాటిమాటికి నాకటం

**లేవడి** :అవమానపరచటం, లేవిడి, ఎగతాళి, వేళాకోళం, గేలి

**లేవిడి** :అవమానం, సిగ్గు, అమర్యాద

**లేశం** :కొంచెం, కొంచెపుదనం
**లేసు** :ఒకరకం అల్లిక, జల్తారు, జలతారు, సరిగ
**లేహ్యం** :నాకి తినే మందు, నాకి తినదగ్గ వ్యంజన విశేషం

### లొ

**లొంగు** :లోకువగు, వశపడు
**లొగ్గడి** :కలగుండు, క్షోభం, కలత
**లొచ్చు** :కొదవైనది, తక్కువైనది
**లొటారం** :సారం లేనిది, వట్టిది
**లొట్ట** :రంధ్రం, రుచికరమైన పదార్థాలు తినేటప్పుడు నాలుక అంగిట చేర్చి చేసే ధ్వని, గుంట, పల్లం, అణిగిన
**లొడ్డచెయ్యి** :ఎడమ చెయ్యి
**లొత్త** :రంధ్రం, కన్నం, ముషిరం, పల్లం
**లొద్ద** :పోగు, రాశి
**లొద్ది** :లోయ, పల్లప్రదేశం, రాళ్ళ వరసల మధ్య ఉన్న స్థలం, ఆముపొయ్యి కోసం వదిలే ఖాళీ, పెంకుకప్పు కలిసేమూల
**లొద్దుగచెట్టు** :గాలవవృక్షం, చిల్లివృక్షం

### లో

**లోకం** :జగం, జనం, స్వర్గాదిలోకం, సమూహం, చూపు
**లోకనం** :ఆలోకనం, చూపు
**లోకప్రవాదం** :వదంతి
**లోకభాంధవుడు** :సూర్యుడు
**లోకమాత** :లక్ష్మి, జగం, గంగ, పార్వతి
**లోకయాత్ర** :లోకవ్యవహారం, ప్రపంచ జీవన మార్గం, పదుగురు నడిచేరీతి బతుకు తెరువు
**లోకవాదం** :లోకప్రవాదం-కింవందతి, సర్వజన సామాన్య పద్ధతి
**లోకశ్రుతి** :జనశ్రుతి, కింవదంతి, ప్రపంచమంతా నిండిన కీర్తి
**లోకసంస్పృతి** :విధి, భవితవ్యం
**లోకసాక్షి** :బ్రహ్మ, అగ్ని, సూర్యుడు
**లోకాభిరామాయణం** :లోకమంతా వ్యాపించేవి, లౌకిక విషయాలు
**లోకాలోకం** :చక్రవాళం, భూమిని చుట్టుకొని ఉండే పర్వతం
**లోకుత్తుక** :సామెత, సామాన్యవచనం
**లోకులు** :జనులు
**లోకువ** :తక్కువ, అవమానం,హీనం మొ.అధీనం,వశం
**లోకేశుడు** :బ్రహ్మ, రాజు
**లోకోక్తి** :సామెత
**లోగ** :అంతరాళం, దేశకాల నడిమి భాగం
**లోగడ** :గతకాలం, పూర్వం, అంతరాళం
**లోగిలి** :ఇల్లు, గృహం, ఇంటి లోపలి భాగం, వాస్తు, ఇల్లు కట్టే స్థలం, మండువా చుట్టూ గదులుండి ఇంటి మధ్యనున్న నీరుపడే ఖాళీస్థలం ఇంటిమధ్య గది, ప్రాంగణం
**లోగు** :లోకువగు, చొచ్చు, వెనుదీయు, సంకోచించు
**లోగొను** :లోనికి తీసుకొను, లోపల నడచుకొను, సత్కరించు
**లోచనం** :నేత్రం, కన్ను
**లోటు** :న్యూనత, నష్టం తక్కువైనది, న్యూనత గలది
**లోపం** :మరుగుపాటు, తక్కువ, అధర్మం

**లోపల** :లోను, అంతరం, నిర్ధారణ షష్ఠి ప్రత్యయం

**లోపాయకారి** :లాలూచీ, రహస్య ఒప్పందం, మారు కౌలుదారు

**లోగడు** :అధీనమగు, లొంగు

**లోభం** :పిసినారితనం, అత్యాశ

**లోభి** :పిసినారి, పిసినివాడు

**లోయ** :కొండపగులు, పర్వతాలలో లోతుగా గల ప్రాంతం

**లోల** :నాలుక, లక్ష్మి, మిక్కిలి ఇచ్ఛ గలది, కదిలేది, యాభైఏండ్లు పైబడ్డ స్త్రీ

**లోలంబం** :లోలుపము

**లోలకం** :వేలాడే చెవి నగ

**లోలకులు** :చెవికి వేలాడే నగలు

**లోలత్వం** :శ్రమం, తన్మయత్వం

**లోలితం** :కదల్చబడినది

**లోహం** :ఎఱ్ఱనిది, రాగి, ఇనుము, ఉక్కు బంగారం, లోహసామాన్యం, నెత్తురు, ఆయుధం, గాలం, ఎఱ్ఱమేక, అగురు, ఎఱ్ఱని

**లోహజం** :కంచు, లోహకిట్టం

**లోహజిత్తు** :వజ్రం

**లోహితం** :రక్తచందనం, చెందిరం, నెత్తురు, ఎరుపు, ఎఱ్ఱనిది, కుంకుమపువ్వు

**లోహ్యం** :ఇనుముతో చేయబడినది, అయోమయం, లోహాన్ని ఆకర్షించేది అస్పష్టంగా మాట్లాడేది

## లౌ

**లౌకికం** :జనులవాడుక, లోకసంబంధమైన, వాడుకలోనిది, వైదికం, శాస్త్రీయం కానిది, పదిమందికీ తెలిసినది, లోకానికి మేలుచేసేది

**లౌల్యం** :ఉద్రేకపూరితమైన కోరిక

## వ

**వంక** :సారు, వంకర, వంపు, సాగు, కాలువ, వైపు, పక్షం, దిక్కు

**వంకరకొంకర** :మిక్కిలి వంకరగా ఉన్నది

**వంకరటింకర** :మిక్కిలి వంకరగా ఉన్నది

**వంకి** :బాకు

**వంకీ** :స్త్రీల ఆభరణం

**వంగడం** :వంశం, వంగనం, కులం

**వంగు** :ముందుకువాలు, సమ్రమగు

**వంచ** :ప్రదేశం, ఒకటి, ముఖ్యం

**వంచకం** :నక్క, ఊరముంగిస, మోసం చేసేది

**వంచకుడు** :మోసగాడు, చెడ్డవాడు

**వంచన** :మోసం

**వంచు** :వంగజేయు, వంగదీయు

**వంజ** :గొడ్రాలు, గొడ్డుటావు

**వంజరం** :మత్స్యవిశేషం, ఒక రకం చేప

**వంట** :పాకం, వండటం, వండినపదార్థం

**వంటకం** :పాకం, అన్నం, భాగం

**వంటచెరుకు** :పొయ్యిలో వాడే కట్టెలు, వంట ఇంధనం

**వంటయింటికుందేలు** :చేతికి చిక్కింది, తప్పించుకోలేనిది, స్వాధీనంలో ఉండేది

**వంటరి** :ఒకకులం, పాచకుడు, వంటవాడు

**వంటసాల** :వంటచేసేగది, వంటశాల, వంటిల్లు

**వండు** :పాకంచేయు, వంటచేయు

**వంతుడు** :బ్రహ్మచారి, సేవకుడు, పొట్టివాడు

**వంత** :సంతాపం, ఏడ్పు,మనోవ్యథ, ఏరు, గాయానికి వెనుక పాడే మరొకరి స్వరం, మద్దతు

**వంతు** :వాటి, వరుస, పోలిక, పోటీ

**వంతెన** :నీళ్ళు పోడానికి తూములు విడిచి మీద నడచిపోవటానికి అనువుగా కట్టిన కట్ట

**వంద** :నూరు, శతం, యాచకురాలు, వేరొకచెట్టుపై మొలిచే తీగ, బదనిక

**వందని** :పూజ, స్తోత్రం, ప్రార్థన, సంజీవిని, చనిపోయిన వారిని బతికించే ఓషధి

**వంది** :స్తోత్రపాఠకుడు, ఖైదీ

**వందు** :సంతాపించు, దు:ఖపడు, వాడు, వివర్ణమగు, చచ్చు

**వంద్యుడు** :గౌరవింపదగినవాడు, శ్లాఘ్యుడు, కొనియాడదగినవాడు

**వంధ్య** :గొడ్రాలు

**వంపు** :వంకర, వంగటం, పార్శ్వం, పక్క వంగినది క్రి.వంచు, వంగేటట్లుచేయు

**వంశం** :వెదురు, అన్వయం, వంగడం, అమ్ము, బాణం, పిల్లనగ్రోవి, వాద్యభేదం, సజాతి వస్తుసమూహం

**వంశోద్ధారకుడు** :వెదురు మొలక, వంశాన్ని ఉద్ధరించే వాడు, కొడుకు

**వకవకలు** :ముక్కచెక్కలు, బద్దలు, చెదరడాలు

**వకావకలు** :ముక్కచెక్కలు, బద్దలు

**వకాలతునామా** :లిఖితపూర్వకమైన ఒప్పందం

**వకావకలు సేయు** :బద్దలుచేయు

**వకుళం** :పొగడ

**వక్క** :పోకచెక్క, పూగఖండం

**వక్కనం** :వ్యాఖ్యానం, వివరణం,జాబు సంగ్రహం

**వక్కాకు** :తాంబూలం, విడెం

**వక్కాకుతిత్తి** :అడపం

**వక్కాణం** :వ్యాఖ్యానం

**వక్కు** :కొంగ, బకం,క్రి.లోబడు, అధీనుడగు, బక్కటిల్లు, కృశించు, అడుగంటు

**వక్త** :మాట్లాడేవాడు, వాగ్ధాటి గలవాడు, బోధకుడు, ఉపన్యాసకుడు

**వక్తవ్యం** :చెప్పదగినది, నిందింపదగినది మాట

**వక్తృత్వం** :మాట్లాడటం, ధారాళంగా ఉపన్యసించడం

**వక్త్రం** :నోరు, ముఖం, ఒకరకం బట్ట

**వక్రత** : వంకర, అంగారకాది గ్రహముల వక్రగతి, వెనుకకు నడవటం తప్పి పోవటం, వంకరబుద్ధి, కుటిల స్వభావం

**వక్రతమాలు** :మిక్కిలి వంకర అక్షరాలు ఐ ఔలు

**వక్రతుండం** :చిలుక, శుకం, వంకరముక్కు గలది

**వక్రభాషణం** :వంకరగా మాట్లాడటం

**వక్రరేఖ** :వంకరగీత, కాటుక మొ

**వక్రించు** :మరలు, మరలబడు, ప్రతిఘటించు, వెనుకకు నడచు

**వక్రీభవనం** :ఒకానొక అలంకారం, వంకరసౌధం, తిరుగుడు

**వక్రీభూతం** :వెనుకకు నడచేది, వంకరైనది

**వక్రుడు** :అంగారకుడు, శనైశ్చరుడు, వంకరైనవాడు, క్రూరమైనవాడు

**వక్రోక్తి** :ఒక అర్థాలంకారం

**వక్షం** :రొమ్ము, హృదయం
**వక్షోజం** :స్తనం, కుచం, చన్ను
**వక్షోరుహం** :స్తనం, వక్షోజం
**వగ** :సంతాపం, దు:ఖం, శోకం, ఆలోచన, విధం, గతివిలాపం, విచారం
**వగపు** :దు:ఖం, పగ, శోకం, కీడు, విధం
**వగర్చు** :నిట్టూర్పు
**వగలమారి** :విలాసవతి, ఒయ్యారి, వగలాడి
**వగాహం** :మునక, స్నానం
**వగైరా** :మొదలైనది
**వచనం** :మాట, చెప్పటం, చెప్పబడినది, వేదవాక్కు, సూత్రం, ఆజ్ఞ, సొంటి, వ్యాకరణంలో సంఖ్యా సూచకం, ఛందోబద్ధం కాని వాక్య సమూహం
**వచనకవిత** :చెప్పదగినకవిత్వం, పలుకదగినది, నింద్యమైనది, నిందింపదగిన కవిత
**వచనగీతం** : పాడదగిన పాట, చెప్పదగిన మాటల సమూహం
**వచనగేయం** :పాడదగిన గీతం
**వచనపద్యం** :కథన పద్యం
**వర్చస్సు** :వచనం, మాట
**వచ్చు** :దరిచేరు, ఏతెంచు, చేరు
**వచ్చుబడి** :ధనాగమం, రాబడి
**వచ్చురాములు** :రాక, రాకపోవటాలు
**వజ్జిరం** :వజ్రం, రవ
**వజ్రం** :రవ, కులిశం, ఒక గ్రహయోగం, పిడుగు
**వజ్రాయుధం** :ఇంద్రుని ఆయుధం
**వజ్రోత్సవం** :ఇంద్రుని సభలో జరిగే కార్యక్రమం, అమూల్యసంబరాలు, అరవై సంవత్సరాలకు జరిగే ఉత్సవం
**వటవటనగు** :తగ్గు, క్షీణించు
**వటారం** :చీల్చటం, పగలటం
**వటారి** :సమర్థుడు, సమర్థం
**వటారు** :నగరు
**వటువు** :బాలుడు, కుర్రవాడు, బ్రహ్మచారి
**వట్టం** :తక్కువతనం, న్యూనత
**వట్టిపోవు** :ఎండిపోవు, వాడిపోవు
**వట్టివేరు** :సువాసన గల ఒక వేరు
**వట్రం** :వక్కాకుతిత్తి, హ్రస్వం
**వట్రువ** :గుండ్రం
**వడ** :గారె, మినపపిండి గారె, తాపం, శ్రమ, సెగ, వేడి
**వడకు** :కంపించు
**వడగండ్లు** :మంచు ముక్కలవాన, వడగండ్లు
**వడగళ్ళు** :వానకురిసేటప్పుడు పడే మంచు రాళ్ళు
**వడగాడ్పు** :వేసవి కాలంలోని సుడిగాలి, చార వాయువు
**వడగాలి** :వడగాడ్పు
**వడగొట్టు** :హంస
**వడపప్పు** :నానబెట్టిన పెసరపప్పు
**వడబోయు** :నీళ్ళు మొ.గుడ్డతో తేర్చు
**వడముడి** :భీముడు
**వడారం** :బొత్తిగా
**వడి** :వేగం, శౌర్యం, కాలం, దారం పురి, పురిబిగువు
**వడిగొను** :మెలిపడు, వేగం గలుగు
**వడియం** :వంటకం, భోజనమప్పుడు నంజుకొనే వ్యంజన విశేషం

**వడియు** :కారు, ఇంకు, కృశించు

**వడుకు** :కదురు తిప్పి దూదిని నూలుగా తీయు

**వడుగు** :విధం

**వడువు** :విధం

**వడ్డి** :వృద్ధి, అప్పిచ్చినవానికి అప్పు పుచ్చుకున్నవాడు నెలకు నూటికింతని పెచ్చుగా ఇచ్చే ధనం

**వడ్డెర** :వృద్ధజీవిక, వడ్డించేవాడు, ఒకానొక కులం

**వడ్రంగం** :వడ్రంగిపని

**వడ్ల** :వడ్రంగిపని

**వడ్లు** :వరిగింజలు, శాలిధాన్యం

**వణకు** :వడకు క్రి. చలించు, కంపించు

**వణిక్పథం** :వాణిజ్యం, వర్తకం, అంగడి, దుకాణం, తులారాశి

**వణిజుడు** :వర్తకుడు

**వతంసం** :సిగబంతి, అవతంసం, శిరోభూషణం

**వతను** :వాడుక, పాలు మొ. రోజూ సరఫరా చేయటం

**వత్తి** :దీపం వెలగడానికి దూది, గుడ్డ మొ. వాటితో చేసినది

**వత్సం** :రొమ్ము, ఏడాది

**వత్సనాభి** :వసనాభి, విషభేదం

**వత్సరం** :సంవత్సరం, ఏడాది

**వత్సలుడు** :వాత్సల్యం గలవాడు

**వదంతి** :లోకప్రవాదం, పుకారు, గాలిమాట, జనశ్రుతి

**వదనం** :ముఖం, నోరు

**వదరీఫలం** :ఒకనొక పండు

**వదరు** :ఆనపకాయ క్రి. వాగు, అతిగా మాట్లాడు, మాటలు పేలు

**వదలు** :విడుపు, విసర్జనం ఊడు, ఊడిపోవు, విడుచు, పట్టువీడు, సడలు

**వదాలం** :నీటిసుడి

**వదిన** :అన్నభార్య, భార్యఅక్క, ఆడబిడ్డ, తనకంటే పెద్దదైన మేనత్త లేదా మేనమామ కూతురు

**వదులు** :బిగువు కాకుండా సడలి ఉండటం, బిగువు కానిది, సడలిఉన్నది

**వద్దు** :వలదు, వలయు ధాతువుకు వ్యతిరేక రూపం

**వధ** :చంపడం, సంహరించటం, బలి

**వధం** :చంపడం, సంహరించటం, బలి

**వధువు** :పెళ్ళికూతురు, స్త్రీ, భార్య, కోడలు

**వధూటి** :స్త్రీ, ఆడది, కన్య, కోడలు

**వధూనిక** :అన్నభార్య, వదినె

**వధ్రం** :తోలువారు, చర్మరజ్జువు, సీసం

**వనం** :అడవి, తోపు, నీళ్ళు, సెలయూట, ఇల్లు, గుంపు, పరదేశంలోని ఉనికి

**వనచరం** :అడవిజంతువు, వన్యమృగం, కోతి

**వనజం** :తామర, అడవి ఏనుగు, అడవిలో పుట్టినది, నీటిలో పుట్టినది

**వనట** :దు:ఖం, శోకం, వేదన, కష్టం

**వనధి** :సముద్రం, కడలి

**వనపాలుడు** :తోటమాలి

**వనమాల** :తోమాల, ఆకులూ పువ్వులూ చేర్చి కట్టిన దండ

**వనమాలి** :విష్ణువు, శ్రీకృష్ణుడు

**వనరు** :చింత,వీలు, అవకాశం, సౌకర్యం, చింతించు,దీనమైనమాటలు పలుకు, ఏడ్చు, ఒప్పు, ఉండు

**వని** :వానప్రస్థుడు, అడవి, అగ్ని, రాశి, యాచనం

**వనిత** :స్త్రీ, ఆడది, భార్య, ఇల్లాలు, గృహిణి, యాచింపబడినది, సేవింపబడినది

**వనౌకసం** :అడవిజంతువు, కోతి

**వన్నియ** :కాంతి, వర్ణం, రంగు, అందం, బంగారం, మేలిమి రంగు చీర, ప్రసిద్ధి రీతి, మొగలిపువ్వు, రికాబు, అలంకారం, వర్ణపుపూత

**వన్నె** :శ్వేతాది వర్ణం, తెలుపు, మొ. రంగు, మొట్టు

**వన్నెకెక్కు** :ప్రఖ్యాతిపొందు

**వన్నెమీరు** :ప్రకాశించు, ఒప్పు

**వన్నెలాడి** :అందగత్తె, విలాసవతి

**వన్నెలాడు** :అందగాడు

**వప** :బొడ్డు కింద ఉండే ఉల్లిపొర వంటి కొవ్వు, అస్థిసారం, రంధ్రం, కన్నం బెజ్జం, మెదడు, పుట్ట

**వపనం** :ముండనం, గొరగడం, విత్తడం

**వప్రం** :సీసం, కోట, కోటకొరడు, వరిమడి, ఒడ్డు, తీరం, కొండనెత్తం, చుట్టుకంచె

**వమనం** :బయటికి పంపడం, కక్కడం, నొప్పి

**వమ్ము** :చేటు, నాశం, వ్యర్థమైనది, చెడి పోయినది

**వమ్ముపరచు** :వ్యర్థంచేయు, చెడగొట్టు, సఫలం కాకుండా చేయు

**వమ్ముసేయు** :సఫలం కాకుండా చేయు, చెడగొట్టు

**వయనం** :నేత నేయడం

**వయసు** :వయస్సు, ఈడు, జీవితం, ఆయుస్సు, పడుచుదనం

**వయస్య** :స్నేహితురాలు, చెలికత్తె, కోలపాల చెట్టు

**వయాళి** :విహారం, స్వారీ

**వైనం** :వివరణం, క్రమం

**వైపు** :పక్క, తట్టు

**వయోజనవిద్య** :చదువురాని పెద్దవారికి చదువునేర్పడం

**వర** :బావి అంచులు కూలకుండా గోడలకు కట్టే రాతికట్టడాల వరుస, నూతి కట్టుకు వాడే మట్టితో చేసి కాల్చిన సాధనం

**వరం** :దేవతల వల్ల పొందే కోరిక, వరించడం, ఒకనిధి, కుంకుమపువ్వు, ప్రియమైనది, మేలైనది

**వరండ** :బాకు, కటారి, కత్తి, దీపపుకత్తి, గోరువంక

**వరకట్నం** :పెళ్ళిలో వరుడికి ఇచ్చే బహుమతులు లేదా డబ్బు మొత్తం, కట్నం, అరణం

**వరట** :పిడక, ఆడహంస, కందిరీగ

**వరదు** :నక్క, ముదినక్క, ఒకజాతి పెద్ద నక్క

**వరణం** :వరించటం, ఎన్నుకోవటం, ప్రార్థించటం, చుట్టుకోవడం, పరివేష్టించడం, కప్పటం,మూయటం, పూజించటం, కనుగుడ్డు తిప్పడం, ప్రహరి, ప్రాకారం వంతెన, చుట్టుగోడ, వరుణవృక్షం, చెట్టు,ఒంటె, వరద

**వరత** :ఏరు, పల్లం, వరద

**వరద** :వెల్లువ, ప్రవాహం, పెళ్ళికాని పడుచు, దుర్గాదేవి

**వరదక్షిణ** :కట్నం, పెళ్ళిలో వధువు తల్లి దండ్రులు వరునికిచ్చే ధనం-కానుకలు

**వరదగుడి** :వానగుడి, పరివేషం, చంద్రుని లేదా సూర్యుని చుట్టూ ఉండే వలయాకార కాంతి

**వరదపాలుచేయు** :నిష్ప్రయోజనం చేయు, వ్యర్థంచేయు

**వరదపోవు** :నిష్ప్రయోజనమగు, వ్యర్థమగు

**వరదలుగట్టు** :ప్రవహించు

**వరదవారు** :వరదలుగట్టు, ప్రవహించు

**వరదుడు** :కొడుకులకు నిండుభాగం ఇచ్చేవాడు, చాలా దయగలవాడు, వరాలు ఇచ్చేవాడు, కోరికలు తీర్చేవాడు

**వరలు** :ఒప్పు, ప్రకాశించు, వ్యాపించు

**వరవు** :దాసుడు, తొత్తు, దాసి

**వరహ** :వరాహముద్ర ఉన్న ఒక బంగారు నాణెం, నాలుగు రూపాయల విలువ

**వరాంగం** :తల, యోని, మగగురి, ఏనుగు, దాల్చిన చెక్క

**వరి** :ఒకరకం ధాన్యం, శాలిసస్యం, శిస్తు, పన్ను, పిల్లిపీచర, శతావరి

**వరించు** :కోరు, వాంఛించు, వరించు

**వరిష్టం** :మిరియం, రాగి, తీతువు, శ్రేష్ఠమైనది

**వరువుచేప** :ఎండుచేప, ఉప్పుచేప

**వరుడు** :పెళ్ళికొడుకు, మగడు, రేడు, స్వామి, శ్రేష్ఠుడు

**వరుణం** :విరజాజి, నీళ్ళు, దినంలోని పద్నాలుగో భాగం, ఒక పర్వతం, మేఘం

**వరుమానం** :ఆదాయం, రాబడి

**వరువు** :వరిగ, కొఱ్ఱ, అరువు, వరువు పట్టి

**వరుస** :శ్రేణి, పంక్తి, పరంపర, వంతు, క్రమం, సామ్యం,చుచ్చరికపు క్రమం, విధం, వరస

**వరూథం** :కవచం, ఇల్లు, సమూహం, కోకిల, సమయం, డాలు, రథంమీది పైకప్పు

**వరూథి** :కవచధారి, కవచం గలవాడు, కప్పుగలది, సంరక్షించేది, కాచేది, సేవచే పరివేష్టింపబడినవాడు, రథికుడు

**వర్గం** :తెగ, సముదాయం, గ్రంథభాగం, అధ్యాయం, త్యాగం, ఒక సంఖ్యను అదే సంఖ్యతో గుణించినపుడు వచ్చే లబ్ధం

**వర్జనం** :వదిలిపెట్టడం, విసర్జనం, విడుపు, హింస, చంపడం

**వర్ణనం** :స్తోత్రం, వర్ణనం, పొగడ్త, విపులీకరణ, గుణగణాల వర్ణన

**వర్ణమాలిక** :స్త్రీ, అక్షర సమామ్నాయం

**వర్ణం** :రంగు, వన్నె, కులం, అక్షరం, బంగారం, రూపం, చందనాదులపూత పొగడ్త, కీర్తి, గుణం, ఏనుగుమీద పరిచే చిత్రకంబళి

**వర్తమానం** :వృత్తాంతం, సంగతి, సమాచారం, జరుగుతున్నది, స్థితమైనది

**వర్తి** :మెలిగేవాడు, చమురువత్తి, ఊదువత్తి, మైనపువత్తి, అంజనం, కంటివాపు, అత్తరు, బిళ్ళ

**వర్తులం** :వెల్లుల్లి, బటానీ, గుండ్రనిది, వట్రువైనది

**వర్ధనం** :పెంపు, వృద్ధి, నరకడం, పెరిగేది

**వర్ధమానం** :దక్షిణాన తప్ప,అన్నివైపులా వాకిళ్ళున్న ఇల్లు, ఒక అభినయహస్తం, నగ, మూకుడు, ఆముదంచెట్టు, అభివృద్ధి అవుతున్నది, పెరుగుతున్నది

**వర్ధి** :పెరిగేది, వృద్ధి చెందేది

**వర్ధిల్లు** :వృద్ధిపొందు, పెరుగు, పిక్కటిల్లు, ప్రబలు

**వర్ధిష్ణువు** :వృద్ధిపొందేవాడు, అభివర్ధన శీలమైనది, వృద్ధిపొందేది

**వ(్రియ** :పగలు, బీట, చిన్నకుప్ప, గడ్డికుప్ప

**వ్రరు** :వెల్లువ, ప్రవాహం, అతిశయం, విస్తారమైనది

**వ్రరె** :బీట, పగులు

**వలచు** :అపేక్షించు, కోరు, కామించు, వాసనకొట్టు

**వలతి** :స్త్రీ, నేర్పరి, సమర్థుడు, సమర్థురాలు, అనుకూలం, చోటు, ఇల్లు

**వలదు** :హెచ్చు, అధికం

**వలను** :దిక్కు, వైపు, పక్క, పక్షం, ఎడ, విషయం,ఉపాయం, నేర్పు, ప్రదక్షిణం, యుక్తం, తగినది

**వలనుపరచు** :మర్చు, ధరించు

**వలపన్ను** :ఎత్తువేయు

**వలపల** :దక్షిణభాగం, కుడివైపు

**వలపలగిలక** :రేఫకు గుర్తు( ౯ )

**వలపు** :మోహం, కోరిక, మదం, పసి, గంధం, సువాసన, బతిమాలడం

**వలపులరేడు** :మన్మథుడు

**వలయం** :చుట్టు, గుండ్రని ఆకారం, కుండలాకారం, ఒడ్డాణం, కడియం, కంఠమాల, గండమాల అనే జబ్బు, ఆవరణం, కంచె

**వలయాకారం** :గుండ్రని ఆకారం, కుండలాకారం

**వలయితం** : చుట్టబడినది, మెలివేయ బడినది

**వలయు** :ఇష్టమగు, అవశ్యకమగు, యుక్తమగు, తప్పనిదగు, సంభవించు, తటస్థించు, కలుగు, చుట్టూ తిరుగు

**వలరాజు** :మన్మథుడు

**వలస** :ఉన్నచోటు విడిచి మరోచోటుకు నివాసం వెళ్ళడం

**వలసలుచేయు** :ఉన్నచోటు విడిచి మరో చోటుకు పోవు

**వలి** :చల్లదనం, శైత్యం, చలి, వణుకు, చలిగాలి, గాలి, ముడత, కడుపు కింది ముడత, వళి, శీతలమైన

**వలిగొను** :చలిపట్టు, వణుకు

**వలితం** :గుర్రం దౌడు, చుట్టు తిరిగినది, కదలిక పొందినది, వణికేది, చలించినది ముడతలుపడేట్లు చేయబడినది, తోసివేసినది

**వలిపం** :సన్నని తెల్లబట్ట, పరిశుద్ధమైనది, తెల్లనైనది

**వలిపిరిగొట్టు** :వానజల్లు కురియు

**వలిమల** :మంచుకొండ

**వలీకం** :ఇంటిచూరు

**వలుద** :స్థూలమైనది, పెద్దది, ఉరువైనది

**వలుదం** :పెద్దది

**వలువ** :సన్ననివస్త్రం, బట్ట

**వలువం** :సన్ననివస్త్రం, బట్ట

**వలె** :లాగ, మాదిరిగా

**వల్కలం** :చెట్టు మీది పట్ట, పట్టనార, లవంగ పట్ట, తునక, చేప మీది పొట్టు

**వల్మీకం** :పుట్ట, పుట్టకురుపు జబ్బు

**వల్ల** :పంచమీ విభక్తి ప్రత్యయం, వలన

**వల్లం** :వరహాలమూట, డబ్బుసంచి

**వల్లకాడు** :శ్మశానం

**వల్లకి** :వీణ,విపంచి

**వల్లభం** :మేలుజాతి గుర్రం, అనురాగం గలది, ప్రియమైనది

**వల్లభుడు** :ప్రియుడు, భర్త, స్వామి, అధికారి, ఇష్టుడైనవాడు, గొప్పవాడు

**వల్లరి** :చిగురించిన లేతకొమ్మ, పూలగుత్తి, తీగ,మెంతి, చిత్రమూలం

**వల్లవి** :గొల్ల స్త్రీ, గోపాంగన

**వల్లి** :సుబ్రహ్మణ్యేశ్వరుడి భార్య, తీగ, పుల్లబచ్చలి, ఓమం

**వల్లించు** :వల్లెవేయు, చదివించు, అభ్యసింప జేయు, పదేపదే వినిపించు

**వల్లెవేయు** : వల్లించు, కంఠస్థంచేయు, పశువులకు బంధనంవేయు

**వలావలి** :కుతూహలం, విజృంభణ, వ్యర్థభాషణ, చప్పుడు,ధ్వని

**వల్లి** :లత, తీగ, మంజరి, పూలగుత్తి, చిత్రమూలం

**వశ** :భార్య, కూతురు, ఆడపడుచు, స్త్రీ, గొడ్రాలు, ఆడేనుగు, గొడ్డుటావు, ఆవు, లోకువైనది

**వశం** :స్వాధీనం, లోకువ, కోరిక, ప్రభుత్వం, లోబడటం, లోకువైనది లోబడినది, స్వాధీనమైనది, విధేయమైనది

**వశీకరణం** :మందుమాకులతోకాని, మంత్ర ప్రయోగంతోకానీ లోబరుచుకోవడం, ఒక మంత్రయోగం, ఆకర్షించే సాధనం

**వశ్యం** :లవంగం, లోబడినది, మందు మాకులతో లొంగేది

**వషట్కారం** :'వషట్' అంటూ హవిస్సును హోమం చేయటం

**వస** :ఒక మందుదినుసు, బొడ్డుకింద ఉండే ఉల్లిపొరలాంటి కొవ్వు

**వసంతం** :చైత్ర వైశాఖమాసాల్లో ఉండే రుతువు,ఒకరాగం, పసుపు సున్నమూ కలిసిన ఎర్రనీళ్ళు, పిల్లిపెసర

**వసంతద్రుమం** :మామిడిచెట్టు

**వసంతుడు** :మన్మథుని స్నేహితుడు

**వసతి** :ఇల్లు, ఉనికి, శిబిరం, మార్గమధ్యంలో ఆగే బస, రాత్రి, బౌద్ధాలయం, జైనమతం, సౌఖ్యం, అనుకూలత

**వసది** :జైనాలయం, బౌద్ధాలయం

**వసనం** :నివసించడం, బసచేయడం, ఇల్లు, ఉనికి, బట్ట, వడ్డాణం

**వసపోవు** :శక్యమగు, చెల్లు

**వసారా** :పంచ, నడవ

**వసిగొను** :పూను, ఉత్సహించు

**వసివాళ్ళు** :మిక్కిలి వాడిపోవటాలు

**వసుంధర** :భూమి

**వసుదేవుడు** :కృష్ణుని తండ్రి

**వసుధ** :భూమి, ఒకవృత్తం, ఒక ఛందస్సు

**వసుధాధిపుడు** :రాజు, పుడమిరేడు

**వసుమతి** :భూమి

**వసువు** :బంగారం, రత్నం, ధనం, నీళ్ళు, ఎనిమిది అనే సంఖ్య, కిరణం, సూర్యుడు, ఆవు, శివుడు, ఆస్తి, మడుగు, కళ్ళెం, పలుపు, ఉరితాడు జీవుడు, కుబేరుడు, అష్టవసువులలో ఒకడు మధురమైనది, శుష్కమైనది

**వస్తాదు** :ఉపాధ్యాయుడు, యజమానుడు, జెట్టి

**వస్తుప్రదర్శనం** :పురాతన వస్తువులను ప్రజల దర్శనార్థం ఉంచడం

**వస్తువు** :పదార్థం, ఇతివృత్తం, కథాంశం, విషయం

**వస్త్రం** : బట్ట, దుస్తు, ఉడుపు

**వహం** :మోయడం, తీసుకొనిపోవడం, పోషించడం, ఎద్దుమూపురం, వాహనం, గుర్రం, గాలి, తోవ, ప్రవాహం

**వహతి** :ఎద్దు, గాలి, నది, మిత్రుడు, సలహా ఇచ్చేవాడు, మంత్రి

**వహనం** :ఓడ, వహించడం, మోయడం, పోషించడం

**వహి** :పుస్తకం, లెక్కల పుస్తకం, ప్రసిద్ధి, ఎండ్రకాయ, వహించేవాడు

**వహ్ని** :అగ్నిదేవుడు, జఠరాగ్ని, నల్లజీడి చెట్టు, చిత్రమూలం, అగ్ని, రేఫం

**వహ్నిగర్భం** :శమీవృక్షం, జమ్మిచెట్టు, ఎదురు

**వహ్నిశిఖం** :కుంకుమపువ్వు, కుసుమపువ్వు

## వా

**వాంఛ** :ఇచ్ఛ, కాంక్ష, కోరిక, మనోరథం

**వాంతి** :వమనం, కక్కటం, వెళ్ళగక్కటం

**వాక** :ఏరు, ప్రదేశం, పక్క, వంకరైనది

**వాకం** :వాటమైనది

**వాకబు** :విచారణ, దర్యాప్తు

**వాకిలి** :ఇంటిద్వారం, నడవ

**వాకు** :పలుకు, మాట, పంతం, సరస్వతి

**వాక్కు** :మాట, పంతం, సరస్వతి

**వాక్పతి** :బ్రహ్మ, బృహస్పతి, కవీశ్వరుడు, చతురంగా మాట్లాడేవాడు

**వాక్యం** :యోగ్యతా, ఆకాంక్ష, ఆసత్తి ఉన్న పదాల సముదాయం, పూర్తిభావాన్ని తెలిపే పదం లేదా పదాలకూర్పు

**వాక్రుచ్చు** :పేరుచెప్పు, చెప్పు

**వాగియు** :గుర్రం కళ్ళానికి తగిలించే పగ్గం

**వాగు** :సెలయేరు, నది, సైన్యం, పక్షం, వైపు క్రి.వదరు, ఇష్టానుసారం మాట్లాడు

**వాగె** :మొగలిరేకుల పలుకు, గుర్రపు నోటికళ్ళెం, తగిలించేపగ్గం

**వాగ్దేవి** :సరస్వతీదేవి

**వాగ్మి** :చిలుక, బృహస్పతి, యుక్తియుక్తంగా మాటలాడేవాడు

**వాగ్వాదం** :చర్చ, బహిరంగచర్చ

**వాగ్వివాదం** :చర్చ, బహిరంగచర్చ

**వాఙ్మయం** :భాషాసాహిత్యాల సముదాయం, సారస్వతం, వేదపురాణ కావ్యాది సాహిత్యరూపం, భాషాస్వరూపమైనది, భాషాసంపన్నమైనది

**వాఙ్మూలం** :చనిపోయే వ్యక్తి చెప్పగా నమోదు చేసుకొనే సాక్ష్యం

**వాచంయముడు** :మౌనం వహించినవాడు, ముని, మితభాషి

**వాచకం** :వాచ్యార్థాన్ని తెలిపే శబ్దం, పాఠ్యపుస్తకం, లేఖ మొ. వాటిలో రాసిన సమాచారం

**వాచస్పతి** :బృహస్పతి, బ్రహ్మ, పుష్యమీ నక్షత్రం

**వాచాలత్వం** :పేలడం, వాగడం

**వాచాలుడు** :వదరుబోతు, డంబాలు పలికేవాడు

**వాచికం** :చెప్పి పంపిన సమాచారం, వార్త, మాటలతో వ్యక్తం చేసినది

**వాచు** :వాయించు, ఉబ్బు

**వాచ్యం** :అభిధవల్ల తెలిసేఅర్థం, చెప్పదగినది, నింద్యం

**వాజం** :నెయ్యి, నీళ్ళు, హవిస్సు, యజ్ఞం, బాణం, రెక్క, వేగం, ధ్వని, యుద్ధం, మద్దెల వంటి వాద్యం

**వాజజం** :అన్నం, నీరు, యజ్ఞం ముగించే మంత్రం, యజ్ఞం, బలం, ధనం, వేగం, నెల, మాసం, ఘృతం, హవ్యం, పితృదేవతలకిచ్చే అన్నం

**వాజమ్మ** :చేతకానివాడు, దద్దమ్మ

**వాజి** :గుర్రం, పక్షి, బాణం

**వాటం** :కూరగాయలతోట, వాడ, వీధి, కంచె, చుట్టూ కంచె వేసిన చోటు, ఇండ్లవరస భాగం, అనుకూలమైనది, జారువుగా ఉండేది, ఏటవాలుగా ఉండేది, యుక్తమైనది, పొందికైనది, ఒరఅయినది

**వాటాదారు** :భాగస్థుడు

**వాటిక** :తోట, రచ్చమాను, పెళ్ళిలో నవధాన్యాలు మొలిపించే పాత్ర

**వాటించు** :ఆచరించు, చేయు

**వాడ** :వీధి, ఇండ్లవరస, ఏడ, వరస, తావి, వాసన

**వాడకం** :వినియోగం, ఉపయోగించడం, వెచ్చం, వ్యయం

**వాడవదినె** :జారిణి, వేశ్య, కులట

**వాడి** :పదును, శౌర్యం, తీక్ష్ణత, చురుకైనది, పదునైనది, కరుకైనది

**వాడిమి** :పదును, శౌర్యం, తీవ్రత

**వాడు** :ప్రథమ, పురుష మహదేక వచన రూపం

**వాడుక** :ఉపయోగం, వ్యవహారం, అభ్యాసం, పోడి, రివాజు

**వాణి** :వాక్కు, పలుకు, సరస్వతి, ఆదిశక్తులలో ఒక శక్తి

**వాణిజ్యం** :వ్యాపారం, వర్తకం

**వాతం** :గాలి, ఒక జబ్బు

**వాతకి** :వాతరోగం ఉన్నవ్యక్తి

**వాతధూడ** :పెనుగాలి, తీవ్రమైన వాతరోగం, ఒకవిధమైన స్ఫోటకం, మనోజ్ఞురాలైన స్త్రీ

**వాతరాయణుడు** :ఉన్మత్తుడు, పిచ్చివాడు, సోమరి

**వాతరోగం** :వాతాధాత్వాధిక్యం వల్ల కలిగే రోగం, వాతం

**వాతాయనం** :గవాక్షం, కిటికి, తలవాకిటి వసారా

**వాతావరణం** :గ్రహాలను ఆవరించి ఉండే వాయుమండలం,వాన, ఎండ, మొ.వాటి స్థితి, శీతోష్ణస్థితి, నాటకంలోని ఉద్వేగ పరిస్థితుల స్వరూపం

**వాత్సల్యం** :స్నేహం, మాలిమి, తమ సంతానంపై ఉండే ప్రేమ

**వాదం** :వాదు, వాగ్వివాదం, తగవు, రసవాదం, సిద్ధాంతం, ధ్వని, ప్రత్యుత్తరం

**వాదర** :కత్తిపదును

**వాది** :న్యాయంకోసం, ఒకరి తరుపున మాట్లాడేవాడు, న్యాయంకోసం అర్థించే వాడు, కక్షిదారు, వాదించేవాడు

**వాదు** :కలహం, యుద్ధం, వాదం, పాదం, ధ్వని, నింద

**వాదులాట** :జగడమాడటం, వాదించడం

**వాద్యం** :చప్పుడు, సంగీతపరికరం, వాద్దెం

**వానం** :కుట్టుపని, సొరంగం, చాప, నడక, గతి, వాసన, ఎండినకాయ, అడవుల గుంపు, అడవికి సంబంధించినది, ఎండినది

**వానకారు** :వర్షాకాలం

**వానకోయిల** :చాతకపక్షి, ఒకపాము

**వానపాము** :ఏలికపాము

**వానరం** :కోతి

**వాపసు** :విత్తులు చల్లించటం, క్షౌరం, గొరగటం, గొరిగించటం,తిరిగి ఇవ్వటం

**వాపు** :ఉబ్బు, ఆశ, తీవ్రమైన వాంఛ

**వాపోవు** :బాధ ఆవేదనను వ్యక్తంచేయు, ఏడ్చు, అరుచు, బాధపడు, చింతించు

**వామం** :ధనం, ఆవు, పొదుగు, ఎడమ, చక్కనిది, వంకున్నది, పొట్టిదయినది, ప్రతికూలం

**వామనం** :పొట్టిది, లేతది, ఒకపురాణం, చిన్నఏనుగు, దక్షిణదిక్కున గల ఏనుగు

**వామనత్వం** :పొట్టితనం

**వామహస్తం** :ఎడమచెయ్యి

**వాము** :చుట్టరికం, వావి, ఓమం,గడ్డి–చొప్ప మొ.వాటి కుప్ప

**వాముచేయు** :కుప్పవేయు

**వాయం** :వమ్మైన, వ్యర్థం

**వాయసం** :కాకి, సరళమనే ధూపద్రవ్యం, అగలుమాను

**వాయి** :నోరు, కత్తిపదును, ముఖం

**వాయిదం** :వాద్యం

**వాయిదా** :గడువు, కిస్తు, న్యాయస్థానం నిర్ణయించిన గడువు మొ.విరామకాలం

**వాయుపదార్థం** :కరిగిపోయేది

**వాయువు** :గాలి, పంచభూతాలలో ఒకటి, దిక్పాలకులలో ఒకవేల్పు, దేహంలోని మూడు ధాతువులలో ఒకటి

**వారం** :రోజు, దినం,ఏడురోజులు

**వారడి** :తేడా, నష్టం

**వారణం** :అడ్డగింత, ఏనుగు, డేగ, కవచం

**వారవనిత** :వేశ్య

**వారసత్వం** :వంశపారంపర్యంగా వచ్చిన ఆస్తికి హక్కుదారు

**వారాంగన** : వేశ్య వెలయాలు, వారస్త్రీ

**వారాణి** :అగస్త్యుడు, భృగుమహర్షి, వరుణుని భార్య, పశ్చిమదిక్కు మద్యం, గరిక

**వారి** :ద్రవం, సరస్వతి, నీటికుండ, ఏనుగును కట్టేచోటు, ఖైదీ, కురువేరు, నీళ్ళు, మాట, వాక్కు

**వారికర్పూరం** :మత్స్యవిశేషం, ఒకజాతి చేప

**వారిజం** :పారిజాతం, బూరుగుచెట్టు, పద్మం, ఉప్పు, శంఖం, నత్తగుల్ల, గవ్వ

**వారిదం** :మబ్బు, తుంగము

**వారుణి** :సారా, అగస్త్యుడు, భృగుమహర్షి, పడమటి దిక్కు, శతభిష నక్షత్రం ఒక రకం గరిక

**వారువం** :గుర్రం

**వార్డు** :కొన్ని వీధులు కలిసిన విభాగం, ఆసుపత్రిలో ఒక విభాగం

**వార్డెను** :వసతి గృహాధికారి

**వార్త** :సమాచారం, వృత్తాంతం, నడవడి, జీవనోపాయవృత్తి, మాట, సంభాషణ కబురు, వర్తమానం, చతుర్విధ విద్యలు, లోకోక్తి, ప్రసిద్ధి

**వార్తాపత్రిక** :చుట్టూ జరిగే వివిధ విషయాలను ప్రజలకు తెలిపే పత్రిక, సమాచారం అందించే పత్రిక

**వార్తావహుడు** :కావడి మోసేవాడు, దూత

**వార్ధకం** :ముదిమి, ముసలితనం, ముసలి వారి గుంపు

**వార్ధక్యం** :ముదిమి, ముసలితనం, ముసలి వారి గుంపు

**వార్షికం** :సంవత్సర కాలపరిమితి, సంవత్సరానికి సరిపడేది, వానాకాలంలో పుట్టినది

**వార్షికవ్యయం** :ప్రతిసంవత్సరం అయ్యే ఖర్చు

**వాలం** :తోక, క్రూర జంతువు

**వాలాయనం** :కొబ్బరిచెట్టు నీళ్ళు, పసుపు, మల్లెతీగ, త్రుటికాలం

**వాలిక** :అంగిలిగుంట, పొడవైనది, వాడి అయినది

**వాలిడి** :తోకలేనికోతి, తోకలేనిది

**వాలు** :కత్తి, వాడిదనం, ఏటవాలుచోటు, ప్రవాహం,పర్యాయం, తూరి, పొడుగు, దీర్ఘత, క్రూరమైనది, మనోజ్ఞమైనది, మృదువైనది

**వాలుగంటి** :పొడవైన కళ్ళున్న స్త్రీ, విశాలాక్షి, స్త్రీ

**వాలుచూపు** :ఓరచూపు

**వాల్లభ్యం** :దొరతనం, ఆధిపత్యం

**వాల్వు** :కవాటం

**వావదూకుడు** :యుక్తియుక్తంగా ఏకధాటిగా మాట్లాడేవాడు, బహుభాషి, వదరుబోతు

**వావి** :బంధుత్వం, సంబంధం

**వావిరి** :క్రమం, గొప్పది, ధూర్తుడు, ఎక్కువైనది, వెంబడించినది, మేలైనది

**వావిలి** :శేఫాలిక

**వాసం** :ఇంటికప్పుకు ఆధారంగా గోడలమీద ఉంచే అడ్డకమ్మీ, వెదురు, పొడవాటి కర్ర, బట్ట, కాపురం, ఇల్లు, అడ్డసరం, పరిమళం, సువాసన

**వాసంతం** :లొట్టి పిట్ట, ఏనుగుగున్న, కోకిల, తుమ్మెద వసంతరుతువుకు సంబంధించినది

**వాసంతి** :మాధవి, అడవి మొల్ల, పిప్పలి, కలిగొట్టు చెట్టు వసంతోత్సవం

**వాసకసజ్జిక** :ఒక శృంగార నాయిక, తాను అలంకరించుకొని పడకగదిని అలంకరించి ప్రియుని రాకకోసం ఎదురుచూసే నాయిక, వాసవ సజ్జిక

**వాసగృహం** :పడకటిల్లు, నివాసయోగ్యమైన ఇల్లు

**వాసన** :పరిమళం, స్మృతికి హేతువైన సంస్కారం, ప్రత్యాశ, జ్ఞానం, అనుభవించే దాని స్మృతి

**వాసనకెక్కు** :కీర్తివహించు, పరిమళించు, వాసనకలుగు
**వాసనకొట్టు** :కంపుగొట్టు, వాసనవచ్చు
**వాసరం** :పగలు, పొద్దు, దినం,వారంలో దినం
**వాసి** :ప్రసిద్ధి, తారతమ్యం, ఆధిక్యం, లాభం, భేదం, పరిమితి, బాడిస వడ్రంగి పనిముట్టు, నివసించే వ్యక్తి మేలైనది, ఆరోగ్యంగలది, బాగయినది
**వాసికెక్కు** :ప్రసిద్ధిపొందు, పేరుకువచ్చు
**వాసిమీరు** :ప్రసిద్ధికెక్కు
**వాసుకం** :వైకుంఠం
**వాసుకి** :ఒక సర్పరాజు
**వాస్తవం** :సత్యం, యదార్థం, నిజం
**వాస్తువు** :ఇల్లు కట్టడానికి తగిననేల, నిర్మాణాలకు పాటించే శాస్త్ర విధి నియమావళి
**వాస్తుశాస్త్రం** :గృహాదినిర్మాణాలకు సంబంధించిన శాస్త్రం
**వాహం** :గుర్రం,ఎద్దు, గాలి, ఒక ధాన్య ప్రమాణం
**వాహనం** :రవాణాకు వినియోగపడే సాధనం
**వాహిని** :ఏరు, నది, సేన
**వాహ్యాళి** :విహారం, షికారు, స్వారీ

## వి

**వింగడం** :విస్తృతమైనది, విరివైనది, చక్కనిది, తారుమారైనది, విభక్తమైనది, వేరైనది
**వింగడించు** :వేరుపరచు, విభజించు, దుముకు
**వింజం** :వింధ్యపర్వతం
**వింజామర** : తెల్లని చామరం, సురటి, చమరీ మృగపు వెంట్రుకలతో చేసిన వీవన
**వింటినారి** :అల్లెత్రాడు
**వింత** :ఆశ్చర్యం, అద్భుత విషయం
**విందు** :బంధుమిత్రులకు పెట్టే భోజనం, ఆతిథ్యం, చుట్టం, అతిథి, సంతోషమైనది, ప్రియమైనది
**వింశతి** :ఇరవై
**వికటం** :బొబ్బ, విస్ఫోటం, చాలా వంకరైనది, విరివి అయినది, చక్కనిది, హెచ్చు తగ్గినది, తారుమారు
**వికటాట్టహాసం** :వికటంగా నవ్వడం, వికటంగా మాట్లాడేవాడు (హాస్యకారుడు)
**వికర్షణం** :ఆకర్షణకానిది, దూరానికి తోయడం, పక్కకు ఈడ్వడం, బాణం, అమ్ము
**వికలం** :లోపమున్నది, అసంపూర్ణమైనది, చెదిరినది, వైకల్యం పొందినది, కలతపొందినది, నిరుపయోగమైనది, తప్పినది, క్షీణించినది
**వికలాంగుడు** :అవిటివాడు, అంగహీనుడు, అవయవలోపం ఉన్నవ్యక్తి
**వికల్పం** :సంశయం, విచికిత్స, ఊహ, భావన, కల్పనం, భ్రాంతి, విధం, తారతమ్యం, ఒక అర్థాలంకారం, కలగడం–కలగకుండటం
**వికసనం** :కాంతి, వన్నె, వికాసం, విచ్చుకోవడం
**వికారం** :ఆకారంలో మార్పు, స్వభావంలో మార్పు, పొరపాటు, రోగం, వ్యాధి, తెగులు, గాయం

**వికావిక** :నవ్వడంలో అయ్యే ధ్వనికి అనుకరణ, చెల్లాచెదరైనది
**వికిరణం** :చెదరగొట్టడం, వెదజల్లడం, హింసించడం, చీల్చడం, ఎత్తివేయడం, జ్ఞానం
**వికృతం** :మార్పు, హీనస్థితికి మారడం, రోగం, ఇష్టం లేకపోవడం, మార్పు చెందినది, తెగులున్నది, రోత అయినది, విరూపమయినది, అసంపూర్ణమయినది, అసహ్యమైనది, పాడుచేయబడినది, చెరప బడినది
**వికృతి** :మార్పు, పరిణామం, స్వభావ విరుద్ధస్థితి, ఒక ఛందస్సు, ప్రభవాది సంవత్సరాలలో ఇరువైనాలుగోది, రోగం, మానసికోద్రేకం, కోపం-రాగం మొ. భావం, చిత్తవృత్తి, బలాత్కారంగా పట్టుకోడం, పులిసికల్లు, దయ్యం
**విక్కు** :గర్వం, విరగడంలో అయ్యేధ్వనికి అనుకరణ, వదులగు, చెలరేగు, విజృంభించు, గర్వించు, నిందించు
**విక్కుజం** :పక్షి
**విక్రమం** :అడుగు, అడుగువేయడం, గెలవడం, అధికబలం, శౌర్యం, పరాక్రమం
**విక్రయం** :అమ్మకం, అమ్మడం
**విక్రేత** :అమ్మేవాడు
**విక్షావం** :దగ్గు, తుమ్ము, చప్పుడు
**విక్షేపణం** :తోసేయడం, (బాణం) ప్రయోగించడం, ఎగరేయడం, విసిరేయడం వదిలించడం, కలవర పడటం, చెదిరిపోవడం
**విక్షోభం** :వ్యాకులం, చిత్తక్షోభ, బాధ, చలించడం
**విఖ్యాతం** :చాలా ప్రసిద్ధిచెందినది
**విఖ్యాతి** :ప్రసిద్ధి, కీర్తి
**విగతం** :చనిపోయినది, నష్టమైనది, విడిచి పోయినది, శూన్యమైనది, బొత్తిగా పోయినది, వెలుగు లేనిది
**విగ్రహం** :మేను, శరీరం, ఆకారం,రూపు, విరివి, విస్తారం, దేవతాప్రతిమ, భాగం, విశేషజ్ఞానం, ప్రణయకలహం, యుద్ధం-సంధి మొ.రాజనీతి గుణాలలో ఒకటి, సమాసార్థాన్ని తెలిపే వాక్యం, దయలేక పోవడం
**విఘటనం** :విడగొట్టడం, నశింపచేయడం
**విఘటిక** :విగడియ, గడియలో అరవయ్యో వంతు
**విఘాతం** : అడ్డంకి, పెద్దదెబ్బ, చెరుపు, నాశం, చంపడం, హింసించడం
**విఘ్నం** :అంతరాయం, కష్టం, చెరుపు
**విచక్షణత** :సూక్ష్మదృష్టి, వివేకం, నేర్పరితనం, సమర్థత, బుద్ధికల్గి ఉండటం
**విచక్షణాధికారాలు** :సూక్ష్మదృష్టి, సమర్థత, వివేకం, నేర్పరితనం, బుద్ధికల్గిఉండటం
**విచక్షించు** :ఆలోచించు, వెదకు
**విచలనం** :మిక్కిలి కదలటం, చలించటం, తొలగటం, తప్పటం, చాంచల్యం, స్థైర్యంలేమి, గర్వం, దురహంకారం
**విచారణం** :విచారం, పరిశోధనం, పరిశీలనం, ఆలోకన, సంశయం, ఎటూ తోచకపోవటం
**విచారం** :పరీక్ష, పరిశోధనం, విచారించటం, ఆలోచన, వివేకం, యుక్తాయుక్త పరిజ్ఞానం, నిశ్చయం, నిర్ణయం, ఎన్నిక, సందేహం, దూరదృష్టి, తోచనిస్థితి

**విచారించు** :సమాలోచన జరుపు, మంతనా లాడు

**విచికిత్స** :సంశయం, నిశ్చయంలేకపోవడం, తప్పు

**విచిత్రం** :ఆశ్చర్యం, వింత, చిత్రవర్ణం, వింతైనది, సుందరమైనది, పలువిధా లైనది

**విచ్చలవిడి** :స్వాతంత్ర్యం, స్వేచ్ఛాప్రవృత్తి, స్వేచ్ఛ, ఇష్టంవచ్చినట్లుగా, యధేచ్ఛ, నిరాటంకం

**విచ్చు** :వికసించు, విడుచు, చీలు, విరియు, నశించు, బద్దలగు, వికలమగు, తెరచి ఉండు, విప్పు

**విచ్చుకత** :పొడుపుకథ

**విచ్చుకత్తి** :ఒరదూసిన కత్తి

**విచ్ఛిత్తి** :విభజించడం, వేరుచేయడం, ఎడబాటు, నరకడం, బద్దలవడం, భగ్నం కావడం, నాశనంకావడం, పద్యపాదం నిలిపేచోటు, విరటి ఇల్లు మొ.వాటి హద్దు, మైపూతలుపూయడం, శృంగార చేష్టలలో ఒకటి

**విచ్ఛిన్నం** : నరకబడినది, చీల్చబడినది, నిషేధింపబడినది, విడివడినది, భగ్నమైనది, పూయబడినది, వంకరైనది, తెగిపోయినది

**విచ్ఛేదం** :ముక్కలుగా నరకడం, విభజించడం, పగలగొట్టడం,విరోధం, విఘాతం, ఆగిపోవడం, తొలగించడం, గ్రంథభాగ విశేషం, అవకాశం, తెరపి

**విచ్ఛేదనం** :విచ్ఛేదం

**విజాతి** :భిన్నజాతి, అన్యజాతి, వేరేరకం, వేరేవిధం

**విజాతిపదాలు** :భిన్నజాతిపదాలు, వేరుజాతి పదాలు, మారు రకం, వేరు విధం

**విజాతీయం** :భిన్నజాతులకు చెందినది, సంకరజాతికి చెందినది

**విజృంభణం** :చెలరేగడం, వికసించడం, ప్రదర్శించడం, వ్యాపించడం, కనబరచడం, ఆవులించడం, వినోదం

**విజేత** :గెలిచినవాడు, విజయం సాధించిన వాడు

**విజ్ఞప్తి** :విన్నపం, మనవి, ప్రకటన, ప్రచురణం

**విజ్ఞాతుడు** :ప్రసిద్ధికెక్కినవాడు

**విజ్ఞానం** :జ్ఞానం, తెలివి, ప్రజ్ఞ, శాస్త్రాలలో విజ్ఞానం, నైపుణ్యం, సూక్ష్మభేదాలను తెలుసుకునే బుద్ధి, చతుర్విధ విద్యలలో విశేషజ్ఞానం, ఉద్యోగం, పని, వ్యాపారం

**విజ్ఞాపనం** :మనవి, విన్నపం, తెలియ జేయటం, బోధించడం

**విజ్ఞుడు** :విద్వాంసుడు, పండితుడు, నేర్పరి, సమర్థుడు, బాగా తెలిసినవాడు

**విటం** :ఎలుక, చంద్రచెట్టు, నారింజచెట్టు, చిగురుకొమ్మ, రాతి ఉప్పు

**విటపం** :కొమ్మ, శాఖ, చిగురించి కొమ్మ, చిగురు, బోదెలేని చెట్టు, తోపు, వ్యాప్తి

**విటపి** :చెట్టు, మర్రిచెట్టు

**విటలవణం** :ఖనిజలవణం, రాతిఉప్పు

**విడంబనం** :అనుకరించడం, మోసపుచ్చడం

**విడనాడు** :విడుచు, వదులుకొను, వదిలివేయు, పోగొట్టు

**విడి** :వేర్పాటు, ఎర్రనిరంగు, వెలుతురు, క్రోధం, ప్రతాపం, విడవడం, పత్తికాయలోజడ, ఒంటరిది, విడవదగినది, పనివదిలినది, ఒంటరైనది, ఒంటరిగా, వేరుగా

**విడిగోలు** :మార్పు,పనిలేని

**విడిది** :పెళ్ళివారికి సౌకర్యాలతో తాత్కాలికంగా ఏర్పరచిన నివాసస్థానం

**విడిపడు** :వేరగు, తొలగు, వదులగు,వీడు

**విడియం** :తాంబూలం, ధనంసంచి

**విడుపు** :విడవడం, దానం, దిగుమతి, విడుదల, విసర్జనం

**విడ్డూరం** :మొండితనం, మూర్ఖం, ఉపద్రవం

**వితండం** :ఏనుగు, తలుపుగడియ

**వితంతువు** :విధవ, భర్తచనిపోయిన స్త్రీ

**వితంసం** :మృగాలను, పక్షులనూ పట్టే ఉరి తాడు, పట్టుగూడు

**వితతి** :విరివి, గుంపు, సమూహం, వ్యాప్తి, పంక్తి

**వితరణ** :దాత

**వితరణం** :దానం

**వితర్కం** :ఊహ, సంశయం, తలంపు, సమీక్షణం, పర్యాలోచనం, ఒక అర్థాలంకారం

**వితర్ది** :అరుగు, వేదిక

**వితలం** :సప్తపాతాళ లోకాలలో రెండవది

**వితానం** :యజ్ఞం, విరివి, అవసరం, వెన్నెల, సమూహం, శూన్యం, దుష్టం, మేలుకట్టు, పనికిమాలినది, తెలివి లేనిది

**వితావిత** :చాలావ్యర్థమైనది

**వితీర్ణం** :దాటినది,ఇచ్చినది, దిగినది, తీసుకొని పోయినది, లోబరుచుకొన్నది

**విత్తం** :సొమ్ము, ధనం, పొందబడినది, తెలుపబడినది, ప్రసిద్ధిపొందినది, విచారింప బడినది

**విత్తనం** :బీజం, గింజ, విత్తు

**విత్తు** :విత్తనం, బీజం, గింజ, క్రి.చల్లు, వెదజల్లు, బీజావాపంచేయు, నాటు

**విదగ్ధ** :చమత్కారిణి, చాతుర్యమూ చురుకుదనమూ ఉన్న స్త్రీ

**విదగ్ధం** :ఎక్కువగా కాల్చబడినది, వండబడినది, ధ్వంసంచేయబడినది, వాడిఅయినది, చురుకైనది, నేర్పున్నది, జిత్తులున్నవాడు, పండితుడు

**విదగ్ధుడు** :నేర్పరి, సాహసి, జిత్తులున్నవాడు, పండితుడు

**విదారణం** :చీల్చడం,బాధించడం, చంపడం, యుద్ధం

**విదాహం** :కాలడం, జ్వాల, దప్పిక, తాపం

**విదితం** :ముందే తెలిసిన సమాచారం తెలియబడినది, అంగీకరించిన కోరబడినది, యుక్తమైనది

**విదిశ** :దశార్ణదేశ రాజధాని, విదిక్కు, మూల, రెండు దిక్కుల నడిమిభాగం

**విదుర్చు** :విదుల్చు

**విదుషి** :విద్వాంసురాలు, చదువుకొన్న స్త్రీ

**విదూషకుడు** :చమత్కారి, నవ్వు పుట్టించే వాడు, శృంగారనాయకునికి సచివులైన నలుగురిలో ఒకడు, నిందించేవాడు

**విదేశి** :పరదేశంలో ఉండేవాడు, ఇతర దేశస్థుడు

**విద్దె** :చదువు, జ్ఞానం, తెలివి, తత్వ సాక్షాత్కారం, చదువు, జ్ఞానహేతువైన శాస్త్రాదికం, చతుర్విద్యలు, దుర్గాదేవి, దేవీ మంత్రము, ఇంద్రజాలనైపుణ్యం, గారడీ నందలినేర్పు

**విద్య** :జ్ఞానంతెలివి, తత్త్వజ్ఞానం, ఆత్మ సాక్షాత్కారం, చదువు, జ్ఞానహేతువైన శాస్త్రాదికం, చతుర్విద్యలు, దుర్గాదేవి, దేవీమంత్రము ఇంద్రజాలనైపుణ్యం గారడీ అందలినేర్పు

**విద్యమానం** :సత్యమైనది, యథార్థం, స్థితం, ఉన్నది, ఎదుట ఉన్నది, సమక్షంలో ఉన్నది

**విద్యార్థి** :చదువుకొనేవాడు, చదువును కోరేవాడు

**విద్యాలయం** :బడి, పాఠశాల,విద్యాస్థానం

**విద్యావంతుడు** :విజ్ఞాని, చదువుకొన్నవాడు

**విద్యుచ్ఛక్తి** :మెరుపు యొక్క ప్రకాశం, మెరుపు, మంట, శక్తి కలది

**విద్యుత్తు** :మెరుపు, స్థిర –చర ఎలక్ట్రికల్ ప్రమేయం

**విద్యుదన్మేషం** :మెరుపు, ప్రకాశం, మెరుపు వెలుగు, విద్యుద్ద్యోతం

**విద్యుల్లత** :మెరుపుతీగ

**విద్యుల్లేఖ** :మెరుపుతీగ, విద్యుల్లత, తీగ మెరుపు

**విద్రవం** :కరగడం, కారడం, ద్రవం కావడం, పారిపోవడం, పార్లిపోవడం నింద, బుద్ధి, విద్రావం

**విద్రావం** :కరగడం, కారడం, ద్రవంకావడం, పార్లిపోవడం

**విద్రావ్యం** :పారిపోవటం, దిగులు, భయం, పొరలిపోవటం, జ్ఞానం, తెలివి

**విద్రుమం** :పగడం, పగడంచెట్టు, చిగురు

**విద్వాంసుడు** :చదువరి, ఎరుకగలవాడు

**విద్వాంసురాలు** :చదువరి, ఎరుక గలది

**విద్విషుడు** :పగవాడు, శత్రువు

**విద్వేషణం** :విరోధకారణం, విరోధం

**విద్వేషి** :శత్రువు, పగవాడు, విరోధి

**విధం** :రకం, పరిపాటి, రీతి, ప్రకారం, పద్ధతి, విధి, జీతం, సంపద, ప్రవేశం ఏనుగుకు పెట్టే దాణా

**విభవ** :భర్త చనిపోయిన స్త్రీ

**విధానం** :ఏర్పాటు, ఆచరించటం, సృష్టి, పనిచేయడం, ఆజ్ఞ, పూజ, ఏనుగుతినే తిండిముద్ద, శాస్త్రవిధి, ఉపాయం,ధనం, పద్ధతి, ప్రకారం,లాభం, బాధ

**విధాయకం** :ఆజ్ఞ విధించేది, ఒప్పగించేది, ఏర్పాటు చేసేది, ఆచరించేది

**విధాయి** :విధించేవాడు

**విధి** :పని, ఆజ్ఞ, చేయడం, ఆచరించడం, పద్ధతి, సంస్కారం, ప్రవర్తన, స్థితి, కాలం, భాగ్యం, ఏర్పాటు, సృష్టి, అదృష్టం, బ్రహ్మ, సమయం, వైద్యుడు, విష్ణుదేవుడు

**విధురం** :భయం, ఎడబాటు, వైకల్యం, హాని

**విధూతం** :విరోధం, కదల్పబడినది, వణికింపబడినది, పోగొట్టబడినది, త్యజించబడినది

**విధేయత** :వినయం, విశ్వాసపాత్రమైన ప్రవర్తన

**విధ్వంసం** :అధికనాశం
**విధ్వంసకచర్య** :ఉద్దేశపూర్వకంగా నాశనం చేయడం, కొల్లగొట్టడం
**వినతి** :ప్రార్థన, వేడుకోలు, విజ్ఞాపన, వినయం, అణకువ, నమస్కారం, వంగడం
**వినమ్రత** :వినయంతో కూడి ఉండటం
**వినయం** :అణుకువ, నమ్రత, క్రమశిక్షణ, యుక్తత, మంచినడవడి, మర్యాద, విధేయత, రహస్యమైనది, చెడ్డనడవడి ఉన్నది
**వినశనం** :పూర్తిగా నశించడం, చేటు, తొలగించడం, తీసేయడం, ధ్వంసం
**వినాయకుడు** :గణపతి, గురువు, బుద్ధుడు, గరుత్మంతుడు
**వినాశనం** :పూర్తిగా నశించడం, చేటు, తొలగించడం, తీసిపోయడం, ధ్వంసం
**వినికిడి** :వినడం, వదంతి, పుకారు
**వినిమయం** :వస్తువుల మార్పు, కుదవ, వస్తుమార్పు
**వినియోక్త** :కొనుగోలుదారు, వాడుకొనేవాడు
**వినియోగం** :ఉపయోగం, నియమించడం, విడదీయడం, విడవడం, విఘ్నం, పరివారం
**వినియోగదారుడు** :వినిమయుదారు, ఉపయోగించే వాడు
**వినియోజకుడు** :పదార్థాలను ఉపయోగించే వ్యక్తి
**వినిశ్చయం** :నిశ్చయం
**వినీతం** :చక్కగా మోసే గుర్రం, మంగచెట్టు, మదనవృక్షం
**విను** :ఆకాశం, మిన్ను, ఆలకించు
**వినోదం** :వేడుక, ఆట, క్రీడ, ఆనందం, పోగొట్టడం
**వింత** :శ్చర్యం, అద్భుత విషయం
**విన్న** :వన్నెమారిన, కాంతిహీనమైన
**విన్నందు** :విజృంభించు
**విన్నపం** :మనవి
**విన్నాణం** :విజ్ఞానం, నేర్పు, ఒప్పిదం, సామర్థ్యం, ఒక మల్లబంధం
**విన్యస్తం** :ఉంచబడినది, తాపబడినది, స్థిరపరచ బడినది, ఏర్పరచబడిన, ఒప్పగింప బడినది, కానుకగా నీయబడినది, ఒకరి ఆధీనంలో ఉంచబడినది
**విన్యాసం** :కసరత్తు, శిక్షణ, సాధన, ఏర్పాటు, సమూహం, నివాసస్థలం
**విపంచి** :క్రీడ,వినోదం, ఆట, వీణ
**విపంచిక** :క్రీడ, వినోదం,ఆట, వీణ
**విపణం** :అమ్మకం, చిన్నవ్యాపారం
**విపణి** :అంగడి, అంగడివీధి, అంగడిసరుకు, కొనుగోలు, వర్తకుడు, వణిజుడు
**విపణివీధి** :అంగడివీధి, వ్యాపారం, వర్తకం
**విపత్తి** :కష్టం, ఆపద, అగచాటు, యాతన, బాధ, చావు
**విపత్తు** :కష్టం, ఆపద, బాధ, చావు, యాతన
**విపరీతం** :ఉపరతి, ఒక రతిబంధం, తారుమారైనది, తలకిందైనది, అసత్యమైనది, అనుకూలంకానిది, అనిష్టమైనది
**విపర్యయం** :తారుమారు, వేషం మొ.వాటి మార్పు, వినిమయం, నష్టం, తప్పు దోషం, ఆపద,విరోధం, చెడు స్వభావం

**విపర్యాసం** :మార్పు, ప్రాతికూల్యం, వస్తువుల మార్పు, తప్పు, దోషం

**విపినం** :అడవి, అరణ్యం

**విపుల** :భూమి

**విపులం** :విస్తృతమైనది, లోతైనది, విరివైనది, అధికమైనది

**విప్పు** :వైశాల్యం,అధిక్యం, విరియడం, విశాలమైనది, అధికమైనది, గొప్పదైనది, శ్రేష్ఠమైనది, విడదీయు, విడగొట్టు, పొడుపుకథ, చెప్పివిప్పు, ప్రకటించు, వివరించు, వికసించు, విరియు

**విప్పుకథ** :పొడుపుకథ

**విప్రకర్ష** :దూరం

**విప్రకారం** :తిరస్కారం, అపకారం

**విప్రతిపత్తి** :విరోధం, కలత

**విప్రయాణం** :పలాయనం, యుద్ధంలో పారిపోవడం

**విప్రయోగం** :స్త్రీ,పురుషుల ఎడబాటు

**విప్రలంభం** :స్త్రీ, పురుషుల ఎడబాటు

**విప్రలబ్ధ** :వంచించబడినది

**విప్రలాపం** :బొత్తిగా పనికి మాలిన సంభాషణం, వదరు, ప్రేలుడు, విరుద్ధోక్తి పరస్పర విరుద్ధంగా చెప్పటం, వివాదం, ఆడినమాట తప్పటం

**విప్లవం** :క్రాంతి, గొప్పమార్పు, దేశోపద్రవం, ముష్టిప్రహారాది యుద్ధం

**విబూతి** :భస్మం, బూడిద, తిర్యక్పుండ్రధారులు ధరించే భస్మం

**విబూది** :విభూతి, బూది

**విభక్తం** :విభాగింపబడినది

**విభక్తి** :విభాగం, భిన్నమవటం, వేరవటం, విడదీయటం, ప్రాతిపదిలకు చేర్చే ప్రత్యయం ప్రథమాది (ఇది ఏడు–ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థి, పంచమి, షష్ఠి, సప్తమి)

**విభజనం** :విభజించటం, విభాగం

**విభజించు** :విభాగించు, పంచు

**విభాగం** :పంపకం, పాలు, భాగం

**విభాజకం** :విభజించేది, భాగహారంలో భాగించే సంఖ్య

**విభాజనం** :పంచటం, విభజించటం

**విభాజితం** :విభజింపబడినది, భాగహారం

**విభాజ్యం** :విభజనీయం, వేరుచేయదగినది, పంపకం చేయదగినది

**విభాతం** :వేకువ

**విభావం** :కామోద్దీపనం, పరిచయం, రసోత్పాదన కారణం

**విభావరి** :రేయి, రాత్రి, పసుపు, కుంటెనకత్తె

**విభాష** :పక్షాంతరం, వికల్పం, ఒక సూత్రం, వికల్పంగా వర్ణించటం

**విభుడు** :ప్రభువు, సర్వవ్యాపకుడు, బ్రహ్మ, శివుడు, పెనిమిటి, భర్త

**విభువు** :ప్రభువు, భర్త, సర్వవ్యాపకుడు

**విభూతి** :బూడిద, బూది, తిర్యక్పుండ్రధారులు ధరించే భస్మం, ఒక ఐశ్వర్యం

**విభూషణం** :ఆభరణం

**విభేదం** :శత్రుత్వం,విచ్ఛేదం, వైపరీత్యం, పృథక్త్వం, కలత, వ్యతిరేకం

**విభ్రమం** :భ్రాంతి, విలాసం, శృంగారం

**విమర్శ** :పర్యాలోచనం, సమీక్షణం, పరిశీలనం, హేతువాదం, యుక్తి యుక్తంగా వాదించటం, విరుద్ధమైన తీర్పు, సందేహం, ఎటూతోచనిస్థితి, పూర్వానుకృత పాపాలవల్ల కలిగిన సంస్కారం, వాసన, నాటక రంగ పంచసంధుల్లో నాల్గోది

**విమర్శనం** :ఒక నాటక సంధి, పరిశీలన, పర్యాలోచనం, సమీక్ష, విచారణ, హేతువాదం పరస్పర విరుద్ధమైన తీర్పు, సందేహం, ఎటూ తోచనిస్థితి

**విమలం** :నిర్మలమైనది, సాత్త్వికమైన దానం, ఒక ఉపరసం

**విమానం** :గాలివెూటారు, ఆకాశంలో తిరిగేది, చక్రవర్తి సౌధం, గర్భగుడిపై ఉండే గోపురం, గుర్రం, పరిమాణం, అగౌరవం, అవమానం, వాహనం, ఓడ

**విముక్తి** :విడుదల, విమోచన, మోక్షం, ఎడబాటు, బాధ్యతల నుండి బయట పడటం

**విముఖం** :త్రిప్పబడినది, వెనుకబడినది

**విముఖత్వం** :అనుకూలం కాకపోవడం, వైముఖ్యం

**విమోచనం** :ముక్తి–మోక్షం, వదులుచేయడం, విప్పడం, విడుదల

**వియత్తలం** :ఆకాశం

**వియత్తు** :ఆకాశం, మిన్ను

**వియద్గంగ** :ఆకాశగంగ, మిన్నేరు, నక్షత్రవీధి

**వియోగం** :ఎడబాటు, విరహం, విడిపోవడం, తీసివేత, వ్యవకలనం

**వియ్యం** :పెండ్లి చుట్టరికం, చుట్టం, వీయం

**వియ్యంకుడు** :వియ్యమందినవాడు

**వియ్యంకురాలు** :వియ్యంకుని భార్య, వియ్యమందిన స్త్రీ, వీయపురాలు

**వియ్యపురాలు** :వియ్యంకుని భార్య, వియ్యమందిన స్త్రీ, వీయపురాలు

**విరక్తి** :వైరాగ్యం, మనస్సు విరగడం, విరోధం, విషయసుఖాలపట్ల అపేక్షలేకపోవడం

**విరజ** :గరిక, నహుషుని భార్య వైకుంఠము నందుండు ఒకానొకనది

**విరతి** :విరామం, చాలించడం, నిలపడం, తెరపి, విషయ సుఖాలపట్ల అపేక్ష లేకపోవటం

**విరలం** :సందులుగలది, పలుచనిది, సుకుమారమైనది, నాజూకైనది, వదులైనది, దృఢంకానిది, అరుదైనది, అల్పం, దూరస్థం, తరుచుగాలేనిది, క్వాచిత్కం

**విరళి** :విశాలమైనది

**విరవిరబోవు** :వెలవెలబోవు, విహ్వలతచెందు

**విరవిరవోవు** :వెలవెలబోవు, విహ్వలతచెందు

**విరసోక్తి** :పరుషపుమాట

**విరహం** :వియోగం, ఎడబాటు, ఏకాంతం, ఒంటరితనం, లేకపోవడం, అభావం

**విరహోత్కంఠిత** :వేళకు ప్రియుడు రాకపోవడంవల్ల తహతహపడే నాయిక

**విరాజిల్లు** :ప్రకాశించు

**విరాట్టు** :ఆదిదేవుడు, గరుత్మంతుడు, క్షత్రియుడు, సౌందర్య శరీరం

**విరామం** :తెరపి, ఆపటం, విశ్రాంతి, విరమించటం, నిల్పటం, విచ్ఛిత్తి, మానటం, అవకాశం

**విరామబిందువు** :వాక్యం తరువాత పెట్టేచుక్క
**విరాళం** :వలపు, మోహం, విరాడం, ఒక విధమైన పన్ను
**విరాళి** :మోహం, వలపు, భక్తి, మోహంకలది, వినియోగం కలది
**విరించి** :బ్రహ్మ, శివుడు, విష్ణువు
**విరికటారపుజోదు** :మన్మథుడు
**విరిబోడి** :ఆడది, పుష్పంవలె మనోజ్ఞురాలైన ఆడది
**విరియబారు** :వికసించు, విచ్చు, వ్యాపించు
**విరియు** :వికసించు, పుష్పించు, విచ్చు, వీడు, చెదరు, తొలగు, ఉప్పొంగు, పగులు, రాలిపోవు, వివశమగుది, అదృశ్యమగు, భగ్నమగు, వ్యాపించు, పొంగు
**విరివి** :విస్తారం, వెడల్పు, విశాలం, అధికం, ఎక్కువ, విస్తృతమైనది, అధికమైనది
**విరివిల్తుడు** :మన్మథుడు
**విరుగడ** :తొలగింపు
**విరుగు** :ఓటమి, భగ్నం కావడం, విరిగిపోవు, ముక్కలగు, ఆసక్తిలేకుండా ఉండు, భయపడు, ఓడు, పలాయితుడు, నశించు
**విరుగుడు** :నివారణ, విషాన్ని విరిచేది, పాకం చెడిన వస్తువు, సహజస్థితి చెందటం
**విరూపితం** :అంగవికారం గలది, కురూపం గలది
**విరుద్ధం** :ఒక అర్థదోషం,విరోధం, సరిపడనిది, ఆటంక పరచబడినది, భిన్నమైనది, వ్యతిరేకమైనది, ప్రతికూల మైనది, కూడనిది, సందిగ్ధమైనది, అనిష్టమైనది
**విరేచనం** :భేది, మలం పోవటం, పాసనం, భేదిమందు
**విరోచనుడు** :సూర్యుడు, చంద్రుడు, అగ్ని
**విరోధం** :వైరం, పగ,మారు, ఎడబాటు, ఆపడం, అడ్డు, పొసగకపోవడం, వ్యత్యాసం, కలహం, దుఃఖం, విరోధాభాసం అనే ఒక అర్థాలంకారం
**విరోధి** :పగవాడు, శత్రువు, ఎదిరించేవాడు, కలహశీలుడు, ఒక తెలుగు సంవత్సరం పేరు
**విర్రవీగు** :గర్వించు, అహంకారంతో ప్రవర్తించు, అతిశయించు
**విలంబం** :వేలాడటం, జాగు, ఆలస్యం
**విలక్షణం** :నిష్ప్రయోజన స్థితి, భిన్నమైనది, విశేష లక్షణాలున్నది, శుభచిహ్నాలు లేనిది
**విలపించు** :వాపోవు, ఏడ్చు
**విలయం** :నాశం, ప్రపంచనాశం, ప్రళయం, ద్రవీభావం
**విలసనం** :ఆటలాడటం, విలాసం, తళుక్కున మెరవడం, వెలుతురు, ప్రకాశం
**విలాపం** :ఏడ్పు
**విలాసం** :ఆట, క్రీడ, వినోదం,స్త్రీల శృంగారచేష్ట, చక్కదనం, సౌందర్యం, వగలాడితనం
**విలీనం** :లీనంకావడం, కలిసిపోవడం, కరిగినది, నశించినది, దాగినది, అణగి ఉన్నది, అంతర్ధానమైనది
**విలీనద్రావణం** :కరిగిన నీరు, ద్రవరూపంలో కరిగినది, నశించినది, చచ్చినది
**విలుచు** :వెల ఇచ్చికొను, అమ్ము, ఆహ్వానించు

**విలువ** :వెల, మూల్యం, ధర, ప్రాముఖ్యం
**విలువిద్య** :ధనుర్విద్య
**విలేపనం** :పూయడం, పూతపూసుకొనే గంధం, గంధంపూత
**విలోకనం** :చూపు, కన్ను, చూడటం, కనుక్కోవడం
**విలోమం** :విరుద్ధం, కుక్కపాము, నీళ్ళుతోడే యంత్రం, అవరోహణ క్రమంలో ఉన్నది, తలకిందైనది, విరుద్ధక్రమంలో పుట్టినది హీనస్థితిలో ఉన్నది
**విల్లు** :వీలునామా, ఆస్తి మొ.వాటిని వారసులకు చెందేట్లు రాసే పత్రం, ధనుస్సు, విల్లు
**విళంగీలు** :భయం కలిగిన వాళ్ళు, సందేహం కలవాళ్ళు
**విళంబం** :వేలాడటం, జాగు, ఆలస్యం
**విళంబి** :ప్రభవాది సంవత్సరాలలో ముప్పై రెండోది
**వివరం** :విస్పష్టత, విశదం, రంధ్రం, సందు, చీలికి, నింద, దోషం, గాయం, నిర్జన ప్రదేశం
**వివరణం** :వర్ణన, టీక, విస్తరించి చెప్పడం, ప్రకటించడం, వ్యాఖ్యానం, వాక్యం కప్పు లేకుండా చేయడం
**వివరించు** :స్పష్టంగా చెప్పు, స్పష్టపరుచు, ఆలోచించు
**వివర్ణత** :వెల్లబాటు, పాలిపోవడం
**వివర్ణనం** :రంగు పోగొట్టడం
**వివర్తనం** :గుండ్రంగా తిరగడం, వెనక్కు తిరగడం, చుట్టిరావడం, కిందికి దొర్లడం, మారినస్థితి
**వివశం** :తన్మయత్వం, వశం తప్పడం
**వివశత్వం** :పరవశత్వం, వశం తప్పటం, స్మృతి తప్పటం, పరాధీనత
**వివస్త్ర** :దిసమొల, నగ్న దిగంబర, ఆచ్ఛాదన లేనిది
**వివహం** :పెళ్ళి
**వివాహం** :పెళ్ళి
**వివిక్తం** :విడదీయబడినది, నిర్జనమైనది, ఏకాకి, ఏకాంతం, విభిన్నం, పవిత్రం, వివేకం గలది, గంభీరమైనది, లోతైనది, ఏకాగ్రచిత్తం గలది
**వివాదం** :తగవు, వ్యవహారం, కలహం, వాదం,వైరుధ్యం, ఆజ్ఞ, శాసనం, బిగ్గరగా అరవటం
**వివృతం** :అభ్యంతర ప్రయత్నాలలో ఒకటి, మూతలేనిది, తెరవబడినది, వివరించ బడినది, ప్రకటించినది, స్పష్టమైనది, కప్పులేనిది, విశాలమైనది, వ్యాపించినది
**వివృతి** :తెరచిచూపటం, స్పష్టపరచటం, వ్యాప్తి, విస్తరించటం, బైట పెట్టటం, వెలువరించటం, వివరణం, టిప్పణం, వ్యాఖ్యానం
**వివేకం** :విచక్షణ, తెలివి, దేహాత్మాదిభేదజ్ఞానం, విచారం, విభేదం, వస్తు-స్వరూపాన్ని తెలుసుకోవడం
**వివేకి** :జ్ఞాని, వివేకవంతుడు, విచారణ చేసేవాడు, మంచిచెడ్డలు తెలుసుకునే విచక్షణ ఉన్నవాడు
**వివేచన** :విచారణ, నిశ్చయం, వివేకం, ఆలోచనం, పరిశీలనం

**వివోఢ** :వరుడు, పెళ్ళికొడుకు, అల్లుడు
**వివ్వచ్ఛుడు** :అర్జునుడు
**విశదం** :తెలుపురంగు, స్పష్టం, స్పష్టమైనది, శుద్ధమైనది, స్వచ్ఛమైనది, తెల్లనిది
**విశసనం** :చంపడం, నాశం చేయడం, నాశం, యుద్ధం, పెద్దకత్తి, వంకరకత్తి
**విశసించు** :చంపు
**విశారదం** :వకులవృక్షం, పొగడచెట్టు
**విశారదుడు** :నిపుణుడు, నేర్పరి, ప్రఖ్యాతుడు, ధీరుడు
**విశాలం** :ఒక దండవ్యూహం, అటకమామిడి, విరివైనది, పెద్దదైనది, వెడల్పయినది, సమృద్ధియైనది, ప్రసిద్ధమైనది
**విశిఖ** :రాచబాట, పార, నూలువడికే కదురు, సూది
**విశిఖం** :బాణం, చిల్లకోల, జుట్టులేనిది, శిఖలేనిది
**విశిష్టం** :విశేష గుణాలు కలది,విలక్షణమైనది, అసాధారణమైనది, కూడినది ఉపలక్షిత మైనది, సంపన్నమైనది, ఉత్తమమైనది, శ్రేష్ఠమైనది
**విశిష్టాధికారం** :విలక్షణమైన అధికారం, అసాధారణమైన అధికారం, విశేషమైన అధికారం
**విశీర్ణం** :పట్టువదిలినది, పగలగొట్టబడినది, సన్నగిల్లినది, ఎండినది, రాలినది, ముడతలు పడినది, చెడినది, ముదిమి చెందినది
**విశృంఖల** :బంధనం లేనిది, అడ్డులేనిది, అనర్గళమైనది, మితిమీరినది, స్వేచ్ఛ గలది
**విశేషం** :అతిశయం, భేదం, అవయవం, వింత రూపం, ప్రత్యేకత, నొసటి బొట్టు, అలంకారం, ఒక అర్థాలంకారం, విలక్షణమైనది, అసాధారణమైనది, సమృద్ధమైనది
**విశేషణం** :భేదకం, గుణాన్ని తెలిపే పదం, విశేష్యంలోని గుణ క్రియాదులను తెలిపేపదం, గుణాన్ని తెలిపేది
**విశేష్యం** :నామవాచకం, వస్తుబోధకమైన పదం, ధర్మ-గుణాదులచే అవచ్ఛేద్యమైన పదార్థం, భేదపరచబడినది, ముఖ్యమైనది, శ్రేష్ఠమైనది
**విశ్రాంతి** :విరామం, ఊరట, తెరపి, ఆయాసం లేకపోవటం, పద్యంలోని యతి, నిలుపుదల, సమాప్తి
**విశ్రాణం** :త్యాగం, దానం, ఈవి, దాతృత్వం
**విశ్రామం** :ముగింపు, ఊరట, పద్యంలోని విరామం, నెమ్మది, శాంతి
**విశ్రుతి** :ప్రసిద్ధి, ప్రవాహం
**విశ్లేషం** :విడిపోవడం, వియోగం, లేక పోవడం, బీట, సందు, తలకిందులుగా కూడటం
**విశ్వ** :భూమి, లోకం, సమస్తం
**విశ్వం** :ప్రపంచం, లోకం, జగత్తు, సమస్తసృష్టి, సర్వం
**విశ్వంభర** :భూమి, నేల
**విశ్వంభరుడు** :విష్ణువు, ఇంద్రుడు, సర్వవ్యాపకుడు, అంతా భరించేవాడు
**విశ్వకద్రువు** :అధముడు, ధ్వని, వేటకుక్క
**విశ్వకర్ముడు** :దేవతాశిల్పి,సూర్యుడు, సూర్యుని ప్రధాన కిరణాలు ఏడింటిలో ఒకటి జ్ఞాని, ముని, పరమేశ్వరుడు

**విశ్వగోప్త** :విష్ణువు, ప్రపంచరక్షకుడు, ఇంద్రుడు

**విశ్వజనీనం** :సర్వజనులకుహితమైనది, సార్వజనీన మైనది

**విశ్వతోముఖం** :బ్రహ్మం, అంతటా వ్యాపించినది

**విశ్వపుడు** :సర్వరక్షకుడు, అగ్ని, చంద్రుడు, సూర్యుడు

**విశ్వసనీయుడు** :నమ్మకస్థుడు, నమ్మదగిన వాడు

**విశ్వస్త** :వితంతువు

**విశ్వాసం** :నమ్మకం, శ్రద్ధ, రహస్యం

**విశ్వాసఘాతకుడు** :నమ్మకద్రోహి

**విశ్వాసపాత్రుడు** :నమ్మకస్థుడు

**విశ్వాసరాహిత్యతీర్మానం** :ప్రభుత్వం మీద విశ్వాసంలేదని చట్ట సభలలో పెట్టే తీర్మనం

**విశ్వాసి** :నమ్మకస్తుడు

**విషం** :గరళం, చెరుపుచేసేది, నీరు

**విషణ్ణుడు** :శోకం పొందినవాడు, విచార గ్రస్తుడు

**విషధరం** :పాము, మబ్బు

**విషధి** :సముద్రం, జలధి

**విషమం** :ఒక అర్థాలంకారం, అసమరాశి, ఒకతాళం, ఎగుడు దిగుడున్నది చిక్కయినది, బేసిఅయినది, దారుణ మైనది, సంకటమైనది, ప్రమైదకర మైనది

**విషయం** :వివరింపదగిన అంశం, లౌకికార్థం, వ్యాపారం, ఇంద్రియార్థం, ఇంద్రియగోచరం, దేశం

**విషయసూచిక** :అనుక్రమణిక, గ్రంథంలోని విషయాలను తెలిపే పట్టిక

**విషాణం** :కొమ్ము, ఏనుగుదంతం, పందికోర

**విషాణి** :ఎద్దు, ఏనుగు, పంది

**విషాదం** :ఖేదం, చింత, దు:ఖం

**విషూచి** :కలరా, మశూచిక

**విష్కంభం** :అడ్డంకి, గడియ, విరివి, ఒక గ్రహయోగం, రూపకాలలోని ఒక అంగం

**విష్కిరం** :పక్షి, కవుజు, కోడి, నెమలి, చిమ్మడం, చీల్చడం

**విష్టపం** :లోకం, భువనం

**విష్టరం** :ఆసనం, దర్భలతో కట్టిన ఆసనం, పిడికెడు దర్భలు, మాను

**విష్ణుపదం** :ఆకాశం, పాలకడలి, పద్మం, ఆవులమంద

**విష్ణువు** :శ్రీమన్నారాయణుడు, ఆదిత్యులలో ఒకడు, అగ్ని, శ్రవణ నక్షత్రం

**విష్వక్సేనుడు** :విష్ణువు, విష్ణువు సేనాధిపతి

**విసం** :విషం, గరళం, నీరు

**విసనకర్ర** :సురటి, వీవన, వీజనం

విసరణం :ప్రసరణం, వీచడం, వ్యాపించడం, విస్తరించడం, విరివి, గుంపు, సమూహం

**విసర్గం** :త్యాగం, విడుపు, మలం విడవడం, రెండు సున్నలగుర్తు(:), దక్షిణాయనం, ప్రళయం

**విసపాలవిత్తు** :నాశకుడు

**విసపుమేతరి** :శివుడు

**విసమాలుచు** :రూపుమాపు

**వినమాల్చు** :రూపుమాపు

**విసరు** :ఆడించడం, వీచడం, వేయడం క్రి.ఆడించు, తిప్పు, రువ్వు, భుజించు, చూర్ణంచేయు, కురియు, వీచు, పోటు, మాటలు, తూలు

**విసర్జనం** :ఈవి, విడుపు, విడవడం

**విసారం** :వ్యాపించడం, పాకడం, చేప, కొయ్య, కలప

**విసుమానం** :వింత, ఆశ్చర్యం, వింతైన

**విసుర్రాయి** :తిరగలి, విసురురాయి, పిండి, విసరడానికి పనికొచ్చే రాతిపరికరం

**విస్తర** :భోజనం చేసే ఆకు, విస్తర, విస్తరాకు

**విస్తరం** :శబ్దవిస్తృతి, విరివి, స్నేహం, పీఠం, ఒక గాయకదోషం, సమూహం, వివరణ, విస్తరించడం, బోదె లేని చెట్టు

**విస్తరణం** :పరిమాణం, పెంచటం, వ్యాప్తి

**విస్తరాకు** :భోజనం చేసే ఆకు, విస్తర

**విస్తరి** :విస్తర, భోజనం చేసే ఆకు, విస్తరాకు

**విస్తరిల్లు** :వ్యాపించు, విరివిఅగు

**విస్తారం** :ప్రేమతో బ్రతిమాలటం, విరివి, హెచ్చు, వెడల్పు, మొత్తం, వ్యాపించటం, బాహుళ్యం, అధిక్యం, సమూహం

**విస్తీర్ణం** :విరివి అయినది, విశాలమైనది, విస్తీర్ణమైనది, విస్తృతం

**విస్తృతి** :వ్యాప్తి, వైశాల్యం, విరివి

**విస్సారం** :వింటిమోత, కంపం, విరివి అయినది

**విస్ఫోటం** :పేలడం, పొక్కు, బొబ్బ, ఒకవిధమైన, కుష్ఠరోగం

**విస్మయం** :వింత, ఆశ్చర్యం, గర్వం, అద్భుతరసానికి స్థాయిభావం

**విస్మృతి** :మరుపు, పారవశ్యం

**విస్రంభం** :నమ్మిక,విశ్వాసం, స్నేహం, చనువు, చంపడం, పోట్లాట, జగడం

**విస్సంది** :పద్యంలోని పదాలు ఒకదానితో ఒకటి సంధిలేకుండ ఉండటం, ఒక కావ్య దోషం

**విహంగమం** :పిట్ట, బాణం, మబ్బు, సూర్యాది గ్రహం

**విహగం** :పిట్ట, పక్షి, బాణం, మబ్బు, సూర్యాది గ్రహం, ఎగిరేది

**విహగుడు** :సూర్యుడు, చంద్రుడు, వేల్పు, ఆకాశంలో విహరించేవాడు

**విహరణం** :తిరగడం,విహారం, వేడుకగా తిరగడం

**విహసితం** :మృదుధ్వని గల నవ్వు

**విహస్థుడు** :క్షోభపడినవాడు, కలతపడినవాడు

**విహాయసం** :ఆకాశం, పక్షి

**విహారం** :వేడుకగా తిరగడం, సంచారం, తోట, బౌద్ధాలయం, చైత్యం

**విహారి** :తిరిగేవాడు, వేడుకగా తిరిగేవాడు, విహర్త, విహారం చేసేవాడు

**విహితం** :శాస్త్రాదులచేత విధింపబడినది, చేయబడినది

**విహృతి** :వేడుకగా తిరగడం, విహారం, వ్యాప్తి, వ్యాపనం

**విహ్వలం** :ద్రవరూపమైనది, కరిగినది

## వీ

**వీకు** :పెంపు, ఉన్నతి, పొంగుపాటు, ఉద్ధతి, పరాక్రమం

**వీక్షణం** :చూపు, దృష్టి,వీక్ష
**వీక్ష్యం** :వింత,ఆశ్చర్యం, దృశ్యపదార్థం
**వీగు** :ఉత్సహించు, నిక్కు, యుద్ధం నుండి పారిపోవు, కదులు, తొలగు, ఓడిపోవు
**వీచి** :అల, అవకాశం, కొంచెం,సుఖం, కిరణం
**వీచు** :వెళ్ళగొట్టు, గాలి విసురు
**వీజనం** :విసనకర్రతో విసరడం
**వీటి** :కొల్ల, దోచుకోవడం, లూటీ, తాంబూలం, తమలపాకు తీగ
**వీడియం** :తాంబూలం, ధనంసంచి, వీడె, వీడ్యం
**వీడు** :ఇల్లు, పట్టణం, కట్నం, దండు, శిబిరం, బాటసారుల గుంపు, దొమ్మరి వాళ్ళగుంపు, క్రి. వదలు,విశదమగు, కొనసాగు
**వీడుకొను** :వదిలివెళ్ళు, వీడ్కొను, పోయి వస్తానని చెప్పి వెళ్ళు
**వీడుకోలు** :విడుపు, పోవడానికి అనుమతి, చావు,వీడ్కోలు
**వీడుపట్టు** :శిబిరం, విడిది, దండు విడిచిన చోటు, నెలవు, విడిముట్టు, వాసస్థానం
**వీడెం** :తాంబూలం, ధనంసంచి, వీడ్యం
**వీడ్కోలు** :వీడుకోలు
**వీడ్యం** :తాంబూలం, ధనంసంచి, వీడెం
**వీణ** :ప్రసిద్ధమైన ఒక జంత్ర వాద్యం, మెరుపు, వీణియ
**వీథి** :ఇండ్లవరుస, వరస, ఇండ్ల వరసల నడిమి తోవ, బాట, వాడ,పేట
**వీథినాటకం** :యక్షగానం
**వీథిభాగవతం** :యక్షగానం
**వీను** :చెవి,ప్రసిద్ధి
**వీపు** :వెన్ను, రొమ్ముకు వెనుక భాగం, వెనుకవైపు
**వీర** :వీరుని భార్య, పతి పుత్రవంతురాలైన స్త్రీ, కల్లు, మురి అనే గంధద్రవ్యం, ఉసిరిక, ఏలనాలకం అనే గంధ ద్రవ్యం, పెద్ద పిల్లపీచర, కలబంద, అతివస, తెల్లనేల గుమ్మడి
**వీరం** :బీరం, శౌర్యం, శృంగారాది నవరసాలలో ఒకటి, అగ్ని, అర్జునవృక్షం, కరవీరం, గన్నేరు
**వీరకత్తియ** :వియ్యంకుని భార్య, వియ్యపురాలు
**వీరకత్తె** :వియ్యపురాలు
**వీరకాడు** :వియ్యంకుడు
**వీరగాథ** :వీరకథ, వీరగీతం
**వీరడి** :తిక్క, వెర్రి, వీరిడి
**వీరణం** :అవురుగడ్డి, వట్టివేరు, డంగురమనే ఒక చర్మవాద్యం
**వీరమద్దియ** :స్త్రీలు కాలి పెద్దవేలికి ధరించే భూషణ విశేషం
**వీరముద్రికలు** :శత్రువీరుల పేర్లను చెక్కికాలి పెద్దవేలికి బిరుదుగా వీరులు ధరించే వలయం, స్త్రీలు కాలి పెద్దవేలికి ధరించే వలయం
**వీరవట్టం** :వీరులు ధరించే బిరుదు చిహ్నం
**వీరవైష్ణవుడు** :విష్ణుభక్తుడు, విష్ణుభక్తులలో ఒక తెగవాడు
**వీరశైవుడు** :శివభక్తుడు, శివభక్తులలో ఒకతెగవాడు
**వీరుడు** :విష్ణువు, బుద్ధుడు, నటుడు, భర్త, శూరుడు, వీరత్వం ఉన్నవాడు

**వీర్యం** :పరాక్రమం, రేతస్సు, తేజం, ప్రభావం
**వీలు** :అనుకూలం, అనుకూలమైనది
**వీలునామా** :తన అనంతరం తనస్థిరచరాస్తులు ఎవరెవరికి చెందాలో రాసి ఉంచే పత్రం
**వీవథం** :కావడి,తోవ, బరువు, వివధం
**వీవన** :గాలి
**వీసం** :ఒక అణా, రూపాయిలో పదహారో వంతు
**వీసర** :కొరత, వెలితి

## వృ

**వృంతం** :ఆకు, పువ్వు, మొ.వాటి తొడిమ, చూచుకం, చనుమొన
**వృకం** :తోడేలు, కాకి, నక్క, అనేక పరిమళ వస్తువులు చేర్చి చేసిన ఒక ధూపద్రవ్యం
**వృకుడు** :సూర్యుడు, దీనుడు, పెద్ద కడుపు వాడు
**వృక్షం** :చెట్టు, మొక్క
**వృక్షశాస్త్రం** :వృక్షాల గురించి అధ్యయనం చేసే విద్య, చెట్లకు సంబంధించి తెలిపే జ్ఞానం
**వృత్తం** :గుండ్రనిది, ఎన్నిక చేయబడినది, తీసుకోబడినది, వలయం, పద్యాలలో ఒక రకం, జీవనం, నడత, ఆచరింప బడినది, పరిధి, వర్తులం యొక్క కైవారం,తాబేలు
**వృత్తఖండం** :వృత్తంలోని భాగం
**వత్తాంతం** :సమాచారం, కథ, ఏకాంతం, ప్రక్రియ, ప్రస్తావం, సందేశం, అవసరం, వార్త
**వృత్తి** :బతుకుతెరువు, జీవనోపాయం, నడవడిక, వివరణ గ్రంథం, కైశిక మొ.
**వృత్తికళ** :నడవడిక, జీవనోపాయం, బతుకు తెరువు, అవస్థ, వ్యాపారం, పని పద్ధతి, స్వభావం, నైజం, వ్యాపారం, ఉద్యోగం, వేతనం, కూలి, టిప్పణి
**వృథ** :వ్యర్థం
**వృథా** :వ్యర్థం
**వృద్ధ** :పండుముసలి, ఒక గంధద్రవ్యం
**వృద్ధి** :పెరుగుదల, అభివృద్ధి, సమృద్ధి, అభ్యుదయం, వడ్డి, కంతి, గుణకారం, హెచ్చవేత, ఒక గ్రహయోగం, ఒక గంధద్రవ్యం, పురిటిమైల
**వృద్ధు** :పండుముసలి, ముసలివాడు, తెలిసినవాడు, పండితుడు
**వృశ్చికం** :తేలు, కందిరీగ, గొంగళిపురుగు, ఒకరాశి, తెల్లగలిజేరు, తేలుకొండిచెట్టు
**వృషణం** :వట్ట, పిచ్చ, అండకోశం, శుక్రం ఉన్నది, వీర్యవంతం, బలాఢ్యం
**వృషభం** :ఎద్దు, ఒకరాశి, తిరుమల ఏడుకొండలలో ఒకటి, చెవితమ్మె బెజ్జం, శ్రేష్ఠం, మేటి
**వృష్టి** :వాన,వర్షం
**వృష్ణి** :పొట్టేలు, అగ్ని, గొల్లవాడు, శ్రీకృష్ణుడు

## వె

**వెంగలి** :తెలివి లేనివాడు, మూఢుడు, వెర్రివాడు, వ్యర్థం
**వెంట** :దారి, తోడ్పాటు, విధం, తలపు, కార్యం, పొలిమేర, వేట
**వెంట్రుక** :కేశం

**వెండి** :పురిపెట్టినగడ్డి, రజతం
**వెండికొండ** :కైలాసం, రజతగిరి
**వెండియు** :మరియు
**వెంద్రుక** :కేశం
**వెంపర** :హింస, పీడనం
**వెంపరలాడు** :ఆరాటపడు, పీడించు, భేదించు
**వెంబడి** :పద్ధతి, ప్రకారం, వెంట
**వెంబర** :దుష్టుడు, దుష్టురాలు, మూఢుడు, మూఢురాలు
**వెంబరవిత్తు** :మూఢాగ్రేసరుడు, మూఢుడు, మూఢురాలు
**వెకలి** :మూఢుడు, మూఢురాలు, ఆసక్తుడు, ఆసక్తురాలు, వెక్కలి
**వెక్కలి** :తెలివి లేనివాడు, మూఢుడు, వెర్రివాడు, వ్యర్థం
**వెక్కసం** :దుస్సహత్వం, దుస్సహవహనాలు, లోకువ, చులకన, వింత
**వెక్కిరించు** :పరియాచకాలాడు, వికారచేష్టలు చేయు, అపహసించు
**వెక్కిరింత** :ఎగతాళి, అపహాస్యం
**వెక్కిళ్లు** :దప్పికచే కలిగే వ్యాధి విశేషం
**వెక్కు** :ఏడ్చేటప్పుడు వెక్కిలి ధ్వని వలె ధ్వనించు
**వెగటు** :చేగు, సరిపడని వాసన, వైరస్యం, అయిష్టం, విరసమైనది, సరిపడనిది
**వెగడు** :వింత, ఆశ్చర్యం, తల్లడం,భయం, తడబాటు, దు:ఖం
**వెగ్గలం** :విరివి, అధికం
**వెచ్చం** :వ్యయం, ఖర్చు, అంగడిలో తెచ్చుకొనే చిల్లర సరుకుల అప్పు, గెలుపు
**వెచ్చకాడు** :విటుడు
**వెచ్చపెట్టు** :కాచు, వేడిచేయు, వెచ్చించు, ఖర్చుపెట్టు
**వెచ్చించు** :ఖర్చుపెట్టు, వ్యయం చేయు
**వెజ్జు** :వైద్యుడు, మందిచ్చేవాడు
**వెట్టి** :కూలి లేకుండా చేసే పని
**వెడ** :పువ్వు, తూడు, నీచమైనది, కొంచెం, పనికిమాలినది, వికృతమైనది
**వెడగు** :వెర్రితనం, అవివేకం, మార్పు, అవివేకి, వెర్రివాడు
**వెడలబారు** :బయలుదేరు, వెలుపలికి వెళ్ళు
**వెడలు** :బయలువెళ్ళు, సాగు, పోవు, నిర్గమించు, వెళ్ళు
**వెడల్పు** :అడ్డుకొలత, వైశాల్యం
**వెడవెడ** :చాలాకొంచెం, అత్యల్పం, చాలా సన్నమైనది, సూక్ష్మమైనది, మందంగా, మృదువుగా, కొంచెంగా,బిగ్గరగా, మెల్లమెల్లగా
**వెడ్డరి** :మోసగాడు, వంచకుడు
**వెడ్డు** :కపటం, వంచన
**వెడ్డుపెట్టు** :వంచించు, మోసగించు
**వెత** :దు:ఖం, వంత, బాధ, విచారం, కష్టం
**వెదురు** :బొంగు, వంశం
**వెదురుబియ్యం** :వెదురులో వచ్చే బియ్యం
**వెను** :వీపు, వరి మొ. వాటి వెన్ను, ఇంటి నడికొప్పు, వెంబడి, తరువాత, పిమ్మట
**వెనుక** :వెనకాల, పశ్చాద్భాగం,ముందు, పడమర, ఉపేక్ష
**వెనువెంట** :వెన్ను వెనుక

**వెన్క** :వెనక, వెనకాల, పశ్చాద్భాగం, పడమర, ఉపేక్ష

**వెన్న** :నవనీతం, పెరుగు చిలికి తీసిన తెల్లని మెత్తని ముద్ద, వెన్నముద్ద, వెన్నపూస

**వెన్నంటు** :వెంబడించు

**వెన్నపూస** :వెన్న

**వెన్నముచ్చు** :వీపు, పృష్ఠభాగం, రతిదేవి

**వెన్నాడు** :వెంబడించు

**వెన్నిచ్చు** :వెన్నుచూపు, వెనుమరలు, ఓడిపోవు

**వెన్ను** :వరి మొ.వాటివెన్ను,వీపు, ఇంటి నడికొప్పు, వెంబడి, తరువాత పిమ్మట

**వెన్నుదన్ను** :గట్టి మద్దతు ఇచ్చు, వెనుక నిలుచు, వెనువెంట వచ్చు

**వెన్నుపాము** :వెన్నెముక, వెన్ను

**వెన్నుపూస** :వెన్నెముక

**వెన్నులకుప్పలు** :బాల్యక్రీడా విశేషం

**వెన్నెలకూన** :బాలికా క్రీడా విశేషం

**వెన్నెలపులుగు** :చకోరం, వెన్నెలకు సంతోషించే పక్షి విశేషం

**వెన్నెలరేడు** :చంద్రుడు

**వెర** :భయం, భీతి, ఆశ్చర్యం, వింత

**వెరగు** :వింత, ఆశ్చర్యం, నిశ్చేష్టత, వెరుగు పాటు

**వెరగొందు** :ఆశ్చర్యపడు, మాన్పడు, చేష్టలుడుగు

**వెరపు** :భయం,భీతి

**వెరవు** :ఉపాయం, ఒరవు, నేర్పు, బతుకు తెరువు, తగిన విధం,వెరువు, తగినది, వశమైనది, సమర్థమైనది

**వెరవెరపాటు** :నివ్వెర

**వెరసి** :లెక్కమొత్తం, కడపటిది

**వెరుబొమ్మ** :అన్యత, భేదం, గల రూపం కలది

**వెర్రి** :ఉన్మత్తత, పిచ్చి, అవివేకం, తెలివి తక్కువతనం

**వెర్రిబాగులు** :తెలివిమాలినవాడు, తెలివి లేనివాడు

**వెర్రిబాగులవాడు** :తెలివిమాలినవాడు, తెలివి లేనివాడు

**వెల** :మూల్యం, కొనే వస్తువులకిచ్చే విలువ, పందెం

**వెలకట్టు** :విలువను నిశ్చయించు, మూల్యం నిర్ణయించు, ధర నిర్ణయించు

**వెలగ** :కపిత్థ, వృక్షవిశేషం

**వెలది** :ఆడది, చక్కని స్త్రీ, వెలదుక, వెలందుక

**వెలయాలు** :వేశ్య

**వెలయించు** :వెల్లడించు, ప్రకటించు, ప్రకాశింపజేయు

**వెలయు** :ప్రత్యక్షమగు, కనిపించు, ఒప్పు, ప్రసన్నత చెందు, ప్రసిద్ధికెక్కు, బయలుపడు

**వెలవెలపాటు** :వన్నెచెడటం, వైవర్ణ్యం, తెల్లబోవడం,వెలవెల

**వెలి** :బయలు, వెలుపలిభాగం, తప్పు చేసినందుకు సంఘం నుంచి బహిష్కరించడం, బయలుపాటు, పరిహారం, తెలుపు, వెలుపలిది, తెల్లనిది

**వెలిగారం** :టంకం

**వెలిగించు** :ప్రకాశింపచేయు, రగిలించు, దీపం ముట్టించు, వెలిగించు

**వెలితి** :లోపం, తక్కువ, తక్కువయినది, విరళం

**వెలితిపడు** :నిండుదనం కోల్పోవు తక్కువగు, తగ్గు, గౌరవం కోల్పోవు

**వెలిపట్టు** :తెల్లని పట్టుబట్ట

**వెలిపుచ్చు** :బైటపెట్టు, వ్యక్తపరుచు

**వెలిమిడి** :బూడిద, భస్మం

**వెలిమ్రాను** :కల్ప వృక్షం, దేవతరువు, తెల్లనిచెట్టు

**వెలివిరియు** :పారు, ప్రవహించు, ఉబుకు, అలుముకొను, ప్రకటితమగు, చెదురు వెల్లి విరియు, బయలుపడు

**వెలివేయు** :బహిష్కరించు

**వెలుగు** :కిరణం, ప్రకాశం, వెలుతురు, ఎండ, ప్రకాశించు, మండు జ్వలించు, ప్రసిద్ధికెక్కు, అధికమగు, ప్రాముఖ్యం పొందు

**వెలుగురేడు** :సూర్యుడు

**వెలుగులయిక్క**:వెలుగుకు స్థానం, సూర్యుడు

**వెలుతురు** :వెలుగు, ప్రకాశం, ఎండ

**వెలుపల** :బయలు, మైదానం, బయట, వెలి అయినది, బాహ్యం

**వెలువడు** :ప్రకటితమగు, బయలుపడు, ప్రకాశితమగు, బయలుదేరు, నిర్గమించు వెల్వడు

**వెల్తురు** :వెలుగు, ప్రకాశం,ఎండ

**వెల్మిడి** :బూడిద, భస్మం

**వెల్ల** :సున్నం, తెల్లని, ధవళమైన

**వెల్లడి** :బయలు, ప్రసిద్ధి

**వెల్లనగు** :వెల్లబారు, వివర్ణత చెందు

**వెల్లబాటు** :తెల్లబడటం

**వెల్లబారు** :వెల్లబారు, వివర్ణత చెందు

**వెల్లబోవు** :తగ్గు, క్షీణించు, తెల్లబడు

**వెల్లవారు** :తెల్లబడు

**వెల్లిగొను** :వరదపారు, ప్రవహించు, పరంపరగా వెడలు, వెల్లివిరియు, వెల్లువ గట్టు

**వెల్లివిరియు** :పారు, ప్రవహించు, ఉబుకు, ఉప్పొంగు, వ్యాపించు, అలుముకొను, చెదురు, ప్రకటితమగు, వరదబెట్టు, నిండుగా ఉండు

**వెల్లుల్లి** :తెల్లగడ్డ, తెల్లపాయ

**వెల్లువ** :వరద, ప్రవాహం, ఇంటి చూరు, దండు, సేన, ఎదురులేని విజయ పరంపర

**వెల్వెలబారు** :వన్నెచెడు, వివర్ణమగు, వెలవెల బారు

**వెవసాయం** :సేద్యం

**వెస** :వేగం

## వే

**వేంచేయు** :వచ్చు, పోవు, నెలకొని ఉండు, నివసించు, కూర్చుండు, విజయంచేయు

**వేంద్రం** :వేడిమి, వెచ్చన, వేడి

**వేకటి** :చూలు, గర్భం, భ్రూణం, యాకటి, ఏకటి

**వేకి** :జ్వరం

**వేకువ** :వేగుజాము, ప్రాతం, తెల్లవారుజాము

**వేగం** :త్వరితం, జపం, ప్రవాహం, మల మూత్రాది ప్రవృత్తి, త్వర, పురుషుని రేతస్సు, ఉత్సాహం

**వేగి** :వార్తావహుడు, డేగ,గుర్రం, పులి, వేగుజాము, వేంగినాడు (కృష్ణకు ఉత్తరం నుంచి గోదావరి నది ఆవల కొంతవరకు ఉన్నదేశం) వేగినాడు, వేగిస చెట్టు, వేగం గలది, పడి ఉన్నది

**వేగిరం** :వేగం, త్వర, అవ్య. త్వరగా

**వేగిరపడు** :త్వరపడు, సంభ్రమించు, వేగిరించు

**వేగిరపాటు** :తొందర

**వేగు** :వార్తాహరుడు, చారుడు, గూఢచారి

**వేగుజాము** :ఉదయకాలం, తెల్లవారుజాము

**వేగుచూచు** :రహస్యంగా మర్మం తెలుసుకొను

**వేగునడుచు** :రాయబారం నడుచు

**వేగురు** :వెయ్యిమంది, అనేకులు

**వేగైన** :బరువైన, అతిశయమైన

**వేచ** :జీతం, కూలి

**వేచు** :ఎదురుచూచు, ప్రతీక్షించు, బాధపెట్టు, గర్వించు, వేగేట్లుచేయు, తపింపజేయు, వేగ జేయు

**వేట** :వేలాడటం, గాలింపు, మేకపోతు, పొట్టేలు

**వేటాడు** :అడవిలోని మృగాలనూ పక్షులను చంపు, దెబ్బలాడు, కొట్లాడు

**వేటలుపట్టు** :జంతువులను బలి ఇచ్చు

**వేటు** :శిక్షాత్మక చర్య, దెబ్బ వేయడం

**వేడ** :ఓడ, పడవ

**వేడం** :కత్తి, శిబిరం

**వేడబం** :బొంకు, మాయ, మోసం, దగా, వేసం, వింత

**వేడి** :ఉష్ణం, తాపం, వేడిమి, వెచ్చన, తేజం, తీక్ష్ణత, చురుకుదనం

**వేడిగంటి** :శివుడు, సెగకంటి

**వేడిమి** :వేడి, వేండ్రం, వెచ్చ

**వేడు** :ప్రార్థించు, వాంఛించు, కోరు, యాచించు

**వేడుక** :ముచ్చట, కుతూహలం, కోరిక, ఇచ్ఛ, హేల, విలాసం, సంతోషం, వినోదం, వినోదకార్యం, ఉత్సవం, వినోదకర మైనది, ముచ్చటైనది

**వేడుకొను** :అడుగు, బతిమాలు, ప్రార్థించు, స్తుతించు

**వేణి** :జడ, వేలాడే జుట్టు, కాలువ, ప్రవాహం, గంగా, యమునా, సరస్వతీ నదుల కూడలి, త్రివేణీ సంగమస్థానం

**వేణుకం** :మునికోల

**వేణువు** :పిల్లనగ్రోవి, వెదురుగొట్టం

**వేతనం** :జీతం, కూలి, భృతి, చేసినపనికి ప్రతిఫలం, నెలనెలకు విద్యార్థులకు చేయబడే ధనసహాయం

**వేతకుడు** :అగ్ని

**వేత్త** :తెలిసినవాడు, జ్ఞాని, సమర్థుడు, రుషి, భర్త, పెనిమిటి, సంపాదించేవాడు

**వేత్రం** :బెత్తం, చేతికర్ర,పేము

**వేదం** :జ్ఞానం, తెలివి, వివరణం, ఛందస్సు, శ్రుతి

**వేదండం** :ఏనుగు

**వేదజ్ఞుడు** :వేదం తెలిసినవాడు

**వేదన** :బాధ, నొప్పి, యాతన,తెలివి, జ్ఞానం, సుఖదు:ఖానుభవం, ఆస్తి, ధనం, వివాహం

**వేదవేత్త** :వేదాలు తెలిసిన వాడు, బ్రహ్మజ్ఞాని మేధావి

**వేదాంతం** :ఉపనిషత్తు, షడ్దర్శనాలలో ఒకటి, ఉత్తర మీమాంసాశాస్త్రం

**వేదాంతి** :వేదాంతశాస్త్రం తెలిసినవాడు, బ్రహ్మవాది, జ్ఞానం పట్ల ఆసక్తి ఉన్నవాడు

**వేదాది** :ఓంకారం, ప్రణవం

**వేది** :జ్ఞాని, విద్వాంసుడు, పండితుడు, తెలిసినవాడు, బ్రహ్మ, యజ్ఞాదుల కోసం చదరంగా ఏర్పరచిన తిన్నె, అరుగు, ముద్దుటుంగరం, సరస్వతిని పెళ్ళాడిన వాడు

**వేదిక** :అరుగు, తిన్నె, వేది, అభిప్రాయ వ్యక్తీకరణకు కేంద్రమైన స్థానం

**వేదిజ** :ద్రౌపది

**వేదు** :వాసన, గంధం, దుర్గంధం,వెగటు, వైరస్యం, వెగటుమాటలు, దుస్సాహస మైనది, వెక్కసమైనది

**వేదురు** :తెలివితక్కువవాడు, మూఢుడు, పిచ్చి, ఉన్మాదం

**వేద్యం** :తెలియదగినది, బోధించదగినది, పెళ్ళాడదగినది

**వేధ** :విష్ణువు, బ్రహ్మ, శివుడు, విద్వాంసుడు, పండితుడు, పురోహితుడు, కవి

**వేధిని** :స్త్రీ, జలగ, జలూక

**వేనలి** :జడ, కేశపాశం, కొప్పు, వెంట్రుక

**వేనవేలు** :వేయి వేలు, చాలావేలు

**వేపి** :కుక్క, వేటకుక్క

**వేపుడు** :వేయించడం, వేయింపబడిన పదార్థం, వేయింపబడినది

**వేబరం** :శూన్యం

**వేబోక** :వేకువ, ప్రభాతం, వేగుబోక

**వేమం** :నేతపలక, మగ్గంలోని పలక

**వేమర** :పలువూరు, వూటివూటికి, వెయ్యిసార్లు

**వేము** :వేపచెట్టు

**వేయి** :సహస్రం, వెయ్యి

**వేయికన్నులవాడు** :దేవేంద్రుడు

**వేయిచేతులరేడు** :సూర్యుడు, కార్తవీర్యార్జునుడు

**వేయు** :నియమించు, వైచు, దిగవిడుచు, ఉంచు, కొట్టు, నరుకు, బాగుచేయు

**వేరమి** :పగ, విరోధం, వేగం, శరీరం, కుంకుమపువ్వు, వంగచెట్టు

**వేరిడి** :వెర్రివాడు, అవివేకి

**వేరిమి** :పగ, వైరం

**వేరు** :చెట్టుమూలం, వేర్పాటు, భేదం, ప్రత్యేకం, అన్యం, ఇతరం భిన్నమైనది, ఇతరమైనది

**వేరుదన్ను** : నెలకొను, పాదుకొను

**వేరుపరచు** :పంచు, విభజించు, ఎడబాపు

**వేరుపాటు** :భేదం, పగ, వైరం

**వేర్పాటు** :భేదం, వైరం

**వేల** :చెలియలికట్ట, సముద్రతీరం, పొలిమేర, ఉప్పెన, జబ్బు, అనాయాసమరణం, రాజభోజనం, కాలం, దాస్యం

**వేలం** :వేలంపాట, విడిది, ఏలాం,బస, సమూహం, వేగం, కత్తి, దాన్యం శిబిరం, దండువిడిసే చోటు, సేన

**వేలంపాట** :ఎక్కువధర చెప్పిన వారికే వస్తువులు బహిరంగ విక్రయం, ఘోషణ పూర్వక ద్రవ్య విక్రయం

**వేలంవెఱ్ఱి** :అతిపిచ్చి, అర్థంలేని ఆరాటం
**వేలిమి** :హోమం, యజ్ఞం
**వేలిమిడి** :చిటిక, త్రుటి
**వేలు** :అంగుళి, చేతివేలు, కాలివేలు, అంగుళం, పరిమాణం, వేయికి బహువచన రూపం, వేలాడు, మునుగు, స్నానమాడు
**వేలుచు** :హోమంచేయు, హోమాగ్నిలో నెయ్యి సమర్పించు
**వేలుపించు** :హోమం చేయించు
**వేలుపు** :దేవత, దేవతాస్త్రీ, జోస్యం
**వేలుపుగుమ్మరి** :దేవశిల్పి, విశ్వకర్మ
**వేలపుజన** :అప్సర స్త్రీ
**వేలపుజాన** :దేవతాస్త్రీ, అప్సర
**వేలుపుజెట్టు** :కల్పవృక్షం
**వేలుపదోవ** :ఆకాశం
**వేలుపుమానికం** :చింతామణి
**వేలుపుసాని** :సోదెకత్తి, అచ్చర, దేవతాస్త్రీ, గుడిలో నాట్యంచేసే దాసి, శచీదేవి
**వేలుపెట్టిచూపు** :తప్పు నిర్దేశించి చెప్పు, వంకబెట్టు
**వేల్చు** :హోమం చేయు
**వేల్పు** :దేవత, దేవతాస్త్రీ
**వేల్పుజెట్టు** :కల్పవృక్షం
**వేల్పుటొజ్జ** :బృహస్పతి
**వేల్పుబోనం** :అమృతం
**వేల్పులకూడు** :చంద్రుడు, అమృతం, నైవేద్యం
**వేల్పువెజ్జు** :దేవవైద్యుడు, ధన్వంతరి
**వెల్పుసాని** :సోదెకత్తె, దేవతాస్త్రీ, దేవదాసి, శచీదేవి
**వేల్మి** :హోమం, యజ్ఞం
**వేల్లం** :చలనం,కదలిక, చుట్టడం
**వేల్లమల్లుడు** :చెడునడత గలవాడు, పోకిరి
**వేల్లితం** :ఒకవిధమైన గుఱ్ఱపుపరుగు, కదలింపబడినది, వంకరైనది
**వేళ** :సమయం, కాలం, నాడు
**వేళాకోళం** :గేలి, పరిహాసం,చిక్కు, స్రుక్కు, పరిహాసభరితం,చిక్కులుపడినది
**వేవిళ్ళు** :గర్భిణికి కలిగే వాంతి మొ. వికారాలు, కోరికలు, బైకలు
**వేపు** :రాజ్యంలోని సమాచారం, వేగు, తెల్లవారు, శుభోదయమగు
**వేపురు** :వెయ్యిమంది, అనేకులు
**వేవేగ** :అత్యంత శీఘ్రంగా
**వేశం** :సానివాడ, వేశ్యవాటిక, ఇల్లు, ప్రవేశం, వేషం
**వేశంతం** :చిన్ననాటి పట్టు,అగ్ని
**వేశనం** :ప్రవేశించడం, ప్రదేశం, ఇల్లు
**వేశ్మం** :ఇల్లు, గృహం
**వేశ్య** :వెలయాలు, పణాంగన
**వేషం** :నగలు మొ.వాటితో అలంకరణ, రూపు మార్పు
**వేష్టకం** :ఆవరణం, కంచె, వెలుగు, తలపాగ, గుమ్మడికాయ, ఉత్తరీయం కర్పూరతైలం
**వేష్టనం** :చుట్టుకోవడం, పాగ, తలపాగ, చెవివెలుపలి భాగం, కప్పు, మూత ఆవరణం, కంచె, వడ్డాణం,బంధం, కట్టు
**వేసం** :నగలు మొ. వాటితో అలంకరణ, రూపుమార్పు
**వేసగి** :ఎండాకాలం
**వేసడం** :డేగ,కంచరగాడిద, వేసరం, వేస్డం

**వేసరం** :శ్రమ
**వేసరు** :అలసిపోవు, విసుగుచెందు, శ్రమపడు, నిర్వేదించు, నొచ్చు, కంటగిల్లు, విచారం పొందు, వేసారు
**వేసవి** :ఎండాకాలం

## వై

**వైకక్ష** :జందెంలాగ వేసుకున్న పూలదండ, ఉత్తరీయం, పైబట్ట
**వైకక్షకం** :జందెంలాగ వేసుకున్న పూలదండ, ఉత్తరీయం
**వైకటికుడు** :రత్నాలను నానబెట్టేవాడు, స్వర్ణకారుడు
**వైకల్పం** :వికల్పభావం, పక్షాంతర ప్రాప్తం, రెండర్థాలివ్వడం, అనిశ్చయం
**వైకల్పికం** :వ్యాకరణ నియమం ఒకసారి వర్తించడం, మరొకసారి వర్తించక పోవడం, వికల్పంచేత పాక్షికంగా ప్రవర్తించే వ్యాకరణ శాస్త్రవిధి, రెండర్థాలు ఉన్నది, నిశ్చితం కానిది
**వైకల్యం** :లోపం, క్షోభం, కలత, అవయవలోపం, అసమర్థత, అభావం
**వైకుంఠుడు** :విష్ణువు, ఇంద్రుడు
**వైకుడు** :పిల్లనగ్రోవి వాయించేవాడు
**వైక్లబ్యం** :కలత, అల్లరి, దు:ఖం, బాధ
**వైఖరి** :రీతి, విధం, అర్థబోధకం, వర్ణపదాత్మకం అయినవాక్కు
**వైఖానసుడు** :వానప్రస్థుడు, విష్ణువును అర్చించే వారిలో ఒక తెగవాడు
**వైగుణ్యం** :నేర్పు, మంచిచెడులను గ్రహించే శక్తి, విచక్షణ
**వైచిత్యం** :విగత చిత్తత, మనస్సు లేకపోవడం, దు:ఖం
**వైచు** :గిరాటువేయు, రువ్వు, చిమ్ము, నిక్షేపించు, పడవేయు, వేయు, వైచు
**వైజననం** :పొద్దుల నెల, ప్రసవమయ్యేనెల
**వైజయంతి** :విష్ణుమూర్తి మెడ లోని దండ, టెక్కెం, పతాక, విష్ణుప్రాకారం
**వైజాతితొండ** :ఊసరవెల్లి
**వైజ్ఞానికుడు** :నేర్పరి, సమర్థుడు, శాస్త్ర విజ్ఞానం ఉన్నవాడు
**వైడం** :విధం, సమయం, వెంటనే, శీఘ్రంగా, త్వరితంగా
**వైడూర్యం** :నవరత్నాలలో ఒకటి
**వైణవం** :వెదురుకర్ర, వేణుదండం,వెదురు బియ్యం
**వైణికుడు** :వీణావాద్యుడు, వీణవాయించేవాడు
**వైతండికుడు** :కలహశీలుడు, వితండ వాదం చేసేవాడు
**వైతంసికుడు** :కటికవాడు, బోయవాడు
**వైతరణి** :నరకంలో ఉండే నిప్పుల ఏరు
**వైతాళికుడు** :మాగధుడు, మేల్కొలిపేవాడు, వేకువన రాజులను మేల్కొలిపేవాడు
**వైదగ్ధ్యం** :సామర్థ్యం, నేర్పు, చక్కదనం, చమత్కారం, విదగ్ధత
**వైదికం** :వేదవిహిత శ్రాద్ధాదికర్మ, వేదంలో చెప్పినది, లౌకికం కానిది
**వైదుషి** :పాండిత్యం గల స్త్రీ
**వైదుష్య** :విద్వాంసునితనం, పాండిత్యం, తెలివి

**వైద్యం** :రోగచికిత్సాశాస్త్రం, ఆయుర్వేదం మొ. రోగులకు చికిత్సకు ఇచ్చేమందు వైద్య సంబంధం, వేదసంబంధమైనది

**వైద్యశాల** :ఆసుపత్రి, దవాఖానా, రోగులకు చికిత్సచేసే తావు

**వైద్యశాస్త్రస్కంధాలు** :ఆధారం- నిదానం- చికిత్స అనే మూడు వైద్య శాస్త్ర విభాగాలు

**వైద్యుడు** :చికిత్సకుడు, మందులిచ్చేవాడు, పండితుడు, భిషక్కు

**వైధవ్యం** :ముండ మోపితనం, భర్త లేకపోవడం

**వైనం** :వివరణం, ఉపాయం,కారణం, క్రమం, విధం

**వైపు** :పక్క, తట్టు, బడుపు, లక్షం, ఉపాయం, విధం, అతిశయం

**వైపుల్యం** :విరివి, విస్తృతి, విపులత్వం

**వైభవం** :సంపద, విరివి, గొప్పదనం,విభవ

**వైబోధికుడు** :కావలివాడు, గస్తీ తిరిగేవాడు

**వైభాషికుడు** :బౌద్ధులలో ఒక శాఖవాడు

**వైమనస్యం** :అభిప్రాయభేదం,దు:ఖంవల్ల కలిగే మనసులోని కలత

**వైముఖ్యం** :విముఖత, అనిష్టం, ఇష్టం లేకపోవడం

**వైమూలం** :అధికమనది, మిక్కుటమైనది

**వైరం** :పగ, మచ్చరం, విరోధం

**వైరక్తం** :విరక్తి, వైరాగ్యం, అసంతుష్టి

**వైరస్యం** :వెగటు, ద్వేషం, విరసత్వం

**వైరాగి** :బైరాగి, సన్యాసి, వైరాగ్యం పొందిన వాడు

**వైరాగ్యం** :వైమనస్యం, చింత, దు:ఖం, విరక్తి ప్రాపంచిక విషయాలతో సంబంధం వదలటం

**వైరి** :పగ ఉన్నవాడు, శత్రువు, వీరుడు

**వైరుధ్యం** :అసమానత, వ్యత్యాసం

**వైలక్షణ్యం** :విలక్షణత, వైశిష్ట్యం, ప్రత్యేకత, వ్యతిరేకం, భేదం

**వైళం** :విధం, సమయం, వెంటనే

**వైవర్ణ్యం** :వెల్లబాటు, వివర్ణత, రంగుమారడం, జాతిభ్రష్టత

**వైవశ్యం** :చిత్తం వశంతప్పటం, వివశత్వం

**వైవాహికం** :పెళ్ళి, పెళ్ళికి సంబంధించినది

**వైశాఖం** :చైత్రం మొ.నెలలో రెండోది, కవ్వం, విలుకాడు నిలిచే ఒకతీరు

**వైశారద్యం** :పాండిత్యం, నేర్పు, సామర్థ్యం, వైదుష్యం

**వైశాల్యం** :విశాలత, విరివి,వెడల్పు

**వైశేషికం** :కణాదుని సిద్ధాంతం, సప్తపదార్థాలను చెప్పే తర్కశాస్త్రం, విశేషగుణం

**వైశ్వానరుడు** :పరమాత్మ, అగ్ని

**వైషమ్యం** :సమంగా లేకుండా ఉండటం, విషమత్వం, కరుకుదనం, అన్యాయం ఒంటరితనం

**వైష్ణవం** :శైవశాక్తవైష్ణవాలనే మూడు మతాలలో ఒకటి, శ్రీమన్నారాయణుడే పరమదైవమని ప్రతిపాదించే మతం, రామానుజమతం, శ్రవణ నక్షత్రం, విష్ణు సంబంధమైనది

**వైష్ణవుడు** :విష్ణుభక్తుడు

## వో

**వోఢ** :బరువుమోసేవాడు, మోతగాడు, నాయకుడు, నేత, సారథి, కొడుకు, భర్త

**వోఁద్రం** :తడిసినది, చెమ్మగాఉన్నది

## వ్య

**వ్యంజకం** :స్పష్టపరిచేది, స్పష్టంగా తెలిపేది, ధ్వనింపజేసేది

**వ్యంజన** :అభిధ-లక్షణ-వ్యంజన అనే శబ్దశక్తులలో ఒకటి, ఎగతాళి, సూచన

**వ్యంజనం** :ఒక శబ్దశక్తి 'క' నుంచి'హ' వరకు ఉన్న ఏదైనా హల్లు, విశదపరచడం, చిహ్నం గుర్తు, జ్ఞప్తికి తేవడం, కూర, పులుసు మొ. భోజన పదార్థం, మరుగు చోటు, దినం, మీసం, గడ్డం

**వ్యంజితం** :విశదపరచబడినది, బయలు పరచబడినది, ప్రత్యేకపరిచినది, స్ఫురింపజేయబడినది

**వ్యక్తం** :విశదమైనది, స్పష్టమైనది, తెలిసినది, స్థూలమైనది

**వ్యక్తి** :మనిషి (స్త్రీ లైదా పురుషుడు)

**వ్యక్తీకరణం** :ఆలోచనలకు వాగ్రూపం, బహిర్గతం

**వ్యక్తుడు** :విష్ణువు, ప్రాజ్ఞుడు, విద్యావంతుడు

**వ్యగ్రుడు** :వేగిరపడేవాడు, వ్యాకులుడు, ఎక్కువ ఆసక్తి ఉన్నవాడు

**వ్యజనం** :విసనకర్ర

**వ్యతిక్రమం** :ఉపేక్ష, నియమాలను ఉల్లంఘించడం, పాపం, దురదృష్టం, ఆచరించక పోవడం, మంచి మార్గం నుండి వైదొలగడం, అశ్రద్ధచేయడం

**వ్యతిరిక్త** :వేరువడినది, భిన్నమైనది, అతిశయించినది, మారువడినది, వ్యత్యస్తమైనది

**వ్యతిరేకం** :విరుద్ధత, భేదం, వేరు, మారు, ఒక అర్థాలంకారం

**వ్యతీపాతం** :యుద్ధంలో వెనుదీయడం, గొప్ప ఉపద్రవం, ఒక గ్రహయోగం, అవమానం, అరిష్టాన్ని సూచించే ఉల్కాపాతం మొ. విష్కంభాది యోగాలలో ఒకటి

**వ్యత్యయం** :తడబాటు, అతిక్రమం, మారుదల, మార్చుకోడం, అడ్డంకి, వ్యతిరేకం, ప్రతికూలత

**వ్యత్యస్తం** :తడబాటు, అతిక్రమం, మారుదల, మార్చుకోడం,అడ్డంకి, తారుమారు, తడబడినది, వరుసతప్పినది

**వ్యత్యాసం** :భేదం,తేడా

**వ్యథ** :బాధ,దు:ఖం, వెత, వేదన

**వ్యధ్వం** :చెడ్డదారి, చెడుతోవ

**వ్యపదేశం** :కులం, వంశం, సంజ్ఞపేరు, చెప్పడం, కథనం, ముఖ్యవ్యవహారం మోసం, కాపట్యం

**వ్యపాయం** :యుక్తి, ఉపాయం, పన్నుగడ, బ్రతుకు తెరువు, వృత్తిజీవనం

**వ్యభిచారం** :రంకు, తప్పి చరించడం

**వ్యయం** :వెచ్చించడం, ఖర్చు, వెచ్చం, నాశం, అడ్డంకి, లగ్నానికి పన్నెండోస్థానం, నశించే స్వభావం గలది

**వ్యర్థం** :వమ్ము, వృథా, ప్రయోజనం లేనిది, అర్థం లేనిది

**వ్యర్థుడు** :చవట, పనికిమాలినవాడు, చేతకానివాడు

**వ్యలీకం** :అప్రియం, అకార్యం అచ్చెరుపాటు, బాధ, సిగ్గు, మోసపుచ్చటం, మన్మథావేశంచే చేయబడిన కామినీ జనాపరాధం

**వ్యవచ్ఛేదం** :ఖండించడం, భాగించడం, వేరు పరచడం, భాగాహారం,తారతమ్యం బాణగమనం, గ్రంథ భాగం, ప్రత్యేక పరచడం

**వ్యవధానం** :ఎడం, తెరపి, అడ్డు, నిరోధం, అవకాశం, మరుగు, చాటు

**వ్యవధి** :కాలపరిమితి, గడువు

**వ్యవసాయం** :సేద్యం, కృషి, బతుకుతెరువు, ఉపజీవిక, అనుష్ఠానం, నిశ్చయం

**వ్యవసితం** :నిశ్చయం, వ్యవసాయం, అనుష్ఠించినది, మోసపుచ్చినది, నిశ్చయించినది, ప్రయత్నం చేసినది, దృఢ నిశ్చయం ఉన్నది, బలం ఉన్నది

**వ్యవస్థ** :నిర్ణీతమైన పద్ధతి లేదా క్రమం, సంస్థ ఏర్పాటు, విధి, శాసనం, నియమం, ఒడంబడిక, సాపేక్షమైనస్థితి, శాస్త్ర నిరూపితమైన స్థితి, శాస్త్ర మర్యాద, శాస్త్ర నిరూపిత నియమం

**వ్యవహర్త** :కార్యకర్త, కార్యనిర్వహకుడు, న్యాయాధిపతి, వ్యవహరించేవాడు

**వ్యవహారం** :రాజకీయ, వ్యాపారాది రంగాలకు సంబంధించిన విషయం, తగవు, న్యాయం, జూదం, వాడుక, బేరం, వర్తకం, అర్థస్పష్టతకోసం వివరించిన శబ్దప్రయోగం, సొమ్ము మొ. ఇచ్చిపుచ్చుకోడం

**వ్యవహితం** :ఎడమున్నది, వ్యవధానంగలది, వేరుగా ఉంచబడినది, దాచబడినది, దూరంగా ఉన్నది

**వ్యసనం** :పాపం, నిష్ఫలమైన యత్నం, అపాయం, దు:ఖం, కామక్రోధాదులవల్ల కలిగిన స్త్రీ భోగాదికమైన దోషం, మితిమీరిన అభ్యాసం, ప్రత్యేకత, ఆపద, జూదం మొ.

## వ్యా

**వ్యాకరణం** :శబ్దనిష్పత్తిని తెలిపే శాస్త్రం, వాక్యం మొ. విడదీయడం, వివరణం వ్యాఖ్యానం చేయడం

**వ్యాకీర్ణం** :వాక్యగతమైన దోషం చెదిరినది, చిమ్మబడినది

**వ్యాకులం** :కలతచెందినది, భయపడినది, లొంగినది, ఆసక్తి ఉన్నది చలించేది

**వ్యాకోచం** :వికసించినది,వృద్ధిపొందినది, విరిసినది

**వ్యాఖ్య** :అర్థవివరణ, చెప్పడం

**వ్యాఖ్యాత** :వ్యాఖ్యానం చేసేవాడు, కార్యక్రమాలు వివరించే వ్యక్తి, అర్థ వివరణాదులు చేసేవాడు

**వాఖ్యాతం** :వివరింపబడినది, వ్యాఖ్యానం చేయబడినది, చెప్పబడినది

**వ్యాఖ్యానం** :అర్థవివరణాదులు చేయడం, లేని వంకలుపెట్టి ఎత్తిపొడుపు మాటలు అనడం, ఏదైనా విషయరీతిపై తెలియజేసే అభిప్రాయం

**వ్యాఘాతం** :విఘ్నం, అడ్డంకి, దెబ్బ, ఒక యోగం, ఒక అర్థాలంకారం

**వ్యాఘ్రం** :పులి

**వ్యాజం** :కపటం, సాకు, చెడ్డతనం, దుష్టత్వం

**వ్యాజనం** :స్త్రీ, శబ్దశక్తి విశేషం, అర్థాంతరం చేత స్ఫురింపజేసే శబ్దశక్తి

**వ్యాజనింద** :అన్యాపదేశంగా నిందించడం, ఒక అర్థాలంకారం, ఒక నిందవల్ల వేరొక నింద వ్యక్తంకావటం

**వ్యాజ్యం** :తగవు, వివాదం, దావా

**వ్యాధం** :వజ్రాయుధం, ఇంద్రుని ఆయుధం

**వ్యాధి** :జబ్బు, రోగం, గుచ్చుకొనేది, గాయపరిచేది

**వ్యాధుడు** :బోయవాడు, చెడ్డవాడు, దుష్టుడు, జాలి లేనివాడు, క్రూరుడు

**వ్యాపనం** :అలుముకోవడం, వ్యాపించడం

**వ్యాపాదనం** :చంపడం,ద్రోహం తలపెట్టడం

**వ్యాపారం** :పని, కార్యం, వృత్తి, ఉద్యోగం, అభ్యాసం, వర్తకం, వ్యాకరణ ప్రక్రియ

**వ్యాపృతి** :పని వ్యాపారం, ఉద్యోగం, ఆచరించడం, ప్రయత్నం, వృత్తి, అభ్యాసం

**వ్యాప్తం** :అలుముకొన్నది, వ్యాపించినది, ప్రసిద్ధికెక్కినది, పొందినది, సంపూర్ణమైనది

**వ్యాప్తం** :అలుముకోడం, ప్రసిద్ధికెక్కడం, పొందడం, అనుమాన ప్రమాణంలో ఒక అంగం

**వ్యాయామం** :శరీర పరిశ్రమ, సాము, బార, నిలువు,బారెడు, కొలత

**వ్యావహారికుడు** :వర్తకుడు, బేహారి, మంత్రి, వ్యవహారం తెలిసినవాడు

**వ్యావృతం** :కప్పబడినది, ఆవరించబడినది, ఆటంకపరచబడినది, తెరవబడినది తొలగింపబడినది

**వ్యాసం** :విరివి, విస్తారం ఏదైనా విషయం మీద రాసిన రచన, ఒక కొలత, వృత్తక్షేత్రాల మధ్యరేఖ

**వ్యాసంగం** :విద్యాకృషి, అతిశ్రద్ధ

**వ్యాహారం** :పలుకు, ఉక్తి, వాక్యం

**వ్యాహృతం** :పలికినది, తిన్నది

**వ్యాళం** :వ్యాలం, పాము, పులి, మదపుటేనుగు

## వ్యు

**వ్యుత్థానం** :అడ్డపాటు, సమాధి నుండి లేవటం, ప్రతికూలప్రవర్తనం, స్వాతంత్ర్యం

**వ్యుత్పత్తి** :ఉత్పత్తి, పాండిత్యం, శాస్త్రాదులవల్ల కలిగిన విశేషజ్ఞానం, తెలివి, శబ్దసాధన జ్ఞానం, అర్థాన్ని బోధించే పదాల శక్తి, శబ్దసంభవ ప్రకారం

**వ్యుత్పన్నం** :పుట్టినది, వ్యుత్పత్తిచే ఏర్పడినది, శబ్దరూపం, వ్యుత్పత్తి గలది సంపూర్ణమైనది

**వ్యుత్పాదకం** :వ్యుత్పత్తిని కలిగించేది

## వ్యూ

**వ్యూఢం** :వ్యూహాలు పన్నినది, నిలుపబడినది, దట్టమైనది, విశాలమైనది, గొప్పదైనది, పెళ్ళాడినది

**వ్యూహం** :సేనారచన, పన్నాగం, ఊహ, సమూహం, ప్రత్యర్థులపై విజయం సాధించడానికి వేసే ప్రణాళిక

## వ్యో

**వ్యోమం** :ఆకాశం, జలం, సూర్యదేవాలయం, అభ్రకం

**వ్యోమకేశుడు** :ఆకాసం జుట్టుగా కలవాడు, శివుడు

**వ్యోమగామి** :అంతరిక్షయాత్రికుడు

**వ్యోమతరంగిణి** :ఆకాశగంగ

## వ్ర

**వ్రక్క** :ముక్క, ఖండం, వక్క

**వ్రణం** :గాయం, కురుపు, పుండు, పగులు, బీట, దోషం, తప్పు, ఒరిపిడివల్ల కలిగిన వంటిమీది కాయ

**వ్రతం** :నోము, పుణ్యసాధనమైన ఉపవాసాదిక నియమం, శపథం, ప్రతిజ్ఞ

**వ్రతతి** :వ్యాప్తి, వ్యాపించడం, లత

**వ్రయ్య** :చీలిక, తునక

**వ్రశ్చనం** :పగల్చడం, చీల్చడం, ఆకురాయి, ఉలి

## వ్రా

**వ్రాత** :రాత, లేఖనం, లిపి

**వ్రాయసం** :రాయసం

**వ్రాలు** :సంతకం, కిందికి దిగు, ఒరుగు, మీరు

## వ్రీ

**వ్రీడ** :బిడియం, సిగ్గు

**వ్రీడనం** :లజ్జ, అడకువ

**వ్రీలు** :చీలు, పగులు, చెడిపోవు

## వ్రే

**వ్రేళ** :సిగ్గు

**వ్రేల్మిడి** :చిటిక, తృటి

**వ్రేక** :వేక

**వ్రేకం** :భారం, వ్రేగు

**వ్రేకటి** :గర్భం, చూలు

**వ్రేటుగొను** :కొట్టు

**వ్రేడు** :ప్రార్థించు, వాంఛించు, కోరు, యాచించు

**వ్రేపల్లె** :గొల్లపల్లె, ఘోషం

**వ్రేయు** :నియమించు, వైచు, దిగవిడుచు, ఉంచు, నరుకు, బాగుచేయు, వేయు

**వ్రేలు** :అంగుళి, చేతివేలు, కాలివేలు, అంగుళం, పరిమాణం, వేయికి బహువచనరూపం, వేలాడు, మునుగు, స్నానమాడు, వేలు

## శ

**శంక** :జంకు, భయం, సందేహం, ఊహ, యోజన, సంచారిభావాల్లో ఒకటి

**శంకరాభరణం** :ఒకరాగం

**శంకరి** :స్త్రీ, మాత, శాంభవి, కట్లతీగ

**శంకరుడు** :శివుడు, పదకొండుకు గుర్తు, మేలు చేసేవాడు, శుభకరుడు

**శంకుకర్ణం** :గాడిద

**శంకువు** :కొమ్మలుకొట్టివేసిన చెట్టు, మోడు, స్థాణువు, గడియారపు ముల్లు, మేకు, వసి, సెలకట్టె ఆకు ఈనె, పాపం, మగగురి, నీటిపంది, పదికోట్లను తెలిపే సంఖ్య, శివుడు, మన్మథుడు

**శంఖం** :సంకు, చిందం, నొసటి ఎముక, లలాటస్థి, ఏనుగు దంతాల నడిమి చోటు, కుబేరుని మాహా పద్మం మొ. తొమ్మిది నిధులలో ఒకటి, ఒక మహాసర్పం, నఖమనే గంధద్రవ్యం, శంఖాకారంలో పట్టిన చెయ్యి, ఒక ముద్ర, ఒకజాతి తెల్లరాయి, నూరువేల కోట్ల సంఖ్య, పది నిఖర్వాల సంఖ్య

**శంఖనఖం** :నత్తగుల్ల
**శంఖపాణి** :విష్ణువు
**శంఠుడు** :నపుంసకుడు
**శంపాలత** :మెరుపుతీగ
**శంబం** :వజ్రాయుధం, రోకలిపొన్ను, సుఖం ఉన్నది
**శంబరం** :నీళ్ళు, రోకలి పొన్ను, ధనం, చిత్రం, ఒక జాతి ఎర్రని జింక ఒక జాతి చేప, ఒక పర్వతం, యుద్ధం, చిత్ర మూలం చెట్టు, బొడ్డగచెట్టు, ఏరుమద్దిచెట్టు
**శంబరారి** :మన్మథుడు, ప్రద్యుమ్నుడు
**శంబరుడు** :ఒక రాక్షసుడు
**శంబుకం** :ముదురునూక, చిన్నశంఖం
**శంబూకం** :ముదురునూక, దొడ్డనూక, చిన్నశంఖం, కప్పచిప్ప, గుల్ల, ఏనుగు కుంభస్థలం దగ్గరి చోటు
**శంభుడు** :శివుడు, సతీదేవి, ఉసిరిక, అమలకి
**శంభువు** :సౌఖ్యవంతుడు, శివుడు
**శంస** :మాట, స్తోత్రం, ఇచ్ఛ
**శకం** :ఒకరి పరిపాలనతో ప్రారంభమైన సంవత్సరం,ఒకదేశం, దేశభేదం జాతిభేదం
**శకటం** :బండి, రెండువేల ఫలాల పరిమాణం, తుమికిచెట్టు
**శకలం** :తునక, ఖండం, చెట్టుమీదిపట్ట, నార, రాగద్రవ్యం, పొర, పొట్టు, పొలుసు, శాకలం
**శకుంతం** :పులుగు, పక్షి, చమురుకాకి, ఒకజాతి పురుగు
**శకునం** :శుభాశుభాల సూచన, పిట్ట, పక్షి, గద్ద, సకినం
**శకుని** :దుర్యోధనుని మేనమామ, నల్ల పిచ్చుక, పిట్ట, పక్షి, గద్ద, రాబందు
**శకులం** :మత్స్యవిశేషం
**శకృత్తు** :పియి, మలం, విష్ఠ, పేడ, లద్దె, పెంటికలు, రెట్ట, పురీషం
**శక్తి** :సామర్థ్యం, బలం,గౌరి, లక్ష్మి, పిశాచం, చిన్నకోల, ఒక ఆయుధం బిరుదుపదం (సాధారణంగా శివార్యుల, జీనాచార్యుల పేర్ల చివరవాడే పదం)
**శక్తిధరుడు** :కుమారస్వామి
**శక్తిపాణి** :పార్వతి, సముద్రం, పరాశరుని తండ్రి, సామర్థ్యం మొ.
**శక్తిమంతుడు** :కుమార స్వామి, శక్తి కలవాడు
**శక్తిహీనుడు** :శక్తి లేనివాడు, పిరికివాడు
**శక్తుడు** :సమర్థుడు, శక్తిగలవాడు, బలవంతుడు
**శక్యం** :సాధ్యమైనది, సమర్థించదగ్గది, శక్తి ఉన్నది
**శక్ర** :గుడ్డగూబ, జ్యేష్ఠానక్షత్రం, పద్నాలుగు సంఖ్య కుటజవృక్షం
**శచి** :ఇంద్రుని భార్య, పిల్లపీచర మొక్క
**శచీదేవి** :ఇంద్రుని భార్య, పిల్లపీచర మొక్క శతావరి
**శచీపతి** :ఇంద్రుడు
**శఠుడు** :నలుగురు శృంగార నాయకుల్లో ఒకడు, పైకి తియ్యగా మాట్లాడుతూనే అన్యకాంతా భోగాదులవల్ల నాయికకు లోలోపల అప్రియం చేసేవాడు మధ్యస్థుడైన పురుషుడు, ధూర్తుడు, కుటిలుడు, జడుడు, మూఢుడు, మొండి వాడు, మోసగాడు

**శతం** :నూరు, వంద, నూరుమంది, నూరు సంఖ్య,అనేకం

**శతకం** :నూరు పద్యాలతో రాసే ఒక సాహిత్య ప్రక్రియ, నూరు పద్యాల గ్రంథం, నూరు సంఖ్యగలది

**శతకోటి** :నూరుకోట్ల సంఖ్య, వజ్రాయుధం

**శతక్రతవు** :ఇంద్రుడు, శతమన్యుడు

**శతఘ్ని** :ఫిరంగి, ఇనుపముళ్ళ కర్ర ఆయుధం

**శతతారిక** :శచీదేవి

**శతధృతి** :బ్రహ్మ, ఇంద్రుడు

**శతపత్రం** :తామర, పద్మం, నెమలి, బెగ్గురు పక్షి, వడ్రంగిపిట్ట, రాచిలక

**శతపది** :నల్లజెర్రి, చెవిజూరు పాము, రోకటిబండ, గరిక, పిల్లపీచర

**శతభిషం** :ఒక నక్షత్రం

**శతమఖుడు** :నూరు యజ్ఞాలు చేసినవాడు, ఇంద్రుడు

**శతమన్యువు** :ఇంద్రుడు, శుక్రుడు, గుడ్లగూబ

**శతమానం** :ఫలం, రెండు వర్షాల పరిమాణం, వంద పరిమాణం, తాళి బొట్టు

**శతముఖి** :చీపురుకట్ట

**శతమూలి** :పిల్లపీచర

**శతాంగం** :రథం

**శతాంగుడు** :రథం తోలేవాడు, సారథి

**శతానందుడు** :బ్రహ్మ,విష్ణువు

**శతావధానం** :ఒకేసారి నూరు విషయాల మీద బుద్ధినిలిపి పృచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు సరియైన సమాధానాలుగా కవిత్వాదులు చెప్పే ఒక ప్రక్రియ

**శతావరి** :శచీదేవి, ఇంద్రాణి, పిల్లపీచర, శతమూలి, జమ్మి

**శత్రువు** :పగవాడు, వైరి, కామక్రోధాది గుణం, లగ్నానికి ఆరోస్థానం

**శని** :సూర్యుడు మొ.తొమ్మిది గ్రహాల్లో ఒకటి, ఛాయా సూర్యుల పుత్రుడు, శనివారం, శని అధిపతిగా ఉన్న దినం

**శనివారం** :వారంలో చివరిరోజు, స్థిరవాసరం

**శనైశ్చరుడు** :శని, ఒకగ్రహం, ఛాయా పుత్రుడు, మెల్లగా నడిచేవాడు

**శపథం** :ప్రతిజ్ఞ, బట్ట, సత్యం నిరూపించు కోడానికి పలికే ప్రమాణ వాక్యం

**శపించు** :తిట్టు, అనిష్టం కలిగేట్లు మాట్లాడు, శాపించు

**శబరాలయం** :బోయపల్లె

**శబల** :కామధేనువు,అనేక రంగులున్న ఆవు

**శబలి** :స్త్రీ, శక్తి, మైల వన్నెఆవు

**శబ్దం** :ధ్వని, నాదం, స్వరం, కూత, సద్దు, వ్యాకరణ సిద్ధమైన మాట, పలుకు, మాట, వాసి, కీర్తి

**శబ్దకోశం** :నిఘంటువు

**శబ్దగుణం** :ఆకాశం

**శబ్దబ్రహ్మం** :వేదం, స్ఫోటం, శబ్ధశక్తి

**శబ్దభేది** :ఒకవిధమైన బాణం, అర్జునుడు

**శబ్దవేధి** :ఒక విధమైన బాణం,అర్జునుడు

**శబ్దశాసనం** :దానపూర్వకంగా ఇచ్చే శాసన పత్రం, శబ్దశాస్త్రం

**శబ్దశాస్త్రం** :వ్యాకరణం, పదాల ప్రకృతి ప్రత్యయ విభాగం చేసి చూపే ఒక శాస్త్రం, శబ్ద శాసనం

**శబ్దసంగ్రహం** :శబ్దములను గ్రహించేది, చెవి

**శబ్దానుశాసనం** :వ్యాకరణశాస్త్రం

**శమం** :కామక్రోధాదులు లేక అణగి వుండటం, కాంతి

**శమనం** :నెమ్మది, శాంతి, ఉపశమనం, చంపడం, హింస,సమాప్తి, వశపరుచుకోవడం, జయించడం, అణిచేది, నశింపజేసేది

**శమనుడు** :యముడు, మృత్యుదేవత

**శమి** :జమ్మి, పెసలు మొ.వాటిమీదిపొట్టు, శాంతుడు, ఉడిగినది, అణిగినది

**శమించు** :అణగిపోవు, శాంతించు, తగ్గిపోవు

**శయనగృహం** :నిద్రించే మందిరం, పడకటిల్లు

**శయనం** :పడక, నిద్ర, పొందు, సురతం

**శయ్య** :పరిచిన పరుపు, పడక, మంచం, పదాల కూర్పు

**శయ్యాగృహం** :సురతనివాసం, విశ్రాంతి గృహం, పడకటిల్లు

**శరం** :బాణం, రెల్లు, నీళ్ళు, గాయం, పెరుగు మేది మీగడ

**శరజుడు** :కుమారుడు

**శరణం** :రక్షణ, కాపాడే స్థానం, హింసించడం, ఇల్లు, చంపడం

**శరణాగతి** :నీవే దిక్కని భగవంతుని దృఢంగా నమ్మి ఆత్మార్పణం చేయడం,ప్రవృత్తి

**శరణార్థుడు** :కాందిశీకుడు, తనకు రక్షణ లేదనుకున్నపుడు ఒకదేశం లేదా ప్రాంతం నుంచి భయం మొ.వాటివల్ల ఇతరదేశాలకు వలస వచ్చేవాడు

**శరణార్థులపునరావవాసం** :అనాథాశ్రమం, ధర్మసత్రం

**శరణు** :ప్రాపు, దిక్కు, కాపాడేది, రక్షకం, ప్రపత్తి, శరణాగతి, నమస్కారం

**శరణుచొచ్చు** :శరణాగతిని పొందు

**శరణువేడు** :రక్షణకోరు, శరణుకోరు

**శరణ్యం** :రక్షణ, ఆశ్రయం, గాలి,వాయువు

**శరణ్యువు** :రక్షకుడు, మేఘం, గాలి

**శరత్కాలం** :ఆశ్వయుజ కార్తీక మాసాలు

**శరదృతువు** :వెన్నెలకాలం

**శరధి** :సముద్రం, అమ్ములపొది

**శరనిధి** :సముద్రం,అమ్ములపొది

**శరభం** :ఒంటెపిల్ల, ఏనుగుగున్న, సింహం కంటే బలమైన (ఎనిమిది పాదాలున్న జంతువు, మంత్రవిశేషం)

**శరవణభవుడు** :పాదాలను ఆశ్రయించిన వాడు, కుమారస్వామి

**శరీరం** :మేను, దేహం, గాత్రం

**శరీరపతనం** :దేహం పడిపోవటం, చావు

**శరీరమాలిన్యం** :మంకుబుద్ధి, శరీర సంబంధమైన మలినం

**శరీరి** :ప్రాణి, జంతువు, జీవుడు, మనుష్యుడు, శరీరం ఉన్నవాడు

**శర్కర** :చక్కెర, కండచెక్కెర,పటికబెల్లం, తునక, మొరం, మొరపనేల, పెంకు

**శర్వరి** :రాత్రి, సంధ్యాకాలం, పసువు, స్త్రీ

**శర్వాణి** :పార్వతి

**శలం** :ఈటె, ఏడుపంది ముల్లు,ఏడుపంది, ఒంటె

**శలకం** :సాలెపురుగు, పిట్ట

**శలభం** :మిడత, పతంగం, చిమ్మట

**శలాక** :గొడుగు మొ.వాటి కమ్మి, వీణ వాయించే కొడుపు, ఏదుపంది ఎముక బాణం, చిత్రకారుని కుంచె,విరిగిన ఎముకలను పైకి లాగే యంత్రం, మొలక, పాటిక, జూదమాడే పావు, అంగుళి, వేలు మంగచెట్టు

**శల్యం** :ఎముక, అస్థి, ముల్లు,బాణం, సలాక, విషం, మేకు, చిల్లకోల, ఏదుపంది, మంగచెట్టు

**శల్యుడు** :ఒకరాజు, నకుల సహదేవుల మేనమామ

**శవం** :పీనుగు, నీళ్ళు

**శవపంచాయితీ** :అసహజ పరిస్థితులలో మరణించిన వారి దేహాన్ని గ్రామీణాధికారి మొ. వారు నలుగురు సభ్యులతో కలిసి చేసే పరిశీలన

**శవవాహనం** :అడక, శవాన్ని తీసుకువెళ్ళే వాహనం

**శశకం** :కుందేలు

**శశధరుడు** :చంద్రుడు, శశి, శశాంకుడు, శశలాంఛనుడు

**శశంకమౌళి** :శిరస్సున చంద్రుణ్ణి ధరించే వాడు, శివుడు

**శశాంకుడు** :శశధరుడు

**శశి** :చంద్రుడు, కర్పూరం, ఒకటి అనే సంఖ్యకు సంకేతం

**శశికాంతం** :కలువ, చలువరాయి, చంద్రకాంతమణి

**శశిభృతు** :శివుడు, చంద్రధరుడు

**శశిశేఖరుడు** :శివుడు

**శశ్రుషు** :వైద్యం అందించేవాడు, స్త్రీ, తల్లి, మాత

**శష్కులి** :చక్కిలం, బయటి చెవి

**శస్త్రం** :ఆయుధం, పనిముట్టు, ఇనుము ఉక్కు, స్తోత్రరూపమైన ఒక మంత్రం కంఠపాఠం చేయడం, వల్లెవేయడం

**శస్త్రకారుడు** :ఆయుధాలను చేసేవాడు

**శస్త్రధరుడు** :ఆయుధాలు చేతిలో ధరించే వాడు

**శస్త్రి** :చురకత్తి

## శా

**శాండిల్యం** :ఒక శిల్ప సూత్రగ్రంథం, భక్తి సూత్రగ్రంథం, అగ్ని, మారేడు బిల్వం

**శాంతం** :ఓర్పు, తాలిమి, సహనం, ఆనందం, ఉపశమనం, శృంగారాదులైన తొమ్మిది రసాల్లో ఒకటి విణ. ప్రసన్నమైనది, నయంచేయబడినది, మాటు మణిగినది, తొలగినది, వికారంలేనిది, మెల్లనిది, సుందరమైనది, తగ్గినది

**శాంతనవుడు** :శంతనుని కుమారుడు, భీష్ముడు

**శాంతి** :శయం, కామక్రోధాదులు లేక పోవడం,ఊరట, చల్లారడం, మానడం నయంకావడం, కీడు తొలగటానికి చేసే హోమాది కృత్యం, ఉడుకువ, మేలు శుద్ధి, సుఖం, ఉపశమనం, నెమ్మది

**శాంతుడు** :రాగద్వేషాలు లేనివాడు, ఓరిమి గలవాడు, కోపం చల్లారినవాడు

**శాంబరి** :రతీదేవి, మాయ, ఇంద్రజాలం

**శాంభవి** :పార్వతి, నల్లగరిక

**శాకం** :కూర, తినడానికి ఉపయోగించే ఆకుకాయ–పువ్వు–దుంప మొ. వండిన కూర, సత్తువ, శక్తి దిరిసెనం, టేకుచెట్టు, శకులనే ఒకజాతి, ఒకద్వీపం

**శాకవృక్షం** :పరంపరగా కొందరిచే అనుసరింపబడిన వేదభాగాలు, గ్రంథంలో ఒకభాగం

**శాకిని** :దుర్గకు చెలికత్తె అయిన ఒకదేవత, ఒక పిశాచస్త్రీ, కూరలు పండించే పొలం, పెరుగు తోటకూర

**శాక్తుడు** :శక్తిని పరమదైవంగా పూజించే వాడు, శాక్తేయుడు

**శాఖ** :పరిపాలనా విభాగం, చెట్టుకొమ్మ, చెయ్యి, రాతిదూలం, భాగం, కమ్మీ వేదంలోని ఒక విభాగం, ఒకతెగ

**శాఖలువారు** :కొమ్ములుసాగు వ్యాపించు, విస్తరిల్లు

**శాఖి** :వృక్షం, వేదం, తురక, అంతర్భాగాలు కలది

**శాటి** :బట్ట, దుప్పటి, యతులు మొ.వారిబట్ట

**శాటిక** :బట్ట, దుప్పటి, యతులు మొ.వారిబట్ట

**శాతం** :రెండు రాశుల మధ్యగల నిష్పత్తిని వందతో గుణిస్తే వచ్చేఫలం, సంతోషం, సుఖం, పదునుపెట్టినది, వాడిచేసినది, కృషించినది, బలంలేనిది, అందమైనది

**శాతకుంభం** :బంగారు, ఉమ్మెత్త, గన్నేరు, శతకుంభ పర్వతాన పుట్టినది

**శాతోదరి** :సన్నని నడుమున్న స్త్రీ, చక్కని స్త్రీ

**శాత్రవుడు** :పగవాడు, శత్రువు

**శాద్వలం** :పచ్చిక గలది, లేతగడ్డితో నిండినది, ఆకుపచ్చనిది

**శాపం** :అనిష్టం కలగాలని తిట్టేతిట్టు, ఆన, ఒట్టు, శపథం, తిట్టు, నిషేధం, ఉపద్రవం

**శాపించు** :తిట్టు

**శాబకం** :కూన, పిల్ల, శిశువు

**శాబ్దికుడు** :వైయాకరణుడు, నిఘంటుకర్త, శబ్దశాస్త్రం తెలిసినవాడు

**శామని** :శాంతి, వధ

**శారద** :సరస్వతి, గౌరి, పార్వతి

**శారదగాడు** :సరస్వతిని అధ్యయనం చేసేవాడు

**శారీరం** :కంఠస్వరం, వృషభం, మలం, దేహానికి సంబంధించినది

**శార్కరం** :గులక రాళ్ళగది మొ.

**శార్దూలం** :పెద్దపులి, చిరుతపులి, శరభమృగం, ఏట్రింతపక్షి, ఒక వృత్తం శ్రేష్ఠమైనది

**శార్వరి** :రాత్రి, శర్వరి, ప్రభవ మొ. అరవై సంవత్సరాల్లో ముప్పైనాలుగోది

**శాల** :ఇల్లు, గృహం, చావడి, ఇంటిలోని కొంత భాగం, చెట్టు పెద్దకొమ్మ

**శాలి** :మరదలు, శ్యాలి, వరి, పునుగుపిల్లి, గంధమార్జాలం, నల్లజీలకర్ర ఒప్పారేది, కలిగిఉన్నది, ఇంటికి సంబంధించినది

**శాలికుడు** :సాలెవాడు, తంతువాయుడు

**శాలీనుడు** :దిట్టతనం లేనివాడు, పోలిక ఉన్నవాడు

**శాల్మలి** :గరుత్మంతుడు, బూరుగుచెట్టు

**శాశ్వతం** :స్వర్గం, నిత్యం, నిత్యమైనది, స్థిరమైనది, జాతి సిద్ధమైనది, స్థిరంగా, నిత్యంగా

**శాశ్వతుడు** :శివుడు, విష్ణువు, పరమాత్మ, బ్రహ్మ, సూర్యుడు, ఒక కోశకారుడు స్థిరమైనవాడు, నిత్యమైనవాడు

**శాసనం** :ఆజ్ఞ, పరిపాలన, ఏలుబడి, రాజు తాను దానం చేసిన భూమికి రాసిచ్చిన ఆజ్ఞ, అదుపుపత్రం, శిక్షించడం, చట్టం, ఏర్పాటు, బోధ

**శాసనమండలి** :ఎగువసభ, శాసన నిర్మాణానికి అనుభవజ్ఞులతో కూడిన సభ

**శాసనసభలు** :చట్టాలు చేయడానికి సవరించడానికి అధికారం ఉన్న ప్రజాప్రతినిధుల సభలు

**శాసనహరుడు** :రాయబారి

**శాసించు** :ఆజ్ఞాపించు, శిక్షించు, తిట్టు

**శాస్త** :బుద్ధుడు, తండ్రి, రాజు, ఉపాధ్యాయుడు, ఆజ్ఞాపించేవాడు, ఏలేవాడు

**శాస్తి** :ఆజ్ఞ, శాస్త్రం, శిక్ష, ప్రతీకారం, ఏలుబడి, పాలనం, తప్పు సవరించడం

**శాస్త్రం** :చట్టం, వేద విహిత వాక్యం, ఆయా విషయాలను సమగ్రంగా చర్చించి తత్త్వం నిరూపించే నిబంధం, జ్ఞానం, ఆజ్ఞ, పాతకథ

**శాస్త్రజ్ఞుడు** :శాస్త్రం తెలిసినవాడు, పండితుడు

**శాస్త్రవిదుడు** :శాస్త్రం తెలిసినవాడు

**శాస్త్రి** :విద్వాంసుడు, శాస్త్రాలచేత విహిత మైనది, ప్రామాణికమైనది, శాస్త్ర సంబంధమైనది

**శాస్త్రీయం** :శాస్త్రంచేత విహితమైనది, ప్రామాణికమైనది, శాస్త్ర సంబంధమైనది

## శి

**శింజితం** :నగల చప్పుడు, ఆభరణాల ధ్వని

**శింజిని** :వింటినారి, కాలి అందె, నూపురం

**శిక్ష** :దండనం, శాస్తి, విద్యాభ్యాసం, ఆకలింపు చేసుకునే కోర్కె, అభ్యాసం, శాస్త్రవిజ్ఞానం, అణకువ,వినయం, వేదాంగాలు ఆరింటిలో ఒకటి, వర్ణోచ్చారణ పద్ధతిని తెలిపే గ్రంథం

**శిక్షకుడు** :ఉపాధ్యాయుడు, గురువు, నేర్పేవాడు, దండించేవాడు

**శిక్షించు** :దండించు, దిద్దు, మందలించు

**శిఖ** :జుట్టు, ముడి, కొప్పు, సిగ, కొండకోన, పర్వతశిఖరం, ధార, వాడి అయిన అంచు, బట్టకొంగు, ఊడ, వస్త్రాంచలం, కొమ్మ, అగ్గిమంట, జ్వాల, నెమలిపింఛం

**శిఖండకం** :పిల్లజుట్టు, నెమలిపురి

**శిఖండి** :మొండివాడు, మొండిది, అమ్ము, బాణం, విష్ణువు, దృష్టద్యుమ్నుని అన్న, నెమలి, నెమలిపురి, కోడి

**శిఖరం** :కొన, అగ్రం, చివర, కొండకొన, చెట్టుకొన, మంచంకోడు,కొన, పండిన దానిమ్మ విత్తువంటి కెంపుతునక, జుట్టు, చంక, మల్లెమొగ్గ, కత్తివాదర

**శిఖరి** :కొండ, చెట్టు, తీతువుపిట్ట, కుదురకం అనే గంధద్రవ్యం, జొన్న

**శిఖి** :అగ్ని, నెమలి, కోడి, చెట్టు, కేతుగ్రహం, బాణం, ఎద్దు, గుర్రం, సిగ ఉన్నవ్యక్తి, గర్వం ఉన్నవాడు, పర్వతం

**శిఖిమండనం** :పిల్లజుట్టు, కూకటి

**శిఖిముఖి** :చెకుముకి రాయి

**శితం** :వాడిఅయినది, బక్క అయినది, సన్నమైనది

**శితి** :భూర్జపత్ర వృక్షం, తెలుపురంగు, నలుపు రంగు, తెల్లనిది, నల్లనిది

**శితికంఠుడు** :శివుడు, కరకంఠుడు

**శిథిలం** :చితికినది, ధ్వంసమైనది, పాడైనది, నాశనమైనది, గట్టిదనం లేనిది, వదులైనది, ఊడినది, జాలి, కట్టువీడినది, దిట్టతనంలేనిది, పనికిమాలినది, శ్రద్ధ లేనిది, అస్పష్టమైనది, మెల్లనిది

**శిపివిష్ణుడు** :బట్టతలవాడు, శివుడు, విష్ణువు, కుష్ఠరోగి

**శిబిరం** :తాత్కాలికంగా అపన్నులను ఆదుకోడానికి ఏర్పాటుచేసిన నివాసం, దండు, విడిసిన చోటు, విడిది, డేరా

**శిరం** :తల, శిరస్సు

**శిరఫలం** :కొబ్బరిచెట్టు

**శిరసావహించు** :తలవంచు, వినతుడగు, ఆమోదం తెలుపు, నెత్తిన పెట్టుకొను, నమ్మతించు, పూజ్యభావంతో అంగీకరించు

**శిరస్త్రం** :శిరస్త్రాణం, బొమిడికం

**శిరస్త్రాణం** :ఇనుపటోపి, తలపాగ, శిరస్కం, శీర్షత్రాణం

**శిరస్స్నానం** :తలస్నానం, తలంటుస్థానం

**శిరస్సు** :తల

**శిరాలుడు** :ఉబ్బునరాలు ఉన్నవాడు

**శిరీషం** :దిరిసెన పువ్వు

**శిరోగృహం** :చంద్రశాల, మిద్దెయిల్లు

**శిరోజం** :తలవెంట్రుక

**శిరోభాగం** :తలభాగం

**శిరోభారం** :తలనొప్పి, తలబరువు

**శిరోమణి** :శిరోరత్నం, చూడామణి, తలమానికం, శ్రేష్ఠమైనది

**శిరోరుహం** :తలవెంట్రుక

**శిల** :రాయి, సానరాయి, రక్తపాషాణం, కర్పూరం, గడపకింద తొక్కుడుకమ్మి, సెలయేరు, నరం, సిర

**శిలాత్మజం** :రాతి సంబంధమైనది

**శిలాపట్టం** :సన్నని కల్లు, నూరే రాయి

**శిలాపుత్రం** :రుబ్బురాయి, పొత్రం

**శిలాయుగం** :మానవుడు ఆయుధాలకూ పాత్ర సామాగ్రికి రాతిని ఉపయోగించినకాలం

**శిలాస్ఫటికం** :రాతిగుండు, తుమ్మెద, మన్మథుడు

**శిలి** :గడపకమ్మి, కంబంకొన, ఒక జాతి చేప, బాణం, ఆడకప్ప, ములికికొన బుజ్జరి చెట్టు

**శిలీంధ్రశాస్త్రం** :పుట్టగొడుగులు మొ.వాటి గురించి తెలిపే శాస్త్రం

**శిలీముఖం** :బాణం, తుమ్మెద, మన్మథుడు

**శిలీముఖుడు** :బాణం, తుమ్మెద, మన్మథుడు

**శిలోచ్చయం** :కొండ, పర్వతం

**శిల్పం** :కళ, నేర్పు, ఆకారం, సృష్టి, బొమ్మలు వేయడం, చెక్కినబొమ్మ

**శిల్పకారుడు** :కళాకారుడు, స్వర్ణకారుడు, బొమ్మలు వేయడం మొ.చేతిపనులు చేసేవాడు

**శిల్పి** :చిత్తరువులు మొ చేతిపనులు చేసేవాడు, రాతిని చెక్కేవాడు, కళలో నేర్పున్నవాడు

**శివ** :పార్వతి, ముక్తి, మోక్షం, అదృష్టవంతురాలైన స్త్రీ, నక్క, ఉసిరిక, కరక, జమ్మి, చిరుబొద్ది, గరిక,పసుపు, మోక్షానందం, గోరోచనం

**శివం** :శుభం, సుఖం,బలం, వేదం, మోక్షం, ఒక గ్రహయోగం, తియ్య మామిడిచెట్టు, మేరు, శుభకరం,దేవతావేశం

**శివంకరుడు** :శివకరుడు, మేలుచేసేవాడు, క్షేమంకరుడు, మంగళకర్త

**శివకం** :కట్టుకొయ్య, పశువులను కట్టే గూటం, మేకు, శూలం

**శివపదం** :కైలాసం

**శివప్రియం** :శివుడి మీద బుద్ధి

**శివభక్తుడు** :శివుని సేవించేవాడు

**శివశేకరం** :చంద్రుడు

**శివసత్తి** :పార్వతి, ఒక గ్రామదేవత, అమ్మ వారు పూనిన మనిషి

**శివాలయం** :శివునిగుడి, వల్లకాడు, శ్మశానం, ఎర్రతులసి

**శివుడు** :మహాదేవుడు, ముక్కంటి, ఈశ్వరుడు

**శిశిరం** :నీహా, మంచు, మాఘుపాల్గుణ మాసాల్లో వచ్చే రుతువు, చలికారు

**శిశిరకరుడు** :చంద్రుడు

**శిశునాగం** :పిల్ల ఏనుగు, ఏనుగుగున్న

**శిశువు** :పసిబిడ్డ, బాలుడు, శిష్యుడు, పశు పక్ష్యాదుల పిల్ల, ఆరేళ్ళ వయసున్న ఏనుగుగున్న, కొంచెమైనది, పసిపిల్లలకు సంబంధించినది

**శిశుసంరక్షణ** :పిల్లల బాగోగులు చూడటం

**శిశుసంరక్షణశాల** :పిల్లల్ని జాగ్రత్తగా చూసే చోటు, చిన్నపిల్లల వైద్యశాల

**శిశ్నం** :పురుషుల జననేంద్రియం, మగగురి, తోక

**శిష్టుడు** :అతిముఖ్యమైన వ్యక్తి, విద్యావంతుడైన వ్యక్తి, ఉపదేశకుడు, సదాచారసంపన్నుడు, ఆజ్ఞాపింప బడినవాడు, విద్య బోధింపబడినవాడు, గౌరవింప దగినవాడు

**శిష్యుడు** :గురువు దగ్గర విద్యనేర్చుకొనేవాడు, మంత్రోపదేశం పొందినవాడు, నేర్ప దగినవాడు, శిక్షణీయుడు

**శిస్తు** :భూమి పన్ను, భూస్వామికి కౌలుదారు ఇచ్చేసొమ్ము

## శీ

**శీఘ్రం** :ఆలస్యం లేకపోవడం, అవలంబం, వడి, వేగం, వడి ఉన్నది, వేగవంతమైనది

**శీతం** :చలి, నీరు, మంచు, కఫ, లవంగపట్ట, దాల్చినచెక్క, కర్పూరం, చల్లనిది, చురుకుదనం లేనిది, సోమరి

**శీతకం** :చలికాలం, ద్రవబాష్పాలను శీతలీకరించి ద్రవంగా మార్చడానికి ఉపయోగించే పరికరం, చల్లని వస్తువు, తేలు, శీతం, చల్లనిది

**శీతకరుడు** :చందమామ, చలివెలుగు, శీతకిరణుడు, శీతధీధితి, శీతభానుడు, శీతాంశుడు, శీతాంశువు

**శీతకాలం** :చలికాలం

**శీతకిరణుడు** :శీతకరుడు, చల్లని కిరణాలు గలవాడు, చంద్రుడు

**శీతనగం** :మంచుకొండ
**శీతమండలం** :చల్లని ప్రదేశం
**శీతమయూఖుడు** :చంద్రుడు
**శీతయుద్ధం** :మంచుయుద్ధం
**శీతర్తువు** :దీపం
**శీతలం** :చందనం, ముత్యం, చలికాలం, తామరపువ్వు, వట్టివేరు, ఒకపర్వత ధాతువు, కర్పూరం, దేవదారు చెట్టు బంక, సంపంగి చల్లనిది, ప్రసన్నమైనది
**శీతలఫలం** :మంచిపండు, చల్లని పండు
**శీతలీకరణం** :చల్లబరుస్తూ తాపక్రమాన్ని తగ్గించడం
**శీతలుడు** :చంద్రుడు
**శీతాంశుడు** :చంద్రుడు
**శీతాంశువు** :చల్లని కిరణాలు గలవాడు చంద్రుడు
**శీతాద్రి** :హిమాలయపర్వతం, చలిమల
**శీతాద్రినందనుడు** :హిమవంతుని పుత్రుడు, మైనాకుడు
**శీతోష్ణస్థితి** :ఒక ప్రదేశంలోని సగటు వాతావరణ స్థితి
**శీధువు** :మద్యం, సారా, పక్వమైన చెరుకురసంతో చేసిన కల్లు, ఏనుగు చెక్కిళ్ళలోని మదం
**శీభ్యం** :ఎద్దు
**శీర్ణపాదుడు** :శనైశ్చరుడు, మందగ్రహం
**శీర్షం** :తల, శిరం, పైభాగం, ముందువైపు, కొన
**శీర్షకం** :శిరస్త్రాణం, కిరీటం, రాహువు, రాహుగ్రహం
**శీర్షకుడు** :రాహువు
**శీర్షకోశం** :తలనొప్పి
**శీర్షిక** :వ్యాసం మొ.వాటికి ఉంచే పేరు
**శీలం** :స్వభావం, నడత, కొండచిలువ, అజగరం, నడవడి, ప్రవర్తనం, సత్ప్రవర్తనం, మంచి నడవడి, మంచి గుణం, రాగద్వేషాలను విడవటం, సౌందర్యం, అభ్యాసం, అలవాటు, చక్కదనం
**శీలవతి** :మంచినడవడిగలది, సత్ప్రవర్తన గలది, మంచిస్త్రీ
**శీవం** :కొండచిలువ

## శు

**శుంఠ** :మొద్దు, ఎంబెన్న, చదువు రానివాడు, మూఢుడు, బోయవాడు, శుంఠుడు
**శుంఠి** :సొంటి, ఉడకబెట్టి ఎండబెట్టిన అల్లం కొమ్ము
**శుంఠుడు** :మూఢుడు
**శుండకుడు** :సారాయి కాచేవాడు, సారాయి అమ్మేవాడు, కల్లు అమ్మేవాడు
**శుండాలం** :ఏనుగు
**శుంభం** :తాడు
**శుకం** :చిలుక, దిరిసెనచెట్టు, ఇనుపటోపి, తలపాగ, బట్ట, వస్త్రం, బట్టఅంచు
**శుకప్రియ** :నేరేడు, జంబూవృక్షం, ఒకజాతి చెట్టు
**శుకవాహుడు** :మన్మథుడు
**శుకుడు** :వ్యాసపుత్రుడు, శుకమహర్షి
**శుక్తం** :మాంసం, పులికడుగు, పులుసు, పవిత్రమైనది, పులిసినది, కలుసు కొన్నది, ఒంటరిది, నిర్జనమైనది

**శుక్తి** :ముత్తెపుచిప్ప, శంఖం, నత్తగుల్ల, పుర్రె పెంచిక, గుర్రంసుడి, ఎముక సఖమనే గంధ ద్రవ్యం

**శుక్తిమణి** :కులపర్వతం

**శుక్త్యంబుబిందున్యాయం** :ముత్యపుచిప్పలో పడిన నీటిచుక్క ముత్యం లాగా మారటం

**శుక్రం** :వీర్యం, రేతస్సు, కంటిపువ్వు, సారం, బంగారం, వన్నె, వెలుగు, నీరు, జ్యేష్ఠమాసం, మెరిసేది, తెల్లనిది, అచ్చమైనది

**శుక్రకోశం** :వృషణం, శుక్రరేణువు

**శుక్రగృహం** :చిత్రాలయ నివాసం, శుక్ర మహర్షి, గృహం, జ్యేష్ఠమాస కాలం, అగ్ని

**శుక్రాచార్యుడు** :వ్యాస పుత్రుడు, శుక్రమహర్షి

**శుక్రజననం** :శుక్రనక్షత్రోదయం

**శుక్రుడు** :రాక్షసుల గురువు, శుక్రాచార్యుడు, అగ్ని, శుక్రగ్రహం

**శుక్ల** :అరవై తెలుగుసంవత్సరాలలో మూడోది, సరస్వతి, తెల్లనికాంతి గలది స్త్రీ, పటికబెల్లం

**శుక్లం** :వెండి, వెన్న, కంటిపువ్వు జబ్బు, పులికడుగు, రేతస్సు, వన్నె, తెలుపు, నెలలో పున్నమి వరకు ఉండే పదిహేను రోజుల భాగం, తెల్లఆముదం చెట్టు, విష్కంభం మొ. యోగాలలో ఒకటి

**శుక్లపక్షం** :నెలలోని శుద్ధపక్షం, కొంగ, చంద్ర వృద్ధికాలం

**శుక్లయజుర్వేదం** :యజుర్వేదంలో పూర్వ భాగం

**శుచి** :శుద్ధత, శుభ్రత,చిచ్చు, అగ్ని, తెలుపు, పవిత్రత, మడి, బ్రాహ్మణుడు, పరిశు ద్ధుడైన వ్యక్తి, శివుడు

**శుచిత్వం** :పవిత్రమైనది

**శుద్ధం** :పవిత్రమైనది, పరిశుద్ధాత్మం, మిరియం, ఇందుప్పు స్వచ్ఛమైనది, పవిత్రమైనది, తెల్లనిది ప్రకాశమాన మైనది, మచ్చలేనిది యోగ్యమైనది, తప్పులేనిది

**శుద్ధగతిశాస్త్రం** :భౌతిక శాస్త్రంలో ఒక విభాగం

**శుద్ధజ్ఞానం** :సులభమైన జ్ఞానం, పవిత్రమైన జ్ఞానం

**శుద్ధాంతం** :స్త్రీ, రాజ్ఞి, రాణి,అంత:పురం

**శుద్ధి** :స్వచ్ఛత, కడగడం, కాంతి, పరిశుభ్రత, పవిత్రత, మైలవిడుపు, అశౌచాంతం, వైదికకర్మలు అభియోగంలో దోషికాదని చేసే విడుదల

**శునకం** :కుక్క

**శుభ** :వన్నె, వెలుగు, కోరిక, చక్కదనం, గోరోచనం, పసుపు, దేవసభ, తెల్లగరిక, జమ్మి, ప్రియంగు లత

**శుభం** :క్షేమం, మంగళం, మేలు, సౌఖ్యం, నీరు, ఒక నగ, పరిమళం గలది ఒకజాతి కొయ్య, ఒక యోగం, మేక, చక్కనిది, మెరిసేది, సుఖమైనది, మంచిది, మేలుచేసేది, శుభప్రదమైనది

**శుభకరుడు** :చంద్రుడు

**శుభకృత్తు** :ప్రభవాదులైన అరవై సంవత్సరాల్లో ఆరోది, మేలుచేసేది

**శుభదం** :రావిచెట్టు, మేలు కలిగించేది

**శుభాంగి** :అందగత్తె, చక్కని స్త్రీ, మన్మథుని భార్య, రతి, కుబేరుని భార్య

**శుభాంగుడు** :అందగాడు, సుందరుడు
**శుభాకాంక్షలు** :శుభం కలగాలని కోరుతూ అనే మాటలు, శుభం కలగాలని తెలియజేసే కోరికలు
**శుభాశుభం** :మంచిచెడ్డలు
**శుభ్రం** :తెలుపు, ఒకగ్రహయోగం తెల్లనిది, ప్రకాశించేది
**శుభ్రంచేయు** :శుద్ధిచేయు
**శుభ్రపరచు** :శుద్ధిచేయు
**శుల్కం** :ఉంకువ, వరుడు, వధువుకిచ్చే ధనం, పెళ్ళికట్నం, సుంకం, పన్ను లాభం, వెల, మూల్యం, కుక్క సుంకం, ఉంకువ, వేశ్యకిచ్చేధనం
**శుల్కాధికారి** :పన్నులు వసూలుచేసే అధికారి
**శుశ్రూష** :సపర్య, సేవ, కొలువు, వినాలనే కోరిక, చెప్పడం, వినయం, ఆదరం, శుశ్రూషణం
**శుష్కం** :ఎండినవస్తువు (పుల్ల, పిడక మొ॥) ఎండినది, వట్టిది, ఎండినది శుష్కించినది, సారం లేనిది, తగినకారణం లేనిది, వ్యర్థమైనది
**శుష్కపరీక్షణ** :ఎండ, ఇంకి పోయినట్టిది, అగ్నిపరీక్ష
**శుష్కఫలం** :కండ లేని కాయ, ఎండినపండు
**శుష్కవృక్షం** :ఎండినచెట్టు, నశించిన చెట్టు
**శుష్కించు** :ఇంచు, ఎండు, సన్నగిల్లు
**శుష్కోపవాసం** :ఎండకాల ఉపవాసం, దారిద్ర్యం
**శుష్మం** :సత్తువ, తేజస్సు, పరాక్రమం, నిప్పు, చిత్రమూలం, పిట్ట, గాలి, కిరణం

## శూ

**శూకం** :తేలుకొండి, పందివెంట్రుక, వాడి అయన కొన, కొన్నిపురుగులపై ఉండే ముల్లు వంటి రోమం, నురుగు, సారా పొంగు, కనికరం, మృదుత్వం, కొన్ని జాతులవడ్లు
**శూద్రకులం** :నాల్గవజాతి
**శూద్రుడు** :నాలుగో జాతివాడు
**శూన** :వధస్థానం, అంగుడి, కొండనాలుక
**శూన్యం** :సున్న, బయలు, గాలి తీసిన చోటు, మిన్ను, ఆకాశం, బ్రహ్మం, చెవిపోగు వట్టిది, పాడుపడినది, ఉదాసీనమైనది, ఉత్సాహం లేనిది
**శూన్యప్రదేశం** :ఏమీ లేని చోటు, ఆకాశం, అవకాశం, సున్న, బిందువు
**శూన్యవాది** :శూన్యమే సర్వకారణమనే బుద్ధుడు
**శూరం** :సింహం, అడవిపంది, కుక్క, కోడి, మద్దిచెట్టు, జిల్లేడు చెట్టు చిత్రమూలం
**శూరుడు** :వీరుడు, సూర్యుడు, యుద్ధంవల్ల భయుం లేనివాడు, ధైర్యవంతుడు పరాక్రమం ఉన్నవాడు
**శూర్పకర్ణుడు** :గణపతి, విఘ్నేశ్వరుడు
**శూర్పణఖ** :జటలవంటి గోళ్ళుకలది, రావణాసురుని చెల్లెలు, ఒకానొక రాక్షసి
**శూలం** :త్రిశూలం, ఈటె, కొర్రు, పెనుబాధ, కడుపునొప్పి, డొక్క లోని పోటు, చావు, వాతరోగం, టెక్కెం, ఒక యోగం, అమ్మడం, అమ్మదగిన వస్తువు

**శూలధరుడు** : శివుడు
**శూలభృక్కు** :పార్వతి, శివుడు
**శూలవ్యాధి** :కడుపునొప్పి
**శూలి** :రుద్రుడు, శివుడు, ఈటెగాడు, కుందేలు, డొక్కలో నొప్పి ఉన్నవాడు, శూలం ధరించినవాడు

## శృ

**శృంఖల** :సంకెల, బేడీ, ఎనుపగొలుసు, ఏనుగు కాలిగొలుసు, మొలనూలు, స్త్రీలనడికట్టు కొలత, గొలుసు, వరస, పరంపర
**శృంగం** :కొమ్ము, ఏనుగుదంతం, పర్వతశిఖరం, కొండకొమ్ము, ఇంటికప్పు, అగ్రం, చిమ్మెనగొట్ట, గొట్టం, గొప్పతనం, ఎత్తు, ఔన్నత్యం, దొరతనం, చంద్రలేఖకొన, స్త్రీ చన్ను, గుబ్బ, నీటి ఊట, ఒకసేనావ్యూహం, ఆత్మాభిమానం, కామోద్రేకం, తామరపువ్వు
**శృంగనాదం** :పొడదుప్పి కొమ్ముతో చేయబడిన యోగుల సుషిర వాద్య విశేషం, సింగివాదం
**శృంగారం** :నవరసాల్లో ఒకటి, కామం, అందం కోసం చేసుకొనే అలంకారం
**శృంగారచేష్ట** :పరస్పరానురాగాన్ని వ్యక్తీకరించే నాయికా నాయకుల చేష్ట
**శృంగారి** :కాముకుడు, విటుడు, ఏనుగు, పోకచెట్టు, విడెం, తాంబూలం, రత్నం, అలంకారం, కైసేత, శృంగారం గలవాడు, సౌందర్యవంతుడు
**శృంగారించు** :అలంకరించు, సింగారించు
**శృంగి** :పర్వతం, నగలకు ఉపయోగించే బంగారం, మందుకుపయోగించే వేరు, ఏనుగు, చెట్టు, మేషం, ఎద్దు, శివుడు, శివుని పరిచారకులలో ఒకడు
**శృంగిణి** :ఆవు, ధేనుడు

## శే

**శేఖరం** :సిగదండ, తురాయి, కిరీటం, నగ, సిగ, కొండకొమ్ము, కొన్ని పక్షుల నెత్తిపై ఉండే తురాయి వంటి జుట్టు, లవంగం
**శేవలిని** :ఏరు, నది, శైవలిని
**శేష** :పెసలు, అనుగ్రహ పూర్వకంగా ఇచ్చే అక్షతలు, ప్రసాదం
**శేషం** :మిగులు, అవశేషం, అవసరానికన్నా ఎక్కువైన ద్రవ్యం, చెప్పక విడిచిన విషయం, తెరిపి, ఎంగిలి, దేవతాదులకు, నివేదితమైన పదార్థం ఫలితాంశం, చంపడం, ఏనుగు, అప్రధానమైన వస్తువు, అంగం, మిగిలినది, అవశిష్ట మైనది, తక్కినది, అన్యమైనది, చెప్పిన దాని కంటే వేరైనది
**శేషగిరి** :తిరుమల, శేషాద్రి
**శేషనగం** :పాముతలపై ఉండేమణి, మణికాంతం
**శేషవస్త్రం** :ప్రముఖులు దైవదర్శనానికి వచ్చినపుడు దేవాలయాధికారులు గౌరవ సూచకంగా బహూకరించే వస్త్రం
**శేషశయనం** :పాము పడగ, ఆదిశేషుని పాన్పు
**శేషశయనుడు** :విష్ణువు, శేషుడే శయ్యగా కలవాడు

**శేషశయ్య** :శేషుడనే శయ్య
**శేషసాయి** :విష్ణువు, ఆదిశేషుడు పక్కగా గలవాడు
**శేషశైలం** :తిరుమల,శేషాద్రి
**శేషసిద్ధాంతం** :శేషించినది, మిగిలినది, మిగులు, విషయం, ఒకనొకగణిత సిద్ధాంతం
**శేషాంత్రం** :చిన్నపేగులలో అంత్రముఖం తరువాత ఉన్నభాగం
**శేషాచలం** :తిరుమల
**శేషాద్రి** :తిరుమల
**శేషాధికారాలు** :మిగిలి వున్న అధికారాలు
**శేషాహి** :ఆదిశేషుడు అనేపాము
**శేషుడు** :వెయ్యితలల సర్పం, బలరాముడు, పతంజలి మహర్షి, లక్ష్మణుడు

## శై

**శైత్యం** :చలి, చలవ, జలుబు
**శైత్యోపచారం** :విరహం పొందిన వారికి చల్లదనం కోసం చేసేసేవ
**శైథిల్యం** :కొండలు మొ. చూర్ణంకావడం, గట్టితనం లేకపోవడం, పాడుబడటం, దౌర్బల్యం
**శైలం** :పర్వతం, కొండ,రసాంజనం, రాపువ్వు, వెలిగారం, సాంబ్రాణి, రాళ్ళగుట్ట, పెద్దరాయి, పెనుబండ, ఆనకట్ట, కఠినమైన, శిలామయమైన
**శైలజ** :పార్వతి, గిరిజ, గజపిప్పలి
**శైలధన్వుడు** :మేరు పర్వతం విల్లుగా గలవాడు, శివుడు
**శైలధరుడు** :శ్రీకృష్ణుడు
**శైలపతి** :హిమాలయం, పర్వతరాజు
**శైలరాజం** :హిమాలయ పర్వతం
**శైలసుత** :పార్వతి
**శైలాలి** :నటుడు, నట్టువుడు
**శైలూషి** :నటి, ఆటకత్తె, నర్తకి
**శైవలిని** :ఏరు, నది, శేవాలిని
**శైవాలిని** :ఏరు, నది, శేవాలిని
**శైవుడు** :శివమతస్థుడు

## శొ

**శొంఠి** :ఎండిన అల్లం
**శొకం** :దు:ఖం, ఏడ్పు, రోదన, స్థాయి భావాల్లో ఒకటి

## శో

**శోకించు** :ఏడ్చు, వగచు, దు:ఖించు, రోదించు, తపించు
**శోచనీయం** :దు:ఖించదగినది, జాలి పడదగినది, విచారించదగినది, చింతించ దగినది
**శోచిస్సు** :సూర్యకిరణం, వెలుగు
**శోటీర్యం** :పరాక్రమం, శౌర్యం
**శోఠం** :పావురం
**శోణం** :ఎరుపు, ఎఱ్రనిగుర్రం, గంగానదికి ఉపనది, ఒకజాతి చెరుకు, కుజగ్రహం, రత్నం, నెత్తురు, సిందూరం
**శోణితం** :నెత్తురు, కుంకుమ, ఎరుపు, ఎఱ్రనిది
**శోదకుడు** :చక్కగా విమర్శించేవాడు, పావనం చేసేవాడు, వెదికేవాడు, సరిదిద్దేవాడు, శుభ్రం చేసేవాడు

**శోదన** :శుద్ధిచేయటం, వెదకటం, పరిష్కరించటం, నిష్ఠ, పరిశీలనం, తప్పుదిద్దటం

**శోదనం** :పరిష్కరించడం, వెతకడం, కడగడం, తప్పుదిద్దటం, నేరం నిరూపితం కానందువల్ల విడిచిపెట్టడం, బాగుచేయడం, (ఆరు ద్రవాల్లో లోహాన్ని శుద్ధిచేయుటం, సరైన నిర్ణయం, ప్రాయశ్చిత్తం, తీసివేత, అన్నభేది, పేడ, పీయి, సున్నం)

**శోధనచేయు** :వెదకు, పరీక్షించు

**శోధననాళం** :పవిత్రం చేసే గొంతు

**శోధించు** :వెదకు, శుద్ధిచేయు

**శోధితం** :కడగబడినది, మురికిపోయినది, వెదకబడినది, సరిచేయబడినది, పవిత్రం చేయబడినది

**శోఫ** :వాపురోగం, ఒళ్ళువాచే జబ్బు, నంజువ్యాధి, ఆహారంలో మాంస కృత్తుల లోపం వల్ల కలిగేవ్యాధి, శరీరంపై తెల్లనిమచ్చలు ఏర్పడటం

**శోభ** :కాంతి, ప్రకాశం, వెలుగు, దీప్తి, వస్త్రభూషణాది ప్రయుక్తమైన వన్నె, కోరిక, అందం, ప్రతిభ, సౌందర్యం, రంగు, పసుపు, గోరోచనం

**శోభన** :చక్కని స్త్రీ, గుణవంతురాలైన స్త్రీ, గోరోచనం

**శోభనం** :పునస్సంధానం, గర్భాదాన సంస్కారం, గ్రహం, సూర్యాదికం, అందం, నగ, సుగుణం, తగరం, తామరపువ్వు, సుఖ, శాంత్యర్థకమైన ఒక హోమం, విష్కంభం మొ.వాటిలో అయిదోయోగం

**శోభించు** :ప్రకాశించు, శోభిల్లు

**శోభితం** :అలంకరింపబడినది, ప్రకటిత మైనది, చక్కనిది

**శోభిల్లు** :శోభించు, ప్రకాశించు

**శోషం** :వాపుజబ్బు, క్షయరోగం, చిక్కి పోవడం, ఎండటం, నీరసపడటం

**శోషణం** :ఇంకడం, చిక్కిపోవడం, ఎండించడం, ఎండటం, సొంటి, ఒక మన్మథబాణం

**శోషణపాత్ర** :ఎండించేది, శోషిల్లజేసే పాత్ర, వడలించేది, వాడించేది

**శోషించు** :చిక్కు, ఎండు, ఇంకిపోవు, క్షీణించు

**శోషిల్లు** :చిక్కు, ఎండు, ఇంకిపోవు, క్షీణించు

## శౌ

**శౌండుడు** :తాగి మత్తెక్కి ఉన్నవాడు, నేర్పరి, దక్షుడు

**శౌభికుడు** :వేటగాడు

**శౌచం** :నిర్మలత్వం,నీతి, మురికి లేకుండా ఉండటం, యోగ్యత, మంచితనం, పవిత్రత, శుద్ధి

**శౌణి** :వేట,మృగం

**శౌరి** :విష్ణువు, వసుదేవుడు, కృష్ణుడు, బలరాముడు, శనైశ్చరుడు

**శౌర్యం** :పరాక్రమం, శక్తి, ప్రౌఢిమం

**శౌల్వికుడు** :సుంకం వసూలు చేసే ఉద్యోగి

**శ్మశానం** :వల్లకాడు, శవాలను కాల్చేచోటు లేక పూడ్చేచోటు

**శ్మశానవైరాగ్యం** :శ్మశానానికి వెళ్ళినపుడు తాత్కాలికంగా కలిగే విరక్తి, స్థిరంకాని వైరాగ్యం

**శ్మశ్రువు** :గడ్డం, మీసాలు

## శ్యా

**శ్యామ** :చీకటి, రాత్రి, నల్లనిస్త్రీ, నడి వయస్సులో ఉన్న స్త్రీ, కాళికాదేవి, సంధ్య, గొౌడ్రాలు ఆవు, ఆడకోయిల, పసుపు, నీలమొక్క, నల్లతులసి, యమునా నది

**శ్యామం** :నలుపు, మబ్బు, కోయిల, ఆకుపచ్చ, ఇందుప్పు, మిరియం, ఉమ్మెత్త, చీకటి, చెట్టు,నల్లని, గోధుమవన్నె గలది, నీడగలది, దుమ్ముగలది

**శ్యామకంఠుడు** :శివుడు, నీలకంఠుడు

**శ్యామల** :పార్వతీదేవి, కాళి, కస్తూరి

**శ్యామలం** :ఛామనచాయ, నలుపు, మిరియాలు, తుమ్మెద, రావిచెట్టు నల్లనిది, ముదురాకు పచ్చరంగున్నది

**శ్యామసుందరుడు** :శ్రీకృష్ణుడు, బుధుడు, సౌమ్యుడు, నల్లనిదేహం ఉన్నవాడు

**శ్యామాకం** :సస్యవిశేషం, చామ, చామలు

**శ్యామిక** :నలుపు, చిమ్మచీకటి, బంగారం వెండి మొ. వాటిలో రాగి-కంచు మొ. కలపడంవల్ల కలిగే దోషం

## శ్యే

**శ్యేనం** :డేగ, గుర్రం, ఒకసేనావ్యూహం,డేగ, మొగ్గరం, తెలుపు, వన్నె, హింస, అభిచారికమైన ఒక యాగం

**శ్యేని** :ఆడడేగ, ఒక వృత్తం

## శ్ర

**శ్రద్ధ** :ఆసక్తి, ఇచ్ఛ, నమ్మకం, ఆదరం, గర్భవతికి కలిగే కోరిక

**శ్రద్ధాళువు** :నమ్మకం ఉన్నవాడు, ఆసక్తి ఉన్నవాడు, వేవిళ్ళు గల స్త్రీ

**శ్రమ** :పాటు, కష్టం,అలసట, చెమ్మట, సొమ్ము, వ్యాయామం, తపస్సు, సంచారీ భావాలలో ఒకటి, ప్రయాస

**శ్రమం** :పాటు, కష్టం,అలసట, చెమట, వ్యాయామం, తపస్సు, సంచారీ భావాలలో ఒకటి, ప్రయాస

**శ్రమజీవి** :కష్టంచేసి జీవించేవాడు, కష్టంగా జీవనం గడిపేవాడు

**శ్రమదానం** :మంచిపని కోసం ఉచితంగా శారీరక శ్రమను అందించడం

**శ్రమణుడు** :ఒకయతి, బౌద్ధబిక్షువు, బిచ్చగాడు, పాటుపడేవాడు, దిసమొల వాడు, నింద్యజీవనం గలవాడు

**శ్రమపడు** :కష్టపడు, పాటుపడు, ఆయాసపడు, పరిశ్రమించు

**శ్రమపెట్టు** :కష్టపెట్టు, అలసట పెట్టు, దు:ఖపెట్టు, బాధపెట్టు

**శ్రమవిభజనం** :అవసరాన్ని బట్టి ఒకపనిని పంచుకోడం, సంపద, ధ్వని, ప్రవాహం

**శ్రమవిభాగతత్త్వం** :పనిని పంచుకొనే స్వభావం

**శ్రవం** :చెవి, యశస్సు, మెచ్చదగినపని, సంపద, ధ్వని ప్రవాహం

**శ్రవణం** :వినడం, చెవి, శబ్దాన్నిగ్రహించే ఇంద్రియం, వినికిడి, కీర్తి, ప్రసిద్ధి, వేదవాక్యం, సంపద, అశ్విని మొ. నక్షత్రాల్లో ఇరవైరెండోది, త్రిభుజానికి కర్ణం

**శ్రవణపాళి** :చెవిమొన

**శ్రవణబిందువు** :చెవిలోని నీరు, చిన్న నీరుబొట్టు మొ

**శ్రవణీయం** :వినదగినది

**శ్రవ్యం** :వినదగినది, మెచ్చదగినది

## శ్రా

**శ్రాంతుడు** :యతి, శాంతి పొందినవాడు, అలసినవాడు

**శ్రాద్ధం** :పితృకర్మ, పితృకర్మలో ఇచ్చేదానం పితృకర్మకు సంబంధించినది

**శ్రామికుడు** :కార్మికుడు, కాయకష్టం చేసి జీవించేవాడు

**శ్రావణం** :శ్రావణమాసం, వినిపించడం, వినికిడి వల్ల కలిగిన జ్ఞానం, చెవికి సంబంధించినది, వేదాలలో విధించినది

**శ్రావణుడు** :భిన్నమతావలంబి, వంచకుడు, వైశ్యరుషి

## శ్రీ

**శ్రీ** :లక్ష్మి, సరస్వతి, సంపద, వన్నె, విరివి, మేలైనది, వన్నెగలది, మంగళకరమైనది

**శ్రీకంఠుడు** :విషకంఠుడు, శివుడు, భవభూతి, మహాకవి

**శ్రీకరుడు** :విష్ణువు, మేలు చేసేవాడు

**శ్రీకాంతుడు** :విష్ణువు, సిరివల్లభుడు

**శ్రీకారం** :శ్రీ అనే వర్ణం, శుభ ప్రారంభం, శుభారంభం

**శ్రీకారంచుట్టు** :పని ప్రారంభించు

**శ్రీకార్యం** :గుడిపారుపత్తెం

**శ్రీకృష్ణుడు** :వాసుదేవుడు

**శ్రీఖండం** :చందనం, ఒకవిధమైన తీపి పదార్థం

**శ్రీగర్భం** :కత్తి, ఖడ్గం

**శ్రీగర్భుడు** :విష్ణువు

**శ్రీగిరి** :శ్రీశైలం

**శ్రీఘనుడు** :బుద్ధుడు

**శ్రీచక్రం** :త్రిపుర సుందరిని పూజించడానికి చెక్కిన ఒక యంత్రం, భూగోళం, భూమి వలయం, ఇంద్రుడి రథచక్రం

**శ్రీచూర్ణం** :తిరుచూర్ణం

**శ్రీధరుడు** :విష్ణువు

**శ్రీనగం** :మణి, పాము, స్త్రీ, నగలు మొ

**శ్రీనాథుడు** :విష్ణువు, శ్రీనాథమహాకవి

**శ్రీనివాసుడు** :విష్ణువు, వేంకటేశ్వరస్వామి

**శ్రీపతి** :విష్ణువు, రాజు

**శ్రీపర్ణం** :తామరపువ్వు

**శ్రీపర్ణి** :శాల్మలి, బూరుగు, గుమ్మడి,టేకు

**శ్రీపర్వతం** :శ్రీశైలం

**శ్రీపుత్రుడు** :చంద్రుడు, గుర్రం

**శ్రీముఖం** :లేఖ, నోటీసు, సంజాయిషీ

**శ్రీరాగం** :ఎనిమిది పురుషరాగాలలో ఒకటి

**శ్రీవత్సం** :శ్రీ మహావిష్ణువు రొమ్ముమీది సుడి, దొంగవేసిన కన్నం

**శ్రీవత్సుడు** :విష్ణువు

**శ్రీవరాళి** :ముప్పై రెండు నపుంసక రాగాలలో ఒకటి

**శ్రీవర్ధనుడు** :శివుడు

**శ్రీశైలం** :శ్రీ పర్వతం, ఒకానొక శ్రేష్ఠ పర్వతం

## శ్రు

**శ్రుతం** :వినడం, శాస్త్రం, వేదం, జ్ఞానం, శ్రుతి గోచరవస్తువు

**శ్రుతకీర్తి** :ఉదారుడైన పురుషుడు, ఒక దేవర్షి, చాలా ప్రసిద్ధికెక్కినవాడు, శత్రుఘ్నుని భార్య

**శ్రుతి** :వేదం, చెవి, వినబడినది, సంగీతం లోని మేళవింపు, ధ్వని, శ్రవణ నక్షత్రం, మాట, ప్రసిద్ధి, సామెత, పేరు, జ్ఞానం, పాండిత్యం, ప్రయోజనం, సూక్తి

## శ్రే

**శ్రేణి** :వరుస, గుంపు, సమూహం, వర్తక సంఘం, ముందుభాగం

**శ్రేణిక** :డేరా, గుడారం, పటకుటీరం

**శ్రేయం** :శుభం, ధర్మం, మోక్షం, క్షేమం, భాగ్యం, శ్రేయస్సు, మేలైనది, శ్రేష్ఠమైనది

**శ్రేయస్సు** :శ్రేయం

**శ్రేయోభిలాషి** :శుభాన్ని కోరే వ్యక్తి

**శ్రేయోరాజ్యం** :మోక్షం ప్రసాదించే వ్యక్తి

**శ్రేష్ఠం** :ఆవుపాలు, కర్పూరం అన్నిటికన్నా మేలైనది, అన్నింటిలో పెద్దదైనది, చాలా ఇష్టమైనది, ప్రశస్తమైనది

**శ్రేష్ఠామ్లం** :చింతపండు, తింత్రిణీఫలం

**శ్రేష్ఠాశ్రయుడు** :గృహస్థుడు

**శ్రేష్ఠి** :సెట్టి కులంలో శ్రేష్ఠుడైన వైశ్యుడు, శ్రేష్ఠుడైన

**శ్రేష్ఠుడు** :మేటి, కుబేరుడు, బ్రాహ్మణుడు, రాజు, విష్ణువు

**శ్రేష్ఠ్యం** :మేలిమి, శ్రేష్ఠత్వం, ఉత్తమత్వం

## శ్రో

**శ్రోణ** :అన్నం, గంజి, శ్రవణా నక్షత్రం

**శ్రోణి** :పిరుదు, మొల, కటి, తోవ, మార్గం

**శ్రోతవ్యం** :వినదగినది

**శ్రోత్రం** :చెవి, శబ్దాన్ని వినే ఇంద్రియం

**శ్రోత్రియుడు** :వినయవంతుడు, వేదాలు చదివినవాడు, వేదాలు చదివిన బ్రాహ్మణుడు

## శ్రౌ

**శ్రౌతసూత్రం** :వైదిక ధర్మగ్రంథం

**శ్లాఘనం** :పొగడ్త, ప్రశంస, తననుతాను పొగుడుకోలు, ఇచ్చకపు పొగడ్త, ఊడిగం, కోరిక

**శ్లాఘించు** :ప్రశంసించు, ఘనంగా పొగడు

**శ్లాఘనీయం** :పొగడదగినది

**శ్లాఘ్యం** :దివ్యమైనది, శ్రేష్ఠమైనది, మెచ్చదగినది, గౌరవించదగినది

**శిష్టి** :ఆజ్ఞ, సెలవు, విధి, నియమం, శిక్ష, దండనం, విద్యాబోధ

## శ్లే

**శ్లేష** :కలయిక, కౌగిలింత, కావ్యగుణాల్లో ఒకటి, దాహం, ఒక పదానికి రెండర్థాలు ఉండటం, శిష్టపదాలతో కూడిన ఒక అర్థాలంకారం

**శ్లేషగ్రంథి** :ఆడపురుగుల జననేంద్రియాలలో ఉండే గ్రంథి

**శ్లేష్మం** :కఫం, పుసి, కళ్ళి, తెమడ

**శ్లేష్మకళ** :రంగుకళ

## శ్లో

**శ్లోకం** :సంస్కృత పద్యం, అనుష్టుప్ పద్యం, కీర్తి, పొగడ్త, సూక్తి

**శ్లోక్యుడు** :మెచ్చదగినవాడు

**శ్వపచుడు** :చండాలుడు, కుక్కలను పెంచేవాడు, మాల

**శ్వయనం** :వాపురోగం, శోఫ

**శ్వస్తనం** :ముందుకాలం, భావికాలం, రేపటిది

**శ్వసనమూలాలు** :శ్వాసేంద్రియాలు
**శ్వసనుడు** :వాయువు

## శ్వా

**శ్వానం** :కుక్క
**శ్వాసం** :ఊపిరి, గాలి, ఉబ్బసం, కొన్నివర్ణాల ఉచ్చారణలోని ఒక బాహ్యప్రయత్నం
**శ్వాసమండలం** :శ్వాసక్రియకు సంబంధించిన అవయవాల వలయం
**శ్వాసరోగం** :ఉబ్బసం, వాయువు
**శ్వాసి** :ఊపిరి ఉన్నవాడు, ప్రాణి, గాలి

## శ్వే

**శ్వేతం** :తెలుపు, వెండి, గవ్వ, కైలాసం, తెల్లకుష్ఠ, సీసం, తెల్లమబ్బు, శంఖం, కంటి తెల్లగుడ్డు, సగం నీళ్ళు కలిపిన మజ్జిగ
**శ్వేతకం** :గవ్వ, రజతం, వెండి
**శ్వేతకేతువు** :బౌద్ధసన్యాసి, దుర్భిక్షసూచకమైన ఉత్పాత విశేషం, ఒక రుషి
**శ్వేతద్వీపం** :పద్దెనిమిది ద్వీపాలలో ఒకటి, విష్ణుదేవుని నివాసమైన వైకుంఠం
**శ్వేతధాతువు** :గనిలో పుట్టిన తెల్లని ధాతువిశేషం, సుద్ద, పాలరాయి
**శ్వేతధామం** :కర్పూరం, సముద్రపునురుగు, ఒకజాతి చేప, వెన్నెముక
**శ్వేతధాముడు** :చంద్రుడు
**శ్వేతనీలం** :మబ్బు, తెలుపునలుపు వన్నె
**శ్వేతపత్రం** :ఒక విషయానికి సంబంధించి పూర్తి సమాచారాన్ని తెలుపుతూ ప్రభుత్వం వారు ప్రకటించే ఒక అధికార పత్రం, హంస, తెల్లఇరుగుడు
**శ్వేతరథుడు** :శుక్రుడు, శుక్రగ్రహం
**శ్వేతవాహనం** :మకరం, మొసలి
**శ్వేతవాహుడు** :అర్జునుడు, చంద్రుడు, ఇంద్రుడు
**శ్వేతవాహుడు** :అర్జునుడు, ఇంద్రుడు
**శ్వేతాంబరుడు** :జైన సన్యాసులలో ఒక శాఖ వ్యక్తి

## ష

**షట్కార్తిక** : కృత్తికానక్షత్రం
**షడభిజ్ఞుడు** : బుద్ధుడు, ఒకానొక బౌద్ధ సన్యాసి
**షడ్భుజ** : పుచ్చకాయ, దుర్గ
**షండం** :ఎద్దు, ఆబోతు, పేడి, శంఖం, గొర్రెలు మొ. వాటిమంద, తామరపూల మొ.వాటి సముదాయం, శండం
**షండకుడు** :పేడివాడు
**షండుకం** : శంఖం, చిందం.
**షండుడు** :నపుంసకుడు, శండుడు, మగతనం లేనివాడు
**షట్కర్మలు** :శాంతి–వశీకరణం–స్థంభనం–విద్వేషనం–ఉచ్చాటనం–మరణం అనే ఆరు కర్మలు, యజనం – యాజనం – అధ్యయనం – అధ్యాపనం– దానం ప్రతిగ్రహణం అనే ఆరు కర్మలు
**షట్చరణం** :తుమ్మెద, మిడత, పేను, ఆరు పాదాలున్న ఒక వృత్తం, ఆరుకాళ్ళు గలది
**షట్పదం** :తుమ్మెద, మిడత, పేను, ఆరు పాదాలున్న ఒక వృత్తం, ఆరుకాళ్ళు గలది
**షడంఘ్రి** :తుమ్మెద, మిడత, పేను, ఆరు కాళ్ళు కలది

**షడాననుడు** :కుమారస్వామి

**షడ్జం** :'స','రి','గ','మ'.'ప','ద','ని' అనే సప్తస్వరాల్లో మొదటిది

**షడ్డకుడు** :తోడల్లుడు

**షడ్వక్త్రుడు** :కుమారస్వామి

**షణ్ముఖుడు** :కుమారస్వామి

**షరతు** :ఒడంబడిక, నిబంధన, పందెం

**షష్టి** :అరవై అనే సంఖ్య, పార్వతి

**షరా** :అనుబంధవాక్యం, ఒకదాన్ని గురించి చెప్పేవిశేషం

**షరాబు** :వెండి-బంగారం చేసే వర్తకుడు, నాణేలను మార్చేవాడు, నాణేలను పరీక్షించేవాడు, కంసాలి, చిల్లర మార్పిడి చేసే వ్యాపారి, షావుకారు, ధనికుడు

**షరాయి** :లాగు

## ష్ట

**ష్టభుమం** : కాంతి, శుభం, నీరు, దారం

**ష్టభుముడు** : చంద్రుడు

## షా

**షావుకారు** :వర్తకుడు, ధనికుడు

**షాహుకారు** :జమీందార్, సంపన్నుడు, వర్తకుడు

## షి

**షికం** : పోరంబోకు, నీరు నిలిచే చెరువు లోపలి భాగం

**షికారీ** :వేటగాడు

**షికారు** :వాహ్యాళి, కాలక్షేపానికిగానీ సరదాకుగానీ కొంతదూరం మెల్లమెల్లగా నడకసాగించడ, వేట, పర్యవేక్షించడం

**షిద్గుడు** : కాముకుడు, విటుడు

## ష్టి

**ష్టివనం** : ఉమడం, ఉమ్మి, కక్కటం

## షు

**షువు** : కానుపు; ప్రసవం.

## షో

**షోడశం** :పదహారు అనే సంఖ్య, మరణించిన వారికి పదకొండోరోజు చేసే శ్రాద్ధం, పదహారు సంఖ్యగలది, పదహారోది

**షోడశభుజ** :కాళికాదేవి, ఒక దుర్గామూర్తి

**షోడశార్చి** :శుక్రగ్రహం

**షోడశి** : చంద్రుడు; చంద్రకళ, త్రిపుర సుందరి.

**షోడశాంఘ్రి** : ఎండ్రకాయ

**షోడశావర్తం** :శంఖం

**షోడాముఖుడు** : కుమారస్వామి

**షోఢా** : పోకిరివాడు

## స

**సకటం** : దుష్టమైన, నీచమైన

**సం** :సంస్కృతంలో 'సమ్' అనే ఉపసర్గ హల్లు పరమైతే మకారానికి అనుస్వారం వచ్చే రూపం, సంస్కృత క్రియల ముందున్నపుడు 'చక్కగా' అని అర్థం వస్తుంది

**సంకటం** :ఇబ్బంది, దు:ఖం, కష్టం, మనోవ్యథ, ఏడుపు, సంకటపాటు, సుఖవ్యాధి

**సంకటపడు** :ఇరుకునపడు, బాధపడు, కష్టపడు

**సంకటపరచు** :ఇరుకునపెట్టు, బాధించు

**సంకటి** :రాగులు, జొన్నలు, సద్దలు మొ. వాటి పిండితో చేసిన పదార్థం జొన్నలు మొ. వాటితో వండిన పదార్థం, రాగిముద్ద

**సంకరం** : భేదం తెలియని విధంగా కలిసిపోయిన కలయిక, ఆనువంశిక లక్షణాలకు భిన్నమైన తల్లిదండ్రుల సంతానం, కసువుకుప్ప

**సంకరమగు** :కలిసిపోవు, కష్టమగు

**సంకర్షణుడు** :బలరాముడు

**సంకలనం** :సంఖ్యలను కలపడం, పదకోశం మొ. తయారు చేయడం, కూర్పు, సమాచార సేకరణ

**సంకలితం** :కలపబడినది, కూర్చినది, నేల మీద పాతబడినది

**సంకలితయోగికం** :కలపబడినది, పోగుచేయ బడినది, చేర్చబడినది, బలవంతంగా పట్టుకొనబడినది, సంకలనం, కూడగా వచ్చిన లబ్ధం

**సంకల్పం** :మనోనిశ్చయం, ఒక పని చేయాలనే ఆలోచన, హృదయం, నిశ్చయ, వాక్యం, మన్మథావస్థలలో మూడోదశ

**సంకీర్తించు** :ప్రశంసించు, పొగడు

**సంకు** :కన్యాశుల్కం, వేశ్యకిచ్చే సొమ్ము, శంఖం, శంఖవలయం

**సంకుచితం** :ముడుచుకొన్నది, తగ్గిపోయినది, మూసుకొన్నది

**సంకుటాకు** :శంఖపు చిప్పతో చేసిన చెవినగ, ఒక విధమైన కర్ణాభరణం

**సంకుమదం** :జవ్వాజి, ఒకపిల్లి జాతి జంతువు నుంచి పుట్టే పరిమళద్రవ్యం

**సంకులసమరం** :ఘోరయుద్ధం, తీవ్రమైన పోరాటం, మనుగడకోసం పెనుగులాట

**సంకెల** :గొలుసు, ఏనుగుకాలి గొలుసు, సంకలియ

**సంకేతం** :పేరు, ఏర్పాటు, సమ్మతి, సంజ్ఞ, సైగ, కలుసుకోడానికి ఏర్పాటు చేసుకున్న చోటు, చిరునామా, గుర్తు

**సంకేతస్థలం** :కలుసుకోడానికి ఏర్పాటు చేసుకున్న చోటు

**సంకేతించు** :పేరుపెట్టు, ఏర్పాటుచేయు, గుర్తుపెట్టు

**సంకోచం** :ముడుచుకోవడం, భయం, జంకు, వెరపు, మొహమాటం, సంగ్రహం, కుంకు మపువ్వు

**సంకోచకందరం** :జంకు లేకుండ వెను దీయటం

**సంకోచనావకాశం** : వదులుకొనే అవకాశం, సందేహ అవకాశం

**సంకోచమొందు** :జంకు, వెనుదీయు, అనుమానించు

**సంకోచించు** :జంకు, వెనుదీయు, ముడుచు కొను, మొహమాటపడు, భయపడు అవమానించు

**సంక్రందనసూతుడు** :ఇంద్రుని రథసారథి, మాతలి

**సంక్రందనుడు** :ఇంద్రుడు

**సంక్రమణం** :సూర్యాదిగ్రహాలు ఒక రాశి నుంచి మరొక రాశిలోకి ప్రవేశించడం, మార్గం, చక్కగా నడవడం, దాటిపోవడం

**సంక్రమించు** :చొచ్చు, పోకు, అలుముకొను, కలియు, వచ్చి చేరు, ప్రాప్తించు

**సంక్రాంతి** :సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే దినం, గ్రహాలు ఒక రాశినుండి మరో రాశిలోకి ప్రవేశించడం, కలయిక, తమ వస్తువును మరొకరికి అందించడం, విద్యాదులను నేర్పడం, ప్రతిబింబం, వర్ణన

**సంక్రీడించు** :ఆగు, కలిసి ఆడు

**సంక్షిప్తం** :పోగుచేయబడినది, తగ్గించ బడినది, చిన్నదిగా చేయబడినది, పట్టుకోబడినది, అడ్డగించబడినది, విసరివేయబడినది

**సంక్షేపం** :చిన్నగా చేయటం, తగ్గించడం, సారాంశం,విసిరేయడం, సంహారం

**సంక్షోభం** :అందోళనకరంగా ఉన్న పరిస్థితి, కలత, సంతాపం, కదలిక, వ్యత్యస్త మవడం

**సంఖ్య** :అంకె, లెక్క, విచారణ, పేరు, వాడుక, యుద్ధం, పోరు

**సంఖ్యం** :యుద్ధం, పోరు

**సంఖ్యానం** :లెక్కించడం, గణనం

**సంగం** :కలయిక, కూడిక, తాకు, స్పర్శ, చెలిమి, వైవాహిక సుఖాసక్తి,పోరు, అడ్డుపాటు

**సంగటి** :ముద్ద, తోప, రాగిముద్ద, జొన్నజావ

**సంగడం** :చెలికాడు, స్నేహం, పరిజనం, చేరిక, కూడిక, సమీపం, జత, సేవ దు :ఖం, జెట్టి సాధనకు ఉపయోగించే ఇనుపగుండు

**సంగడి** :స్నేహితుడు, చెలిమి, పక్క, పార్శ్వం, తాటిబొంగులు రెండు చేర్చి కట్టిన తెప్ప, జంట, జత, వైపు, సమీపం, వెనుక, గుంపు, పోలిక

**సంగడికత్తె** :చెలికత్తె

**సంగడికాడు** :స్నేహితుడు, సంగడీడు

**సంగతం** :కలయిక, సమావాసం, యుక్తమైన మాట (ఒకదానితో ఒకటి) కూడినది, ఒకచోట చేరినది, పొత్తుకలిగినది, రతిలో కూడినది, తగిఉన్నది, పొసగినది, సరిపడినది

**సంగతి** :విషయం, కబురు, వార్త, సమాచారం, కలయిక, పొత్తు, చెలిమి పొందు, రతి, తగి ఉండటం, తెలివి, జ్ఞానం, విశేషజ్ఞానంకోసం వేసే ప్రశ్న, పూర్వోత్తర సందర్భం

**సంగమం** :కలయిక, చేరిక, రతి, నదుల కూడలి, పొందు, పోరు, గ్రహాల కూడిక గ్రహయోగం

**సంగమించు** :సంభోగించు, కలియు

**సంగరం** :యుద్ధం, ప్రతిజ్ఞ, ఒప్పుదల, ఆపద, చిలుము, తెలివి, జ్ఞానం, జమ్మిపండు

**సంగీతం** :పాటపాడే కళ, చక్కగాగానం చేయబడిన శ్రావ్యమైనగానం, నృత్య వాద్యాలతోకూడిన రాగం, పాట, గాన శాస్త్రం

**సంగోరు** :సగం, పంటలో సగం వంతు

**సంగ్రహం** : పట్టుకొనడం, తెలుసుకొనడం, కాపుదల, రక్షణ, నిలవచేయడం, అదుపు పిడికిలి, కలయిక, కూర్పు, సంక్షిప్తగ్రంథం, సంక్షేపం, మొత్తం, పట్టిక పెళ్ళిచేసుకొనడం, అభిప్రాయం, వస్తువులు నిలువచేసే గది, గొప్పదనం, వేగం

**సంగ్రహణం** :పట్టుకొనడం, బలపరచడం, కూర్చడం, తాపడం, రతి, వ్యభిచారం
**సంగ్రహీత** :సారథి, సంగ్రహించినవాడు
**సంగ్రామం** :యుద్ధం, పోరు
**సంఘం** :జీవనప్రయోజనం కోసం కొంతమంది కలిసి ఏర్పడ్డ సమూహం, సమాజం
**సంఘటనం** :కలయిక,పదాల కూర్పు, కలగడం, సంభవం
**సంఘట్టన** :రాపిడి, ఒరయిక, కూర్పు, రచన, అంటుకొనటం, తగిలివుండటం కూడిక, కలయిక, తాకటం, కౌగిలింత, కాముకుల ఆలింగనం
**సంఘట్టనం** :కూరడం, దట్టించడం, రాపిడి, మల్లులు ఒకరినొకరు ఢీకొనడం, అభిప్రాయభేదం, ఎదిరించడం, ప్రియుల కౌగిలింత
**సంఘర్షం** :ఒరయిక, పోటీ, పగ, అసూయ, పిండిచేయడం, విసరడం, జారడం, కామోద్రేకం, గాలి
**సంఘర్షణ** :దున్న, హ్రస్వం చేయటం
**సంఘర్షించు** :ఒరయు, రుద్దు, పోటీపడు
**సంఘాతం** :గుంపు, సమూహం, గట్టిదెబ్బ, చంపడం, కఫం, పదాలచేరిక, సమాసం, ఒకనరకం, ప్రవాహం, ఒకే వృత్తంలో రాసిన చిన్న కావ్యం కఠినమైన అంశం, ఎముక, యుద్ధం, బిడారు, తీవ్రత, వర్తకం కోసం వెళ్ళే వణిజుల సముదాయం
**సంఘీభవించు** :గుంపుగా కూడు, కలిసిమెలిసి ఉండు, ఏకమగు
**సంచయం** :పోగు, రాశి, సంగ్రహం, సమూహం, కూడబెట్టడం, పోగుచేయడం
**సంచరించు** :తిరుగు
**సంచలనం** :ఊహించిన అసాధారణ సంఘటన వల్ల జనంలో కలిగే ఉద్విగ్నత ఆసక్తి మొ.భావాల కదలిక, అల్లరి, కలత, సంక్షోభం, కలవరపాటు
**సంచాయకఘటం** :విద్యుచ్ఛక్తిని నిక్షేపించి ఉంచడానికి వీలయిన విద్యుద్ఘటం, ఘటమాల
**సంచారం** :తిరగడం, తోవ,ఆపద, పురికొల్పడం, ప్రేరణ, ముందుండి నడవడం, నేతృత్వం, అంటువ్యాధి, చూడటం, తాకడం మొ. వాటితో ఇతరులకు, స్పృహ, తప్పించే ఒక విద్య, అడవి మృగాలు మొ. వాటి అడుగుల, గుర్తు
**సంచారకుడు** :నాయకుడు, దారిచూపేవాడు, పురిగొల్పేవాడు, వాగ్ధాటి ఉన్నవాడు, చేరవేసేవాడు
**సంచారి** :ప్రధానరసాన్ని బలపరిచే భావ విశేషం, వ్యభిచారీభావం, గాలి, ధూపం, కదిలేది, మారేది, నిలకడలేనిది, పరంపరగా వచ్చేది, ప్రేరేపించేది
**సంచారిక** :ధూతి, తార్పుగత్తె, జత, జంట, వాసన
**సంచి** :ధాన్యం మొ. వాటిని ఉంచుకొనేది, తిత్తి, వస్తువులు కొనడానికి, తీసుకెళ్ళడానికి తోలుతోగానీ, గుడ్డతోగానీ కుట్టినది, గోనెసంచి

**సంచిక** :చేర్చికట్టిన కాగితాల కట్ట లేదా కాగితాల బొత్తి, దిన–మాస పత్రికలు మొ.వాటి సంపుటిలో ఒక ప్రతి, వివిధ రచనలతో కూడిన సంకలన ప్రతి

**సంచితమూలధనం** :పోగుచేసిన పెట్టుబడి

**సంచిమొదలు** :మూలధనం, వ్యాపారం చేసుకోడానికి పెట్టే పెట్టుబడి సొమ్ము

**సంచు** :జాడ, ప్రకారం, అందం, పోలిక, తీరు, పద్ధతి, లక్షణం, గుర్తు, నేర్పు, చిన్నచప్పుడు, రతి, విధం, రీతి, కాంతి

**సంజ** :సాయంకాలం, సంధ్య, ఆడమేక

**సంజచీకటి** :సాయంకాలం చీకటి, తామసి

**సంజల్పం** :సంభాషణ, వదరడం

**సంజవడు** :సంధ్యాకాలమవు

**సంజాతం** :పుట్టిన, కలిగిన

**సంజిహానం** :విడిచే

**సంజీవకరణి** :బతికించే ఓషధి

**సంజీవని** :మరణించినవారిని బతికించే ఓషధి, కాళిదాసు రఘువంశాది కావ్యాలపై మల్లినాథ సూరి రచించిన వ్యాఖ్య పేరు

**సంజీవనౌషధి** :పునర్జీవం ఇచ్చే ఔషధి

**సంజీవరాయడు** :హనుమంతుడు

**సంజీవి** :జీవాన్ని కలిగించేది, ఆయుర్వృద్ధి కరమైన మందు

**సంజ్ఞ** :గుర్తు, సైగ, పేరు, చైతన్యం, తెలివి, స్మృతి, పరిభాష, గాయత్రీ మంత్రం, సూర్యుడి భార్య, అడుగుజాడ

**సంజ్ఞానం** :తెలివి, జ్ఞానం

**సంత** :అంగడి, నిర్ణయించిన రోజున పెట్టే అంగళ్ళ సముదాయం, చెంత, వేద పాఠం, వల్లె

**సంతకం** :చేవ్రాలు, దస్తూరీ

**సంతతం** :నిరంతరమైనది, ఎప్పుడూ ఉండేది, ఎడతెగనిది, వ్యాపించినది, ఎక్కువయినది

**సంతతి** :సంతానం, పుత్రపౌత్ర పరంపర, వరుస, విరివి, కుప్ప, ఎడతెగకపోవడం

**సంతపించు** :బాధపడు, ఏడ్చు

**సంప్రాప్తి** :లాభం, అర్జన, సంపాదన

**సంప్రాప్తించు** :లభించు, కలుగు

**సంప్రీతి** :ప్రేమానుబంధం, స్నేహ పూర్వకమైన అంగీకారం, ఆనందం

**సంప్రోక్షణంచేయు** :నీరుచల్లు, అభిషేకించు, శుద్ధిచేయు

**సంప్రోక్షించు** :నీరుచల్లు, అభిషేకించు, శుద్ధిచేయు

**సంబంధం** :కలయిక, చుట్టరికం, వివాహ బంధం, స్నేహం, ఔచిత్యం, వైభవం, సంకలనం, సంపుటం

**సంబంధి** :సంబంధం కలది, అనుబంధించినది, సహజమైనది, సద్గుణాలు కలది

**సంబడం** :వేతనం, బత్తెం, దారిబత్తెం, ఒకరకం ఆయుధం

**సంబరం** :వేగిరపాటు, సంతోషం,వేడుక

**సంబళం** :దారిబత్తెం, ఒక రకం ఆయుధం

**సంబవులు** :చెప్పులు, పావుకోళ్ళు

**సంబాగువు** :ఏరు దాటే సాధనం

**సంబారం** :ఉప్పు,కారం

**సంబాళిగలు** :పాదరక్షలు

**సంబాళించు** :ఆదరించు, తగ్గించుకొను, అదుపులో ఉంచుకొను

**సంబుద్ధి** :సంబోధన, పిలవటం, పరిపూర్ణ జ్ఞానం

**సంబువులు** :చెప్పులు

**సంబెరం** :సానుభూతి, జలాంజలి

**సంబోధం** :తెలియజెప్పటం, పంపటం, నాశం

**సంబోధనం** :పిలుపు, ఆహ్వానం, వివరణం

**సంబోధించు** :చక్కగా బోధించు, హెచ్చరించు, ఆహ్వానించు

**సంభ్రం** :వేగిరపాటు, సంతోషం,వేడుక

**సంభవం** :పుట్టుక, హేతువు, కూడిక, మూలకారణం, సంపద

**సంభవించు** :కలుగు, పుట్టు

**సంభారం** :సమూహం, సామాగ్రి, సంపద, సమృద్ధి

**సంభారాలు** :సామాగ్రులు, పదార్థాలు, పచ్చుళ్ళు మొదలైనవి

**సంభావన** :ఊహించడం, వైదిక కర్మలలో బ్రాహ్మణులకిచ్చే దక్షిణ, ఒకానొక అలంకారం

**సంభావనీయం** :ఊహించదగినది, జరగ దగినది

**సంభావించు** :ఊహించు, తలంచు

**సంభావితం** :చక్కగా తలచబడినది, ఊహింపబడినది, తృప్తిపరచబడినది

**సంభాషణం** :సల్లాపం

**సంభూతి** :పుట్టుక, కలయిక, అర్హత, అతిలోకప్రభావం

**సంభోగం** :అనుభవం,సురతం, మంచి సుఖం, శృంగారభేదం

**సంభోగించు** :కలియు, రమించు

**సంభ్రమం** :సంబరం, వేగిరపాటు, భయం, ఆదరం

**సంభ్రమించు** :వేగిరపడు

**సంభ్రాంతి** :సంభ్రమం

**సంయమం** :హింసాదుల నుండి విరమించడం

**సంయమనం** :బంధనం, వ్రతం

**సంయమి** :ముని, సంయమం గలవాడు

**సంయోజకం** :ఒక ప్రయోగపరికరానికి సౌకర్యార్థం తగిలించబడిన ఇంకొక అంగపరికరం, ఒకపనికి ఉద్దేశింపబడిన పరికరం ఇంకొకపనికి ఉపయోగ పడేటట్లు చేయడానికి తగిలించే సాధనం

**సంయోజనాత్మకం** :చక్కగా కలపబడినది

**సంయోజితం** :మరొకదానితో కూర్చబడినది

**సంరంభం** :సంక్షోభం, కోపం, గర్వం, ఉద్రేకం, ద్వేషం, తీవ్రస్థితి

**సంరక్షణం** :పోషణ, రక్షణ

**సంరక్షకుడు** :పోషించేవాడు, కాపాడేవాడు

**సంరక్షించు** :పోషించు,రక్షించు

**సంలాపం** :ఒకరితో ఒకరు మాట్లాడు కోవటం, రహస్యంగా మాట్లాడుకోవటం

**సంవత్సరం** :పన్నెండు నెలలకాలం, ఏడాది

**సంవత్సరాది** :ఉగాది, సంవత్సరంలో మొదటిరోజు

**సంవదన** :ఒకరితో ఒకరుమాట్లాడుకోవటం, సందేశం, పరీక్ష, తాయెత్తు

**సంవరం** :వేగిరపాటు, వేడుక, సంతోషం

**సంవర్గమానం** :ఒక ఆధారసంఖ్యను ఏ ఘాతానికి హెచ్చిస్తే దత్త సంఖ్యవస్తుందో ఆఘాతాన్ని సూచించే సంఖ్య, లఘు గణకం

**సంవర్తకం** :ఒకవిధమైన మేఘం, ప్రళయాగ్ని

**సంవర్తకి** :బలరాముడు

**సంవర్తకుడు** :బలరాముడు

**సంవాదం** :ఒకరితో ఒకరు మాట్లాడు కోవటం, చర్చ, వార్త, సమ్మతి, పోలిక

**సంవాదించు** :సంవాదం చేయు

**సంవాహకుడు** :సంవాహుడు, శరీరం మర్దించే వాడు, చక్కగా మోసుకొని పోయేవాడు

**సంవాహనం** :తీసికొనిపోవటం, అంగమర్దనం, ముందుకుతోయడం

**సంవాహుడు** :సంవాహకుడు, శరీర మర్దన చేసేవాడు, చక్కగా మోసుకొని పోయేవాడు

**సంవిధానం** :ఏర్పాటు, ఆచరణం, పద్ధతి, కథా విషయాల క్రమపద్ధతి నిర్వహణం, రాజ్యాంగం

**సంవీతం** :హారంలాగ వేసుకొన్న జందెం

**సంవృతం** :కప్పబడినది దాచబడినది, రహస్యమైనది, చుట్టుకొన్నది, నిండినది

**సంవేగం** :భయం, ఆనందం మొ.వాటివల్ల కలిగిన తొందర, తీవ్రవేగం, ఎక్కువబాధ

**సంవేదం** :సుఖ దు:ఖాదుల అనుభవం, జ్ఞానం

**సంవేదన** :సంవేదం, సుఖదు:ఖాదుల అనుభవం

**సంవేశిని** :మొగసాల, రాజాదుల భవనపు ముంగిలిశాల

**సంశయం** :అనుమానం, సందేహం

**సంశయపడు** :అనుమానపడు, సందేహించు

**సంశయాత్మకుడు** :సందేహి, అనుమానించే వాడు

**సంశయించు** :సంశయపడు, అనుమానపడు

**సంశోధన** : పాత్రలు, శరీరం మొ.వాటిని శుద్ధిచేయటం, అప్పు తీర్చివేయటం

**సంశోధనం** :పాత్రలు శరీరం మొదలయిన వాటిని శుద్ధిచేయటం, అప్పు తీర్చివేయటం

**సంశోధితం** :శుద్ధిచేయబడినది అప్పు తీర్చ బడినది

**సంశ్లేషం** :కౌగిలింత, ఆలింగనం, రెండు హల్లుల కలయిక

**సంసర్గం** :కలపటం, సహవాసం

**సంసారం** :ప్రపంచ జీవయాత్ర, జననమరణ ప్రవాహం, గృహస్థ జీవనం, కాపురం

**సంసారి** :గృహస్థు, జీవాత్మ

**సంసిద్ధం** :పూర్తిగా నెరవేరినది, స్వభావసిద్ధం

**సంసిద్ధి** :సంపూర్తి, మోక్షం, ఫలితం, తుది నిర్ణయం

**సంసృష్టత** :సంబంధం, విడిపోయిన దాయాదులు మైత్రితో ఉండటం

**సంసృష్టి** :కలయిక, సాంగత్యం, ఏక కుటుంబంగా ఉండటం, సమూహం, సమావేశం

**సంసేవించు** :కొలుచు, ఉపాసించు

**సంస్కరణం** :సిద్ధంచేయటం, శవదహనం చేయటం

**సంస్కరించు** :చక్కగాచేయు, శవదహనం చేయు, వండు

**సంస్కారం** :చక్కబరచటం, మెరుగుపెట్టడం, వండటం, ఉపనయనాది కర్మలు

**సంస్కృతం** :సంస్కరింపబడిన భాష, గీర్వాణ భాష

**సంస్కృతి** :సంస్కారం, జీవనవిదానం

**సంస్కృతుడు** :సంస్కరింపబడినవాడు, పెళ్ళి అయినవాడు

**సంస్తవం** :స్తోత్రం, సామరస్యం, పరిచయం

**సంస్తుతి** :పోగడ్త, స్తోత్రం

**సంస్థ** :సభ, సత్ప్రవర్తనం, ప్రళయం, చావు, శవదహనం

**సంస్థానం** :సమూహం, ప్రభుత్వ వ్యవహార నిర్వహణం, ఆస్థానం, నాలుగు వీధుల కూడలి

**సంస్థాపించు** :దేవతాదులను ప్రతిష్ఠించు, స్థిరపరచు

**సంస్థితం** :చక్కగావున్నది, కలసివున్నది, స్థిరమైనది

**సంస్పృశించు** :తాకు, చల్లు, పుక్కిలించు, సందర్శించు

**సంస్మరణం** :చక్కగా జ్ఞప్తికి తెచ్చుకోవటం

**సంస్మరించు** :తలచు

**సంస్మృతి** :సంస్మరణం, చక్కగా జ్ఞప్తికి తెచ్చుకోవటం

**సంహతి** :దృఢసంబంధం, కూడిక, సాంద్రత, లావు, సమూహం, బలం, శరీరం

**సంహననం** :సాంద్రత, శరీరం, బలం, సముదాయం, సంబంధం, అవయవాల రాపిడి

**సంహరణం** :పోగుచేయటం, పట్టుకొనటం, ముడుచుకోవటం, సంకుచితం కావటం, నశింపజేయటం, వెనుదీయటం

**సంహరించు** :చంపు, దగ్గరకు తెచ్చు, సంకుచితం చేయు, నిరోధించు ముగించు, పట్టుకొను, పెడతోవ పట్టించు

**సంహర్త** :నశింపచేసేవాడు

**సంహర్షణం** :అనుకరణం, స్పర్థ, ఆనందం

**సంహారం** :పోగుచేయుటం, సంకోచం, అస్త్రాల ఉపసంహారం, ఆపటం

**సంహిత** :కూడిక, కూర్పు, క్రమపద్ధతిలో ఏర్పరచిన పద్యసమూహం, వేదభాగం, వేదంతో సమాన గ్రంథం

**సంహృత** :దగ్గరగా చేర్చబడినది, సంకోచింప చేయబడినది, ఉపసంహరింపబడినది

**సకర్మకం** :కర్మంయొక్క ప్రశ్నను కలిగించే క్రియ

**సకలం** :భాగాలతో కూడినది, సంపూర్ణ మైనది, అన్నికళలతో కూడినది, మృదు ధ్వనితో కూడినది

**సకల్పుడు** :శివుడు

**సకిలించు** :గుర్రం నోటితో ధ్వని చేయు

**సకిలింత** :గుర్రం నోటితో చేసే ధ్వని

**సకులుడు** :గొప్పకుటుంబానికి సంబంధించిన వాడు, ఒకే కుటుంబానికి సంబంధించిన వాడు, కుటుంబంతో ఉన్నవాడు, జ్ఞాతి, దాయాది

**సక్రియం** :చురుకుదనం గలది, పనిచేసే శక్తిగలది

**సఖి** :చెలికత్తె, ప్రియురాలు, బంధుత్వం గల స్త్రీ

**సఖిత్వం** :మిత్రత్వం, స్నేహం

**సఖుడు** :మిత్రుడు, చెలికాడు

**సఖ్యం** :చెలిమి, స్నేహం
**సగం** :అర్ధభాగం
**సగటు** :సరాసరి, శకటం
**సగమగు** :అర్ధమగు
**సగమాకలి** :అర్ధాకలి
**సగోత్రుడు** :జ్ఞాతి, దూరజ్ఞాతి, సమానగోత్రం గల వాడు
**సగోష్ఠి** :సాహచర్యం, కలిసివుండటం
**సగ్గారి** :నక్క
**సగ్గు** :తగ్గు, కుంగు, చూర్ణం
**సగ్గుబియ్యం** :ఒకరకం కృత్రిమధాన్యం, కర్రపెండలం వేళ్ళలోని పిండితో చేసే బియ్యం
**సగ్గెడ** :తాగటానికి నీళ్ళుపోసే తోడు పాత్ర
**సచివుడు** :మంత్రి
**సచేతనుడు** :ప్రాణం గలవాడు, వివేకం గలవాడు, గ్రహణశక్తి గలవాడు, చైతన్యం గలవాడు
**సచ్చరితం** :మంచి నడవడి, సత్ప్రవర్తన
**సచ్చిదానందం** :పరబ్రహ్మం, విష్ణువు, సచ్చిదానంద స్వరూపం
**సచ్చిదానందుడు** :పరబ్రహ్మం, విష్ణువు
**సచ్ఛీలం** :మంచి స్వభావం, మంచినడవడి, సత్ప్రవర్తన
**సచ్ఛూద్రుడు** :సదాచారం గల శూద్రుడు
**సజాతి** :ఒకేజాతికి సంబంధించినది, సమానమైనది
**సజాతిపదాలు** :ఒకే మూలభాష నుండి పుట్టిన వివిధ భాషలలోని పదాలు
**సజాతీయం** :ఒకే జాతికి సంబంధించినది
**సజాత్యం** :సౌందర్యం, బంధుత్వం
**సజావు** :స్పష్టమైన, క్రమమైన
**సజ్జ** :ఒక రకం ధాన్యం, బుట్ట, కవచం, అలంకారం
**సజ్జక** :పడకటిల్లు, వాసగృహం
**సజ్జనుడు** :మంచిమనిషి
**సజ్జారం** :ఏనుగుల శాల, గజశాల
**సజ్జు** :సన్నాహం, కూర్పు
**సటలు** :కపటం, బాధలు
**సడకుడకలు** :భక్ష్యవిశేషం
**సడలించు** :వదులు చేయు, విడుచు, తెరచు, పోగొట్టు, తప్పించు తొలగించు, తీసి వేయు
**సడలు** :తగ్గు, వదులగు, తగ్గు, చెడు, రాలు, నశించు, కదలు
**సడవ** :మార్గం, తోవ
**సడి** :నింద, అపవాదు, జాడ, చప్పుడు, అమర్యాద, అపకీర్తి
**సడించు** :దంచు, నలగగొట్టు
**సడింపులు** :ఎసటిపోతలుగా దంచిన బియ్యం
**సడిలు** :ఎసటిపోతలుగా దంచిన బియ్యం
**సడిసన్న** :నిందతొలగింది, కీర్తి పొందింది, ప్రసిద్ధి గలది
**సడుగు** :మంచిబాట
**సడుగులు** :వంకరమాటలు, నడుములోని కీళ్ళు
**సడ్డ** :శ్రద్ధ, ఆదరం, లక్ష్యం
**సడ్డకుడు** :తోడల్లుడు
**సడ్డింపులు** :ఎసటిపోతలుగా దంచిన బియ్యం
**సడ్డు** :దుష్పరిణామం

**సణగు** :అస్పష్టంగా మాట్లాడు, బాధ
**సణగు** :అస్పష్టంగా మాట్లాడు, బాధ
**సత** :ఏడు, పల్లం
**సతం** :శాశ్వతం, ఎల్లప్పుడు
**సతతం** :ఎడతెగని
**సతతగతి** :గాలి, ఎల్లప్పుడు కదిలేది
**సతనాల్కలజేజే** :ఏడు నాల్కలదేవుడు, అగ్నిదేవుడు
**సతమతం** :మిక్కిలి ఆయాసం, మిక్కిలి నలిగినది
**సతాయించు** :బాధించు, వేధించు
**సతి** :దానం, ఈవి, నాశం, భార్య
**సత్కరించు** :సన్మానించు, పూజించు
**సత్కారం** :గౌరవించటం, పూజించటం, సన్మానం చేయుటం,గౌరవం, శ్రద్ధ, విందుభోజనం
**సత్కృతం** :చక్కగా చేయుబడింది, గౌరవింపబడినది, పూజింపబడినది, అధికారం ఇవ్వబడినది
**సత్కృతి** :సత్కారం, గౌరవం, మర్యాద
**సత్కృతుడు** :శివుడు, గౌరవింపబడినవాడు, పూజింపబడినది, అధికారం ఇవ్వ బడినవాడు, సన్మానింపబడినవాడు
**సత్త** :ఉనికి, స్తోమత, సామర్ధ్యం, మంచితనం, శక్తి
**సత్తముడు** :శ్రేష్టుడయిన వాడు
**సత్తా** :శక్తి, ఆర్థికస్తోమత
**సత్తి** :బలం, శక్తి, సత్తువ
**సత్తికాలం** :సత్యకాలం
**సత్తు** :పిండి, సీసం, సత్యం
**సత్తువ** :శక్తి, బలం
**సత్తెం** : యదార్థం, సత్యం
**సత్త్వహీనం** :బలహీనం
**సత్పథం** :మంచిమార్గం, నక్షత్రమార్గం, ఆకాశం
**సత్ప్రవర్తకుడు** :మంచి నడవడి గలవాడు
**సత్ప్రవర్తన** :మంచినడవడి
**సత్ప్రవర్తనం** :మంచినడవడి
**సత్యదేవుడు** :సత్యనారాయణ స్వామి, అన్నవరంలోని దేవుడు
**సత్యయుగం** :కృతయుగం
**సత్యలోకం** :బ్రహ్మలోకం
**సత్యవంతుడు** :నిజాయితీపరుడు, సావిత్రిభర్త
**సత్యవచనం** :నిజమైన మాట
**సత్యవాక్కు** :నిజమై మాట
**సత్యవాది** :నిజం మాట్లాడేవాడు
**సత్యవ్రతుడు** :సత్యమే వ్రతంగా గలవాడు
**సత్యశీలుడు** :సత్యమే శీలంగా గలవాడు, నిజం మాట్లాడేవాడు
**సత్యసంధుడు** :సత్యమే మాట్లాడేవాడు
**సత్యాకృతి** :ధరావతుగా ఇచ్చిన సొమ్ము, ముందుగా ఇచ్చిన సొమ్ము
**సత్యాగ్ని** :అగస్త్యుడు
**సత్యాగ్రహం** :తాను చేస్తున్న పని ధర్మంతో కూడినదనే ధృఢవిశ్వాసంతో ఎదుటి వారిని సత్యాహింసా మార్గం ద్వారా శాంతియుతంగా ఎదిరించడం
**సత్రం** :తాత్కాలిక వసతిగృహం, బాటసారుల వసతి కోసం కట్టిన గృహం
**సత్వరం** :వేగంతో కూడినది, వేగంగలది

**సదం** :సభ

**సదనం** :నివాసం, ఇల్లు

**సదమదం** :మిక్కిలి ఆయాసం, ఎక్కువ ఇబ్బంది, మిక్కిలి నలిగినది

**సదరం** :చతురమైనది, చాతుర్యం, వేళాకోళం

**సదస్యుడు** :సభలోని సభ్యుడు

**సదస్సు** :సభ

**సదా** :ఎల్లప్పుడూ, సతతం

**సదాగతి** :వాయువు, సర్వేశ్వరుడు, సూర్యుడు, మోక్షం, శాశ్వతానందం

**సదాచారం** :మంచి నడవడి, సత్ప్రవర్తన

**సదాత్ముడు** :మంచివాడు, మంచి మనస్సు గలవాడు

**సదాదానం** :ఎల్లప్పుడు దానం కలది, ఎల్లప్పుడు దానంచేసేది, ఎల్లప్పుడు మదజలాన్ని కార్చేది, మదపుటేనుగు, ఐరావతం

**సదానందుడు** :ఎల్లప్పుడు ఆనందం కలవాడు, శివుడు

**సదాఫలం** :మారేడుచెట్టు, పనసచెట్టు, మేడిచెట్టు, కొబ్బరిచెట్టు

**సదాశివుడు** :పరమేశ్వరుడు

**సదుపాయం** :మంచి ఉపాయం, సౌకర్యం

**సదృశుడు** :పోలిక గలవాడు, సమానుడు

**సద్గుణం** :మంచిగుణం

**సద్ది** :రాత్రి మిగిలిన అన్నం, పులిహోర, ఆడుగురి

**సద్దు** :శబ్దం, ధ్వని

**సద్భావం** :మంచి భావం, ఉనికి, యదార్థం

**సద్మం** :ఇల్లు, వాసస్థానం

**సద్యోజాతం** :వెంటనే పుట్టినది, పంచబ్రహ్మ మంత్రాలలో ఒకటి

**సద్యోజాతుడు** :శివుడు

**సధర్మం** :సమానధర్మం

**సధర్మచారిణి** :కలిసి ధర్మకార్యాలను చేసేది, అగ్నిసాక్షిగా పెళ్ళాడిన భార్య

**సధర్ముడు** :సమానధర్మాలు గలది, సమాన జాతి గలది, పోలిక గలది, ధర్మంతో కూడినది

**సనత్తు** :ఎల్లప్పుడూ, సదా

**సనాతనం** :శాశ్వతమైనది

**సనాతని** :లక్ష్మి, పార్వతి, సరస్వతి

**సనాతనుడు** :విష్ణువు, శివుడు, బ్రహ్మ, పితృదేవతల అతిథి, బ్రహ్మపుత్రులలో ఒకడు

**సని** :దురదృష్టం, శనిగ్రహం

**సనికలు** :నూరేరాయి

**సనికల్లు** :నూరేరాయి

**సన్న** :సైగ, గుర్తు, సన్నదైనది

**సన్నం** :లావుకానిది, మృదువైనది, చిన్నది, మందమైనది

**సన్నగాడు** :అల్పుడు

**సన్నగాలి** :చిరుగాలి, మందమారుతం

**సన్నతి** :నమస్కారం, వంగటం, చప్పుడు, అణకువ, ఒకవిధమైన హోమం

**సన్నదు** :ఆజ్ఞాపత్రం, యోగ్యతాపత్రం

**సన్నద్ధుడు** :సంసిద్ధుడు, కవాచాదులు ధరించిన వాడు

**సన్నన్న** :పినతండ్రి

**సన్నపిల్ల** :సాలెపురుగు

**సన్నపిల్లి** :సాలెపురుగు
**సన్నమగు** :లావుతగ్గు
**సన్నవల** :వలల్లో ఒకరకం
**సన్నాయి** :వాద్యవిశేషం, సవానాయి
**సన్నాసి** :సన్యాసి
**సన్నాహం** :ప్రయత్నం, యుద్ధప్రయత్నం, కవచం
**సన్ని** :సన్నికల్లు, నూరేరాయి, తుపాకికొనను చెక్కివుంచే చాకువంటి కత్తి
**సన్నికర్షం** :సమీపం
**సన్నికర్షణం** :దగ్గరగా తీసుకోవటం, సమీపించడం, సామీప్యం
**సన్నికల్లు** :నూరేరాయి
**సన్నికృష్టం** :కొంచెం ఇంచుమించయినది, దగ్గరగా ఉన్నది
**సన్నిజీవం** :మేక లేక గొర్రె
**సన్నితించు** :కొనియాడు
**సన్నిధానం** :సమక్షం, సామీప్యం
**సన్నిధి** :సామీప్యం, సాక్షాత్కారం
**సన్నిధిసేయు** :సమీపించు, ప్రత్యక్షమగు
**సన్నిపాతం** :పడటం, రెండు నదుల కలయిక, వివిధ వస్తువుల కలయిక, మైధునం, యుద్ధం
**సన్నిభం** :సమానమైనది
**సన్నియ్యపొద్దు** :సాయంకాలం మూడు గంటల సమయం
**సన్నివేశం** :గాఢంగా(మనస్సు) లగ్నమవటం, సమూహం, కూడిక, స్థానం, కుటీరం, నక్షత్ర సముదాయం
**సన్నివేశనం** :నివాసం, ప్రతిష్ఠానం
**సన్నిహితం** :దగ్గరగా ఉన్నది, సిద్ధంగా ఉన్నది, సామీప్యం
**సన్నుతం** :పొగడబడినది, కొనియాడబడినది
**సన్నుతి** :స్తుతి, పొగడ్త
**సన్నుతించు** :కొనియాడు, పొగడు
**సన్నె** :నూరే రాయి, సన్నికల్లు
**సన్నెకల్లు** :నూరే రాయి
**సన్మానం** :సభాదులలో గౌరవించడం
**సన్మానించు** :గౌరవించు
**సన్మార్గం** :మంచిమార్గం
**సన్యస్తం** :విడువబడినది, సమర్పింపబడినది
**సన్యాసం** :నాలుగో ఆశ్రమం, సంసార బంధాలు వదిలివేయటం
**సన్యాసి** :సంసారబంధాలు వదలినవాడు
**సన్యాసిని** :సన్యసించిన స్త్రీ
**సపత్ని** :సవతి
**సపర్య** :సేన
**సపాటం** :ఒక్కుమ్మడి, నేలమట్టం కావటం, చదరం, చదను
**సపాయి** :సమం, సమతలం, పూర్తిగా తుదముట్టించటం, శుభ్రత
**సపిండీకరణం** :మరణించిన వారికోసం పన్నెండోరోజున చేసే శ్రాద్ధం
**సప్త** :ఏడు
**సప్తకం** :ఏడు, ఏడింటి సముదాయం
**సప్తజిహ్వుడు** :అగ్ని, కాలి, కరాళి, మనోజవ, సులోహిత, సుధూమ్రవర్ణ, ఉగ్ర ప్రదీప్త అనే ఏడు నాలుకలు కలవాడు
**సప్తతి** :డెబ్బై
**సప్తద్వీప** :భూమండలం, ఏడు ద్వీపాలు గలది

**సప్తపాతాళములు** :ఏడుపాతాళాలు, భూలోకానికి అడుగున ఉండే ఏడు లోకాలు
**సప్తమి** :పక్షంలో ఏడో తిథి, ఏడవది
**సప్తర్షులు** :ఏడుగురు రుషులు
**సప్తాశ్వుడు** :సూర్యుడు
**సప్పం** :సర్పం, పాము
**సఫలం** :ఫలంతో కూడినది, సిద్ధించినది
**సఫేదు** :తెల్లనిది
**సబబు** :కారణం, న్యాయం
**సబురు** :ఓడప్రయాణం, ప్రయాణం
**సబువు** :కారణం, న్యాయం
**సబ్బురాయి** :అర్ధచంద్రాకారపు సొట్ట కలిగిన రాయి
**సబ్రహ్మచారి** :సహాధ్యాయుడు, సుఖదు :ఖాలలో సానుభూతి గలవాడు సమానుడు
**సభ** :సమావేశం,పరిషత్తు
**సభదీర్చు** :సభచేయు
**సభర్తృక** :పుణ్యస్త్రీ, భర్త గల స్త్రీ
**సభాగృహం** :సభాభవనం, సభచేసే భవనం
**సభామండపం** :సభాభవనం, సభచేసే మండపం
**సభావనుడు** :శివుడు
**సభాసదుడు** :సభ్యుడు, సభలోని ధర్మవేత్త
**సభికుడు** :జూదరి, సభ్యుడు
**సభ్యుడు** :సభలోనివాడు
**సభ్యిణి** :సభ్యురాలు, అమాయకురాలు
**సమ** :సంవత్సరం, ఏడాది
**సమం** :తుల్యం, సమానం
**సమంజసం** :తగినది, స్పష్టమైనది, ధర్మంతో కూడినది
**సమంతభద్రుడు** :బుద్ధదేవుడు
**సమకట్టు** :ప్రయత్నించు, సిద్ధమగు, సమకూరు
**సమకాలం** :అప్పుడే, ఆ సమయంలోనే
**సమకూడు** :సాధ్యమగు, తటస్థించు, లభించు, కలుగు, కూడుకొను
**సమకూరు** :సాధ్యమగు, తటస్థించు, లభించు, కలుగు, కూడుకొను
**సమకూర్చు** :కలిగించు, నెరవేర్చు సిద్ధం చేయు, జరుపు
**సమక్షం** :సన్నిధానం, ఎదుట
**సమగతి** :వాయువు
**సమగ్రత** :సంపూర్ణత్వం, అన్నిటితోకూడి వుండటం
**సమగ్రం** :సకలమైనది, అన్నిటితో కూడి వుండటం
**సమతలస్థితం** :ఒకే సమతలంపై ఉండటం
**సమతాళం** :హెచ్చు తగ్గులు లేకుండా సరిగా ఉన్నది
**సమత్వం** :సమానత్వం, తుల్యత్వం
**సమధికం** :మిక్కిలి ఎక్కువైనది, అత్యధిక మైనది
**సమన్వయం** :ఒకదానికి మరోదానికి సంబంధం, క్రమం, సంయోగం
**సమన్వితం** :కూడుకున్నది
**సమభాగం** :సమానమైన వాటా
**సమయం** :కాలం, ప్రతిజ్ఞ, ఆచారం, తగిన, కాలం, బట్టు, అంగీకారం, నియమం
**సమయు** :చచ్చు, చెడు, తగ్గు, చెల్లిపోవు, అణగు, ఇంకు
**సమరం** :యుద్ధం, పోరు

**సమరత** :ప్రథమరజస్వల
**సమరథుడు** :ఒక విలుకానితో సరిగా నిలిచి యుద్ధం చేయగల యోధుడు
**సమరసం** :సమానమైన అనురాగం, అభేదం
**సమరసారికలు** :ఒక రకం వడ్లు
**సమరూపం** :సమానమైన రూపం, ఒకే రూపం, సమాన స్ఫటికరూపం
**సమరూపత** :ఒకేరూపం కలిగివుండటం, సమాన స్ఫటికరూపం కలిగివుండటం
**సమరోద్దేశం** :యుద్ధభూమి, రణరంగం
**సమర్త** :తొలి రజస్వల
**సమర్తాడు** :తొలి రజస్వలఅగు
**సమర్థం** :ఎక్కువయినది, శక్తిగలది, తగినది, నిపుణమైనది
**సమర్థన** :ఇదే తగినదని నిర్ణయించడం, ఒకరి అభిప్రాయానికి అనుకూలంగా చెప్పటం, సామర్థ్యం, చర్చించడం
**సమర్థించు** :తలచు, బలపరచు, సిద్ధాంతీకరించు, ఆలోచించు
**సమర్థుడు** :గట్టివాడు, నేర్పరి, యోగ్యుడు
**సమర్పణ** :ఇవ్వటం
**సమర్పణం** :ఇవ్వటం
**సమర్పించు** :ఇచ్చు, నివేదించు, నియోగించు
**సమసకం** :అచ్చుతెలుగు పదాల సమాసం
**సమసారం** :ప్రపంచ జీవయాత్ర, జనన మరణ ప్రవాహం, గృహస్థ జీవనం, కాపురం
**సమష్టి** :సమస్తం, మొత్తం అంతా వ్యాపించడం, కలిసివుండటం
**సమస్వరం** :శ్రావ్యమైనది, స్వరసమ్మతి గల ఒకదానితో ఒకటి సరిపడేటట్లు అమర్చినది
**సమస్తం** :అంతా, సర్వం, సమానంగా చేయబడినది, కలపబడినది, సంగ్రహింప బడినది
**సమాగతం** :కలిసికొన్నది, వచ్చినది, పొందివున్నది, సమీపించినది
**సమాగమం** :కలయిక, కూడుకొనటం, సహవాసం, దగ్గరకు రావటం
**సమాచారం** :వృత్తాంతం, వార్త, సమానమైన నడవడి
**సమాజం** :మనుష్యులు మొదలైన గుంపు, సభ, ఏనుగు
**సమాధానం** :జవాబు, అంగీకారం, కలపటం, నిశ్చల ధ్యానం
**సమాధి** :నిరంతరధ్యానం, మౌనం, తపస్సు, సంయోగం, పట్టుదల, ఒక అలంకారం, శవాన్ని పాతిన చోటు
**సమానం** :తుల్యమైనది, బరాబరి, సాటి
**సమానత్వం** :అందరూ సమానమనే భావం
**సమానమగు** :సమమగు, తుల్యత్వం పొందు
**సమానించు** :పోల్చు
**సమానుడు** :సమానమైనవాడు
**సమాప్తం** :ముగింపు, చంపటం
**సమామ్నాయం** :భాషలోని అక్షరాల మొత్తం, సంతచెప్పటం, వేదభాగం, కంఠపాఠం
**సమావేశం** :ఒకచోట కలిసివుండటం, సంఘంగా ఉండటం, పట్టుదల, దయ్యం పట్టుకోవటం
**సమాశ్రయం** :శరణుపొందటం, రక్షణస్థానం
**సమాశ్రయించు** :ఆశ్రయించు, అవలంబించు

**సమాశ్వాసం** :ఓదార్పు, తేరకొనచేయటం

**సమాసం** :సంగ్రహపరచటం, వేరు వేరు అర్థాలుగల పదాలు ఒకే అర్థం ఇచ్చే ఒకే పదంగా మారటం, సమూహం

**సమాసకం** :అచ్చుతెలుగు పదాల సమాసం

**సమాహారం** :సమూహం, స్పష్టంగా తెలియని భేదం గల పదార్థాల సముదాయం

**సమాహ్వాయం** :పిలవటం, పేరు, ద్వంద్వ యుద్ధం, జంతువుల పదార్థాల సముదాయం

**సమితి** :సమూహం

**సమిధ** :చిదుగు, వంటచెరకు

**సమీక్ష** :పరిశీలన, విమర్శ, ప్రయత్నం, అవగాహన, సత్యంయొక్కసారం

**సమీక్షణం** :అన్వేషించడం, సూక్ష్మపరిశీలన, వీక్షణం

**సమీపం** :దగ్గర, దాపు, దగ్గరగా వున్నది

**సమీపించు** :చేరువగు, దగ్గరగు

**సమీరణం** :గాలి, ప్రాణం, విసరటం

**సమీరుడు** :వాయుదేవుడు

**సముఖం** :సమక్షం, ఎదురు

**సముచితం** :తగినది

**సముచ్చయం** :సముదాయం, ఒక్కచోట చేర్చటం, ఒక అర్థాలంకారం

**సముచ్ఛ్రయం** :మిక్కిలి పొడుగు, ఎత్తుగా పెరగటం, విరోధం

**సముజ్జృంభణం** :ఆవులింత, పొంగటం, తీవ్ర ప్రయత్నం

**సముడు** :సమానమైనవాడు

**సముత్థానం** :లేవటం, తిరిగి ప్రాణం రావటం, రోగం నయం కావటం, గాయం మానటం, ప్రయత్నం, పెరుగుదల

**సముత్పత్తి** :పుట్టుక, సిద్ధి, సృష్టి

**సముదయం** :చక్కని ఉదయం, సమూహం

**సముదాయం** :చక్కని ఉదయం, సమూహం

**సముదాయించు** :ఊరడించు, ఓదార్చు

**సముద్భవం** :పుట్టుక, ఉత్పత్తి, మూలం, జన్మస్థానం

**సముద్భవించు** :పుట్టు, కలుగు

**సముద్రం** :సాగరం, ముద్రతో కూడినది

**సముద్రసంగమం** :నది సముద్రంలో కలిసేచోటు

**సముద్రుడు** :సాగరుడు

**సమున్నతి** :పైకెత్తడం, ఔన్నత్యం, ఎత్తు, అభివృద్ధి, విజయం ఐశ్వర్యం, గర్వం

**సముపార్జించు** :గడించు, సంపాదించు

**సమూలం** :వేళ్ళతో కూడినది, మొత్తం

**సమూహం** :గుంపు, రాశుల సమూహం

**సమృద్ధి** :విరివి, పెంపు, సంపద, సంపన్నత

**సమృద్ధిచేయు** :పెంపుచేయు, అభివృద్ధిపరచు

**సమ్మతం** :అంగీకారం, అభిప్రాయం

**సమ్మతి** :అంగీకారం, అభిలాష

**సమ్మతించు** :అంగీకరించు

**సమ్మదం** :అధికసంతోషం, సౌఖ్యం, ఆనందం

**సమ్మర్దనం** :ఒరిపిడి, తొక్కుడు, పోరాటం

**సమ్మళిగలు** :చెప్పులు

**సమ్మానం** :గౌరవం

**సమ్మానించు** :గౌరవించు

**సమ్మార్జనం** :తుడవటం, శుద్ధిచేయటం, ఊడ్చటం
**సమ్మాళిగలు** :పాదరక్షలు, మెట్లు
**సమ్మిశ్రుడు** :ఇంద్రుడు
**సమ్ముఖం** :దర్శనం, సన్నిధి
**సమ్మె** :కార్మికులుగాని శ్రామికులుగాని ఏక గ్రీవంగా పనిచేయకుండా ఆగిపోయే తిరుగుబాటు
**సమ్మెట** :ఇనుమునుసాగగొట్టే పెద్దసుత్తి
**సమ్మోదం** :అధికమైన సంతోషం
**సమ్మోదించు** :సంతోషించు
**సమ్మోహం** :కలత, మూర్ఛ, అజ్ఞానం, సంక్షోభం, ఆకర్షణం
**సమ్మోహనం** :ఆకర్షణం, ఒకరకంఆయుధం
**సమ్రాట్టు** :చక్రవర్తి
**సయించు** :రుచించు
**సయితం** :కూడ
**సయితుడు** :సూర్యుడు
**సయ్యాట** :పరిహాసం
**సరం** :మాలిక, దండ
**సరంగు** :నావికుడు, పడవ, నడిపేవాడు
**సరంజాం** :సరుకులు, సామాను
**సరంబి** :దూలానికి పనికివచ్చే మొద్దు
**సరగం** :బంగారుపూస
**సరకు** :సామాగ్రి, వస్తువు లెక్క
**సరకుచేయు** :లెక్కచేయు, లక్ష్యపెట్టు
**సకటం** :వాయువు,బల్లి, తొండ
**సరడు** :ఒకరకం ఆభరణం స్త్రీలు మెడలో ధరించే అల్లికతీగ
**సరణి** :తోవ, మార్గం, విధం, తిన్ననిగీత, ఒక విధమైన కందరోగం
**సరదా** :వినోదం
**సరదారు** :నాయకుడు, ప్రధానోద్యోగి
**సరదు** :పంచు, విభజించు
**సరళం** :తిన్ననిది, సహజమైనది
**సరళరేఖ** :తిన్ననిరేఖ
**సరళవడ్డీ** :సాధారణవడ్డీ
**సరవి** :క్రమం, వరుస
**సరస** :ఆసనంలో సగం
**సరసం** :పరిహాసం, నవ్వులాట
**సరసన** :పక్కన
**సరసమాడు** :పరిహాసమాడు
**సరసాలు** :ఆవాలు
**సరసి** :సరస్సు, కొలను
**సరసిజం** :పద్మం
**సరసిజనాభుడు** :విష్ణువు, పద్మం బొడ్డులో గలవాడు
**సరసిజవుడు** :బ్రహ్మ, పద్మం నుండి పుట్టిన వాడు
**సరసిజాతం** :పద్మం
**సరసీజం** :పద్మం
**సరసీరుహం** :పద్మం
**సరస్వతి** :వాణి, చదువులతల్లి
**సరస్సు** :కొలను
**సరాగం** :రాగంతో కూడినది, ప్రేమగలది, ఒద్దిక, అనుకూల్యం ఒప్పిదం
**సరాసరి** :సగటు, నేరుగా, తిన్నగా
**సరి** :సామ్యం, సాటి, తగిన సమాధానం, దండ
**సరికట్టు** :సమానమైన కొలత, సరిపడు
**సరిగ** :హారం, జలతారు

**సరిగద్దె** :సమానపీఠం
**సరిచేయు** :నాశనంచేయు, సమాప్తంచేయు
**సరితూగు** :సమానంగాతూగు, సమానమగు
**సరిత్తు** :నది, దారం, సూత్రం
**సరిత్పతి** :సముద్రుడు
**సరిపడు** :అనుకూలమగు, యుక్తమగు
**సరిపుచ్చు** :నాశనంచేయు, సరిపోయేటట్లు చేయు
**సరిపెట్టు** :నాశనంచేయు
**సరిపొద్దు** :అర్ధరాత్రి
**సరిపోలు** :సాటిఅగు, పోలు
**సరిపోల్చు** :సాటిచేయు
**సరిపోవు** :సమానమగు
**సరిప్రొద్దు** :అర్ధరాత్రి
**సరిబేసులు** :ఒకరకం ఆట
**సరియగు** :నశించు, సమానమగు
**సరివాడు** :సమానమైనవాడు, తనవాడు
**సరిసేయు** :సమానంచేయు, పోల్చు
**సరిహద్దు** :పొలిమేర, ఎల్ల
**సరుగు** :వర్ధిల్లు, పెరుగు
**సరుగుడు** :ఒకరకం చెట్టు
**సరోజం** :పద్మం
**సరోజాసనుడు** :బ్రహ్మ, పద్మం ఆసనంగా గలవాడు
**సరోతా** :వక్కలు పొడిచేసే కత్తెర
**సరోరుహం** :పద్మం
**సరోవరం** :సరస్సు, కొలను
**సర్పహం** :ముంగిస
**సర్పాంకుశం** :నెమలి
**సర్పాశనం** :నెమలి
**సర్వం** :అన్ని, నిశ్శేషమైన, జలం
**సర్వంకషుడు** :దుష్టుడు, కుటిలుడు, దుర్జనుడు
**సర్వంసహ** :అన్నిటిని మోసేది
**సర్వకాలం** :ఎల్లప్పుడు
**సర్వజిత్తు** :అరవై తెలుగు సంవత్సరాలలో ఒకటి
**సర్వజనీనం** :అందరికీ హితమైనది
**సర్వజ్ఞుడు** :అన్నీ తెలిసినవాడు, శివుడు, బుద్ధుడు, పరమాత్ముడు
**సర్వతోభద్ర** :నటి, నర్తకి
**సర్వతోభద్రం** :విష్ణురథం, వెదురు, నలుదిక్కులలోను ద్వారాలుగల భవనం, వేపచెట్టు, సేనావ్యూహ విసేషం
**సర్వతోముఖం** :ఆత్మచైతన్యం, స్వర్గం, జలం, ఆకాశం
**సర్వతోముఖుడు** :బ్రహ్మ, శివుడు, పరమాత్ముడు, బ్రాహ్మణుడు, అగ్ని
**సర్వదా** :అన్నివేళల్లో, ఎల్లప్పుడూ
**సర్వభక్ష** :ఆడమేక
**సర్వభక్షకుడు** :అగ్ని
**సర్వభూతస్థుడు** :భగవంతుడు, అన్ని ప్రాణుల్లోను ఉన్నవాడు
**సర్వభృత** :అన్నిటినీ భరించేది, భూమి
**సర్వమంగళ** :పార్వతి
**సర్వమంగళం** :శూన్యం
**సర్వసమానం** :అన్నిరకాల సమానమైన
సర్వసాక్షి :పరమాత్మ, వాయుదేవుడు, అగ్నిదేవుడు
**సర్వాంగుడు** :సర్వవ్యాపి, అన్నిచోట్ల వ్యాపించి ఉన్నవాడు

**సర్వాత్మకుడు** :దేవుడు
**సర్వాత్ముడు** :శివుడు
**సర్వార్థసాధిక** :దుర్గాదేవి
**సర్వేశుడు** :పరమాత్ముడు, రాజాధిరాజు
**సర్వేశ్వరుడు** :పరమాత్ముడు, రాజాధిరాజు
**సల** :ప్రవేశం,వత్తి, ఏటికాలువలో నీరు పోవటానికి అడ్డంగా నిలిపే తడక
**సలం** :జలం, నీరు
**సలలితం** :మనోహరమైనది
**సలహా** :ఆలోచన, సమ్మతి, మంచి సూచన
**సలాం** :నమస్కారం
**సలాంచేయు** :నమస్కారం చేయు
**సలాక** :బంగారు మొదలయిన వాటి కమ్మి
**సలాది** :పెద్దసెట్టి, పదిమందికీ చావుకబురు తెలిపేవాడు
**సలి** :సందడి
**సలిలం** :నీరు
**సలుపు** :కావించు, కడపు
**సల్లాడం** :పైజామా
**సల్లాపం** :పరస్పరసం భాషణ
**సళ్ళు** :వెనక్కితగ్గు, నశించు, సడలిపోవు, విడుచు, వదులు, బవ, స్తనాలు, కాళ్ళు
**సవ** :జాడ, క్రమం, ఛాయ
**సవం** :యజ్ఞం, బలి, సగభాగం, సంతానం, పూదేనె, ప్రేరణ
**సవడలు** :రెండడుగుల పొడవు వరకు పెరిగే చేపలు
**సవడి** :జాడ, ధ్వని
**సవ్వడి** :జాడ,ధ్వని
**సవతి** :ఒకే భర్తగల స్త్రీలలో ఒకటి, సపత్ని
**సవతిచెల్లెలు** :తనకంటే చిన్నదయిన సవతి తల్లికూతురు
**సవతితల్లి** :మారుతల్లి
**సవతితల్లికూతురు** :మారుతల్లి కొడుకు, తమ్ముడు లేక అన్న
**సవతిపోరు** :సవతుల కయ్యం
**సవయస్కుడు** :సమాన వయస్సు గలవాడు, స్నేహితుడు
**సవర** :ఒక ఆటవికజాతి
**సవరం** :చమరీమృగం యొక్క తోక, స్త్రీలు జడ పొడుగుకోసం పెట్టుకొనే వెంట్రుకల కుచ్చు
**సవరణ** :దిద్దుబాటు, యుద్ధపరికరం, సామాగ్రి, సన్నాహం, వాహనాదుల అలంకారం, సౌమ్యం
**సవరణచేయు** :అలంకరించు
**సవరణించు** :సవరణ చేయు, అలంకరించు
**సవరించు** :సిద్ధం చేయు, కూర్చు, చేయు, సంగ్రహించు, అనుభవించు, సరిచేయు, కలిగించు, ధరించు, పూను, సమకూర్చు, రచించు
**సవరింతసేయు** :సవరించు, చక్కజేయు
**సవళి** :జాడధ్వని
**సవాలు** :ప్రశ్న, విచారణ
**సవాణం** :ఒక రకం పనిముట్టు, శ్రావణం
**సవాయి** :ఒకరకం రోగం
**సవారి** :గుర్రాన్నెక్కిపోవటం, పల్లకి, రెండెడ్లబండి, గూడు, గుర్రపుస్వారీ చేసేవాడు

**సవారీ** :గుర్రాన్నెక్కిపోవటం, పల్లకి, రెండెడ్ల బండి, గూడు, గుర్రపుస్వారీ చేసేవాడు

**సవిత** :సూర్యుడు, జిల్లేడుచెట్టు

**సవితృడు** :సూర్యుడు, ఇంద్రుడు, తండ్రి, సృష్టికర్త

**సవిత్రి** :తల్లి, ఆవు

**సవిధం** :సమీపమైన, ఒకే విధమైన

**సవ్యం** :ఎడమ, కుడి, ప్రతికూలం

**సవ్యసాచి** :అర్జునుడు

**సవ్యాజం** :కృత్రిమమైన, వంకతో(మిష) కూడిన

**సవ్యుడు** :విష్ణువు

**సవ్వళి** :జాడ

**సశేషం** :శేషంతో కూడినది

**ససనం** :బలిదానం, త్యాగం, అర్పణం

**సస్తనాలు** :పాలిచ్చే జంతువులు

**సస్యం** :పైరు, వృక్షాదుల ఫలం,ఆయుధం, పుణ్యం, శుభలక్షణం

**సస్యపరివర్తనం** :పైరులను మార్పుచేస్తూ చేసే వ్యవసాయం

**సస్యసంగ్రహణం** :పైరు పండిన తర్వాత చేసే పనులు

**సస్సెర** :పైరు

**సహ** :తో, కూడ, భూమి, చేమంతి, పిన్న గోరంట, పిల్లిపెసర, మార్గశీర్షమాసం, హేమంతరుతువు, వెలుగు, బలం, జయం, ఔద్ధత్యం, జలం

**సహకారం** :తియ్య మామిడిచెట్టు, కలిసి పనిచేయటం, తోడ్పాటు, ఐకమత్యం

**సహగమనం** :భర్త మరణించినపుడు భార్య కూడా చితిలో దహనం కావటం

**సహచరి** :వెంట తిరిగేది, భార్య, చెలికత్తె, పచ్చ పూలమాల, గోరింట

**సహచరుడు** :వెంట ఉండేవాడు, మిత్రువు, సేవకుడు, భర్త

**సహచరురాలు** :సహచరి, మిత్రురాలు

**సహజ** :తోబుట్టువు, సోదరి

**సహజం** :స్వభావం

**సహజజ్ఞానం** :పుట్టుకతో వచ్చిన తెలివి

**సహజన్ముడు** :సోదరుడు, అన్న లేక తమ్ముడు

**సహజశక్తి** :యోగికంలో అంతర్నిహితమైన శక్తి

**సహజసత్యాలు** :సహజంగా లభించిన హక్కులు, పుట్టుకతో వచ్చే హక్కులు

**సహజీవనం** :కలిసి జీవించటం, సంఘ, జీవనం, మైత్రి

**సహజీవనపద్ధతి** :కలిసిజీవించే పద్ధతి, సంఘజీవనపద్ధతి, స్నేహ విధానం

**సహజీవి** :తోటిజీవి, సహజీవనం చేసే ప్రాణుల్లో ఒకటి

**సహజుడు** :తమ్ముడు, అన్న

**సహదారుడు** :భార్యతో కూడినవాడు, వివాహితుడు

**సహదేవుడు** :పంచపాండవులలో కడపటి వాడు, మాద్రి చిన్నకొడుకు

**సహధర్మచారి** :భార్య, కలసి ధర్మాన్ని ఆచరించేది

**సహనం** :ఓర్పు

**సహనశీలి** :ఓర్పుగలవాడు

**సహపాఠి** :సహాధ్యాయి

**సహమరణం** :సహగమనం, భర్తశవంతో స్త్రీ చితిలో మరణించటం
**సహవాసం** :కలిసిజీవించటం, స్నేహం
**సహవేదననాడులు** :పరిణాహ నాడీ మండలానికి చెందిన ఒక తరగతి నాడులు
**సహవాసి** :కలిసి జీవించేవాడు, మిత్రుడు
**సహశిక్షణం** :బాలబాలికలు కలిసి చదువుకోవటం
**సహసమన్వయం** :ఒకదానితో ఇంకొక దానిని సంబంధానికి తేవడం, రెండింటి మధ్య సంబంధం స్థాపించడం
**సహస్రం** :వేయి
**సహస్రకిరణుడు** :సూర్యుడు, వేయి కిరణాలు గలవాడు
**సహస్రదంష్ట్రం** :వేయికోరలు గల చేప, పాఠీనం
**సహస్రనయనుడు** :వేయికన్నులు గలవాడు, ఇంద్రుడు
**సహస్రనేత్రుడు** :వేయికన్నులు గలవాడు, ఇంద్రుడు
**సహస్రపాదుడు** :వేయిపాదాలు గలవాడు, విరాట్పురుషుడు, విష్ణువు, శివుడు, బ్రహ్మ
**సహస్రభుజుడు** :వేయి భుజాలు కలవాడు, విష్ణువు
**సహస్రమౌళి** :వేయి శిరస్సులు గలవాడు, విష్ణువు
**సహస్రలోచనుడు** :వేయికన్నులు గలవాడు, ఇంద్రుడు
**సహస్రవదనుడు** :వేయి ముఖాలు గలవాడు విష్ణువు
**సహస్రాక్షుడు** :వేయికన్నులు గలవాడు, ఇంద్రుడు
**సహాధ్యాయుడు** :సహపాఠి
**సహాధ్యాయి** :సహపాఠి
**సహాయకారి** :తోడ్పడేవి
**సహాయపడు** :తోడ్పడు, సాయపడు
**సహాయం** :తోడు
**సహారా** :శూన్యమైన, ఒక ఎడారి
**సహించు** :ఓర్చు, క్షమించు
**సహితం** :కూడివున్నది, ఓర్చబడినది
**సహిష్ణువు** :ఓర్పు వహించేది, సహనశీలి
**సహృదయుడు** :విద్వాంసుడు, రసజ్ఞుడు, విమర్శవంతుడు
**సహోదరి** :సోదరి, తోబుట్టువు
**సహోదరుడు** :సోదరుడు, తోబుట్టువు
**సహ్యం** :అరేబియా సముద్రతీరంలోని పర్వతం, ఆరోగ్యం, సహాయం, యోగ్యత
**సహ్యజ** :కావేరీనది

## సా

**సాంకేతికం** :సంకేతాలకు సంబంధించినది, సాంప్రదాయికమైనది, సంకేతంవల్ల ఏర్పడినది
**సాంఖ్యశాస్త్రం** :సంఖ్యలకు సంబంధించిన శాస్త్రం, ఒకవిధమైన గణితం, షడ్దర్శనాలలో ఒకటి
**సాంగత్యం** :కూడిక
**సాంఘికం** :సంఘానికి సంబంధించినది, స్నేహ బుద్ధిగలది, కలుపుగోలుతనం
**సాంతం** :అంతం గలది, పూర్తైనది, మొత్తం, సకారం చివర గలది

**సాంత్వనం** : శాంతపరచటం, సంధి చేయటం, సాదరవచనం, శాంతం, పరామర్శ

**సాంద్రం** :చిక్కనిది, మోటైనది, కిక్కిరిసినది, బలిసినది, అతిశయమైనది గాఢమైనది, ద్రవమైనది, నున్ననిది

**సాంద్రత** :చిక్కదనం, ఒకవస్తువు యొక్క ద్రవ్య రాశికి దాని ఘనపరిమాణానికి గల నిష్పత్తి

**సాంబారు** :ఒకరకం పప్పుచారు

**సాంబుడు** :అంబతో కూడినవాడు, శివుడు

**సాంబ్రాణి** :సంబరేను చెట్టు వల్ల కలిగే ధూప ద్రవ్యవిశేషం, ఉత్తమమైన గుఱ్ఱం

**సాంబ్రాణివత్తి** :అగరువత్తి, ఊదువత్తి

**సాంవత్సరికం** :సంవత్సరాని కొకసారి జరిగేది, వార్షికమైనది

**సాకతం** :ఊరడింపు, పోషణం, అనుగ్రహం, దయ, చేపట్టు

**సాకల్యం** :సకలత్వం, అంతా

**సాకి** :సాక్షి

**సాకిరి** :సాక్షి

**సాకు** :వ్యాజం, నెపం, రక్షించు, కాపాడు

**సాకె** :సాక్షి

**సాక్షాత్కరించు** :ప్రత్యక్షమగు, కనిపింపజేయు

**సాక్షాత్కారం** :ప్రత్యక్షం కావటం, ఇంద్రియ గోచరం కావటం, జ్ఞానం

**సాక్షాత్కృతి** :సాక్షాత్కృతి, సాక్షాత్కారం

**సాక్షి** :ఏదైన ఒక విషయాన్ని (పనిని) చూచిగాని వినిగాని తెలిసినవాడు

**సాక్ష్యం** :సాక్షి కని విని చెప్పిన మాట, రుజువు, చనిపోయినవారికి పదకొండో రోజున జరిగే శ్రాద్ధ

**సాగదీయు** :సాగేటట్లు చేయు, పొడవు పెంచు

**సాగదీసిమూరవేయు** :అలసిపోయేదాకా పని చేయించు, అనవసరంగా పెంచి చెప్పు

**సాగనంపు** :ప్రయాణంచేసే వారిని కొంత దూరం కూడా వెళ్లివిడుచు

**సాగరం** :సముద్రం నెయ్యి మొ. నింపిన సిద్దెలజోడు, సంవత్సరం పొడుగునా నీరుండే పెద్దచెరువు

**సాగించు** :జరుపు, నిర్వర్తించు, నెరవేర్చు, నడిపించు, నిర్వహించు

**సాగింత** :నమస్కారవిశేషం

**సాగిలబడు** :సాష్టాంగపడు

**సాగిలు** :సాష్టాంగపడు

**సాగు** :కృషి, వ్యవసాయం, దీర్ఘమగు, పోవు, సాష్టాంగనమస్కారము

**సాగుబడి** :చెల్లుబడి, కృషి, చెలామణి

**సాచి** :అవ్య. వక్రంగా, కుటిలంగా, అడ్డంగా

**సాచు** :చాపు, సాగదీయు, ముందుకు పోనిచ్చు, ప్రసరింపజేయు

**సాజాత్యం** :ఒకే జాతికి లేదా కులానికి చెందివుండటం, సమాన జాతిత్వం, సామ్యం, పోలిక

**సాటి** :సమానమైది, ఉపమానం, పోలిక, కాసకోక

**సాటివచ్చు** :సమానమగు

**సాటివాడు** :సమానుడు

**సాటువ** :ఉచితం, సామ్యం, ప్రసిద్ధి, సామెత

**సాడు** :రేతస్సు, ముట్టు

**సాత్యకి** :శ్రీకృష్ణునికి తమ్ముని వరుసవాడు, సత్యకుని పుత్రుడు

**సాత్త్వికం** :యదార్థమైనది, నిజమైనది, మంచిది, శక్తిగలది, సత్త్వానికి సంబంధించినది

**సాత్త్వికుడు** :మంచివాడు, బ్రహ్మ, బ్రాహ్మణుడు, సత్త్వం గలవాడు

**సాదం** :అన్నం

**సాదరు** :వాడకం సొమ్ము, కలిమి, చిల్లర ఖర్చు

**సాదా** :సామాన్యమైనది, వన్నెచిన్నెలు లేనిది

**సాదృశ్యం** :పోలిక, ప్రతిబింబం, ప్రతిరూపం

**సాధకం** :సాధించేది

**సాధన** :సిద్ధి, ధ్యానం, అర్చన, సమాధానం, లక్ష్యంతో కృషిచేయటం

**సాధనం** :పనిముట్టు, సాధించటం, ఉపాయం, ధనం, పదార్థం

**సాధనచేయు** :లక్ష్యంతో కృషిచేయు

**సాధర్మ్య** :సామ్యం, సమానధర్మం కలిగి వుండటం

**సాధారణం** :అందరికీ వర్తించేది, సామాన్య నియమం, జాతిలక్షణం

**సాధించు** :పూర్తిచేయు, జయించు, సంపాదించు, వశపరచుకొను, నేర్పు, మానుచు, వసూలుచేయు, నాశనంచేయు

**సాధిక్షేపం** :తిరస్కారంతో కూడినది, అధిక్షేపంతో కూడినది

**సాధ్య** :సాధించవలసినది, సాధించదగినది, శాస్త్రంవల్ల రూపొందినది

**సాధ్వి** :పతివ్రత, ఒకరకం ఛందస్సు గల పద్యం, ఒక రకం దుంప

**సాన** :గంధం తీసే రాయి, కత్తులు మొ. నూరే రాయి

**సానబుట్ట** :మెరుగు పెట్టు, పదునుపెట్టు

**సానరాయి** :పదునుపెట్టే రాయి

**సాని** :స్త్రీ, రాణి, భార్య, వేశ్య, గుర్రపురౌతు

**సానిమొయ్యు** :మేజువాణి, బోగంమేళం

**సానివాడ** :వేశ్యవాటిక, సానులుండేవీధి

**సానుభూతి** :సహానుభూతి

**సానువు** :శిఖరం, కొండ ఉపరితలం, మొలక, అడవి, బాట, పర్వతప్రాంతం, సుడిగాలి, విద్వాంసుడు, సూర్యుడు

**సాన్నిధ్యం** :సామీప్యం, ప్రత్యక్షం

**సాపడు** :తిను, నములు, ఎంగిలి తిను

**సాపత్యం** :సామ్యం

**సాపాటు** :భోజనం,అరగించడం

**సాపాటురాముడు** :తిండిపోతు

**సామం** :శాంతపరచటం, సంప్రదింపు, మృదువచనం, సౌజన్యం, స్తుతిపద్యం లేక పాట, సామవేదమంత్రం

**సామంతం** :పొరుగున వున్నది, సామాన్య మైనది

**సామంతరాజ్యం** :పరాధీనరాజ్యం,అన్యతంత్ర రాజ్యం

**సామంతుడు** :ఒక దేశం సరిహద్దుకు చేరివున్న రాజు, చక్రవర్తికి కప్పం కట్టే రాజు, నాయకుడు

**సామాగ్రి** :వస్తుసముదాయం, నిలువసరుకు, ద్రవ్యసంభారం

**సామగ్ర్యం** :సంపూర్ణత

**సామజం** :సామవేదం రచింపబడుతున్నపుడు పుట్టినది, ఏనుగు

**సామనలుపు** :చామనచాయ
**సామర్థ్యం** :శక్తి, ఏకలక్ష్యం, యోగ్యత, అర్థాన్ని కలిగించే శక్తి, లాభం, ధనం, ఉత్పాదకత్వం, కారణత్వం, సాధకత్వం
**సామవేదం** :నాలుగు వేదాలలో ఒకటి
**సామాజిక శాస్త్రం** :సమాజానికి సంబంధించిన శాస్త్రం
**సామాను** :సామాగ్రి, వస్తుసమూహం
**సామాన్యం** :సాధారణమైనది
**సామి** :ప్రభువు,దేవుడు, భర్త,కుమారస్వామి, సగం, నీచమైనది
**సామిడి** :కళ్లాపి చల్లిన పేడనీళ్ళు
**సామీప్యం** :దగ్గర,సమీపత్వం
**సాము** :సగభాగం, వ్యాయామం
**సాముకంటి** :చుక్క, పూర్వఫల్గుణీనక్షత్రం
**సాముకొప్పు** :అరకొప్పు
**సాముద్రికం** :సముద్రంలో పుట్టినది, అదృష్ట సూచకం, దేహలక్షణాలకు సంబంధించినది, శరీరావయాలనుబట్టి హస్తరేఖలను బట్టి ఫలం చెప్పేశాస్త్రం
**సాముద్రికహస్తం** :శరీరావయావలనుబట్టి, హస్తరేఖలను బట్టి, ఫలం చెప్పే శాస్త్రం
సామెత :లోకోక్తి, నానుడి
**సామేను** :అర్ధశరీరం
**సామేనుగరితతాల్పు** :అర్ధనారీశ్వరుడు
**సామ్యం** :పోలిక, సామెత
**సామ్రాజ్యం** :చక్రవర్తిత్వం,విశాలమైన రాజ్యం
**సామ్రాజ్యవాదం** :సామ్రాజ్యాలు ఉండాలనే వాదం
**సామ్రాణి** :సంబరేను చెట్టు వల్ల కలిగే ధూప ద్రవ్యవిశేషం,ఉత్తమమైన గుర్రం
**సాయం** :సహాయం, తోడు
**సాయంకాలం** :అపర సంధ్యాసమయం, పగటి నాలుగోజాము కాలం
**సాయంపాత్రలు** :ఉభయసంధ్యలు
**సాయంసంధ్య** :పగటికి రాత్రికి మధ్య సమయం
**సాయంసమయం** :సాయంకాలం, పగటి పూట నాలుగో జాముకాలం
**సాయి** :స్వామి, సాయిబాబా, షిర్డిసాయి బాబా, సత్యసాయిబాబా
**సాయుజ్యం** :ఐక్యం, లయం, పోలిక, నాలుగు రకాల మోక్షాలలో ఒకటి
**సారం** :ముఖ్యాంశం, ఆయువుపట్టు, రసం, తత్త్వం, సంక్షేపం, బలం, మీగడ, ఒక అలంకారం, హృదయం
**సారంగం** :లేడి, సింహం, ఏనుగు, తుమ్మెద, కోయిల, కొంగ, నెమలి, గొడుగు, వస్త్రం, జుట్టు, బంగారం, భూమి, ఒకరాగం, చందనం, కమలం, విల్లు
**సారంగి** :ఆడలేడి, తంత్రీవాద్యవిశేషం
**సారంగుడు** :వేటగాడు, శివుడు, మన్మథుడు
**సారసం** :సరస్సుకు సంబంధించినది, బెగ్గురుపక్షి సంబంధించినది, తామర పువ్వు, ఒడ్డాణం, వినోదం
**సారస్యం** :సరస్వతం
**సారస్వతం** :సరస్వతికి సంబంధించినది, సారస్వతదేశానికి సంబంధించినది, వాఙ్మయం
**సారాయం** :సారాయి, సారా, మద్యం, మదిర

**సారాయి** :మద్యం
**సారు** :ఉపాధ్యాయుడు, అధికారి
**సారువాపంట** :ఆరునెల లకాలంలో పండే మొదటి పంట
**సారూప్యం** :సమానరూపత్వం, దేవతారూపం వంటి రూపం పొందటం
**సారె** :తడవ, పాటిక, వీణమెట్టు, కుమ్మరిచక్రం, ఒక రకం పిండివంట, గోరువంక, అవ్య. మాటికి
సారెలు :పాచికలు, వీణమెట్లు
**సార్థం** :జంతుసమూహం, వర్తక జన సమూహం, అర్థంతో కూడినది
**సార్థకం** :అర్థవంతమైనది, ప్రయోజన వంతమైనది, ఫలవంతమైనది
**సార్థవాహుడు** :వర్తకసమూహ నాయకుడు, వర్తకుడు, ముఖ్యుడు
**సార్వత్రిక** :సర్వప్రదేశాలకు సంబంధించినది, అన్ని సందర్భాలకు తగినది
**సార్వభౌముడు** :సర్వభూమండలాధిపతి, చక్రవర్తి
**సాల** :ఇల్లు, చావడి
**సాలగ్రామం** :విష్ణుమూర్తి చిహ్నంగల శిలావిశేషం
**సాలభంజిక** :గుడ్డ, దంతం, కర్ర మొ. వాటితో చేసిన బొమ్మ
**సాలీడు** :సాలెపురుగు, సాలెవాడు
**సాలీనా** :ప్రతిసంవత్సరం, ప్రతి సంవత్సరానికి
**సాలు** :సన్నని వస్త్రం, సంవత్సరం
**సాలువ** :భుజాలమీద ఉత్తరీయం లాగ వేసుకొనే వస్త్రవిశేషం, సన్నవస్త్రం, ఒక రకం గడ్డి
**సాలె** :బట్టలు నేసి జీవించే జాతి, సాలీడు, పట్టుపురుగు
**సాలెగూడు** :సాలెపురుగు వేసిన గూడు
**సాలెపట్టు** :సాలెపురుగు వేసిన నేత
**సాలెపద్దు** :నమ్మరానిది
**సాలెపురుగు** :బొద్దులోని దారంతో గూడు అల్లే ఒకపురుగు
**సాలోక్యం** :సమానమైనలో కంలో ఉండటం, ఇష్టదేవత ఉన్న లోకాన్ని పొందటం
**సాల్వడు** :చీలిబారులకట్టు, ఒరగు, ధారగా ప్రవహించు
**సాళువ** :డేగ
**సాళువం** :డేగ, ఒక రకం గడ్డి
**సాళ్వం** :డేగ
**సావధానం** :చిత్తైకాగ్రత, అప్రమత్తం
**సావధానడు** :చిత్తైకాగ్రత గలవాడు, అప్రమత్త మైనవాడు
**సావాసం** :కలసి వుండటం, స్నేహం
**సావాసి** :స్నేహితుడు, అంత:పురం, కావలి వాడు
**సావిడి** :నడవ, సభామందిరం, కొలువు కూటం, మండపం
**సావిత్రి** :సూర్యకిరణం, ఒకమంత్రం, ఉపనయన కర్మ, బ్రహ్మభార్య, పార్వతి, కశ్యపుని భార్య, సూర్యుని పుత్రిక, సత్యవంతుని భార్య, మధ్యాహ్న సంధ్యా దేవత
**సావుకారు** :వర్తకుడు
**సాష్టాంగనమస్కారం** :రొమ్ము, శిరస్సు, మనస్సు, వాక్కు, దృష్టి, కాళ్ళు చేతులు చెవులతో చేసే నమస్కారం

**సాష్టాంగనమస్కారంచేయు** :ఎనిమిది అవయవాలతో నమస్కారం చేయు
**సాష్టాంగప్రమాణం** :సాష్టాంగనమస్కారం
**సానువులు** :ఆవాలు
**సాహచర్యం** :అవినాభావ సంబంధం
**సాహసం** :బలాత్కారం, నేరం, క్రౌర్యం, తెగింపు
**సాహసించు** :తెగించు,చొరవ చూపు
**సాహసికుడు** :తొందరపాటు కలవాడు, క్రూరుడు, దోపిడీకాడు, వ్యభిచారి
**సాహాయ్యం** :తోడ్పాటు, మైత్రి
**సాహిణం** :సేన, గుర్రపుసాల, గజశాల, గుర్రం
**సాహిణి** :గుర్రంసాల మీద అధికారి, గుర్రంవాడు, రౌతు
**సాహితి** :సాహిత్యం, కవిత్వం
**సాహిత్యం** :కవిత్వం, భోజనానికి కావలసిన వస్తువుల మొత్తం, సామాగ్రిని పోగు చేయటం
**సాహిత్యమిచ్చు** :స్వయంపాకమిచ్చు
**సాహేబు** :ప్రభువు, మగడు, మహమ్మదీయుడు

## సి

**సింగం** :సింహం, మల్ల బంధాల్లో ఒకటి
**సింగనాదం** :శృంగనాదం, కొమ్ముబూర ధ్వని, కంటి నల్లగుడ్డు
**సింగారం** :అలంకారం, అందం
**సింగారి** :శృంగారపతి, అలంకరించుకొన్న స్త్రీ
**సింగారించు** :అలంకారంచేయు, దిద్దు
**సింగణి** :విల్లు, ధనస్సు
**సింగినాదం** :కొమ్ముబూరధ్వని, కంటి నల్లగుడ్డు
**సిందూరం** :ఒకవిధమైన చెట్టు, జేగురు రంగు, ఒక రకం ఎర్రని పదార్థం
**సిందూరతిలక** :పుణ్యస్త్రీ, భర్త బతికివున్న స్త్రీ
**సింధూరనాథుడు** :సముద్రుడు, సింధుదేశపు రాజు, సైంధవుడు
**సింధురం** :ఏనుగు
**సింధులవణం** :సైంధవలవణం, ఒక రకం ఉప్పు
**సింధువు** :సముద్రం, సింధునది, సింధునది చుట్టుపక్కల ప్రదేశం, ఏనుగు, మదజలం, తెల్లని లవణం, ఒకరాగం
**సింధూరతిలకం** :సింధూరంతో స్త్రీలు ధరించే బొట్టు
**సింహం** :మృగరాజు, సింహరాశి, సమాసంలో ఉత్తరపదంగా శ్రేష్ఠతా వాచకం
**సింహగర్జనం** :సింహనాదం, సింహం చేసే ధ్వనివంటి ధ్వని
**సింహద్వారం** :భవనం యొక్క ముఖ్యమైన ద్వారం
**సింహనాదం** :సింహగర్జన, యుద్ధవీరుడు లేక సింహంచేసే గర్జన వంటి ధ్వని
**సింహళద్వీపం** :ఒకానొక ద్వీపం
**సింహావలోకనం** :వెనుకచూపు, పునరాలోచనం
**సింహాసనం** :సింహముఖం, ఏర్పాటుచేసిన ఆసనం

**సిక** :జుట్టు, నెమలిజుట్టు, సీకాయచెట్టు
**సిక్తం** :తడిసినది, తడుపబడినది, గర్భదానం చేయబడినది
**సిగ** :జుట్టు, నెమలిజుట్టు
**సిగపట్లు** :దెబ్బలాట
**సిగ్గరి** :సిగ్గు గలవాడు, సిగ్గు గలది
**సిగ్గరికత్తె** :సిగ్గు కలది
**సిడం** :ధ్వజస్తంభం, రథాదుల మీద ఉంచబడే జెండా
**సిడి** :అంకుశం, సిడిమాను
**సితం** :తెల్లరంగు, శుక్లపక్షం, శుక్రగ్రహం, బాణం, పంచదార, వెండి, చందనం, ముల్లంగి
**సితాంశువు** :చంద్రుడు, హారతి కర్పూరం
**సితికంఠుడు** :శివుడు
**సిద్ధం** :నెరవేర్చబడినది, ధ్రువపరచబడినది, నిశ్చయింపబడినది, పండినది, జయింప బడినది
**సిద్ధగృహం** :ఒకచోట నుండి మరొకచోటికి జరపడానికి వీలయ్యేటట్లు కట్టిన ఇల్లు
**సిద్ధధాతువు** :పాదరసం
**సిద్ధపడు** :తయారగు, ఉత్సాహంచూపు
**సిద్ధపరచు** :సంసిద్ధం చేయు
**సిద్ధయోగి** :శివుడు
**సిద్ధాంతం** :వాదప్రతివాదాల తర్వాత జరిగిన నిశ్చయం, పూర్వవాదం, నిర్ణయం
**సిద్ధాంతి** :పూర్వపక్షాన్ని ఖండించిన సిద్ధాంత స్థాపకుడు, శాస్త్రగ్రంథాల్లో నిష్ణాతుడు, తత్వ శాస్త్రవేత్త మీమాంసాధర్మాన్ని అనుసరించేవాడు
**సిద్ధార్థుడు** :తీరని కోరికలుగలవాడు, శివుడు, బుద్ధుడు
**సిద్ధి** :లాభం, జయం, స్థాపనం, నిరూపం, సామ్రాజ్యం, మందులు వండి తయారు చేయటం, సత్ఫలితం, పరిపూర్ణజ్ఞానం
**సిద్ధించు** :తటస్థించు, ఫలించు, ఒకగూడు
**సిద్ధుడు** :అణిమ మొ. సిద్ధులు గల పురుషుడు, అతీంద్రియ శక్తులు గల యోగి, ఇంద్రజాల నిపుణుడు, ముక్తుడు, మంచి మేధ గలవాడు
**సినీవాలి** :చంద్రకళతో కూడిన అమావాస్య, పార్వతి
**సిపాయి** :సైనికుడు
**సిబ్బి** :ఇత్తడి మొ.వాటిలో చేయబడిన అంచులు లేని పళ్ళెం, మూడుకు పళ్ళిక
**సిరా** :కలంతో రాయడానికి ఉపయోగించే ద్రవం
**సిరాబుడ్డి** :సిరా పోసుకొనే సీసా
**సిరిగంధం** :చందనం, గంధపుచెట్టు
**సిలువ** :క్రీస్తును బంధించి వధించిన కొర్రు
**సివంగి** :సివంగిలా ఉండే కుక్క, సివగి, కస్తూరి
**సివ్వగి** :సివంగివలె ఉండే కుక్క
**సిసువు** :బిడ్డ
**సిస్తు** :కప్పం, పన్ను, రాజసందర్శన్న సమయంలో ఇచ్చే కానుక, అందం

## సీ

**సీకాయ** :తలస్నానానికి ఉపయోగించే ఒక రకం కాయ
**సీకారి** :గాయకుడు

**సీత** :జానకి, నాగలిచాలు, దున్నినభూమి, వ్యవసాయం, మద్యం
**సీతాపతి** :రాముడు
**సీతాఫలం** :ఒకరకం పండు
**సీతి** :చలికాలం
**సీతు** :చలికాలం, చలి
**సీతువు** :చలికాలం
**సీత్కారం** :నోటితో ఊపిరి పీల్చేటపుడు చేసే ధ్వని
**సీత్కృతం** :సీత్కారం, నోటితో ఊపిరి పీల్చేటపుడు చేసే ధ్వని
**సీత్కృతి** :సీత్కారం
**సీనా** :మెత్తని చక్కెర
**సీమ** :హద్దు, పరదేశం, దేశం
**సీమంతం** :పాపట
**సీమంతిని** :ముత్తైదువ, సౌభాగ్యవతి
**సీమాటి** :ముత్తైదువ, సౌభాగ్యవతి
**సీరపాణి** :బలరాముడు
**సీరవాహకుడు** :రైతు
**సీలమండ** :పాదందగ్గరకోట
**సీలు** :ముద్ర, సీసాస మొ.వాటిని లక్క మొ. వాటితో గట్టిగా మూయడం, చేపల్ని తినే ఒక సముద్రపు జంతువు
**సీసం** :సత్తు, ఒకరకం ఛందస్సు, వెర్రి, రోషం
**సీసకం** :సత్తు, ఒకరకం మల్లబంధం, చెడ్డముత్యం
**సీససింధూరం** :చక్కని ఎర్రరంగుగల చూర్ణం

## సు

**సుంకం** :పన్ను
సుంకరి :పన్ను వసూలుచేసేవాడు
**సుంకరీడు** :పన్ను వసూలుచేసేవాడు
**సుంత** :కొంచెం
**సుందరం** :అందమైనది, అదరపాత్రమైనది
**సుందరి** :అందమైన స్త్రీ
**సుందరుడు** :అందమైనవాడు, కోతి
**సుకరం** :సులభమైన
**సుకాయం** :బ్రయోఫైటాల తరగతికి చెందిన ఉద్భిజాలలో నేలపై బల్లపరుపుగా, ఆకుపచ్చని రంగుతో ఉండి అడుగున మూలాంగాలు గల నిర్మాణం
**సుకుమారం** :మృదువయిన
**సుకుమారుడు** :లేతవయస్సు గలవాడు, యువకుడు, అందగాడు
**సుకృతం** :చక్కగా చేయబడినది, అదృష్ట వంతమైనది, పుణ్యం,అదృష్టం
**సుక్కురుడు** :శుక్రాచార్యుడు
**సుఖజీవి** :సుఖంగా జీవించేవాడు
**సుఖదు**:ఖాలు :సుఖాలు మరియు బాధలు
**సుఖం** :ఆనందం
**సుఖపడు** :ఆనందపడు
**సుఖరోగం** :లైంగికవ్యాధి, అక్రమసంబంధాల వల్ల కలిగే వ్యాధి
**సుఖవంతుడు** :సుఖాలు గలవాడు
**సుఖించు** :సంతోషపడు, భోగం అనుభవించు
**సుగంధం** :సువాసన, చందనం, నల్లకలువ, గంధకం
**సుగంధుడు** :వర్తకుడు
**సుగతుడు** :బుద్ధుడు
**సుగమం** :సుఖంగా పొందదగినది, సులువైనది, స్పష్టమైనది

**సుగాత్రి** :మంచి శరీరం గల స్త్రీ
**సుగాలం** :ఒక రకం ఆయుధం
**సుగుణ** :మంచి లక్షణాలు గలది
**సుగుణం** :మంచిగుణం
**సుగుణవతి** :మంచి లక్షణాలు గల స్త్రీ
**సుగ్రీవం** :మంచి మెడగలది, హంస, ఒకరకం ఆయుధం, శ్రీకృష్ణుని రథాశ్వాలలో ఒకటి
**సుగ్రీవాజ్ఞ** :తిరుగులేనిది
**సుగ్రీవుడు** :వీరుడు, శివుడు, ఇంద్రుడు, వాలి తమ్ముడు
**సుచరిత** :మంచిప్రవర్తన
**సుచరితం** :మంచిప్రవర్తన
**సుచరిత్ర** :మంచిప్రవర్తన
**సుచరిత్రం** :మంచిప్రవర్తన
**సుజనుడు** :మంచివాడు
**సుడి** :గాలి మొ. వాటి పరిభ్రమణం, వట్రుసుడి, కష్టం, అదృష్టం
**సుడిగట్టు** :చక్రావళి పర్వతం
**సుడిగాలి** :సుడివలె తిరిగే గాలి
**సుడిగుండం** :నదిలోని నీరు సుడివలె తిరగటం
**సుడిగొను** :బాధపడు
**సుడియు** :తిరుగు, వ్యాపించు, కమ్ము, అడ్డువచ్చు, సుడిగాలి వీచు, మొదలు సంచరించు, లీనమగు
**సుడివడు** :గిరగిర తిరుగు, సంక్షోభించు, చిక్కుపడు, చెదరు, తిరగు, నశించు
**సుత** :కుమార్తె, మొదలుకొని, చివర
**సుతరాం** :బొత్తిగా, పర్యవసానంగా
**సుతల** :ఒకానొక పాతాళలోకం, మందిరం యొక్క మూలబంధం, అగాధత్వం
**సుతీర్థుడు** :మంచిగురువు, శివుడు
**సుతుడు** :కొడుకు, రాజు
**సుత్తి** :చిన్నసమ్మెట
**సుత్తె** :చిన్నసమ్మెట
**సుద** :కొన, అగ్రం
**సుదంతుడు** :నటుడు
**సుదతి** :మంచి దంతాలు గల స్త్రీ
**సుదర్శనం** :విష్ణుచక్రం పేరు
**సుదర్శనుడు** :శివుడు, మేరుపర్వతం, రాబందు
**సుధాంశువు** :చంద్రుడు
**సుధానం** :మేఘం, సముద్రం, ఐరావతం
**సుద్ది** :మాట, వృత్తాంతం, సామెత, ప్రశ్న, జాడ, సల్లాపం, జోస్యం, పాటగా చెప్పే వీరులకథ, విషయం, జోలి
**సుద్ధిచేయు** :శుద్ధిపరచు
**సుధ** :అమృతం, పాలు, సున్నం, తేనె, మెరుపుతీగ
**సుధన్వుడు** :మంచి విలుకాడు, ఆదిశేషుడు, విశ్వకర్మ
**సుధాంగుడు** :చంద్రుడు
**సుధాంశుడు** :చంద్రుడు
**సుధానిధి** :చంద్రుడు, కర్పూరం
**సుధీ** :మేధావంతుడు, విద్యావంతుడు
**సునయన** :అందమైన కళ్ళు గల స్త్రీ, స్త్రీ
**సునయనం** :లేడి
**సునామణి** :చదివి వినిపించడం, సవరణ, నెరవేరటం

**సునాయాసం** :మిక్కిలి సులభమైనది
**సునితి** :తురకల ఉపనయనం, నష్టం, కోయటం
**సునిశ్చలుడు** :శివుడు
**సునీతం** :మంచి నడవడి గల, మర్యాదకల
**సున్న** :అనుస్వారం, గణితంలో శూన్య చిహ్నం
**సున్నం** :ముత్యాలు, ఆలిచిప్పలు మొ. కాల్చి చేసిన చూర్ణం
**సున్నతీ** :తురకల ఉపనయనం, నష్టం, కోయటం
**సున్నపుబట్టీ** :సున్నం వండే పొయ్యి
**సున్నపురాయి** :సున్నం చేయటానికి ఉపయోగించే రాయి, కాల్షియం కార్బనేటు
**సున్నితం** :కచ్చితమైనది, సుకరమైనది
**సున్నితపుత్రాసు** :ప్రయోగశాలలో ఉపయోగించే త్రాసు
**సున్నిపిండి** :నలుగుపిండి, సున్నుండలు చేసేపిండి
**సుపర్ణుడు** :గరుత్మంతుడు
**సుప్తి** :నిద్ర, తిమ్మిరి, నిద్రలోని పదం
**సుప్పనాక** :శూర్పణఖ
**సుప్పనాతి** :శూర్పణఖ
**సుప్రతిభ** :సారా
**సుప్రతిష్ఠ** :కీర్తి, మంచిస్థితి, స్థాపన, ప్రతిష్ఠించడం
**సుప్రతీకుడు** :కామదేవుడు, శివుడు
**సుప్రయోగం** :చక్కని నిర్వహణం, సన్నిహిత సంబంధం, నైపుణ్యం
**సుప్రలాపం** :మంచిమాట
**సుప్రసన్నుడు** :కుబేరుడు
**సుప్రసాదుడు** :శివుడు
**సుబలుడు** :శివుడు, శకుని తండ్రి
**సుబాంధవుడు** :శివుడు
**సుబ్రహ్మణ్యుడు** :కార్తికేయుడు, యాజకులలో ఒకడు
**సుభాషిణి** :మంచిమాటలు మాట్లాడే స్త్రీ
**సుభాషితం** :ధారాళమైన వచనం, చమత్కారమైన వాక్యం, సూక్తి, మంచి అభిప్రాయం
**సుభిక్ష** :మంచిబిచ్చం, ఆహారసమృద్ధి, పాడి పంటల కలిమి
**సుమం** :పువ్వు,కర్పూరం, ఆకాశం
**సుమంగళి** :ముత్తైదువ
**సుమధ్య** :చక్కని నుడుము గల స్త్రీ
**సుమనస్సు** :మంచిమనస్సు, సంతోషం, దయ, బొండుమల్లె, విద్వాంసుడు, దివ్యుడు, వేదాధ్యాయి
**సుమనోరజం** :పుప్పొడి
**సుమారు** :రమారమి
**సుముఖ** :అందమైన ముఖం గల స్త్రీ, అద్దం
**సుముఖత్వం** :అంగీకారం
**సుముఖుడు** :విద్వాంసుడు, గరుత్మంతుడు, విఘ్నేశ్వరుడు, శివుడు
**సుమేరువు** :మేరపర్వతం, శివుడు
**సుయుక్తుడు** :శివుడు
**సుయోధనుడు** :దుర్యోధనుడు
**సుర** :కల్లు, జలం, పానపాత్ర, పాము
**సురంగం** :మంచిరంగు, సింధూరం
**సురకాని** :కానిలో నాలుగో భాగం

**సురగాడ్పు** :సుడిగాలి
**సురగాలి** :సురగాడ్పు
**సురగురుడు** :బృహస్పతి
**సురజ్యేష్ఠుడు** :బ్రహ్మ
**సురటి** :ఒకానొక రాగం
**సురతం** :సంభోగం, ఆనందం
**సురతాణి** :ఇంద్రుడు, శచీదేవి
**సురపతి** :ఇంద్రుడు
**సురపున్నాగం** :సురపొన్న, ఒక రకం చెట్టు
**సురభి** :కామధేనువు, ఆవు, అందుగుచెట్టు, తులసి, మల్లె, భూమి, తూర్పుదిక్కు బంగారం, వాసన గల కలువ,గంధకం
**సురలు** :దేవతలు
**సురలోకం** :దేవలోకం
**సురాళం** :భూతావేశంతో తలతిప్పటం, కోపావేశం
**సురాచార్యుడు** :దేవగురువు, బృహస్పతి
**సురాలయం** :స్వర్గం
**సురాళించు** :చుట్టుకొను, చుట్టుముట్టు, దృష్టిదోష నివారణ కోసం దిగదుడుచు
**సురుగు** :అదృశ్యముగు, మరలిపోవు, తప్పించుకొను, తొలగు, దాగు, పారిపోవు, చొచ్చు, మృతినొందు, తగ్గు, విరుగు, వాడిపోవు, వెనుదీయు
**సురుడు** :దివిటీకి మారుగా కాల్చి పట్టుకొనే వెలుతురు కట్టెలకట్ట
**సురేకారం** :బాణాసంచాలో ఉపయోగించే ఒక రసాయనపదార్థం
**సురేశ్వరి** :శచీదేవి, ఇంద్రుని భార్య
**సులక్షణ** :శుభలక్షణాలు గలది, అదృష్టం కలది
**సులభం** :సుఖంగా లభించేది, తేలికగా చేయదగినది, యోగ్యమైనది
**సులువు** :తేలికయినది
**సులోచన** :అందమైన కన్నులు గల స్త్రీ, ఇంద్రజిత్తు భార్య
**సులోచనం** :లేడి
**సులోచనాలు** :కళ్ళజోడు
**సుల్తాను** :మహమ్మదీయరాజు
**సుళువు** :తేలికయినది
**సుళ్వు** :తేలికయినది
**సువదన** :అందమైన ముఖం గల స్త్రీ
**సువర్చల** :ఒకానొక చెట్టు
**సువర్చలవణం** :సోడియం నైట్రేటు
**సువర్చసుడు** :శివుడు
**సువర్ణం** :మంచి రంగు కలది, మంచి కులానికి చెందినది, మంచి కీర్తిగలది, బంగారం
**సువర్ణకారుడు** :కంసాలి
**సువర్ణబిందువు** :విష్ణువు, శివుని మూర్తి విశేషం
**సువర్ణవర్ణ** :పసుపు
**సువర్ణవర్ణుడు** :విష్ణువు
**సువర్ణాక్షుడు** :శివుడు
**సువారం** :వంట
**సువాసన** :మంచివాసన
**సువాసిని** :పుణ్యస్త్రీ, ముత్తైదువ
**సువీర్యం** :గొప్పపరాక్రమం, వీరుల సమూహం, రేగుపండు
**సువ్రత** :పతివ్రత, సాధువైన ఆవు

**సుప్రతుడు** :నియమవంతుడయిన విద్యార్థి

**సుశకునం** :మంచి శకునం

**సుశీల** :మంచి శీలం గల స్త్రీ, యముని భార్య, కృష్ణుని అష్టమహిషుల్లో ఒకతె

**సుశీలత్వం** :మంచి నడవడి కలిగి వుండటం

**సుషమ** :మిక్కిలి శోభ

**సుషమం** :మనోజ్ఞమైనది, సమానమైనది

**సుషుప్తి** :గాఢనిద్ర

**సుషుమ్న** :ఒకనాడి

**సుషేణుడు** :విష్ణువు, ఒక వానర నాయకుడు

**సుష్మం** :తాడు, దారం

**సుస్తి** :సోమరితనం, జబ్బు, ఆలస్యం

**సుస్తి** :సోమరితనం, జబ్బు, ఆలస్యం

**సుహితం** :యోగ్యమైనది, ఉదారమైనది, అనుకూలమైనది, ప్రీతిపొందినది

**సుహృదయుడు** :మిత్రుడు, చెలికాడు

**సుహృదుడు** :మిత్రుడు, చెలికాడు

## సూ

**సూకం** :బాణం, గాలి, కమలం

**సూకరం** :పంది, ఒక విధమైన లేడి

**సూకరుడు** :కుమ్మరివాడు

**సూక్తి** :నీతివాక్యం

**సూక్ష్మక్రిములు** :సాధారణంగా కంటికి కనిపించని క్రిములు

**సూక్ష్మ ఖండాలు** :అతిస్వల్పమైన ముక్కలు

**సూక్ష్మగ్రాహకం** :తేలికగా గ్రహించేది

**సూక్ష్మగ్రాహకం** :ఎంత చిన్న విషయాలనైనా తెలుసుకోవటం

**సూక్ష్మగ్రాహ్యత** :సూక్ష్మగ్రాహిత

**సూక్ష్మజీవులు** :కంటికి కనిపించని జీవరాశులు

**సూక్ష్మత్వం** :అత్యల్పత్వం

**సూక్ష్మదర్శిత** :చురుకైన చూపుకలిగివుండటం, తీక్షణదృష్టి, తెలివి, ముందుచూపు

**సూక్ష్మదర్శిని** :కంటికి కనపడని సూక్ష్మ వస్తువుల్ని పెద్దవిగా చూపేసాధనం

**సూక్ష్మనాళిక** :చాలసన్నని కాలువ కలిగిన గొట్టం

**సూక్ష్మనిర్మాణం** :శరీరం యొక్క వివిధ అవయవాల్లో గల జీవకణజాలాల చరిత్ర

**సూక్ష్మాంశం** :సున్నితమైన అంశం

**సూక్ష్మాత్మ** :శివుడు

**సూక్ష్మీకరణం** :సూక్ష్మంగా చేయబడటం

**సూక్ష్ముడు** :శివుడు

**సూచకం** :గుచ్చేది, సూది, భూతం, సూచించే చిహ్నం, కుక్క, కాకి, పిల్లి, సన్నబియ్యం, సూచించేది, వెల్లడిచేసేది, నిరూపించేది

**సూచకుడు** :చాడీకోరు, రహస్యం బయట పెట్టేవాడు, గూఢచారి, బోధకుడు, సూత్రధారుడు, ఒకసిద్ధుడు, కపటి

**సూచన** :కుట్టటం, నిర్దేశించటం, నిరూపించటం

**సూచనం** :నిర్దేశం, అభినయం, వార్త, రహస్య పరిశీలన, హింస, ద్రోహం

**సూచి** :బెజ్జంచేయటం, సూది, దర్భకొన, కొన, మొగ్గలి చివర, త్రికోణం, శంకువు, ఆంగికాభినయం, నాట్యభేదం, గ్రంథస్థ విషయ పట్టిక

**సూచించు** :చూపించు, ప్రకటించు, వ్యక్తం చేయు, బయలు పరచు, ప్రదర్శించు, కనిపెట్టు

**సూచిక** :సూది, గ్రంథస్థ విషయపట్టిక, నిర్దేశించేది

**సూటి** :విధం, గురి, ప్రతి
**సూటికాడు** :గురికాడు, అందగాడు
**సూడి** :గురి
**సూడిగం** :చేతికడియం, స్త్రీ చేతిగాజు
**సూడిద** :కానుక
**సూడు** :కానుక
**సూతం** :పుట్టినది, తోయబడినది, పాదరసం
**సూతకం** :పుట్టుక, పురుడు, జాతాశౌచం, పాదరసం
**సూతికాగృహం** :పురిటిల్లు
**సూతుడు** :రథంనడిపేవాడు, వ్యాసుని శిష్యులలో ఒకడు, క్షత్రియుడికి బ్రాహ్మణ స్త్రీకి పుట్టిన వాడు, వైశ్యునికి క్షత్రియ స్త్రీకి పుట్టినవాడు, వంది, మగధుడు, సూర్యుడు
**సూత్రం** :పన్నుగడ, దారం, తీగ, నియమం, ఏర్పాటు, సూత్రగ్రంథం
**సూత్రధారి** :ప్రస్తావనను నిర్వహించే నటుడు, నాటక దర్శకుడు, వడ్రంగి, కొన్ని సూత్రాలను రచించినవాడు, ఇంద్రుడు
**సూత్రధారుడు** :ప్రస్తావనని నిర్వహించే నటుడు, నాటకదర్శకుడు, వడ్రంగి, ఇంద్రుడు, కొన్ని సూత్రాలను రచించిన వాడు
**సూదం** :నాశనం, వడపోత, బావి, వండిన పప్పు, వంటకం, బురద, పాపం, రథం నడపటం, బొద్దుగచెట్టు
**సూదంటురాయి** :అయస్కాంతం
**సూదనం** :చురుకుట్టుబద్ధ
**సూది** :సూచి, బట్టలుకుట్టే సాధనం
**సూన** :కబేళా, మాంసం అమ్మేచోటు, వధ, కొండనాలుక, ఒడ్డాణం, గాలిబిళ్ళలు, కాంతి కిరణం, నది, కుమార్తె, ఏనుగు తొండం
**సూనం** :పుట్టినది, వికసించినది, శూన్యమైనది, పువ్వు, మొగ్గ
**సూనగాడు** :చంపేవాడు, కటికవాడు
**సూనృతం** :సత్యమైనది, శుభ్రమైనది, ప్రియమైనది, సత్యవచనం, సాధు భాషణం, శుభం
**సూఫీమతం** :ఇస్లాం మతంలోని సూక్ష్మ వేదాంత వాదం
**సూబా** :దేశంలోని పెద్దభాగం
**సూయాణం** :శత్రుభయంకరమైన దండ యాత్ర
**సూరసూతుడు** :అనూరుడు, సూర్యుని సారథి
**సూరి** :విద్వాంసుడు, పండితుడు
**సూరుడు** :సూర్యుడు, విద్వాంసుడు, వీరుడు, రాజు
**సూరేకారం** :పెట్లుప్పు, బాణాసంచాలో వాడే ఒకరసాయన పదార్థం, పొటాషియం నైట్రేటు
**సూర్య** :సూర్యునిభార్య, సూర్యునిపుత్రిక, సూర్య వివాహసంబంధమైన మంత్రం కొత్త పెళ్ళికూతురు, ఒక ఔషధి, వెర్రి పుచ్చ
**సూర్యకాంతం** :సూర్యకాంతమణి, స్ఫటికశిల
**సూర్యకాంతమణి** :ఒకానొకమణి, స్ఫటికశిల
**సూర్యకాంతశిల** :స్ఫటికశిల
**సూర్యగ్రహణం** :సూర్యునికి భూమికి మధ్య చంద్రుడు రావటంవల్ల ఏర్పడిన గ్రహణం

**సూర్యజ** :యమునానది, కాళింది
**సూర్యతనయ** :యమునానది, కాళింది
**సూర్యపుత్రి** :యమునానది, కాళింది
**సూర్యపుత్రుడు** :శని, యముడు, సుగ్రీవుడు, కర్ణుడు
**సూర్యమండలం** :సూర్యబింబం
**సూర్యమణి** :సూర్యకాంతమణి
**సూర్యసహితుడు** :అనూరుడు, సూర్యుని సారథి
**సూర్యసుతుడు** :యముడు,సుగ్రీవుడు, కర్ణుడు
**సూర్యసూతుడు** :అనూరుడు, సూర్యునిసారథి
**సూర్యాలోకం** :సూర్యకాంతి, వెలుగు
**సూర్యుడు** :సూర్యగ్రహం, గ్రహరాజు
**సూర్యోదయం** :సూర్యుని యొక్క ఉదయం
**సూల** :వెన్నుపోటు
**సూసకం** :స్త్రీలు తలకు ధరించే తిరుగుడు బిళ్ళ, వివాహసమయంలో వధువు తల మీద అమర్చే పూలకూర్పు

## సృ

**సృకాలం** :నక్క
**సృగాలం** :నక్క
**సృజన** :సృష్టి
**సృజించు** :సృష్టిచేయు, పుట్టించు
**సృణివి** : పగవాడు, చంద్రుడు,అంకుశం
**సృణికవి** : చొంగ, ఉమ్మి
**సృతి** : తోవ, నడక, పోవడం, హింస
**సృత్వం** : బ్రహ్మ, వ్యాప్తి
**సృత్వరం** : నడచివెళ్ళే.
**సృత్వరి** : తల్లి;నది
**సృదరం** : పాదం
**సృదాకువు** : అగ్ని, గాలి; జింక; నది
**సృద్మ** : యోగి; బాటసారి; పాము; పిల్లవాడు.
**సృష్టి** :సృజన, ఉత్పత్తి
**సృష్టికర్త** :బ్రహ్మ
**సృష్టించు** :సృజించు, ఉత్పత్తిచేయు
**సృష్టిచేయు** :సృజించు, ఉత్పత్తిచేయు

## సె

**సెక** :వేడి, తాపం
**సెగ** :వేడి, తాపం
**సెగ్గు** :రోత
**సెట్టి** :వైశ్యుడు, వర్తకుడు
**సెట్టిగణాధీశుడు** :వర్తకసంఘం నాయకుడు
**సెబ్బర** :చెడ్డ
**సెమ్మె** :దీపస్తంభం
**సెల** :బాణం ములికి, పశురోగవిశేషం, పుండులో చీము వ్యాపించే రంధ్రం, ఏదు పందిముల్లు, ఏదిపంది, అంపపొది
**సెలగ** :అమ్మేవాడు కొనే వాడికి అదనంగా ఇచ్చే సరుకు, ధాన్యాన్ని కొలిచే కొలత, చిన్నకొమ్మ, దోసెడువడ్లు
**సెలగోల** :పసులకాపరి ధరించే చేతికర్ర
**సెలయేరు** :పర్వతం నుంచి ప్రవహించేది
**సెలవ** :అమ్మేవాడు కొనేవాడికి అదనంగా ఇచ్చే సరుకు
**సెలవి** :పెదవిమూల
**సెలవిచ్చు** :ఆజ్ఞాపించు, పనికిరానక్కరలేదని ప్రకటించు
**సెలవు** :ఆజ్ఞ, అనుజ్ఞ, వీలు, ఉపయోగం, విడుదల, సత్యం, చోటు, దెబ్బ, విరామం

**సెల్లా** :అంచులు కమ్ములులేని తెల్లనివస్త్రం, ఉత్తరీయం, ఓణిట

## సే

**సేకరం** :సంగ్రహం

**సేకరించు** :రాబట్టు, పోగుచేయు

**సేతువు** :వంతెన, కనుమ, సరిహద్దు, ఆటంకం, స్థిరమైన ఆచారం, ఓంకారం తటాకం, సంకెల, వివరణ, తీరం, ఉ లిమిరిచెట్టు

**సేద** :శ్రమ, అలసట

**సేద్యం** :వ్యవసాయం, పైరు పెట్టడం

**సేదదేరు** :శ్రమతొలగు, ఆయాసం వదలు

**సేద్యకాడు** :వ్యవసాయదారుడు

**సేన** :దండు, కుమారస్వామి భార్య, మూడు ఏనుగులు మూడురథాలు, తొమ్మిది గుర్రాలు పదిహేను మందిబంటులు గల సైన్యం, నరసమూహం

**సేనం** :చిన్నఉలి, ఒక రకం రాయి

**సేనాకల్పుడు** :శివుడు

**సేనాగ్రం** :సైన్యం ముందరిభాగం

**సేనాధిపతి** :సేనానాయకుడు, శివుడు, కుమారస్వామి, పదివత్తి విభాగాల నాయకుడు

**సేనానాయకుడు** :సేనాధిపతి

**సేనాని** :సేనాధిపతి

**సేనాపతి** :సేనాని, సేనా నాయకుడు, బట్టలు నేసేవారిలో ఒక కులం, దేవాంగులలో కులపెద్ద

**సేనాముఖం** :సేనయొక్క అగ్రభాగం, మూడు ఏనుగులు మూడు రథాలు, తొమ్మిది గుర్రాలు, పదిహేను మంది భటులు గల సేనావిభాగం, నగరద్వారానికి ముందుండే గుట్ట

**సేపు** :కాలం

**సేమం** :శుభం,కుశలం, క్షేమం

**సేమ్యా** :పాలతో తయారుచేసే ఒకరకం పాయసం

**సేరు** :ఎనభైతులాల బరువు (సుమారు కిలోగ్రాం) కుంచంలో నాలుగోవంతు

**సేవ** :పరిచర్య, పూజ, ఆసక్తి, ఉపయోగం, పొగడ్త

**సేవకుడు** :నౌకరు, పూజించేవాడు, దర్జీవాడు

**సేవకులు** :నౌకర్లు, దర్జీలు, పూజించేవారు

**సేవనీసంయోగం** :అండాశయంలో పత్రదళం యొక్క రెండంచులు కలియటం

**సేవించు** :సేవచేయు, కొలుచు

**సేస** :పాపట, తలంబ్రాలు, అక్షతలు

**సేసబొట్టు** :పాపటబొట్టు

**సేసబ్రాలు** :తలంబ్రాలు

**సైంధవం** :గుర్రం, ఉప్పు

**సైకం** :సూక్ష్మత్వం, ఒకటితో కూడిన

**సైకతం** :ఇసుక

**సైగ** :సంజ్ఞ

**సైచు** :సహించు

**సైతం** :కూడ

**సైదోడు** :సహోదరుడు, తోబుట్టువు

**సైద్ధాంతికం** :సిద్ధాంతానికి సంబంధించిన

**సైనికుడు** :యోధుడు, నగరరక్షకుడు

**సైన్యం** :దండు, సేన

**సైన్యరక్షకుడు** :సైన్యాధిపతి

**సైన్యాధ్యక్షుడు** :సేనాపతి

**సైరంధ్రి** :అంత:పురపుకావలికత్తె, ద్రౌపది, సంకరజాతి స్త్రీ

**సైరణ** :సహనం, శాంతం

## సొ

**సొంకాయ** :గంజాయి పీల్చడానికి వాడే గొట్టం

**సొంటి** :వండి ఎండబెట్టిన అల్లం

**సొంటు** :తప్పు, దోషం

**సొంతం** :తనది

**సొంపారు** :మనోహరమగు, ప్రకాశించు

**సొంపు** :సమృద్ధి, అతిశయం, ప్రాశస్త్యం, విశేషం, సుఖం, సౌందర్యం,రీవి, సంతోషం, కాంతి, ప్రవాహం, విధం, దృష్టి విశేషం

**సొగయు** :పరవశమగు, చొక్కు, సుఖించు, మూర్ఛిల్లు, నొచ్చు, విహరించు చొచ్చు

**సొగసు** :అందం, ఒయ్యారం, ఆనందం, సౌఖ్యం, దృష్టివిశేషం, విధం, రీతి

**సొగసుకత్తె** :అందకత్తె

**సొగసుకాడు** :అందగాడు, విటుడు

**సొగసులాడి** :సౌందర్యం గల స్త్రీ

**సొట్ట** :వంకర

**సొట్టమొన** :ఆకు మొక్కకొన మొనదేరి వుండక మధ్య పొట్టవలె వుండటం

**సొడ్డు** :కొరత, లోటు

**సొత్తు** :సొమ్ము

**సొన** :ఆకులు మొ. వాటి నుంచి కారేద్రవం, నూగు, గుడ్డులోని ద్రవం ఊట, చేపల గుడ్లు ఉండే కోశం

**సొబగు** :సుందరమైనది, సౌందర్యం, అందం

**సొబగుమించు** :ఒప్పు

**సొనుక** :సొమ్ము

**సొమ్మసిలు** :మూర్ఛిల్లు

**సొమ్ము** :ద్రవ్యం, ధనం, హక్కు, ఆభరణం, గోధనం, అలంకారం, కానుక

**సొమ్ములు** :పశువులు

**సొయం** :స్వయం

**సొరం** :కంఠధ్వని, నాదం, అచ్చు, షడ్జాదిస్వరం

**సొరంగం** :గుహలాగ తొలిచిన రంధ్రం

**సొరకాయ** :ఆనపకాయ

**సొరకాయలుకోయు** :ప్రగల్భాలు పలుకు

**సొరగు** :లీనమగు, ప్రవేశించు

**సొరతీగ** :ఆనపుపాదు తీగ

## సో

**సోకు** :తాకు, ఆవేశించు, తగులు, ప్రవేశించు, రగులు, ప్రసరించు, స్పర్శ, కలపటం, కష్టం, రాక్షసుడు

**సోకుడు** :పిశాచం, వేశం, తాకుడు

**సోకుచుక్క** :మూలానక్షత్రం

**సోకుజుక్క** :మూలానక్షత్రం

**సోకుటొజ్జ** :శుక్రాచార్యుడు

**సోకుదయ్యం** :గాలి, దయ్యం, పట్టినదయ్యం

**సోకులరేడు** :నైరుతి

**సోదరి** :సహోదరి, తోబుట్టువు

**సోదరుడు** :తోడబుట్టినవాడు

**సోదా** :వెతకటం, అన్వేషించడం, పనిపాటు లేక తిరిగేవాడు, నీతిలేని విలాస పురుషుడు

**సోదికత్తియ** :సోది చెప్పే స్త్రీ
**సోదికత్తె** :సోది చెప్పే స్త్రీ
**సోపు** :జీలకర్ర లాంటి ఒక పదార్థం
**సోబనం** :మంగళం, ముగ్గు
**సోమ** :శ్రమ, పరాక్రమం, సొమ్ము
**సోమం** :పరాక్రమం
**సోమగర్భుడు** :విష్ణువు
**సోమధార** :ఆకాశగంగానది, ఆకాశం, పాలవెల్లి
**సోమపానం** :యజ్ఞంలో సోమలతను పిండిరసం త్రాగటం
**సోమయాజి** :యజ్ఞంచేసినవాడు
**సోమరసం** :సోమలత నుండి తీసినరసం
**సోమరి** :పనిచేయకుండా కాలం గడిపేవాడు
**సోమరితనం** :అలసత్వం
**సోమరిపాటు** :అలసత్వం, సోమరితనం
**సోమరిపోతు** :అలసుడు, బద్ధకస్తుడు
**సోమవారం** :ఇందువారం, వారంలో రెండో రోజు
**సోమసకార్యవీధులగు** :వేరుపడి విడిపోవు
**సోమసూత్రం** :లింగంయొక్క పానవట్టం, నీళ్ళుపోవడానికి ఏర్పరచిన సన్నని దారి
**సోమాసి** :సోయయాగం చేసినవాడు
**సోమిదమ్మ** :సోమయాజి భార్య
**సోము** :సుఖం, ఆసక్తమైన
**సోముడు** :చంద్రుడు, శివుడు, వాయువు, పితృదేవతలలో ఒకడు, బుధుడు, అష్టవసువులలో ఒకడు, కుబేరుడు, యముడు, సుగ్రీవుడు
**సోయగం** :సౌందర్యం, చక్కదనం
**సోరణ** :గవాక్షం, కిటికీ
**సోరణం** :గవాక్షం, కిటికీ
**సోరతం** :బలి, ఆహారం
**సోర్ణ** :గవాక్షం, కిటికీ
**సోర్ణం** :కిటికీ, గవాక్షం
**సోలం** :మందమైనది
**సోలు** :వివశత్వం పొందు, వాలు, వ్యాపించు, వేలాడు, నశించు

## సౌ

**సౌందర్యం** :చక్కదనం
**సౌందర్యవంతుడు** :అందగాడు
**సౌకర్యం** :అనాయాసం, అనుకూల్యం, నేర్పు
**సౌఖశాయనికుడు** :మహారాజును నిద్ర మేల్కొలిపేవాడు, సుఖనిద్ర కలిగిందా అని అడిగేవాడు
**సౌఖ్యం** :సుఖం, ప్రాప్తి, ఆనందం, భోగానుభవం
**సౌగంధికం** :సువాసనగలది, గంధకం, మలకోశంలో ఉండే పురుగు
**సౌగంధికుడు** :సుగంధ ద్రవ్యాల వ్యాపారం చేసేవాడు, లైంగిక దౌర్బల్యంగలవాడు
**సౌగంధ్యం** :సువాసన, మధురపరిమళం
**సౌగమ్యం** :సౌలభ్యం, సౌకర్యం
**సౌచికుడు** :కుట్టుపని చేసేవాడు
**సౌజన్యం** :మంచితనం, దయ, ప్రేమ, ఔదార్యం
**సౌత్రికుడు** :సాలెవాడు
**సౌదా** :సామాగ్రి
**సౌదామని** :ఒక అప్సరస, మెరుపు, ఐరావతం, భార్య

**సౌధం** :అమృతానికి సంబంధించినది సున్నంతో చేయబడినది, రాజు భార్య గృహం, వెల్లవేసిన మేడ, వెండి, ఒక రకం రాయి

**సౌపర్ణం** :గరుత్మంతునికి సంబంధించినది, సొంటి, గరుడపచ్చ

**సౌపర్ణేయుడు** :గరుడుడు

**సౌప్తికం** :నిద్రకు సంబంధించినది, నిద్రను కలిగించేది, భారతంలో ఒక పర్వం నిద్రాసమయంలో శత్రువుల్ని చంపటం

**సౌభాగ్య** :అదృష్టం, ధన్యత్వం, సౌందర్యం

**సౌభాగ్యవతి** :పుణ్యస్త్రీ, భాగ్యశాలిని, మంచి భార్య

**సౌమనస్యం** :మనస్సుకు ఆనందాన్ని కలిగించేది, మనస్తృప్తి, పువ్వు, దేవతాభావం, అస్త్రవిశేషం, శ్రాద్ధ సమయంలో బ్రాహ్మణుడికిచ్చే పుష్పదానం

**సౌమిత్రి** :సుమిత్ర యొక్క కొడుకు, లక్ష్మణుడు

**సౌమిత్రుడు** :సౌమిత్రి, లక్ష్మణుడు

**సౌముఖ్యం** :సుముఖత్వం, ప్రసన్నత

**సౌమ్య** :మూడాకుల పొన్న, ఒక సంవత్సరం పేరు, దుర్గ, ముత్యం, మృగశిర నక్షత్రం

**సౌమ్య** :చంద్ర సంబంధంగలది, సోమరస గుణాలు గలది, అందమైనది, సమ్మత మైనది, శాంతమైనది, మృదువైనది, రుజువైనది, శుభమైనది, ప్రకాశవంత మైనది, చల్లనిది

**సౌమ్య** :బుధగ్రహ ఉదుంబరవృక్షం, ఎరుపురంగు పొందకముందున్న రక్తం, జఠరరసం, ప్రపంచ నవ ఖండాల్లో ఒకటి, శుభగ్రహం,ఎడమ చేయి, ఆర్జనం, మృగశిరా నక్షత్రం, ఎడమ చేతి మధ్యభాగం

**సౌమ్యుడు** :బ్రాహ్మణుడు, సోమరసం తాగే బ్రాహ్మణుడు, అనుచరుడు, బుధుడు

**సౌరతం** :సురతానికి సంబంధించినది, రేతస్సు

**సౌరత్వం** :భక్తి, విశ్వాసం

**సౌరభం** :సువాసనగలది, వాసన, కుంకుమ పువ్వు, గంధరసం, ఎద్దు, తానవిశేషం, మైత్రి

**సౌరభేయం** :సురభికి సంబంధించినది, సువాసన గలది, ఎద్దు

**సౌరభ్యం** :సుగంధం, సౌందర్యం,కీర్తి, సౌశీల్యం

**సౌరభ్యుడు** :కుబేరుడు

**సౌరాష్ట్రం** :ఒకదేశం, ఒకరాగం, కంచు, ఇత్తడి

**సౌరి** :శని,యముడు, విష్ణువు, సుగ్రీవుడు, వేగిసచెట్టు, సూర్యపత్ని, ఆవు

**సౌలభ్యం** :తేలికగా లభించడం, సులభత్వం

**సౌవర్ణం** :బంగారు పూతగలది, ఒక కర్షం బరువుండేది, బంగారునాణెం (కర్షం) బంగారు ఉంగరం, బంగారం

**సౌవర్ణికుడు** :కంసాలి

**సౌవీరం** :పులియబెట్టిన కడుగునీళ్లు, కలి, అంజనం, రేగుపండు, ఒకనొక దేశం, ఆదేశంలోని ప్రజలు

**సౌశీల్యం** :సుశీలత్వం, మంచి గుణాలు కలిగి వుండటం

**సౌష్ఠవం** :సుష్ఠభాగం, చక్కదనం, నాట్యాంగ విశేషం, నేర్పు, ఆధిక్యం, సౌలభ్యం, పరిశుభ్రత
**సౌహార్ణం** :మైత్రి, స్నేహం
**సౌహృదం** :స్నేహం, సౌహార్దం
**సౌహృద్యం** :స్నేహం, సౌహార్దం

## స్క

**స్కందం** :దుమకటం, పాదరసం, శరీరం, నదీతీరం, పిల్లలకు వచ్చే ఒకరోగం, నాశం
**స్కందకుడు** : సైనికుడు; దూకేవాడు
**స్కందజత్తు** : విష్ణువు
**స్కందనం** : కారడం; పారడం; పోవడం
**స్కందితం** : కారిన; దూకిన
**స్కందుడు** :కుమారస్వామి, శివుడు, రాజు, తెలివి కలవాడు
**స్కందోలం** : చల్లదనం; గాలి
**స్కంధచాపం** : కావిడిబద్ద
**స్కంధఫలం** : కొబ్బరిచెట్టు; కొబ్బరికాయ; మేడి; మారేడు.
**స్కంధశృంగం** : దున్నపోతు
**స్కంధాటిక** : కావిడి; బరువు
**స్కంధావారం** : బిడారు; రాచగరు; సేన నిలిచినచోటు
**స్కన్నం** : పడిన; జారిన; తడిసిన; ఎండిన
**స్కంభం** : బలపరచటం, దన్ను;
**స్కంధ** :కొమ్మ, లత
**స్కంధం** :భుజాగ్రం, మూపురం, చెట్టుబోదె, పోరు,సమూహం, శరీరం, కరకం, ఛందస్సు, పెద్దకొమ్మ, గ్రంథభాగం, సేనా విభాగం
**స్కంధస్సు** :స్కంధం
**స్కంధుడు** :దశార్ణ దేశపు రాజు, విద్వాంసుడు, రాజు
**స్కప** : సన్ననరం; కండరం

## స్ఖ

**స్ఖలనం** :జారుపాటు, పొరపాటు, స్వధర్మచ్యుతి, అపజయం, తడబడుతూ మాట్లాడటం, రేతస్సు పడటం, డీకొనటం
**స్ఖలితం** :జారినది, సంభ్రమించినది, యుద్ధ మర్యాద తప్పినది, పడినది, కదులుతున్న మద్యపానంచే పరవశమైన కలత నొందినది, పొరబడినది, ఆపబడినది, గాయపడినది, అసంపూర్ణమైనది

## స్ఖా

**స్ఖాలిత్యం** :మోసం, కష్టం, జారుపాటు

## స్త

**స్తంభం** :కంబం, పడిన చెట్టు, ఒకానొక సాత్త్విక భావం, స్థిరత, తెలివిలేమి, అడ్డుపాటు, నిర్బంధం, ఆధారం, మొద్దు, సహజశక్తులను నిలపటం
**స్తంభనం** :మాన్పడజేయటం, మంత్రశక్తి మొదలైన వాటిని అణచడం, నిరోధం, అణచటం, శాంత పరచటం, స్థిరం చేయటం, బలపరచటం, రక్తస్రావాన్ని ఆపటం, మన్మథుని అయిదు బాణాల్లో, ఒకటి
**స్తంభి** :సముద్రం
**స్తంభించు** :చేష్టలుడుగు, చేష్టలుడుగ చేయు
**స్తనం** :చన్ను

**స్తనాగ్రం** :చనుమొన

**స్తన్యం** :చనుబాలు

**స్తబకం** :పూలగుత్తి, గ్రంథభాగం

**స్తబ్ధత** :దృఢత, కాఠిన్యం, మానుపాటు

**స్తబ్ధి** :స్థిరత్వం, కాఠిన్యం, చైతన్యరాహిత్యం, మొండితనం

**స్తవం** :పొగడటం, స్తుతి

**స్తవకం** :స్తోత్రం, పూలగుత్తి, గ్రంథభాగం, సముదాయం, స్తుతించేది

## స్తి

**స్తిభి** : సముద్రం; గుత్తి; నిరోధం

**స్తిమితం** :నిశ్చలమైనది, తడిసినది, ఆలస్యమైనది, శాంతమైనది, మూయబడినది, మృదువైనది, తృప్తి నొందినది, తేమ, స్థిరత్వం

**స్తిమితపడు** : నిలదొక్కుకొను; పరిష్కరించు; కరారుచేయు.

**స్తిమితత్వం** : నిలకడ; తొందరపాటు లేకపోవటం

## స్తు

**స్తుక** : జుట్టుముడి; తొడ; ఎద్దుకొమ్ముల మధ్య కుచ్చు.

**స్తుతి** :స్తవం, పొగడటం

**స్తుతించు** :స్తోత్రంచేయు, అభినందించు, ప్రసరించు

**స్తుతుడు** :శివుడు

**స్తునకం** : మేక

**స్తుభం** : మేక

## స్తూ

**స్తూపపృష్ఠం** : తాబేలు

**స్తూపం** :బౌద్ధస్మృతి చిహ్నం, దేవాలయ విమానం, మట్టిదిబ్బ, చితి, పొద, శక్తి

**స్తూలి** : ఒంటె

## స్తే

**స్తేనకర్మ** : దొంగతనం

**స్తేనం** :దొంగతనం, ఒకవిధమైన సుగంధం

**స్తేమం** :తేమ

**స్తేయి** : దొంగ, కంసాలి

## స్తో

**స్తోకకాయం** : మరుగుజ్జు; దేహం

**స్తోక తమస్సు** : లేతచీకటి.

**స్తోకం** : నీటిబొట్టు; నూలుపోగు; వానకోయిల

**స్తోత్రం** :పొగడ్త

**స్తోత్రంచేయు** :పొగడు, స్తుతించు

**స్తోత్రపాఠకుడు** :స్తుతివచనాలు పలికేవాడు, వంది

**స్తోనకం** : బిందువు; అగ్నికణం

**స్తోభం** : అడ్డు; విరోధం; అనాదరం; జడత్వం.

**స్తోమం** :సమూహం, స్తోత్రం, యజ్ఞం, ఆయుధ విశేషం, సోమాహుతి, పెద్ద మొత్తం, తొంబైయ్యారు అంగుళాల కొలత, తల, సంపద, ధాన్యం, ఇనుపదండం

**స్తోమ్యం** : పొగడదగిన

## స్త్రీ

**స్త్రీ** :ఆడది
**స్త్రీకుసుమం** :రుతుస్రావం, స్త్రీ చేసినది, రతి బంధం
**స్త్రీగవి** :పాలిచ్చే ఆవు
**స్త్రీగృహం** :స్త్రీల నివాసం, అంత:పురం
**స్త్రీఘోషం** :వేకువ, ప్రాత:కాలం
**స్త్రీజన్యం** :అండకణం, స్త్రీ సంయోగికణం
**స్త్రీధనం** :తల్లిదండ్రులు, సోదరులు మొ. వారివల్ల స్త్రీకి లభించే సొత్తు
**స్త్రీధర్మం** :స్త్రీ లేక భార్య నిర్వహించవలసిన విధి, స్త్రీలకు సంబంధించిన ధర్మం, ముట్టు
**స్త్రీధర్మిణి** :రజస్వల, స్త్రీమదం
**స్త్రీధ్వజం** :ఆడజంతువు, ఏనుగు
**స్త్రీపరుడు** :కాముకుడు
**స్త్రీప్రియం** :స్త్రీలకు ఇష్టమైనది, మామిడిచెట్టు
**స్త్రీ భూషణం** :మొగలిచెట్టు
**స్త్రీరత్నం** :స్త్రీలలో శ్రేష్ఠురాలు, లక్ష్మీ
**స్త్రీ రంజనం** :తాంబూలం
**స్త్రీవాసం** :పుట్ట
**స్త్రీవిషయం** :రతిక్రీడ
**స్త్రీసమూహం** :స్త్రీల గుంపు
**స్త్రీస్వభావుడు** :నపుంసకుడు

## స్థ

**స్థపతి** :శిల్పి, బృహస్పతి, అంత :పురం, కావలివాడు, సారథి, వడ్రంగి, కుబేరుడు, శ్రేష్ఠమైనది, ముఖ్యమైనది
**స్థలం** :చోటు, మెట్టభూమి, సహజం, చదరంగా ఉన్న నీరులేని భూమి, తీరం, దిబ్బ, క్షేత్రం, చర్చనీయాంశం, శిబిరం, గ్రంథాదులలోని భాగం
**స్థలదేవత** :స్థానికంగా ఉన్న దేవత, గ్రామ దేవత
**స్థలపవనం** :రాత్రి సమయంలో నేలపైనున్న శీతలవాయువు సముద్రంపైని వీచడం
**స్థలవాయువు** :భూమిపై నుండి సముద్రం మీదికి వీచే గాలి
**స్థలి** :సహజమైన స్థలం, స్థలదేవత

## స్థా

**స్థాణువు** :స్థిరమైనది, శివుడు, జీవకమనే వాసన ద్రవ్యం, ఈటె, చెదలపుట్ట, చిలుకకొయ్య, శూలం, ధ్రువుడు, ఆసన విశేషం
**స్థానం** :చోటు, ఇల్లు, ఉనికి, సామ్యం, ఉచితం, జీవించి ఉండటం, యుద్ధంలో విలుకాడు నడిచేతీరు
**స్థానచ్యుతిదూరం** :వస్తువు ఒకచోటినుండి మరోచోటికి పయనించిన దూరం
**స్థానభ్రంశం** :ఉన్నచోటు నుంచి తొలగడం, కీలుస్థానం తప్పటం, బెణకటం
**స్థానాంతరీకరణం** :ఒక వస్తువును ఒకచోటి నుంచి ఇంకొకచోటుకు మార్చడం
**స్థానాధ్యక్షుడు** :స్థానికపాలకుడు, రక్షక భటోద్యోగి
**స్థానాపతి** :మధ్యవర్తి, దూత
**స్థాని** :స్థానంకలది, స్థిరమైనది, ఆదేశం కలది, ఆదేశానికి పూర్వరూపం, ఆదేశం

**స్థానికనేలలు** :మట్టికణాలు పుట్టిన స్థానంలోనే ఏర్పడిన నేలలు
**స్థానికపునేలలు** :స్థానికనేలలు
**స్థానీయం** :స్థానికం, స్థానానికి తగినది, నగరం, రాజధాని, ఎనిమిదివందల గ్రామాల రక్షణకేర్పరచిన కోట
**స్థాపకుడు** :స్థాపించేవాడు, సూత్రధారుడు, దేవాలయం లేదా విగ్రహాన్ని ప్రతిష్ఠించేవాడు
**స్థాపనం** :స్థాపించడం, మోపటం, సమాధి, గర్భవతికి చేసే ఒక సంస్కారం
**స్థాపించు** :స్థాపనం చేయు, నిలుపు
**స్థాయి** :కదలనిది, నివసించేది, మారనిది, స్థిరమైన భావం
**స్థాలీపులాకన్యాయం** :పులగంలో ఒక మెతుకు తీసి ఉడికిందో లేదో చూడటం, పులగంలో మెతుకును పరీక్షించినట్లు సూక్ష్మంగా పరిశీలించి మొత్తం నిర్ణయించడం
**స్థావరం** :స్థిరమైనది, కదలనిది, జడమైనది, సుస్థాపితమైనది, స్థిరాస్తి, స్థూలశరీరం, కులధనం, వింటినారి, వింటినారిని చెవివరకు లాగటం, జడపదార్థం, తోలునారి
**స్థాసకం** :చేతిలో పెట్టినకుంకం, కుంకం మొదలయిన వాటిపూత, నీటిబుగ్గ, తిలకం, వాసన ద్రవ్యాలతో శరీరాన్ని వాసన భరితం చేయటం, నీటిబుగ్గ వంటి అశ్వాలంకారం

## స్థి

**స్థితి** :ఉనికి, కూర్చోవటం, మర్యాద, బతుకు, పొలిమేర, నిలకడ, పరిపాలన పరిస్థితి, స్వభావం, సత్ప్రవర్తన, ఔచిత్యం ఉదాత్తత్వం, పదవి, సంక్షేమం, నియమం, నిశ్చయం, సీమ, గ్రహణం, ఉండేకాలం
**స్థితిపదుడు** :విష్ణువు
**స్థితిశాస్త్రం** :సమతులస్థితిలో ఉన్న బలాల గురించి చర్చించే భౌతిక శాస్త్ర విభాగం
**స్థితిస్థాపకత** :మరల పూర్వస్థితికి రావటం
**స్థితిస్థాపకస్థితి** :సాగుడుశక్తి కలిగి సాగదీసిన తర్వాత యథాస్థితికి రాగలగడం
**స్థితుడు** :ఉన్నవాడు, హాజరయినవాడు
**స్థిర** :కదలనిది, భూమి
**స్థిరం** :నిలకడయినది, కదలనిది, శాశ్వతమైనది, శాంతమైనది, ప్రసన్నమైనది నిశ్చలవర్తన గలది, కఠినమైనది, బలమైనది, కఠినహృదయం గలది, కొండ, చెట్టు
**స్థిరగతి** :శనిగ్రహం
**స్థిరతైలాలు** :గాలిప్రవహించినా హరించి పోకుండా ఉండే నూనెలు
**స్థిరనిష్పత్తినియమం** :ఒకయౌగికంలో ఉండే మూల ద్రవ్యాల రాసులు ఎల్లప్పుడు ఒకే నిష్పత్తిని కలిగి ఉండాలనే నియమం
**స్థిరపడు** :పాదుకొను, నిలదొక్కుకొను
**స్థిరపరచు** :నిశ్చయంచేయు
**స్థిరమనస్కుడు** :నిశ్చలమైన బుద్ధిగలవాడు
**స్థిరరాశి** :మారనిరాశి
**స్థిరవారం** :శనివారం
**స్థిరాస్తి** :ఒకచోటి నుండి మరోచోటికి తీసుకొని పోలేని ఆస్తి, ఇల్లు, భూమి మొ.

**స్థిరుడు** :శని, రాహువు, శాశ్వతుడు, చపలత్వం లేనివాడు, కార్తికేయుడు, దైవం

## స్థూ

**స్థూపం** :స్థంభాకారంగా వున్న నిర్మాణం

**స్థూపకం** :శక్తివంతమైనది, దట్టమైనది, ముదుక, మూర్ఖం, మొండి, సూక్ష్మం కానిది, లావైనది, తెలివైనది, తెలివి లేనిది, బలిసినది, గుడారం, పర్వత శిఖరం

**స్థూలకాయుడు** :లావైన శరీరం గలవాడు, శరీరం, పులిసిన పాలు లేక పెరుగు, పనసచెట్టు

**స్థూలకోణజీవకణసమితి** :కణకవచం మూలలో దట్టంగా గల జీవకణజాలం

**స్థూలగ్రాసాలు** :పశువుల మేత దినుసులు

**స్థూలనాసం** :పెద్దముక్కు గలది, పంది

**స్థూలనీలం** :డేగ

**స్థూలపదం** :ఏనుగు

**స్థూలమగు** :లావెక్కు

**స్థూలలక్ష్యుడు** :ఎక్కువ దానగుణం గలవాడు, తెలివిగలవాడు

**స్థూలారుంధతీన్యాయం** :సప్తర్ష మండలంలో నాలుగో నక్షత్రాన్ని చూపించి దాని ఆధారంగా పక్కనే అరుంధతిని చూపటం, ఒక సూక్ష్మ విషయాన్ని చెప్పటానికి స్థూలవిషయాన్ని ఆధారం చేసుకోవటం

**స్థూలుడు** :లావుగా వున్నవాడు

## స్థై

**స్థైర్యం** :స్థిరత్వం

**స్థైర్యజం** : కదలలేని పదార్థం (పర్వతం)

## స్న

**స్నపనం** :వాటిలో మునిగి చేసే స్నానం, కడగటం

**స్నపితం** :స్నానం చేసినది, కడగబడినది

## స్నా

**స్నాతం** :వివాహానికి ముందు బ్రహ్మచారికి జరపబడే వ్రతం

**స్నాతకుడు** :స్నాతవ్రతశీలుడు

**స్నాతకోత్సవం** :విశ్వవిద్యాలయాదుల్లో వార్షికంగా జరిగే పట్టప్రదానోత్సవం

**స్నానం** :నీరుపోసుకోవటం, నీటిలో మునగటం, స్నానానికి తగిననీరు, నలుగు పిండి, విగ్రహాలకు స్నానం చేయించటం, కడగటం

**స్నానీయం** :స్నానంచేయటానికి తగింది, స్నానసమయంలో ధరించేది

**స్నాయుబంధం** : వింటినారి

**స్నాయురోగం** : నారిపుండు

**స్నాయువు** :సన్ననినరం, నరంతో చేయబడిన వింటినారి

## స్ని

**స్నిగ్ధం** :స్నేహం గలది, చిక్కన గలది, నునుపు గలది, చమురుగలది, అంటుకొనే స్వభావం గలది, ఉజ్జ్వలమైనది, చల్లనిది, దయతో కూడినది, అందమైనది స్థిరమైనది

## స్ను

**స్నువు** : పానుపు; ఎత్తుగడ్డ, పీఠభూమి
**స్నుష** : కోడలు; వధువు, జెముడు

## స్నే

**స్నేహం** :నేస్తం, అనురాగం, నూనె మొ. పదార్థం
**స్నేహంచేయు** :చెలిమిచేయు, మైత్రితో ఉండు
**స్నేహనం** :తలంటు, సువాసననూనెతో శరీరాన్ని రుద్దటం, తైలం
**స్నేహప్రియం** :దీపం
**స్నేహి** :ప్రేమగల, చమురుగల, స్నేహితుడు, తలంటేవాడు
**స్నేహించు** :పొత్తుచేయు, మరుగు
**స్నేహితుడు** :మిత్రుడు, చెలికాడు
**స్నేహువు** :చంద్రుడు, స్నేహితుడు, ఒక విధమైన రోగం

## స్ప

**స్పందనం** :గర్భంలో శిశువు కదలటం, కదలటం, అదరటం
**స్పర్ధ** :పోటీ, అసూయ, పోలిక, క్రమౌన్నత్యం, ఇతరుల్ని అవమానించటంలో ఆసక్తి
**స్పర్ధవహించు** :పోటీపడు, చర్చచేయు
**స్పర్ధి** :పోటీపడే వాడు, అసూయపడేవాడు, గర్వంతో కూడిన వాడు, ప్రత్యర్థి సమానుడు
**స్పర్శ** :తాకటం
**స్పర్శం** :సంఘర్షణ, స్పర్శజ్ఞానం, తాకుడు, ప్రభావం, త్యాగం, తపింపచేసే వ్యాధి, ఆకాశం, ఇంద్రియాల కోరిక, కానుక, వాయువు సంగమం, వర్గాక్షరం
**స్పర్శవేది** :ఇనుమును బంగారంగా మార్చే రసశిల
**స్పర్శించు** :తాకు
**స్పష్టం** :వెల్లడి అయిన, ప్రత్యక్షమైన, వాస్తవమైన
**స్పష్టంచేయు** :పూర్తిగా తెలిసేటట్లు చేయు
**స్పష్టత** :వెల్లడి, వాస్తవం, ప్రత్యక్షం, పూర్తిగా తెలియటం
**స్పష్టపడు** :పూర్తిగా తెలియు
**స్పష్టపరుచు** :పూర్తిగా తెలియజేయు
**స్పష్టమగు** :పూర్తిగా అర్థమగు, పూర్తిగా బోధపడు
**స్పష్టీకరణం** :పూర్తిగా అర్థమయ్యేటట్లు చేయటం
**స్పష్టీకరించు** :పూర్తిగా తెలియజేయు
**స్పష్టీకృతి** :స్పష్టీకరణం, సరిచేయటం

## స్పృ

**స్పృక్కు** : తాకటం; స్పర్శ
**స్పృశుడు** : వేగులవాడు
**స్పృశించు** :తాకు
**స్పృష్టి** : తాకటం, సంపర్కం
**స్పృహ** :కోరిక, స్పర్శాది జ్ఞానంతో వుండటం
**స్పృహణం** : కోరటం

## స్ఫ

**స్ఫటకాభం** : కర్పూరం
**స్ఫటం** : పాముపడగ
**స్ఫటి** : పాము
**స్ఫటికం** :పటికరాయి

**స్ఫటికాచలం** :మేరుపర్వతం, కైలాసగిరి

**స్ఫరణం** : అదరటం; వణుకు

## స్ఫా

**స్ఫాటకం** : నీటిబొట్టు; స్ఫటికరాయి

**స్ఫాటితం** : బద్దలు చేయబడిన; చింపబడిన

**స్ఫాతం** : పెరిగిన; వాచిన; ఉబ్బిన

**స్ఫాతి** : పెంపు; వాపు

**స్ఫారణం** : అదరటం; కొట్టుకోవటం

**స్ఫారం** : పెంపు; విరివి; సమృద్ధి

**స్ఫారితం** : వెడల్పు చేయబడిన

**స్ఫాలనం** : తట్టటం; కదల్చటం

## స్ఫు

**స్ఫుటం** : పాముపడగ; అచ్చువైన; వన్నె వున్న

**స్ఫుటిత** : తునక; ముక్క; ఖండం

**స్ఫుటితం** : ఒకరకమైన ముద్దు; ఎగతాళి చేయబడ్డ

**స్ఫుటీకరించు** : స్పష్టం చేయు

**స్ఫురణ** :తోచటం, ప్రకాశం, అదరటం, ప్రత్యక్షం, గుర్తుకురావటం

**స్ఫురణం** :తోచటం, ప్రకాశం, అదరటం, ప్రత్యక్షం గుర్తుకురావటం

**స్ఫురించు** :అదురు, తోచు, అరుదెంచు, ప్రకాశించు, ప్రత్యక్షం

**స్ఫురితం** : కదలిక; అదురు

**స్ఫులనం** : మెరవటం; అదరటం

**స్ఫులింగం** : అగ్నికణం; మిణుగురు

## స్ఫూ

**స్ఫూర్తి** :కవితావేశం, అదరటం, తోచటం, ప్రకాశించు, తళుకు

**స్ఫూర్జ** : మేఘధ్వని; ఉరుము

**స్ఫూర్జం** : ఉరుము; వజ్రం

**స్ఫూర్జితం** : పిడుగు; ప్రకాశించే

## స్ఫో

**స్ఫోటం** : చిల్లటం; నీటిబుగ్గ

**స్ఫోట** : చిల్లటం పాము పడగ

**స్ఫోటకం** :బొబ్బరోగం, మశూచి, వాపు కురుపు, కంతి

**స్ఫోటనం** :శరీరం నుండి మొగ్గలుగా బయలుదేరి సంతానోత్పత్తి జరగటం

**స్ఫోటిక** : వడ్రంగిపిట్ట

**స్ఫోటించు** :ఛేదించు, పొడుచు, పెల్లగించు

**స్ఫోడిని** : వజ్రాలకి బెజ్జం వేసే పనిముట్టు

## స్మ

**స్మయం** :గర్వం, ఆశ్చర్యం

**స్మయదానం** : రాజసంగా చేసే దానం

**స్మయనం** : నవ్వు

**స్మయమానం** : ఆశ్చర్యం పొందే

**స్మరఖండు** : చంద్రుడు; వసంతుడు

**స్మరధ్వజం** : నిండువెన్నెల రాత్రి

**స్మరధ్వజం** : యోని శిశ్నం

**స్మరప్రియ** : రతీదేవి

**స్మరమోహం** : వలపు; కామం

**స్మరశాస్త్రం** : కామశాస్త్రం

**స్మరస్మర్యం** : గాడిద

**స్మరాదివాసం** : అశోకచెట్టు

**స్మర్త** : గురువు, స్మరించేవాడు

**స్మరణం** :తలంపు, జ్ఞప్తి, సంప్రదాయం, దేవతాదుల పేర్లను లోపల జపించటం, ఒకానొక అర్థాలంకారం

**స్మరణపదవి** :మృత్యువు
**స్మరణి** :రుద్రాక్షమాల
**స్మరదీపిక** :జారిణి
**స్మరాంకుశం** :గోరు
**స్మరించు** :తలంచు, స్మరణచేయు
**స్మరింపజేయు** :తలపులోనికి తెచ్చు, గుర్తుచేయు
**స్మరుడు** :మన్మథుడు

## స్మా

**స్మాయం** : చిరునవ్వు
**స్మారకచిహ్నం** : జ్ఞాపకార్థం నిలిపిన గుర్తు.
**స్మారకం** : స్మృతిచిహ్నం; జ్ఞాపకం చేసే
**స్మారణం** : గుర్తుకు తేవటం
**స్మార్తం** : స్మృతికి సంబంధించిన కర్మ, స్మృతి సంబంధమైనది, న్యాయబద్ధమైనది, స్మృతి గ్రంథాలలో చెప్పబడినది
**స్మార్తకాలం** : నూరేళ్ళకాలం; గుర్తుంచు కో తగిన కాలం
**స్మార్తికం** : సంప్రదాయబద్ధమైన.
**స్మార్తుడు** : స్మృతులు తెలిసినవాడు, బ్రాహ్మణులలో ఒక తెగ

## స్మృ

**స్మృతం** :స్మరింపబడినది, విధింపబడినది, స్మరణం, జ్ఞప్తి
**స్మృతి** :తలంపు, ధర్మశాస్త్రం, బుద్ధి, అలంకార విశేషం, స్మరణం, ఎరుక, ఒక సంచారభావం, జ్ఞాపకం, అభిలాష
**స్మృతిపాఠకుడు** : న్యాయవాది.
**స్మృతిశేషుడు** : చనిపోయినవాడు
**స్మృతిశైథిల్యం** : మరుపు

## స్మే

**స్మేరం** :వికసించినది, కొంచెం నవ్వినది, గర్వించినది, చిరునవ్వు
**స్మేరవిష్కిరం** : నెమలి

## స్య

**స్యందం** : వేగం, కారటం
**స్యందనం** :రథం
**స్యందని** : లాలాజలం, నెమ్మిచెట్టు
**స్యంది** : కారే, పోయే
**స్యందిని** : ఉమ్మి, చొంగ
**స్యన్నం** : కారిన
**స్యమంతకం** : రోజుకి ఎనిమిది బారువులు బంగారం ఇచ్చేమణి
**స్యమీకం** : మేఘం, పుట్ట, సమయం

## స్యా

**స్యాలిక** :మరదలు, భార్యసోదరి
**స్యాలుడు** : బావమరిది

## స్యూ

**స్యూతం** : పళ్ళిక; గోనెసంచి; కుట్టిన; అల్లిన
**స్యూతి** :బట్టలు మొ.వాటి కుట్టు, సంతతి, కుటుంబం, సంచి, కుట్టుపని
**స్యూన** : ఎలుగు, నడికట్టు;
**స్యూనిక** :(చెలి) మధ్యగుహ యొక్క కింది భాగం
**స్యూనుడు** :సూర్యుడు
**స్యూమం** : నీళ్ళు; వెలుగు; కిరణం; సుఖం

## స్యో

**స్యోనం** : వెలుగు, సుఖం; అనువైన ఆసనం
**స్యోనుడు** :సూర్యుడు

## స్ర

**స్రక్కరి** : పుష్పలావిక

**స్రక్తి** : కోణం; మూల; అంచు

**స్రగ్వి** : పూదండ గలవాడు

**స్రగ్ఘ** : అడుగు; తగ్గ

**స్రజం** : పూలదండ, భూషణ విశేషం, వరస

**స్రజ్వ** : బ్రహ్మ, బట్ట; తాడు

**స్రవం** : కారటం, కురియటం, ప్రవాహం, సెలయేరు

**స్రవ** : చాగచెట్టు.

**స్రవంతి** : నది, చీలమండ, ప్లీహం

**స్రవద్గర్భ** : కడుపునిలవని స్త్రీ

**స్రవద్రంగం** : బజారు; సంత.

**స్రవించు** : కారు, చేపు

**స్రష్ట** : బ్రహ్మ, నిర్మాత

**స్రస్తం** : జారిన; కిందపడిన; వేలాడిన

**స్రస్తరం** : పరుపు; దిండు

**స్రస్తి** : పడటం; కుంటివాడు.

## స్రం

**స్రంసనం** : అకాలగర్భస్రావం; విరేచనాల మందు

**స్రంసం** : పడటం; జారటం

**స్రంసి** : టేకుచెట్టు; గోగుచెట్టు; జారిపడే

## స్రా

**స్రాచకం** : నల్లమిరియం గింజ

**స్రామ్యం** : జబ్బు; కుంటితనం

**స్రాముడు** : ఎప్పుడూ కళ్ళు ముక్కు నుంచి నీరు కార్చేవాడు

**స్రావం** : స్రవించటం, కారటం

**స్రావణం** : చిన్న పట్టకారులాంటి పనిముట్టు

**స్రావి** : క్రమం; మార్గం

**స్రావితం** : కరిగింపబడిన; కారిన

## స్రు

**స్రుక్క** : శోకం

**స్రుక్కబడు** : దుఃఖించు

**స్రుక్కించు** : బలహీనం చేయు

**స్రుక్కు** : చిక్కు; గర్వం; బాధ; హోమం చేసే కొయ్య

**స్రుతం** : కారిన; పోయిన.

**స్రుతి** : కారటం, జిగురు; తోవ

**స్రువం** : హోమం చేసే కొయ్య

## స్రో

**స్రోతం** :ప్రవాహం, సెలయేరు

**స్రోతవహం** : నది

**స్రోతస్యుడు** :శివుడు, దొంగ

**స్రోతస్సు** :జలప్రవాహం, ఏరు, తరంగం, నీరు, నీరు వచ్చే తూము, ఇంద్రియం, ఏనుగుతొండం, జలవేగం, జంతువుల ఇంద్రియరంధ్రం, వంశపరంపర

**స్రోతస్విని** : నది

## స్వ

**స్వకపోలకల్పితం** : స్వయంగా ఊహించి చేసిన రచన

**స్వకం** : తన సొంత ఆస్తి

**స్వకంపనం** : గాలి

**స్వకార్యం** : తన పని.

**స్వకీయం** : సొంతం

**స్వకుచమర్ధనం** : ఆత్మస్తుతి
**స్వగతం** : తనలోతాను అనుకునేమాట
**స్వగృహం** :ఒకవిధమైన పక్షి, సొంతయిల్లు
**స్వచ్ఛం** :నిర్మలమైన, తెల్లని, అందమైన, ఆరోగ్యవంతమైన స్ఫటికం, రేగుచెట్టు, ముత్యం, వెండి, బంగారాలు కలిసిన లోహం
**స్వచ్ఛందం** :సొంతమైనది, కల్మషం లేనిది, స్వతంత్రమైనది, సహజమైనది, తన ఇష్టం, స్వాతంత్రం
**స్వజ** : కూతురు
**స్వజం** : నెత్తురు.
**స్వజనం** : బంధువులు; ఆప్తులు
**స్వజనుడు** : జ్ఞాతి, బంధువు, సగోత్రజుడు
**స్వజుడు** : కుమారుడు.
**స్వత** : తనదనే భావం
**స్వతస్సిద్ధం** : సహజమైన
**స్వతహాగా** : సహజంగా, సొంతంగా.
**స్వతంత్రం** : ఆత్మీయమైనది, స్వేచ్ఛగల, యుక్త వయస్సు వచ్చినది.
**స్వతంత్రత** :స్వతంత్రభావం, మౌలికత
**స్వత్వం** :సొమ్ము, స్వామ్యం, స్వేచ్ఛాజీవితం
**స్వధనం** : తినటం,రుచిచూడటం
**స్వధ** : శ్రాద్ధక్రియ
**స్వధాప్రియం** : అగ్ని, నల్లనువ్వులు.
**స్వధాభుక్కు** : దేవత; పితృదేవత
**స్వధితి** : గండ్రగొడ్డలి
**స్వధీతి** : బ్రహ్మచారి.
**స్వదేశం** :తనదేశం, మాతృభూమి
**స్వనం** : చప్పుడు; ధ్వని.
**స్వని** : అగ్ని; ధ్వని
**స్వపనం** : నిద్రించటం; కలగనటం
**స్వపరాగసంపర్కం** :ఒక పువ్వులోని స్త్రీ, పురుష పరాగ రేణువుల సంపర్కం చెందడం
**స్వభావం** : నైజం; ప్రకృతిసిద్ధమైన గుణం.
**స్వయంవరం** :స్త్రీ తనంతట తాను భర్తను వరించటం
**స్వయంసంతృప్తి** :తనలో తాను తృప్తిచెందటం
**స్వయంసమృద్ధం** :స్వయంసంపూర్ణమైనది
**స్వయాన** : తనకుతానుగా; సొంతంగా
**స్వయూథ్యం** : తన మందలోని.
**స్వరకరం** : చప్పుడు చేసే
**స్వరచ్ఛిద్రం** : పిల్లనగ్రోవి రంధ్రం, కంఠం
**స్వరపేటిక** : థైరాయిడ్ గ్రంథిలోపల భాషా ధ్వన్యుత్పత్తిలో శ్వాసనాద భేదాన్ని కల్పించే తంత్రులు గల పేటిక
**స్వరయోగం** : కంఠధ్వని
**స్వరలాసిక** : పిల్లనగ్రోవి; వీణ
**స్వరస్సు** : వజ్రాయుధం.
**స్వరక్షణ** : ఆత్మరక్షణ, తనను తాను రక్షించు కోవటం
**స్వరాట్టు** : బ్రహ్మం, ఇంద్రుడు
**స్వరుచి** : తన అభిరుచి; సొంత అభిప్రాయం
**స్వరువు** : వజ్రాయుధం; యజ్ఞం; బాణం.
**స్వరూపం** : తన రూపం; స్వభావం; పోలిక
**స్వర్గంగ** : ఆకాశగంగ; పాలవెల్లి
**స్వర్గతుడు** : మరణించినవాడు
**స్వర్గపథం** : పాలవెల్లి
**స్వర్గాచలం** : బంగారుకొండ

**స్వర్గి** : అమరుడు; మృతుడు
**స్వర్ణకారుడు** : బంగారు పనిచేసేవాడు.
**స్వర్ణచూడం** : కోడిపాలపిట్ట
**స్వర్ణజం** : తగరం
**స్వర్ణది** : మిన్నేరు, ఆకాశగంగ
**స్వర్ణపాటకం** : వెలిగారం
**స్వర్ణబిందువు** : విష్ణువు.
**స్వర్ణం** : బంగారం; పొన్న
**స్వర్ణరేతసుడు** : సూర్యుడు.
**స్వర్ణారి** : గంధకం
**స్వర్ణోత్సవం** :ఏభై సంవత్సరాలు నిండిన సంస్థల్లో చేసే ఉత్సవం
**స్వర్భానువు** : రాహువు
**స్వర్ష** : సోమరసం; వజ్రాయుధం
**స్వల్పం** : కొద్దిపాటి; చిన్నదైన
**స్వస** : సోదరి
**స్వస్తి** : క్షేమం; శుభం
**స్వస్తికం** : మంగళవస్తువు; వెల్లులిచెట్టు

## స్వా

**స్వాంకికం** : మద్దెల; మృదంగం
**స్వాగతం** : ఆహ్వానం పలుకుట
**స్వాచ్ఛం** : పవిత్రత
**స్వాంతం** : మనస్సు; గుహ
**స్వాతి** : సంజ్ఞాదేవి (సూర్యుని భార్య) ఒక నక్షత్రం, ఖడ్గం
**స్వాదం** :రుచి, రుచిచూడటం
**స్వాద్యం** : ఒగరు; ఉప్పన; రసం
**స్వాదామ్లం** : దానిమ్మ
**స్వాద్వి** : ద్రాక్ష
**స్వాదుఖండం** : బెల్లం, కమ్మని ముక్క
**స్వాదుఫలం** : రేగుఫలం, తియ్యనిపండు
**స్వాదురస** : కారుకొలిమిడి, శతావరి, మద్యం, ద్రాక్ష
**స్వాదువు** : ఇంపైనది పరిశుద్ధమైనది, తియ్యనిది, దృఢమైనది, మాధుర్యం, బెల్లం
స్వాధీనం :స్వవశమైనది
**స్వాధీనపతిక** :స్వాధీనుడయిన పతిగల నాయిక, అష్టవిధ నాయికలలో ఒకతె
**స్వాధీనుడు** :స్వంత ఆధీనంలో ఉన్నవాడు
**స్వాధ్యాయం** :వేదాధ్యయనం, వేదం, జపం
**స్వాధ్యాయి** :వేదాధ్యయనం, వేదం, ఉన్నవాడు
**స్వాపతేయం** : సొమ్ము; ధనం; ఆస్తి
**స్వాభావ్యం** :సహజత్వం, సహజస్థితి
**స్వాభిమాని** :ఆత్మాభిమాని
**స్వాభీలం** : చాలా భయంకరమైన ఎక్కువ గొప్పదైన
**స్వామి** :అధిపతి, భర్త, రాజు, నాయకుడు, ఈశ్వరుడు, యజమాని, తత్త్వం బోధించే గురువు, సన్యాసి, కుమారస్వామి, బ్రాహ్మణుడు, దేవతా విగ్రహం
**స్వామిని** :రాజుభార్య, రాణి, ఈశ్వరి
**స్వామ్యం** :సొంతం కావటం, ఆధిపత్యం, స్వస్థత
**స్వాయత్తం** : తనకులోనైన; స్వతంత్రమైన
**స్వారస్యం** : సహజ సౌందర్యంతో ఉండటం
**స్వారాజ్యం** :స్వతంత్రమైన రాజ్యం
**స్వార్జితం** : తానే సొంతంగా సంపాదించింది
**స్వార్థం** : స్వప్రయోజనం
**స్వార్థత్యాగం** :స్వీయ ప్రయోజనాన్ని విడిచి పెట్టడం

**స్వార్థపరం** :తనకోసమైనది
**స్వార్థపరుడు** :తనకోసమే ఆలోచించేవాడు, పనిచేసేవాడు
**స్వారీ** : విహారం; గుర్రం ఎక్కి తిరగటం
**స్వాస్థ్యం** :స్వస్థత, ఆత్మవిశ్వాసం, స్థిరత్వం, సంపద, తృప్తి, ఆరోగ్యస్థితి
**స్వాహా** :అగ్నిదేవుని భార్య, సర్వదేవతా సామాన్యమైన ఆహుతి, ఆహుతి చేసేటపుడు మంత్రం చివర చెప్పే వేదం
**స్వాహాప్రియుడు** :అగ్నిదేవుడు

## స్వీ

**స్వీకరించు** :గ్రహించు, అంగీకరించు, అవధరించు
**స్వీకర్త** :స్వీకరించేవాడు
**స్వీకారం** :అంగీకారం, గ్రహణం, పాణిగ్రహణం
**స్వీకృతం** :అంగీకరింపబడినది, గ్రహింప బడింది
**స్వీయ** :ఒకానొకనాయిక (భర్తమీదే అనురాగం గలది)
**స్వీయం** :తనది
**స్వేచ్ఛ** :ఇష్టం, స్వైరిత
**స్విదితం** : చెమ్మగిల్లిన; చెమర్చిన; కరిగిన
**స్విన్నం** : చెమట వున్న; ఉడికిన
**స్విష్టం** : మంచికోరిక; శ్రేష్టమైన యజ్ఞం

## స్వే

**స్వేచ్ఛావర్తకుడు** :ఇష్టానుసారం ప్రవర్తించే వాడు
**స్వేచ్ఛావిహారి** :స్వేచ్ఛావర్తనుడు
**స్వేదం** :చెమట, ఒకసాత్త్విక భావం, ఉష్ణం, ఆవిరి
**స్వేదగ్రంథులు** :చెమట విసర్జించే గ్రంథులు
**స్వేదనం** :చెమట పట్టేటట్లు చేయుటం, చీము
**స్వేదని** : పెనం
**స్వేదనిక** : నీళ్ళకాగు వంటిల్లు
**స్వేదమాత** : అన్నరసం
**స్వేష్టం** : తనకు ఇష్టమైన

## స్వో

**స్వోత్కర్ష** : తనను తాను పొగడుకోటం
**స్వోత్థం** : – తనలోనించి పుట్టిన; ప్రకృతి సిద్ధమైన
**స్వోపార్జితం** : సొంతంగా గడించిన
**స్వోరసం** : ఊక; పొట్టు; మడ్డి
**స్వోవశీయం** : మేలు; సుఖం; సంపద; పెంపు

## స్వై

**స్వైరం** :తన ఇష్టానుసారం సంచరించేది, స్వేచ్ఛతో కూడినది, రహస్యమైనది రుజువైనది, మందం
**స్వైరి** :ఇష్టానుసారం సంచరించేది
**స్వైరిణి** :ఇష్టానుసారం సంచరించే స్త్రీ, కులట
**స్వైరుడు** :స్వైరి, సోమరి

## హ

**హక్క** : గుడ్లగూబ
**హక్కం** : మావటివాడు ఏనుగుని పిలిచే పిలుపు
**హక్కసు** : పగ; అక్కసు
**హక్కహక్కం** : కొట్లాటకి పిలవటం; సవాలు చేయటం

**హక్కారం** : పిలుపు

**హక్కులు** :స్వంతం, బాధ్యత, స్వామ్యం, అధికారం

**హజ్జ** : అడుగు; పాదం. ఆజ్ఞ

**హజరత్** :పూజనీయుడు

**హజారం** :కొలువుకూటం, మొగసాల

**హట్టం** : అంగడివీథి, సంత

**హట్టవాహిని** : అంగడివీథి, మురికి కాలవ

**హఠం** :పట్టుదల, బలాత్కారం, యోగవిశేషం, దౌర్జన్యం, పీటనం, మొండితనం, అత్యావశ్యకత, శత్రువు వెనుకకు తిరుగటం, ఆకాశమాలి అనే వృక్ష విశేషం, ఆకస్మిక లాభం

**హఠంపట్టు** : మొండిపట్టు.

**హఠవాది** :పట్టుబట్టి సాధించేవాడు

**హఠయోగం** : ఒక యోగ విధానం.

**హఠాత్తు** :ఆకస్మికమైనది

**హడపం** :తాంబూలకరండం, ఆకులు వక్కలు ఉంచుకొనే పెట్టె

**హడలు** : దుఃఖం; భయం.

**హడావిడి** :సంభ్రమం, తొందర

**హడి** : పశువులు పారిపోకుండా మెడకి కట్టే కర్ర

**హడ్డజం** : మూలుగ, మజ్జ

**హడ్డం** : ఎముక.

**హత** : చెరచబడ్డ స్త్రీ

**హతకుడు** : పిరికివాడు; నీచుడు.

**హతచ్ఛాయ** : కురూపం; చక్కగా లేకపోవటం

**హతచ్ఛాయం** : నీడలేని వన్నె తొలగిన

**హతంచేయు** : నాశనం చేయు, సంహరించు.

**హతత్విషం** : కాంతిహీనమైన.

**హతదైవం** : అదృష్టం లేని

**హతబుద్ధి** : తెలివితక్కువవాడు.

**హతభాగ్యుడు** : అదృష్టం లేనివాడు.

**హతం** : చంపటం; కొట్టటం

**హతలక్షణుడు** :శుభలక్షణాలు లేనివాడు, దురదృష్టవంతుడు

**హతశేషం** : పోగా మిగిలినది

**హతశ్రీ** : దరిద్రుడు

**హతాశుడు** :ఆశను కోల్పోయినవాడు, విషణ్ణుడు, శక్తిహీనుడు, దయారహితుడు, వ్యర్థుడు, నీచుడు

**హతాశ్రయుడు** : దిక్కులేనివాడు.

**హతి** : దెబ్బ; కొట్టటం, చంపటం; దంచటం

**హత్తి** :ఏనుగు, ఉత్తరపదంగా శ్రేష్ఠతావాచకం

**హత్తించు** :అతికించు, కలుపు, చేర్చు, పెట్టు, పూయు, తాకించు, కలిగించు

**హత్తుకొను** :కలుగు, పుట్టు, నెలకొను, లగ్నమగు, కలియు, చేరు, కూడుకొను తగులుకొను

**హతువు** : చలికాలం

**హత్య** :వధ, చంపటం, వధవల్ల కలిగే పాపం

**హతోస్మి** : నిరాశను తెలిపే మాట

**హత్నువు** : ఆయుధం; చంపేవాడు; జబ్బు

**హథం** : దెబ్బ; చంపటం

**హథుడు** : బాధపడేవాడు.

**హదను** : అదను; తగినసమయం; వేళ; విధం

**హద్దు** :మేర, ఆజ్ఞ, పొలిమేర

**హద్దు పద్దు** : అదుపు; విరోధం

**హద్దుమీరు** :మితిమీరు

**హననం** : చంపటం; కొట్టటం, డోలు వాయించే కర్ర

**హనం** : చంపటం

**హనుక** : దవడ

**హనుమ** :ఆంజనేయుడు

**హనుమంతుడు** :ఆంజనేయుడు

**హనువు** :దౌడ, ఒకరకం సుగంధద్రవ్యం, చావు, ఆయుధం, వ్యాధి

**హమమం** :స్నానం చేసే ప్రదేశం

**హయం** :గుర్రం, నాలుగు హ్రస్వవర్ణాలుగల పద్యపాదం, సప్తసంఖ్య, చమరీమృగం, ధనూరాశి

**హయగ్రీవ** :దుర్గాదేవి

**హయాం** :అధికారం, ఏలుబడి, కాలం

**హయిరాను** :రాణి

**హరకత్తు** : ఆటంకం.

**హరకుడు** :చోరుడు, ధూర్తుడు, శివుడు

**హరణం** :హరించటం, గ్రహించటం, నాశనం చేయటం, తొలగించటం, దొంగిలించటం, విభజించటం, విద్యార్థికిచ్చే కానుక, గవ్వ, ఉడుకునీరు

**హరి** :పచ్చని,గోధుమ వన్నెగల, పసుపు పచ్చని, విష్ణువు, ఇంద్రుడు, శివుడు, బ్రహ్మ, సూర్యుడు, సింహం, గుర్రం, ఇంద్రుని గుర్రం, కోతి

**హరించు** :అణగు, నశించు, అపహరించు

**హరిగ** :బేటలు, డాలు

**హరిచ** :ఒకరకం పక్షి

**హరిచందనం** :పసుపురంగు గల గంధం, దేవతా వృక్షాలు అయిదింటిలో ఒకటి వెన్నెల,పద్మకేసరం

**హరిజనుడు** :దళితుడు

**హరిణం** :తెల్లని, కిరణాలుగల, ఎరుపుతో కలిసిన తెలుపురంగు గల లేడి, తెలుపు రంగు, బాతు

**హరిత్తు** : ఆకుపచ్చరంగు, దిక్కు

**హరిమంథకం** : సెనగలు

**హరివేణం** : పళ్ళెము

**హరిణాంకుడు** :చంద్రుడు

**హరిణి** :ఒక రకం పక్షి

**హరితం** :ఆకుపచ్చ వన్నెగల, నీలవర్ణంగల, ఆకుపచ్చరంగు, సింహం ఒకవిధమైన గడ్డి, పచ్చపిట్ట, పచ్చపెసర

**హరితాళం** :పసుపు పచ్చని ధాతు విశేషం, నాటకాలకరణం

**హరితేజం** :విష్ణుతేజం

**హరిదళం** :పసుపుపచ్చనిధాతువిశేషం

**హరిద్రం** :పచ్చనిరసం, నాగకేసర పుష్ప చూర్ణం

**హరినేత్రం** :గుడ్లగూబ

**హరిపదం** :వసంతారంభం, ఆకాశం

**హరిప్రియ** :లక్ష్మి, భూమి, తులసి, ఏకాదశి, ద్వాదశి

**హరిభుక్కు** :గాలితిండి, పాము

**హరియించు** :అణగు, నశించు, హరించు

**హరివిల్లు** :ఇంద్రధనుస్సు

**హరిసుతుడు** :సుగ్రీవుడు, మన్మథుడు, వాలి

**హరిహయుడు** :ఇంద్రుడు, సూర్యుడు, సూతుడు, గణేశుడు

**హరిహరాత్మకుడు** :గరుడుడు, వంది
**హరుడు** :హరించేవాడు, శివుడు
**హర్త** :దొంగ, సూర్యుడు, దొంగిలించేవాడు, గ్రహించేవాడు
**హర్మ్యం** :ప్రాసాదం, పెద్దభవనం, పొయ్యి, నరకలోకం, అగ్నిగుండం
**హర్షం** :సంతోషం, ఆనందం, పులకరింత, సంచారీ భావాల్లో ఒకటి
**హర్షించు** :సంతోషించు
**హల** :సఖి, భూమి, నీరు, మద్యం
**హలం** :నాగలి
**హలధరుడు** :బలరాముడు
**హలాయుధుడు** :బలరాముడు
**హలాహలం** :ఒక రకం విషం, బల్లి, బ్రహ్మ, సర్పం
**హల్లకం** :చెంగలువ, ఎర్రకలువు
**హల్లీశకం** :అనేక స్త్రీలు కలిసి గుండ్రంగా తిరుగుతూ చేసే నృత్యం
**హల్లీసకం** :అనేక స్త్రీలు చేరి మండలాకారంగా తిరుగుతూ చేసే నృత్యం
**హల్లులు** :క నుంచి హ వరకు వున్న అక్షరాలు
**హల్లోహలము** :తొట్రుపాటు పడినది
**హవం** :ఆజ్ఞ, పిలుపు
**హవణిక** :అలంకారం, ఒప్పు
**హవనం** :హోమం, స్రుక్కు, స్రువం, ఆహ్వానం, అగ్ని, హోమకుండం
**హవిర్భుక్కు** :అగ్నిదేవుడు, హుతభుక్కు
**హవిర్భుజుడు** :అగ్నిదేవుడు, హుతభుక్కు
**హవిస్సు** :అగ్నిలో వేల్చే అన్నం నేయి మొ
**హసంతి** :కుంపటి
**హసనవాయువు** :పీలిస్తే నవ్వు పుట్టించే వాయువు, నైట్రస్ ఆక్సైడ్
**హసించు** :నవ్వు, ఎగతాళిచేయు
**హసితం** :నవ్వేది, వికసించినది, నవ్వు, వేళాకోళం, మన్మథుని విల్లు
**హసియించు** :నవ్వు, ఎగతాళి చేయు
**హస్త** :ఇరవైయేడు నక్షత్రాల్లో పదమూడో నక్షత్రం
**హస్తం** :చేయి, ఏనుగు తొండం, మూర, చేతిరాత, సంతకం, సూచించడం, సాయం, సమాహారార్థకం, హస్తానక్షత్రం, చేయిలాగ ఉండే తెడ్డు
**హస్తకం** :చేయి, హస్తవిన్యాసం, మూర
**హస్తకవచం** :చేతికి వేసికొనే తొడుగు
**హస్తకళలు** :చేతివృత్తులు
**హస్తగతం** :చేజిక్కినది, పొందబడినది, వశమైనది
**హస్తతాళం** :అరచేతులు చరచటం, చప్పట
**హస్తమణి** :మణికట్టుకు ధరించే ఆభరణం
**హస్తలాఘవం** :చేతినేర్పు, కనుకట్టువిద్య
**హస్తసిద్ధి** :చేతిపనికూలి
**హస్తాకారం** :చేతిఆకారం
**హస్తాక్షరం** :చేతితో రాసిన అక్షరం
**హస్తి** :హస్తం గలవాడు, ఏనుగు
**హస్తిక** :ఏనుగుల సమూహం
**హస్తికం** :ఏనుగుల సమూహం
**హస్తినఖం** :గవని వాకిట, వాటంగా ఏర్పరచిన మట్టిదిబ్బ
**హస్తిమల్లుడు** :గణేశ్వరుడు

**హస్తివకుడు** : మావటివాడు

**హళావళి** : కలకల ధ్వని

**హంకారం** :అభిమానం, అహంకారం

**హంకరించు** : గర్వించు

**హంగామా** : ఆర్భాటం; హడావిడి; గొడవ

**హంగు** : డాబు; దర్పం

**హంస** :అంచ, పరమాత్మ, ఒకరకంయోగి, ఒకరకంశరీర వాయువు, తెల్లగుర్రం, మంత్ర విశేషం, మాత్సర్యం

**హంసకూటం** :హిమాలయ శిఖరాల్లో ఒకటి, ఎద్దుమూపురం

**హంసతూలికాతల్పం** :హంస ఈకలతో చేసిన మంచం

**హంసపాదం** :సిందూరం, పాదరసం, రాతలో తప్పున్న చోట పెట్టేగుర్తు

**హంసపాదు** :హంసపాదం

**హంసయాన** :హంసవలె నడిచే స్త్రీ

**హంసవాహనం** :హంసనెక్కి సంచరించటం

**హంసవాహనుడు** :బ్రహ్మ

**హంసకం** : కాలిఅందె; రాయంచ; సంగీతంలో ఒక తాళం.

**హండి** : వెడల్పైన మూలికలిగిన పాత్ర

## హా

**హాకీము** : యజమాని వైద్యుడు

**హాజారం** : కొలువు

**హాటకగర్భసంభవుడు** :బ్రహ్మ

**హాటకగర్భుడు** :బ్రహ్మ

**హాసం** :విడవటం, నష్టం, అపజయం, తప్పించు కోవటం, బలం, కొరత, విరమణం

**హాని** :విడవటం, తక్కువకావటం, నష్టం, కీడు, లోపం, గతి

**హామి** :పూచీ, జామీను

**హామిక** :మదం, గర్వం

**హామీ** :పూచీ, జామీను

**హాయి** :సుఖం, సంతోషం

**హారం** :హరసంబంధమైనది, గ్రహించడం, తొలగించడం, నూట ఎనిమిది పేటల ముత్యాల హారం, యుద్ధం

**హారకుడు** :దొంగ, మోసగాడు, జూదరి

**హారతి** :నీరాజనం

**హారతిచ్చు** :నీరాజనమిచ్చు

**హారతెత్తు** :నీరాజనమిచ్చు

**హారాత్మకఖండం** :ఒక సరళరేఖా ఖండం అంతరంగాను బాహ్యంగాను ఒకే నిష్పత్తిలో ఖండింపబడటం

**హారాత్మకశ్రేణి** :వ్యుత్క్రమరాశులు అంక శ్రేణిలో ఉండే శ్రేణి

**హారి** :హరించేది, గ్రహించేది, పొందేది, మనోహరమైనది, అతిశయించిన హారంకలది

**హారికంఠం** :కోకిల

**హారిద్రం** :పసుపురంగు గలది, పసుపురంగు, కదంబవృక్షం, ఒకవిధమైన జ్వరం, బంగారం

**హారీతం** :ఒకవిధమైన పావురం

**హార్దం** :హృదయానికి సంబంధించినది, ప్రేమ, దయ, ఉద్దేశం, అర్థం

**హార్దిక్యం** :మైత్రి

**హార్యం** :పాము, తాండ్రచెట్టు

**హోలం** :నాగలి, ఒకరకం పక్షి, హోలాహలం, పాలసముద్రంలో పుట్టిన విషం
**హోలాహలం** :పాలసముద్రంలో పుట్టిన విషం
**హోలి** :మరదలు, భార్య చెల్లెలు
**హోలికుడు** :రైతు, నాగలితో భూమిని దున్నే వాడు
**హోలికము** : కాడికి కట్టబడింది; ఎత్తు
**హోలుడు** :బలరాముడు, శాతవాహన చక్రవర్తులలో ఒకడు
**హోలుసాలు** : నడుస్తున్న సంవత్సరం
**హోసనుడు** :చంద్రుడు
**హోస్యం** :నవ్వదగినది, నవరసాల్లో ఒకటి, నవ్వు, సంతోషం, వేళాకోళం, ఆక్షేపం
**హోస్యకరుడు** :హోస్యగాడు, భాషా చేష్టాదుల వల్ల నవ్వు పుట్టించేవాడు
**హోస్యగాడు** :హోస్యకరుడు, భాషాచేష్టాదుల వల్ల నవ్వు పుట్టించేవాడు
**హోహోకారం** :దు:ఖం, బిగ్గరగా ఏడ్వటం, రణధ్వని

## హి

**హింగుళం** :ఇంగిలీకం, ఒకరకం ఎర్రని పదార్థం
**హింగువ** :ఇంగువ, ఇంగువచెట్టు, వేపచెట్టు
**హిండీరుడు** :మగవాడు
**హింస** :పీడ, మోసం, చంపటం, దొంగతనం
**హింసకుడు** :హింసించేవాడు, శత్రువు, అధర్వవేదంలో నిష్ణాతుడయిన బ్రాహ్మణుడు
**హింసన** :కొట్టటం, చంపటం
**హింసించు** :చంపు, వధించు, బాధించు, కొట్టు
**హిజరీశకం** :మహమ్మదీయశకం
**హితం** :ఉంచబడినది, పంపబడినది, గ్రహింపబడినది, తగినది, ఉపయోగ కరమైనది, ప్రియమైనది, శుభమైనది, లాభం, మేలు, సంక్షేమం
**హిజ్జలం** :ఎర్రగన్నేరు చెట్టు
**హితకుడు** :బిడ్డ
**హితవరి** :హితవు చెప్పేవాడు
**హితవు** :మేలుకలిగించేది, సఖ్యం
**హితుడు** :మిత్రుడు, ఆప్తుడు
**హితోక్తి** :మేలు కలిగించే మాట
**హిమం** :చల్లనిది, శీతాకాలం, హిమాలయం, చందనవృక్షం, కర్పూరం, మంచు, చల్లదనం, నవనేత్రం, ముత్యం, రాత్రి, గంధపుకర్ర
**హిమకరం** :కర్పూరం
**హిమకరుడు** :చంద్రుడు
**హిమఖండం** :మంచుచుక్క
**హిమద్యుతి** :వెన్నెల
**హిమపవనం** :తీవ్రమైన మంచు తుఫాను
**హిమవంతం** :చలిమల, హిమాలయం
**హిమవంతుడు** :పర్వతరాజు, పార్వతి తండ్రి
**హిమవత్పర్వతం** :మంచుకొండ, భారతదేశపు ఉత్తరపుటెల్లలో ఉన్న పర్వతం
**హిమాంబువు** :చల్లనినీరు
**హిమాంశువు** :చంద్రుడు
**హిమాచలం** :మంచుకొండ
**హిమాని** :మంచు
**హిమానీనదం** :కరిగిన మంచుతో ఏర్పడిన ప్రవాహం

**హిమారాతి** :సూర్యుడు

**హిమాలయం** :మంచుకు నిలయం, మంచు కొండ

**హిరణ్మయుడు** :బ్రహ్మ

**హిరణ్యం** :బంగారం, బంగారు పాత్ర, వెండి, విలువగలలోహం, సంపద, రేతస్సు, గవ్వ, ఉమ్మెత్త,మాడ

**హిరణ్యకవచుడు** :బంగారుకవచం గలవాడు, శివుడు

**హిరణ్యగర్భుడు** :బ్రహ్మ, విష్ణువు, సూర్యుడు, సూక్ష్మశరీరంలోని ఆత్మ

**హిరణ్యబాహువు** :శివుడు, శోణపదం

**హిరణ్యరేతసుడు** :అగ్ని, సూర్యుడు, శివుడు

**హిరణ్యరేతుడు** :అగ్ని, సూర్యుడు, శివుడు

**హిరణ్యవర్ణ** :నది

**హిరణ్యాక్షుడు** :ఒకానొక రాక్షసుడు, హిరణ్యకశిపుని తమ్ముడు

## హీ

**హీనం** :విడువబడినది, లేనిది, శిధిలమైనది, తక్కువైనది, నిందింపదగినది దోషంతో కూడిన, అల్పమైనది, నీచమైనది, తప్పిపోయినది, తీసివేత, లోపం

**హీనపరచు** :తక్కువగు, నీచపరచు

**హీనమగు** :తక్కువగు, నీచమగు

**హీనయానం** :బౌద్ధమతంలోని ఒకశాఖ

**హీనుడు** :దోషంతో కూడిన సాక్షి

## హు

**హుంకారం** :హుమ్మని ధ్వనించడం

**హుంకృతి** :హుంకారం, హుమ్మని ధ్వనించడం

**హుండీ** :సొమ్ము ఇవ్వటానికి ఆజ్ఞాపత్రిక, మొక్కుబడి, ధనాదుల్నివేసే పాత్ర

**హుకం** :ఉత్తర్వు, ఆజ్ఞ

**హుజూరు** :సన్నిధి, సముఖం

**హుటాహుటి** :గమనవేగం

**హుడుక్కు** : ఢక్కా

**హుతభుక్కు** :అగ్నిదేవుడు

**హుతాశనుడు** :అగ్నిదేవుడు

**హుతాశుడు** :అగ్నిదేవుడు

**హుమాయి** : గుర్రం

**హుషారు** : సంతోషం; జాగ్రత్త.

**హుళక్కి** :లేకపోవటాన్ని తెలిపే పదం, లేమి, నాస్త్యర్ధకం

## హూ

**హూంకారం** : కోపాన్ని సూచించే ధ్వని

**హూతం** : పిలుపు; ఆహ్వానం

**హూరవం** : నక్క

**హూర్చనం** : మోసం, వంకరనడక.

**హూర్చిత** : మోసగాడు

## హృ

**హృచ్ఛయం** : ప్రేమ

**హృచ్ఛయుడు** : మన్మథుడు

**హృచ్ఛూలం** : గుండెపోటు; బాధాకరమైనది

**హృణి** : కోపం; మండటం.

**హృణీయ** : నింద,సిగ్గు, జాలి

**హృతం** : వంతు, భాగం

**హృతసారయా** : పిప్పి అయిన, సత్తువ పోయిన

**హృతి** :హరణం, నాశం

**హృత్కాష్ఠం** :పెద్దపెద్ద చెట్ల కాండాలలో గట్టిగా నల్లగా ఉండేభాగం

**హృత్కోశం** :గుండెకాయ చుట్టూ ఉండే సంచి

**హృత్సారం** :ధైర్యం

**హృదయం** :గుండె మనస్సు, ఆత్మ, రొమ్ము, ప్రేమ, ఆంతర్యం, అంతస్సారం, శాస్త్రం, తత్త్వజ్ఞానం, వేదం, కోరిక, అహంకారం

**హృదయంగమం** :మనోహరమైనది, అందమైనది, సమ్మతమైనది, ప్రియమైనది, అర్థమైనది, నాశనం చేయటం, ఉచిత భాషణం

**హృదయవ్యాకోచం** :కండరాలతో ఏర్పడిన హృదయం యొక్క గోడలు ఒకసారి ముడుచుకొన్న తర్వాత యథాస్థితికి రావటం

**హృదయస్పందన** :గుండె కొట్టుకోవటం

**హృదయాకారం** :ఆకారంలో హృదయంవలె లేక అరకు చుక్కవలె ఉన్నది

**హృదయాళువు** :మంచి మనస్సు గలవాడు

**హృది** :మనస్సు, ఎద

**హృద్య** :ఆడుమేక, ఎర్రనిరాయి, బుద్ధి అనే ఓషధి

**హృద్యం** : దాల్చిన చెక్క; లవంగపట్టు

**హృద్యాంశువు** : చంద్రుడు.

**హృల్లాసం** :ఎక్కిలి, చింత

**హృల్లేఖం** :జ్ఞానం, వివేకం, గుండెనొప్పి, తర్కం, ఊహ

**హృషి** : సంతోషం, వన్నె, కాంతి, వైభవం, తృప్తి

**హృషీకం** : ఇంద్రియం; (జ్ఞానేంద్రియం)

**హృషీకేశుడు** :విష్ణువు, కృష్ణుడు

**హృషువు** : అగ్ని; సూర్యుడు, చంద్రుడు, ప్రసన్నుడు, సంతోషించేవాడు

**హృష్టం** : సంతోషపడిన, ఆశ్చర్యపడిన వికసించిన, మొద్దుబారిన

**హృష్టి** :సంతోషం, సౌఖ్యం, గర్వం, అజ్ఞానం

## హె

**హెగ్గడి** :అంత:పురం కావలివాడు, అంత:పురం కావలికత్తె

**హెగ్గడికత్తియ** :అంత:పురం కావలికత్తె

**హెగ్గడికత్తె** :అంత:పురం కావలికత్తె

**హెగ్గడికాడు** :అంత:పుర రక్షకుడు

**హెచ్చరించు** :ప్రోత్సహించు, అవధానం తెలుపు

**హెచ్చరిక** :అవధానం, జాగరూకత

**హెచ్చించు** :పెంచు

**హెచ్చింపు** :పెంపు

**హెచ్చిరిలు** :విజృంభించు, అధికమగు

**హెచ్చిరిల్లు** :విజృంభించు, అధికమగు

**హెచ్చిలు** :పెరపొందు

**హెచ్చిల్లు** :అతిశయించు, పెంపొందు

**హెచ్చు** :అతిశయించు, ఉద్రేకించు, విజృంభించు, అధికమైన గొప్పతనం

## హే

**హేక్క** : చెక్కిలి

**హేజీబు** : మంత్రి.

**హేడకుడు** : అంతఃపురాన్ని కాపలా కాసేవాడు; మూర్ఖుడు.

**హేడజం** : అలక, కోపం

**హేడం** : అవమానం; అనాదరం

**హేడాబుక్కు** : గుర్రాల వ్యాపారి.

**హేతి** :ఆయుధం, దెబ్బ, సూర్యకిరణం, వెలుతురు, మంట, పనిముట్టు లేత మొలక

**హేతువాదం** :వివాదం, కపటం, భగవంతుని ఉనికిని సందేహిస్తూ చేసేవాదం

**హేతువాది** :తర్కించేవాడు, దేవుని ఉనికిని సందేహించేవాడు

**హేతువు** :కారణం, ఉద్దేశం, సమూలం, సాధనం, తర్కం, హేతువాదం, వెల, ఒక అలంకారం, మూలకారణం, ప్రేరణ క్రియకు కర్త, బాహ్యప్రపంచం, విధం

**హేమం** :బంగారం

**హేమంతం** :మంచుకాలం, మార్గశిరపుష్య మాసాలు

**హేమంత ఋతువు** :మార్గశీర్ష పుష్య మాసాలతో కూడిన రుతువు మంచు కురిసే రుతువు

**హేమ** : భూమి, చక్కని స్త్రీ

**హేమలం** : తొండ, ఒరగల్లు

**హేమవలం** : ముత్యం

**హేమసారం** : మైలుతుత్తం

**హేమాంగం** : సంపెంగ, సింహం, బంగారం లాంటి శరీరం.

**హేమకారుడు** :స్వర్ణకారుడు, కంసాలి

**హేమాచలం** :బంగారు పర్వతం, మేరు పర్వతం

**హేమాద్రి** :కనకాచలం, మేరు పర్వతం

**హేమాహేమీలు** :గండరగండలు

**హేయం** :నీచం

**హేరంబం** : దున్నపోతు

**హేరంబుడు** :విఘ్నేశ్వరుడు

**హేరాలం** :అధికమైనది, మిక్కుటమైనది

**హేరాళం** :అధికమైనది, మిక్కుటమైనది

**హేరి** : గూఢాచారి

**హేల** :అవమానం, ద్వేషం, శృంగార విలాసం, ఆనందం, సంభోగేచ్ఛ, సౌలభ్యం, వెన్నెల, విరామం

**హేలి** :సూర్యుడు, ఆలింగనం, పెళ్ళి ఊరేగింపు

**హేళన** :ఎగతాళి, అనాదరం

**హేళి** :సూర్యుడు, శృంగారక్రీడ, ఆలింగనం, పెళ్ళిఊరేగింపు

**హేష** :గుర్రపు సకిలింపు

**హేషి** : గుర్రం

**హేషించు** : సకిలించు

## హై

**హైతకుడు** : తార్కికుడు

**హైందవధర్మం** :హిందూమత ధర్మం

**హైందవనాగరికత** :హిందూమత నాగరికత

**హైన్యం** :హీనం

**హైమవతం** :మంచుతో కూడింది, హిమాలయం నుండి ప్రవహించే హిమాలయంలో ఉండేది, ఒకరకం విషం, భారతదేశం

**హైమవతి** :పార్వతి, గంగానది, ఒక ఓషధి, గోధుమువన్నెద్రాక్ష, అవిసెచెట్టు, త్రిఫలాల్లో ఒకటి

**హైరానా** : ఆయాసం, శ్రమ అలసట, చిరాకు

**హైరికుడు** : దొంగ, గూఢాచారి

**హైవాను** : మూర్ఖుడు, పశువు.

**హైవియత్తు** : పద్ధతి, యోగ్యత, సామర్థ్యం, స్థితి

**హైహయుడు** : కార్త వీర్యార్జునుడు

## హొ

**హొంతకాడు** : నేర్పరి

**హొన్ను** :బంగారు నగరు, రాజగృహం

**హొమ్ము** :ఒమ్ము, పెద్దలావైనది, స్థూలత్వం

**హొయలు** :విలాసం

**హొయలుకాడు** :విలాసవంతుడు

**హొయలుబండి** :ధనికులు విలాసంగా ఎక్కిపోయే బండి

**హొరంగు** : హొయలు

**హొస** : మనోజ్ఞమైన

## హో

**హోడ** : దొంగ

**హోత**:యజ్ఞం చేసేవాడు, రుత్విజుడు

**హోత్రి**:హోత, యజ్ఞంచేసేవాడు

**హోదా** : స్థాయి, పదవి; ఉద్యోగం, గొప్పతనం

**హోమం**:దేవయజ్ఞం, హవిస్సు, యజ్ఞం, వైశ్వదేవం

**హోమతురంగం** : యాగాశ్వం

**హోమశాల** : యాగశాల

**హోమి** : అగ్ని, నెయ్యి, నీళ్ళు.

**హోమ్యం** : నెయ్యి

**హోర**: ప్రసిద్ధి, అహోరాత్రం, రాశిలోభాగం, లగ్నభేదం, శాస్త్రవిశేషం, గంట, జాతకం

**హోరాట** : వేగిరపాటు, గర్వం.

**హోరాహోరి**: అవిరామంగా, ఎడతెగక

**హోరు** : గాలివీచటం, వానకురవటం, తీవ్రమైన ధ్వనికి అనుకరణ

**హోరెత్తు** : దుర్భరమవు, ఎక్కువశబ్దం

**హోలిగ**: ఒకరకం పిండివంట, బొబ్బట్టు

**హోశు** : స్మృతి, చైతన్యం, తెలివి, బుద్ధి

**హోళిక**:హోళి, కాముని పండుగలో చివరి రోజున తగలబెట్టటానికి పోగుచేసే గడ్డికంప

## హౌ

**హౌదా** : ఏనుగు మీది అంబారి

**హౌసు** : సొగసు, ఇంపు, కోరిక

**హౌసుకత్తె** : సొగసుకత్తె, సుందరి, వయ్యారి

**హౌసుకాడు** : సొగసుకాడు, విలాసవంతుడు

**హౌసుతోట** : ఉపవనం

## హ్నా

**హ్నాతం** : దాచిన, వేరుచేసిన

**హ్నాతి** : దాచటం, తిరస్కారం

**హ్యస్తనం** : నిన్నటి

## హ్ర

**హ్రదం**:లోతైనకొలను, ఏటిమధ్యలోతైన చోటు, లోతయినరంధ్రం, కాంతి కిరణం

**హ్రదిని** : ఏరు,చెరువు.

**హ్రస్వం** : చిన్న, పొట్టి, తక్కువవయస్సుగల, అప్రధానమైంది, పొట్టివాడు, పొట్టి అచ్చు, ఒక రసాయన ద్రవ్యం

**హ్రస్వాంగుడు** : పొట్టివాడు, మరుగుజ్జు

**హ్రసితం** : తగ్గించబడిన, మోసగించబడిన

## ప్రో

**ప్రోదం** : చప్పుడు, ధ్వని, ఉరుము

**ప్రోదిని** : మెరుపు, వజ్రాయుధం, ఏరు, నది, వడగళ్లు

**ప్రోసకం** : తగ్గించే

**ప్రోసం** : చప్పుడు, తగ్గుదల, చిన్నసంఖ్య, లోపం

## ప్రి

**ప్రిణీయ** : సిగ్గు

## ప్రీ

**ప్రీ** : సిగ్గు, వినయం

**ప్రీక** : సిగ్గు, సంకోచం, భయం

**ప్రీకం** : ముంగిస

**ప్రీకుడు** : తండ్రి

**ప్రీకువు** : లక్క, తగరం, పిల్లి

**ప్రీణం** : సిగ్గుపడ్డ

**ప్రీతి** : సిగ్గు, సంకోచం

## ప్రే

**ప్రే** :సకలింపు

**ప్రేషి** : సకిలించే

**ప్రేషితం** : గుర్రం సకిలింత

**ప్రేషుకం** : తవ్వుకోల (పార)

## హ్లా

**హ్లత్తి** : సంతోషం

**హ్లాదం** :సంతోషం

**హ్లన్నం** : సంతోషింపచేయబడిన

## హ్లో

**హ్లోది** : బాగా చప్పుడు చేసే, సంతోషపెట్టే

**హ్లోదించు** : సంతోషించు

**హ్లోదుడు** : ఆనందించినవాడు

## హ్వా

**హ్వాల** : అపజయం, దారితప్పటం

**హ్వాతవ్యం** : పిలవతగిన.


**హ్వానం** : పిలవటం,కేక, ధ్వని

**హ్వాయకం** : ఆహ్వానించేది, పిలిచేది

**హ్వార్యం** : పాము,గుర్రం

**హ్వాలం** : అపజయం, ముగింపు



**NAVARATNA BOOK HOUSE ®**

# 28-22-20, RAHIMAN STREET, ARUNDELPET,
VIJAYAWADA-520 002, PH : 2432813, 98480 82432
www.navaratnabookhouse.com

Rs. 175/-